'ఏడవకు నాన్నా—అరె—రె—ఏడవకు,
దుగో ఇలాచూడు —'' అంటూ
వాడిని లాలించటాన్కి ప్రయత్ని
ంది కల్యాణి. ఆమె చేతిలో నిలవక
వాడు ఒకటే తన్నుకుంటున్నాడు.
మ్మంలో కాలుబెట్టూనే అలానే
బడి పోయాడు భాస్కరం. అటు
రిగి కూర్చున్న కల్యాణి భాస్కరాన్ని
మనించలేదు. వాడు పాల కోసమని
్యాణి పమిట లాగుతున్నాడు. భుజం
ద వేసుకున్నప్పుడు జుత్తు పీకు
న్నాడు. పమిట సవరించు కుంటూ
డుచేసే హంగామా అంతా భరిస్తూ,
డి నోట్లో పాలపీక వుంచి, లాలించ
న్కి ప్రయత్నిస్తోంది.

"లలితా!" అప్రయత్నంగానే పిలవ
యిన భాస్కరం. గిరుక్కున తిరిగిన
్యాణిని చూసి గతుక్కుమన్నాడు. కల్యాణి,
త, ఇంచుమించు ఒకేలా వుంటారు.
త, కల్యాణి, మొన్నటి సంక్రాంతికి ఒకే
గు చీరె కొనుక్కున్నారు. ఆ చీర కట్టు
వున్న కల్యాణిని వెనకనుంచి చూస్తే,
రయినా 'లలితేమో'నని భ్రమపడక
ుదు. భాస్కరాన్ని చూస్తూనే కల్యాణి
్య మొహంతో 'వుండవయ్యా బాబూ,
గో మీ నాన్నగారు వచ్చేరు ...' అంటూ
బ్బ!. మీ అబ్బాయి తనేడ్చేదికాక, అల్లరితో
ప్రాణంతీసి నన్నూ ఏడిపిస్తున్నాడు' అన్నది.

'సారీ' అన్నాడు భాస్కరం ఏమనాలో
యక.

"సారీలు" తర్వాత లెండి ముందు కాళ్ళు
క్కురండి అంది కల్యాణి.

భాస్కరంతో అరమరికలు లేకుండానే
ాట్లాడుతుందామె.

"మా అమ్మేదీ?" అన్నాడు భాస్కరం
్లకోసం, అటూ, ఇటూ చూస్తూ.

మీ అమ్మగారూ, పక్కింటి మామ్మగారు,
ఘ పురాణానికి వెళ్లారు.

భాస్కరాన్కి తల్లిమీద కోపం వచ్చింది.
ట్లో పసివాడిని వదిలిబెట్టి పురాణాలేమిటి?
దుకే పిల్లలకు తల్లి వుండి తీరాలి 'తల్లి
పిల్లల గతి ఇంతే' అనుకున్నాడు.

"అలా! మంచుండి పోయారేమిటి?"
అంది కల్యాణి. భాస్కరం మాట్లాడక కాళ్లు కడుక్కువచ్చి లుంగీ చుట్టుకుని పిల్లవాడిని అందుకున్నాడు.

కల్యాణి, వెంటనే వెళ్లిపోతుందనుకున్నాడు కానీ, కల్యాణి వెళ్లలేదు. పిల్లవాణ్ణి అతనికి అందించి వంటింట్లోకి వెళ్లింది.

"నువ్వింక వెళ్ళు" అందామని నోటిదాకా వచ్చింది. తమాయించుకున్నాడు. అయిదు నిమిషాలలో కాఫీ కలుపుకొని వచ్చింది కల్యాణి.

కల్యాణి ప్రవర్తన భాస్కరాన్కి ఏమిటోగా అన్పించసాగింది. కల్యాణి, అలా కాఫీ కలుపుకు రావటం క్రొత్తేమీకాదు, దగ్గరుండి వడ్డన కూడా చేసేది. కానీ లలిత పోయింతర్వాత, కల్యాణి చేస్తున్న పనులు అతనికినచ్చటంలేదు.

"నీకెందుకు కల్యాణీ! ఈ పని" అన్నాడు

# తల్లిమనస్సా? కన్నెమనస్సా?

## బొడ్డపాటి అన్నపూర్ణాదేవి

భాస్కరం. కల్యాణి నవ్వి ఊరుకుని బాబుని, ఇటివ్వండి...పాలుపట్టాను' అంది. భాస్కరం పిల్లవాడిని కల్యాణికి అందిస్తున్నపుడు, అతని చేతులు ఆమెకు తగిలినప్పుడు కల్యాణి ఎంత మామూలుగా ప్రవర్తించినా, భాస్కరం మాత్రం నెర్వస్‌గానే ఫీలవసాగాడు.

వంటింట్లోకి వెళ్లి, బాబుని ఒడిలో పడుకోబెట్టుకుని, పాలు పట్టసాగింది. తాపీగా ఆలోచిస్తూ, కాఫీ త్రాగసాగాడు భాస్కరం. కల్యాణి... తన మీద జాలితో ఈ పనులు చేస్తోందా...బాబుకు పాలుపట్టుంటే కల్యాణి ఆలోచనల్లోకి జారింది. లలితక్కయ్య పోయింతర్వాత, తనీ ఇంటికి రావడం ఇష్టం లేనట్లుంది భాస్కరాన్కి...అనుకుంది.

బాబు పాలు త్రాగుతూనే నిద్రపోయాడు. వాడిని తీసుకుని భాస్కరాన్కి అప్పచెప్పి, 'నేను వెళ్తున్నాను' అనేసి తన వాటాలోకి వచ్చింది.

* * *


కల్యాణి, భాస్కరం ఇంట్లో అద్దెకు వుంటున్నది ఎమ్. ఎ. పాసయిన కల్యాణి, మహిళల కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తోంది. కల్యాణి, భాస్కరం భార్య లలితా చాలా స్నేహంగా వుండేవారు. కల్యాణి వాళ్లింట్లో చనువుగా తిరిగేది. పాతికేళ్ళు నడుస్తున్నా, కల్యాణికింకా వివాహం కాలేదు. లలిత ఎన్నో మార్లు వేళాకోళం ఆడినా, కల్యాణి "మారేజి అంటే నాకు ఎలర్జీ" అని తప్పించుకునేది.

భాస్కరం, లలిత పోరుతో కల్యాణికి ఏవో సంబంధాలు చెప్పాడు. కల్యాణి, మరీ సీరియస్ గావద్దని చెప్పటంలో ఆ ప్రసక్తి మానుకున్నారు. లలితకి రెండోసారి పురుడు వచ్చినపుడు వాతంకమ్మి అకస్మాత్తుగా పోయింది. లలిత మరణంతో భాస్కరం బాగా దెబ్బ తిన్నాడు. లలిత జ్ఞాపకంగా, మిగిలిన మూడేళ్ల గీత, పసివాడు అతనికి మిగిలారు.

ఆరు నెలలు దాటింది. భాస్కరం తల్లి వచ్చి పెద్ద దిక్కుగా వుంటోంది. లలిత తల్లి, దండ్రులు, పిల్లల్ని తీసుకు వెళ్తానంటే భాస్కరం ఒప్పుకోలేదు. భాస్కరం తల్లికి, పిల్లల్ని భాస్కరం వుంచుకోవటంసుతరామూ ఇష్టంలేదు. మొదటికారణం, లలిత అన్యకుల స్తురాలు. లలితను భాస్కరం వివాహం చేసుకోవటం వల్లనే, తల్లిదండ్రులకు దూరమయ్యాడు. లలితపోయిన తర్వాతే, ఆవిడ కొడుకు ఇంటికి వచ్చింది. అదీ, భాస్కరాన్కి తన తమ్ముడు కూతురయిన వరలక్ష్మితో ద్వితీయ వివాహం చేయాలని.

* * *

కల్యాణి మంచి అందగత్తె. హుషారయిన మనిషి .. భాస్కరం, లలిత, కల్యాణి చాలా చనువుగా తిరుగుతూ వుండేవారు. కల్యాణికి, 'ప్రేమ...పెళ్లి...సంసారం' అనే పదాలంటేనే అసహ్యం. భార్యా భర్తల సంబంధం, యువతీ యువకుల ప్రేమలను గురించీ, ఎన్ని కావ్యాలు ఎంత గొప్పగా చెప్పినా, ఎంత మంది రచయితలు, ఎంత రసస్పందన, కలిగించేట్లు రాసినా, ఆమె కదంతా ఓ బూతుగానే కన్పిస్తుంది. ఆ అభిప్రాయం నుంచి, ఆమె బయటపడలేక పోతుంది. లలిత ఎన్నోసార్లు 'నువ్వసలు, ఆడదానివి కాదు' అని రెచ్చగొట్టేది.



కల్యాణి నవ్వి, ఆ రకమైన, బంధాలు తన కిష్టంలేదని తప్పించుకునేది. ఎంత గొప్ప ప్రేమికుల కథ నయినా, ఆమె చులకనగా మాట్లాడుతుంది. ఏం ప్రేమలెద్దూ! ఒళ్లు తిమ్మిరి! అంటుంది. భాస్కరానిది "లవ్ మ్యారేజి" అని తెలిసిన తర్వాత కల్యాణి ...

"అబ్బో! బావగార్కి ప్రేమించడం అంటే కూడా తెలుసన్నమాట?" అని నవ్వేది...

"మీరు ఎలా ప్రేమించారు – ఎందుకు ప్రేమించారు ... మీ బుష్య శృంగుడి ఫోజు మా లలితకు కాబట్టి నచ్చింది, అదే నేనైతే... మీ ప్రేమకు మంగళం పాడేదాన్ని... అంటూ ఊదరగొట్టేది. ఆడపిల్లలా సిగ్గుపడే భాస్కరం, లలితను ప్రేమించటం, పెళ్లి చేసుకోవడం ఒక ఎద్దేవంచరుగా మాట్లాడేది. భాస్కరాన్ని 'నమూనా ప్రేమలేఖ' ఒకటి రాసి చూపించమని వేధించుకు తినేది - శృంగార భరితమైన పాటలు,కథలు, నవల్సు.. చదివి,అతని ఎదుటే విమర్శించేది. లలిత, కల్యాణి, భాస్కరం ఎంత చనువుగా ప్రవర్తించినా ఏమీ అనుకొనేదికాదు. పండుగలకు ఇద్దరూ, కలసి వంటింటో దూరేవారు. రణగొణధ్వనితో వంట పూర్తి చేసేవారు.

ముగ్గురూ కలసి సినిమాకి పోయేవారు.

మొండి మనస్తత్వంగల, కల్యాణి, లలిత భాస్కరంల దాంపత్యంచూచి కొంచెం మారిందనే చెప్పాలి. కొన్ని, కొన్ని సమయాలలో, చేసుకుంటే,భాస్కరం లాంటివ్యక్తి కనిపిస్తే... పెళ్లి చేసుకొంటానేమో ... అనుకునేది కూడానే. కల్యాణి సమయాసమయాలు గమనించకుండా, వచ్చేయటం భాస్కరాన్కి కష్టంగానే వుండేది. ఎన్నోసార్లు లలితకు కల్యాణికి వార్నింగ్ ఇవ్వమని చెప్పాడు. లలిత నవ్వి...'కల్యాణి, ఇప్పుడే ఆడమనసుతో ఆలోచిస్తోంది ... ' అనేది. భాస్కరాన్కి అది మాత్రం అర్థంకాలేదు కానీ ... కల్యాణి విమర్శించు తుందేమోనని భయపడేవాడు. కల్యాణి హఠాత్తుగానే మానేసింది విమర్శించటం–పిల్లలంటే...అసహ్యం అనే కల్యాణికి, లలిత, కావాలనే, గీతను చెరిపి వేసింది. భార్యాభర్తల అనుబంధాన్ని, కల్యాణి అర్థం చేసుకుంటున్న సమయంలోనే లలిత చచ్చిపోయింది. లలిత మరణంతో భాస్కరం కల్యాణికి, అర్థమయిపోయాడు.

## 2

"పిల్లల్ని తాతగారింట్లో వుంచితే పోయేది... పిల్లముండలకి చాకిరీచేసే ఓపికనాకెక్కడిదీ–అని సణుగుతూ, వంటపని చేసుకోసాగింది భాస్కరం తల్లి. భాస్కరం మనసులో బాధపడ్తూనే సరిపెట్టుకోసాగాడు. 'ఒరే, మునిగిపోయింది ఏమీలేదు, మీ పెద మామయ్య కూతురు వరాన్కి ఇంకా పెళ్లి కాలేదు... మొదట్నుంచీ, మీకే ఇద్దామనుకుంటున్నారుగా... అడగనా' అన్న తల్లి మాటలకు భాస్కరాన్కి చిరాకేసింది. లలిత మరణంతో ఈ పెద్దవాళ్లకో అవకాశం చిక్కి

వట్నుందేమిటి? వచ్చిన దగ్గర్నుంచీ ఇదే పాట! "నీకెన్నిమాట్లు చెప్పానమ్మా... వాకు మళ్లీ పెళ్లేమిటి...?" అన్నాడు.

"అలా అంటే ఎలాగురా. ఈ పిల్లల్ని ఎవరో ఒకరు చూడాలిగా... నేను పెద్ద తనంలో నాన్నగార్ని వదలి వుండలేమరా...


దేహపుష్టికి ఆరోగ్యానికి
పండిత-డి.గోపాలాచార్యుల వారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేటు) లిమిటెడ్
మద్రాసు—17

దీర్ఘ రోగులకు ఉత్తమ వైద్యము





నపుంసకత్వము, శుక్లనష్టము, హ్రస్తప్రయోగము, అసంతృప్తి ఉబ్బసము (దమ్ము), బోదకాళ్ళు, చెవుడు, కడుపునొప్పి, కుష్టు చర్మవ్యాధులకు పోస్టులు ద్వారా కూడా వైద్యము చేయబడును.
శ్రీ బాలాజీ వైద్యశాల, డా. దేవర,
టి. బి. రోడ్, ఫోన్ : 551. తెనాలి,
బ్రాంచి 9—డి, శివాజీస్ట్రీట్, మద్రాసు—17.

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సా
విరేపనముతో
చికిత్సను పొందండి
—శస్త్రచికిత్స
అవసరములేదు!
Bensons-2141-TEL




ఆయన ఆ కృష్ణాతీరం వదిలిరారు..." అంది. భాస్కరం దెబ్బతిన్నట్లుయి 'సరే! నీవు రేపే వెళ్లమ్మా... నేను ఎవరినన్నా ఆయాను మాట్లాడతాను' అన్నాడు.

"నువ్వెంత మనిషిని మాట్లాడినా, ఈ ఇంటికి ఇంకా ఇల్లాలనేది ముఖ్యంరా" అంది తల్లి. భాస్కరం ఏమీ మాట్లాడలేదు. అటువంటి అవసరమే భర్తపోయిన ఆడదానికి వుండదా? అనేది ఎవరూ ఆలోచించరు.

"నీకిష్టమయితే వరాన్ని అడుగుతాను" అన్నది. భాస్కరం ఏమీ సమాధానం చెప్పలేదు.

కానీ, రెండు రోజులకి, వరం, మామయ్య రిక్షా దిగుతుంటే భాస్కరాన్కి అర్థమయింది. వాళ్ళు రిక్షాదిగి లోపలకు వస్తుంటే, కల్యాణి చూడటం గమనించాడు. "మళ్లీ పెళ్లికి సిద్ధపడుతున్నాడే... మహానుభావుడు" అని అనుకోదుకదా కల్యాణి.

"ఏరా, పాపం, అమ్మాయి పోయిందట... వరాన్ని నువ్వు చేసుకోక పోవటం మంచిదే అయింది సుమీ... నీ జాతకంలో ద్వితీయం వుందేమో... నువ్వు వరాన్ని చేసుకునివుంటే... ఆ దెబ్బ దానికి తగిలివుండేది ... అంతా ఘటన..."

భాస్కరాన్కి చిరాకేసింది.

పిల్లలు హోరున ఏడుస్తున్నా, వరం దగ్గరకు తీసుకునేదికాదు. మూడేళ్ల గీత, తండ్రిని కావలించుకునే కూర్చుంటుంది. లేకపోతే కల్యాణి దగ్గర వుంటుంది. కల్యాణి దొడ్లోకి వచ్చినపుడు... భాస్కరం తల్లి—'అమ్మాయ్! ఇది మా వరలక్ష్మి. మా అబ్బాయికి, మొదట్నుంచీ దీన్నే ఇద్దామనుకున్నాము...'అంది. కల్యాణి, వరాన్ని పరీక్షగా చూసింది. వరంకూడా, కల్యాణిని తినేసేలా చూసింది. లలితస్థానంలో రాదగ్గ మనిషిలా కనిపించలేదు కల్యాణికి.

"అత్తయ్యా! ఈ అమ్మాయికింకా పెళ్లికాలేదా..."కుతూహలంగా అడిగింది,వరలక్ష్మి.

"ఉద్యోగం చేస్తోంది... ఇంకా పెళ్లీ... పెటాకులూ లేదూ" అంది ఆవిడ.

"అబ్బో! ఉద్యోగంచేస్తూందా, అదేకాబోలు టెక్కు" అంది వరం.

* * *

సాయంత్రాలు, కల్యాణి కాలేజి నుంచి వస్తూనే, గీతను పిలుచుకు వెళ్తుంది. వాళ్లిద్దరూ ఇంటిముంగిట వున్న సన్నజాజి పందిరి క్రింద కూర్చున్నారు పాప, కళ్యాణి ప్రక్కన పడుకుని ఏవో వచ్చీ రానిమాటలు చెప్తుంది. వరం, ఓ మాటు అటుకేసి వచ్చింది. వరాన్ని చూసి, కల్యాణి, 'రండి'అంది చిరునవ్వుతో. వరం మాత్రం మొగం మాడ్చుకుని 'ఏముంది' అని పోయింది. కానీ,మళ్లీ, కిటికీ దగ్గర నుంచుని, తనని, గమనించటము, కల్యాణి గమనించక పోలేదు.

భాస్కరం స్కూటరు శబ్దం వింటూనే గీత—'డాడీ'అంటూ పరుగెత్తింది.భాస్కరం, గీతను ఎత్తుకుని, 'అరే' నీకీ పూవులు ఎవరు పెట్టారే...అబ్బ! ఎంత బావుంది మా గీత' అన్నాడు ముద్దు పెట్టుకుంటూ. వరం వచ్చిం దగ్గర్నుంచీ, కల్యాణి, తమింటికి రాకపోవటం భాస్కరం గమనించాడు. భాస్కరం గీతను దించగానే, గీత మళ్లీ కల్యాణిదగ్గరకే పరుగెత్తింది. గీత దాదాపు తల్లిని మర్చిపోయింది. కల్యాణి దగ్గరే బాగా చేరిక అయింది. ఎటొచ్చీ పసివాడిదే అవస్థ! గీత, కల్యాణి నానుకు పడుకుని, ఓచెయ్యి కల్యాణిమీద వేసుకుని, ఏవోకబుర్లుచెపుతూంది. అప్రయత్నంగా భాస్కరం దృష్టి అటుపడింది. కల్యాణి భాస్కరాన్ని చూడలేదు. పాప మాటలు వింటూ మధ్య మధ్యలో పాప ముంగురులు సవరిస్తుండిపోయింది. భాస్కరం అలానే చూస్తూ నిలుచుండిపోయాడు. బాబు ఏడ్పుతో కల్యాణి దృష్టి మరలింది. భాస్కరం కల్యాణి దృష్టి తనమీద పడటంతోనే, తృళ్లిపడి వెనక్కు తిరిగాడు. వెనక్కు తిరిగిన అతను, అక్కడే నిల్చుని, తనని ఎక్స్‌రే కళ్లతో గమనిస్తున్న వరాన్నిచూసి నిర్ఘాంతపోయాడు. కల్యాణి, లలితలకు పోలికలు వున్నాయేమో కానీ, ప్రతి కదలిక లోనూ, కల్యాణి లలితనే గుర్తుచేస్తోంది. భాస్కరాన్కి, కల్యాణిలో, లలిత కన్పించసాగింది.

బాబు ఏడ్పుకి, కల్యాణి చొరవగా లోపలకు వచ్చేసింది. భాస్కరం, పిల్లవాడిని సముదాయించటాన్కి అవస్థ పడటం. వరం, ఓమూల మొహం గంటు పెట్టుకు కూర్చుని పుస్తకం హడావుడిగా తిరగేయటం చూసింది కల్యాణి. వంటింట్లో వంటచేస్తున్న భాస్కరం తల్లి, 'వరం, పిల్లవాడిని తీయమ్మా' అంది. వరం, 'వూఁ' అందే కానీ, అందుకు తగ్గ ప్రయత్నమేదీ చేయలేదు. కల్యాణి 'బాబుని...ఇలా ఇవ్వండి 'అంది. భాస్కరం, పిల్లవాడిని

[30 వ పేజీ చూడండి]




Interpub/GSF/10/73 T-L

# బంగారు కలలు

## యద్దనపూడి సులోచనారాణి

(గత సంచిక తరువాయి)

## 9

రవి – జ్యోతి యిద్దరూ కాలవ ఒడ్డునుంచి యింటికి తిరిగి వచ్చేసరికి రాజారావుగారు – పురుషోత్తంగారు యిద్దరూ ఆరుబైట పడక్కుర్చీలు వేసుకుని పడుకుని లోకాభి రామాయణం మాట్లాడుకుంటున్నారు రాజారావుగారి సిగార్ పురుషోత్తం నోట్లోనూ, పురుషోత్తంగారి లంక పొగాకు చుట్ట రాజారావుగారి నోట్లోనూ వెలుగుతోంది

“అబ్బ! యింత నిశబ్దంగా, శ్మశానంలా వున్న యీ పల్లెటూరులో నీకుమాత్రం ఏంతోస్తుందిరా! వంటరిగా నువ్వు యిక్కడ వుండటం దేనికి? యిల్లు చూస్తాం రవితోపాటు నువ్వుకూడా సిటీ వచ్చేయ్!” అంటూ స్నేహితుడిని ఆయన బలవంతం చేస్తున్నారు

“వద్దురా రాజా! మా మామయ్య నాకు ఎంతో ప్రేమగా అప్పగించిపోయిన యిల్లు యిది! మా అమ్మ పుట్టిల్లు అయిన యీ వూరంటే నా కెంతో యిష్టం! యిక్కడున్న శాంతి యింకెక్కడా నాకు రాదు నా బొంది ఈ వూళ్లో యీ యింట్లో వెళ్లిపోవాల్సిందే!”

“ఏమిటో! వెధవ సెంటిమెంట్సు నువ్వూను” ఆయన విసుక్కున్నారు

“చిన్నప్పుడు నీకుమాత్రం వుండేవి కాదురా! ఆ మిలటరీలోకి వెళ్లి మరీ మరమనిషిలా అయావేమోగాని!”

“వయసుకి మించిన వార్థక్యం తెచ్చుకున్నావురా నువ్వు నా కట్లాగే అనిపిస్తోంది. నేను చూడు ఎలా వున్నానో! తిండి పుష్టి, కండ పుష్టి ఏమాత్రమైనా తగ్గిందా నాలో!”

“యింక మనకి వయసేమిట్రా! పిల్లలకి పెళ్లిళ్లు చేస్తే మనమల్ని ఎత్తుకునే వయసు అయితే!”

“అదుగో ఆ మాటే అనద్దు అంటాను ఒంట్లో ఓపిక వున్నంతవరకూ జీవితం అనుభవించాల్సిందే! అసలు ఫారెన్‌లో ఆడపిల్లలు మనలాటి వయసు మళ్లుతున్న వాళ్లంటేనే ఎక్కువ యిష్టపడతారు”

“నోర్మూయ్! అదుగో! పిల్లలు వస్తున్నారు” పురుషోత్తంగారు నవ్వుతూ కసిరారు

రాజారావుగారికి పిల్లల్ని చూడగానే హుందాతనం వచ్చేసింది “రండి రండి ఏమ్మా! అయిందా వూరు చూడటం కాళ్లు నొప్పిపుట్టాయా?” కూతురుని అడిగారు

“ఏం లేదు డాడీ!” అంది జ్యోతి

“ఏమోయ్ రవీ! రేపు వుదయమే మా ప్రయాణం! నీ బిజినెస్ గురించి మీ నాన్నకి నేను అంతా చెప్పాను ఆయన ఆ భారం అంతా నా చేతుల్లో పెట్టేశాడు నువ్వుకూడా రేపు మాతో బైలుదేరు మీ నాన్ననికూడా వచ్చేయమంటుంటే రానని మొండికేస్తున్నాడు” అన్నారాయన నిష్ఠూరంగా

“నాకు యీ వూరు వదిలితే చెరువులోనుంచి బైటపడ్డ చేపలా వుంటుందిరా! నువ్వే మీ అనుకోకు”

“నాక్కూడా నీ అభిప్రాయమే నచ్చింది అంకుల్! ఈ వూరు చాలా హాయిగా, ప్రశాంతంగా వుంది సిటీ యిక్కడికి ఏమాత్రం దూరం వుంది? 50 మైళ్లు దూరమేకదా! ఈ రెండుమైళ్లూ మినహాయిస్తే మిగతాదంతా చక్కటి సిమెంట్ రోడ్డు కారులో ఎప్పుడు కావాలంటే అప్పుడు వచ్చి వెళ్లవచ్చు” అంది జ్యోతి

“చూశావురా! అమ్మాయి – నేనూ ఒకటి” అన్నారు పురుషోత్తంగారు గర్వంగా

“జ్యోతీ! స్నానం చేస్తే చెయ్యి. భోజనం వడ్డించమని చెబుతాను” అన్నాడు రవి

“అలాగే! ఇప్పుడే పదినిముషాల్లో వస్తాను” జ్యోతి లోపలికి పరిగెత్తింది రవికూడా లోపలకి వెళ్లాడు

“ఒరేయ్! అమ్మాయి ఎలావుందిరా నీకు?” రాజారావుగారు అడిగారు

“పుత్తడిబొమ్మలా వుంది ఆ మర్యాద, మన్నన, అణకువ చూస్తుంటుంటే ఎంతో ముచ్చట వేస్తోంది”

“నాకు రవిని చూస్తుంటుంటే కొడుకు లేడే అనే బెంగ తీరిపోతున్నట్టుగా వుందిరా! రవి భవిష్యత్తు గురించి నువ్వేం ఆలోచన పెట్టుకోవద్దు ఆ పూచీ అంతా నాకు వదిలేయ్!”

“ఆ మాట యింతక్రితమే అన్నాను కదురా రాజా!” అన్నారాయన నిశ్చింతగా

## 10

జ్యోతి పుట్టిన రోజు రానేవచ్చింది

ఆ రోజు సాయంత్రం – జ్యోతి జరీపూలు కుట్టిన తెల్లటి నైలాన్ జార్జెట్ చీర కట్టుకుంది పాలనురుగు లాటి జాకెట్ వేసుకుంది మెడలో కొత్తగా కొనుక్కున్న పచ్చల పతకం ధరించింది జడ లూజుగా వేసుకుని సింపుల్‌గా తయారైంది

ఉదయం నుంచీ ఎదురు చూస్తున్నా రవి జాడే కనిపించలేదు ఈ రోజు తప్పకుండా భోజనానికి వస్తానని ఎగ్గొట్టేసాడు కనీసం ఈ సాయంత్రం అయినా వస్తాడో లేదో! రవితో సరదాగా గడపాలని స్నేహితుల నెవరినీ పిలవలేదు

పగలు తను ఏ వేడుకలు చేసుకున్నా – పుట్టిన రోజునాడు, తండ్రితో కలిసి, ఆయన కెంతో యిష్టమైన హోటల్ 'బ్లూ స్టార్' లో రాత్రి భోజనం చేయటం అలవాటు! ఎనిమిది గంటలు కూడా దాటిపోతోంది!

తండ్రి హోటల్‌కి వెళ్లటానికి తయారవుతున్నాడు జ్యోతికి రవి రాడేమోననే ఆశాభంగం వెల్లువలా ముంచుకు వస్తోంది అతనితో పరిచయం ఎక్కువ లేకపోయినా, అతనంటే ఒక రకమైన గౌరవం, యిష్టం వద్దన్నా మనసంతా నిండుకుంటున్నాయి!

“చి ఛీ! పెద్దమనిషిలా అంత గట్టిగా వస్తానని యింత మోసం చేస్తాడని అనుకోలేదు” కళ్లనీళ్ల పర్యంతం అవగా జ్యోతి ఆ గదిలోనుంచి ఈ గదిలోకి ఒకచోట నిలబడలేనట్టుగా తిరుగుతోంది

“జ్యోతీ!” వున్నట్టుండి వినిపించింది

జ్యోతి చివ్వున తల తిప్పి చూసింది

గుమ్మంలో ఎదురుగా, రవి పెద్ద పూలగుత్తి పట్టుకుని నిలబడివున్నాడు

అతన్ని చూడగానే జ్యోతి చటుక్కున పరుగెత్తుకు వచ్చింది

“యిప్పుడా రావటం?” జ్యోతి కళ్లలో భావమేమిటోగాని, ఒక్క క్షణం ఆ అమ్మాయి ముఖం మీద నుంచి చూపులు తిప్పుకోలేకపోయాడు

“చాలా ఆలస్యం అయిందా?” వాచీ చూసుకుంటూ అన్నాడు.

**జరిగిన కథ: 4** రవికి ఉత్తరం వ్రాసి రైలుకింద పడిపోతుంది సరోజ. పురుషోత్తంగారి కుమారులు రవి, వేణు. నర్సింగ్‌హోమ్ నడుపుతున్న ప్రసాద్ కూడా పురుషోత్తంగారి పెంపకంలోనే పెరిగాడు స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్‌లో ఉద్యోగానికి హైదరాబాద్ వెళ్లిన రవి అక్కడ రాజారావుగారిని, అతని కూతురు జ్యోతిని, మేనమామ చిదంబరాన్ని, అతని పెద్దకూతురు రాధ మొదలైన వారిని కలుసుకుంటాడు రవిచేత ఫ్రూట్ కేనింగ్ ఇండస్ట్రీ పెట్టించడానికి నిర్ణయిస్తారు రాజారావుగారు. స్నేహితుడు పురుషోత్తంగారిని చూడడానికి పల్లెకు వస్తారు రాజారావుగారు జ్యోతితో.

''ఎంత బాగుంది !'' జ్యోతి తటాలున అతని చేతుల్లోంచి పూలగుత్తి లాక్కుని మురిపంగా చూసింది

మళ్లీ అంతలోనే సీరియస్‌గా మారిపోతూ, ''యివన్నీ మిమ్మల్ని ఎవరు తెమ్మన్నారు ?'' అంటూ డబాయించేసింది.

''తెమ్మంటే తెచ్చేవాటికి—అడక్కుండా యిచ్చే వాటికి చాలా భేదం వుంది'' అన్నాడతను

''ఏమిటో అది ?''

''అడిగితే యిచ్చేది లంచం ! అడక్కుండా యిస్తే బహుమతి ! ప్చ్ ! నిరుద్యోగిని ! యింత కంటే ఖరీదైన ప్రెజెంటేషన్ తేలేకపోయాను !''

''ప్రెజెంటేషన్ విలువ యిచ్చేవాళ్ల మనసు బట్టేగాని, దాని వెలనిబట్టి కాదని మీకు తెలియదా ? వచ్చే సంవత్సరానికి మీరు పెట్టబోయే ఫాక్టరీ ద్వారా బాగా సంపాయించి గొప్పవారయి పోదురుగాని ! అప్పుడు నేనే అడిగి యిప్పించు కుంటాను !''

''థ్యాంక్‌యూ !''

''ఒట్టి థ్యాంక్సేనా ? మాట గుర్తుపెట్టు కుంటారా ?''

''ష్యూర్ ''

''ప్రామిస్ ?''

''ప్రామిస్ !''

జ్యోతి పూలగుత్తిని చెంపలకి ఆనించుకుని కిలకిలా నవ్వింది డ్రెసప్ అయి మేడమెట్లు దిగుతున్న రాజారావుగారు ఈడు—జోడుగా వున్న ఆ యిద్దర్నీ ఆసక్తిగా చూశారు. ఆయన కళ్లలో ...ంతృప్తి కదలాడింది

''ఏమ్మా ! ఇంకేమైనా ఆలశ్యం వుం... అన్నారాయన

''ఏంలేదు డాడీ ! ఇప్పుడే వస్తాను '' ... పూలగుత్తి పట్టుకుని లోపలకి పరుగెత్తి... వాటిని తన గదిలో ఫ్లవర్‌వేజులో నీళ్లుపోసి అం... ధ్రదంగా పెట్టి తిరిగి వచ్చింది

''పద డాడీ ! నాదేం ఆలస్యంలేదు '' ...

ముగ్గురూ ఎక్కిన కారు బైలుదేరింది

హోటల్ 'బ్లూ స్టార్' రంగు, ర... లైట్లతో, వెలిగిపోతోంది దాని ఆవరణ... తళతళలాడే ఖరీదయిన కార్లు కిక్కిరిసి ని... వున్నాయి ! పగలంతా వ్యాపారపు గొడవ... బుర్రలు వేడెక్కిపోయిన ధనవంతులకి, ...రాకులలోనుంచి సేదదీర్చే స్వర్గం అది

రాజారావుగారి కారు అక్కడికివచ్చి ఆగిం...

''ఏమయ్యా ! ఎప్పుడైనా యిలా ... హోటల్స్‌కి వచ్చే అలవాటుందా !'' అని అడి... ఆయన

''లేదండీ !'' అన్నాడు రవి

''నిజం చెప్పు ! నేనేం అనుకోనులే !''

''ఎవరైనా ఏమైనా అనుకుంటారని, ... చెప్పేటందుకు భయపడే మనిషిని కాను నేను !''

జ్యోతి అతని వైపు ప్రశంసా దృక్కు... చూసింది

ముగ్గురూ కారు దిగి తమకోసం ప్రత్యే... రిజర్వ్ చేయించుకున్న టేబిల్‌వైపు నడిచారు

ముగ్గురూ కలిసి డిన్నర్ తీసుకోవటం పు... అవుతుండగా, యింతలో మైక్‌లోనుంచి ఎ... మెంట్ వినిపించింది !

''లేడీస్ అండ్ జెంటిల్‌మెన్ ! మీ అభి... నాట్యరాణి ! మిస్ రోజీ !'' స్టేజీ అంతా ... అయింది ! డ్రమ్స్ సుతారంగా మోగినా... రాజారావుగారు మిగతావాళ్లతో కలిసి చప్ప... కొట్టారు రవి మెల్లిగా చేతులు కలిపాడు

రాజారావుగారు రవివైపు వంగి తగ్గుస్వరం... ''చాలా వండర్‌ఫుల్ డాన్సరోయ్ ! ఆ... చూస్తుంటే వయసు మళ్లిన మాలాటివా... పునర్ యవ్వనం వచ్చినట్టుగా వుంటుంది !'' చెప్పారు

''ఐసీ !'' అన్నాడు రవి

డాన్స్ ప్రారంభమైంది ! రోజీ అధునాతన... వున్నా, ఏమాత్రం అసభ్యతలేని డ్రెస్‌లో మె... తీగెలా వుంది !


జ్యోతి తండ్రి చూడకుండా, టేబిల్ క్రి... నుంచి, రవి పాదాన్ని తన పాదంతో నొక్కింది !

రవి జ్యోతిని కళ్లతోనే బెదిరించాడు !

రోజీ అక్కడంతా కలియదిరుగుతూ డా... చేస్తోంది !

కూర్చున్నవారిలో ఒకరిద్దరు, తాగిన నిషా... గ్లాసులు చేతబట్టుకుని, సరసోక్తులాడుతూ ఆ... పట్టుకోబోయారు ! కానీ, రోజీ యుక్తిగా తప్పిం... కుని అక్కడనుంచి దూరంగా వున్న రాజారావు...






బిల్ దగ్గరకి వచ్చింది

రవి కళ్లు హఠాత్తుగా చురుగ్గా అయినాయి ! ని కనుబొమలు ముడిపడినాయి ! ఒక్క నిముషం చుట్టూ వున్న పరిసరాలు మర్చిపోయినట్టుగా మాడు ! రోజీ వైపే దిగ్భ్రాంతిగా, కళ్లప్పగించి స్తూ, కుర్చీలో నుంచి లేవబోయాడు !

అతని పైమరుపుని మరో రకంగా అర్థం ంకున్న రాజారావుగారు, నవ్వుకుంటూ సున్నితంగా ని చెయిపట్టి లాగి కూర్చోపెట్టారు

జ్యోతి ముఖం యీర్ష్యకు మారుపేరు ంది

రోజీకూడా రవిని చూడగానే, స్థబ్దురాలయి నట్టు బొమ్మలా నిలబడిపోయింది ! డ్రమ్స్ లు దద్దరిల్లేట్టు మోగుతున్నాయి ! వాయి లు సముద్రపు ఘోషలా అయినాయి ! కానీ క్షణికం మాత్రమే ! మరుక్షణంలో గిరుక్కున డనుంచి వెనక్కుతిరిగింది ! నాట్యం వేగం ంపు అయింది ! కానీ, ఈసారి ఆ ముఖంలో రుపు లేదు ! నవ్వులో జీవంలేదు !

హోటల్‌నుంచి బైటకి వచ్చేసరికి రాత్రి చాలా మ్దపోయింది.

"ఇంత పొద్దుపోయి ఎక్కడికి వెళ్తావు ? ఈ తికి మా యింట్లో పడుకో !" అన్నారు రాజా పుగారు

"అబ్బే లేదండీ ! ఒక ఫ్రెండ్‌కి తప్పకుండా ్తానని మాట యిచ్చాను ! వెళ్తాను." అన్నాడు

"ఇంకెక్కడి ఫ్రెండయ్యా ! ఈపాటికి నిద్ర మేవుంటాడు రేపు నీతరపున నేను క్షమార్పణ ్పకుంటానులే !" అన్నారు రాజారావుగారు

"పోనీ డాడీ ! ఆయనంత వెళ్లాలంటుంటే ందుకు బలవంతం చేస్తావు ?" అంది జ్యోతి ుకగా

రవి జ్యోతివైపు చూశాడు తర్వాత ఏమను ్నాడో ఏమో ! వచ్చి కారులో కూర్చున్నాడు

జ్యోతి ముఖం ప్రసన్నం అయింది

## 11

పదినిముషాల అనంతరం — రాజారావు



గారింట్లో—

రవి, జ్యోతి పడక గదిలో, కుర్చీలో, తల దించుకుని, నుదుటమీద, వేళ్లతో రాచుకుంటూ పరధ్యానంగా కూర్చుని వున్నాడు అతని మనసంతా అల్లకల్లోలంగా వుంది ! యిదెక్కడి విచిత్రం ! చచ్చిపోయిన మనుష్యులు బ్రతికివస్తారా ? మిస్ రోజీ సరోజ కావటం ఎలా సాధ్యం ! సరోజ ముగ్ధ రాలు ! పరాయి మగవాడు కనిపిస్తే పయిట నిండుగా కప్పుకుని, తలకూడా సాంతం ఎత్తని స్వభావం ! యింత చక్కగా నాట్యం చేయటం అనేది పూర్తిగా అసంభవం ! కానీ ఆ అమ్మాయి సరోజే అని నమ్మకంగా అనిపిస్తోంది ! తన కళ్ల ముందు చచ్చిపోయిన సరోజ మళ్లీ బ్రతికిరావటం కూడా అసంభవమేననిపిస్తోంది !

దీర్ఘాలోచనలో వున్న అతను గదిలోకి జ్యోతి రావటం గుర్తించనేలేదు

"ఏమిటంత దిగాలుగా కూర్చున్నారు స్నేహితుడి దగ్గరకు వెళ్లలేకపోయాననే బెంగా ?" అంది

రవి ఉలిక్కిపడ్డట్టుగా తలెత్తి చూశాడు.

జ్యోతి వెంటతెచ్చిన లుంగీ అతనికి అందిం చింది "లెండి బట్టలు మార్చుకోండి ఇప్పటికే ఆలస్యం అయింది ! యింకొంచెంసేపుంటే మీరు కూర్చునే కునికిపాట్లు పడేట్టున్నారు."

"అంత నిద్రమొహంవాణ్ణి కాదులెండి" అంటూ లుంగీ అందుకున్నాడు

దాని అంచు అనుమానంగా చూస్తూ, "కొంప దీసి మీదికాదుకదా ?" అన్నాడు

"అరె ! సరిగ్గా ఎలా ఊహించారు ? మా నాన్నగారి నైట్‌డ్రెస్‌లో మీరు చైనా మాంత్రికు డిలా వుంటారని యిది తెచ్చాను."

"కానీ—" యిబ్బందిగా చూశాడు

"ఏమిటి ? అభ్యంతరమా ! భలేవారండీ ! నేను మిమ్మల్ని చూసి చాలా డాషింగ్, మోడరన్ యంగ్‌మాన్ అనుకున్నాను మీక్కూడా ఉన్నాయా ఈ పాతచాదస్తాలు ! ఊ ! మీరుకూడా యింతేనన్న మాట ! పైకి మాటల్లో మాత్రం చాలా అధు నాతనం ! లోలోపల మనసుల్లో చూస్తే ఒట్టి సనాతనం ! ఏవండీ ! కట్టుకుంటారా ? మా డాడీని పిలవమంటారా ?"

"వద్దులెండి కట్టుకుంటాను" రవి గభాల్న లుంగీ లాక్కున్నాడు ఇప్పుడు ఆయన వస్తే, ఆ లెక్చర్ పూర్తి అయేసరికి తెల్లవారవచ్చు !

జ్యోతి ఫకాల్న నవ్వింది. నవ్వుతూనే వెళ్లి మంచానికున్న దోమతెర దించి అంచులు సరిచేసింది

"మంచినీళ్లు యీ టేబిల్ మీద పెట్టాను మీకు యింకేమీ అవసరం లేదుగా !"

"ఏం వద్దు థాంక్‌యూ !"

"మీ కేదయినా లోటు జరిగిందని తెలిస్తే మా నాన్నగారు చంపేస్తారు "

"మీ కలాటి ప్రమాదం ఏం రానివ్వను ధైర్యంగా వుండండి."

"హమ్మయ్య ! హామీ యిచ్చారుగా ! అయితే నిశ్చింతగా నిద్రపోతాను" వెళ్లబోతూ ఆగింది మెల్లగా వెనక్కు తిరిగి, అతని దగ్గరగా వచ్చింది

"ఏమండీ !" అంటూ సందేహంగా చూస్తూ, తటపటాయింపుగా ఆగిపోయింది

"ఏమిటి ?"

"మీకు — మీకు నిద్రలో లేచి నడిచే అలవా టుందా ?" అడగలేక అడిగింది.

"లేదు ఏం ? మీకు వుందా ?" అతను అనుమానంగా చూసాడు

జ్యోతి తల వూపింది

"చచ్చాం ! అయితే నేను తలుపులు లోపల గడియ వేసుకోవటం మంచిదేమో !"

"దట్స్ బెటర్ ! వస్తా "

జ్యోతి వెళ్లబోయి గుమ్మం దగ్గర మళ్లీ వెనక్కు తిరిగింది

"విష్ యూ వెరీ వెరీ స్వీట్ డ్రీమ్స్ "

"థ్యాంక్ యూ ! సేమ్ టు యూ !"

"మీకు కలలో ఎవరొస్తారో నాకు తెలుసు !"

"ఎవరు ?"

"మిస్ రోజీ !"

అతను చకితుడయాడు ! అయినా రెప్పపాటులో తమాయించుకున్నాడు

"నో ! మీరు పప్పులో కాలేసారు మళ్లీ ట్రై చేయండి "

"ఎవరొస్తారబ్బా !"

"మిస్ జ్యోతి వస్తుందని అనుకుంటున్నాను "

"ఆ ! పాపం !"

"కాదంటారా ? చూడండి మీ యింట్లో పడుకుంటున్నాను మీ లుంగీ కట్టుకుంటున్నాను మీరు తెచ్చిపెట్టిన మంచినీళ్లు తాగబోతున్నాను రాత్రికి మీరు నన్ను ఆవహిస్తారేమోనని భయంగా వుంది !"

"ఛీ ! పొండి !" జ్యోతి చెంపలు కెంపులు అయినాయి సిగ్గు ఆవరించగా సమాధానం చెప్ప లేకపోయింది మెరుపుల్లాంటి చూపులతో అక్కడి నుంచి పారిపోయింది రవి నవ్వుకున్నాడు ! జ్యోతితో మాట్లాడడంలో, యిదివరకు ఎన్నడూ ఎరగని ఏదో తియ్యదనం అతనికి అనుభూతి కలుగు తోంది ఆ అనుభూతి మరీ మరీ కావాలని మనసు

కోరుకోవడం కూడా అతను గుర్తించాడు

రవి బట్టలు మార్చుకుని – వచ్చి మంచం మీద పడుకున్నాడు తల(క్రింద చేయి పెట్టుకుని, పైకప్పుకేసి చూస్తూ ఆలోచనగా పడుకున్న అతనికి చాలాసేపటి వరకూ నిద్రపట్టలేదు అతని కళ్ల ముందు మాటిమాటికీ – రైలు(క్రింద పడి చచ్చి పోయిన సరోజ, డాన్స్ చేస్తున్న మిస్ రోజీ – ఈ దృశ్యాలు ఒకదాన్ని ఒకటి తరుముతున్నట్టుగా పరుగెత్తుతున్నాయి! చాలాసేపయిం తర్వాత – అతనికి నిద్రవచ్చింది! కళ్లు మూతలుపడినాయి!

* * *

నిద్రలో – రైలుపట్టాల వెంట అతను పరుగెత్తుతున్నాడు దూరంగా సరోజ నిలబడి వుంది. రైలు శబ్దంచేస్తూ ధన్ ధన్ మని రాకాసిలా వచ్చేస్తోంది! 'సరోజా!' అతను అరిచాడు రైలు వెళ్లిపోయింది! సరోజ మాయమైంది! అతను ఆర్తంగా (బిడ్జిమీద నిలబడి (క్రింద నీళ్లలోకి చూస్తున్నాడు (క్రింద సుళ్లు తిరుగుతూ (ప్రవహిస్తున్న నీళ్లలో మిస్ రోజీ వేయి (ప్రతిబింబాలుగా మారి డాన్స్ చేస్తోంది!

"సరోజా!" అతను పిలవాలనుకుంటున్నాడు చూస్తుండగానే నీళ్లన్నీ రక్తంగా మారినాయి! అతని మాట పెగలటంలేదు!

రవికి హఠాత్తుగా మెలకువ వచ్చింది! చటుక్కున లేచి కూర్చున్నాడు ఎదురుగా జ్యోతి అతని భుజాలుపట్టి కదుపుతూ పిలుస్తోంది! అతని నుదుటనిండా చెమటలు కారుతున్నాయి

"అబ్బ! ఏమిటా కేకలు ఏమైనా పీడకల వచ్చిందా?" అంది

రవి ముఖం తుడుచుకున్నాడు

జ్యోతి వెళ్లి గ్లాసుతో మంచినీళ్లు తెచ్చి అతనికి అందించింది

రవి గటగటా తాగేశాడు గ్లాసు పక్కన పెడుతూ, "బాగా అరిచానా?" అన్నాడు సిగ్గుగా

"ఏమో! మీ కేకకి మెలకువవచ్చి లేచి పరుగెత్తుకు వచ్చాను నేను టేబిల్‌లైట్ వేసి చూసేసరికి మీరు నిద్రలో మాట చెప్పలేనట్టు సతమతమౌతున్నారు నుదుటనిండా చెమటలు కారుతున్నాయి దగ్గరకువచ్చి తట్టి లేపాను! ఏమిటా కల! కొంపదీసి నేను భూతంలా రాలేదుకదా!" అంది.

రవి నవ్వాడు అతని కళ్లు హఠాత్తుగా జ్యోతిని పరిశీలనగా చూసాయి! గులాబీ రంగు నైట్ గౌన్‌లో, జుట్టు భుజాల మీదునుంచి పడుతుండగా జ్యోతి నిపుణుడైన శిల్పి అత్యంత యిష్టంతో శ్రద్ధగా మలిచిన బొమ్మలా వుంది!

"మీకంటే నేనే నయం! నిద్రలో లేచి నడుస్తానేగానీ, యిలా అరుపులతో అందరినీ హడలగొట్టను" అంది జ్యోతి నవ్వుతూ

"అందుకే పడుకోటానికి స్నేహితుడి గదికి వెళతానని అన్నాను" రవి నసిగాడు.

"మీకు నాకంటే మంచి స్నేహితులు వుండటానికి వీల్లేదు! నాకు చిన్నప్పటినుంచీ ఎక్కడికెళ్లినా, ఏ విషయంలోనైనా (ప్రథమ స్థానం నాదిగా వుండేలా చూడటం బాగా అలవాటు! మీరు గుర్తుపెట్టుకోండి తెలిసిందా?" జ్యోతి సీరియస్‌గా చెప్పింది

రవి తల వూపాడు

"ఇక పడుకోండి. తెల్లవారవస్తున్నట్టుంది" జ్యోతి లైటు తీసేసి తలుపులు చేరగిలవేసి వెళ్లిపోయింది.

## 12

సాయంత్రం అయింది!

రవి నీట్‌గా ముస్తాబు అయి, హోటల్ బ్లూ స్టార్‌కి వచ్చాడు! ఒక్కడే కూర్చుని డిన్నర్ తీసుకున్నాడు! అతని కళ్లు మాటిమాటికీ, అసహనంగా, చేతికున్న వాచీలో, టైమ్‌ని చూస్తున్నాయి ఎంతో దీర్ఘంగా టైం గడిచింది!

హోటల్ మేనేజరు మిస్టర్ దత్తు కంఠం మైక్‌లో మృదు గంభీరంగా వినిపించింది

రవి చూపులు చురుగ్గా అయినాయి

"లేడీస్ అండ్ జెంటిల్‌మెన్! ఈరోజు ఒంట్లో బాగుండని కారణంగా, మిస్ రోజీ డాన్సు చేయలేకపోతోంది అని చెప్పటానికి విచారిస్తున్నాను ఆమెకి బదులు సిలోన్ బ్యూటీ మిస్ సిల్వియా మీ కన్నులకి విందు చేయబోతోంది! మిస్ సిల్వియా!" అన్నాడు అందరూ చప్పట్లు కొట్టారు

రవి చేతులు కలపటం మర్చిపోయినట్టుగా, అచేతనంగా కూర్చుండిపోయాడు అతని ముఖం చెప్పలేనంత ఆశాభంగం పొందినట్టుగా వుంది

డాన్స్ (ప్రారంభమైంది! మిస్ సిల్వియా నాజూకైన శరీరాన్ని వూపుతూ, తళుకుల్లా చూపుల్ని అక్కడున్న అందరిమీదా విసురుతో[illegible]

ఒక్కనిముషం, సిగరెట్ నుసి, యాష్‌(ట్రే దులుపుతూ, దీర్ఘంగా, ఆలోచించిన అత మరుక్షణమే లేచి, మేనేజర్ దత్తు దగ్గరికి వెళ్లా[illegible] "మిస్ రోజీ అడ్రస్ యివ్వగలరా?" అని అడిగా[illegible]

దత్తు రవిని ఎగాదిగా చూశాడు

"ఈరోజు ఆవిడ ఒంట్లో బాగాలేదు [illegible] యువర్ లక్ నెక్స్ట్ టైమ్!" అన్నాడతను

రవి దవడ ఎముక ఆగ్రహం అణుచుకు[illegible]ట్టుగా కదిలింది

"క్షమించాలి! నేను రేపు ఉదయమే [illegible] పోతున్నాను ఆవిడని అర్జెంట్‌గా కలవాలి"

"అంత అర్జెంట్ అయితే ఫోన్‌లో మా[illegible]డండి" దత్తు నంబరు యిచ్చాడు

"ఆవిడ అపాయింట్‌మెంట్ తీసుకోకుం[illegible] వెళితే వాకిట్లో వున్న ఘూర్కా మిమ్మల్ని మరా చేస్తాడు జాగ్రత్త!" దత్తు హెచ్చరించాడు

హెచ్చరికలో అంతర్లీనంగా వున్న బెదిరింపు [illegible] చెవులు పసిగట్టకపోలేదు రవి ఫోన్ దగ్గ[illegible] వచ్చాడు

ఫోన్ రింగ్ అవగానే, అవతలనుంచి "హలో రోజీ స్పీకింగ్" అంటూ ఎంతో మృదువుగా [illegible]సించింది! సందేహంలేదు! ఆ గొంతు సరోజదే

"సరోజా! నేను రవిని మాట్లాడుతున్నాను అతని మాట పూర్తికాలేదు అవతలివైపునుం[illegible] క్షణం నిశబ్దం! ఆ తర్వాత వెంటనే 'సారీ! రాం[illegible] నెంబర్' అని ఫోన్ పెట్టేసిన ధ్వని వినిపించిం[illegible]

తర్వాత అతను ఎన్నిసార్లు చేసినా ఎంగే[illegible] అయిన ధ్వనే వినవచ్చింది

(ఇంకా వుం[illegible]

## మినీ ఇంటర్వ్యూ

'తెలుగు చిత్రాల్లో కూడా న్యూవేవ్ చిత్రాలు రావాలి! అంటే సెక్స్ చిత్రాలు కాదు! కొత్త తారలతో, కొత్త తరహా చిత్రాలు రావాలి! ఈ సమాజాన్ని బాగుచేయాలన్నా పాడుచేయాలన్నా...ఒక్క చలన చిత్రాలకే సాధ్యం!'



అన్నారు శ్రీ బాబు పూర్తిపేరు చోడిశెట్టి భగవతి ఆంజనేయబాబు కృష్ణాజిల్లా యువజనానాయకుడు బి కాం. వరకు చదివారు. బి ఎల్. చదివి లాయర్‌ని అవుతానన్నారు.

అభిమాన తారల గురించి చెబుతూ – '(శీకృష్ణుడుగా.. (శీరామునిగా, (శీ ఎన్. టి రామారావుకు సాటి ఎవరున్నారు? ఆయన అంతర్జాతీయ నటుడు! ఆయనే నా అభిమాన నటుడు!' అన్నాడు

కో ఎడ్యుకేషన్ చాలా మంచిది! రోడ్ రోమియో లు అంటే నాకు గిట్టదు! 'అమ్మాయిలు నిజంగా తలుచుకుంటే రోడ్ రోమియోల అల్లర్లను అరికట్ట గలరు!' అన్న అభి(ప్రాయం గలవాడు యీ యువకుడు

ఈ విద్యార్థి యువకుడు 'యువ నిర్మాత అయి తెలుగులో మంచి చిత్రం తీయాలన్నదే ఆశయం' అన్నాడు అందుకు తగిన స్తోమత శక్తి సామర్థ్యాలు సమకూర్చుకుంటున్నాడు ఎటువంటి న్యూవేవ్ చిత్రం తీస్తాడో వేచి చూడాలి

[గీతా ఫీచర్స్]

# సినిమా విశేషాలు

నంలో మార్చి మొదటివారమంతా సినిమావాళ్లు మకాం పెట్టారు.

సురేష్ మూవీస్ ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మిస్తున్న ''చక్రవాకం'' షూటింగు ఆ భవంతిలో జరిగింది. శోభన్‌బాబు–వాణిశ్రీ పాల్గొన్న మూడు పాటలు, మరికొన్ని సన్నివేశాలు అక్కడ చిత్రీకరించబడ్డాయి. ఈ చిత్రాన్ని డి. రామానాయుడు నిర్మించ, విక్టరీ మధుసూదనరావు దర్శకత్వాన్ని చేపట్టారు. ఈ చిత్రంలో ఎస్వీ రంగారావు, నాగభూషణం, పద్మనాభం, శ్రీధర్, చంద్రకళ, రాజసులోచన, కృష్ణకుమారి, కె. వి. చలం, జి. నర

వేణిలో కృష్ణంరాజుతో నటిస్తున్నది. ఈ చిత్రాలన్నిటిలో వెరైటీ వాణిశ్రీ కనిపిస్తుంది.

వాణిశ్రీని అగ్రనటి అని సంబోధించడానికి కారణం లేకపోలేదు. ఆంధ్రదేశంలో సినిమా చూచే ప్రేక్షకులు మాత్రమే గాక, సినిమా వాసన తెలియని వ్యక్తులుకూడా వాణిశ్రీ అంటే ఎంతో యిష్టంగా మాట్లాడడాన్ని నా చెవులార విన్న తరువాతనే 'అగ్రనటి' అని వ్రాయడానికి పూనుకొన్నాను.

## రవిరాజ్ ప్రొడక్షన్స్ !

''మరపురాని తల్లి'' చిత్రం వాణిశ్రీకి స్వంతం



పద్మప్రియ

''ఆడపిల్లల తండ్రిలో''

జయసుధ



## త్రిపాత్రాభినయం...

చాలకాలం తరువాత తెలుగులో ఒక మంచి చిత్రాన్ని చూశాను అన్న తృప్తి, ఆనందం నాకు ఏర్పడింది. ఆ చిత్రంలో మన శారద మూడు పాత్రలను పోషించింది. ''అమ్మమ్మ... అమ్మ... అమ్మాయి'' పాత్రల వైవిధ్యాన్ని ఆవిడ ఎంత సామర్థ్యంగా పోషించిందో, వర్ణించడానికి నా కలం చాలడంలేదు. అమ్మమ్మకు కావలసిన వణుకు, నిదానం; అమ్మకు కావలసిన గంభీరత, హుందాతనం; అమ్మాయికి కావలసిన చురుకు, హుషారును శారద అద్భుతంగా చూపెట్టింది. ఆమె నట జీవితంలో యీ చిత్రం కలికితురాయి అయితీరాలి. ఇంతకీ చిత్రం పేరు చెప్పాలిగా. ''రాధమ్మ పెళ్లి.'' ఈ చిత్రానికి కథను, కథనాన్ని, మాటలను సృష్టించిన దేవరోకాదు.

''తాత–మనవడు, సంసారం–సాగరం'' చిత్రాలను జనాకర్షణీయంగా రూపొందించిన దాసరి నారాయణరావే. ఆయనే ''రాధమ్మ పెళ్లి'' దర్శకుడు కూడా.

### నిర్మలకు వెరైటీ...

వదహారణాల ఆంధ్రత్వం వుట్టిపడే పాత్రలకు పరిపూర్ణ న్యాయం చేస్తూ వస్తున్న నిర్మలకు యీ చిత్రంలో పెద్ద వెరైటీ వేషాన్ని యిచ్చారు, కథకుడు దాసరి. స్వార్థం కోసం వచ్చిన సంసారంలో

లక్ష్మి ప్రధాన పాత్రధారులు. 'చక్రవాకం' నవలను అరికెపూడి కవుసల్యాదేవి వ్రాయ, సంభాషణలను ఆచార్య ఆత్రేయ సమకూర్చారు. సంగీతాన్ని మహదేవన్, ఛాయను బాలర్కే, కళను కృష్ణారావు, కూర్పును మార్తాండ్ నిర్వహిస్తున్నారు. 'చక్రవాకం' ప్రేమనగర్‌వలె వచ్చేందుకు యూనిట్ సభ్యులందరూ కృషి చేస్తున్నారు.

### శివాజీ నాయకత్వం !

''చక్రవాకం'' నవలను తమిళంలో శివాజీ – వాణిశ్రీలతో నిర్మించే ఉద్దేశ్యం తనకు వున్నట్టు సురేష్ అధినేత వెల్లడించారు. హిందీ ప్రేమనగర్ విడుదల కాగానే, తమిళ చిత్ర నిర్మాణం ఆరంభమవుతుందని ఆయన అన్నారు.

### అగ్రనటి ఆధిపత్యం !

ఆంధ్రుల అగ్రనటిగా విరాజిల్లుతున్న వాణిశ్రీని లక్ష్మి చిత్రవారి 'సత్యానికి సంకెళ్ళు' చిత్రంలో చూచిన తరువాత, ఆమెను ఎంత గొప్పగా వ్రాసినా, తక్కువే అవుతుంది. చిత్రం ఆద్యంతం తన నటనా వైదుష్యంతో లక్ష్మి పాత్రకు ప్రాణం పోసింది. ఆమె అందరినీ అధిగమించింది. ప్రతి సన్నివేశం పండించిన వాణిశ్రీని, చిత్ర విజయానికి ముఖ్య కారకురాలు అనడం సమంజసమే అవుతుంది. ఆమె చెప్పిన బుర్రకథ ఈ చిత్రంలో స్పెషాలిటీ. ఈ చిత్రంలో సత్యం పాత్రను కృష్ణ హుందాగా పోషించారు.

''సత్యానికి సంకెళ్ళు'' కథను దర్శకుడు

అన్న భావం యిప్పటికీ వున్నది కానీ, ఆ చిత్రం ఆమెది కాదు. ఆ చిత్రాన్ని కేశవ జయరావ్ నిర్మించారు. హీరోయిన్‌ని ఆరాధించే లక్షలాది ప్రేక్షకులలో ఈ జయరావ్ ఒకరు. ఆమె పేరును పబ్లిసిటీకోసం వుపయోగించుకొన్నారు. ఇప్పుడదే చిత్రాన్ని తమిళంలోకూడా నిర్మిస్తున్నారు. దాదాపు పూర్తయింది.

రాబోయే జూన్ నుండి తెలుగు చిత్రం షూటింగు ఆరంభమవుతుంది. అని రవిరాజ్ అధినేత ద్వారా తెలుసుకొన్నాను. కృష్ణ – వాణిశ్రీ ప్రధాన జంటగా నటించే ఈ చిత్రానికి కాశీనాథుని విశ్వనాథ్ దర్శకత్వం నిర్వహిస్తారట.

## మదరాసులో దొరబాబు

మార్చి 8 నుండి పదమూడు రోజులు మదరాసులో మకాం పెట్టారు, దొరబాబు. దొరబాబు అంటే నాగేశ్వరరావు అన్నమాట.

ఫణి మాధవీ కంబైన్స్ ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మిస్తున్న ''దొరబాబు'' చిత్రం షూటింగు మార్చి షెడ్యూలుతో యిన్‌డోర్ పూర్తయింది. లక్షన్నర ఖర్చుతో 'డెన్' సెట్టు వెయ్యబడింది. పిక్చర్ చూస్తుంటే ఏదో హాలీవుడ్ చిత్రమా అనిపిస్తుంది.

### ప్రేక్షకు లాశించే అక్కినేని

ప్రేక్షకులు తమ హీరోను ఏ విధంగా వుండాలని ఆశిస్తున్నారో అదే ... 'దొరబాబు'లో అక్కినేని సాధి... ...యుడు నిమి...

మళ్ళీ ఒక చిత్రం చెయ్యడానికి శోభన్‌బాబు అంగీకరించడం జరిగింది. అలాగే శారదకూడా తన అంగీకారాన్ని తెలిపింది. (ఈ సందర్భంలో ఒక చిన్న మాట.)

శోభన్‌కి సెంటిమెంట్సు లేవు అని కొందరు అంటూ వుంటారు. కాని అది అబద్ధం. అత్యవసర పరిస్థితులు వచ్చినప్పుడు, శోభన్‌బాబు లాగా ఆదుకునే వ్యక్తి మరొకరు లేరు. చిన్నపరెడ్డికి కబురు చేసి తను ఒక చిత్రంలో నటించగలనని చెప్పిన శోభన్‌బాబును నేను మనసారా అభినందిస్తున్నాను.

### చిత్రానికి పేరు మార్పు !

(శ్రీ లక్ష్మి ప్రొడక్షన్స్) ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మిస్తున్న చిత్రానికి ''అమ్మా నాన్నల పెళ్లి'' అని పేరు యిడినట్టు లోగడ వ్రాశాను. ఇప్పుడు ఆ పేరును మార్చబోతున్నట్టు నిర్మాత ఏ. పూర్ణచంద్రరావు చెప్పారు. ఈ చిత్రంలో శోభన్ పోస్టుమెన్‌గాను, శారద పంతులమ్మగాను వింత పాత్రలను పోషిస్తున్నారు. ఈ చిత్రానికి తాతినేని రామారావు దర్శకుడు.

### ధనం ముఖ్యమా ! ధ్యేయం ముఖ్యమా !

విజయనిర్మల, శ్రీవిద్య ఒకే కళాశాలలో చదువుకునే విద్యార్థినులు మాత్రమేగాక ఒకర్ని విడిచి మరొకరు వుండలేనంత స్నేహ ప్రియులు. విజయనిర్మల పేదపిల్ల. శ్రీవిద్య ధనవంతుల అమ్మాయి. ఇద్దరికీ సంఘం మీద, జీవితం మీద వ్యతిరేక అభిప్రాయాలున్నాయి. ధనమే ... మూలం అని శ్రీవిద్య వాదిస్తుంది. ధ్యేయమే ... ప్రాణం అని

సహజంగా నటించారంటే, నటించినట్టు అనిపించ లేదు.

"రాధమ్మ పెళ్లి!" చిత్రంలో కృష్ణ ధరించిన పాత్ర చిన్నదే అయినా, గొప్పగా చేసి, మన మనస్సుల్లో నిలిచిపోతాడు. సహాయ పాత్రలను పోషించిన రాజబాబు, రమాప్రభ, సత్యనారాయణ, కొమ్మినేని, పండరీబాయి, రేలంగి, రావు గోపాలరావు, చిట్టిబాబు ఉచితంగా నటించారు. ఈ చిత్రానికి కన్నప్ప, రమేష్‌నాయుడు, బాలు, నాగేంద్రరావు, రాజేంద్ర కుమార్ ముఖ్య శాఖలకు అధిపత్యం వహించారు. మొదటి ప్రయత్నంలో ఒక అపూర్వమైన చిత్రాన్ని అందిస్తున్న మావుళ్లయ్య, రామాతారకం ఎంతేని అభినందనీయులు.


## శారద వైవిధ్యం !

ఈ ఏడు శారదకు చాలా మంచిపేరు విస్తుంది. ఆమె ధరించే పాత్రలకు ప్రేక్షకుల సానుభూతి లభిస్తుంది. ప్రజలు కోరే శారద ప్రతి చిత్రంలో కనిపిస్తుంది. ప్రేక్షకులు వూహించని పాత్రలను కూడా ఆమె ప్రతిభావంతంగా పోషించింది. అదృష్టవశాత్తూ ఆమెకు యిష్టమైన పాత్రలు, క్లిష్టమైన పాత్రలు లభించాయి.

తులాభారంలో శారద ధరించిన పాత్రకు ఎంత పేరు వస్తుందో, లోకేశ్వరి ఆర్ట్ పిక్చర్స్‌లోని వేషానికి అంత పేరూ వస్తుంది. పల్లెపడుచుగా శారద ఎంత సానుభూతిని సంపాదిస్తుందో, సౌభాగ్యవతిగా అంతే సింపతీని ఆర్జించుకుంటుంది. ఇవన్నీ విడుదలయ్యేసరికి 'పూర్వశి' చిత్రం సగంపైగా అయి వుంటుంది. అందులో ఆమె ధరిస్తున్న రెండు పాత్రలకు నేలకు, నింగికి వున్నంత వ్యత్యాసం వున్నది. ఆమెకు నచ్చిన మరొక పాత్రను శ్రీ లక్ష్మి ప్రొడక్షన్స్‌లో పోషిస్తున్నది. బలిపీఠం నాయికగా శారద ఎంత బాగా సరిపోతుందో నవలా పాఠకులకు తెలియనది కాదు. ఇంతకీ నేను చెప్పదలచింది ఏమిటంటే శారద వెరైటీ వున్న వేషాలను మాత్రమే అంగీకరిస్తున్నది అనే నిజాన్ని.

## ముత్యాల భవంతిలో శోభన్ – వాణిశ్రీ

విజయవాడ సమీపాన జగ్గయ్యపేట వున్నది. అక్కడ ముత్యాల భవంతి వెలసియున్నది ఆ భవ



"సౌభాగ్యవతి" లో శారద, భారతి

కె. ఎస్. ప్రకాశరావు వ్రాశారు. గొల్లపూడి మాటలను రచించారు. ఇందులోని ముఖ్య పాత్రలను రాజబాబు, రమాప్రభ, సత్యనారాయణ, నిర్మల, చంద్రమోహన్, శుభ, రావుగోపాలరావు, మాడా పోషిస్తున్నారు. శుభ చేసిన కవాలి ఈ చిత్రంలో మరొక స్పెషాలిటీ. ఈ చిత్రాన్ని ఆర్. ఏకాంబరం, రామకృష్ణరావు నిర్మిస్తున్నారు. విజయా విడుదల.

### వాణిశ్రీ వదులుకున్న చిత్రాలు !

మనందరినీ తన నటనా చాతుర్యంతో మంత్రముగ్ధుల్ని చేసే వాణిశ్రీని ప్రేక్షకులు ఎక్కువ చిత్రాలలో చూడడానికి యిష్టపడతారు. కానీ, ఆమె తక్కువ చిత్రాలలో మాత్రమే నటించడానికి యిష్టపడుతుంది. ఎక్కువకాలం ప్రజాభిమానం పొందే పాత్రలను మాత్రమే ఆమె అంగీకరిస్తుంది. నాకు తెలిసి ఆమె వద్దు అన్న చిత్రాలు యిరవై వున్నాయి. ఇది పెద్ద త్యాగంగా నేను భావిస్తున్నాను.

### ఆవిడ ఒప్పుకొన్న చిత్రాలు !

తారకరామా పిక్చర్స్‌లో రామారావు సరసన నటిస్తున్నది. చక్రవాకం, మారుతీ, డి. వి. ఎస్. చిత్రాలలో శోభన్‌తో నటిస్తున్నది. సత్యానికి సంకెళ్లు, డి. బి. ఎన్., రంజిత్ మూవీస్, వెంకటరమణా పిక్చర్స్‌లో కృష్ణతో నటిస్తున్నది కృష్ణ గెటప్‌లో టిప్‌టాప్‌గా కనిపిస్తారు. ఇంతవరకు ఆయన వెయ్యని గెటప్స్ యీ చిత్రంలో చాలా కనిపిస్తాయి.

### పాత్ర స్వభావం !

వుదాత్తమైన పాత్ర. వంచనకు కొరడా దెబ్బనిచ్చే పాత్ర. చెల్లెలి కోసం ఏ త్యాగానికయినా సిద్ధపడిన పాత్ర. శృంగార నాయకుని పాత్ర. ఇలా చెప్పుకుపోతే దొరబాబును గూర్చి ఒక పుస్తకం వ్రాయొచ్చు. అక్కినేనికి మంజుల, చంద్రకళ, రాజబాబు, సత్యనారాయణ సపోర్టు నిచ్చే పాత్రలు. తాతినేని రామారావు దర్శకత్వంలో తయారయ్యే యీ చిత్రాన్ని రాజేంద్రప్రసాద్, సుబ్బారావు నిర్మిస్తున్నారు.

### ఉషశ్రీలో శోభన్‌బాబు !

ఉషశ్రీ నిర్మించిన మూడు చిత్రాలలో శోభన్‌బాబు కథానాయకుడిగా నటించారు "మానవుడు—దానవుడు" నటుడిగా శోభన్ అంతస్తును, నిర్మాతగా చిన్నపరెడ్డి హోదాను పెంచింది. తరువాత విధి ఆడించిన వింత నాటకంలో చిన్నపరెడ్డి పాత్ర ధరించవలసి వచ్చింది. కొంత నష్టపోవడం జరిగింది. అతని మీద చాలామందికి దయ, జాలి జనించింది.

తనతో చిత్రాలను నిర్మించిన చిన్నపరెడ్డికి విజయనిర్మల సమర్థిస్తుంది. ఇలా యిద్దరిపాత్ర ఘర్షణ పెరిగి విడిపోవడం సంభవించింది. ఈ ధన, ధాన్యాల ఘర్షణలో అంతిమ విజయం దేనికి దక్కింది? అనేది ప్రశ్నకు సమాధానం కావాలంటే "బంట్రోతు భార్య" చిత్రం చూడాల్సిందే. ధనానికి భర్తగా కృష్ణంరాజు, ధాన్యానికి నాథుడిగా చలం యీ చిత్రంలో నటిస్తున్నారు. ఈ చిత్రంలో అల్లు రామలింగయ్య గమ్మత్తయిన పాత్రను పోషిస్తున్నారు. చాలకాలం తరువాత 'పాతాళ భైరవి' బాలకృష్ణకు సరైన వేషం యీ చిత్రంలో లభించింది. ఈ చిత్రానికి దాసరి నారాయణరావు మాటలను వ్రాసి, డైరెక్టు చేస్తున్నారు.

డైలాగు ప్రాముఖ్యం వున్న "బంట్రోతు భార్య" చిత్రం చూసేవాళ్లచేత నవ్వుల వర్షం కురిపించక మానదు. ఏడిపించే సంభాషణలు మాత్రమేగాక, నవ్వించే మాటలను కూడా దాసరి వ్రాయగలరు అని యీ చిత్రం నిరూపిస్తుంది.

### జంట తెచ్చిన తంటా !

విజయలలిత, గిరిబాబు బస్సులో ప్రయాణం చేస్తుంటారు. దారిలో బస్సు చెడిపోయింది. ప్రయాణికులందరూ తలొకవైపుగా వెళ్లారు. గిరిబాబు, విజయలలిత ఒకచోట చేరారు. అక్కడ ఒక జంట ముద్దుపెట్టుకోవడాన్ని ఈ యిద్దరూ చూశారు. ఆ క్షణమే వీళ్లిద్దరిలో వింత భావాలు మొలకెత్తాయి. అంతలో 'గులాబీపువ్వులు కొనండి సార్' అంటూ డైరెక్టరు సింహాచలం అక్కడికి వచ్చి, వాళ్లచేత 'అవుట్‌డోర్ ఆట' కూడా ఆడించాడు. దానితో వాళ్లు నిజంగానే ప్రేమలో పడ్డారు. ఒళ్లు పరవళ్లు తొక్కాయి. ఊహలు ఎక్కడికో పరుగెత్తాయి. ఇద్దరూ క్షణమొక యుగంగా భావించారు.

"ఇప్పటిదాకా యిద్దరం ... ఇటుపైనా ఒక్కరం" అంటూ శృంగార సామ్రాజ్యాన్ని తమ అధీనం చేసుకొన్నారు గిరిబాబు, విజయలలితలు ఈ తమాషా దృశ్యం లావణ్య పిక్చర్స్‌వారి "అనగనగ ఒక తండ్రి" చిత్రంలో కనిపిస్తుంది. పత్రికా రచయిత, పంచాంగ రచయిత, దిన వారఫలాల రచయిత, నవలా రచయిత అయిన మహేష్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి సి. ఎస్. రావు దర్శకుడు.

"అనగనగా ఒక తండ్రి" చిత్రంలో కృష్ణంరాజు, భారతి, గుమ్మడి, సావిత్రి, రాజబాబు, రమాప్రభ, నాగభూషణం, సూర్యకాంతం, అల్లురామ



''చందన''లో జయంతి

లింగయ్య, పుష్పకుమారి ప్రధాన పాత్రధారులు. ఈ చిత్రానికి దాసం మాటలను, చక్రవర్తి సంగీతాన్ని, జి. కె. రాము ఛాయను, హనుమంతరావు కూర్పును నిర్వహిస్తున్నారు.

స్వర్గీయ చిత్తూరు వి. నాగయ్య నటించిన ఆఖరి చిత్రం యిది. ఇందులో ఆయన ధరించినది 'ఆశ్రమ పెద్ద' వేషం.

### శ్రీనివాస ఫిలిమ్స్ ఇంటర్నేషనల్ !

మార్చిలో ఆవిర్భవించిన మరొక నిర్మాణ సంస్థ యిది. దీనిని వేరి సమీర్‌కుమార్ స్థాపించారు. ఊర్వశి శారద మలయాళంలో నిర్మించిన ''భద్రదీపం'' కథను కొని, తెలుగులో తల పెట్టారు. ఈ చిత్రానికి బొల్లిముంత మాటలను, రాజేశ్వరరావు సంగీతాన్ని, ముంగర ప్రొడక్షన్ను నిర్వహిస్తారు.

శ్రీనివాస ఎంటర్‌ప్రైజెస్ పేరిట భారతీయ చిత్రాలను విదేశాలలో పంపిణీచేస్తూ, అక్కడి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలను ఆకర్షించాడు ఈ సమీర్‌కుమార్. గత ఏడు హేమమాలిని అమెరికా పర్యటనకు కర్తృత్వం వహించిన మనిషికూడా ఈ సమీర్‌కుమారే.

### కొత్త దర్శకుడు !

చిరంజీవి సమీర్‌కుమార్ తలపెట్టిన చిత్రానికి గంగాధర్‌ను దర్శకుడిగా పెట్టుకొన్నారు. తన స్నేహితుడికి ఒక మలుపును తేవడానికి సమీర్ కుమార్ ఈ పని చేశారు.

చిరంజీవి గంగాధర్ ప్రముఖ దర్శకులవద్ద ఎనిమిదేండ్లు శుశ్రూష చేశాడు. బి. ఏ. సుబ్బారావు, కె. ఎస్. ప్రకాశరావు, వి. మధుసూదనరావు వద్ద నేర్చిన పాఠాలు వృధా పోతాయా ?

ఈ చిత్రంలో కృష్ణంరాజు, శారద ముఖ్య పాత్రలను పోషించగలరని నిర్మాత చెప్పారు.

# సినిమా

### బాబ్ అండ్ బాబ్ ప్రొడక్షన్స్ !

ఆంధ్రుల అభిమాన హాస్యనటుడు రాజబాబు వ్రాసిన ఒక ఉదాత్తమైన కథను, ఈ సంస్థ చలన చిత్రంగా నిర్మిస్తున్నది. ఈ సంస్థకు డి. కుమార్ అధినేత. ఈ కుమార్ ఎవరోకాదు ''నాటకాల రాయుడు, వింతసంసారం'' చిత్రాల నిర్మాత డిడ్డి శ్రీహరిరావు కుమారుడు.

### ఎవరికి వారే యమునా తీరే

రాజబాబు సృష్టించిన కథ పేరు యిది. జీవితం క్షణభంగురం. ''ఈ ప్రపంచంలో ఎవరు, ఎవరికి స్వంతమో, ఎవరికి ఎవరు బంధువులో చెప్పడం మన తరమా ? సృష్టించిన భగవంతుడు మనల్ని ఆటబొమ్మలు చేసి ఆడిస్తున్నాడు. ఆయన చేతిలో మనం కీలుబొమ్మలం. ఈ మాయా జగత్తులో ఎవరికివారే యమునాతీరేగా ప్రవర్తిస్తారు. అంతా మిధ్య'' అనెడి నిరక్షర సత్యాన్ని చాటిచెప్పే కథ యిది. ఈ చిత్రానికి దాసరి నారాయణరావు మాటలను, తెర కథను, దర్శకత్వాన్ని చేపట్టారు. ప్రధాన పాత్రలను రాజబాబు, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, అల్లురామలింగయ్య, చిట్టిబాబు పోషిస్తారు.

### అమ్మాయి కావాలి

పై చిత్రంలో కథానాయిక పాత్రను పోషించ డానికి కొత్త అమ్మాయి కావాలి. పదహారు–ఇరవై మధ్యన వుండే అమ్మాయిలు దర్శకుడు దాసరి, 14, నార్త్ క్రిసెంట్ వీధి, మదరాసు–17 కి తమ ఫోటోలను, నటనా అనుభవాన్ని వివరిస్తూ ఉత్తరాలు వ్రాయవచ్చు.

### సత్యనారాయణ ద్విపాత్రాభినయం

దేవి ఆర్ట్స్ నిర్మిస్తున్న ''ధనవంతులు – గుణవంతులు'' చిత్రంలో సత్యనారాయణ ద్విపాత్రాభినయం ప్రత్యేక ఆకర్షణగా వుంటుందట. కృష్ణ విజయనిర్మల పోటీపడి నటించారట. ప్రేక్షకుల నాకట్టుకునే పాత్రను దేవిక పోషించిందట. ఈ చిత్రంలో రాజబాబు, రమాప్రభ, రాజసులోచన, మిక్కిలినేని, అల్లురామలింగయ్య ముఖ్య పాత్రధారులు. ఈ చిత్రానికి కె. వరప్రసాదరావు దర్శకుడు.

### జమున ద్విపాత్రాభినయం

శుభలక్ష్మి ప్రొడక్షన్స్ నిర్మించిన ''పెద్దలు మారాలి'' చిత్రంలో జమున ద్విపాత్రాభినయం ప్రత్యేక ప్రశంసలను అందుకొంటుంది. ఈ చిత్రంలో గోపాలం సంగీతాన్ని ప్రజలు మెచ్చుకోవడం జరుగుతుంది. ప్రతి యింటివాడు, యిల్లాలు చూడదగిన కథాంశం యీ చిత్రంలో వున్నది. పెద్దల పెంపకం ఎలా వుండాలి ? పిల్లల భవిష్యత్తును కాపాడేందుకు పెద్దలు ఎలా ప్రవర్తించాలి ? అనెడి మంచి సూక్తులను ఈ చిత్రం అందిస్తుంది. ఈ చిత్రంలోని మూడురకాల కుటుంబాలకు కృష్ణ, జమున; గుమ్మడి — అంజలీదేవి; నిర్మల — రమణారెడ్డి ప్రాతినిధ్యం వహించారు. డి. ఎల్. నారాయణ నిర్మించిన ఈ చిత్రానికి పి. చంద్రశేఖరరెడ్డి దర్శకుడు.

### మాంగల్య భాగ్యం

హాస్యనటుడు పద్మనాభం ప్రారంభించిన ఫక్తు కుటుంబ చిత్రం యిది. ఆయనే ఈ చిత్రానికి దర్శకుడు. ఇదే చిత్రం తమిళ భాషలో ''పత్తుమాదబందం'' పేరిట విడుదలై, అన్ని తరగతుల ప్రేక్షకులను ఆకట్టుకొనింది. మహానటి



''ధనవంతులు—గుణవంతులు''లో [illegible]

# సినిమా



''సీతారాములకథ''లో రాజశ్రీ, విజయ

భానుమతి నటనకు తమిళ జనం జోహారు చేసిన చిత్రం యిది.

''స్త్రీ అమృతాన్ని చిలికించమాగలదు ... అగ్ని పర్వతంగా మారనూగలదు. అయినవాళ్లకు అన్నీ త్యాగం చెయ్యగలదు. ఆత్మాభిమానం దెబ్బతినడానికి అవకాశం యివ్వదు. అబల అని అధికారం చెలాయిస్తే, సబలగా తన ధర్మాన్ని నెరవేర్చగలదు...'' యిన్ని గుణాతిశయాలను గొన్న పాత్రయే బహుముఖ ప్రజ్ఞావంతురాలు భానుమతి పోషిస్తున్నది. ఈ చిత్రానికి అప్పలాచార్య రచనను, కోదండపాణి సంగీతాన్ని, సురేంద్రనాథరెడ్డి కూర్పును నిర్వహిస్తున్నారు.

## పద్మనాభం ద్విపాత్రాభినయం

''మాంగల్య భాగ్యం'' చిత్రంలో పద్మనాభం, రమాప్రభ ద్విపాత్రాభినయం చేస్తున్నారు. ముఖ్య పాత్రలను కృష్ణంరాజు, జగ్గయ్య, చంద్రమోహన్, ప్రభాకరరెడ్డి, జయంతి, శుభ, వెన్నిరాడై నిర్మల పోషిస్తున్నారు. ఈ చిత్రం అయిన తరువాత ''సంఘం మారాలి'' ప్రారంభమవుతుంది, అన్నారు పద్మనాభం.


## సీతారాముల కథ

ప్రేమాలయా మూవీస్ నిర్మించిన ''సీతా రాముల కథ'' చిత్రాన్ని చూశాను. ఈ చిత్రాన్ని ఎం. మల్లికార్జునరావు శిష్యుడు శ్రీనివాసులురెడ్డి డైరెక్ట్ చేశాడు. చిత్రీకరణలో ఎంతో నేర్పును ప్రదర్శించాడు. గురువును మించిన శిష్యుడు అనిపించాడు. ఈ చిత్రంలో దేవరాజ్ చూపిన ప్రజ్ఞా ప్రభావాలు ప్రజలను ఆకర్షిస్తాయి. కెమరాతో ఎన్నో మ్యాజిక్కులు చూపెట్టాడు యీ దేవరాజ్. ఈ చిత్రంలో కథానాయికగా వై. విజయ నటించింది. ఈ అమ్మాయిలో ఎంత నటనా ప్రతిభ దాగియున్నదో ''సీతారాముల కథ'' చూచినప్పుడు అర్థమైంది. కొన్నిచోట్ల శారదను అనుకరించడానికి ప్రయత్నించింది. చిత్రంలో యాక్టింగ్ వరకు తీసుకుంటే, విజయ మార్కులు కొట్టేస్తుంది. కథానాయకుడి పాత్రను గీత ప్రసాద్ ధరించాడు. బరువైన సన్నివేశాలలో ఘనంగా నటించాడు. శృంగార దృశ్యంలో మొనగాడు అనిపించాడు. ఈ చిత్రంలో నాగభూషణం క్యారెక్టర్ యాక్టింగ్ జనానికి నచ్చుతుంది. విలన్‌గా రామమోహన్ నటించాడు. శంకర్ పాటలలో రెండు శ్రోతలను వుర్రూత లూగిస్తాయి.

ఒక మంచి దర్శకుడిని అందిస్తున్న దేవరాజ్‌ను అభినందిస్తూ, యింకా కృషి చేసి మంచి దర్శకుడు కావాలి అని శ్రీనివాసులురెడ్డిని ఆశీర్వదిస్తున్నాను.

## శ్రీ రాధా సుధా ప్రొడక్షన్స్!

ఆంధ్ర దేశంలో ఎందరినో ఆపదల్లో ఆదుకున్న ధర్మమూర్తి, మరెందరికో పెండ్లి, వుపనయనాలు చేయించిన సత్యమూర్తి అని చింతపల్లి శ్రీరాములు నాయుడును ప్రశంసిస్తారు. అట్టి గుణసంపదను బడసిన వ్యక్తికి చిత్ర నిర్మాణంపై మోజు ఏర్పడింది. ఆయన స్థాపించిన సంస్థ యిది. ఈ స్థాపనకు ముఖ్య కారకుడుగా వున్న వ్యక్తి మరొకరు వున్నారు. ఆయన



పేరు నల్లంరెడ్డి ప్రసాద్. చిత్ర పరిశ్రమలో యిరవై ఏండ్ల సర్వీసు వున్న మనిషి. ఈ సంస్థ తలపెట్టిన మొదటి చిత్రానికి కృష్ణ నాయకత్వాన్ని, చంద్రశేఖరరెడ్డి దర్శకత్వాన్ని నిర్వహిస్తారు. ప్రధాన పాత్రలను భారతి, అంజలీదేవి, సత్యనారాయణ, చంద్రమోహన్, రమాప్రభ పోషిస్తారు.

## పి. సి. రెడ్డి నవలా చిత్రం

''రాగవిపంచి'' నవల శ్రీధర వ్రాసిన విషయం, అది ఎంత పాఠక ఆదరణ పొందిన విషయం మీకు తెలియనిది కాదు. ఆ నవలను గుడివాడ వెంకట రమణా పిక్చర్స్ చలన చిత్రంగా నిర్మించడానికి నిర్ణయించింది. ఈ నవలా చిత్రానికి పి. సి. రెడ్డి దర్శకుడు. అనురాధగా వాణిశ్రీ, సారథిగా కృష్ణ నటిస్తారు.

## ఛల్ మోహన రంగా

'బాబీ' లాంటి ఒక కథ. యువకుల నుంచీ వృద్ధుల వరకూ — ఏ సొదా లేకుండా ఆకర్షించగలిగేది. 'ఛల్ మోహన రంగా' అంటూ అందరూ ఖుషీగా ఆనందించగలిగే సుఖ సంసార కథ.

మహా కవీంద్రుడు రవీంద్రనాథ్ టాగూర్ వ్రాసిన ఒక విచిత్ర సంసార యితివృత్తాన్ని ఆధారం చేసుకుని శ్రీ వి. ఆర్. శృంగారం యీ చిత్ర కథను వ్రాశారు. ప్రముఖ రంగస్థల నటులూ, వాణీ ట్రాన్సుపోర్టు కంపెనీ అధినేతలైన శ్రీ టి. వి. రమణమూర్తిగారు టి. వి. ఆర్. పిక్చర్స్ బేనర్‌లో రంగుల్లో రమణీయంగా ఈ దృశ్య కావ్యాన్ని తీసే సన్నాహాలు కావిస్తున్నారు. శ్రీ వి. ఆర్. శృంగారం, శ్రీ కె. చక్రధరరావుగారలు చురుకుగా కార్యకలాపాలను చేస్తున్నారు.

—శ్రీనివాస్

సీరియల్

# మమతల వంతెన

ఉమాశశి

(గత సంచిక తరువాయి)

లతను మోహన్‌కి, ఆనంద్‌కి పరిచయం చేశాడు మర్నాడు లత చాలా కలివిడి మనిషి ఎప్పుడూ గలగల నవ్వుతూ ఆ నవ్వు పువ్వులు చుట్టు పక్కల పంచుతుంది లత మోహన్‌కి చాలా నచ్చింది

ఆ షాపులో తన క్కావలసిన దుస్తులన్నీ కొనుక్కుని వాళ్ళ ముగ్గురి దగ్గర సెలవు తీసుకుని ఇంటి కెళ్ళిపోయింది

"ఓహ్ నిషా విస్కీ లాంటి మనిషి" అన్నాడు మత్తుగా మోహన్ లత వెళ్ళినవైపే చూస్తూ.

కృష్ణ, ఆనంద్ మొహాలు చూసుకున్నారు

"మోహన్! ఏమిటిలా తయారయ్యావు ?" ఆనంద్ బాధగా అడిగాడు

'ఓ సారీ మీరిద్దరూ వున్న సంగతే మరిచా చూశారా, ఆ నిషా అలాంటిది ఆ మనిషి పక్కనుంటే ఇంక బుద్ధి ఎందుకు భాయ్" అన్నాడు మోహన్ అంటూ అంటూనే ఇంటికెళ్ళిపోయాడు

* * *

శనివారం మధ్యాహ్నం మూడు కొడుతుండగా లత షాపుకి వచ్చింది మోహన్ ఒక్కడే వున్నాడు అక్కడ ఆరోజు

"హలో అయాం సారీ మీ పేరు మరిచిపోయాను కృష్ణ లేరూ ?"

లతను చూడగానే మోహన్ ఒళ్ళుమరిచిపోయాడు

"కృష్ణ ? లేదు అతనిది వేరే షాపు అయినా మా షాపుకు రాకూడదా ? నా పేరు మోహన్."

నవ్వింది "అబ్బే రాకూడదని ఏంలేదు."

"మరయితే అక్కడే నిలబడ్డారేం ? రండి లోపలికి, రండి కూర్చోండి" ఆహ్వానించాడు మోహన్

"ఇవాళ చాలా ఖాళీగా వున్నారే, జనం రావటంలేదా ?"

"ఎక్కువగా లేరండి .. ఎవరో ఒకరూ ఇద్దరూ ఇంతకీ కృష్ణతో ముఖ్యమైన పనా ? కావాలంటే ఫోన్ చెయ్యండి" అన్నాడు మోహన్ ఫోన్ చూపుతూ

"పెద్ద పనేమీ లేదండీ, నా డ్యూటీ అయిపోయింది కాలక్షేపానికి వాళ్ల ఇంటికి వెడదామని అంతే. ఏం తోచటంలేదు."

"అలాగా ? పదండి వెడదాం" లేచాడు మోహన్

'అరె మీరు షాపు వదలి రావడమేమిటీ ? ఎడ్రసు చెప్పండి నేను వెడతాను"

"ఫర్వాలేదు రండి నేను తీసికెడతా కొట్లో కుర్రాడు వున్నాడుగా! మనం వెడదాం పదండి"

లతను వదలబుద్ధిపుట్టలేదు మోహన్‌కి వీళ్లిద్దరూ వెళ్లేసరికి రాధాకృష్ణ చాలా పనిలో వున్నాడు

"రండి. రండి మీరిద్దరూ ఎలా కలిశారు?"

"మీరున్నారేమోనని ఆ షాపుకి వెళ్లాను వీరు ఇక్కడికి తీసుకొచ్చారు" అంది లత, మోహన్‌ని చూపుతూ

"అలాగా రండి కూర్చోండి"

"మీరు చాలా పనిలో వున్నట్లున్నారే"

"అబ్బే కొంచం ఒక్క అరగంట ఆగితే పనయిపోతుంది" చకచక ఆ పుస్తకాలు చూస్తూ అన్నాడు రాధాకృష్ణ

ప్రతి శనివారం అకవుంటు పుస్తకాలు, బిల్ పుస్తకాలు చూస్తాడు ఆనంద్ ఇద్దరూ కలిసి లెక్క చూసుకుంటారు. ఏ పనైనా మానొచ్చుగాని శనివారం శనివారం ఆ పనిలో మాత్రం ఇంచుమించు జరక్కూడదు ఆనంద్‌కి అందుకే రాధాకృష్ణకూడా ఆ పనిలో ఎక్కువ శ్రద్ధ చూపుతాడు

"అంత తొందరపడటం ఎందుకు మీరు ?"

"అబ్బే కొంచెమే" అన్నాడు రాధాకృష్ణ పుస్తకం వైపు చూస్తూ.

**జరిగినకథ:** జూనియర్ ఇంజనీరు రాధాకృష్ణ రిట్రెంచిమెంటులో నిరుద్యోగి అవుతాడు. స్వంత ఊళ్ళోనే డాక్టర్ శివరాం దగ్గర డ్రైవరుగా చేర్తాడు పరిస్థితి తెలుసుకున్న డాక్టరు అతన్ని స్నేహితునిగా చూసుకుంటుంటాడు శివరాంకి పక్షవాతం వచ్చి ఆయన కుటుంబం కాకినాడ వెళ్లిపోటుంది ఉద్యోగాన్వేషణలో ఉన్న రాధాకృష్ణ మోహన్ ఆత్మహత్యా ప్రయత్నాన్ని గ[illegible]ని ఆనంద్ రాసిన ఉత్తరం అందుతుంది [illegible]కృష్ణ వాల్తేరు వెళ్తాడు వ్యాపారంలో [illegible]ని ఆనంద్ చేసిన సూచనని అంగీకరిస్తా[illegible] స్నేహితులు ముగ్గురూ వ్యాపారం ప్రారంభిస్తారు. మోహన్ భార్య సావిత్రి ఉద్యోగంకోసం కాకినాడ వెళ్తుంది. రాధాకృష్ణకి కొడుకు పుడతాడు. మోహన్ తాగుడుకి బానిస అవుతాడు డాక్టర్ శివరాంగారి అమ్మాయి లత కన్పిస్తుంది రాధాకృష్ణకి మిత్రుల్ని పరిచయం చేద్దామని వాళ్ల షాపు అడ్రస్ యిచ్చి ఆమెని మర్నాడు రమ్మని చెప్తాడు.

"అంత తొందర పనేం లేదు కృష్ణా! ఇవాళ మీ ఇంటికి వద్దామనుకున్నాను మీ బాబును చూడ్డానికి మోహన్ దారి చూపుతారు మీ ఇంటికి మేం వెడతాం మీ ఇంటికి మీరు పని ముగించుకుని తీరిగ్గా రండి" అంది లత

"అరరే ఈ రోజు మా శారద కేదో పేరంటం వున్నట్లుంది ఉండండి ఫోన్ చేసి చెప్తాను మీ రొస్తున్నట్లు పేరంటం మానేస్తుంది" అన్నాడు రాధాకృష్ణ ఫోనందుకుంటూ

"అబ్బే అలా ఎందుకు? పేరంటం మానడం ఏం బావుంటుంది ? నేను మరోసారి వస్తాను"

"అరె అదేమిటీ ? పేరంటానికి కాస్త ఆలశ్యంగా వెడుతుంది మించిపోయిందేమిటీ ?" కృష్ణ నొచ్చుకుంటున్నట్లు అన్నాడు

"అదే నేనూ అంటున్నాను మించిపోయిందేమిట్లే ? నేను మరోసారి వస్తాను మీ పని కానివ్వండి నేను వెడతా"

"ఉండండి నా పని రాత్రికి చూసుకుంటాను అలా సినిమాకు వెడదామా ?" అన్నాడు రాధాకృష్ణ

"మీరు పనెందుకు చెడగొట్టుకోవడం ? నేను వెడతాలెండి" అంది లత

"ఒరె కృష్ణా! నువ్వుండరా లతకి నేను కంపెనీ ఇస్తా" అన్నాడు మోహన్

"ఓ కె. కృష్ణా, మరోసారి కలుద్దాం" అంటూ లత వెళ్ళిపోయింది మోహన్ వెంట

సన్నగా నిట్టూర్చాడు రాధాకృష్ణ ఎందుకో లత మోహన్ వెంట వెళ్లడం నచ్చలేదతనికి కానీ పరిస్థితి అలా వచ్చింది చూద్దాం అనుకున్నాడు

## 16

ఆ తర్వాత చాలా రోజులదాకా రాధాకృష్ణను కలవలేకపోయింది లత పని తొందరవల్ల అలాగే రాధాకృష్ణకీను అతనికీ పని ఎక్కువయింది ఏవో కొన్ని పన్నుల గొడవ ఆఫీసులచుట్టూ తిరగడం అలా అలా కొన్నిరోజులు గడిచిపోయాయి కానీ మోహన్ మాత్రం లతకి బాగా దగ్గరయాడు లత కూడా మోహన్ అంటే ఇష్టం చూపుతోంది మోహన్ చక్కనివాడే కాక కబుర్లు బాగా చెబుతాడు నవ్వుతాడు, నవ్విస్తాడు ఒకరికొకరు దగ్గరయారు ఒకనాడు మాటల సందర్భంలో "తాగినవాళ్లంటే నాకు చాలా అసహ్యం" అంది లత దిమ్మెరపోయాడు మోహన్

"అంటే తాగేవాళ్లంటే మంచివాళ్ళు కారని మీ ఉద్దేశమా ?"

"మంచి చెడ్డా అనేదికాదు అసలా వ్యసనం అలవరచుకోవడం మానసిక దౌర్బల్యం తాగుడికి బానిసయిన వాళ్లంటే చెడ్డ అసహ్యం అంతే ఏం అలా అడుగుతున్నారు ? కొంపదీసి మీరుగాని తాగుతారా ?" లత నవ్వుతూ అడిగింది

"ఏం ? తాగితే నా స్నేహం మానేస్తారా?"

"తప్పకుండా మీ నీడయినా సోకనివ్వను మీ మొహం చస్తే చూడను" రక్కున సమాధానమిచ్చింది లత.

ఏం మాట్లాడలేదు అతను

"అలా మవునం వహించారేం ? మీరు తాగుతారా ?"

"ఛ నేనా ? .. ఛ. ." తడబడ్డాడు మోహన్

మరో విషయంమీదకి వెళ్లింది సంభాషణ

ఆ క్షణంనుంచీ మోహన్ తాగడం మానేశాడు. మనిషి స్వతహాగా మంచివాడు తాగుతూ తాగనని అబద్ధం చెప్పడానికి అతని మనసొప్పలేదు అదీకాక లతలోని నిషా మోహన్‌లో చాలా బాగా ప్రవేశించింది ఆమె నిప్పులో దూకమంటే దూకడానికి సిద్ధంగా వున్నాడు తను

* * *

మోహన్ పనిలోకి సరిగా రావడంలేదు ఎప్పుడు ఇంట్లో అడిగినా లేడనే వార్త ఆనంద్‌కి విసుగేసింది ఎంతకని చెప్పిచూస్తాడు వరసగా వారంరోజులు పనికిరాలేదు ఆనంద్, కృష్ణ కలిసి మోహన్ ఇంటికి వెళ్లారు అతని తల్లిదండ్రులు ఒకటే గోల

'ఆ అమ్మాయెవరో పెద్దింటి పిల్లలాగే కనబడుతోంది బాబూ రోజూ ఇద్దరూ కలిసి ఎక్కడికో పోతున్నారు ఏ ఊరెళ్లాడో ఏమో వారం రోజులయింది వెళ్లి ఊరెడుతున్నానని మాత్రం చెప్పివెళ్లాడు " మోహన్ తండ్రి చెప్పుకొచ్చాడు

"ఆ అమ్మాయి చాలా మంచిది మావాళ్ళమ్మాయే నే కనుక్కుంటాలెండి మీరేం బాధపడకండి" కృష్ణ నచ్చచెప్పాడాయనకి

"ఏం చెప్తావో బాబూ! వీడొట్టి ఛండాలంగా తయారవుతున్నాడు సావిత్రి ఉంటే బావుండిపోను" అన్నాడాయన

నిజమే!

కొంతసేపు కబుర్లు చెప్పి ఇద్దరూ వచ్చేశారు

"ఎవర్రా ఆ అమ్మాయి ?" ఆనంద్ కృష్ణని అడిగాడు వీధిలోకి వచ్చాక

"అదే ఆ రోజు పరిచయం చెయ్యలేదూ! డాక్టర్ శివరాంగారి అమ్మాయి. లత"

"ఓహో నిషా గిషా అంటూ మనవాడు..." గుర్తుకొచ్చింది ఆనంద్‌కి

"ఒరే కృష్ణా! ఆ రోజే ఆ పిల్లమీద కన్నేసినట్లున్నాడు మనవాడు"

"ఏమిటో! ఇల్లాగయ్యాడేమిట్రా వీడు ? ఏదో చెయ్యాలి" అన్నాడు కృష్ణ తల పంకిస్తూ

* * *

ఆ మర్నాడు మోహన్ దగ్గర్నుంచి ఆనంద్‌కి ఉత్తరం వచ్చింది లతతో కలిసి చుట్టుపక్కల వున్న ఊర్లు తిరుగుతున్నట్లు, రాగానే పనిలోకి వచ్చి చేరుతున్నట్లు, ఏమనుకోవద్దనీ రాశాడు.

## 17

"ఏమిటండీ, మీ మోహన్, లత వెంట తిరుగుతున్నాడట" అంది శారద మధ్యాహ్నం భోజనానికి వచ్చిన రాధాకృష్ణతో.

"మీ ఆడవాళ్ళు గాలివార్తల్ని ఇలా నిమిషాల మీద అల్లేస్తారు ఏం చిత్రం బాబూ!" నవ్వుతూ అన్నాడు రాధాకృష్ణ

"గాలివార్తేం కాదు గట్టిదే"

"అప్పుడే నీదాకా ఎలా వచ్చింది శారదా ?"

"సుశీల చెప్పింది అయినా ఏ విషయమైనా ఎప్పుడేనా ముందు చెప్పారేమిటి మీరు ?"

"ఏం చెప్పాలి ?" బాధగా అన్నాడు

'ఏం చెప్పడ మేమిటి ? మోహన్ తాగుతాడని చెప్పారా ? లతతో తిరుగుతున్నాడని చెప్పారా ?"

"నీకూ తెలిసిన విషయాలే కదా ? మళ్ళీ నే చెప్పడం ఎందుకులే శారదా!"

"అయినా కొంతమంది ఆడవాళ్ళు సంసారాలు పాడుచెయ్యడానికి కంకణం కట్టుకున్నట్లున్నారు పాపం! సావిత్రి తలుచుకుంటేనే బాధగా వుంది" అంది శారద

"సావిత్రిని తలుచుకుంటే బాధ మోహన్‌ని తల్చుకుంటే మరీ బాధ నిజమే కానీ, శారదా, లత అలాంటిది కాదు ఆమెకి బహుశ మోహన్‌కి వివాహ మయిందని తెలిసివుండదు" అన్నాడు నొచ్చుకుంటున్నట్లు

"ఎలా తెలీకుండాపోతుందీ ? కాస్త ముందు వెనకా చూసుకుని మనుషులవెంట పడాలి" కాస్త కోపంగా అంది శారద.

ఎందుకో శారదకి లతమీద సదభిప్రాయం కలగలేదు శారదకి భయం, మోహన్‌తో చేరి రాధాకృష్ణకూడా ఆ అమ్మాయి వలలో పడతాడని. ఆవిడ భయం ఆవిడది

## 18


శ్రావణపూర్ణిమ రాఖీ పండగ పొద్దున్న ఆరుగంటలకి లత ఇంటికి వెళ్లాడు రాధాకృష్ణ అసలు ఇంట్లో వుంటుందో, వుండదో అనుకుంటూ వెళ్లాడు ఆవిడ యిల్లు సిరిపురం దగ్గర. గేటు తీసి లోపలకి వెళ్లాడు వరండాలో ఎవరూ లేరు తలుపులు తీసేవున్నాయి సావిట్లో ఎవరో కుర్చీలు తుడుస్తున్నారు పనిపిల్ల కాబోలు!


"డాక్టరమ్మ వున్నారా ?"

ప్రశ్న విని చేస్తున్న పని ఆపి తలెత్తి చూసింది ఆ అమ్మాయి.

ఎక్కడో చూసినట్లుందే!

"ఓయ్! బాబుగారూ, నేను జాబూ, తెలవలేదూ "






రాజీ, రాజీ . ఆ గుర్తుపట్టాడు ఎవరో అనుకున్నాడు మొదట్లో

"ఓ రాజీ నువ్వా ? బావున్నావా ?"

"ఓ . కూర్చోండి బాబూ, ఏం బాబూ ? ఎలావున్నారు ? అమ్మగారు కులాసానా ? ఎన్నాళ్లయింది బాబా తమర్ని చూసి ?" సంబరంగా ఎన్నో సంగతులు అడిగింది ఎన్నెన్నో ప్రశ్నలు వేసింది ఆ పసితనం ఇంకా పోలేదు రాజీలో కానీ నిండుగా వుంది

"నీ చదువెలా సాగుతోంది రాజీ ?" నవ్వుతూ అడిగాడు.

"ఏం చదువులే బాబూ! అప్పుడేదో సిన్నతనం" అంది రాజీ నవ్వేస్తూ

ఇంతకీ అతను కాస్సేపు లతను మర్చిపోయాడు

"హలో కృష్ణగారూ! రాజీని చూశారా ? అప్పుడు మీరు చదువు చెప్పేవారనుకుంటా" అంది లత లోపలినుంచి వస్తూ

"ఆ .. ఆ రాజీ ఇక్కడ వుందని ఎప్పుడూ చెప్పలేదే మీరు ?"

"ఓ అయాం సారీ మర్చిపోయాను రాజీ తండ్రి పోయాడు అప్పటినుంచీ నాతో వుంటోంది" అని రాజీవైపు తిరిగి "రాజీ, మంచి కాఫీ తీసుకురావాలి . త్వరగా రా" అంది లత తూనీగలాగ లోపలికి పరిగెత్తింది రాజీ

"ఈమధ్య ఏమిటీ అసలు కనబడటమే మానేశారు లతా."

"అవునండీ సెలవుపెట్టాను అలా అలా ఈ విశాఖ చుట్టుపక్కల చూడాలనిపించింది పాపం మీ మోహన్ బాగా సహాయం చేశారు మంచివారు అరకు, సింహాచలం, భీమ్లీ అన్నీ చుట్టి వచ్చాము చాలా బావుంది" అంది లత

అలా అంటున్న లతకేసి ఒకసారి తేరిపారి చూశాడు రాధాకృష్ణ వీరిద్దరి పరిచయం ఎంత దూరం వెళ్లింది అతనికి ఆరాటంగా వుంది లోలోపల మధనపడుతున్నాడు

"ఏమిటీ అలా చూస్తున్నారు ?" లత నవ్వుతూ అడిగింది

చక్కని చుక్క, మగవాడికి కావలసిన హంగు పొంగుతో వున్న లత ఎంత అందంగా వుందీ! బల

## మమతల వంతెన

హీనమైన మనసు గల మోహన్ లాంటివాడు అన్నీ వదులుకుని దాసోహం అంటే ఆశ్చర్య పడక్కరలేదు మగవాడిని ఆకర్షించాలన్న ఊహతో ఏమీ అలంకరించుకోలేదు లత ఏమి అందం! సహజ సౌందర్యం ఎప్పుడూ ఇంత పరీక్షగా చూడలేదు రాధాకృష్ణ

"భలేవారే ? ఏమిటీ సంగతీవేళ ?" అంది లత మళ్ళీ కొంచెం గట్టిగా నవ్వుతూ

తెప్పరిల్లాడు రాధాకృష్ణ

అవును ఇవాళ శ్రావణ పూర్ణిమ రాఖీ పండగ

"లతా, ఈ రోజు విశేషం తెలుసా ?"

"ఏమిటి ?"

"ఈ రోజు శ్రావణ పూర్ణిమ"

"ఓ పేరు విన్నాగానీ, ఏమిటీ విశేషం ?"

"ఈ రోజు రాఖీ పండగ అక్కచెల్లెళ్ళు, అన్నదమ్ములకు రాఖీ కట్టి బహుమతులు పుచ్చుకొంటారు. మీకు తెలీదా ?"

"తెలుసు కానీ ఈ పండగ ఉత్తరాదిన ఎక్కువ జరుపుకుంటా రనుకుంటా"

"అవును .. కానీ మంచిదయిన పండగ నాకూ జరుపుకోవా లనిపించింది ఎందుకో అంటూ జేబులోంచి రాఖీ తీసి లత చేతికిచ్చి నాకు కట్టండి" అన్నాడు రాధాకృష్ణ

లత సంబరపడిపోయింది "ఎంత మంచివారు మీరు" అంటూ అతని చేతికి కట్టింది "నిజంగా చాలా సంతోషంగా వుంది అన్నయ్యగారూ! థాంక్స్" అన్నది లత

"అంటే బహుమతి ఇవ్వాలా ? బహుమతి లాంటిదే నేను చెప్పే విషయం.వినాలిమీరు తప్పదు ఆ విషయాన్ని చెప్పే హక్కు సంపాదించుకున్నాను ఇప్పుడు. మీ అన్నయ్యగా మారానుకదా!"

"అయితే సరే చెప్పండి"

"రాఖీ కట్టిన మీ మనసు కష్టపడే విషయం చెప్తున్నాను. అయినా తప్పదు మరి"

ఒక్కసారి లత మొహం నల్లబడింది భయపడింది మనసు కష్టపడే విషయం ఏమయి వుంటుందీ ? ఆలోచించడానికే దడగా వుంది

"తప్పనప్పుడు చెప్పెయ్యడమే మంచిది కానియ్యండి ఆలస్యం దేనికి" అంది

. రాజీ కాఫీ తెచ్చింది

ఇద్దరూ మవునంగానే ఎవరి ఆలోచనల్లో వారుండి కాఫీలు ముగించారు.

"ఊ, చెప్పండి అన్నయ్యగారూ! మీరేం చెప్పినా అది నా మంచికోసమనే నా అభిప్రాయం."

"ఆమాత్రం నామీద సదభిప్రాయం వుంటే చాలు" కాస్సేపాగి ప్రారంభించాడు

"లతా! నిజంగా మీ మనసు కష్టపడుతుంది నాకు బాగా తెలుసు. కానీ తప్పదు. అసలు విషయం చెప్పేముందు ఈ ప్రశ్నకు సమాధానం చెప్పండి."

ఏమిటన్నట్లు చూసింది లత.

"మోహన్‌తో మీ పరిచయం ఎంతవరకు వెళ్లింది ?"

ఉలికిపడింది లత మొహం ఎర్రగా కందిపోయింది సిగ్గుతో ఏం చెప్పడం? ఎలా చెప్పడం?

లత మొహంలోని భావాలు బాగా చదివేశాడు రాధాకృష్ణ అతన్ని నీరసం ఆవహిస్తోంది

"ప్లీజ్! చెప్పండి"

"మా పరిచయం హద్దులు మీరలేదు కానీ ఇంకా కొద్దిరోజుల్లో పెళ్లి విషయం మాట్లాడే దాకా వచ్చింది" అంది లత

అమాయకంగా చెప్తున్న లతను చూసి, రాధాకృష్ణకు జాలివేసింది

"ఎంత పొరపాటు జరిగిపోయింది లతా!"

"పొరపాటా ?" వింతగా అడిగింది

"అవును . పొరపాటే! మోహన్ మీకు కావాలనే బాగా దగ్గరయాడనుకుంటాను"

. "అహ నేనే కావాలని అతని దగ్గరకు జరిగానేమో! అలా అనుకుంటే బాగుంటుంది కృష్ణా"

"మోహన్ మీకే సంగతీ, అంటే తన సంగతేమీ చెప్పలేదా ?"

"ఉహూ ఏముంది చెప్పడానికి ?"

"లతా, ఈ విషయంలో మోహన్ చాలా పెద్ద పొరపాటు చేశాడు తెలివితక్కువగా ప్రవర్తిస్తున్నాడు మీకు తెలీదు లతా మోహన్‌కి" ఆగాడు

"చెప్పండి కృష్ణగారూ ఏమిటీ? మోహన్‌కి ఏమయింది ?"

"మోహన్‌కి ఇదివరకే పెళ్లయింది మీరతన్ని వదులుకోవాలి"

"ఆ"

కత్తివేటుకి నెత్తురు చుక్కలేదు లత మొహంలో పాలిపోయివున్న ఆమె మొహం చూసిన కృష్ణకు ఎంతో జాలివేసింది ఛీ తనెంత మూర్ఖుడు ఆ విషయం చెప్పకుండావున్నా బాగుండుననిపించింది ఛ చెప్పకుండా ఎలా వుండటం ? లతకు అన్యాయం జరక్కూడదు. అటు సావిత్రి బ్రతుకు బండలు కాకూడదు ఇలా అనుకుంటే ఈ నిజం బయటపెట్టక తప్పదు

"అయాం సారీ లతా! మీ మనసు క్షోభపెడుతున్నాను కష్టపెట్టాను మిమ్మల్ని" మాట సరిగ్గా రావటం లేదతనికి

రెండు చేతుల్తోనూ మొహం కప్పుకొని వెక్కి వెక్కి ఏడుస్తోంది

కృష్ణ మనసు నీరయింది

లత కూర్చున్న సోఫా దగ్గరకు వెళ్లి లత తలమీద చెయ్యివేసి నిమురుతూ "సారీ వెరిసారీ . నన్ను క్షమించండి లతా!" అన్నాడు

కొంతసేపటికి లోపలకు వెళ్లిపోయింది

రాధాకృష్ణ సోఫాలో వెనక్కి జార్లపడ్డాడు ఇదేనా జీవితమంటే ?

ఎందుకో విరక్తి!


ఆమె సున్నితమైంది. ఆమె అర్థంకానిది.
ఆమె మృదువైంది, దృఢమైంది, సౌందర్యం
సంతరించుకున్నది... అందుకే ఆమె పరిపూర్ణ స్త్రీ...
పట్టువంటి టాల్క్... అనురాగ పూరితమైనది. మిమ్మల్ని అలరించేది. సరికొత్త సువాసనతో మిమ్మల్ని రంజింపచేసేది. అదే మీ వీయిల్ ఆఫ్ లౌ. హేలో వారు మాత్రమే సమర్పించగలిగేది. గాలిలో తేలియాడే సుఖానుభూతిని మీకు కలిగించేది. హేలో కోసమే ప్రత్యేకించిన సువాసనల శృంగారానుభూతిని అనుభవించండి.
ప్రతి క్షణం మరువలేని మధురానుభూతిని కల్గించేందుకే. వీయిల్ ఆఫ్ లౌతో అలంకరించుకోండి. హేలో మాత్రమే వెదజల్లు సువాసన గల పన్నీటిజల్లు.
హేలో వీయిల్ ఆఫ్ లౌ టాల్క్
హేలో మాత్రమే వెదజలు
సువాసనలు... అనురాగ
వల్లరులు
ఆమెకోసమే
హేలో
వీయిల్ ఆఫ్ లౌ
టాల్క్
NEW
Halo
VEIL OF LOVE
TALC

HTGA.TL (R)

# చిన్నారి చిలిపి చేష్టలు

అవి మా మూడవ బాబు పురిటి కోసమని పుట్టింటికి వెళ్ళిన రోజులు. మా రెండవ వాడు చిన్నాకి అప్పుడు 2 సంవత్సరాల పదినెలలు. వాడికి వాళ్ల నాన్న దగ్గర ఎంతో చనువు. మా శ్రీవారికి గూడ, చిన్నా అంటే ఎంతో గారాబం.

ఒకరోజున మా శ్రీవారికి ఉత్తరం రాస్తున్నాను. అంతలో చిన్నా వచ్చి "నాన్నగారికి, ఉత్తరం, రాస్తున్నావా అమ్మా!" అన్నాడు ముద్దుగా. అవునన్నాను.


వాడు కొంతసేపు వూరుకొని, "అమ్మా ఈ ఉత్తరం, నాన్నగారి దగ్గరికి ఎలా వెళుతుందే" అన్నాడు.

వాడికి నచ్చచెప్పడం నా బాధ్యత కాబట్టి "చిన్నా ఈ ఉత్తరాన్ని కవరులో పెట్టి, దీనిమీద నాన్నగారి అడ్రసురాసి, పోస్టు బాక్సులో పడేస్తే, రేపు పోస్టుమేన్ వచ్చి దీన్ని తీసుకుపోయి రైలుబండిలో పడేస్తాడు. అలాగ నాన్నగారి దగ్గరకు వెళ్ళిపోతుంది." అని చెప్పాను.

"అయితే మరి నన్ను కూడా, కవరులో పెట్టి అందులో పడేయ్! ఎంచక్కా నేను కూడా నాన్నగారి దగ్గరకు వెళ్లిపోతాను." అన్నాడు బుల్లి బుల్లి చేతులు తిప్పుతూ.

నాకు నవ్వాగింది కాదు. "మరి, ఈ కవరులో నువ్వు పట్టవు కదమ్మా!" అన్నాను వాణ్ని ముద్దు పెట్టుకుంటూ.

"నాన్నగారు నాలు చొక్కా, లాగు పెద్ద సంచిలో పెట్టి పంపించారు కదా, నన్ను ఆ సంచిలోకి దింపేసి, ఉత్తరాల పెట్టెలో



పడేయ్!" అన్నాడు వచ్చీరానీ మాటలతో.

తండ్రిని చూడాలనే వాడి కోరికకు దానికోసం వాడు వూహించే వుపాయాలకు, ఆశ్చర్యపడకుండా వుండలేక పోయాను —

— బి. శ్రీదేవి (కాంద్ర) బీహార్

---

ఎందుకీ బాధ తనకి. తనకొక్కడికే కాదు. ఆనంద్ కూడా బాధపడుతున్నాడు. మోహన్ తల్లి తండ్రులు సరేసరి. మోహన్ బలహీనమైన మనసు కలవాడు. అందుకే లతకు దగ్గిరయ్యాడా? ఏమిటి అతని ఉద్దేశం? ఇలాంటివాళ్లు ఎంతవరకైతే నైనా ఇలా తిరగ్గలరా? వీళ్లని పగ్గం వేసి పట్టి, కట్టి నిలబెట్టాలి ఎప్పుడూ ఎవరో ఒకరు. తన ఆలోచనల్లో లత పోతుతుంచి రావడం గమనించ లేదు రాధాకృష్ణ.

మొహం శుభ్రంగా కడుక్కొని బొట్టు కాటుక పెట్టుకొని వచ్చింది లత. అప్పటిదాకా ఏడ్చినందు వల్ల నాపోలు కళ్ళు గులాబీరంగులో వున్నాయి. ఏడ్చినందువల్ల మొహం కాస్త వాచింది.

"కృష్ణా! మీకన్న అప్పుడెందుకున్నారు? మీ కృష్ణ మోహన్ ఛీటంలోంచి తప్పుకుంటాడు"

వెంటనే ఏం మాట్లాడాలో తోచలేదు రాధాకృష్ణకి. ఏం మాట్లాడగలడు? మాట్లాడే అవసరం ఏముంది కనక?

"నాకేం మాట్లాడాలో తెలీటంలేదు లతా! మీ మనసు గాయపరచాను. నన్ను క్షమించండి."

"క్షమించే అపరాధం మీరేమీ చెయ్యలేదు. ఆ మాటకొస్తే మంచే చేశారు. పెళ్లయి పగ వాడిని నా వైపు తిప్పక ని ఆ సంసారంలో నిప్పులు పోయ్యాలనే మనసు నాకు నాది. మీకు తెలుసో తెలీదో కృష్ణా! మోహన్‌ని నేను మనస్ఫూర్తిగా ప్రేమించాను. మిగిలినవాళ్ళని ఏ మాత్రం తెలిసినా ఎంతో దూరంగా వుండే వ్యక్తి. కానీ ఇప్పుడు మాత్రం? ఎప్పటికీ అతన్ని ఆరాధిస్తూనేవుంటాను. కృష్ణా! అది నిజం. అతన్ని ఆరాధించకుండా వుండలేను"

"లతా! లతా! ఎంతపని జరిగిపోయింది!"

"మోహన్ మంచి కృష్ణా! ఏదీ మన చేతుల్లో లేదు. మోహన్ నా దృష్టిలో చాలా మంచివాడు. కాని అతని మనసు నాలా ఆలోచిస్తోంది. అతన్ని

## మమతల వంతెన

ఎప్పుడూ తోడు కావాలి. ఒంటరిగా వదిలితే అలమ దొంగిపోతాడు. నాకు తెలుసు అతని భార్య ఎలా వుంటుందో కాని, కృష్ణా, అతను మనశ్శాంతిలేకుండా బాధపడుతున్నాడు. అతనికి చల్లని నీడనివ్వగల వ్యక్తి కావాలి. అతని భార్యతో కూడా చెప్పండి. అతన్ని అనిడ కట్టిపడేయాలి. లేపోతే గాలివాటానికి ఎటు వీస్తే అటు పడిపోయే గరికమొక్కలాంటి వాడతను"

లత మాటలు శ్రద్ధగా విన్నాడు రాధాకృష్ణ.

"మీరు చెప్పిన మాటలు గుర్తుంచుకొని మోహన్‌కి చెప్తాను లతా. మీ మనసు నొప్పించినందుకు మరోసారి క్షమాపణ వేడుకొంటున్నాను. మరి వెళ్తా" లేచి నిలబడి చేతులు జోడించాడు.

"కృతజ్ఞతలు నేను కూడా మీకు చెప్పుకోవాలి" అంది లతకూడా అతనికి నమస్కరిస్తూ.

### 19

ఆ సాయంత్రం లత ఇంటికి వెళ్లాడు మోహన్. అతన్ని సోఫాలో కూర్చోమని చెప్పి లతతో చెప్పడానికి వెళ్లింది రాజీ. మరో నిమిషంలో తిరిగి వచ్చింది.

"మిమ్మల్ని కలుసుకోరట. వెళ్ళి పొమ్మన్నారు బాబూ" అంది రాజీ.

ఏమిటి? తను విన్నదేమిటి? పొమ్మందా? వెళ్ళిపొమ్మందా? లత తనని పొమ్మందా? ఎందుకు? ఎందుకు? అసలు తను విన్నదేమిటో కొంత సేపటిదాకా అర్థం కాలేదతనికి. ఎందుకు వెళ్ళి పొమ్మంది? ఏం నేరం చేశాడు తను? కారణమేమిటి? ప్రశ్నలు, ప్రశ్నలు. . . మస్తిష్కంలో కదలాడేయి. ఏమీ పాలుపోలేదతనికి.

తేరుకొని రాజీని అడిగాడు.

"ఏమిటి రాజీ? నిజమేనా?"

"నిజమే బాబుగారూ, నేనబద్ధమాడతానా?"

నిజమే. రాజీ అబద్ధమాడదు. ఆమె చాలా మంచిది. మరి. మరి. నిజంగానే లత పొమ్మందా? గాబరా పడిపోతున్నాడు. పని విసుగులో వుందేమో, చిరాగ్గా వుందేమో! పొద్దుటి రాత్రే వచ్చారు కదా లమిద్దరూ. పొద్దుటి ఏం పని పడిందబ్బా... ఎంత చిరాకుంటే మాత్రం తనని, ఇంటికి వచ్చిన తనని పొమ్మనేంత విసుగా? అంతు చిక్కలేదతనికి వెళ్లిపోదామనుకున్నాడో క్షణం. కాని వెళ్లాలనిపించలేదు. ఎందుకు పొమ్మందో, కారణమేమిటో కనుక్కోకుండా వెళ్లకూడదనుకున్నాడు.

"ఒక్కసారి కలుసుకోవాలనుకుంటున్నానని చెప్పిరా రాజీ, వెళ్ళండి" అన్నాడతను.

"కోప్పడతారేమో బాబూ"

"ఫర్వాలేదు. అర్జంటని చెప్పు."

రాజీ మేడమీదకి వెళ్లింది.

క్షణాలు దొర్లాయి. అవి యుగాల్లాగ మారాయి మోహన్ దృష్టిలో.

"వెళ్ళిపొమ్మన్నారు బాబూ!మాట్లాడవలసిన దేమీలేదట" మెల్లగా తలవంచుకు చెప్పింది రాజీ.

తల కొట్టేసినట్లయింది మోహన్‌కి.

ఎంత నిర్లక్ష్యం? తనేం చేశాడని? అంటే పని తొందరలో, విసుగులో అన్నమాట కాదన్నమాట కావాలనే పొమ్మంటోంది. తనంటే ఇష్టం పోయిందా? ఇంత త్వరలో రాత్రికి రాత్రిలో ఏం మార్పు? ఎవరు తెచ్చిన మార్పు? ఎందుకొచ్చింది? తను చేసిన నేరమేమిటో అడిగి తెలుసుకోవాలి. . . తనంటే ఇంత నిర్లక్ష్యమేమిటో కనుక్కోవాలి. విసురుగా మేడమీదికి వెళ్ళిపోయాడు, రాజీ వారిస్తున్నా వినకుండా. (ఇంకా వుంది)




రుచులు చిందేది.
కమ్మదనాలు విరిసేది.
ఉత్సాహాన్ని పెంచేది.
దాహాన్ని తీర్చేది.
ఉత్తేజాన్నిచ్చేది.
గోల్డ్ స్పాట్®
అందరూ కలిసినప్పుడు
ఆనందోత్సాహాలనిచ్చేది!
అంతం చేస్తుంది దాహాన్ని,
ఓడిపోయిన నిరాశను,
డబ్బు పోగొట్టుకొన్న నిస్పృహను!
నూతనోత్సాహం పొందాలంటే
ఇకముందు తాగండి గోల్డ్ స్పాట్!





"ఒక స్లీవ్‌లెస్ జాకెట్టూ – ఒక ఫుల్ హేండ్స్ షర్టూ కుట్టమంటే ఆ మతిమరుపు టైలర్ ఏం చేసాడో చూడు !!"

# మధ్యతరగతి మర్యాదలు

(16వ పేజీ తరువాయి)

ఏకోశావో వరలక్ష్మికి వుంటే ఆ వుద్దేశాన్ని ఎలాగైనా విరమింప జేయాలనుకుంది సుశీల "ఈ కరువు కాలంలో బతకడమే కష్టంగా వుంటే ఇంకా పిండివంటలేమిటి వర్లక్ష్మి. ఇహ ఆ గత వైభవాన్ని తలుచుకోవడం మానేస్తే మంచిది" అంది

"అవును సుశీలా.. అసలు మొదలుపెట్టకుండానే వుండాలిగానీ, మొదలుపెడితే అంతా తడిపి మోపెడవుతుంది మరీ అంత సుతారంగా కొద్దికొద్దిగా మనం చెయ్యలేము అసలు దీపావళికి పిండి వంటలు పంచిపెట్టుకునే ఆచారం మన తెలుగు వాళ్ళకి లేనేలేదు పక్కవీధిలో అరవ మామీలని చూసి మనం మొదలుపెట్టాం, పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్టు" అంది వరలక్ష్మి

"అవును వరలక్ష్మి ... మనం లేనిపోని ఎచ్చులకిపోయి మొదలెట్టాం తీరా మొదలెట్టిన తర్వాత తక్కున ఒక్కసారి మానేస్తే వెలితి పడిపోతామేమోనని మనసు పీకుతూ వుంటుంది" అంది రాజ్యలక్ష్మి

అంతలో వరలక్ష్మి భర్త, రాజ్యలక్ష్మిభర్త ఇళ్లకు చేరడంతో సమావేశానికి అంతరాయం ఏర్పడింది. ముగ్గురూ ఎవరి ఇళ్ళకు వాళ్ళు చేరారు. సుశీలకి మాత్రం వరలక్ష్మి, రాజ్యలక్ష్మిల వరస ఎంత మాత్రం నచ్చలేదు 'ఈ సంవత్సరం పిండి వంటల పంపిణీ ప్రసక్తి లేదు' అని వాళ్ళిద్దరూ ఖచ్చితంగా తెగేసినట్లు చెప్పలేదు ఇద్దరూ. ఏదో చేసేటట్లే వున్నారు సమావేశం ఇంకా కొంతసేపు సాగివుంటే వాళ్లిద్దరి చేత ఆ మాట కక్కించి వుండేది తను. అప్పుడు తనకి ప్రశాంతంగా నిద్ర పట్టేది ఇప్పుడు వాళ్లిద్దరూ ఏం అఘాయిత్యం చేస్తారోనని భయంగా వుంది. అయితే రాజ్యలక్ష్మి విషయంలో అంతగా భయంలేదు ఆమె ఎప్పుడూ చివరి దాకా ఆగి, మిగిలిన ఇద్దరూ ఏంచేస్తే తనూ అది చేస్తుంది అందుకని వరలక్ష్మిని మాత్రం జాగ్రత్తగా కనిపెట్టి వుండాలి ఆ ఉద్దేశంతోనే ఒక చెవిని పార్టిషన్ ప్లైవుడ్‌కి అంటించి వుంచింది

ఇవాళ వరలక్ష్మి వెంకట్రావుల వంటింటి సంభాషణ విన్న తర్వాత తన అనుమానమే నిజమయిందనుకుంది సుశీల అయితే వరలక్ష్మి రకానికో స్వీటు చొప్పున ఒక్క ప్లేటుకి సరిపోయేవే తెప్పించి ఇద్దరికీ ఎలా పంచి పెడుతుందా అని సందేహం వచ్చింది ఇందులో ఏదో గొప్ప కుట్ర వుందనుకుంది వరలక్ష్మి భర్తకు కూడా చెప్పలేదంటే అది ఎంత పెద్ద కుట్ర అయివుండాలి? దానిని ఎలాగైనా ఛేదించాలని అనుకుంది ఆ రోజు పగలంతా తపస్సుచేసినంత తీవ్రంగా, ఏకాగ్ర చిత్తంతో ఆలోచించింది చివరికి ఆ రహస్యాన్ని కనిపెట్టేసింది దేవుడు ప్రత్యక్షమైనప్పుడు భక్తునికి కలిగినంత సంతోషం కలిగింది. ఇంత గొప్ప ఉపాయాన్ని కనిపెట్టిన వరలక్ష్మి ప్రతిభకు మనస్సులోనే జోహారు లర్పించింది అంత గొప్ప రహస్యాన్ని పరిశోధించ గలిగినందుకు తన ప్రతిభనుకూడా తను మెచ్చుకుంది

సాయంత్రం భర్త ఆఫీసునుంచి తిరిగి వచ్చి పడక గదిలో విశ్రాంతి తీసుకుంటూ వుండగా స్వీట్లు తీసుకురావాలి డబ్బులిమ్మని అడిగింది సుశీల

"అదేమిటి ఈసారి ఇంట్లో చెయ్యడం లేదా?" అని అడిగాడు అతను.

"లేదండీ ... ఇంట్లో పిండివంటలు మొదలుపెడితే చాలా అయిపోతుంది. ఇది వరకులాగా ఈసారి అంతమందికి పంచి పెట్టాలనుకోవడంలేదు కరువు కాలంలో ధరలు మండిపోతుంటే ఆ సంప్రదాయాలన్నీ పెట్టుకుంటే బతకడం కష్టం. అందుకని వరలక్ష్మికి, రాజ్యలక్ష్మికి మాత్రం ఇద్దామనుకుంటున్నాను" అంది సుశీల.

ఈ మాటలు పక్క వాటాలో వున్న రాజ్యలక్ష్మికి వినిపించాలనే వుద్దేశంతోనే అన్నది సుశీల పడకగదికి, రాజ్యలక్ష్మి వంటింటికీ మధ్యకూడా ప్లైవుడ్ పార్టిషనే వుంది. అందుకని వీళ్ల మాటలు వాళ్ళకి వినిపించాలంటే గట్టిగా మాట్లాడాల్సిన అవసరంలేదు. మామూలుగా మాట్లాడినా వినిపిస్తాయి. సుశీల ఆశించినట్లుగానే ఆమె మాటలు రాజ్యలక్ష్మి చెవిన పడ్డాయి వరలక్ష్మి కని పెట్టిన, సుశీ పసిగట్టిన ఉపాయం జయప్రదం కావాలంటే ఆ మాటలు రాజ్యలక్ష్మికి వినిపించడం అవసరం అయితే తనకు వినిపించాలనే వుద్దేశంతోనే సుశీ మాట్లాడిందని రాజ్యలక్ష్మికి అనుమానం రాకూడదు. నిజంగానే అటువంటి అనుమానం రాజ్యలక్ష్మికి రాలేదు తన చెవులకు పదును ఎక్కువ కనుక ఆ మాటలు వినిపించాయనుకుంది. 'వరలక్ష్మి స్వీట్లు తెప్పిస్తోందన్నమాట లేకపోతే సుశీల ఎందుకు తెప్పిస్తుంది? వాళ్లిద్దరూ తెప్పిస్తున్నారు కనుక రేపు నేనూ తీసుకురావాలి' అనుకుంది మనస్సులో.

"అయితే ఎంత ఇమ్మంటావు?" అని అడిగాడు సుశీల భర్త

"ఓ రెండు రూపాయలివ్వండి" అంది సుశీల

"అదేమిటి? వాళ్లిద్దరికీ మనకీ తీసుకు రావడానికి రెండు రూపాయలు ఏం చాలుతుంది?"

"స్వీట్ల ధరలు మండిపోతున్నాయి. అంత ఖరీదైనవి మనకి దేనికలెండి ఏదో శాస్త్రానికి ఏ చక్ర పొంగలో చేసి పడేస్తాను. పక్కవాళ్ళిద్దరికీ మాత్రం స్వీట్లు పంచిపెడతాను. రకానికి ఒకటి చొప్పున ఐదు స్వీట్లు, రెండు కారపు సరుకులు తెచ్చి సరిపెడతాను" ఈ మాటలు రాజ్యలక్ష్మికి వినిపించకూడదనే వుద్దేశంతో చాలా నెమ్మదిగా చెప్పింది సుశీల. తను తపస్సుచేసి సాధించిన ఆ రహస్యం రాజ్యలక్ష్మి చెవినపడడం ఆమెకు ఇష్టంలేకపోయింది.

నిజంగానే ఆ మాటలు రాజ్యలక్ష్మికి వినిపించలేదు తనకు వినిపించనంత నెమ్మదిగా సుశీల చెప్పిందంటే అందులో ఏదో కుట్ర వుందని అనుమానించింది రాజ్యలక్ష్మి కుంపటి మీదపప్పు మాడిపోతున్నా లక్ష్యపెట్టకుండా, పార్టిషన్‌కి మరింత దగ్గరగా జరిగి వినడానికి ప్రయత్నించింది.

భార్య అంతర్యాన్ని గ్రహించలేకపోయిన భర్త నెమ్మదిగా మాట్లాడాలని తెలియక

"అదేమిటే- ఒక్కొక్క స్వీటు తెచ్చి ఇద్దరికి ఎలా పంచి పెడతావ్?'' అనిగట్టిగానే అడిగే వాడు 'కొంప మునిగింది' అనుకుంది సుశీల.

"ష్. నెమ్మదిగా మాట్లాడండి. నేనేదో సర్దుబాటు చేస్తాను ఆ వివరాలన్నీ మీకు దేనికి?''అని భర్తని మందలించింది.

సుశీల ఒక్కొక్క స్వీటే తెప్పిస్తోందని రాజ్యలక్ష్మి అర్థం చేసుకుంది అయితే దాని అంతరార్థం ఏమిటో తెలియలేదు ఇందులో ఏదో గొప్ప ఐడియా ఉందని ఆ ఐడియాని వరలక్ష్మి దగ్గర్నుంచి సుశీల తస్కరించి వుంటుందని గ్రహించింది రాజ్యలక్ష్మి. ఆరాత్రి చాలాసేపు దాన్నిగురించే రిసెర్చి చేసింది. వరలక్ష్మికి వున్నంత ఒరిజినాల్టి లేకపోయినా సుశీలకున్నపాటి రహస్య గ్రహణశక్తి రాజ్యలక్ష్మికి లేకపోలేదు ఆ రహస్యాన్ని ఆమె కూడా కనిపెట్టేసింది.

ఆపర్నాడు భర్త ఆఫీసుకు వెళ్లినతర్వాత, వంటయిన తర్వాత సుశీల మార్కెట్‌కిబయలు దేరింది ఆమె వెళ్లిన 15 నిమిషాలకి రాజ్యలక్ష్మి బయలు దేరింది. సుశీల కూరలు, స్వీట్లు కొనుక్కుని వస్తూవుండగా మార్కెట్ బయటే రాజ్యలక్ష్మి కనిపించింది.

"కూరలు కొనడం అయిందా?'' అని ప్రశ్నించింది రాజ్యలక్ష్మి.

"ఆ ... ఏదో అయిందనిపించా. ధరలు మండిపోతున్నాయి కొనేటట్లుగా వున్నాయా? ఏదో శాస్త్రానికి పావుకిలో చొప్పున తీసుకున్నాను. పండగనాడు కూర లేకుండా తినలేంకదా? వంకాయలు కిలో రూపాయి న్నర'' అంటూ ధరలు ఏకరువు పెట్టింది సుశీల.

"నువ్వు బయల్దేరడం చూశాను నీతోనే వద్దామనుకున్నాను కానీ, అప్పటికి నేనింకా తెమల్లేదు నాకోసం నిన్ను నిలబెట్టడం దేనికని వూరుకున్నాను నీకు మళ్లీ ఇంటి దగ్గర పనుందేమో పాపం వెళ్లు'' అంది రాజ్యలక్ష్మి.

"మరే రాజ్యలక్ష్మి వెడతాను చాలా పనుంది'' అని వెళ్లింది సుశీల.

కొంతసేపు కూరల బేరంచేసి, కావలసినవి కొనుక్కుని, మిఠాయి దుకాణం వున్న సందులోకి వచ్చింది రాజ్యలక్ష్మి. ఎందుకో అనుమానం వచ్చి చూసేసరికి, సందు చివర పళ్ల దుకాణంలో పళ్ల బేరం చేస్తున్నట్లు నటిస్తూ తనని గమనిస్తున్న సుశీల కనిపించింది. తను ఆమెను చూడనట్లే నటిస్తూ మిఠాయి దుకాణం దగ్గరకువెళ్లి బేరం ఆడింది. తన్ను చూడగానే సుశీల పళ్ల బేరం ముగించి అక్కణ్నించి వెళ్లిపోయింది ఆమె వెళ్లిన తర్వాత స్వీట్లు కొనకుండానే రాజ్యలక్ష్మి బయలుదేరింది.

"పండగకదా అరిటిపళ్లన్నా లేకపోతే బావుండదని కొనబోతే డజను రూపాయిన్నరకి తక్కువ ఇవ్వనన్నాడు రాజ్యలక్ష్మి'' అన్నది సుశీల ఇంటికి వచ్చిన తర్వాత.

తను గూఢచారం చేస్తున్నట్లు రాజ్యలక్ష్మి అనుమానించ కూడదనే ఉద్దేశంతో సుశీల ఆ మాట అంది సుశీల ఏ వుద్దేశ్యంతో అన్నదో రాజ్యలక్ష్మి గ్రహించేసింది.

మర్నాడు దీపావళి పండుగ. ముగ్గురు ఇల్లాళ్లూ తలంట్లు పోసుకొని, పూజలు చేసుకుని, వంటలు పూర్తి చేసుకున్నారు. వరలక్ష్మి ఒక స్టీలు ప్లేటులో ఐదుస్వీట్లు, రెండు హాట్లు సర్ది, దానిపై ఒక ఆకుపచ్చ సిల్కు రూమాలు కప్పి, సుశీల ఇంటికి వెళ్లింది "ఈ సారి ఇంట్లో ఏమీ చెయ్యలేదు సుశీలా. ఏదో కొంచెం బజారు నుంచి తెప్పించాను. ఇన్ని సంవత్సరాలుగా పం[ప




కళ్లజోడు లేకుండ మీరు కంటి చూపు పొందగలరు!

మీకు ఇంతకన్న ఎక్కువ ఆనందాన్నిచ్చేవార్త మరొకటి ఉంటుందా!



'కాంటాక్ట్ లెన్స్'లను వాడండి

ఈ 'కాంటాక్ట్ లెన్స్'లు హ్రస్వదృష్టి, దూరదృష్టి మరియు అఫాకిక్ (కాటరాక్టు అపరేషను పిమ్మట), కెరాటోకోనస్, అనిసోమెట్రోపియా, [illegible] పాలియోపియా మొదలైన దృష్టిదోషములు కలవారికి ఉత్తమమైనవి.

'కాంటాక్ట్ లెన్స్'లను మీ కంటి పాపలకు మీకుమీరే సులువుగా పెట్టుకొనవచ్చును. తీసివేసికొనవచ్చును - కొద్దిదినముల అభ్యాసంతో, మీ కళ్లకు పెట్టుకొన్న ఈచిన్న 'కాంటాక్ట్ లెన్స్'లు ఇతరులకు అగుపించవు కనుక మీ సుందర ముఖంలో ఎట్టిమార్పును [illegible]

మీ కంటి వైద్యుని సంప్రదించండి

ఇతర వివరములకు: ఆసియా కాంటాక్ట్ లెన్స్ లేబొరెటరీ

ఫోన్స్: 662600 82722 82595

లాబొరెటరీ: 18, కిల్‌గ్రిన్ అవెన్యూ, హారింగ్‌టన్ రోడ్, మదరాసు-31.

కార్యాలయము: 5-G, విరక్త అయ్యర్ స్ట్రీట్, నుంగంబాకమ్, మదరాసు-34.


మసిగారడీ జాల రహస్యం


ఆశ్చర్యం ! అద్భుతం ! ఇందులో మాయం చేయుట మొదలగు జాల విద్యలు, పిల్లి పేక ట్రిక్కులు ఇక సుమారు 500 రహస్యాలు గలవు పోస్టు ఖర్చుతో రూ. 4-50

వశీకరణ ప్రబోధిని : రకరకాల దుస్తులు స్వయంగా కత్తిరించి, కుట్టనేర్చుకొనవచ్చు ... పోస్టు ఖర్చుతో రూ.6-50.

... రహస్యవస్తువులు, సిరా దినుసులు, ...లు, ఎర్రపొడి, హారాయిలు, అత్తరు, ... చేయు రహస్యాలు ఉన్నాయి పోస్టు ఖర్చుతో రూ 5-50

MEENA&CO, P B No 297, Madras-1.




Bensons-2141-TEL

## మధ్యతరగతి మర్యాదలు

డాయంగా చేస్తున్నాంకదా, కనీసం తెలుగు వాళ్లం మనలో మనమైనా పంచిపెట్టుకోకపోతే పండగలా వుండదు అనిపించింది. ఏదో ఉన్నంతలో కొంత అయినా ఇచ్చిపుచ్చుకోవడాలు లేకపోతే ఇంక ఆప్యాయతలు ఏం వుంటాయి చెప్పు'' అంది

''అవును వరలక్ష్మి. ఏదో ఇన్నాళ్ళా ఇరుగు పొరుగున అక్కచెల్లెళ్లలా వుంటున్నామా మరి? ఆంధ్రా విడిచి ఇంతదూరం వచ్చినందుకు ఇక్కడ నాకు నువ్వు, నీకు నేను కాకపోతే ఇంకెవరున్నారు చెప్పు? అందుకే ఆలోచిస్తే నాకూ అనిపించింది మనలో మనమైనా ఇచ్చిపుచ్చుకోకపోతే బావుండదని. నిన్ననే వెళ్లి పట్టుకొచ్చాను స్వీట్లు'' అంది సుశీల.

''వెళ్ళొస్తాను సుశీలా బోలెడు పనుంది. మళ్లీ సాయంత్రం కలుద్దాం'' అని వెళ్లింది వరలక్ష్మి. స్వీట్లు ఇచ్చినందుకు థాంక్స్ చెప్పింది సుశీల

వరలక్ష్మి ఇచ్చిన ప్లేటుపైన రుమాలు కూడా తీసి చూడలేదు సుశీల. ఓ పదినిమిషాలు ఆగి, నిన్న తను తెచ్చిన స్వీట్లు ఒక స్టీలు ప్లేటులో సర్ది, పైన వరలక్ష్మి కప్పినమాదిరి ఆకుపచ్చ సిల్కు రుమాలే కప్పి, వరలక్ష్మి ఇంటికి వెళ్లి ఇచ్చింది. వరలక్ష్మి థాంక్స్ చెప్పింది ''మనలో మనకి థాంక్స్ ఏమిటి వరలక్ష్మి?'' అంది సుశీల

తర్వాత ఐదు నిమిషాలు ఆగి సుశీల వరలక్ష్మి తనకు ఇచ్చిన ప్లేటుని వున్నపళంగా అలాగే తీసుకెళ్లి రాజ్యలక్ష్మికి ఇచ్చింది. మరి కాసేపటికి వరలక్ష్మి తనకు సుశీల ఇచ్చిన ప్లేటును వున్నపళంగా— దానిపై ఆకుపచ్చ సిల్కు రుమాలుతో సహా— తీసుకెళ్లి రాజ్యలక్ష్మికి ఇచ్చింది.

'పొద్దున్నుంచి పిల్లాడితో తెమల్లేదు వరలక్ష్మి. నువ్వూ సుశీల తీసుకొచ్చియిచ్చారు. నేను యివ్వడం పడనేలేదు. గడపదాటేందుకు వీల్లేకుండా పనితోనే సరిపోతోంది'' అంది రాజ్యలక్ష్మి.

వరలక్ష్మి అటు వెళ్ళగానే ఆమె ఇచ్చిన ప్లేటును తీసుకెళ్లి సుశీలకి ఇచ్చింది రాజ్యలక్ష్మి. ఓ ఐదునిమిషాలు ఆగి సుశీల ఇచ్చిన ప్లేటును వరలక్ష్మికి ఇచ్చింది. సుశీల, వరలక్ష్మి ఆకుపచ్చ సిల్కు రుమాళ్ళు చూసి, 'మనతోపాటుగా రాజ్యలక్ష్మికూడా ఆకుపచ్చ రుమాళ్లే సంపాదించిందే' అనుకున్నారు మనసులో.

భోజనాలసమయంలో వెంకట్రావు ''ఏదీ ...మీ ఫ్రెండ్స్ పంపిన స్వీట్స్ ఇలా ఎడెయ్యి చూస్తాను'' అన్నాడు

వరలక్ష్మి ప్లేటు తీసుకొచ్చి పైరుమాలు తీసింది. ''ఇదేమిటీ ఇవి నేను తెచ్చి పేసే ఇవి వాళ్లకిచ్చి లేదా ఏమిటి?'' అన్నాడు వెంకట్రావు వాటిని చూస్తూ ఆశ్చర్యంతో. కొయ్యబారి పోయింది వరలక్ష్మి తన ప్లేటు సుశీలనుంచి రాజ్యలక్ష్మి మీదుగా తనకి తిరిగి వచ్చింది తలకొట్టేసినట్లనిపించింది అంతే సుశీల ప్లేటు తనునుంచి రాజ్యలక్ష్మి మీదుగా తిరిగి సుశీలకి చేరివుంటుంది రాజ్యలక్ష్మి తన ప్లేటు సుశీలకి, సుశీలప్లేటు తనకీ ఇచ్చిందన్న

## పాత పత్రికల ముక్కలతో పాత్రలు

మన ఇండ్లలోని పాతపత్రికల ... పారవెయ్యటంకానీ ... పొయ్యిలోకాని పెయ్యకుండా ... వివిధ మోడల్సుని చేసుకోవచ్చు

మొదట కాగితాన్ని చిన్న చిన్న ముక్కలుగా చేసి, మెంతులువేసి నానబెట్టి రుబ్బాలి. మెంతులు 50 గ్రా వరకు వెయ్యవచ్చు మెంతులను, నానబెట్టిన కాగితంతో వేసి రుబ్బటం వల్ల జిగట పదార్థంగా తయారయి గుజ్జుకి అంటుకునే స్వభావం వస్తుంది. తయారైన మెత్తని జిగటగావున్న గుజ్జుని ''మోడల్''లు తయారు చేయటానికి వాడవచ్చు. (1) ఆ పదార్థాన్ని లోపల గిన్నెలపై పలుచని గుడ్డ వేసి అర అంగుళం మందముగా పూయాలి. గుడ్డ వెయ్యటంవల్ల గిన్నెకు అంటుకోదు. పొడిగాలిలో ఒకపూట ఉంచితే, మనకు కావలసిన మోడల్ని సులభంగా వేరుచేసుకోవచ్చు. ఇవి వేడి చేయటానికితప్ప అన్ని విధాలా పాత్రల మాదిరిగా పనికివస్తాయి. మోడల్స్‌కి వాటర్ కలర్స్ కూడా వేసుకోవచ్చు వడియాలు, పప్పులు లాంటివి పోసుకోవచ్చును

(2) ఆ పదార్థాన్ని తడికెలు, చాపలు, బుట్టలు మొదలగు మేదరి వస్తువులపై పలుచని పూతగా రాస్తే చాలాకాలం మన్నికగా ఉంటాయి. చాలా అందంగా అగుపించే పై వస్తువుల్ని శ్రమ, ఖర్చులేకుండా చేసుకోవచ్చు. ఒకసారి చేసి చూడండి మీకే తెలుస్తుంది

వాణి (నంద్యాల)

మాట. అయితే రాజ్యలక్ష్మి అసలు స్వీట్లు కొననేలేదన్నమాట. "అయ్యబాబోయ్! దీని తెలివి తేటలు మండిపోనూ" అనుకొంది.

సరిగ్గా అదే సమయంలో పక్కవాటాలో సుశీల కూడా తన ప్లేటు చూసుకుని రాజ్యలక్ష్మిని గురించి "దీని తెలివితేటలు మండిపోనూ" అనుకుంది. తనూ, వరలక్ష్మి ఒక్కొక్క ప్లేటు కొని ఇద్దరికి, పంచి పెడితే రాజ్యలక్ష్మి అసలు ఒక్క ప్లేటు కూడా కొనకుండా ఇద్దరికీ పంచి పెట్టింది.

వరలక్ష్మి ఆశ్చర్యం నుంచి గబుక్కున తెప్పరిల్లుకుని, "వాళ్ళకూడా మనం కొన్న చోటనే మనంకొన్న స్వీట్లే కొన్నట్లున్నారు లెండి అనుకోకుండా అందరివీ ఒకటే అయ్యాయి" అని భర్తకు సర్ది చెప్పింది. స్వీట్లు భర్తకు వడ్డించి, ప్లేటు అవతలకి తీసుకెళ్ళి అది నిజంగా తనదవునో కాదో అని చూసింది దానిమీద తను చెక్కించిన పేరు కూడా కనిపించడంతో నమ్మక తప్పలేదు.

పొరుగువాళ్ళ ఎవరైనా స్వీట్లు, పిండి వంటలు తెచ్చియిస్తే సాయంత్రం లోపుగా ప్లేటు కడిగేసి, రుమాలుతోసహా వాపసు ఇచ్చేయటం అలవాటు. ఇప్పుడు ఈ ప్లేటు, రుమాలు తనవే అయినా వుంచుకోవడానికి వీల్లేదు. అలా వుంచుకుంటే ఇసక తక్కెడ, పేడ తక్కెడలాగా ముగ్గురికీ ఒకరి బండారం ఒకరికి బైట పడిపోతుంది! అందుకని వరలక్ష్మి ప్లేటు కడిగి, తుడిచి, దాన్ని, రుమాలును రాజ్యలక్ష్మికి తిరిగి ఇచ్చేసింది. సుశీల కూడా ప్లేటు, రుమాలు రాజ్యలక్ష్మికి తిరిగి ఇచ్చింది తర్వాత రాజ్యలక్ష్మి సుశీల ప్లేటును వరలక్ష్మికి, వరలక్ష్మి ప్లేటును సుశీలకు ఇచ్చేసింది. ఆతర్వాత వరలక్ష్మి సుశీల ప్లేటును సుశీలకి ఇచ్చేసింది. సుశీల వరలక్ష్మి ప్లేటును వరలక్ష్మికి ఇచ్చేసింది.

మధ్యాహ్నం కాఫీలవేళకి మూడేసి చేతులు మారి ఎవరి ప్లేట్లు వాళ్ళకి చేరాయి సుశీల, వరలక్ష్మి తాము తెచ్చిన ఒక్కొక్కరకం స్వీట్లు, హాట్లు అన్నీ భర్తలకే పెట్టారు. వీళ్ళు తినలేదని భర్తలకేం తెలుసు? తాము తినలేదంటే బండారం బైట పడుతుందని తిన్నామని చెప్పారు సుశీల, వరలక్ష్మి.

సాయంత్రం వరండాలో సమావేశమయ్యారు ముగ్గురు ఇల్లాళ్ళూ. అసలు మిగతా ఇద్దరితో మాట్లాడడానికి మొహం చెల్లలేదు వరలక్ష్మికి. కాని, రాజ్యలక్ష్మి వచ్చి పరామర్శించడంతో బైటకిరాక తప్పలేదు

"మీఇద్దరి స్వీట్లు చాలాబావున్నాయ్రా ఎక్కడ తెచ్చారోగానీ ?" అంది రాజ్యలక్ష్మి

వరలక్ష్మికి తల కొట్టేసి నట్లయింది సుశీలకి మాత్రం అలా అనిపించలేదు "నువ్వు ఇచ్చినవి మాత్రం? ముఖ్యంగా బాదుషా ఎంత బావుందో చెప్పలేను కదు వర్లక్ష్మి?" అంది. వరలక్ష్మి "అవునవును చాలా బావుంది అదేమిటి? అసలు స్వీట్లన్నీ బావున్నాయి ఈ ఏడాది స్వీట్లు స్పెషలనుకో" అంది.

"మొత్తం మీద పండగ చాలా సరదాగా గడిచిందర్రా" అని రాజ్యలక్ష్మి అంటే, మిగిలిన ఇద్దరూ ఆమెతో ఏకీభవించక తప్పలేదు.

'మరీ పెద్ద ఎచ్చులకిపోకుండా ప్రతిఏడాదీ ఇలాగే ఏదో సింపుల్‌గా మనలో మనం పంచి పెట్టుకుంటే బావుండేట్టు వుందర్రా" అని రాజ్యలక్ష్మి అంటే "అవునుమరే" అని తలవూపారు సుశీల, వరలక్ష్మి

—కొన్ని పరిచయాలు—

# చిత్ర సీమకు అలంకారాలు

—శ్రీనివాస్—

## సంగీత దర్శకుని పరిచయం
## రాఘవులు

ఒక చిత్ర విజయానికి సంగీతం 33½ శాతం బాధ్యత వహిస్తున్నదన్న నిజాన్ని ఎవ్వరూ కాదనలేరు ఈ నిజాన్ని నిర్మాతలు గ్రహించడం



వల్లనే మంచి పాటలను జొప్పించడానికి ప్రయత్నిస్తున్నారు. అలాగే సంగీత దర్శకులు కూడా ఒకర్నిమించి మరొకరు మంచి సంగీతాన్ని సమకూర్చడానికి కృషి సలుపుతున్నారు. "కృషితో నాస్తి దుర్భిక్షమ్". అది రాఘవులు పట్ల నిజమైంది.

సురేష్ అధినేత రమానాయుడు రఘవులకు "ద్రోహి" చిత్రానికి సంగీతశాఖను అప్పగించారు. ఆ చిత్రంలో రెండు మంచిపాటలను వినిపించారు. చిత్రం దెబ్బతినడంతో ఎవరికీ గుర్తింపురాలేదు. ఇకపై తనకు సంగీత సారథ్యం వహించే అవకాశం వస్తుందా, రాదా అన్న సందేహం రాఘవులుకు ఏర్పడింది ఆయన కేర్పడిన సందేహాన్ని మళ్ళీ రామానాయుడే నివృత్తిచేసి "జీవన తరంగాలు"కు రాఘవులుచేత సంగీతం చేయించారు ఆ చిత్రం పెద్ద హిట్ అయింది "ఈ జీవనతరంగాలలో, ఆ దేవుని. చదరంగంలో" పాట బహుళ ప్రజాదరణ పొందింది. రాఘవులు ప్రతిభవున్న మనిషి అన్న ప్రశంసలు ప్రారంభమయ్యాయి ఇప్పుడు ఫణి మూవీకంబైన్స్ వారి "దొరబాబు" ఈస్ట్‌మన్ కలర్ చిత్రానికి మూడు మాణిక్యాల్లాంటి పాటలను తయారు చేశారు రాఘవులు ఆయన సంగీత శాఖలో ఏలా ప్రవేశించాడో పాఠకులకు తెలియపరుస్తున్నాను.

"చిన్న తనంలో వై. భద్రాచార్యులగారివద్ద కర్ణాటక సంగీతాన్ని అభ్యసించాను. హార్మోనియం మీద మోజు ఏర్పడి గురువు లేకుండా ప్రాక్టీసు చేశాను విద్యాభ్యాసం పూర్తయిన తరువాత మదరాసు చేరాను. కీ.శే ఘంటసాలగారివద్ద పదునేనిమిది సంవత్సరాలు శుశ్రూష చేశాను. అప్పుడప్పుడు పాడుతూ వుండేవాడ్ని" అన్నారు. రాఘవులు.

"జీవితమంతా ముగ్గురికి ఋణపడియుంటాను", అన్నారాయన 'ఎవ్వర ముగ్గురు?' అన్న ప్రశ్నకు ఆయన చెప్పిన పేర్లు: డి. రామానాయుడు. సుబ్బారవు, రాజేంద్రప్రసాద్‌గార్లు.

"నట సామ్రాట్', నాగేశ్వరరావు నటిస్తున్న ఫణిమాధవీ కంబైన్స్‌వారి "దొరబాబు" చిత్రానికి నన్ను సంగీత దర్శకుడిగా పెట్టుకొంటారని కలలో కూడా అనుకోలేదు"

'అనుకోని పని జరిగింది కదా? మీరు ఏ విధంగా వ్యవహరిస్తారు?'

'అన్ని పాటలు పాపులర్ అయ్యే విధంగా కృషి చేస్తాను. నా కృషిని ప్రజలుమెచ్చి, ఆదరించి, ఆశీర్వదించగలరని ఆశిస్తున్నాను.'

'ఇప్పుడు ఎన్ని చిత్రాలను ఒప్పుకొన్నారు?'

'అయిదుగురు అడిగారు ఇద్దరికి చేస్తున్నాను. (ఫణి మాధవీ కంబైన్స్ రాజేంద్రామూవీస్) అన్నారు

# ప్రశ్నావళి

## కె. రామలక్ష్మి

**పి ఎల్. ఎస్. బాపట్ల**

ఒకమ్మాయిని ఒకబ్బాయి చెల్లెలుగా భావించటానికి అతి ముఖ్య కారణం ఉంటాయి. చెల్లెలుగా భావించిన ఆ అమ్మాయిలో, తను పోగొట్టుకున్న చెల్లెలి రూపం కనిపించవచ్చు... అసలు చెల్లెళ్లే లేకపోవచ్చు ... ఏదో తెలియని అనుబంధం ఉండవచ్చు ...

ఇన్ని ఉండగా లేంది వాళ్లు అన్నా చెల్లెళ్ల 'లాంటి వాళ్లు' అంటే తప్పా ?! జీవితం పవిత్రా అనుకొని ఆలోచించకు బ్రదర్ .. ఏదో అనుబంధం ఏకిందని వరాయి అమ్మాయి వెనుక 'చెల్లి చెల్లి'— అంటూ పడితే— అది ఏ నాగేశ్వరరావో అంటేనే చూస్తాం!

**జి. వి. కె. వరంగల్**

మా యింటి దగ్గర ఒక అమ్మాయి ఉంది. రోజూ బడికి వెళ్లేటప్పుడు నన్ను చూసి నవ్వుకుంటూ వెళుతుంది

బాగుంది చిట్టి తండ్రీ, వెక్కిరిస్తూ నవ్వితే ఏం బాగుంటుంది చెప్పు !

**పి. సి. ఆర్. బెంగుళూరు**

... తరువాత నిర్లక్ష్యం— అహంభావం వ్యంగ్యం మీలో లేవా మీ పెన్నులో ఉన్నా బయటికి కనుపించనీయకుండా ఉంటే బాగుంటుందని నా సలహా.

ఉచిత సలహాకి విలువ లేదండీ! అయినా ... ఇలాంటి రోగాలు పైకి విజృంభించడమే నయం. లేకపోతే లోపల్లోపల కేన్సర్‌లా వ్యాపించేసి— ఎదుటివాడిని చూసి ఏడ్చేలా చేస్తాయి— అవునా ?!

**ఎ. వి. ఎస్. తెనాలి**

మనం సాధారణంగా బజార్లో ఒక వింత చూస్తూ వుంటాం ఆడది ఎదురొస్తే మగవాడు తప్పుకోడు మగవాడు ఎదురొస్తే ఆడది దూరంగా పరుగెడుతుంది. ఇది భగవంతుడే సృష్టించిన భేదమా ?

కాదు. మగవారు ఆడవాళ్ల పట్ల పబ్లికుగా రోడ్ల మీద, బస్సుల్లో, సినిమాల్లో, బజార్లలో— చూపే చౌకబారు సభ్యత. సభ్యత దేవుడు సృష్టించిన వస్తువు కాదు. జన్మతహా, చదువు సంధ్యల వల్ల ఏర్పడే సంస్కారం. అంటే మగవారిని చూసి ఆడది— పరుగెత్తదు— దారి తప్పుకొంటుంది ... అది భరించలేక కాదు అసహ్యం వల్ల

**కె ఎల్ ఎస్. పెంట్లవెల్లి**

తనమేలుకోరి ఒక పురుషుడిస్తున్న సలహా నిరాకరించి పైగా అతనిపైనే వదిరాళ్ళు రువ్వే స్త్రీకి ఏం శిక్ష విధించాలి ?

అక్కరలేని సలహా యిచ్చిన మీకు యివ్వాలి శిక్ష అంతేకాని ఆమె కెందుకు?!

**ఆర్ ఆర్ పి గుంటూరు**

మీకు చాలా గర్వమట నిజమేనా ?

అయితే కించిత్ గర్వం వున్న మాట నిజమే—

మనదేశం యింత వెనకబడి వుండడానికి కారణం ప్రజలా? నాయకులా?

మీకు తగిన ప్రభుత్వం మీరే ఏర్పాటు చేసుకునే అవకాశం వున్నప్పుడు— ఎవరినీ— అనడం అర్థం లేదు

**ఎ టి పెనుగొండ**

ఆడవాళ్ళు సినిమాలు చూసి అచ్చుగుద్దినట్లు అలాగే మొగవాళ్ళమీద చూపెడితే ఎలాగండీ?

**టి జె ఆర్. జంషెడ్‌పూర్**

ఈనాటి ఆడపిల్లలకు కొమ్ములొస్తున్నాయి కారణం ?

ప్రొటెక్టివ్ ఇన్‌స్టింక్టు! తమని తాము రక్షించుకోవాలన్న తాపత్రయం!

అందరికీ పేరు లోకువ ... అన్న సామెత వినలేదా?

**డి ఎస్ వరంగల్**

మీరు పాడి అక్షరాలు వేయడంలో ఉద్దేశ్యం?

ఆ పేర్లు పూర్తిగా వుంటే - సభ్యత లేని ఏ కొందరో వారికి ఉత్తరాలు వ్రాయడం జరుగుతూ వుంటుంది అటువంటి పరిస్థితి రాకుండా వుండేలా చూడాలని —పాడి అక్షరాలు వేయడం

**టి. ఆర్ శ్రీకాకుళం**

సినిమాల్లో చేసిన తప్పు ఆఖరుకు చెప్తారు నిజ జీవితంలో ఎందుకు చెప్పరండీ?

అదే సినిమాకీ — జీవితానికీ తేడా సినిమా మూడు గంటల్లో ముగుస్తుంది. జీవితం అలా ముగియదు కదా? అందుకే —

**పి. పి అనంతపురం**

శోభన్‌బాబుగారి జన్మదినం తెల్పేది ...

నేనేం 'శ్రీనివాస్'ని అనుకున్నారా స్వామీ — "ఏమని చెప్పనా కారణజన్ముని" గురించి అనిపాడి (సారీ) మైమరచి పాడానికి!! ...

**వెంకట్, ఉరవకొండ**

ఒక వ్యక్తి చేసిన తప్పును విమర్శించే ఈ సంఘం ఆ తప్పు చెయ్యడానికి దారి తీసిన క్షుద్ర శక్తులను, పరిస్థితులను -నాశనమొనర్చడానికి ఎందుకు ప్రయత్నించదు ?

వాటి వెనకా మీరు చెప్తున్న శక్తులే వుంటారు కదండీ?

---

తను పేర్లు కూడా రిజిస్టరు చేయించి ఉండుండరు ఆంధ్రాలో— నాచురల్లీ!

**ఆకలిబాధ తట్టుకోలేక పిల్లలతో ఆత్మహత్య**

కునిగల్ (కర్ణాటక) తాలూకాకు చెందిన ఓ పల్లెటూర్లో ఆకలి బాధకు, ఆర్థిక దుస్థితికి తట్టుకోలేక, వెలి గర్భం ధరమ్మ అనే ఓ తల్లి




## ఫాలాక్షుని డైరీ

(4వ పేజి తరువాయి)


తన నలుగురు పిల్లలనూ నూతిలో గిరాటేసి, తను కూడా దూకి తనువు చాలించిందట పిల్లలందరూ ఎనిమిది నుంచి రెండేళ్ల వయస్సు వారట— అక్కడ దుస్థితికి తట్టుకోలేకంటూ పరలోకం పోతే అక్కడ ఆర్థిక స్థితి ఎలా ఉంటుందో తెలీక! గాడ్ నోస్!

**భర్త పోరు భరించలేక భార్య ఆత్మహత్య**

ఎడియూరు (బెంగుళూరుకు సమీపం)కు చెందిన 24 ఏళ్ల గవురమ్మ అనే ఆవిడ తన భర్తతో వేగలేక, విశ్వాసఘాత్రం భరించలేక ఇంట్లో ఎవరూ లేని సమయము చూసి ఉరిపోసుకుని జీవితాన్నంతం చేసుకున్నదట

**తిరుపతి కొండపై బస్సు ప్రమాదం**

మార్చి నాలుగో తేదీన తిరుపతి కొండ ఎక్కుతున్న దేవస్థానం బస్సుతో దిగుతున్న దేవస్థానం బస్సు ముఖాముఖి తలపడిన కారణాన్న రెండు బస్సులు నుజ్జునుజ్జు అవ్వడమేగాక మొత్తం పన్నెండుగురికి పాతికమంది గాయపడ్డారట


మీ పిల్లలకి కాల్షియం శాండోజ్ ఎందుకు ఇవ్వాలి?
32 గట్టి పళ్లకోసం. పటిష్ఠమైన ఎముకల కోసం!
ఎముకలు, పళ్లు పటిష్ఠంగా పెరగాలంటే కాల్షియం ముఖ్యావసరం. అందువల్ల, పెద్దల కన్నా పిల్లలకు రెట్టింపు కాల్షియం కావాలి. అందుకే, మీ పిల్లలకి కమ్మని, రాస్‌బెరీ రుచి కలిగిన కాల్షియం శాండోజ్ ఇవ్వండి.
గట్టి పళ్లు, పటిష్ఠమైన ఎముకల కోసం, రోజుకు కేవలం 4–6 కాల్షియం శాండోజ్ బిళ్లలు ఇస్తే చాలు. అంతేకాదు, విటమిన్లు సి, డి మరియు B12లో అది పుష్టివంతం చేయబడింది.
కాల్షియం-శాండోజ్®
ప్రతి రోజు ప్రతివారికి
SANDOZ
200, 50 బిళ్లల సీసాలలోనూ, సిరప్ రూపంలోనూ లభిస్తుంది.
పెరుగుదలకు కాల్షియం
కాల్షియం తీసుకున్న పిల్లలు, కాల్షియం తీసుకోని వారికన్న, 4 నెలల్లో చాలా ఎక్కువగా ఎదిగారని శాస్త్రీయ పరిశోధన రుజువు చేసింది.
ముఖ్యమైన అన్ని మందుల దుకాణాల్లోనూ లభిస్తుంది.
dCP/CS/Te. Tel

# ఇల్లాలు

కాటూరు రవీంద్ర త్రివిక్రమ్



"నన్ను మీరు క్షమించాలి" మాటి మాటికీ కళ్ల జోడు సవరించు కుంటున్న గుమాస్తా ఉలిక్కిపడి "ఏం పాపం చేశావు బాబూ?" అన్నట్లు చూసేడు నాకేసి.

"నేను మీ బ్యాంక్ మానేజర్ గారినో మాటు చూడాలి"

"ఏమిటి విషయం ?" అన్నాడు ఆపని తనెందుకు చేయలేననే భంగిమతో.

"ఆయన నాకు బంధువు"

ఇహ మాట్లాడ లేదతను.

"రండి... రండి..." అంటూ మర్యాదగా లేచి నిలబడి వెంట బెట్టుకెళ్లాడు, మానేజర్ గదిలోకి.

వెళ్తూనే "[illegible]య్యా వీరు "అని నాకేసి చ[illegible]న్నంత లోనే గిరిధర్ "ఒరేయ్! నువ్వెప్పుడొచ్చావ్" అని అమాంతం నా భుజం మీద చరిచేసాడు.

"చంపావు ఫో" అని భుజం సవరించుకో సాగేను.

"ఇంట్లోకి వెళ్దాం పదరా..." అన్నాడు ఫైల్సు మూసేస్తూ.

"ఇల్లా! ఇక్కడికి దగ్గరేనా ?" అన్నాను ఆశ్చర్యంగా.

"నీ నెత్తిమీదే ఉందోయ్! బ్యాంక్ క్రింద— పైన నివాసం." అప్పటికే మేడ మెట్లకేసి దారి తీశాడు.

వెంట నడిచాను.

"శ్రీదేవీ! మీ అన్నయ్యొచ్చాడోయ్..." అన్నాడు వంటింట్లోకి తొంగి చూసి.

"పొండి... మీ మాటలు నమ్మేదెవరు ?" అంటోంది అక్కడ్నుంచే శ్రీదేవి.

"చూశావ్ రా! యిదీ వరస!" అన్నాడు నాకేసి తిరిగి.

నేను వంటింటి గుమ్మందాకా వెళ్లే సరికి శ్రీదేవి సంభ్రమం అంతా యింతా కాదు.

"హోర్ని... నిజమేనన్న మాట!" అంటూ చేతులు పవిటకు తుడుచుకుంటూ బయటకు వచ్చింది.

"ఎప్పుడూ ఆయన ఎద్దేవాలు చేస్తుంటా రన్నయ్యా! మొన్నేమైందను కున్నావ్. అదుగో మీ తమ్ముడొచ్చాడేవ్ అన్నారు. నిజమేనని బయటకొచ్చి చూద్దును గద, కొబ్బరి చెట్టుమీద కిచకిచ లాడుతున్న కోతికేసి వేలు చూపించి నవ్వేస్తున్నారు..."

"అయితే బావ అల్లరి ఇంకా అలాగే ఉందన్న మాట" అన్నాను నేనూ నవ్వేస్తూ.

గిరిధర్ పెదవులు బిగించి నవ్వుతున్నాడు.

"మీరు కబుర్లు చెప్పకుంటూ కూర్చోండిరా. నేను భోజనం వేళకి వచ్చేస్తాను. ఏమేవ్ అలివేలూ... కాస్త వేళకి వంట ముగించు — అన్నగారితో కబుర్లు చెబుతూ అలాగే కూర్చోక..." అంటూ మేడదిగి వెళ్లిపోయేడు.

* * *

గిరి బావ నా మేనత్త కొడుకు.

వాడు, నేను చిన్నతనం నుండీ కలిసి చదువుకున్నాం. బి.యెస్సీ లో వాడు యూనివర్సిటీ ఫస్టు. నేను అత్తెసరు మార్కులూ!

ఇద్దరం ఉద్యోగాల్లో చేరాం.

బ్యాంకు వాడిని మేనేజర్ని చేసింది.

ప్రభుత్వ కార్యాలయం నన్ను పెద్ద గుమాస్తాని చేసింది.

మా చిన్న చెల్లెలు శ్రీదేవిని వాడికిచ్చాం. ఇద్దరు పిల్లలు కాన్వెంటులో చదువుతున్నారు. ఒక పిల్లాడు ఇంట్లో అల్లరి చేస్తుంటాడు.

అదీ వాడి సంసారం.

"ఏమే సిరీ! మీ వదినగారేదీ?" అన్నాను.

"ఇప్పుడే బజారు కెళ్లాడు మరి నాతో. వచ్చేస్తాడు" అంటూ నా కుటుంబం గురించి, ఇంటి దగ్గర విశేషాల గురించి ప్రశ్నల వర్షం కురిపిస్తోంది. సమాధానాలు చెబుతున్నాను.

"అన్నట్లు ఇందాకేదో పొయ్యిమీద ఉంచావను కుంటాను" అన్నాను ఉన్నట్లుండి.

"అవున్రోయ్ — వంకాయలు తరిగి

# అందంగా కనిపించే పంకాలన్నీ బాగా పనిచెయ్యవు—

ఏడాది తర్వాత గూడా మీ ర్యాలిఫాన్ పైనవున్న మెరుపు అదే విధంగా ఆకర్షణీయంగా ఉండటమేకాకుండా, మీరు కొన్నప్పటిలాగే అదే పద్ధతిలో ఎంతో బాగా పనిచేస్తుంది కేవలం, ర్యాలిఫాన్ మాత్రమే ప్రత్యేకంగా డిజైను చేయబడినది పూర్తిగా తణిఖీ చేయబడ్డ తర్వాతనే అది కార్ఖానాయింది బయటకు వస్తుంది గనక, దీని స్థానం ఎప్పుడూ విశిష్టమైనదే ప్రత్యేకమైన 'స్టా ఎనామెలింగ్' మరియు 'ఇన్‌ఫ్రా-రెడ్-బేకింగ్' వలన దీనిపైన వేయబడిన పెయింట్ ఎప్పుడూ కొత్తగా మెరుస్తూ ఉంటుంది అందమైన రూపమూ, విశిష్టమైన నాణ్యతతో బాటు మరికొన్ని ప్రత్యేకతలు □ బ్లేడు యొక్క ప్రత్యేకమైన కాంటూర్ వల్ల నాలుగు వైపులా, ఎక్కువ వేగంతో, సమంగా చల్లని గాలి వీస్తుంది □ సరిగ్గా అమర్చబడిన ప్రత్యేకమైన స్టాండు వలన, ప్రతి కోణంలోను ఎంతో వీలుగా తిరగగలుగుతుంది □ ఎంతో వీలుగా బాలన్సు చేయబడిన బ్లేడ్లవలన మోటారు దీర్ఘ కాలం పనిచేస్తుంది □ సరియైన పద్ధతిలో తయారుచేయబడిన 'బేస్' వలన బరువు తక్కువైనా పంకా స్థిరంగా ఉంటుంది □ మీకు నచ్చే తీరుల్లో 7 వసందైన '2-టోన్' రంగుల్లో లభ్యం అవుతుంది. సైజులు : డీలక్స్ : 400 మి.మీ. మరియు 300 మి.మీ. ఎలిగెంట్ : 400 మి.మీ.

## కాని ఒక ఏడాదితర్వాత కూడా ఒక్క ర్యాలిఫాన్ లోనే ముగ్ధుల్నిచేసే అందం ఆశ్చర్యపరచగల నాణ్యత ఉందని మీరే అంటారు!



# ర్యాలిఫాన్

కాలానికి నిలుస్తుంది—ఎంతో అందంగా

ర్యాలిఫాన్‌లోని వివిధ రకాలు : టేబుల్, వాల్, సీలింగ్, పెడస్టల్, క్యాబినెట్, మినీ మల్టిపర్పస్ మరియు కాబిన్ పంకాలు.

ULKA RTF 2 TEL

పడేసాను బాండీలో'' అంటూ వరుగెత్తింది.

''విపరీతంగా లావెక్కిపోయిందేటిలా ''

అనుకున్నాను మనసులో; వెళ్తున్న శ్రీదేవికేసి చూస్తూ.

గిరి యిద్దరు పిల్లల్ని పోగొట్టుకున్నాడు పూర్వం.

ఆ 'షాక్' నుండీ ఆలుమగలిద్దరూ కోలుకున్నాక మగపిల్లాడు పుట్టి సంతోషం కలిగించాడు.

జీవితం అంతే కద!

చీకటిని వెన్నాడుతూ వెలుగు వస్తుంది.

''అన్నయ్యా! అక్కడ కుర్చీలో కూర్చుండు గానిరా'' అంటు వంటింట్లో కూర్చోబెట్టింది. పుట్టింటివాళ్ల స్వతంత్రం అదే కద మరి.

శ్రీదేవికి చిన్నతనం నుండీ యింటి పనుల్లో శ్రద్ధ ఎక్కువ.

వంటిల్లు కళకళ లాడుతోంది.

ఒక్కమాటు మా ఆవిడ వంటిల్లు ఉంచే తీరు తల్చుకున్నాను. కోళ్ల గూడులా ఉంటుంది, సవ్యంగా చెప్పాలంటే.

అందుకుతగ్గట్టు అరడజనుమందిపిల్లలు.

ఈ విషయం గురించి నా మీద చాలామందికి సానుభూతి అలా సానుభూతి పలికే వాళ్లమీద మా ఆవిడకి చచ్చే కోపం.

''మన సంసారం వాళ్లేమన్నా మోస్తున్నారేమిటండీ. ఎందుకు పెదవిసానుభూతులూ!'' అంటూ చిరాకు పడిపోతుంది.

''అవునుమరి. ఆపరేషను చేయించుకుండామంటే మీ నాన్నను వెంటబెట్టుకుని పాపం, పుణ్యం అంటూ నీతి గాధలు చెప్పి సంసారం పెంచేస్తివి! ఆస్తిపోయి యిప్పుడు సానుభూతి మిగిలింది మనకి...'' అంటే ఆవిడ కోపం విశ్వరూపం దాల్చి నామీద దాడిచేస్తుంది.

# ఇల్లాలు

నేను హాలాహలాన్ని భక్షించిన భోళా శంకరుడిలా మిన్నకుంటాను.

ఒంటిగంట కాగానే పైకివచ్చాడు గిరి. అంతవరకు తండ్రిదగ్గర కూర్చున్న బాబిగాడు కూడ గోలచేస్తు వెంటవచ్చాడు.

''ఏరా అల్లుడూ! ఏమిటి నీ దర్శనాలే కరువైనాయ్'' అన్నాను బాబిగాడిని ఆహ్వానిస్తూ.

''డోంటాక్. మెంటల్'' అన్నాడు వాడు సీరియస్‌గా.

నాకు 'షాక్' కొట్టి, నీళ్లు కారిపోతూ ''అదేమిట్రా'' అన్నాను.

''ఏముంది! కోతిమాటలన్నీ నేర్పుతారు వాడికి. పైగా చాటుగా దొంగనవ్వులు నవ్వుతారు ..'' అంది శ్రీదేవి చిరాగ్గా.

''మీ చెల్లెలికి నేనో పెద్ద 'టార్గెట్'నిరా! అందుకే భోజనం వేళకు తప్ప పైకి రాను'' అన్నాడు అమాయకత్వం నటిస్తూ గిరి.

మళ్లీ బాబిగాడిని పలకరించాలంటే భయం వేసింది. ఈసారి ఏమంటాడోనని. కానీ, వాడు ఊరుకుంటేనా!

''నాన్నగారూ! అంకుల్ పేరు 'బందర్' కదండీ?''

ఉలిక్కిపడ్డాను.

''ఛఛ... బందరు వాళ్ల ఊరు రా... పేరు కాదు...'' అని సముదాయిస్తున్నాడు గిరి.

''సంతోషించాంగానీ, భోజనాలు వడ్డించాను రండి'' అంది చెల్లాయి.

డైనింగ్‌హాల్లోకి నడిచాం.

డైనింగ్ టేబుల్ మీద అవిఖ్ఖా నిక్కుతు న్నాయి పదార్థాలు.

శ్రీదేవికి వంటలో పెట్టిందిపేరు. చేసింది చెయ్యకుండా ఎన్నిరకాలయినా చెయ్యగలదు.

కొబ్బరి పచ్చడిని తెగమెచ్చేసుకుంటున్న నన్ను వారించి ''ఒరేయ్! నువ్వు మా వీధి మొగదల్లో ఉన్న కాకా హోటల్లో ఒక మాటు భోంచేసిచూడు. మళ్లీ నీచెల్లాయి వంటకాలు పొగిడితే ఒట్టు...''

''ఎక్కడికి పోతాయ్ కాకాహోటల్లో తినే అలవాట్లు! పైగా అందరికీ లెక్చర్లు—హోదా నిలబెట్టుకోవాలని'' ఒక విసురు విసిరింది శ్రీదేవి.

''దానికీ దీనికీ ముడిపెట్టకు! పనిమనుషులున్నా యింత బిందె భుజం మీద వేసుకుని కుచ్చెళ్లు బొడ్లో దోపుకుని మేడదిగి మంచి నీళ్లు తీసుకెళ్లటం నువ్వుతప్ప ఏ ఆఫీసరు భార్యా చెయ్యదు గంగానమ్మ బొట్టు, వెంకటగిరి చీర, అచ్చం పొలంమీదగడ్డి కోసే పిల్లలా తిరుగుతావ్. మా ఆవిడని ఎవరితోనయినా చెప్పకోవలన్నా సిగ్గుతో చావాల్సి వస్తుంది'' గిరి మొహం కోపంతో కంది పోయింది.

వాతావరణంలో హాస్యం కరిగిపోయి, తీవ్రత పెరుగుతున్నట్టు గ్రహించాను.

''రేయ్...ఊరుకోరా'' అన్నాను గిరితో యింగ్లీషులో, గిరి మళ్లీ మాట్లాడలేదు.

అటుపైన ఎవరూ మాట్లాడలేదు.

మౌనంగా భోజనాలు ముగించాం.

గిరి కాస్సేపు ఇంగ్లీషు పేపరు చూసి మళ్లీ కిందకి వెళ్లిపోయాడు. నేను రేడియో వింటూ నిద్రలోకి జారిపోసాగేను. శ్రీదేవి వంటింట్లో సర్దుకుంటోంది.

బాబిగాడు మూడు చక్రాల సైకిల్‌తో యాత్రలు చేస్తున్నాడు. అలా ఎంతసేపు గడిచిందో తెలియదు.

ఎవరో ముక్కు కొరికేసినట్లనిపించి ఉలిక్కిపడి లేచాను.

తుర్రుమని పారిపోతున్నాడు బాబిగాడు!


''అల్లరి వెధవా'' అంటూ లేచి వెంటపడ్డాను.

వాళ్లమ్మను చాటు చేసుకున్నాడు.

''మళ్లీఏంగోల చేసావురా?'' అంది శ్రీదేవి.

''నా ముక్కు కొరికాడే వెధవ'' అన్నాను ఎంగిలి తుడుచుకుంటూ.

''ఫలహారానికి మామయ్యని పిల్చుకురారా అంటే పని చేసిన నిర్వాక మిదన్నమాట! ఒక్క తుంటరి వాడైనాడు అంటూ ప్లేటు నిండుగా ఉల్లిపాయ పకోడీలు ఉంచింది



"గిరి రాడా ?" అన్నాను ఒకటి నోట్లో వేసుకుంటూ.

"క్రిందకే తెప్పించు కుంటారు రోజా' పకోడీలు వేడిమీద మరింత బావున్నాయి

వేడి వేడి పకోడీలు తింటూ పాత కబుర్లు—అచ్చట్లు ముచ్చట్లలో అయిదుగంటలు కొట్టిందాకా ఉండిపోయేం

అలిసిపోయిన మొహంతో గిరి పైకొచ్చాడు

స్నానం చేసిన తర్వాత కొత్త ఉత్సాహం పుంజుకున్నట్లు అగుపించాడు

"అలా షికారుకెళ్దాం పదరా" అన్నాడు

ఇద్దరం బయల్దేరాం

ఊరిబయట కొచ్చేసాం పచ్చటి పొలాలు, దూరపు కొండలు, పైరుగాలి, నింగిలో విహరించే విహంగాలు ఒక సిమెంటు గట్టు మీద కూర్చున్నాం ప్రక్కనే చిన్న నీటి చెలమ. అందులోకి మట్టిబెడ్డలు పడేస్తూ రెండు నిముషాలు గడిపి, చేతులు దులుపుకున్నాడు గిరి

"నీతో ఒకమాట చెప్పాలనుకుంటున్నారా..."

"చెప్పు..."

"మనిద్దరిమధ్య బాంధవ్యం కన్న స్నేహం ఎక్కువ గనుక చెబుతున్నాను. అపార్థం చేసుకోవద్దు..."

"కోసులే... చెప్పు" నాకు విషయం కొంత అర్థమయింది.

"అదే... నీ చెల్లెలు శ్రీదేవి గురించి..." అంటూ ఆగిపోయ్యాడు. నా మొహంలో మందహాసం ఉదయించింది. నేను ఊహించిందదే.

"దానిదగ్గర మంచితనం ఉంది గృహిణిత్వం ఉంది. సిన్సియారిటీ ఉంది. లేనిదల్లా యువతలివాళ్ల మనసు గ్రహించి, ఆ విధంగా నడుచుకోగల నేర్పు. నేను గుమాస్తాగా చేరి యీ రోజు మానేజర్ను అయ్యాను. అది యిప్పటికీ ఫక్తుగుమాస్తా పెళ్లాంగానే ఉంటానంటుంది. అదో నిరాడంబరతగ తలచి నన్ను 'బోర్' కొట్టిస్తుంది. ఆడంబరాలు నాకూ గిట్టవు. కానీ, ఉన్నదానికన్న హీనంగా ఎందుకు బ్రతకాలంటాను. తోటి మానేజర్ల భార్యలు మనింటి కొచ్చినప్పుడు ఏ వంటలక్క గానో, పని మనిషి గానో ప్రత్యక్ష మౌతుంది. ఇంగ్లీషు రాకపోతే మానె, మాట పొందికలేదు. అవతలి వాళ్లు కాస్త ఫాషన్‌గా వస్తే మంట. అందర్నీ నమ్మేస్తుంది. బోళాగా ఇంటిగుట్టంతా రట్టుచేసి, వాళ్లవి అలుసుగా చేసి మాట్లాడితే ఏడుస్తుంది. పని మనుషులు పొగిడితే ఉబ్బిపోయి మంచి, మంచి చీరలు దానం చేసేస్తుంది. ఎలా చావను చెప్పు ?"

నిదానంగా విన్నాను.

శ్రీదేవిది చిన్నతనం నుంచీ పట్టుదల, మొండితనం ఉన్న మనస్తత్వం. రోషం ఎక్కువ. మాట పడదు తనకెవరన్నా యిలా చెయ్యమని నీతి బోధలు చెయ్యటం గిట్టదు. కానీ, మనసు మాత్రం బంగారం.

గిరితో ఆ మాటే చెప్పి, నా వంతు ప్రయత్నం నేను చేస్తానన్నాను.

చీకటిపడటంగమనించియింటిదారిపట్టాం.

మరో అయిదు రోజులు అక్కడున్నాను మర్నాడు నా ప్రయాణమనగా శ్రీదేవితో ఏకాంతం కల్పించుకుని అన్నాను.

"చూడు సిరీ! నీవు అదృష్టవంతురాలివి గనుక గిరిబావకి భార్యవైనావు. వాడికి సహనం ఎక్కువ సరదాలు ఎక్కువేననుకో. కానీ, వాటిమీద నువ్వు నిర్దయగా పరదాలు వెయ్యడం అన్యాయమేమో మారుతున్న కాలాన్నిబట్టి కనీసం కొంతయినా మనం మారాలి ... "

నిరాసక్తంగావింటూ 'ఊఁ'కొడుతోంది శ్రీదేవి.

"నువ్వు మరీ మోటుగా అంతంత బిందెలు వేసుకుని మేడక్రిందనుంచి, నీళ్లు తెస్తుంటే గుమాస్తాలు నవ్వరూ?"

ఛరుమని లేచింది

"ఎవడా నవట నవ్వేది ? వాళ్ల అప్పలూ చెల్లెళ్లూ రాజభోగం వెలిగిస్తున్నారా ? పని వాళ్లు మురికిచేతుల్తో తెచ్చే నీళ్లు వంట కెట్లా వాడను ?"

తద్విరుద్ధమయిన సమాధానం చెప్పి ప్రయోజనం లేదుగనుక మౌనం పాటించాను

"ఒకటి చెబుతున్నా చూడన్నాయ్! ఇలా నాకు నా పద్ధతులు మార్చుకోమని నీచేత నీతి బోధలు చెప్పిస్తారని నాకు తెలుసు నువ్వు మట్నం చూపుగా వచ్చినవాడివి. నీకేంతెలుసు ఆయన ధోరణి! నేను నైలాను చీరలు కట్టుకుని, బర్మాముడి వేసుకుని, వీలైతే 'బాబ్డ్ హెయిర్'తో, హైహీల్డుషూస్‌తో, ఆయన నడుంచుట్టూ చెయ్యివేసుకుని స్కూటరు మీద కూర్చుని నాలుగు వీధులూ తిరగాలి! రోజూ లిప్‌స్టిక్, ఐటెక్స్, హెయిర్ స్ప్రేయర్ వాడి, సినిమా తారలా కృత్రిమంగా మెరిసిపోవాలి. అందరూ 'ఆహా! ఫలాన గిరిధర్‌గారి భార్య ఎంత మోడర్న్‌గా ఉంటుందని చెప్పుకోవాలి. అదీ ఉబలాటం పెళ్లాం అందం, చందం మొగుడు కోసం. తెలివితేటలు సంసారం కోసం. నా ఇల్లు నేను చక్కదిద్దుకోవటమే సమాజానికి నేను చేసే మేలు. సమాజాన్ని మరామ్మతు చేయగల శక్తి నాలో లేదు. రాదు. సమాజం ఏసే వెర్రితిపరుగులకు నా కాళ్లు జత చేసే ఆరాటం లేదు నేను పాత మనిషినే. ఛాందసురాలినే. ఫాషన్లు తెలియని దాన్నే. కానీ, గౌరవనీయమైన గృహిణిని. ఈ తృప్తి నాకు చాలు.' ఈ జీవితం చాలు నాకు..." లేచి వంటింట్లో కెళ్లి పోయింది ఆవేశంగా శ్రీదేవి.

'వరదా'సవరిస్తూ నిలబడిన గిరిధర్ కేసి జాలిగా చూసేను.

## వడాచ్చి

కావలసినవి :

పెసరపప్పు — పావుకిలో
బెల్లము — అర్ధకిలో
పచ్చికొబ్బరికోరు — తగిన ప్రమాణము,
గసగసాలు, జీడిపప్పు, యాలకపొడి,
కిస్‌మిస్, పచ్చకర్పూరము
నెయ్యి — 50 గ్రాములు

చేయు విధానము —

మొదట పెసరపప్పు మరియు బియ్యము శుద్ధిచేసి వేరువేరుగా వెడల్పాటి మూకుడులో వేయించుకోవాలి పెసరపప్పును తర్వాత ఒక గిన్నెలోపోసి తగు మాత్రము నీరుచేర్చి వుడక నియ్యాలి. పెసరపప్పు సగము వుడికిన తర్వాత బియ్యమును అందులోపోసిబాగా మెత్తగా వుడకనియ్యాలి యీ లోగా పచ్చికొబ్బరికోరు, జీడిపప్పు గసగసాలు కలిపి మెత్తగా రుబ్బాలి పెసరపప్పు బియ్యము మెత్తగా వుడికిన తర్వాత బాగుగా పొడిచేసిన బెల్లమును, అందులో వేస్తూ బాగా కలపాలి (బెల్లము సహించని వారు చక్కెర వాడుకొనవచ్చు) యిప్పుడు మొదట రుబ్బివుంచిన కొబ్బరి ముద్దను దీనిలోవేసి బాగా కలపాలి. కొంచెము సేపు అలా వుంచిన తర్వాత నెయ్యిని అందులో పోసి బాగా కలపాలి ఇటుపైని కావలసిన రుచి ననుసరించి, నేతిలో వేయించిన జీడిపప్పు, కిస్‌మిస్, కొద్దిగా కుంకుమపువ్వు, పచ్చకర్పూరము, యేలకపొడి, యిందులో వేసి బాగా కలిపి దించుకోవాలి

యిలా చేసిన వడాచ్చిని వేడివేడిగా తింటే చాలా రుచిగా వుంటుంది.

—ధూర్జటి వాసంతి

35 సం॥ అనుభవం
వరి బీజము బుడ్డలు బీజకుట్టు
మొదలగు వ్యాధులకు ఆపరేషన్
లేకుండా గ్యారంటిగా బాగుచేయబడును
రాం అండ్ కాం ఆసుపత్రి
గౌలిగూడ సియ బస్ డిపో ఎదుట,
రామ్ మందిర్ లోన్, హైదరాబాద్-12 ఆ.ప్ర
ఆఫీస్ ఫోన్: 42870 ఇంటి ఫోన్: 38544.

దీర్ఘ రోగులకు ఉత్తమ వైద్యము



నపుంసకత్వము, శుక్ల నష్టము, హస్త ప్రయోగము, అసంతృప్తి, ఉబ్బసము (దమ్ము), బోదకాళ్ళు, చెవుడు, కడుపు నొప్పి కుష్టు చర్మవ్యాధులకు పోస్టలు ద్వారా కూడా వైద్యము చేయబడును.
శ్రీ బాలాజీ వైద్యశాల, డా దేవర,
టి. బి. రోడ్, ఫోన్ : 551 తెనాలి,
బ్రాంచి 9—డి, శివాజీస్ట్రీట్, మద్రాసు—17.

# వారఫలం

మహేష్

**5 4-1974 శుక్రవారం మొదలు**
**11-4-1974 గురువారం వరకు**

**మేషం :—** వృత్తిలో పోటీవారి పోటీ పెరుగుతుంది. ఇతరుల నిమిత్తం శ్రమకు గురి కాగలరు. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వారం ఆఖరులో లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రాగలదు. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

**వృషభం :—** మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. అనవసరమైన సందేహాలు కలుగుతాయి. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

**మిథునం :—** మీ మంచి తనమే మీకు ఇబ్బంది కలిగిస్తుంది. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం ఆఖరులో మీరు అనుకునేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. పుణ్యకార్యాలు చేస్తారు.

**కర్కాటకం :—** వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. సజ్జన సాంగత్యం లభిస్తుంది. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ప్రయాణాలోచనలు చేస్తారు. స్త్రీలకు—విలాస వస్తువులు కొంటారు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

**సింహం :—** రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. వారం ఆఖరులో మీ కార్యక్రమాలు హడావుడిగా ఉంటాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. బంధు మిత్రులను కలుసుకొంటారు.

**కన్య :—** వృత్తిలో ఆదాయం బాగుంటుంది. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. రాజకీయ వ్యవహారాలు బాగుం

దంతవైద్యులు అంటున్నారు
నియమానుసారం రోజూ పళ్ళు ఇగుళ్ళ తోముకుంటే ఇగుళ్ళ బాధలను దంతక్షయాన్నీ అరికట్టుతుంది.
ఫోర్‌హాన్స్ టూత్‌పేస్టును సక్రమంగా రోజూ వాడుచున్నవారు అయాచితంగా అంటున్నారు.

"ఫోర్‌హాన్స్ టూత్‌పేస్టును, ప్రతి రోజూ దానిని వాడమని నిర్దేశించిన వైద్యునికి నా మనఃపూర్వక కృతజ్ఞతలు"
(సంతకం) విభూతిభూషణ్ బోస్, కలకత్తా.

"మీ ప్రపంచ ప్రఖ్యాతమైన టూత్‌పేస్టును బాలా చిన్నతనం నుండి నియమానుసారంగా రోజూ వాడుతున్నాను ఈ నాటికీ నా పళ్లన్నీ చెక్కు చెదరకుండా వున్నాయి అన్నిటి కంటె ఫోర్‌హాన్స్‌ను ఉత్తమమైనదిగా నేను నమ్ముతున్నాను. అది ఒక దంతవైద్యునిచే సృష్టింపబడిన టూత్‌పేస్టు కావటమే అందుకు ముఖ్య కారణం"
(సంతకం) ఎస్.ఎన్. ఛటర్జీ, కోయంబత్తూరు.


జాఫ్రీ మేనర్స్ అండ్ కం. లి, వారి ఏ ఆఫీసులోనైనా ఈ ప్రశంసా పత్రాలను చూడవచ్చును.



సక్రమ దంత సంరక్షణ కోసం, ఫోర్‌హాన్స్ టూత్‌పేస్టును, ఫోర్‌హాన్స్ డబల్-ఏక్షన్ టూత్‌బ్రష్‌ను, రాత్రి, వుదయం, ఉపయోగించండి నియమానుసారంగా మీ దంత వైద్యుని వద్దకు వెళ్లండి!

ఉచితం! "దంతములు, ఇగుళ్లు గురించి తీసుకో వలసిన శ్రద్ధ అనే వివరణాత్మకమైన రంగుల చిన్న పుస్తకము"*
*మీ ప్రతి కోసం 20 పైసల తపాలా బిళ్లలను (తపాలా ఖర్చులకై) మేనర్స్ డెంటల్ అడ్వయిజరీ బ్యూరో, పోస్టు బ్యాగ్ నం. 10031, బొంబాయి-1 కు కూపన్ తోపాటు పంపండి.
AP-1
పేరు: __________ వయస్సు ______
చిరునామా: __________
*ఇంగ్లీషు, హిందీ, మరాఠీ, గుజరాతీ, ఉరుదు, బెంగాలీ, అస్సామీస్, తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ, వీటిలో మీకు కావలసిన భాష క్రింద గీతగీయండి.

ఫోర్‌హాన్స్ దంతవైద్యునిచే సృష్టింపబడిన టూత్‌పేస్టు




CMYS. 95.234-TL

## అరుణా
# ఆంగ్ల భాషా బోధిని

**అరువది రోజులలో ఆంగ్లభాషను అభ్యసించండి !!**

తెలుగు తెలిసిన పయోజనులు, స్త్రీలు, టీచరు సహాయము లేకుండానే ఇంటివద్దనే వుండి ఇంగ్లీషు నేర్చుకోవడానికి మా "అరుణా ఆంగ్ల భాషా బోధిని" "కల్ప తరువు" వంటిది. మీ స్నేహితులతో ఇంగ్లీషులో మాటాడుకోవటానికి, ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుకోవటానికి, ఇంకెన్నో మీకు కావలసిన విషయాల్ని గురించి ఇందులో బొమ్మలతో సహా చక్కని తేలికైన ఉదాహరణలు వున్నాయి మీ ఆంగ్ల భాషా జ్ఞానము నిర్దుష్టంగాను, ధారాళంగాను వుండేందుకు వీలుగా పూర్తి గ్రామరు పొందుపరచబడి వుంది. హైస్కూలు విద్యార్థులకుకూడా మిక్కిలి ఉపయోగకరమైనది.

త్రివర్ణముఖ చిత్రముగల జాకెట్ - క్యాలికోబైండు—దాదాపు 700 పేజీలు

వెల : రు. 9—00 పోస్టేజి రు 2-00 అదనం.

త్వరపడండి ! నేడే మీ కాపీకి M O. వేయండి !!

**Sree Aruna Book House, 1/48 Narayana Mudali St., Madras-1.**

---

## ఏ వయసులోనైనను యవ్వనపు మిసమిసలు...
## ...ఆహ్లాదమైన జీవితానికి, ఉల్లాసమైన మనుగడకు

జండూవారి

# సైరెనెక్స్

మాత్రలు

**స్త్రీలకు మరియు పురుషులకు**

**పూర్తి ఆనందమయ జీవితమునకు శక్తిని ప్రసాదించే మూలికౌషధము**

ప్రాచీన భారత వైద్యవేత్తలు నిర్ణయించి కాలపరీక్ష చేయబడిన అమూల్య వన మూలికలు, రసాయనములు, సైరెనెక్స్ తయారీలో వాడబడుచున్నవి.

'సైరెనెక్స్' జీవితంలోని ఆనందాన్ని అనుభవించుటకు అధికశక్తినిచ్చును.

అవును ! 'సైరెనెక్స్' వాడి ఆ తేడాను గమనించండి.

యవ్వనాన్ని పొందండి 'సైరెనెక్స్'తో !

10 మాత్రలుగల స్ట్రిప్ పేకింగ్‌లో లభించును.

**జండు ఫార్మసూటికల్ వర్క్స్ లిమిటెడ్,**

బొంబాయి–400025, ఇండియా.

భారతదేశంలో కెమిస్టులందరివద్ద లభించును.

స్టాకిస్టు: మెస్సర్: దామోదరీ & కో.,
113, నైనప్ప నాయకన్‌వీధి, మద్రాసు 1.


## వారఫలం

టాయి. మిత్రులకు సహాయం చేస్తారు. స్త్రీలకు: కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అలంకార వస్తువులు కొంటారు.

**తుల :**— చేజిక్కిన అవకాశాలు కూడా జారి పోవచ్చును. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. వారం మధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి. ప్రయాణాలు లాభదాయకంగా ఉంటాయి. వివాహ యానికి ఉద్యోగవిధంగా డబ్బు చేతికి రాగలదు. స్త్రీలకు —ఆరోగ్యం బాగుండదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

**వృశ్చికం**— వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. ప్రయాణాలు చేస్తారు. వారం మధ్యలో శత్రువులకు గురి కాగలరు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు తిరిగి అనుకూలంగా ఉంటాయి. స్త్రీలకు - కుటుంబ వ్యవహారాల్లో ప్రయాస కలుగుతుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు.

**ధనుస్సు**— అధికారుల వలన జరిగే వ్యవహారాలు బాగుంటాయి. నచ్చిన సాంగత్యం లభిస్తుంది వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం ఆఖరులో మీ కార్యక్రమాల్లో వ్యతిరేకత యేర్పడుతుంది. స్త్రీలకు —ఆరోగ్యం బాగుంటుంది. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.


**మకరం**— రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. మీరు యింత వరకు చేసిన ప్రయత్నాలు యిప్పుడు ఫలిస్తాయి. స్త్రీలకు — సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి. విలాసవస్తువులు కొంటారు.

**కుంభం**— ఆందోళన కలుగుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం మధ్యలో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. స్త్రీలకు —ఆరోగ్యం బాగుండదు. బంధు మిత్రులను కల్సుకొంటారు.


**మీనం**— ప్రయత్నించిన ప్రతిపనీ సులువుగా నెరవేరుతుంది. పెద్దవారిలో గౌరవం లభిస్తుంది. వారం మధ్యలో చికాకులు యేర్పడతాయి వృత్తిలో ఎవరినీ విశేషంగా నమ్మడం తగదు. వారం ఆఖరులో తిరిగి అనుకూల పరిస్థితి యేర్పడుతుంది. స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అనవసరమైన వ్యయం చేస్తారు.


Printed and Published by S NageswaraRao at the Andhra Patrika press MallikarjunaRao Street, Gandhinagar Vijayawada 3 Editor S Radhakrishna


ఆంధ్ర సచిత్ర వారపత్రిక
19-4-
55 పై


హాట్
కూల్ డ్రింక్స్
రండి సార్ కూల్డ్ బీర్ వుంది!
BOBBY
ఆ మామిడి చెట్టుకు సంవత్సరానికి రెండు
కాయలు కాస్తాయి!
ఓ ఫామిలీ ప్లానింగు ఆఫీసరు నాటారు దాన్ని!!
*రమేష్*
మళ్ళీ మా అమ్మ మా అత్తమ్మ పోట్లాడుకున్నట్లున్నారు!
సంతోషమే సగము బలము
ఏమండీ చవక డిపో నుండి రెండు కేజీల బియ్యం సాధించి తెచ్చా!!
రాగతి పండరి
అప్పుల అప్పారావ్ యడ్రసు కొంచెం చెప్తావా బ్రదర్!
చెప్తాం గానీ నా యడ్రసు మాత్రం వాడికి చెప్పకు


చలం సమర్పించు శ్రీరమణా చిత్ర వారి
మమకారం
దర్శకత్వం: నాగాంజనేయులు
శ్రీ ఫిలింస్





# ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 – 1972)

శుక్రవారం : 19–4–1974
(శ్రీఆనందనామ సం. చైత్రమాస బ ద్వాదశి

సంపుటము : 67 సంచిక : 34

స్థాపితం 1908

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ–3

సంవత్సర చందా – రు. 31–20 పై.
ఆరుమాసాల చందా – రు. 15–60 పై.
విడి ప్రతి వెల 55 పైసలు


## విషయానుక్రమణిక

ముఖచిత్రం:
హిందీ నటి లక్ష్మీఛాయ
(ఫోటో: శ్రీ కాంతిలాల్ ఖత్రి)


**కథలు :**

| | |
|---|---|
| పాండవుల[illegible]కథ... | 6 |
| పట్టాభిషేకం ... | 17 |
| ముగ్గురు గోపికలు(గేయకథ) ... | 24 |
| దేవుని దరహాసం ... | 30 |
| ఊడలమఱ్ఱి ... | 36 |

**సీరియల్ కథలు :**

| | |
|---|---|
| మమతల వంతెన ... | 9 |
| బంగారు కలలు ... | 18 |

**వ్యాసాలు, శీర్షికలు :**

ఊమెన్ కార్టూన్—2, హైదరాబాద్ నోట్‌బుక్, ఉత్తరాలు—3, ప్రశ్నావళి, ఫాలాక్షుని డైరీ—4, మినీ ఇంటర్వ్యూ — 7, వారఫలం – 16, సినిమా—22, చిన్నారి చిలిపి చేష్టలు — 34, దుస్తులపై మరకలు తొలగించడం ఎలా?—37, ధర్మసభ–41, డాక్టర్ సలహాలు—42.

# హైదరాబాద్ నోట్ బుక్

తిరుమల రామచంద్ర

## తెలుగుకు కొత్త వెలుగు :

ఆనందనామ సంవత్సరం తెలుగుభాషకు పరిపాలన రంగంలో కొత్త వెలుగు తెచ్చిందనడం నిస్సందేహం. ఈ సంవత్సరం ఉగాదినుండి తాలూకా స్థాయిలో పరిపాలన భాష అయిన తెలుగు రాక్షస సంవత్సరం నుంచి జిల్లా స్థాయిలోను, నళ ఉగాదినుంచి రాష్ట్ర స్థాయిలోను అధికారభాష అవుతుంది. నిజాంకళాశాల ఆవరణలో వైభవోపేతంగా వారంపాటు జరిగిన ఈ అఖిలభారత సాంస్కృతిక శాఖ వారోత్సవాలను ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతికశాఖ వీటిని ఏర్పాటు చేసింది.

### శ్రీ పి. వి. లండన్ ప్రయాణం :

శ్రీ పి. వి. నరసింహారావు లండన్ విశ్వవిద్యాలయం తాలూకు ప్రాచ్య ఆఫ్రికన్ విషయ పాఠశాల ఏర్పాటుచేసిన ఆగ్నేయాసియా అభివృద్ధి సమస్యల విషయమై ఏర్పాటు చేసిన మహాసభలో భారత ప్రతినిధిగా పాల్గొనడంకోసం మార్చి 24న బొంబాయినుంచి లండన్‌కు బయలుదేరడం ఆయన అర్హత తెలిసిన వారందరికీ ఆనందదాయకంగా వుంటుంది శ్రీరావు దాదాపు యూరోపులోని అన్ని దేశాలలోను పర్యటన చేస్తారు. అమెరికాకు వెళ్తారు. చికాగోలో ఫోర్డు సంస్థవారు ఏర్పాటుచేసిన సమావేశంలో భారతదేశ వ్యవహారాలపై ప్రసంగిస్తారు. పశ్చిమ జర్మనీలోను ప్రసంగిస్తారు. స్వీడన్‌లో పరీక్షా పద్ధతులను పరిశీలించి, వివిధ విద్యా విషయ సమాచారం సేకరిస్తారు.

### రహదార్లకు రొక్కం :

రహదార్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పంచవర్ష ప్రణాళికలో 48 కోట్ల రూపాయల కేటాయించడం నిజంగా ప్రశంసించదగిన సంగతి ఆంధ్రప్రదేశ్ రహదార్లు తమ అతుకులకు గతుకులకు విశ్వవిఖ్యాతమైనవి. ఏ రోడ్డు చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం, గతుకులు గుంతలు ప్రధాన లక్షణం'' అని ఎవరో ఒక పిల్లకవి పాట వ్రాశారు కూడా. ఈ 48 కోట్లలో సగం మొత్తమైనా సవ్యంగా వినియోగమైతే రాష్ట్రంలో కొన్నివేల మైళ్లయినా కొత్తవి వడతాయి.

### బస్సుల అవతరణ :

నేను 40 సంవత్సరాలక్రితం లాహోరులో ఒక మందుల షాపులో పనిచేసేవాణ్ణి. ఆ కంపెనీలో వున్నవి మూడే మందులు. వాటిని 60 సీసాలలోవేసి 60 మందులుగా అమ్మేవారు. ఒకమారు యజమానిని అడిగాను, "ఏమి న్యాయం ?" అని "అది అంతేనండీ" అన్నారు ఆయనూ. మన బస్సులు అలాగే వున్నాయి. బస్సు, డీలక్సు, సూపర్ డీలక్సు, సూపర్ సర్వీసు మొదలయినవి నామభేదాలు మాత్రమే అసలు స్వరూపం ఒకటే, వేగం ఒక్కటే, గుణం ఒక్కటే. స్వరూపంలో కొంచెం భేదం వుంటుంది. అంతే. డీలక్సు పంచరయి ఆగిపోతుంది. సూపర్ సర్వీసూ ఏదో లోపంతో ఆగిపోతుంది. డబ్బుమాత్రం కచ్చితంగా డబుల్ ఇవ్వక తప్పదు.

### ఉపశ్రుతి :

"చేయెత్తి జైకొట్టు తెలుగోడా !" ఒకపాట మొదటి స్వరూపం. నేటి పరిస్థితులను బట్టి పాఠాంతరం —

"చేయెత్తి జోకొట్టు తెలుగోడా !?"

## ఉత్తరాలు

### మినీ యింటర్వ్యూ

ఈ మధ్య 'ఆంధ్ర సచిత్ర వారపత్రిక'లో వెలువడే 'మినీ ఇంటర్వ్యూ'లు చదువుతుంటే ఎవరో రచయిత్రి "మన ఆడపిల్లలకు ఎప్పుడూ హిందీ సినిమాల గురించే మాట్లాడటం ఫ్యాషనయి పోయింది'' అనే మాటలో ఎంత యదార్థమున్నదో అర్థమవుతోంది. వీరిలో చాలామందికి తాము చూసే హిందీ సినిమాల పేర్ల యొక్క అర్థంకావి, డైలాగులు కాని, పాటల యొక్క భావం కాని అర్థంకావు కేవలం తెరమీద 'తోలు బొమ్మలాట' చూసినట్లు చూస్తారు. ఆ పాటలు నేర్చుకోవాలంటే తెలుగు అక్షరాలలో వ్రాసుకుంటారు (హిందీ అక్షరాలు రావు కనక). కాని ఒకదానియందు ఉండే యిష్టత చేత రెండవ దానియందు అయిష్టత పెంచుకోవాలని రూలు ఎక్కడా లేదు ఆదర్శప్రాయంగా ఉండవలసిన యీ "ఇంటర్వ్యూ'లలో "తెలుగు సినిమాలంటే అసహ్యం", 'చెత్త' అనే పదాలు ఉండటం గర్హించదగ్గ విషయం మంచి– చెడు అనేవి ప్రతి భాషా చిత్రంలోను చూస్తున్నవే !

అకు గారి అనూరాధ, ఉప్పు గారి వెంకట పద్మావతి పురాణం రంగాదేవి (విజయవాడ,

### ముఖచిత్రం

29—3—74 ఉగాది సంచిక ముఖచిత్రం చాలా బాగున్నది. ముఖ్యంగా రంగుల' కాంబినేషన్ చాలా బాగున్నది. ఉగాది పండుగంతా పత్రికతోనే కలసి వచ్చినదా అనిపించినది. ముఖచిత్రాన్ని చూచి చాలా ఆనందించినాను. ఆ చిత్రాన్ని చిత్రించిన చిత్రకారుడు శ్రీ ఆగాచార్యగారిని అభినందిస్తున్నాను.


చిత్రకారులకు, కళకు తగిన ప్రోత్సాహాన్ని ఇస్తున్న మీరు అభినందనీయులు.

గోలి శంకరరావు, (తెనాలి.)

### తెలుగోడి గోడు

"మరో తెలుగోడి గోడు" చదివాక ఇది రాయాలనిపించింది. ఎక్కడిదాకానో ఎందుకు "విజయవాడ'' ప్లాట్‌ఫారమ్ మీద రెస్టారెంట్‌లో వాష్ బేసిన్ వద్ద హిందీ, ఇంగ్లీషులున్నాయి కాని తెనుగు లేదు. రైల్వే డివిజినల్ అధికారి కార్యాలయం మీద తెనుగుకు అవకాశం లేదు. హైదరాబాద్ ఆంధ్రులు ప్రవాసాంధ్రులుగా ఫీలయితే ఆశ్చర్యం ఎందుకు?

కొంపెల్ల అనంతరామయ్య, (విజయవాడ 1.)





### సినిమా

22.2.74 జయలలిత ముఖచిత్రంతో వెలువడిన సంచికలో శ్రీనివాస్‌గారు శ్రీ అక్కినేనిగారిని గురించి ఆంధ్రుల నంబర్‌వన్ కథానాయకుడు అని పేర్కొన్నారు. ఈ విషయంలో చాలా మంది పాఠకులు శ్రీనివాస్‌గారితో ఏకీభవించక పోవచ్చు. ఆయన ఉద్దేశ్యాన్ని ఆంధ్రులందరిపైనా రుద్దితే ఎవరు మాత్రం సహిస్తారు. ఎవరి హీరోలు వారికి నంబర్ వన్‌గానే ఉంటారు. ఏదో తనకు వ్రాసే హక్కున్నదిగదా ! అని తన ఇష్టమొచ్చినట్లు వ్రాయటం గాదు. "ఆంధ్ర సచిత్రవారపత్రిక" తన స్వంత పత్రిక కాదని "పాఠకుల పత్రిక" అని శ్రీనివాస్‌గారు ఎంత తొందరగా గుర్తించితే అంత బాగుంటుంది. ఏమైనా శ్రీనివాస్‌గారు తన భట్రాజు పొగడ్తలు మాని సహజంగా వ్రాస్తే బాగుంటుందని మనవి. ఎందుకంటే కలతలులేక కాపురం చేసే ఈరోజుల్లో వారుగొప్ప వీరు గొప్ప అని వ్రాస్తూపోతే అణిగి పోయిన పార్టీలు లేచి పోట్లాడుకోటం, చేరువైన హీరోలు మరీ చీలిపోవటం జరుగుతుందేమో? నని భయం అంతేకాని అక్కినేని అంటే అగౌరవం కాదు.

తమరు ఈ ఉత్తరాన్ని ప్రకటించు వారపత్రికకై వేయికళ్ళతో ఎదురు చూస్తుంటా మరి!

ఆదివేని రంగయ్య (తొండపాడు.




ఆంధ్ర ప్రదేశ్‌కే యిది పరిమితం.
డిస్ట్రిబ్యూటర్లు. బెడ్డై ఎంటర్‌ప్రైసెస్, 141, ఉద్గా లేన్,
రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాదు (ఆ.ప్ర.) ఫోన్ నెం. 70516

# —ప్రశ్నావళి

బి డి. ఎస్. చెన్నై కొత్తపల్లి

అసమర్థునికి ఆయుధం ఏమిటి ?

సమర్థుడనిచెప్పడం, డిక్లేరు చేయడం.

ఐ ఎస్. బజార్ హత్నూరు (అదిలాబాదు)

నేటి విద్యావిధానం పై మీ అభిప్రాయం ?

అది తిండి పెట్టేదా మాసేది కాదు అడుక్కు తినేధైర్యం యిచ్చేదీకాదు ! అది వుండీ ప్రయోజనం లేదు ఉండక గౌరవం లేదు.

ఎమ్. ఎస్. డి మున్నవ

... మన మనసు నొప్పి పెట్టేలా మాట్లాడతారు. మనం ఎంత మంచివి ఎంత ఖరీదైనవి కొన్నా చులకనగా మాట్లాడుతారు ..

అందుకే —ఎవరితోనో పోటీకి బ్రతకకూడదు. పోటీకి వస్తువులు కొన కూడదు. . . నా వంటింట్లో ఇప్పటికీ గ్యాస్ లేదని నా స్నేహితులంతా అయ్యో అంటూనే వుంటారు. . దాన్ని మనం అరికట్టలేం కాని మన కర్చులు, మన ఆదాయం —ఇవి గుర్తుంచుకోవడం ముఖ్యంగాని— ఎదుటివాళ్ళ మెచ్చుకొనే కబుర్లు కాదు.

## పిల్లల అనారోగ్య కారణాలు

తల్లులు తమ పిల్లలకు తమ పాలివ్వక, డబ్బాల, ఆవాలాల పాలు పట్టడంవల్ల పసిపిల్లలు అనారోగ్యాల, అకాల మరణాల పాలవుతున్నారని, పాల పిండులు సరిగా వాడటం చేతగాని తల్లులు వాటిని సరిగా వాడలేకపోవడం, పాల సీసాలు సరిగా కడక్కపోవడంవల్ల, అనేక రకాల వ్యాధులపాలవుతున్నారీనాటి పిల్లలని లండనులో ఒకాయన అన్నారట ఆరు నెలల లోపు పిల్లలకు తల్లి పాలే చాలా ఆరోగ్యమని కూడా ఆ మైక్‌ముల్లర్ అనే ఆయన అన్నారట

బాషా ద్వేషమా ?

క్వెట్టాకు 320 కిలో మీటర్ల దూరంలో ఉన్న క్విల్లాసైపుల్లా అనే చోట బెలూచిస్థాన్ ఎసెంబ్లీ డిప్యూటీ స్పీకరు మవుల్వీ మొహమ్మద్ అనే ఆయనను 13వ తేదీన ఎవరో కాల్చి చంపేశారట. ఆయన శవం ఆయన కారులో పోలీసులు కనుగొన్నారట. శవం వంటిమీద నాలుగు పిస్తలు గాయాలున్నాయట. "పుష్తు" భాష మాట్లాడేవారట ఈయన. గత మూడు నెలల్లో ఆ భాష మాట్లాడేవారినో యిద్దర్నింతకు ముందు ఎవరో చంపారట. ఈయన మూడవవాడట

విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన సినిమా యూనిట్

'బిషప్' అనే చోటుకు దగ్గరగా వో ఫిలిప్

## కె. రామలక్ష్మి

**ఎస్. సిహెచ్. నాథవరం**

సంసారం — సాగరం. మరి జీవితం దేనితో పోల్చుకోవాలి?

మరి దాసరి చెప్పలేదే! ఎలా ? !

**కె. వి. ఎస్. పి. ఆర్ హైద్రాబాదు**

పత్రికలో ఫిల్ము జర్నలిస్టు శ్రీనివాస్‌గారు మరీ అంతగా పొగుడుతారేమిటి ?

జమీందారీల రద్దుతో భట్రాజులు పోయి ఈ కలి జమీందారీ సినిమాలోకంలో ఆ కొలీ భర్తీ చేస్తూ తన వృత్తి సార్థకం చేసుకుంటున్నారు శ్రీనివాస్‌గారు. మీ సొమ్మేం పోయింది? ! కాని పొగిడేగుణం మహా చెడ్డది గుంపునంతనీ పొగిడితే ఎవరికీ సంతృప్తి కలుగదు ఏ ఒక్కరినో పొగిడితే అందరికీ కోపం తెప్పించడం — జరుగుతుంది.

**జి. ఎమ్. ఆర్. బెంగుళూరు**

నేను ఒక అమ్మాయిని ప్రేమించి పెళ్ళిచేసుకుంటానని మాట యిచ్చాను కాని కులభేదం వుందని నా తల్లిదండ్రులు ఒప్పుకోడం లేదు. మరి పెంచిన తల్లిదండ్రుల మాట వినాలా? లేక . .

ఇదంతా ప్రేమించడానికి ముందు — మీరు ఆలోచించివుండాలి . . .

**టి. ఎన్.ఎస్. పాల్వంచ**

మా అమ్మ నాన్న అడుగుజాడల్లో నడిచే నాకు స్వేచ్ఛా వాయువులు లభించే మార్గం ?

మీరు "యుక్త వయస్సు" వచ్చిందనుకొంటే వాళ్ళే యిస్తారుకదా — ఆ స్వేచ్ఛ

**కె వి హైద్రాబాదు**

ప్రేమ లేఖ అంటే ?

ఎదుటలేని ప్రేమించే హృదయంపు నివేదన!

**జె వి. ఆర్. విజయవాడ**

ఎందుకండీ అమ్మాయిలెప్పుడూ హీరోలన్ ప్రేమిస్తారు ?

స్త్రీలెప్పుడూ పురుషత్వం పుట్టిపడే గంభీర మైన మగవారినే ప్రేమిస్తారు. . . .అలాంటి వాళ్ళు తమ దోరణికి అడ్డురారని !

**టి. ఎస్ విజయవాడ**

మనిషి పెంచుకుంటున్న ఆశలు నెరవేరి పోతే అతని జీవిత సౌఖ్యానికి దారి వుందా ?

మరి — యికకోరిన కోరికలెల్లా తీరే అవకాశం వుంటే — బ్రతుకు అతి తీపిలయి దుర్భరం అయిపోతుంది. మిడాస్ కథ జ్ఞాపకం తెచ్చుకో సాధు బాబా.

**ఎస్. ఎస్. ఆర్. బంటుపల్లి**

మానవత్వానికి — వ్యక్తిత్వానికి తేడా ఏమిటి?

వ్యక్తిత్వం — మనసుల్ని మన ప్రవర్తనకి చిహ్నం. మానవత్వం — మన బాహ్య ప్రవర్తనకి చిహ్నం.

**యు. పి. కొత్తగూడెం**

మనిషికి ముఖ్యంగా కావలసినది ఏమిటి?

అదేతేలితే — గొడవే లేదు!. అన్నీవున్నా ఏదో కావాలని పీకుతుంది మనస్సు.

**ఎమ్. వి. ఎస్. మల్కాజిగిరి**

తాను ఆశించినది లభించక పోగా అది మరొకరికి లభించితే ఈర్ష్య చెందడం న్యాయమా ?

న్యాయమే — అది మానవ సహజం కనుక. కాని తనకు లేదని ఏడ్చి ఒక కన్ను, ఎదుటి వాడికి వుందని ఏడ్చి యింకోకన్ను పోగొట్టుకోవడంలో అర్థం లేదన్న — యింగితం అలవరచుకోవాలి.

**ఎమ్. వి. ఎస్. మల్కాజిగిరి**

మానవుడు కష్టాలను ఎదుర్కొలేక పోతే ఏమవుతాడు ?

చచ్చినట్టు అనుభవించడం నేర్చుకుంటాడు.

## — పాలాక్షుని డైరీ —

...కంపెనీకి చెందిన 36 మంది సాంకేతిక నిపుణులు నటవర్గం కలసి, "స్ట్రగుల్ ఫర్ సర్వైవల్" (ప్రాణం కోసం పెనుగులాట అని అనచ్చు) అనే సినిమాను తీసి, ఆనక అంతా కలసి వో విమానం ఎక్కి వచ్చిన చోటుకు బయలుదేరారట. ఆ విమానం గాలిలోకి ఎగిరిన ఆరు నిముషాలకు కాలిఫోర్నియా ఎత్తయిన పర్వతాలకు గుద్దుకుని, మసై పోయిందిట. ప్రయాణికులు 36 గురిలో ఒక్కరు కూడా మిగలలేదట— స్ట్రగుల్డ్— ఒట్ నో సర్వైవల్ !

**బ్యాలట్ పత్రాల గల్లంతు !**

ఉత్తరప్రదేశ్ నియోజకవర్గం నుంచి తన పార్టీ అభ్యర్థికి ఒక వోటరు వోటు వేసిన బ్యాలెట్ కాగితము తనకు రోడ్డు ప్రక్కన దొరికి తన్నాశ్చర్యంలో ముంచి తేల్చిందని లోక్‌సభలో స్వతంత్రపార్టీకి చెందిన పీలూమోడీ అంటూ ఆ పత్రాన్ని దాఖలుపరచారట. అంతేకాక, కాలిపోయి, సగం కాలిన బ్యాలెట్ పత్రాలను కూడా తాను రోడ్డు ప్రక్కన చూశానని కూడా ఆయనన్నారట. బ్యాలెట్ పత్రాలను గల్లంతు చేయదల్చుకున్నవారు పబ్లిక్ రోడ్డుమీద పడేసి కాలుస్తారా !

**పెన్సిలిన్ ఇంజక్షన్ తీసుకున్న యువతి మరణం**

దవణగిరికి చెందిన 28 ఏళ్ల కమలమ్మ అనే ఆమెకు చిగతేరి జనరల్ ఆసుపత్రిలో టాన్సిల్ ఆపరేషను చేసి, పెన్సిలిన్ ఇంజక్షన్నివ్వడంతో





రక్తమని చనిపోయిందట పెన్సిలిను టెస్ట్ డోసు ఆమెకు ముందు యిచ్చారట ఆమె ఆపరేషను తరువాత తన వారితో మాట్లాడిందట. ఆరోగ్యంగా ఉందట. కానీ పెన్సిలిన్ పూర్తి మోతాదు ఇచ్చేక, చనిపోయిందట ఈమె మరణం పెన్సిలిన్‌కు సంబంధించినదేనని నిశ్చయంగా చెప్పజాలమని హాస్పిటలు సూపరింటెండెంట్ అన్నారట. కమలమ్మకిచ్చిన పెన్సిలినులో ఏదయినా లోపం ఉండుండవచ్చు అని కూడా అనుమానిస్తున్నారట. అస్సలీ పెన్సిలిన్ ఎందుకు కనిపెట్టబడింది . .

**15 ఏళ్ల బాలిక అపహరణ**

15వ తేదీ మధ్యాహ్నము వెల్లూరులోని మునిసిపల్ హైస్కూలుకు వెళ్తున్నఎనిమిదవ తరగతి విద్యార్థిని మదన అనే పదిహేనేళ్ల అమ్మాయిని నడి రోడ్డుమీద పట్టపగలు ఎవరో ఎత్తుకు పోయారట ఆమె స్కూలు ప్రాంతంలో నడుస్తూండగా వో టాక్సీ ఆగి, అందులోంచి కొందరు దిగి, ఆమెను బలవంతంగా, ఆ టాక్సీలో ఎక్కించుకొనిపోయారట స్కూలు ముందున్న కొందరు విద్యార్థులీ విద్రోహాన్ని వారించబోయి, కుదరక, సమయస్ఫూర్తితో ఆ టాక్సీ నెంబరు చూసి, పోలీసులకు రిపోర్టిచ్చారట— రిజల్ట్ ఎవెయిటెడ్.

# పాండవుల రైలుప్రయాణంకథ

పాలడుగు వెంకటేశ్వరరావు




'తమాషా చేస్తాను చూడు' అన్నాడు భీముడు బండి ఆగకముందు. మా ఎక్స్‌ప్రెస్ స్టేషన్లో ఆగగానే ప్లాటుఫారం మీదికి దిగి కాఫీ తాగి సిగరెట్టు వెలిగించి 'అదేదో' చూద్దామని నుంచున్నాను నేను. నకులుడు ఆదరాబాదరాగా ప్లాట్ ఫారం అంతా కలియదిరుగుతూ. పరిభ్రమణం చేస్తున్నాడు 'వాడి ఫోకల్ పాయింటు' కళ కళ పాటుతో నిలబడివున్న ఒక చక్కని పాప వద్ద ఉన్నది

ఉన్నట్టుండి మా కంపార్టుమెంటు తలుపుమీద 'రిజర్వుడు' అన్న కాగితం ప్రత్యక్షమైంది గుమ్మానికి అడ్డుగా భీముడు నిలబడి జనాన్ని అదిలిస్తున్నాడు గుమ్మం ముందు తొడ తొక్కిడిగా ఉంది. లోపల తన సీటు మీద నిర్లిప్తుడై కూర్చుండి ధర్మరాజు పేక ముక్కలు తిరగేయటం నాకు కన్పిస్తూనే ఉంది కిటికీ గుండా.

'జాగ్రత్త. ఇక అంతా ఎడారి రూటు 'ఆయుధాలు' సమకూర్చున్నావా ? లేకపోతే అల్లాడి పోతావు' అంటూ హెచ్చరించాడు. నా ప్రక్కనే ఉన్న సహదేవుడు.

'థాంక్యూ గురూ ! సమయానికి జ్ఞాపకం చేశావు. అయినా నా జాగ్రత్త నేను పడ్డాను లేరా ' అంటు జేబులు తడుముకున్నాను. పాంటు జేబులోని నాలుగు సిగరెట్టు పెట్టెలు భద్రంగా ఉన్నట్లు రూఢిపరచుకుని తృప్తిగా నిట్టూర్చాను. ఈలోగా ఆ పాపతో మాటలు కలిపేడు నకులుడు పాప అందం నకులుడ్ని మాగ్నెట్‌లా ఆకర్షించింది!

ఆ అమ్మాయి సామాన్లని చేత్తో పట్టుకొని, ఆమెని నడిపించుకొని మా కంపార్టుమెంటు దగ్గరకు వచ్చాడు, నకులుడు, క్షేమం చూస్తు ఉండగానే

గుమ్మం దగ్గర భీముడు జనంతో హోరాహోరీగ తలపడుతున్నాడు అది వాడి హాబీ

ముష్టాముష్టి, బాహాబాహిగా ఉంది, అక్కడ !

'ఆగండి ఆగండి ఇది రిజర్వుడు కంపార్టుమెంటు' అంటు ఒనాన్ని చీల్చబోయా ం నకులుడు

'ఏదయ్యా రిజర్వుడు ? లన్నీ ఎర్పడ్డైతే ఇక రిజర్వు కాసిపెట్టి ఏది? కాస్త నాకు చూపించు' ఒక హిట్లరుమీసాల పెద్దమనిషి గుడ్లురిమి విదిలించి వేసాడు నకులిడ్ని

'ఆగవయ్యా' అని ఆ మనిషిని దబాయించి, 'గురూ' ఈ పాపని ఎలవ్ చెయ్యి పాపది రిజర్వుడు సీటేలే' అంటూ భీముడ్ని అభ్యర్థించాడు నకులుడు

—ఆ వెంటనే పద్మవ్యూహంలోకి అభిమన్యుడిలా చొరబడి, జట్టు రేపుకుని, ఒట్టలు చింపుకుని, ఎలాగోలా పాపని ఎక్కించి సీర్సంగా నిట్టూర్చాడు.

అంతలోనే అడ్డుకట్టకి గండిపడింది.

అప్పుడే ఇంజనూ కూతవేసింది.

భీముడ్ని ప్రక్కకి తోసి జనం లోపలికి ఎగబడ్డారు

నేను, సహదేవుడు జనంలో పడ్డాము. అప్పటి వరకు చూస్తూ ఉన్న తమాషా మాకే ఎదురయింది వరదనీటివలె కంపార్టుమెంటుని ముంచేశారు జనం ఆ తోపులాటలో అటు జరిగి ఇటు జరిగి, వూగిసలాడి చివరికి బండి కదిలే సమయానికి పెట్టెలో కాలూని 'అమ్మయ్య' అంటూ నిట్టూర్చాను తృప్తిగా నా ప్రక్కనే ఒంటి కాలిమీద నిలబడి కడ్డీ పట్టుకుని వేల్రాడుతున్నాడు సహదేవుడు.

'ఏరా ? ఎల్లా ఉంది ?' అన్నాను చిర్నవ్వు నవ్వి యోగిలా చూసాడు సహదేవుడు. వాడి జేబులోంచి తొంగి చూస్తూ బయటికి దూకటానికి సిద్ధంగా ఉంది వాడి 'చూర్ణ ఘుటిక' చటుక్కున దాన్ని అందుకుని వాడికి తెలీకుండా నా జేబులో వేసుకున్నాను

అప్పుడే పాపని ఎవ్ పై బెర్తుమీద కూర్చోపెట్టాడు నకులుడు.

ఆ వెధవాయికి షివల్రీ ఎక్కువ.

మాటలమీదగ, మనుషుల మీదుగా, చేతుల్నాధారం చేసుకుని, ఆకాశయానం చేసి మా 'స్వస్థలం' చేరుకున్నాను అది దురాక్రమణకి గురికాకుండా సురక్షితంగానే ఉంది

ధర్మరాజు ఏకాగ్రతతో జూదంలో నిమగ్నుడయి ఉన్నాడు భీముడు తెగ రొప్పుతూ కోపంగ మంచినీళ్ళు మింగుతున్నాడు

నకులుడు సీటు చివర కూర్చుని ఎదురు బెర్తు మీద ఉన్న పాపకి ఫోజులు కొడుతున్నాడు

'ఏరా షికార్లయినయ్యా' అంటు గుర్రుగా చూసాడు భీముడు

'అయినయిలేరా ఎట్లా ఉంది తమాషా ?' అన్నాను చిలిపిగా

'మొహం అద్దంలో చూసుకో తెలుస్తుంది' అని తిప్పికొట్టాడు వాడు ఈలోగా సర్దుకుని కూర్చుని సహదేవుడు ట్రాన్సిస్టరు పెట్టాడు. ఒక వృద్ధ పుంగవుడు, ఒణుకుతూ ఉన్న గొంతుకతో సిగరెట్టుమీద ఉపన్యాసం దంచుతున్నాడు,

'సిగరెట్టు బ్రహ్మానందం ఇస్తుంది ఆ ఆనందం యొక్క రుచి తెలియనివాళ్ళు దురదృష్టవంతులు తిండిలేకపోయినా బతకవచ్చుగాని సిగరెట్టు లేనిదే బ్రతకటం అసాధ్యం. అసలు దీని గొప్పతనం వర్ణించాలంటే . . .

ఇదేదో బాగానే ఉంది అనుకుని సిగరెట్టు పెట్టె కోసం జేబులో చెయ్యి పెట్టాను. '.

నాలుక పీకింది. మనసు పెంపరలాడింది. చేతులు తొందరపెట్టాయి. కాని . . . ఏదీ ?.!!

ప్రాణ సమానంగా కొనుక్కుని పాంటు జేబులోపెట్టుకున్న నాలుగు సిగరెట్టుపెట్టెలుఏవి?

భీముడుగాడి తమాషాలో తమాషాగా రెక్కలు

వచ్చి ఎగిరిపోయినట్లున్నాయి నాలుగు పెట్టె లున్నా ఏం దారి ?

నా బిక్క మొహం చూసి 'ఏంరా ? అట్లా ఉన్నావు ?' అంటూ తాపీగా 'చూర్ణఘుటిక' అందుకోవటానికి జేబులో చెయ్యి పెట్టుకున్నాడు సహదేవుడు. మరుక్షణం వాడి మొహంలో రంగులు మారటం గమనించి, దానికి కారణం తెలిసికూడా తెలీనట్టు 'ఏంరా ? అలా అయిపోయావేం సడెన్‌గా ?' అన్నాను

'ఏం లేదురా. నా చూర్ణఘుటిక కాళ్లు వచ్చి నడిచి పోయింది ఇప్పుడు ఎట్లా ?' అన్నాడు బిక్క మొహం పెట్టి

'శ్రీమద్రమారమణ గోవిందో హరి !' అన్నాను

'నీ మొహమోహరి' అని పళ్లు కొరికాడు సహదేవుడు.

'నీ ఘుటిక సురక్షితంగా ఉందిరా.'

'ఎక్కడ ? ఏది ? నా ముద్దుల ఘుటిక ఏది' అన్నట్టుగా గాలిలో లేచి నిలబడినాడు సహదేవుడు. నవ్వు ఆపుకో లేకపోతున్నాను

'సప్తసముద్రాల లవతల ప గ డా ల ?దీవిలో, మర్రిచెట్టు తొర్రలో - ఒంటికంటి రాక్షసుడి బంగ్లాలో భోషాణప్పెట్టిలో పాములకాపలాలో, అవీ మామూలు పాములుకావు విష నాగులు . . .' నా మాటలు పూర్తిగకుండానే —

మొహం ఎర్రగా చేసుకుని సీరియస్‌గా చూసాడు సహదేవుడు.

'ఏంట్రా తమ్ముళ్ళు! కీచులాడుకుంటున్నారా? తప్పురా. మనసులు చికాకుగా వుంటే ఇటురండ్రా సర్వమయిన ఈతిబాధలు నివారించబడతాయి నాలు గాటలు వేద్దాం. టూ—ఫైవ్ మాత్రమే' అంటూ ధర్మరాజు పలవరించేడు.

'ఏం అగ్రజా? అసలే పిచ్చెత్తి చస్తుంటే నీగోల ఏమిటి?' అంటు పురిమాడు, సహదేవుడు

'తప్పునాయినా పెద్దల్ని అలా పురిమిమాడ రాదు. ఎంతోకాలంనుంచి ఒక్కట్టి పిచ్చెత్తి చస్తున్నాను. కాస్తయినా గౌరవం వుంచి చేతులు కలపండ్రా' అన్నాడు ధర్మరాజు దీనంగా, పేకముక్కలుకలుపుతూ.

నకులుడుఏకదీక్షతో పాపమీద ధ్యానంలగ్నంచేసాడు

హిట్లరు మీసాలాయన నాలుగు సీట్లవతల. కూర్చుని బొంగురు [illegible] చెక్కరు ఇస్తున్న వాడల్లా సర్రున [illegible] సిగరెట్టు వెలిగించాడు. నాకు వుండుమీద [illegible] పెట్టినట్లుగావుంది ధర్మరాజు ప్రతిమాలుతున్నాడు.

'ఒరే రండ్రా, ముక్కలు పంచారు' అనీ

'దానికి షరతులున్నాయి మరి.' అన్నాడు భీముడు సూట్కేసులోనుంచి సీసాతీసి అందులోని ద్రవం సగం లాగిచేసి. అప్పటికి అలుపు తీర్చు కున్నాడు వాడు.

'అదేమిటో చెప్పి ఏడ్వరా, త్వరగా.'

భీముడు విజృంభించి అన్నాడు. 'ఒకటి—పెట్టు బడి నువ్వు పెట్టాలి.'

'సరే' సంతోషంగా అంగీకరించాడు ధర్మరాజు

'రెండు' —మేం గెల్చుకుంటే మాకు పైసల్తో సహా ఇచ్చి వెయ్యాలి.'



## — మినీ యింటర్వ్యూ —

పదవ తరగతి పరీక్షల్లో—విజయవాడలో ఫస్టుమార్కు తెచ్చుకొని—బహుమతి అందుకొన్న చదువుల సరస్వతి అసలు పేరు — శంకరగిరి సరస్వతి. ప్రభుత్వ కళాశాలలో చదువు కుంటున్న ఈ అమ్మాయికి డాక్టర్ నవుదామన్నదే ఆశయం !

'సినిమాలు ఎక్కువగా చూడను ! అభిమాన తారలులేరు! మితిమీరిన ఫాషన్‌లంటే ఇష్టంలేదు !' అంది.

పుస్తకాలు చదువుతుంది ! పూలమొక్కలు పెంచడం సరదా! సోదర సోదరీమణులు ఒకరి నొకరు అర్థం చేసుకోవా లంటే 'కో ఎద్యుకేషన్' చాలా అవసరం...అంటుంది. [గీతా]

'కాదంటేగా?'

'మూడు' —మేం వోడిపోతే మా దగ్గర డబ్బులు పుచ్చుకోకూడదు

'అన్యాయంరా.'

'అయితే మానెయ్యి. నీ ఇష్టం మరి.' బెట్టు చేసాడు భీముడు.

'సర్లే. ఏడ్వు, నీకక్కుర్తి పోనిచ్చుకున్నావు గాదు. అంత పాపంకూడదురా, నాయనా' —ఏడ్పు మాత్రమె తక్కువ.

'ఇందులో పాపమేమిటి ? జూద నిబంధనలు అంతె ఆ మాట కొస్తే నువ్వేపాపివి. నీ పేకముక్కలే పాపిభూయిష్టమయినవి.'

'చంపకురా తండ్రీ. ఒప్పుకున్నాగా మరిరండి' అంటు తొందరపెట్టాడు ధర్మరాజు. అతను ఇక ఏమాత్రము జాగుని సైపగల స్తితిలో లేడు.

'మరి రండిరా, తమ్ముళ్ళు. భలే మంచి చౌక బేరము. ఇదే సమయము.' అంటూ తొందరచేసాడు భీముడు.

'రారేంరాపూల్సు! ఇట్లా మన్నుదిన్న పాముల్లా వుంటే ఇక జీవితాల్లో మీరు ఎట్లా బాగుపడ తార్రా?' అంటు తిట్టి సహదేవుణ్ణి గద్దించేడు భీముడు.

'ఆగరా బాబు. ఇక్కడ నేను చస్తుంటే.'

'ఏమొచ్చింది అంత చావు?'

'నా డి పొడుంగబ్బీని ఒంటికంటి రాక్షసు డెత్తుకు పోయేడు. పిచ్చెత్తి పోతున్నాడు, పిచ్చి నాయన' అన్నాను నేను.

'ఎవడికయినా తగదాగా వస్తేగాని తెలియదు ముక్కలు దిబ్బెత్తి చస్తున్నాను అన్నాడు ముక్కలు ఒత్తుకుంటూ సహదేవుడు.

'ఒరెయి చిన్నకండిషన్రా అది నెరవేరిస్తే నీ చూర్ణఘుటిక నీ ఒళ్లో వాల్తుంది ఒంటికంటి రాక్షసుడి డొక్కచీంచి, పాముల్ని చంపి దాన్నితెచ్చి నిచ్చేపూచీ నాది' అన్నాను, వాడిమీద జాలిపడ్తు.

వాకూ బాధగానే వుంది కాని నా బాధనాదిగదా.

'ఎన్నిట్లా చంపకపోతే అదేదో చెప్పి ఏడ్వ రాదు?' అన్నాడు సహదేవుడు బిక్కమొహం పెట్టి

'నీవి లాంగు లెగ్సు, హైజంపయినా, లాంగు జంపయినా సునాయాసంగా చేయగలవు. పైపెచ్చు నువ్వు జ్ఞానివి. చనిపోయిన పాండురాజు వేలుకొరికి తినటంవల్ల ఆ ఛాన్సు నీకు వచ్చింది. కనుకప్రక్క స్టేషల్లో బండిఆగగానే బయటకు వెళ్ళి సిగరెట్టు పెట్టెలు తెచ్చిపెట్టాలి. వాటివానన కనిపెట్టి ఈ పెట్టెలోని జనాన్ని లంఘించి ఆ పని చెయ్యాలి. ఆ సిగరెట్ల డబ్బులున్నా నువ్వే భరించాలి'

'అది అన్యాయం అక్రమం' అని అరిచేడు సహదేవుడు.

'ఆ డబ్బుల నేనిస్తాగాని ఆ వ్యవహారమేదో తెముల్చుకుని త్వరగా రండిబాబులూ. ముక్కలు అల్లాడిపోతున్నాయి ఎందుకు నన్నిట్లా బాధ పెడ్తారు?' అంటూ ఆక్రోశించాడు ధర్మరాజు. అట్లా ఒప్పందం కుదిరింది — పెద్దవాడు ధర్మరాజు బాధ చూడలేక ముక్కలు అందు కున్నాను.

మొదటాటలోధర్మరాజుభీముడికి కౌంటుఇచ్చేడు.

రెండోఆట ఆడలేక పోయేను, నేను. సిగరెట్ కుతి పీకుతోంది! డ్రాప్‌చేసి ఇవతలకి వచ్చి వలు వైపులా దృష్టి సారించేను. నకులుడు నాకంటే ముందే డ్రాప్‌చేసి పాపని చూస్తున్నాడు. కాపి పయాక అసింటా వెళ్ళినట్లు వెళ్ళి 'చదువుతా రాండి' అంటు పాపకి పిక్కీ ఇచ్చి వచ్చేడు వాడు.

అప్పటికి పెట్టెలో జనం అంతా సర్దుకు కూర్చుని వాగుడులో పడ్డారు. హిట్లరు మీసా లాయన ఉద్రేకంగా ఉపన్యాసం ఇస్తూ సర్రున అగ్గిపుల్లగీసి మరో సిగరెట్టు వెలిగించాడు.

నా గుండెలు పీచు పీచు మన్నాయి.

నరాలు లాగేయి.

వాటి దుంపదెగ దేముడా ! ఈ బాధ శత్రువుకి కూడ వద్దు నాయనా!

ఒక్కసారిగా ఆ హిట్లరు మంచి మనిషిగా మారితే ఎంత బాగుండును! 'ఇట్లా రండి' అని దగ్గరకి పిల్చి, 'మీ రయిదుగురూ ఫ్రండ్సా బాబూ ? చదువు కుంటున్నారా?' అంటూ పరామర్శించి, 'సిగరెట్టు తాగుతావా?' అని ఒకటి ఆఫర్ చేస్తే ఎంత బాగుం డును! అదే జరిగితే ఆ హిట్లరు గారి అంతటి సర్వో న్నతుడైన వ్యక్తి మరి ఈ ప్రపంచంలో మరొకడు వుండడుకదా!

గోవిందోహరి!

ఆయన కాలుస్తూ వున్నసిగరెట్టుని కోపంగా విసిరికొట్టాడు.

అంతలో బండి ఆగింది.

'బండాగిందిరా. అరె! సహదేవుడూ రడీ కమాన్!' అని హెచ్చరించేను.

పాపం, ఎంత బాధ పడ్తూవున్నాడో, వెంటనే ముక్కల్ని నకులుడికిచ్చి కిటికీలోంచి 'జంపి' ఉరికాడు వాడు.

కిటికిలోంచి తల బయటికి పెట్టి వాడి పరుగుని గమనిస్తూనే వున్నాను. పాపం! సహదేవుడిలో సిన్సియారిటి వుంది. వెధవముండా స్టేషన్లో మెర్క్యురీ లయిట్లు మాత్రం దేదీప్యమానంగా వెలుగుతూనే వున్నాయి. ఒక మాదిరి స్టేషనులాగానె వుంది. అంత స్టేషన్లో 'ఎసన్షియల్ కమాడిటీ' ఐన సిగరెట్లు దొరకవా అన్న చిన్న ఆశ, మినుకు మినుకుమంది సహదేవుడననే అన్నాడు. వాడు జ్ఞాని 'గురూ ఇదంతా ఎడారి. ఈ రూటు మొత్తం 'డ్రై' తెల్లారి నంద్యాల చేరేవరకు ఏదీదొరుకుతుందనిఆశ పెట్టుకోకు?' అని.

ఆశగా చూస్తూనే వున్నాను.

సహదేవుడు చమట్లు కక్కుకుంటూ, రొప్పుకుంటూ వచ్చి వాలాడు.

'దొరకలేదు గురూ!'

'నా కర్మ. ఏం చేస్తాం. బెటర్ లక్ ఇన్ నెక్స్టు స్టేషన్!'

నా వంక గుర్రుగా చూసి చివరికి. దీనంగా మొహం పెట్టాడు. సహదేవుడు

"ఆఁ. ఆఁ. రారా. అందుకో!" అంటూ ముక్కలు అందించితొందరపెట్టాడుధర్మరాజు వాడిబాధవాడిది

స్టేషన్లు వస్తూనే వున్నాయి.

రైలు పోతూనే వుంది

స్టేషన్లో ఆగినప్పుడల్లా, దిగి సిగరెట్లకోసం పరుగెత్తి సహదేవుడు అలిసి నీరుగారి పోయాడు. వాణ్ని చూసి నాకే జాలివేసింది.

నా బాదేదో నేను పడ్తునే వున్నాను. ఈ బాధ పగవాడికి కూడా వద్దు. పైగావాడు నా రూమ్మేటు, స్నేహితుడు. వాణ్ని ఇంకా బాధ పెట్టడంలో సబబేముంది?

అందువలన వాడు ఆటలో పూర్తిగా మునిగివున్న క్షణంలో, ఒంటికంటి రాక్షసుడిని చంపి ఆ చూర్ణ ఘుటికని వాడి జేబులోకి జారవిడిచాను నేనే. పేకముక్కలు 'డ్రాప్ చేసి' ముక్కలు వత్తుకుంటు నావంక జాలిగా చూసేడు సహదేవుడు.

'ఏరా? ఏంటి కథ?'

'ఏంచెప్పమంటావు గురూ! పిచ్చెత్తిపోతు వుంది!'

'నాకూ అట్లాగే వుందిరా!' అన్నాను

'అసలు దీని అంతటికి కారకుడు ఈ బండవాడు' కసిగ అన్నాడు సహదేవుడు. భీముడు నవ్వాడు.

# పాండవుల రైలుప్రయాణం కథ

'ఒరె! అన్నట్టు నిజంగా నీ చూర్ణ ఘుటిక పోయిందో లేక నీ జేబులోనే వుందో మరొకసారి చూసుకున్నావా?' అన్నాను నేను.

'ఏం?'

'ఆ ఒంటికంటి రాక్షసుడు నీ అవస్థకి జాలిపడి నీడబ్బినితిరిగియథాస్థానంలో చేర్చివుండవచ్చునుగదా!'

జేబులు వెతుకుతున్నాడు సహదేవుడు. కొండంత సంబరంతో ఎగిరి గంతేసి, గట్టిగా రెండు పట్లుపట్టి ఆనందతరంగితుడై, 'ఒరేయ్! నిజంగ నువ్వే జ్ఞానివిరా నేను కానే కాను.' అన్నాడు.

'నా మొహం లే' అంటు లో లోపల కుములుతు దిక్కులు చూసేను. నకులుడు అటుగా వెళ్ళి పాపతో ఏదో మాట్లాడి నవ్వుకుంటు తిరిగివచ్చేడు. నలుగురూ తీవ్రముగా ఆటలోపడ్డారు. ధర్మరాజుకుతీతీర్తోంది

నా పుండు మీద కారం రాసినట్లుగా ఆ హిట్లరు మరల సర్రున అగ్గిపుల్ల గీసి సిగరెట్టు వెలిగించాడు. ఇక లాభం లేదు సుహృద్భావం నెరపక తప్పదన్న నిర్ణయానికి వచ్చాను మెల్లగా లేచి ఆయన దగ్గరకి వెళ్ళి నిలబడ్డాను ఆయన వూపుగా కబుర్లుచెప్తూనే వున్నాడు, నన్ను పట్టించుకోనట్టుగా చూసి చూసి ఆయనకే కనపడేట్లు నమస్కార బాణం పడేశాను దెబ్బకి చిత్తయినట్టు అవుపించాడు మానవుడు. అయి 'స్టూడెంట్సా'? అని తనే అడిగేడు.

అవునండి నాపేరు అర్జునరావ్ ఆ లావాటి వెధవ భీమేశ్వరశాస్త్రి, ఆ బక్కపల్చటాయన ధర్మరాజు ఆ శోకుగాడు నకులేశ్వరరావు పొడుగుకాళ్ళశాస్త్రీ సహదేవమూర్తి అయిదుగురం రూమ్మేట్సుము కర్నూలులో మెడిసిన్ చదువుతున్నాము. అన్నాను వినయంగా. ఆయన కొంచం జరిగి కూర్చోండి. అని మర్యాద చేసేరు.

'మా భీముడు ఒట్టి మకురు పనిష్మెంటి సర్పరావుపేటలో మీకు జరిగిన దానికి వాడి తరపున క్షమాపణ చెప్పుకుంటున్నాను.' అన్నాను సుహృద్భావాన్ని పెంచుతు. 'దాన్దేముందిలెండి' అంటు నవ్వి కబుర్లు చెప్పాడాయన. జోరుగా అవన్నీ విని విసుగేసి నేనే అడిగాను, సిగ్గువిడిచి 'సిగరెట్' అని. ఆయన తెల్లమొహంవేసి 'అరె! అయిపోయినయ్యే. ఆకరిది ఇందాకె కాల్చి పారేసాను' అన్నాడు

"చచ్చాను! విధంచెడినా ఫలితం సున్నా."

ఇందాక హిట్లరు సగంకాల్చి పారేసిన 'హాఫ్ సిగరెట్టు' ఇంకా బేసిను దగ్గర నేలమీద పొర్లాడుతూ వెక్కిరిస్తునె వుందినన్ను

హిట్లరుకి వీడ్కోలు చెప్పి లేచి అటుగా వెళ్ళాను!

దాన్ని తీసి వెలిగించి రెండుదమ్ములు పీ... ఎవరూ చూడకుండా వుంటే బాగానే వుండ... కానీ ఎవరైనా చూస్తే ?! ఛీ అయినా త... ఏమయినా వుందా?

అక్కడ్నె నిలబడిదొంగలా చుట్టూ చూసాను.

ఐడియా బాగానే వుంది. ఆచరనే మిగిలింది. ఆసెకండుహాండు సిగరెట్రాజాన్ని—దాన్ని హస్తగతం చేసుకోవటానికి ఉద్యమించి చివరిసారిగ అటు ఇటు చూసేను ఆ పాపనన్నే చూస్తూఉంది! డామ్ దిహెల్! ఈలోకం మనిషిని బ్రతకనిచ్చేట్టు లేదు. పైగా ఆపాపామణి చిరునవ్వులు చిలకరిస్తు నన్నే చూస్తువుంది. తిట్టుకుంటు, కోపాన్ని అణుచుకుంటు వెనక్కి వచ్చాను.

'చూడండి!'

అన్న పాపాయమ్మని మింగేసేట్టు చూసేను

'ఈ పుస్తకం మీ ఫ్రండుది దయచేసి ఆయనకి అందచేయండి!'

అది అందుకుని వచ్చి నకులుడిగాడి మీదికి విసిరి కొట్టాను. వాడు తెల్లపోయిచూసి మరల ఆటలో పడిపోయేడు ముగ్గురు కలిసి ధర్మరాజుగాడి దగ్గర బాగానె గుంజుతున్నట్టున్నారు

నా ధ్యాస వేరాయిరి!

ఎట్టకేలకు భళ్ళున తెల్లవారింది.

రైలు ఆగింది నంద్యాల! నా కల్పతరువు! కామధేనువు!

ఉలికిపడిలేచి చెంగున బయటికి దూకేను.

ఎదురుగా కల్పతరువువలె సిగరెట్ బంకుసాక్షాత్కరించింది. ఆప్యాయంగా, ప్రేమగా కొనుక్కుని సిగరెట్టు వెలిగించి గట్టిగా దమ్ము పీల్చేను.

ఒక కుర్రాడు నా సిగరెట్ వేపే చూస్తున్నాడు. వాడికి సిగరెట్టుకావాలి తృప్తిగా పొగపీల్చాలి. కాని కొనగల స్తోమతు వాడికిలేదు. వాడికి అడగటానికి ఎంకోచం భయం. అడిగి పుచ్చుకునే అర్హతాలేదు అందుకే—


కావాలనే కొంచెమే కాలిన సిగరెట్టుని ప్లాట్ఫారంమీద విసిరేసాను వెంటనే రైలుబండి కూతవేసి బయులుదేరింది


బండి ఎక్కి ఫుట్‌బోర్డు మీద నిలబడిఆకుర్రాడ్నే గమనించాను

ఆ కుర్రాడు గబగబా వెళ్ళి, కాల్తూవున్న ఆ సిగరెట్టు పీకని అందుకోబోయేడు. ఎంగి ఆత్రంగా చెయ్యిచూపేడు, సిగరెట్టుకోసం!

దాన్నందుకుని తృప్తిగా రెండు దమ్ములు లాగే అవకాశం అతనికి అందుతుందా? వేసం అందుకుంటున్న రైలులోంచి కుతూహలంగా తొంగి చూసేను, కళ్లింలు పెట్టుకుని. కాని—

అతను అందుకునేలోగానే, గాలికి దొర్లి రైలు పట్టాలకిందికి జారిపోయింది, నేను కాల్చి పారేసిన ఆ సిగరెట్! అతని బాధ నా ఒక్కడికే తెల్సు. ●





(గత సంచిక తరువాయి)

''ఏ ఆడదానికీ, అంటేభర్త ఆర్జనపరుడై పువ్వుల్లో పెట్టి చూసుకునే స్త్రీకి ఉద్యోగం మీద సామాన్యంగా మనసు పోదు ఎటొచ్చి ఆర్థికంగా భర్త వెనకబడినప్పుడు భార్యకూడా సంపాదించి సహాయం చెయ్యడానికి వెనుదాడకూడదు.''

''అవును కదా! నిజంగా నీ కేలోటూ లేకుండా చేస్తా సావిత్రీ నన్ను నమ్ము.''

''మీ వ్యాపారం...''

''బ్రహ్మాండంగా సాగుతోంది నువ్వేం దిగులుపడకు'' మెరిసే కళ్లల్లో ఆధీమా చూసిన సావిత్రి మారు మాటాడలేదు ఏమిటో ఇతనిలో ఇంతమంచి మార్పు! అనుకుంది

''సరేమరి. మీ ఇష్టం'' అంది అతనికి దగ్గరగా జరుగుతూ.

ఆ రాత్రి మోహన్ జీవితంలో వేసకు వెలి పున్నమి వెన్నెలలు కురిశాయి!

## 22

నాగార్జునసాగర్ చేరిన రాధాకృష్ణకు, ఇల్లు కుదుర్చుకుని, అమలాపురంనుంచి భార్యని కొడుకుని తెచ్చుకుని సర్దుకునేసరికి కొన్ని నెలలు పట్టింది

శారదకు మనసు చాలా కుదుటబడింది ఇప్పుడు. ఎంత తెలివైన వాళ్లయినా, ఎంత సంస్కారం సంపాదించుకొన్నా, శారదలో మామూలు స్త్రీలో ఉన్న అసూయ ఏమూలో దాగేవుంది. నిజానికి జూనియర్ ఇంజనీర్ ఉద్యోగంకన్న వ్యాపారం, బాగా సాగుతోంటే, ఎన్నోరెట్లు మెరుగు. వ్యాపారంలో వున్న డబ్బు, సంపాదన ఉద్యోగంలో కుదరక పోవచ్చు ఈ సంగతి శారదకి తెలుసు. కానీ లత బారినుండి కృష్ణను తప్పించడమే శారద ఉద్దేశం. మోహన్‌లాగ కృష్ణకూడా పరాయి ఆడదాని వల్లో పడిపోతాడని ఆమె భయం. ఆవిడ పిచ్చిగానీ నిజంగా పరాయి ఆడదానిపొత్తు ఆశించే మగాడు ఎక్కడున్నా ఒకటే. అక్కడ లతనుండి తాను తీసు కొచ్చేస్తే మాత్రం. ఇక్కడ ఇంకో వినత కోసం వలవెయ్యడూ? ఆ వినత కాకపోతే ఇంకోనెలత. ఎవరైతేనేం? ఆడది. ఇంత విన్న విషయం శారద మనసులోకి రాక పోవడ ఆమె దురదృష్టం. అసూయ మనసులో ప్రవేశించిన వ్యక్తికి రెండో విషయం బుర్రలోకెక్కదు. వాళ్లెప్పుడూ ఒకవైపే చూస్తారు. అదేవైపు ఆలోచిస్తారు.

* * *

రోజులు గడుస్తున్నాయి. రాధాకృష్ణ ఉద్యోగంలో నిలదొక్కుకున్నాడు. నాగార్జున సాగర్‌వచ్చాక లతకి, ఆనంద్‌కి, మోహన్‌కి ఉత్తరాలు రాసేశాడు రాధాకృష్ణ.

లత బదిలీకోసం ప్రయత్నిస్తున్నట్లు ఉత్తరం రాసింది. మోహన్ కాపురం కుదుట బడినట్లు రాశాడు. ఆనంద్ ఉత్తరంలో కాస్త నిరాశ లాంటిది కనబడింది రాధాకృష్ణకి.

కృష్ణా,

వ్యాపారం బాగానే సాగుతోంది. సుశీల విషయమే ఈమధ్య బాధగా ఉంటోంది పెళ్ళయి ఇన్నేళ్ళయినా పిల్లలు పుట్టలేదని సుశీల బాధ. జీవితంమీద ఇష్టంలేని దానిలా వుంటోంది. ఆ నిశ్శబ్దం, నిర్లిప్తత నేను భరించలేను. ఏమిటో ఈ కష్టాలు! ఒకటి వుంటే ఇంకోటి వుండదు

లత పలుస్తుంటాను అప్పుడప్పుడు, మొదట్లో ఏమో అనుకున్నాను కానీ ఆ అమ్మాయి చాలా మంచిదిరా. నువ్వన్నట్లు 'కొంపలు కూల్చే' తెలివి కొందరికే వుంటుంది. ఆతెలివి ఆఅమ్మాయికి లేదు. సుశీలక్కూడా లత చాలా నచ్చింది. వాళ్ళిద్దరూ మంచి స్నేహితు లయ్యారు. సంతోషించ వలసిన విషయం అది.

శారద కులాసాగా వుంది కదూ! బాబుకు మా ముద్దులు. మోహన్, సావిత్రీ కులాసాగా వున్నారు.

మరింకేం విశేషాలు లేవురా, విశేషాలతో పెద్దఉత్తరం నువ్వేరాయి.

నీ ఆనంద్.

ఉత్తరంలో సంగతి తెలుసుకున్న శారద మొహం ముడుచుకుంది.

''అయ్యో! ఇంత పిచ్చదేమిటి సుశీల. కోరి కష్టాన్ని నెత్తిమీదకు తెచ్చుకుంటోంది'' స్వగతంలా అంది శారద

ఉలికిపడి శారదవైపు చూశాడు కృష్ణ.

''ఏమిటలా అంటున్నావు?''

''ఏమన్నాను? నిజమే అన్నాను.''

''శారదా? ఏ విషయం?'' ఇంకా సరిగా అర్థంకాక అడిగాడు.

''లత విషయం. సుశీల విషయం.''

''ఏం? వాళ్లిద్దరూ స్నేహంగా వుంటున్నారు. తప్పేమిటి?''

''తప్పేమీలేదు. మీకేం మగవారు. మీకే

**జరిగిన కథ : 6** జూనియర్ ఇంజనీరు రాధాకృష్ణ రిట్రెంచ్‌మెంటువల్ల నిరుద్యోగి అవుతాడు డాకర్ శివరాం దగ్గర డ్రైవరుగా చేరాడు. పరిస్థితి తెలుసుకున్న డాక్టరు అతన్ని తన స్నేహితునిగా చూసుకుంటూ ఉంటాడు. శివరాంగారికి పక్షవాతంవచ్చి ఆయన కుటుంబం కాకినాడ వెళ్లిపోతుంది. మోహన్ ఆత్మహత్యా ప్రయత్నాన్ని గురించి ఆనంద్ రాసిన ఉత్తరంచూసి వాల్తేరు వెళ్తాడు రాధాకృష్ణ. మిత్రులు ముగ్గురూ కలసి వ్యాపారం ప్రారంభిస్తారు. ఉద్యోగంకోసం భార్య కాకినాడ వెళ్లడంతో మోహన్ త్రాగుడికి బానిస అవుతాడు. శివరాంగారి అమ్మాయి డాక్టర్ లతని మిత్రులిద్దరికీ పరిచయం జేస్తాడు రాధాకృష్ణ. మోహన్ వివాహితుడని తెలియని లత అతనికి దగ్గరవుతుంది. రాధాకృష్ణద్వారా మోహన్ విషయం విన్న లత అతని జీవితంలోనుంచి తప్పుకోడానికి నిశ్చయించు కుంటుంది. లత తిరస్కారంతో మోహన్ మంచి దారికి వస్తాడు రాధాకృష్ణకి తిరిగి ఉద్యోగం రావటంతో నాగార్జునసాగర్ వెళ్లిపోతాడు. మోహన్ భార్య ఉద్యోగానికి రాజీనామా చేసి విశాఖపట్నం వస్తుంది.

తప్పు కనపడదు. మోహన్ ఎంత పిచ్చివా డయ్యాడో మనకు తెలీని విషయమా? మోహన్ తప్పుకోగానే ఆనంద్‌కోపం వలన్న మాట. వయమే నేను అదృష్టవంతురాల్ని'' అంది శారద.

'ఛీ' అన్నాడు రాధాకృష్ణ దెబ్బతిన్నట్టు చూసి ఆమెవైపు. శారద ఎంత మారి పోయింది? ఏమిటిలా మారింది. ఎంతో ఉన్నతమైన మనసుగల శారద ఎలా మారింది? ఇంత మార్పు ఎలా సంభవం?

''లత నువ్వనుకున్నంత నీచమైంది కాదు శారదా! మరోసారెప్పుడూ ఇలాంటి సంభాషణ నా ముందు తేకు. నాకు బావుండదు'' మాటిగా, గట్టిగా అని అక్కడ నుండి వెళ్లిపోయాడు రాధాకృష్ణ ఎంతో ... ఎంతో కోపాన్ని అణుచుకుంటూ.

అతని కంఠ స్వరంలోని తీవ్రతకి భయపడింది శారద. 'ఇంకెప్పుడూ లత సంగతి ఈయన దగ్గర మాట్లాడ కూడదు' అనుకుంది.


ఈ ఒక్క విషయంలోనే కాదు, చాలా విషయాల్లో శారదలో మార్పు వచ్చింది. రాధాకృష్ణ ఒకప్పుడు డ్రయివర్‌గా పనిచేసి నట్టు ఎప్పుడేనా ఎవరితోనైనా అన్నా శారదకు చాలా కష్టం వేసేది, ఎప్పుడో రోజులు బాగా లేనప్పుడు ఏదో చేసేవారు. 'అది ఇప్పుడు తలుచుకోవడం ఎందుకూ?' అనేది శారద.

''తప్పేమిటే?'' అనేవాడు రాధాకృష్ణ ఈ విషయంలో కూడా అప్పుడప్పుడు భార్య భర్తల మధ్య అభిప్రాయ భేదాలు వస్తుండేవి.

## 23

''ఏమండీ, మీరూ, ఆ పక్కింటి అతనూ ఉద్యోగంలో ఒకేసారి చేరారు కదా, సంవత్సరం తిరగలేదు అతనెన్ని సంపాదించాడో చూశారా?

ఆ ''ఫ్రిజ్'' ఎంత బావుందో తెలుసా? ఫర్నిచర్, రబ్బరు పరుపులు, గాజు, స్టెయిన్‌లెస్ స్టీల్ సామాను··· అబ్బ! కళ్లు తిప్పుకోలేక పోయానంటే నమ్మండీ మీరూ సంపాదించ కూడదూ?'' అడిగింది శారద రాత్రి ఎనిమిది గంటలకి శారద వంటింటి పని ముగించుకుని తాంబూల పళ్లెం తీసుకుని వచ్చి బల్లమీద పెట్టింది. పెడ్తూనే రాధాకృష్ణతో ఆ మాటలంది.



పెరట్లో పేముకుర్చీలు వేసుక్కూర్చు న్నారు వాళ్లిద్దరూ. వేసవికాలం. చాలా ఉక్కగావుంది. అప్పుడూ అప్పుడూ గాలి విసురుగా ఒకసారి, మెల్లగా ఒకసారివచ్చి వాళ్లని స్పృశిస్తోంది. వెన్నెల హాయిగావుంది. అలా కూర్చోడం రాధాకృష్ణకు ఎంతో బావుంది. మల్లెపందిర అందించే పరిమళం ఆస్వాదించడం ఇంకా బావుంది. అలా బావున్న ఆ మదుర క్షణాల్ని శారద మాటలు ముక్కలు ముక్కలుగా తుంచేశాయి.

ఒక్కసారి... అతనికి ఒకనాటి వేసవి వెన్నెల రాత్రి జ్ఞాపకం వచ్చింది. ఆ రాత్రి... ఆ రాత్రి, ఎంత మధురమైన రాత్రి. ఎప్పటికీ మరువలేనిది

తను డ్రయివర్‌గా చేరిన కొత్తలో ఇలాగే, తమ ఇంటి డాబా మీద చాప మీద పడుకున్నాడు రాధాకృష్ణ. పక్కనే కూర్చుంది శారద అప్పుడూ ఇలాగే చాలా చల్లని మనసుతో జాబిలి వెన్నెలలు కురిపించేస్తున్నాడు. ఆకాశంలో చుక్కలు అక్కడా అక్కడా పరచుకున్నాయి. శారద జడలోని మల్లెలు మత్తు కలిగిస్తున్నాయి. అలాంటి చక్కని సమయంలో శారదను తను దగ్గరకు లాక్కున్నాడు మీదకి. అతని గుండెల మీద వాలిపోయింది ఆమె.

''ఏయ్ ఏమిటీ అల్లరి?'' అడిగిందిశారద.

''బలే! అల్లరి నాదా? నువ్వుకదూ అల్లరి చేస్తున్నదీ?''

''హవ్వ. నేనా? అల్లరి చేస్తున్నానా?'' ఆశ్చర్యంగా కళ్లు పెద్దవి చేసి చూసింది. ఆ కళ్ళల్లో మత్తు తనని మైమరపింప చేస్తోంది.

''నువ్వుకాక నేనా? ఇలా మీదపడి అల్లరి చేస్తూ పైగా నేను చేశానంటావా? బలేదానివే'' అన్నాడు ఇంకా గట్టిగా హత్తుకుని శారద పెదవి నందుకుంటూ కొంటెగా నవ్వుతూ.

''అబ్బ ... ఉత్త మొండి''

అతనికి అడ్డు చెప్పలేదు శారద.


''శారదా?''

''ఊ''

''ఏమిటీ ఆలోచిస్తున్నావు?''

''ఈరాత్రి, ఈవెన్నెల, ఈ ఆకాశం పందిరి క్రింద మనిద్దరం, ఇలా శాశ్వతమైపోతే బావుంటుందని ఆలోచిస్తున్నాను.''

లేచి జడ ముందు కేసుకుని కూర్చుంది.




వివిధ రకముల 100% పోలియెస్టర్ మరియు 100% ప్యూర్ కాటన్ చీరలు—
'ఆషియానా', 'షిఫాలా' మరియు 'రేలిక'. పర్వీన్ బాబీ వలె మనోహరమైన డిజైనులలో!

మెత్తని పట్టులాంటి జుత్తు చేతో తీసుకుని "శారదా, ఈ జీవితం. నాతో నీకు బావుందా? ఈ చాప చూడు. బాగులేదు. నా కెందుకో పరుపులు, కుర్చీలు కొంటే బావుంటుందని పిస్తోంది. డబ్బు చేతులో అంతగా లేదు ఎలా?" అన్నాడు తను దిగులుగా. ఆమెకి తనేమీ సుఖం చేకూర్చటం లేదన్నభావం తన గొంతులో ధ్వనించింది.

"ఒహో! మంచి అలోచనే వచ్చింది దొర గారికి" అని అతనిమీదికి వొరిగింది మళ్లీ. కొంతసేపాగి "కుర్చీలు, పరుపులు కావాలని నా కేం కోరికలేదు. ఇలా మీదగ్గర వుంటే చాలు. మీరనుకున్నవేమీ కాదు ఆడది కోరుకునేది, మగవాడివ్వవలసింది" అంది శారద.

"మరి?" అన్నాడతను

"మరి... మరి ఏమిటీ?" వెక్కిరింపుగా అంది శారద. అతని గుండెలమీదే తల వుంచి అతని జుట్టును వేళ్లతో రాస్తూ. "అర్థం కాలేదా" అంది.

ఒక్కసారి నవ్వి గబుక్కున లేచి శారదను బలంగా రెండు చేతులతోనూ బంధించాడు కొన్నిక్షణాలు.

"అర్థమయిందా అబ్బాయి గారూ?" అంది పెదవి వదల్చుకుని.

'ఓహో! ఇందాకా నే నల్లరి చేశానన్నారు అమ్మాయ్‌గారూ. ఇప్పుడు తమరు చేస్తున్నది అల్లరికాదూ?" తమాషాగా అడిగాడు.

"నే కాదన్నానా?" అంటూ మళ్లీ అతనికి చేరువైంది!

## మమతల వంతెన

ఆ క్షణాలు గుర్తువచ్చి సన్నగా నవ్వుకున్నాడు రాధాకృష్ణ.

"ఏమిటీ నేనన్నది వినిపించలేదా?"

శారదగొంతు అతన్ని గతంలోంచి వర్తమానానికి లాక్కొచ్చింది. ఎందుకో శారద మరీ కఠినంగా తయారవుతోందని పించింది.


"బాబు పడుకున్నాడా? శారదా?" మాటమార్చాలనే అన్నాడు

"పడుకున్నాడులెండి ఎందుకు మాట మారుస్తారు? నేనడిగింది చెప్పకూడదూ?"

"ఏమడిగావూ? ఒక్క ఫ్రిజ్ తప్ప మిగతావన్నీ మనదగ్గిరా వున్నాయిగా!"

"వున్నాయి. వున్నాయి ఎప్పటివి? అంతా బి సి. నాటివి. ఎప్పుడో మీరు వ్యాపారంలో చేరిన సంవత్సరం కొన్నవి ఎంత పాతబడి పోయాయి! మళ్లీ అన్నీ కొత్తవి కొంటే బావుంటుంది. ఫ్రిజ్ కొందాము"

"వ్యాపారం చేస్తున్నప్పుడు వున్నట్లు ఉద్యోగం చేస్తుంటేడబ్బులు చేతులో అంతగా ఆడవు శారదా! ఆలోచించు బాబు పెరుగుతున్నాడు మళ్లీ రెండుమూడునెలల్లో మరో పాపో, బాబో వస్తారు కదా, పిల్లల భవిష్యత్ ఆలోచించేనా మనం కాస్త పొదుపుగావుండాలి అవసరానికి డబ్బుఖర్చు చేయకూడదని కాదు నా ఉద్దేశం. కావలసిన వాటిని తప్పకుండా కొనాల్సిందే. ఆలోచించు. ఫ్రిజ్ ఉపయోగమేంలేదు మనకి ఏమంటావ్"




"అబ్బ. ఎంత ఉపన్యాసం ఇచ్చారు సరే లెండి అయినా జీతంమీదే ఆధారపడితే ఇంతకంటె ఎదగలేం"

ఉలికిపడ్డాడు రాధాకృష్ణ. "అంటే. అంటే" మాటతడబడింది

"అవునండీ, కేవలం జీతం డబ్బులతోనే అన్నీ కొనగలిగా దంటారా ఆపక్కింటతను? పై సంపాదన ఉంటేగానీ..."

"శారదా ఆపు" విసుగెత్తిపోయి అరిచాడతను మగవాళ్లు లంచాలు పట్టడానికి ఆడవాళ్లే సగం కారణమేమో! అనిపిస్తోందతనికి

"అలాంటిపని మాత్రం జన్మలో చెయ్యను శారదా! ఇంకోసారి ఈ మాటెత్తకు నాదగ్గర" కోపంగా ఆమెవైపు చూస్తూ అన్నాడు.

"అది కాదండీ..." మెల్లగా నచ్చచెప్ప బోయింది శారద

ఆమెమాట వినదలుచుకోలేదు రాధాకృష్ణ.

"ఈ విషయంగా ఇంకేమీ చెప్పకు శారదా నేను వినను" విసుగ్గా అన్నాడతను.

"సరేమరి ఏంచేస్తాం? నా ఖర్మమింతేననుకుంటా చిన్న చిన్న కోర్కెలు కూడా ఈ జన్మలో తీరేట్టులేవు ఇదంతా నా దురదృష్టం." అంటూ లోపలి కెళ్లి పోయింది

రాధాకృష్ణ చాలా బాధపడ్డాడు. ఒకనాడు తనతో జీవితమే అదృష్టమనుకున్న శారద ఈనాడు ఏవేవో కోరికలు తను తీర్చలేక పోతున్నందుకు బాధపడుతోంది దురదృష్టమనుకుంటోంది ఈ రకమైన పరిస్థితికి తనెంతవరకు బాధ్యుడు? ఆలోచించాడు. నిజమే! స్కూటర్ అమ్మి ఆ డబ్బుతో శారద కోరిక తీర్చుదామనుకున్నాడు ప్రస్తుతానికి అదేమాట. ఆరాత్రి శారదతో అన్నాడు "వద్దు... వద్దు... అలాంటిపని చెయ్యకండి నాకు సంతోషంగా వుండదు." అంది మరోవైపు తిరిగి పడుకుంటూ.

## 24

ఆనాటినుండి ఇంట్లో చిట్టి పొట్టి కలతలు రావడం మామూలయి పోయింది. శారదతో ఘర్షణ పెంచుకోవడం రాధాకృష్ణకి ఇష్టం లేదు. ఏదో ఒక మాటమీద ఘర్షణ


మీ పిల్లలకి కాల్షియం శాండోజ్
ఎందుకు ఇవ్వాలి ?
32 గట్టి పళ్లకోసం.
పటిష్టమైన ఎముకల కోసం!
ఎముకలు, పళ్లు పటిష్టంగా పెరగాలంటే కాల్షియం ముఖ్యావసరం. అందువల్ల, పెద్దల కన్న పిల్లలకు రెట్టింపు కాల్షియం కావాలి. అందుకే, మీ పిల్లలకి కమ్మని, రాస్‌పెరీ రుచి కలిగిన కాల్షియం శాండోజ్ యివ్వండి.
గట్టి పళ్లు, పటిష్టమైన ఎముకల కోసం, రోజుకు కేవలం 4–6 కాల్షియం శాండోజ్ బిళ్లలు యిస్తే చాలు. అంతేకాదు, విటమిన్లు సి, డి మరియు B12తో అది పుష్టివంతం చేయబడింది.
కాల్షియం-శాండోజ్®
ప్రతి రోజు ప్రతివారికి
SANDOZ
200, 50 బిళ్లల సీసాలలోనూ, సిరప్ రూపంలోనూ లభిస్తుంది.
పెరుగుదలకు కాల్షియం
కాల్షియం తీసుకున్న పిల్లలు, కాల్షియం తీసుకోని వారికన్న 4 నెలలలో చాలా ఎక్కువగా ఎదిగారని శాస్త్రీయ పరిశోధన రుజువు చేసింది.
ముఖ్యమైన అన్ని మందుల దుకాణాల్లోనూ లభిస్తుంది.

dCP/CS/7e Tel

## జీవిత చిత్రం

—మ్యారోజా అరుణాదేవి.

మల్లెపూవు తెల్లదనం
మంచి మనసులకు నిలయం—
గులాబీల ఎర్రదనం
ప్రతి మనసులో దాగియున్న
ఆవేదనా ఆవేశాల
సముదాయానికి వలయం —
గాలికి తలలూచే
వరి చేనిలో నిండు తనం
తొణకని బెణకని
ప్రశాంతత —
కారుమబ్బు పరుగుల్లో
జరగబోవు ప్రళయం

గుండెలో దాగి యున్న
హాలాహలానికి చిహ్నం—
చిన్నిపాప నవ్వుల్లో
స్పటికంలా స్వచ్ఛమైన
కల్తీలేని నిర్మలత్వం —
తాతగారి నవ్వుల్లో
అనుభవాల క్రీనీడల
జీవిత సత్యం
అను నిత్యం
నేను చూసే జీవితం
చిత్రాతి చిత్రం!
అతి విచిత్రం!

పడవలసి వచ్చేట్లు చూస్తోంది శారద. వీలయినంతగా అటువంటి పరిస్థితి రానీకుండా చూసుకోవాలని ప్రయత్నిస్తున్నాడు రాధాకృష్ణ.

ఇంట్లో ఇలావుంది. పోనీ ఆఫీసులో, ఆ పనిలో ఏదైనా హాయిగా వుందా అంటే అదీలేదు. అడుగడుక్కీ అతనికీ ఉద్యోగం బానిసత్వం లాగ అనిపిస్తోంది. వ్యాపారంలో చేరకుండా ఉంటే అతనికీ అభిప్రాయం కలగక పోను. కానీ ఆ స్వతంత్ర జీవనం అలవాటయాక ఈ ఉద్యోగం బానిసత్వం లా తోచడంలో అసహజమేంలేదు. ఇలాగే జీవితం వెళ్ళుకు రావాలి కాబోలు!

ఇంచుమించు ప్రతిరోజూ అసిస్టెంట్ ఇంజనీర్‌తో ఘర్షణ పడాల్సి వస్తోంది. అది ఇంకా బాధాకరమైన విషయం రాధాకృష్ణకి. ఆ పై అధికారికి రాధాకృష్ణ అడుగడుక్కీ అడ్డుతగులుతున్నాడు. రాధాకృష్ణ జరీ ముక్కుసూటిగాపోయే మనిషి. ఇది ఆయనకు ఇష్టంలేదు. అందుకనే ఆయన రాధాకృష్ణని అక్కడనుండి మరో చోటుకు మార్పించే ప్రయత్నంలో ఉన్నాడు. ఆ సంగతి రాధాకృష్ణకు తెలీదు.

రాధాకృష్ణకు మనశ్శాంతి లేదు. శారదకి కోరికలెక్కువవుతున్నాయి.

ఆరోజు మూడుత్తరాలు వచ్చాయి. ఒకటి లత దగ్గర నుండి. లత కాకినాడ వెళ్లి మరో స్నేహితురాలితో కలిసి నర్సింగ్ హోమ్ పెట్టింది, వైజాగ్‌లో ఉద్యోగానికి రాజీనామా చేసి. క్షేమ సమాచారాలతో ఉత్తరం రాసింది.

## మమతల వంతెన

మిగిలిన ఉత్తరాల్లో ఒకటి తండ్రి, మరొకటి పెద్దన్నగారు. ఇద్దరి ఉత్తరాల్లోనూ సారాంశం ఒకటే. తనకు తెలిసినంతవరకు అన్నగారెపుడూ తననేమీ కోరలేదు. తండ్రి ఎప్పుడూ డబ్బు పంపమని అడగలేదు. కానీ... కానీ...ఎంత అవసరంకాకపోతే ఇప్పుడీఉత్తరం రాస్తారు తనకి? ఆ ఉత్తరాల్లో రెండు విషయాలున్నాయ్. ఒకటి. రెండో అన్నయ్యకి రాజమండ్రి, మూడో అన్నకి అంబాజీపేట బదిలీ అయినట్లు, ఇద్దరూ వెళ్లిపోయినట్లు వార్త.

రెండో విషయం చాలా ముఖ్యమైనది. పెద్దన్నయ్య కూతురు కుసుమకి పెండ్లి సంబంధం వచ్చింది. కట్నం పదివేలు. రాధాకృష్ణ మూడులేక నాలుగు వేలు సర్దగలిగితే పెళ్లి ఖాయమవుతుంది. నిజానికి తను వ్యాపారం చేస్తోంటే నాలుగు వేలివ్వడం పెద్ద కష్టమేమీకాదు. కాని ఇప్పుడు మునుపు ఏపని చేసినా శారదనుంచి వ్యతిరిక్తత వచ్చేదికాదు. కానీ, ఇప్పుడు శారద ఏమంటుందో? అని ఓ రకమైన జంకుకూడా కలిగిందతనికి.

అన్న, తండ్రీకూడా అడిగారు కనక, అప్పుగానైనా ఎక్కడైనా సర్దమని అడిగారు కనక! తన దగ్గరున్న, బాంకులో మిగిలిన మూడువేలువెంటనే పంపేద్దామని నిశ్చయించుకున్నాడు రాధాకృష్ణ.

ఆ మాటే మధ్యాహ్నం భోజనానికి ఇంటికి వచ్చినప్పుడు శారదతో అన్నాడు.

"ఏమిటీ వున్న మూడువేలూ ఇచ్చేస్తారా? ఇచ్చెయ్యండి నాకెందుకు? మొన్న నాకో పెద్ద లెక్చరిచ్చారుకదా పొదుపు చెయ్యాలని. ఎందుకు చెయ్యను. పొదుపు తప్పకుండా చేద్దాం. నాకు ఇవ్వడానికైతే చేతులురావు గానీ..."

శారద మాటలు రాధాకృష్ణకు బాధ కలిగించాయి. ఎందుకు అంత విచక్షణలేకుండా మాట్లాడుతోంది శారద!

"అదికాదు శారదా! కొంత డబ్బు సమకూడింది మరో మూడువేలిస్తే పెదపాప పెళ్లి నిశ్చయమవుతుంది. ఆడపిల్ల పెళ్ళంటే మాటలుకాదని నీకూ తెలుసు. ఎప్పుడూ అన్నయ్యగాని, నాన్నగారుకానీ నోరు తెరిచి డబ్బుకావాలని అడగలేదు. నువ్వు ఆలోచించు. నీలో ఇంత మార్పు వస్తుందని కల్లోకూడా అనుకోలేదు నేను. డ్రయివరుగా నే చేరినప్పుడు నువ్విలా వుండివుంటే..."

"ఇదుగో అదే వద్దన్నాను. ఆ పీడకలని మర్చిపోండి, నన్ను మర్చిపోనివ్వండి. ఎన్ని సార్లు చెప్పాలి మీకు?" విసుగ్గా అంది.

ఆ సంగతి గుర్తుచేసుకోడం శారదకిష్టం లేదు. నిర్లిప్తతగా నవ్వి "పోనీలే శారదా! ఆ సంగతి గుర్తుకు తెచ్చుకోకు ... కానీ డబ్బుపంపే విషయం మరోసారి ఆలోచించు. నీకు ఇంతగా చెప్పవలసిరావడం నాకు బాధగా వుంది. నువ్వా ఆడదానివే. ఆడపిల్ల పెళ్లి చేయడమంటే ఈ రోజుల్లో మాటలు కాదని మాత్రం తెలుసుకో... చాలు. ఇంతకన్నా ఇంకేం చెప్పలేను నేను."

డబ్బు ఒక్కవారంలోపల సర్దుబాటు చేస్తానంటూ అన్నగారికి ఉత్తరం రాసాడు రాధాకృష్ణ.

మూడు రోజులు గడిచాయి

శారద అంగీకారంకోసం చూస్తున్నాడు. ప్రతి పనిలోనూ అతనికి తోడుగా వుండే శారద ఇప్పుడు డబ్బు పిచ్చిలో పడుతోంది. మనశ్శాంతి లేక బాధపడుతోంది. తనంతట తనే డబ్బు పంపమని చెప్తుందేమోనని ఎదురు చూస్తున్నాడు. కానీ ఎక్కడా శారదలో కదలిక లేదు. అతనికి చాలా చిరాగ్గా వుంది. ఇంక మీదట జీవిత మంతా ఇలాగే వుంటుందేమోనని దిగులుగా వుంది

(ఇంకా ఉంది)




తెలుపు బట్టలను తళతళా మెరిసెడి తెలుపు చేయుటకు

# కేవలం రాబిన్ బ్లూ
# మాత్రమే కావాలి

(మరియు లక్షలాది గృహిణుల ఒప్పందం కూడా ఇదే)




తెలుపు బట్టలను సబ్బు లేక డిటర్-జెంట్‌లో ఉతికితేనే చాలదు. వాటికి తళతళా మెరిసే తెలుపు రావాలంటే వాటిని రాబిన్ బ్లూలో ముంచి తియ్యాలి. ఒక బాల్టీ నీళ్లలో కొంచెం రాబిన్ బ్లూ చేసేడి చిత్రం చూడండి.

# రాబిన్ బ్లూ

ARBC-38TEL

# వారఫలం —మహేష్

19—4—1974నుండి25—4—1974వరకు

**మేషం:—** శ్రమపడినా ఫలితం దక్కదు. ఉద్యోగంలో కార్యభారం పెరుగు తుంది వారం మధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి. వృత్తిలో ఆదాయం పెరుగు తుంది. రావలసినడబ్బు అందు తుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది స్త్రీలకు —ఆరోగ్యం బాగుండదు. బంధు మిత్రు లను కల్సుకొంటారు.

**వృషభం:—** వ్యాపారంలో ఆదాయం పెరుగు తుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు. వారం మధ్యలో చికాకులు యేర్పడతాయి. సాహస ముతో కూడిన వ్యవహారాల్లో నష్టం రాగలదు. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. స్త్రీలకు —కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగు తుంది. వినోద కాలాక్షేపాల్లో పాల్గొంటారు.

**మిధునం:—** వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. ఉద్యోగంలో గౌరవం బాగుం టుంది. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది. వారం ఆఖ రులో మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతి రేకించగలరు. స్త్రీలకు —ఆరోగ్యం బాగుంటుంది. పుణ్యకార్యాలు చేస్తారు.

**కర్కాటకం:—** రావలసినడబ్బు అందుతుంది. మిత్రు లకు సహాయం చేస్తారు. ప్రయోజనం గల పరి చయాలు ఏర్పడతాయి. స్థిరాస్థి వ్యవహారాలు బాగుం టాయి. మీకు భవిష్యత్తులో లాభించగల వ్యవ హారాల్లో అభివృద్ధి సాధించగలరు. స్త్రీలకు — దైవకార్యాలు నెరవేరతాయి. అనుకూలమైన వార్తలను వింటారు.

**సింహం:—** మీ కార్యక్రమాల్లో చికాకులు యేర్పడతాయి ప్రయాణాల్లో శ్రమ కలుగు తుంది వారం మధ్యలో వృత్తి వ్యాపారాలు బాగుం టాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. అధికారుల వలన జరగ వలసిన వ్యవహారాలు సుల వుగా నెరవేరతాయి. స్త్రీలకు —ఆరోగ్యం బాగుం డదు. బంధు మిత్రులను కల్సుకొంటారు.

కన్య: — మీ ఆలోచనలు ఫలిస్తాయి. సాటి వారిలో గౌరవం బాగుంటుంది. వారం మధ్యలో ఆందోళన కలుగుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం అఖరులో అన్ని వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. స్త్రీలకు —కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అనవసరమైన వ్యయం చేస్తారు.

తుల:— వృత్తిలో సాటివారి పోటీ పెరుగు తుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి. వారం ఆఖరులో కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని మోసం చేయ డానికి ప్రయత్నిస్తారు. స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. పుణ్యకార్యాలు చేస్తారు.

వృశ్చికం:— మీ ప్రయత్నాలు నెరవేరతాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. అనవసరమైన సందేహాలు కలుగుతాయి. ఇతరుల నిమిత్తం శ్రమకు గురి కాగలరు. వ్యాపారంలో ప్రయోజనంగల సంభాషణలను జరుపగలరు. స్త్రీలకు —కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

ధనుస్సు — మీ మంచితనమే మీకు ఇబ్బం దిని కలిగిస్తుంది. ఉద్యోగంలో గౌరవం బాగుం టుంది వృత్తిలో ఆదాయం బాగుంటుంది విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది వారం ఆఖరులో మొగమాటాలకు లొంగిపోవడం తగదు. స్త్రీలకు —ఆరోగ్యం బాగుంటుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

మకరం:— వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. ప్రయా ణాలు వాయిదా పడతాయి. స్థిరాస్థి వ్యవహారాలుబాగుం టాయి. వారం ఆఖరులో భవిష్యత్తులో మీకు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధించ గలరు. స్త్రీలకు —నూతన విషయాలను తెల్సు కొంటారు. వినోద కాలాక్షేపాల్లో పాల్గొంటారు.

కుంభం:— ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. వృత్తిలో సాటివారి పోటీ తగ్గుతుంది. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. వారం ఆఖరులో మీ కార్యక్రమాలు హడావుడిగా ఉంటాయి. సాటివారిలో గౌరవం లభి స్తుంది. స్త్రీలకు —ఆరోగ్యం బాగుంటుంది. సంతోషకరమైన సమాచారం అందగలదు.

మీనం :— వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. సాహసముతోకూడినవ్యవహారాలు లాభి స్తాయి. మిత్రులకు సహాయం చేస్తారు. స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. ప్రయా ణాలోచనలు చేస్తారు.


**పెరిగే వయస్సుకు ప్రియ మిత్రము-ఇంక్రిమిన్*!**




ఉల్లాసంగే జీవితం. సంపూర్ణమైన ఆరోగ్యం!
మీ శిశువుకు ఇన్‌క్రిమిన్ డ్రాప్స్ ఇవ్వండి.
ఇన్‌క్రిమిన్ డ్రాప్స్‌లో ఉపయోగకరమైన విటమిన్లు
మరియు అవసరమైన అమినో ఏసిడ్ ఉన్నాయి.
2 నెలల నుంచి 2 సంవత్సరాల వయస్సులోని
శిశువుల కోసం ప్రత్యేకంగా తయారు చేయబడినది.

**ఇన్‌క్రిమిన్*** టానిక్
**పెరిగే పిల్లలకు వరప్రసాదం!**

Lederle * అమెరికన్ సయానమిడ్ కంపెనీ వారి రిజిష్టర్డ్ ట్రేడ్ మార్కు.

SISTA'S INC-380 Tel

''మీరు మీరే — మేము మేమే'' అన్నా డాయన.

''అంతే — అంతే !'' అంగీకరించా రంతా ఏక కంఠంతో

*        *        *

చదరంగంలో ఎత్తులు మారాయి

''మీరూ మేమూ అంతా ఒక్కటే!'' అన్నాడు అదే ఆయన అదే కంఠంతో, వాళ్లతోటే

''అంతే-అంతే!'' తలలు వూపారు అందరూ, అంగీకార సూచకంగా

*        *        *

అనగా అనగా ఒక వూళ్లో ఒక విమానాశ్రయం వుంది అది మామూలు విమానాశ్రయం కాదు — మిలటరీవాళ్ళ అవసరమైనప్పుడు హఠాత్తుగా దిగటానికి వీలుగా కట్టుకున్న విమానాశ్రయం

ఒకసారి నిజంగానే అత్యవసర పరిస్థితి వచ్చింది ఎయిర్ మార్షల్‌గారు ఒక చిన్న స్పెషల్ విమానంలో — ఆ వూళ్లో దిగటానికని హఠాత్తుగా వస్తున్నారు క్రింద వున్న గ్రౌండు ఆఫీసర్‌గారు—ఆయనా మిలటరీవాడే (ఆయన రేంకు నాకూ తెలీదు) — ఎయిర్ మార్షల్‌గారిని రిసీవ్ చేసుకోటానికి వైర్‌లెస్ సందేశం అందగానే పరుగెత్తుకుంటూ వచ్చాడు

విమానాశ్రయాన్ని చూసి, ఒక్కసారి గుండె ఆగినంతపనయి, ఆయన ఆగిపోయాడు

కారణం మరేమీ లేదు విమానాశ్రయంలోని రన్‌వే నిండా గొర్రెల మందలు అడ్డంగా వున్నాయి ఆ విమానాశ్రయం ఎక్కువగా వాడరు కనుక — తగిన జాగ్రత్తలు తీసుకోవటం లేదు మరి

రన్‌వే మీద అక్కడ కూడా వున్న గడ్డిని, రన్‌వే ప్రక్కనే దుబ్బుగా పెరిగిన గడ్డినీ తాపీగా మేస్తున్నాయి ఆ గొర్రెలు అగొర్రెలు ఎన్ని ఉన్నాయో కాని, ''రన్‌వే'' మాత్రం దాదాపు కనబడటంలేదు

గ్రౌండు ఆఫీసర్‌గారు తలమీద టోపీతీసి — పీక్కుందామంటే తలమీద జుట్టు లేదుకనుక — గుండు గోక్కున్నాడు

ప్రక్కనే చెట్టుమీద వున్న ఆడకాకితో మగ కాకి ''ఆ తమాషా చూడు !'' అన్నది

ఆడకాకి భయంభయంగా ''హూష్ కాకీ — తెలుగులో పెద్దగా మాట్లాడకు — మనం తెలుగు వాళ్లం అని తెలిస్తే — జై ఆంధ్రా బాపతు ఆందోళన కారులం అనుకుంటారు'' అన్నది

రెండు తెలుగు కాకులూ నోళ్లు మూసుకుని— తమాషా చూస్తున్నాయి

'గ్రౌండు ఆఫీసర్'గారి ఆజ్ఞ ప్రకారం యిరవై మంది, గొర్రెలను బయటకు తోలేపని




ప్రారంభించారు అవి అటూ, యిటూ పరుగెత్తి, పరుగెత్తి చివరకు రన్‌వే దాటి మాత్రం బయటకు రావటంలేదు పదినిముషాల్లో ఆ యిరవై మందికీ చెమటలుపట్టినయి కాళ్లనొప్పులు పుట్టినయి శోష వచ్చింది కానీ గొర్రెలు మాత్రం రన్‌వే దాటి బయటకు రాలేదు

మగకాకి ''భలే ! భలే !'' అంది

ఆడకాకి ''తెలుగులో అరవద్దని చెప్పానా !'' కసిరింది

తెలుగు కాకులకు కూడా తెలుగులో అరవటానికి భయం, నామర్దా

ఈసారి నాలుగు ఫైరింజన్లు తెప్పించి గొర్రెలమీద బాగా నీళ్లు కొట్టించాడు ఆఫీసర్ గొర్రెల బొచ్చు తడిసిందికానీ, అవి మాత్రం కదల లేదు సరికదా — ఏమీ పట్టనట్టు వాటిపని అవి చేసుకు పోతున్నాయి

ఈలోపల ఎయిర్ మార్షల్‌గారి విమానం వచ్చేసింది దిగటానికి చోటులేక, పైనే అలా, అలా తిరుగుతున్నది—

గ్రౌండు ఆఫీసర్‌గారు గొర్రెల చుట్టూతా, మీదా, తుపాకులు పేల్పించాడు ఆ హడావిడికి అటూ యిటూ చెల్లాచెదరైనవికానీ, బయటకు మాత్రం పోలేదు కొన్ని మరీ చిన్నవీ, అమాయకమైనవీ — ఆ కాల్పులకు ప్రాణాలు కూడా కోల్పోయాయి

ఎయిర్ మార్షల్‌గారు, వైర్‌లెస్‌లో — క్రింద ఆఫీసర్‌ని నానా చివాట్లూ పెట్టాడు ప్రమోషన్ లిస్టులో వున్న నువ్వు, యిలా చేస్తే ఎలా? అన్నాడు నీకు పదవులు (ప్రమోషన్) అక్కరలేదా? అన్నాడు వెంటనే ఈ సమస్యని పరిష్కరిస్తేనే నీకు పట్టాభిషేకం ఉన్నాడు కోపం తెచ్చుకున్నాడు

గ్రౌండు ఆఫీసర్ ముఖం ఎర్రబడింది ఆ ఎర్రదనంలోనే చక్కటి ఆలోచనకూడా వచ్చింది చమటకు తడిసిన చొక్కాను సర్దుకున్నాడు జీపులోంచి దిగాడు గొర్రెలను తరుముతూ విఫల ప్రయత్నం చేస్తున్న అయిదారు జీపులను వెనక్కి పిలిపించాడు

ఒక్కడే గొర్రెల మందవేపు నడిచాడు

అందరూ ఏం జరుగుతుందా అని చూస్తున్నారు

ఆడకాకి మెడమీద బొచ్చు నిటారుగా నించుని వుండటం చూసి, దాని భయం తీర్చటంకోసం మగ కాకి ఆడ కాకిని దగ్గరకు తీసుకుంది

ఆయన అలానే నడుస్తూ గొర్రెలమంద మధ్యకు వెళ్లాడు

''ఎందుకు వూపిరి పీల్చటం ఆపేస్తావు — నే వున్నాగా — నీకేం —'' మగ కాకి అంటున్నది.

''హూష్ — మళ్లీ తెలుగులో '' ఆడ కాకి భయపడ్డది

ఆయన చేతిలోకి కొంచెం పచ్చగడ్డి తీసుకున్నాడు ఒక గొర్రెముందు కూర్చుని దానికి కొంచెం గడ్డి పెట్టాడు నెమ్మదిగా దాన్ని దువ్వాడు. దాన్ని నడిపించుకుంటూ, దాని ప్రక్కనే హుందాగా నడవటం మొదలుపెట్టాడు ఆ గొర్రె వెంటనే కొన్ని గొర్రెలు బయల్దేరాయి వాటి వెంట మరి కొన్ని, తర్వాత మరికొన్ని — ముందు ఆయన ఆ గొర్రెతో నడుస్తున్నాడు వెనక మిగతా గొర్రెలన్నీ వస్తున్నాయి

అలా అలా నడిపించుకుంటూ విమానాశ్రయం బయటకు వెళ్లాడు ఆ గొర్రెలు కూడా అన్నీ బయటకు వెళ్లాయి.

ఎయిర్ మార్షల్ చిరునవ్వు నవ్వాడు

విమానం భూమి మీద దిగింది.

''భలే ! భలే'' అన్నది మగకాకి చప్పట్లు కొడుతూ...

''అరె — మళ్లీ తెలుగులో .'' కోప్పడింది ఆడ కాకి

''సారీ !'' అన్నది మగకాకి, ఈసారి ఇంగ్లీష్‌లో

*        *        *

విమానం దిగాక యింకేముంది కోటలో పాగాయేగా !!

# బంగారు కలలు

## యద్దనపూడి సులోచనారాణి

(గత వంటిక తరువాయి)

గదిలో మంచం మీద వున్న దుప్పటి లాగిపారేసి యింకోటి పరుస్తున్న నా దగ్గరకి శేషగిరి వచ్చాడు! అతని కళ్ళు క్రోధంతో ఎర్రగా వున్నాయి

"ఏం? ఒళ్ళు బాగా కావరంగా వుందా!" అన్నాడు

నేను గిరున అతని వైపు తిరిగాను

"శేషూ! మంచో చెడో నేను యీ యింటికి వచ్చాను! నిన్ను నమ్ముకున్నాను పిల్లతల్లిని కూడా కాబోతున్నాను నువ్వు బైట ఏ తిరుగుళ్ళయినా తిరుగు! ఈ యిల్లుని మాత్రం పవిత్రంగా వుండనీ!" అంటుండగానే నా కళ్ళలో నీళ్ళు తిరిగాయి

"ఏడిసావు! వెధవ లెక్చర్లూ నువ్వూను! సరే! నీయింట్లో నువ్వే పడివుండు! నాకు డబ్బు కావాలి! పడేయ్!" అన్నాడు

"డబ్బా! నాదగ్గర ఎక్కడిది!"

"డబ్బులేకపోతే ఆగొలుసు వుందిగా! తీయ్ బైటకి!"

మళ్ళీ మొదలుకాబోలు గొడవ భగవంతుడా అనుకున్నాను

"అది ఎప్పుడో రవికి యిచ్చేసాను! నాదగ్గర లేదు!" అన్నాను మొండిగా ఈమాట వినగానే శేషు మండిపడ్డాడు "ఎప్పుడు? ఎప్పుడిచ్చావు? వాడు యిక్కడికి ఎప్పుడు వచ్చాడు?" అంటూ నాజుట్టు పట్టుకున్నాడు "నిజంచెప్పు! నావెనక ఎన్నాళ్లనుంచీ సాగుతోంది యీనాటకం? అయితే నీకడుపులో పెరుగుతున్న బిడ్డకి వాడే తండ్రన్న మాట! ఓసిరాక్షసీ!" అంటూ కొట్టసాగాడు అతని దెబ్బలకి నా శరీరం ఎప్పుడో బండబారి పోయింది

శేషు నాతల గోడకేసి కొట్టటంతో, ముక్కు అదిరి రక్తం రాసాగింది శేషు నన్ను దూరంగా వెళ్లిపడేట్టు తోసాడు. "నీ టక్కరితనం యిక నాదగ్గర సాగదు! నువ్వు ఒక్కక్షణం నాయింట్లో వుండటానికి వీల్లేదు! నేను మళ్ళీ తిరిగి వచ్చేసరికి నువ్వు యీ యింట్లో వుండకూడదు! ఎక్కడికి పోతావో ఎట్లా ఛస్తావో నీయిష్టం!" అన్నాడు

"శేషూ! ఎక్కడికి వెళ్లను! ఎవరున్నారు నాకు?" అన్నాను బేలగా.

"ఎవరూ లేకపోవటం ఏమిటి? చెడిన ఆడదానికి వూళ్ళో అందరూ మొగుళ్లే!" అనేసి వెళ్లి పోయాడు

నేను మ్రాన్పడిపోయినట్టు కూర్చుండిపోయాను! నానిస్సహాయత్వానికి నాకే ఒక్కసారి పెద్దపెట్టున ఏడుపు వచ్చింది! శేషు అభిప్రాయం నాకు బాగానే అర్థమైంది! నామీద మోజుతీరి పోయిన అతను నన్ను ఎలా వదిలించుకోవటమా అని చూస్తున్నాడు! ఈరోజు కాకపోయినా, రేపయినా నేను యీ యింట్లోంచి వెళ్ళాల్సినదాన్నే! ఈలోకం సంగతి బాగా తెలుసునాకు! దగాపడిన దాన్ని అని నేను కళ్లంబడి నీళ్ళు పెట్టుకున్నా ఎవరూ నమ్మరు! కండకావరంతో కళ్ళు కానరాలేదని యీసడిస్తారు! వెక్కిరిస్తారు! హేళన చేస్తారు క్షణం క్షణం జీవితం నవ్వులపాలు అయేలా గేలి చేస్తారు. ఆ క్షణంలో జీవితం అంటే నాకు అంతులేని విరక్తి కలిగింది నాకు నేనే ఒకమార్గం నిశ్చయించుకున్నాను నాలాటి అభాగ్యురాళ్లని ఒక మృత్యువు మినహా ఎవరూ ఆదరించరని తెలుసుకున్నాను లేచి, పెరటిలో, తులసికోటలో, భద్రంగా దాచిన, నగలపెట్టె తీసుకున్నాను అది చూస్తుంటే నా కళ్లంబడి నీళ్ళు తిరిగాయి! నామీద అభిమానంతో మీరు చేయించిన ఆ నగ తిరిగి మీకే చేర్చాలని అనుకున్నాను అది శేషగిరి చేతిలో పడి, ఏ వుంపుడుకత్తె మెడలోనో అలంకరింపబడటం నా కిష్టం లేకపోయింది నేనేమైపోయానోనని, మీరు వెతుక్కోకుండా, నేను ఆత్మహత్య చేసుకుంటున్నవైనం చీటీ వ్రాసి అందులో పెట్టాను

ఆ రోజు రాత్రి నేను వచ్చేసరికి, నువ్వు కూర్చుని చదువుకుంటున్నావు! నేను నిశ్శబ్దంగా, ఆ పెట్టె అక్కడ పెట్టి వచ్చేసాను! నిజం చెబుతున్నాను రవీ! ఆ క్షణంలో నాకు బ్రతకాలనే కోర్కె యీషణ్మాత్రం కూడా లేదు

నేను — గబ గబా వెళుతుంటే, దూరం నుంచి నువ్వు పరుగెత్తుకురావటం సరోజా అని కేక పెట్టటం వినిపించింది నేను చప్పున పక్కకు మళ్లి రైలుస్టేషన్‌లోకి పరుగెత్తాను. మీరు వెన్నంటి వచ్చి పట్టుకుంటారేమోనని భయం వేసింది!

స్టేషన్‌లోకి పరుగెత్తుకుంటూ వచ్చిన నేను, అక్కడ కదలటానికి సిద్ధంగా వున్న రైలులో ఎక్కేసాను!

రైలు కొద్ది దూరం వచ్చిన తర్వాత ఒక బ్రిడ్జి వచ్చింది! దాని క్రింద నీళ్ళు ప్రవహిస్తున్నాయి గుండె రాయి చేసుకుని, కళ్ళుమూసుకుని — రైల్లోంచి ఆ నీళ్లలోకి దూకేసాను నేను మరణిస్తున్నానని, నా కష్టాలు తీరిపోతున్నాయనే వెర్రి ఆనందం కలిగింది నాకు!" సరోజ ఆగి కళ్ళు తుడుచుకుంది!

"సరోజా!" రవి దిమ్మెరపోయినట్టు చూస్తున్నాడు

"అవును రవీ! ఆ విధంగా ఆ రోజు చచ్చిపోయినా బాగుండేది! కాని పాపీ చిరాయువు అన్నారు నా ప్రాణం పోలేదు!" సరోజ కంఠం వణికింది

రవి ఆగ్రహం చల్లారిపోయింది

"ఆ రోజు ఆ అమ్మాయి యింకో అభాగ్యురాలెవరో కాబోలు! దూరం నుంచి నీలాగే కనిపించింది! నువ్వే ననుకున్నాం! ఊ! తర్వాత?" అన్నాడు

## 15

"నాకు స్పృహవచ్చి కళ్ళుతెరిచే సరికి, ఒక చిన్న యింట్లో, నులక మంచం మీద వున్నాను! నా మంచానికి ఎదురుగా, వయసు మళ్ళిన దంపతులు యిద్దరు నిలబడి వున్నారు! వారు ఆతురతతో నావైపు చూస్తున్నారు నా దృష్టి ఆవిడమీద నిలవగానే—ఆ స్త్రీ, ఆత్మీయతగా నావైపు వంగి పలకరించింది.

"ఎవరమ్మా నువ్వు! ఎందుకింత అఘాయిత్యం తలపెట్టావు?" అంది

నేను కన్నీళ్లతో చేతులు మెల్లిగా జోడించాను, "నాకెవ్వరూ లేరు! మృత్యువు కూడా నన్ను దగా చేసింది! దయచేసి నన్నేమీ అడక్కండి! నన్ను చచ్చిపోనీయండి!" అన్నాను

"పిచ్చితల్లీ! యిది దేవుడు యిచ్చిన ప్రాణం

**జరిగిన కథ: 6** రవికి ఉత్తరం వ్రాసి రైలుకింద పడిపోతుంది సరోజ. పురుషోత్తంగారి కుమారులు రవి, వేణు నర్సింగ్‌హోమ్ నడుపుతున్న ప్రసాద్ కూడా పురుషోత్తంగారి పెంపకంలోనే పెరిగాడు. స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్‌లో ఉద్యోగానికి హైదరాబాద్ వెళ్లిన రవి అక్కడ రాజారావుగారిని, అతని కూతురు జ్యోతిని, మేనమామ చిదంబరాన్ని, అతని పెద్దకూతురు రాధ మొదలైన వారిని కలుసుకుంటాడు రవిచేత ఫ్రూట్ కేనింగ్ ఇండస్ట్రీ పెట్టించడానికి నిర్ణయిస్తారు రాజారావుగారు. స్నేహితుడు పురుషోత్తంగారిని చూడడానికి పల్లెకు వస్తారు రాజారావుగారు జ్యోతితో జ్యోతి పుట్టినరోజు పండుగనాడు ఆమెతోను రాజారావుగారితోను డిన్నర్ తీసుకుంటూ రవి హోటల్ బ్లూస్టార్‌లో సరోజలా ఉన్న డాన్సర్ రోజీని చూస్తాడు రోజీ ఫోన్‌లో తాను సరోజను కానంటుంది ప్రేమించిన శేషగిరితో యింట్లోంచి వెళ్ళిపోయి అతనిచే మోసగింపబడి, ఏవిధంగా క్లబ్ డాన్సరుగా మారిందో వివరాలు చెప్తుంది సరోజ రవికి.



లమ్మా! దేవుడే మళ్లీ తీసుకోవాలి" అన్నదావిడ

"నాబాధ మీకు తెలియదు" అన్నాను అస్పష్టంగా

"ఏ బాధ ఎలాంటిదైనా, నువ్వు యిప్పుడు ఒక్కదానివీకాదు! నీలో మరో ప్రాణం పెరుగుతోంది కదమ్మా! దాన్ని హత్య చేసే అధికారం నీకులేదు దానికోసమైనా నువ్వు బ్రతకాలి! నాపేరు రంగయ్య ఈమె నా యింటిది మా దగ్గరుండగా నీకేం భయంలేదు!" అన్నాడాయన

ఆవిడ వేడిపాలు తెచ్చి నాచేత తాగించింది! నా తడి బట్టలు విప్పించి తన చీర కట్టించింది! నను కూర్చోపెట్టి నా జుట్టు చిక్కు తీసి జడ అల్లింది

ఆ తర్వాత నాకు తెలిసింది భార్యాభర్తలు అయిన రంగయ్య — మంగమ్మ, మంగమ్మ చెల్లెలికి సుస్తీచేస్తే చూడటానికి ఈ పల్లెటూరు వచ్చారు స్నానానికి కాలవకి వచ్చిన రంగయ్య నీళ్లలో కొట్టుకు వస్తున్న నన్ను చూసి, రక్షించి ఒడ్డుకి చేర్చాడు దారిన పోతున్న యింకో యిద్దర్ని కేకవేసి పిల్చి వాళ్ల సాయంతో, నన్ను యింటికి చేర్చాడు

రంగయ్య — మంగమ్మలకి ఒకే ఒక కూతురు వుండేది! ఆ అమ్మాయి తొలి కాన్పులో ప్రసవించలేక క్రిందటి నెలే చనిపోయిందిట!

రంగమ్మ ఏడుస్తూ చెప్పింది! నేను నెల తప్పిన మనిషి అవడంతో వాళ్లకి నామీద యింకా జాలి వేసింది

రంగయ్య ఆ సాయంత్రం, "మీ వాళ్లెవరో అడ్రస్ చెప్పమ్మా! వుత్తరం వ్రాయిస్తాను" అన్నాడు

"నాకెవరూ లేరు" అన్నాను

తర్వాత మళ్లీ వాళ్లు ఆ ప్రశ్న ఎత్తలేదు! "మెడలో మంగళ సూత్రం లేదు పిల్లతల్లి కాబోతోంది! ఏ ముదనష్టపుడో మోసంచేసి వుంటాడు పాపం! అందుకే యింత అఘాయిత్యం తలపెట్టినట్టుంది" ఆ పిల్లని యిక మనం ఆ వూసులేం అడగద్దు!" మంగమ్మ రంగయ్యని హెచ్చరించటం నేను విన్నాను

రంగయ్యా వాళ్లు నన్ను బలవంతంగా వాళ్లతో పట్నం తీసుకువచ్చారు మంగమ్మ నేను మళ్లీ ఎక్కడ ఏ అఘాయిత్యం చేస్తానో అని భయపడ్డట్టుగా, నీడలా నన్ను వదిలేదికాదు!

ముగ్గురం పట్నం వచ్చాం! రంగయ్య లారీల దగ్గర బస్తాలు ఎత్తటం, దింపటం పని చేసేవాడు వాళ్ల అండలో, వాళ్ల చిన్న యింట్లో నేను అజ్ఞాతపు బ్రతుకు బ్రతకటం ప్రారంభించాను!

రంగయ్య — మంగమ్మ నన్ను కన్నబిడ్డ కంటే ఎక్కువగా చూసుకోసాగారు నాకు బ్రతుకుమీద విరక్తిగా వుంది! మన్నుతిన్న పాములా స్తబ్ధుగా గడిపేదాన్ని! జీవచ్ఛవంలా అయిన నేను పురిటి గండం గడిచి బైటపడతానని అనుకోలేదు రంగయ్య — మంగమ్మ నాకు పుట్టబోయే బిడ్డ గురించి వూహాగానాలు చేస్తూ, ఆడపిల్ల పుడితే, తమ కన్న కూతురే తమ యింటికి మళ్లీ వచ్చినట్టని అనుకోసాగారు ఇది ఒకందుకు నయమే అనిపించింది నేనేమైపోయినా భయంలేదు! వీళ్లు నాకు పుట్టబోయే బిడ్డకి ఏలోటూ రానివ్వరు అనుకున్నాను

నాకు నెలలు నిండాయి! చివరకి పురిటిశిక్షలాంటి ఆ రోజు రానేవచ్చింది! యింట్లోనే, మంగమ్మ చేతులమీదుగానే నా పురుడు జరిగింది నేను సుఖప్రసవం అయాను! ఆడపిల్ల కలిగింది! ఆ శిశువు చూడగానే ఆ దంపతులిద్దరూ పొందిన ఆనందం అంతా యింతా కాదు! వాళ్ల అమ్మాయే వాళ్లకి మళ్లీ యిలా చేరువైందని, వెర్రి ఆనందం పొందారు! పోనీ! ఆ బిడ్డ నాకు దుఃఖానికి కారణం అయినా, యింకొరికి ఆనందం పంచియిచ్చిందని అనుకుని నిట్టూర్పు విడిచాను

మొదట్లో ఆ బిడ్డని చూస్తే నాకెలాంటి భావమూ కలగలేదు! కానీ — తర్వాత — తర్వాత బుల్లి బుల్లి కాళ్లతో, చేతులతో, ఎర్రటి నోరుతో కేర్ కేర్ మని ఏడుస్తూ, తన వునికిని గుర్తించమని గొడవ చేస్తున్నట్టుగా నున్న ఆ పసికందు చూడగానే నాకు ఎలాగో అనిపించ సాగింది ఆ బిడ్డకి పాలు యిస్తుంటే, ఈ సృష్టిలో మాతృత్వం అనేది స్త్రీకి ఎంత మధురమైన అనుభూతో, మొదటిసారిగా అర్థమైంది! ఎండి బీటలువారిన నా హృదయంలో ఆ పాప ఏడుపు తొలకరి వానలా, అమృతపు జల్లుగా కురిసింది మోడుగా వున్న నా మనస్సులో, కొత్త ఆశల చివుళ్లు తొడగ సాగినాయి! శేషగిరి దుర్మార్గుడు అయితేనేం? ఈ రూపం నా రక్తం! నా ప్రాణం నేను లేకపోతే పాపని ఎవరు చూస్తారు? అమ్మలేని జీవితం ఎంత వంటరి తనమైనదో నేను స్వయంగా అనుభవించాను నా దురదృష్టమే, మళ్లీ నా పాపకి రాకూడదు అనిపించింది

రోజులు గడుస్తున్నాయి! పాప బోర్లపడుతోంది! లేచి పాకటానికి ప్రయత్నిస్తోంది! మెల్లిగా అందినవి పట్టుకుని లేచి నిలబడటానికి, తప్పటడుగులు వేయటానికి ప్రయత్నిస్తోంది బోసినవ్వులతో నావైపు చూడగానే, చేతులు చాపేది!

క్రమంగా, నా ఆశలు, కలలు, ఆనంద సమస్తమూ పాపే అయిపోయింది! ఈ చిన్నా

పాపం మినహా యీ ప్రపంచంలో నా కింకేమీ అవసరం లేదని అనిపించేది

రంగయ్య నీడలో, నా జీవితం, నిరాడంబరంగా జరిగిపోతోంది.

రంగయ్య స్వతహాగా అంత ఆరోగ్యమైన మనిషి కాదు! దానికితోడు, మా ఖర్చు అతనికి అదనపు భారం అవటంతో, అతను ఎక్కువగా శ్రమపడాల్సి వచ్చేది! యిది గమనించిన నేను, "బాబాయ్! నేను కూడా ఏదయినా పని చేస్తాను. తృణమో పణమో వస్తే పాప ఖర్చులకైనా వస్తుంది." అన్నాను.

"ఏం చేస్తావమ్మా! వయసులో వున్న ఆడపిల్లవి! ఒంటరిగా బైట తిరగటం కష్టం. వద్దు. వున్నదాంట్లోనే తిందాం." అన్నాడు.

నా కెటూ పాలు పోలేదు. ఎన్నాళ్లని వాళ్ల మీద ఆధారపడటం? అనుకోసాగాను.

ఒకనాడు—

పాటివాళ్లు యిద్దరు రంగయ్యని చేతుల మీద యింటికి తెచ్చారు.

"ఏమిటి బాబాయ్?" అన్నాను ఆదుర్దాగా.

"ఏం లేదమ్మా! కళ్లు తిరిగి పడ్డాను. గుండెల్లో నొప్పిగా వుంది." అన్నాడు.

డాక్టరు దగ్గరకు తీసుకువెళితే, బాగా విశ్రాంతి తీసుకోమని, మందులు వాడమనీ చెప్పాడు.

రంగయ్య మంచంలో నుంచి లేవలేకపోవటంతో, రోజులు గడవటం కష్టం అయింది. మంగమ్మ ఆ యింట్లో, యీ యింట్లో చాకిరీ చేసి తెచ్చిన డబ్బులు ఒక మూలకికూడా సరిపోవటంలేదు.

నేను వంటపనిగాని, ట్యూషన్లు చెప్పటంగాని, ఏ పని చేయటానికైనా సిద్ధంగానే వున్నాను! కానీ నా వయసే నాకు శత్రువు అయిపోయింది.

ఒకళ్ల యింట్లో వంటపనికి కుదిరాను. నేను వంట వండుకుని నా పని నేను చూసుకుని వచ్చేసేదాన్ని! అయితే మాత్రమేం? ఒక రోజున యింటాయన, ఆవిడ యింట్లో లేని సమయం చూసి, వంట చేస్తున్న నా దగ్గరకి వచ్చాడు. తన మాట వింటే, నాకు ఎలాటి యిబ్బంది లేకుండా గడిచిపోయేట్టు చూస్తానన్నాడు. నామీద వ్యామోహం నిండిన

## బంగారు కలలు

అతని మాటలు వింటుంటే నాకు భగ్గున కోపం వచ్చింది. చేతిలో వున్నది పెట్టి, అతన్ని ఎడా, పెడా కొట్టి యింటికి పారిపోయి వచ్చాను.

మర్నాడు పొద్దుటే ఆ యింటావిడ వచ్చి, నానా గొడవ చేసింది. నేను వాళ్ల యింటాయన్ని లోబరుచుకుని, డబ్బు కాజేయాలని, ఆ యింటికి యజమానురాలిని అవాలని చూస్తున్నానుట! నిన్న యింట్లో లేనప్పుడు, వాళ్లాయనతో నేను ఆడిన నాటకం అంతా ఆవిడకి తెలిసిందిట! అసలు యిలాటి కులుకులాడిని యింట్లో పెట్టుకోవటం తనదే తప్పంటూ అనరాని మాటలు అని వెళ్లిపోయింది.

నేను జరిగినదంతా చెప్పి ఏడుస్తుంటే మంగమ్మ దగ్గరకు తీసుకుని ఓదార్చింది. ఇరుగూ, పొరుగూ, యీ గలాభా విని చెవులు కొరుక్కోసాగారు. నాకేం భయం! నేనేం తప్పుచేయనప్పుడు? అని నాకు నేనే ధైర్యం చెప్పుకున్నాను.

తర్వాత ఒకరోజున — పేపర్లో — "పిల్లల్ని చూసుకోటానికి, ట్యూషన్ చెప్పటానికి, ఎలాటి బాదరబందీలేని స్త్రీ కావాలి" అని ఒక ధనిక కుటుంబీకురాలు అయిన స్త్రీ ప్రకటించటం చూసాను.

నేను ఎంతో ఆశతో, అడ్రస్ వెతుక్కుంటూ వెళ్లాను! అది చాలా ధనవంతుల యిల్లులాగానే వుంది! నేను తలుపు తట్టగానే, ఆవిడే వచ్చి తలుపు తీసింది! నేను వచ్చినపని చెప్పగానే ఆవిడ ఎంతో గౌరవంగా యింట్లోకి తీసుకు వెళ్లింది! నాతో ఎంతో ఆత్మీయంగా మాట్లాడింది. ఆవిడ భర్త విదేశాల్లో వున్నాడుట. పిల్లలు వున్నారట! ఆవిడ చాలా క్లబ్బుల్లో మెంబరు. క్షణం తీరదుట! పిల్లల్ని క్రమశిక్షణలో తయారు చేయాలిట! ఆవిడ వస్త్రధారణ, మాటల ధోరణి చాలా సంస్కార పూరితంగా గౌరవ కుటుంబానికి చెందిన వ్యక్తిగా, కనిపించాయి నాకు!

నేను ఎంతో ఆనందంగా ఆ బాధ్యత తీసుకోటానికి ఒప్పుకున్నాను. ఆవిడ యిస్తానన్న జీతం కూడా చాలా ఎక్కువగానే వుంది!

ఆవిడ నాగురించి ఎవరాలు అడిగింది!

నాకు భర్తలేడని, ఒక పాపవుందని, నాకెవరూ లేరని, ఒంటరిదాన్ననీ చెప్పాను.

ఆవిడ చాలా సానుభూతిగా చూసింది.

నేనుకూర్చుని మాట్లాడుతుండగానే బాగా వర్షం ప్రారంభమైంది! కుండపోతగా వున్న ఆ వర్షం! అంతకంతకీ బాగా ఎక్కువ అయిందే తప్ప తగ్గలేదు! టైమ్ చాలా అయింది! నేను చాలా దూరం వెళ్లాలి! నేను శలవు తీసుకుని వెళతానని లేచాను! ఆవిడ ఆ చీకట్లో, ఒంటరిగా నన్ను పంపటానికి భయపడినట్టుగా మాట్లాడింది! "యింతరాత్రివేళ, అంతదూరం, ఒక్కదానివే వెళ్లటం మంచిది కాదమ్మా! బస్సులు మారాలి అంటున్నావు! బస్సు దొరక్కపోతే ఒంటరిగా చిక్కడిపోతావు! యిక్కడ నీకేం భయంలేదు! నాచెల్లెళ్లతోపాటు పడుకోవచ్చు! రాత్రికి వుండి వుదయమే వెళ్ల" మని హెచ్చరించింది

నేను కొత్తచోటులో వుండటానికి తటపటాయించినా, బైట, చీకటి, వానచూసి, గత్యంతరంలేక ఆగిపోయాను! నాకు అక్కడ వుండటానికి బెరుకుగనే తోచినా, ఆవిడ చెప్పినది సబబుగానే తోచింది.

ఆవిడ నాకు తన చెల్లెళ్లతోపాటు, ఎంతో ఆప్యాయంగా భోజనం వడ్డించింది. నాక్కు గదిలో పడక ఏర్పాటు చేసింది!

కొత్త చోటు కావటంవల్ల, పడుకున్నా నన్న మాటేగానీ నాకు కంటిమీదకి కునుకే రాలేదు! పాప ఏడుస్తోందేమో! నేను యింటికి రాలేదని, రంగయ్య — మంగమ్మ ఎంత ఖంగారు పడుతున్నారో! నేను యిక్కడ చిక్కడిపోయాను! అనుకుంటూ, తెల్లవారటానికి గంటలు లెక్కపెడుతూ మంచం మీద కూర్చున్నాను. రాత్రి బాగా పొద్దుపోయింది! వాన పూర్తిగా తగ్గిపోయింది!

మంచం మీద పడుకోబోతున్న నాకు, యింతలో ఎవరో తలుపు తట్టిన శబ్దం అయింది లేచివెళ్లి తలుపు తీసాను!

ఎదురుగా ఒక అపరిచిత వ్యక్తి నిలబడి వున్నాడు.

"ఎవరు మీరు? ఏంకావాలి?" అన్నాను.

అతను వెకిలిగా నవ్వి, లోపలకు తోసుకువచ్చి తలుపులు మూసాడు.

నాకు భయంతో ప్రాణం ఎగిరిపోయినట్టు అనిపించింది!

"ఎవరు నువ్వు?" శక్తి కూడదీసుకుని గర్జించాను.

"ఈ రాత్రికి నీవాడిని!" అతను నా దగ్గరగా రాబోయాడు.

"రాస్కెల్! ఫో బైటకి." ఈసారి నిజంగనే ఆవేశం వచ్చింది.

"కోప్పడకు! నీచేత తిట్లు తినటానికి కాదు నేను మీ మేడమ్‌కి 100 రూ. యిచ్చింది."

"నోర్ముయ్! నే నెవరు అనుకుంటున్నావు?"



"బంగారు కలలు" చిత్రంలో
నాగేశ్వరరావు, వహీదారెహమాన్

'అందమైన రామచిలకవి! ఈ రాత్రికి నా కౌగిలిలో గువ్వలా ఒదిగిపోయేదానివి.''

''నువ్వు చాలా పొరబడ్డావు! ఈ యింట్లో పిల్లలకి నేను ట్యూషన్ చెప్పటానికి వచ్చాను!''

ఈ మాట వినగానే అతను విరగబడి నవ్వాడు

''ట్యూషనా!'' అతనికి మళ్లీ నవ్వు పొంగులా వచ్చింది ''భేష్! సాని కొంపలో ట్యూషనా!! ఆ! ఆ! కరెక్ట్! బాగా చెప్పావు! యిప్పుడు చాలా మంది యిదే ట్యూషన్ చెప్పుకుంటున్నారు'' అంటూ నా దగ్గరకి వచ్చాడు

''ఛీ! పాపిష్టివాడా! వదులు — వదులు'' అంటూ అతని పట్టునుంచి విడిపించుకోటానికి పెనుగులాడాను అతని పశుబలం ఎదుర్కోవటం నాకు కష్టమైనా, ప్రాణానికి తెగించినదానిలా, ఎదురుతిరిగాను

ఇంతలో తలుపు తట్టిన శబ్దం అయింది! నాకు ప్రాణం లేచివచ్చింది! పరుగెత్తుకు వెళ్లి తలుపు తీయబోయాను! అతను 'ఊ!' అంటూ, కళ్లెర్రచేసి, నన్ను దూరంగా ఒక్కతోపు తోసాడు నేను వెళ్లి మంచంమీద పడ్డాను!

''ఎవరే అది? మధ్యలో ఎందుకు తలుపు తట్టటం!'' అతను చిరాగ్గా అంటూ వెళ్లి తలుపు తీసాడు

ఎదురుగా పోలీసులు వున్నారు

వాళ్లని చూడగానే అతను ఖంగుతిన్నాడు

''ఏయ్! వీళ్లని అరెస్ట్ చేయండి!'' అన్నాడు పోలీసు అధికారి

''ఎందుకండీ! మేమేం తప్పుచేసాం! ఈమె నాభార్య!'' అన్నాడతను

''షటప్!'' పోలీసు అధికారి గర్జించాడు

నేనెంత చెప్పినా పోలీసులు వినకుండా, నన్ను కూడా అరెస్ట్ చేసారు! నాకన్నీళ్లు, వేడికోలు వాళ్లని కరిగించలేదు ''చాల్లే! నీ నాటకం!'' అన్నట్లు ఏవగింపుగా చూసారు

మేం అందరం అరెస్ట్ అయాం!

ఆ తెల్లవారి వ్యభిచార నేరనిరోధక చట్టం క్రింద మమ్మల్ని విచారణ జరిపారు!

అందరితోపాటు నాక్కూడా 200 రూ లు జరిమానా, లేదా రెండువారాలు జైలుశిక్ష వేసారు

నేను నిర్జీవంగా కూర్చుండిపోయాను నాదగ్గర 200 రూ లు ఎక్కడివి? జైలుశిక్ష తప్పదను కున్నాను!

కానీ—ఎవరో జమునాబాయిగారుట! సోషల్ వర్కర్! ఆవిడ వచ్చి మాలో జరిమానా కట్టలేని వాళ్లకి తను కట్టించి విడిపించింది! మా అందరి సంగతులు, స్థితిగతులూ, స్వయంగా కనుక్కుంది

నేను నాకెవ్వరూ లేరని, బిడ్డతల్లిని అని చెప్పాను ఆవిడ నామెడవైపు చూసింది! నేను పెళ్లికానిదాన్ని అని అర్థంచేసుకుంది! సానుభూతిగా మాట్లాడింది!

నాకు ఏడుపు వచ్చింది!

''నా పాపమీద ఒట్టేసి చెబుతున్నానమ్మా! నాకేపాపం తెలియదు!'' అన్నాను

''నాకేదయినా దోవచూపించండి నాకాళ్ళమీద నేను నిలబడగలిగే పనేదయినా చెప్పండి మీకు జీవితాంతం ఋణపడి వుంటాను'' అన్నాను.

ఆవిడ నాచదువు, వివరాలు అడిగింది. నేను చెప్పాను

దానికి వుద్యోగాలంటూ ఏవీరావు! నాకు వచ్చిన వంట, ట్యూషన్లు చెప్పటం యివి నా వయసు మూలంగా కుదరవు ఆవిడ ఆలోచించ సాగారు

జమునాబాయిగారికి ఆప్తమిత్రురాలుట! సుమిత్రాదేవి కూడా అక్కడే వుంది! ఆవిడ నన్ను చూసి, యిదంతా విన్న తర్వాత, ''జమునా! ఈ అమ్మాయిని డాన్స్ ఎందుకు నేర్చుకోమన కూడదూ?'' అంది

నేను త్రుళ్లిపడ్డాను! ''ఈ వయసులోనా! డాన్సా! బిడ్డ తల్లిని అయిన తర్వాత!'' అన్నాను.

''ఎంత వయసమ్మా నీది! ఇరవై కూడా దాటినట్లు లేవు నీకు మంచి ఫిగర్ వుంది! డాన్స్ నేర్చుకుంటే, నువ్వు బాగా రాణిస్తావని నాకు నమ్మకం వుంది!'' అన్నారావిడ

''ఏం? సరోజా! ఏమంటావు?'' అన్నారావిడ

''నువ్వు ఒప్పుకుంటే, రోజా ఒక గంట, జమునాబాయిగారింట్లోనే నీకు నేను నేర్పుతాను!'' అంది సుమిత్రాదేవి

''అమ్మా! మీరు పెద్దవారు! అనుభవజ్ఞులు! మీరెలా చేయమంటే అలా చేస్తాను'' అన్నాను

ఆ విధంగా జమునాబాయిగారి యింట్లో, నేను డాన్స్ నేర్చుకునేందుకు ఏర్పాటు అయింది

డాన్స్ నేర్చుకుంటే, నలుగురు పిల్లల్ని యింటికి పిలిచి ఆ విద్య నేర్పుకోవచ్చునని, నా కాళ్లమీద నేను నిలబడగలిగే ఆర్థిక స్తోమత సంపాయించుకో వచ్చునని ఆవిడ అన్నారు

చదువుకుని, ఆఫీసల కెళ్లి వుద్యోగాలు చేసి, నలుగురి కళ్లలో పడేకంటే, నాకు యిదే నయంగా అనిపించింది

## 16

రోజా సాయంత్రం జమునాబాయిగారి ఇంట్లోనే నాట్యం అభ్యసించసాగాను!

నాకాళ్లకీ, చేతులకీ కళ్ళున్నాయా అన్నంత చురుగ్గా, నేనునాట్యంనేర్చుకో సాగాను! చిన్నప్పుడు, మన పక్కింటి భాగవతారుగారు, నాకు ముద్దుగా ఒక సంవత్సరం నేర్పి మానేసిన నాట్యం నాకు దాంట్లో ప్రాథమిక సూత్రాలు తేలికగా ఆకళింపు చేసుకునేం దుకు బాగా ఉపయోగపడింది నేను తిరిగి మళ్లీ యిలా నాట్యం నేర్చుకుంటానని గాని, అదే నా జీవనాధారం అవుతుందని గాని, కలలోకూడా అనుకోలేదు!

నా గురువుగారయిన సుమిత్రాదేవి, జమునా బాయిగారితో, నేను చాలా చురుగ్గా నాట్యం నేర్చు కుంటున్నానని ప్రశంసిస్తూ వుండేది!

నేను నాట్యం నేర్చుకోవటం పూర్తి అయింది! నేను డిప్లొమా పొందాను! ఆరోజు నా ఆనందానికి అంతులేదు

### ఋతు గతులు

''సత్య శ్రీ''

కౌగిలిలో కాంత చెప్పింది
తనువంతా వసంతమని;
మరుని బారి తరుణి చెప్పింది
మనసంతా గ్రీష్మమని,
చేసిన బాలెంత చెప్పింది
వక్షమంతా వర్షమని,
కల గంటూ కన్నె చెప్పింది
కన్నంతా శరత్తని,
మనసులేని మగువ చెప్పింది
మనువంతా హేమంతమని,
పతి పోయిన పడతి చెప్పింది
బ్రతుకంతా శిశిరమని,
తనువమ్మే గణిక చెప్పింది
తనకే ఓ ఋతువు లేదని!

జమునాబాయిగారు నన్ను పిలిచి, ''సరోజా నీ జీవితానికి ఒక గమ్యం ఏర్పడింది! యిక యిష్టం'' అన్నారు

ఈ మధ్యకాలంలో జమునాబాయిగారు, ఆర్[illegible] కంగా నాకు చాలా సాయం చేసారు

రంగయ్య పూర్తిగా మంచం పట్టాడు అతనికి సరైన వైద్యం, ఆహారం లేదు!

నేను పిల్లలకి డాన్స్ చెబుతానని పేపర[illegible] ప్రకటించాను! కానీ ఎవ్వరూ రాలేదు!

ఒకరు యిద్దరు తెలిసిన వాళ్ల యింటికి వె[illegible] స్వయంగా అడిగాను వారు ఏగాదిగా చూసి, ''మా[illegible] అవసరం లేదు'' అన్నారు

నా జీవితంమళ్లీ మొదటికి వచ్చింది! ఎక్క[illegible] వున్నావే గొంగళీ అంటే వేసిన చోటనే వున్నాను అ[illegible] సామెతలా ఆయింది ఇదివరకు, నాచేతిలో ఏ[illegible] విద్యలేదు అని నిరుత్సాహపడ్డాను యిప్పుడు వుం[illegible] కూడా అవకాశాలు రావటంలేదు

అసలే వంటరిదాన్ని! అందులో నేను డాన్[illegible] చేసేదాన్ని అనగానే, అందరూ నన్ను తేలిక దృష్టి[illegible] చూడసాగారు నేను చాలా నిరుత్సాహపడిపోయాను

ఇలా వుండగా ఒక రోజున జమునాబాయిగా[illegible] నన్ను రమ్మనమని మనిషిచేత కబురు చేసారు! నే[illegible] వెళ్లాను

నేను వెళ్లేసరికి, ఆవిడ ఆఫీసు రూమ్‌లో, న[illegible] వయస్కుడైన ఒక వ్యక్తితో మాట్లాడుతు వున్నారు

ఆవిడ నన్ను చూడగానే, 'రా! సరోజా నీ కోసమే చూస్తున్నాం!' అంటూ పిలిచి ఆ న[illegible] వయసు ఆయన్ని పరిచయం చేస్తూ, ''ఈయ దత్తుగారని, హోటల్ బ్లూస్టార్ మేనేజరు! నీ[illegible] పనుండి వచ్చారు'' అన్నారు

నాతో పనా! నేను ఆశ్చర్యంగా చూస్తూ నమస్కరించాను

[ఇంకా వుంది



''కృష్ణవేణి''లో వాణిశ్రీ, కృష్ణంరాజు.

## అక్కినేని అమెరికా ప్రయాణం

జగపతి ఆర్ట్ పిక్చర్స్ ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించబోయే ''బంగారు బొమ్మలు'' చిత్రం షూటింగు అమెరికాలో ఆరంభ మవుతుంది అని ఎన్నోసార్లు వ్రాశాను. ఈ చిత్రం జూలైలో (స్టేట్స్‌లో) ప్రారంభ మవుతుంది. విదేశాలలో షూటింగు జరుపుకునే మొదటి తెలుగు చిత్రం యిదే తుంది. అక్కినేని అమెరికాకు వెళ్ళారు, షూటింగు కోసం.

ఆంధ్రుల అందాల అగ్రనటుడు అక్కినేని, గ్లామర్ క్వీన్ మంజుల ప్రేమికులుగా నటిస్తున్న యీ రంగుల చిత్రానికి కథ, తెరకథ, దర్శకత్వాన్ని వి. బి. రాజేంద్రప్రసాద్ నిర్వహిస్తున్నారు. ప్రతి చిత్రంలో ఏదేని ప్రత్యేకతను చూపెట్టడానికి అల వాటు పడిన రాజేంద్రప్రసాద్ ''బంగారు బొమ్మలు'' చిత్రాన్ని అమెరికాలో చిత్రీకరించడానికి నిర్ణ యించడం ప్రత్యేకత కాదా? ఈ చిత్రానికి ఆత్రేయ, వెంకటరత్నం, మ దేవన్, సంజీవి లాంటి పుద్దం

## కాశ్మీరులో దొరబాబు

ఫణి మాధవీ కంబైన్స్ ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మిస్తున్న ''దొరబాబు'' చిత్రం షూటింగు (ఇన్‌డోర్) పూర్తయింది. అవుట్‌డోర్ షూటింగు ఏప్రిల్‌లో పూర్తవుతుంది. లోగడ నేపాల్‌కి వెళ్దా మని నిర్మాతలు అనుకొన్నారు. కొన్ని కారణాలవల్ల కాశ్మీరుకు మార్చుకొన్నారు.

జనం కోరే నాగేశ్వరరావు ''దొరబాబు''లో కనిపిస్తారు. గ్లామర్ కింగ్ అనే బిరుదాన్ని ప్రేక్షకు లిచ్చే విధంగా అక్కినేని ఈ చిత్రంలో అగుపిస్తారు. శృంగారం వుంది; వీరం వుంది; కరుణ వుంది; భయానకం వుంది; హాస్యం వుంది ఈ దొరబాబు పాత్రలో. శృంగారానికి మంజుల, కరుణకు చంద్ర కళ, భయానకానికి సత్యనారాయణ, హాస్యానికి రాజబాబు అక్కినేనికి సహాయకులు. ఈ చిత్ర కథను గొల్లపూడి వ్రాశారు. మాటలను ఎనమండు గురు రచించారు. ఈ చిత్రానికి రాజేంద్రప్రసాద్, సుబ్బారావు నిర్మాతలు.

అక్కినేని పుట్టిన రోజున అనగా సెప్టెంబరు యిరవైన ''దొరబాబు'' విడుదలవుతుంది.

## నలీమ్‌గా శోభన్ - అనార్కలిగా మంజుల

జగపతి పిక్చర్స్ రంగుల్లో నిర్మిస్తున్న ''మంచి మనుషులు'' చిత్రం షూటింగును చూడడానికి వెళ్ళాను. నేను వెళ్ళినప్పుడు శోభన్‌బాబు నలీమ్ వేషంలో, మంజుల అనార్కలి వేషంలో అగుపించారు. మొగల్ దర్బారు కూడా కనిపించింది. ఇది సాంఘికం గదా... యీ గెటప్ ఏమిటి అని దర్శకుడు రాజేంద్ర ప్రసాద్‌ను అడిగాను.

''మంచి మనుషులు'' నాయికా నాయకులు అనార్కలీ నలీమ్, లైలా మజ్ను కోవకు చెందిన ప్రేమికులు గావడంచేత ఆ అమరమూర్తులు వీళ్ల వూహల్లోకి వస్తారు. వాళ్ళు తాముగా భావిస్తారు. అందుకే యీ గెటప్, అని వివరించారు నిర్మాత రాజేంద్రప్రసాద్.

ఒక పాట చిత్రీకరణకు మాత్రం లక్ష ఖర్చు అయినట్టు, జగపతి అధినేత నిర్మించిన సెట్టు తెలియచేసింది. ''మంచి మనుషులు'' చిత్రం ఒక హిందీని ఆధారంగా గొని నిర్మించ బడుతున్నట్టు కొన్ని పత్రికలలో వార్త లొస్తున్నాయి. అది వాస్తవమే అయినా, తెలుగులో ఎన్నో మార్పులు, చేర్పులు చె ంవల్ల 'మంచి మనుషులు' సరికొత్త కథగా రూ దింది ఈ చిత్రానికి ఆత్రేయ



''తులాభారం''లో ఒక దృశ్యం.

రచనను, మహదేవన్ సంగీతాన్ని, వెంకటరత్నం ఛాయను, సంజీవి కూర్పును, కృష్ణారావు కళను చేపట్టారు. ముఖ్య పాత్రలను జగ్గయ్య, ఎస్వీ రంగా రావు, మాష్టర్ చింటూ పోషిస్తున్నారు.

### దాశరధి వ్రాసిన పాట !

సుభాషిణీ ఆర్ట్ పిక్చర్స్‌కి గాను కవి దాశరధి వ్రాసిన ఒక పాటను, యిటీవల జెమినీ కోటేశ్వరరావు శబ్దగ్రహణం చేశారు. పాట వింటుంటే మది చల్లగా, హాయిగా వుండేట్టు చలపతిరావు సంగీతం సుశీల గానం కుదిరింది. నా మటుకు నేను అయిదు సార్లు టేప్ మీద విన్నాను. అంత రాగరంజితమైన పాటను గూర్చి కొంతయినా రాయడం నా ధర్మం.

''గుడిలో ఒక దీపం
నా మదిలో ఒక రూపం
ఆ రూపం నీవే, నీవే''

## రామారావు ద్విపాత్రాభినయం

నటరత్న సాంఘికాలలో ద్విపాత్రాభినయం చేసి చాలా కాలం అయింది. ఇప్పుడు ఆయన ఒక చిత్రంలో డాక్టరుగా, మేజరుగా వైవిధ్యం వున్న రెండు పాత్రలను చేపట్టారు.

### రాముని మించిన రాముడు

అట్టి విభిన్న మనస్తత్వాలు గొన్న పాత్రలను పోషిస్తున్న చిత్రానికి ''రాముని మించిన రాముడు'' అని నామకరణం జరిగింది. కథ, తెరకథ, దర్శ కత్వాన్ని ఎం. ఎస్. గోపీనాథ్ నిర్వహిస్తున్నారు. ఈ చిత్రానికి డి. వి. నరసరాజు మాటలను రచిం చారు.

### పుట్టిన రోజు ప్రారంభం

ఈ చిత్రం షూటింగు రామారావు పుట్టిన రోజున అనగా మే 28 న ప్రారంభించడానికి నిర్మా తలు భక్తవత్సలం, గోపీనాథ్ నిశ్చయించారు. ఏప్రిల్‌లో పాటలన్నీ రికార్డ్ చేయించడానికి నిర్ణ యించారు. ఈ చిత్రానికి చలపతిరావు సంగీత సారధి. ఒకప్పుడు దేదీప్యమానంగా వెలిగిన ఎం. ఏ. రెహమాన్ యీ చిత్రానికి ఛాయాగ్రాహకుడు. కథానాయికగా ఆంధ్రుల అగ్రనటి అంటే వాణిశ్రీ నటిస్తుంది. మరొక ముఖ్య పాత్రను శ్రీవిద్య పోషి స్తుంది. ఈ చిత్రాన్ని రాజేశ్వరి ఫైన్ ఆర్ట్స్ నిర్మిస్తుంది.

### పీటూరికి మరొక చిత్రం !

''భారతి'' చిత్రాన్ని చక్కగా చిత్రీకరిస్తున్న నిజాన్ని తెలుసుకున్న మరొక నిర్మాత (గుడివాడ నివాసి) పీటూరిని తమ తీయబోయే చిత్రానికి దర్శకునిగా పెట్టుకొన్నారు.

### రామలక్ష్మి పిక్చర్స్

ఈ సంస్థ తలపెట్టిన చిత్రానికి అయిదు బాధ్యతలను పీటూరి స్వీకరించారు. కథ వ్రాయడం, మాటలు సమకూర్చడం, తెర కథ తయారు చెయ్యడం, పాటలు రచించడం, దర్శకత్వం నిర్వ హించడం పీటూరి చేపట్టడం జరిగింది.

### ''సత్యం – శివం – సుందరం''.

రామలక్ష్మి పిక్చర్స్ నిర్మించే చిత్రం పేరు యిది. ఇందులో ఎక్కువభాగం అవుట్‌డోర్‌లో చిత్రీకరించడానికి పీటూరి నిశ్చయించారు. కోన సీమలో ఈ చిత్రం షూటిం జరుగుతుంది.

' యకూడని వయస్సులో శృంగారం గూర్చి

డులు దర్శకునికి తోడుగా వుంటారు.

కథను గూర్చి...


''బంగారు బొమ్మలు'' కథను నేను విన్నప్పుడు, కలిగిన ఆనందం, అనుభూతి వర్ణనాతీతం. ఈ కథ ఎవర్‌గ్రీన్ హీరోకి తెచ్చిపెట్టే యశస్సును మాట లలో వర్ణించలేను. ''జగపతి సంస్థ నిర్మించిన చిత్రాలన్నీ ఒక ఎత్తు; ఇది ఒక ఎత్తు'' అంటారు అభిమాన ప్రేక్షకులు. మంజుల నట జీవితంలో కొత్త మలుపును యీ చిత్రం తెస్తుంది.

## బంగారు కలలు

ప్రస్తుతం ఆంధ్ర సచిత్ర వార పత్రికలో సీరి యల్‌గా వస్తున్న బంగారు కలలు ఎంత ఉత్సాహాన్నీ, ఉత్తేజాన్నీ కలిగిస్తున్నదో, అంతకు పందింతలు హుషారును, ఉత్సాహాన్ని కలిగించే విధంగా చిత్రాన్ని రూపొందించారు నిర్మాత దుక్కిపాటి మధుసూదన రావు. ప్రసిద్ధ నవలా రచయిత్రి వ్రాసిన నవలను ప్రముఖ నిర్మాత దుక్కిపాటి జనరంజకంగా నిర్మిం చారు. ఈ చిత్రం సర్వజన ఆకర్షణీయంగా రావ డానికి ముఖ్య కారకుడు ఆదుర్తి సుబ్బారావు అనే చెప్పాలి.

''బంగారు కలలు'' చిత్రంలో కథానాయకుడి పాత్ర ఎంత ఉదాత్తమైనదో పాఠకులకు తెలిసే వుంటుంది. (సీరియల్ చదువుతున్నవాళ్లకు) సంసా రాన్ని చక్కబెట్టే, తమ్ముడ్ని దోవలో పెట్టి, అభాగ్యురాలికి అండగా నిలబడిన రవిగా అక్కినేని అసాధారణంగా నటించారు. ఆయనతో వహీదా పాటీపడి నటించింది. ప్రధాన పాత్రలను రాజబాబు, కాంతారావు, సత్యనారాయణ, అల్లురామలింగయ్య, గిరిబాబు, సూర్యకాంతం, మమత మరియు లక్ష్మి పోషించారు.

ఒక చిత్ర విజయానికి సంగీతం 25 శాతం దోహదం చేస్తుంది అనే నిజాన్ని అందరూ అంగీక రిస్తారు. బంగారు కలలు చిత్రంలో రాజేశ్వరరావు నిర్వహించిన పాత్ర శ్లాఘనీయం. చిత్రంలో తొమ్మిది పాటలుంటే, ఒకదానికంటె మరొకటి బాగా వుండేట్టు ఆయన కృషి చేశారు.



''ఓ సీత కథ''లో చంద్రమోహన్, రోజారమణి

## లతలో ఎంత మార్పు?

మనోరంజనీ పిక్చర్స్ వారి ''భారతి'' చిత్రం పదిరీళ్ల వరకు చూశాను. అయినంతవరకు చిత్రం చక్కగా చిత్రీకరించబడింది. కథలో పటుత్వం వున్నది. మాటలలో లాలిత్యం వున్నది. కథనంలో సుకుమారత్వం వున్నది. దర్శకత్వంలో డాష్ ఉన్నది. వీటన్నిటినీ సమాన ప్రతిభతో నిర్వహించిన వ్యక్తి ఒక్కరే. ఆయన పేరు వీటూరి.

పాత్ర పోషణలో జమున, కృష్ణంరాజు, సత్యనారాయణ, పద్మనాభం పూర్తి న్యాయం చేశారు. నన్ను ఆశ్చర్యపరిచినదల్లా ఒక్క లత మాత్రమే. ఆమె నటనలో ఎంత మార్పు కని పించింది. ప్రతి షాటులో తన ప్రత్యేకతను ప్రదర్శిం చింది. ధరించే పాత్రకూడా చాలా క్లిష్టమైనది గావడంచేత, లత అతి జాగ్రత్తగా హ్యాండిల్‌చేసింది.

నమ్ముకున్నవాడికోసం అన్నీ త్యజించి, అతడి కోసం జీవితాన్ని కూడా త్యాగంచేసిన అభాగ్యురాలి పాత్రను లత పోషిస్తున్నది. ఇప్పటివరకు వచ్చిన రషస్‌లో లతకు ఫస్టుమార్కులు యిచ్చితీరాల్సిందే. తన్నొక ఆటబొమ్మగా భావించి, ఎప్పుడిష్టమయినా తనవద్దకు వచ్చి స్వర్గ సుఖాలను అనుభవించవచ్చు అని సత్యనారాయణ వెల్లడించినపుడు, అతడ్ని ఎది రించి, దబాయించి, వంచించిన అతడి నోరు మూయించి వెళ్లిన ఘట్టంలో లత అద్భుతంగా నటించింది. ఈ చిత్రానికి కోదండపాణి సంగీతం పట్ల తీసుకొన్న శ్రమ ప్రతి పాటలో కనిపించింది. ఇంత మంచి కథావస్తువును ఎన్నుకొన్న నిర్మాత కె. వి. రెడ్డి అభినందనీయుడు.

తెలుసుకోవడంలో వచ్చే కష్టాలు, తెలియవలసిన వయస్సులో శృంగారం గూర్చి తెలుసుకోకపోవడం వల్ల వాటిల్లే నష్టాలు ఈ చిత్రం యొక్క ముఖ్య అంశము'' అన్నారు కథకుడు వీటూరి.

''సత్యం—శివం—సుందరం'' చిత్రంలో పాత తారలతోపాటు యిద్దరు కొత్త అబ్బాయిలు, ఒక కొత్త అమ్మాయి ముఖ్య పాత్రలను పోషిస్తారు అని చెప్పారు, దర్శకుడు వీటూరి.

## రంగుల్లో తెలుపు—నలుపు

ఏమిటని పాఠకులు అడుగుతారని నాకు తెలుసు. తెలుపు — నలుపు అంటే యీ రెండు రంగులను గొన్న యిద్దరు అమ్మాయిల జీవిత కథ అని మీకు తెలియాలి. ''ఊర్వశి'' చిత్రంలో విభిన్న రూపాలు, వైవిధ్య స్వభావాలు గొన్న రెండు పాత్రలు వున్నాయి. ఈ రెండింటిని శారద ధరిస్తున్నది. ఒకే రక్తం పంచుకుని పుట్టిన యిద్దరమ్మాయిలు బంధువులచేత, సమాజంచేత, చివరకి కన్నవాళ్లచేత ఒకే రకంగా ప్రేమించబడక పోవడానికి కారణం ఏమిటి అన్నదే యీ ''ఊర్వశి'' కథ. ఈ కథను 'శారద' ను సృష్టించిన క్రాంతికుమార్ వ్రాశారు. ఈ చిత్రానికి సత్యానంద్ మాటలను, చక్రవర్తి సంగీతాన్ని, జి. కె. రాము ఛాయను, అంకిరెడ్డి కూర్పును, రామనూరి సహ దర్శకత్వాన్ని చేపట్టారు. ప్రధాన పాత్రలను సత్యనారాయణ, రాజబాబు,

''సైతాన్''లో బిందు



సుభాషిణీ ఆర్ట్స్ పిక్చర్స్ వారి కొత్త చిత్రం, మాదిరెడ్డి సులోచన విరచితమైన ''అంతం చూపిన అసూయ'' నవలాధారంగా నిర్మించ బడుతున్నది. ఈ చిత్రానికి భమిడిపాటి మాటలను వ్రాశారు. ఇందులో ముగ్గురు మహిళలు ప్రధాన పాత్రధారులు.

## ముగ్గురు మహిళలు

ఈ మూడింటిని జమున, లక్ష్మి, కాంచన పోషి స్తున్నారు. నాయక పాత్రను కృష్ణంరాజు, పుప నాయకుని వేషాన్ని చంద్రమోహన్, మరొక ముఖ్య భూమికను రాజబాబు చేపటారు. ఈ చిత్రంలో రంగారావు అనే కొత్త నటుడు భగ్న ప్రేమికుడి పాత్రను పోషిస్తున్నాడు. ఇంతవరకు హేమాంబరధరరావు నిర్మించిన చిత్రాలకి, దీనికి ఎంతో వ్యత్యాసం వున్నది. పెద్ద పెద్ద సెట్లు నిర్మించి, డబ్బుకు వెనకాడక చాలా రిచ్‌గా యీ చిత్రాన్ని రూపొందిస్తున్నారు.



"ధనవంతులు — గుణవంతులు"లో దేవిక, విజయనిర్మల, కృష్ణ.

గిరిబాబు, రావు గోపాలరావు, అల్లు రామలింగయ్య, రమాప్రభ, పోషిస్తున్నారు.

### బరువైన బాధ్యత !

"మేమూ మనుషులమే" చిత్రాన్ని ఆద్యంతం రక్తి కట్టించిన ప్రతిభావంతుడు కె. బాపయ్యకి 'ఊర్వశి'ని డైరెక్ట్ చేసే బాధ్యతను నిర్మాత పి. రాఘవరావు అప్పగించారు. తీసుకొన్న బాధ్యత చాలా బరువైనది. ఈ బరువైన బాధ్యతను సక్రమంగా నిర్వహించే శక్తి, మేధస్సు బాపయ్యకి వున్నది. "అయి విష్ హిమ్ గుడ్ స్పీడ్."

### రాధమ్మ పెళ్ళి

చేసిన నేరానికి శిక్ష ననుభవించేవాళ్ళు కొందరైతే, నేరం చెయ్యకుండానే, అన్యులు సృష్టించిన అభూతకల్పనల వల్ల అనుక్షణం మానసిక సంఘర్షణ ననుభవించేవారు ఇంకొందరు. నిర్దోషి అయిన ఒక తల్లి జీవితంలో నిప్పులు పోసుకోవడమేగాక, ఆవిడ కూతురు హృదయంలో తన తల్లి తప్పు చేసిందని గుర్తు చేస్తూ, ఆమె భవిష్యత్తుకి గీటురాళ్ళు గీస్తుంది ఈ పాడు లోకం. ఎదుటివారిమీద కరుణకు బదులు కార్పణ్యం విలయతాండవం చేస్తున్న ఈ రోజుల్లో నైతిక విలువ లెలా పెరుగుతాయి? అనే చక్కని కథాంశంతో నిర్మించబడుతున్న శ్రీ లక్ష్మి నరసింహా ప్రొడక్షన్స్‌వారి "రాధమ్మ పెళ్ళి" చిత్రం తుది మెరుగులు దిద్దుకొంటోంది.

కృష్ణ నాయకుడుగా నటించిన ఈ చిత్రంలో ఊర్వశి శారద త్రిపాత్రాభినయం చేసింది. సత్యనారాయణ, రాజబాబు, అల్లు రామలింగయ్య, రావు గోపాలరావు, కొమ్మినేని శేషగిరిరావు, గోకిన రామారావు, చిట్టిబాబు, రేలంగి, రమాప్రభ, పండరీబాయి, నిర్మల యితర ముఖ్య పాత్రలను పోషించారు.

"రాధమ్మ పెళ్ళి" కథను విన్నవాళ్ళు, కథా విశేషాన్ని ఎందరికో ప్రచారం చేస్తున్న ఫలితంగా యితర భాషా నిర్మాతలు ఈ కథ కోసం వుబలాట పడుతున్నారు. తమిళంలో ఒక పెద్ద నిర్మాత ఈ కథపై మోజు పడ్డారు. హిందీలో కూడా ఒకరిద్దరు అడుగుతున్నారు.

# సినిమా

దాసరి నారాయణరావు కథ, సంభాషణలు వ్రాసి దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి రమేష్‌నాయుడు సంగీత సారథి; నిర్మాతలు : మావుళ్లయ్య, రామతారకం.

### ఆడబిడ్డంటే అర్ధ మొగుడా !

కృష్ణంరాజు కల్పనను గాఢంగా ప్రేమిస్తాడు. ఆమె మనస్సంతా అతగాడి రూపంతో నిండి యున్నది. ఈ ప్రేమ పురాణం కృష్ణంరాజు చెల్లెలు భారతికి తెలుస్తుంది. ఇంట్లో ఒంటరిగా కూర్చుని, మనోనాథుడిని గూర్చి ఆలోచిస్తున్న కల్పనను, భారతి సమీపించింది. వెనకపక్కగా వచ్చి, కళ్ళు మూసింది. ఆమె ఉలికిపడింది. ఆడబిడ్డంటే అర్ధమొగుడు అని భారతి వింతగా ప్రవర్తించసాగింది. అలాగేం అంటూ పడకటింటికి రమ్మని పిలిచింది కల్పన. భారతి బిత్తరపోయింది. శృతిమించి రాగాన పడ్డావే అని కల్పనను వెక్కిరించింది.

"ఆడబిడ్డంటే అర్ధమొగుడు అని అన్నావుగా, మరి రావేం" అని భారతిని ఒక గమ్మత్తయిన పాటతో ఏడిపించింది.

"కలికీ ముత్యాల కొలికీ
పడకమ్మ ఉలికి ఉలికి
ఆడబిడ్డంటే అర్ధమొగుడని అన్నావే
మరి తీరా వస్తే చల్లగా జారుకున్నావే"

అంటూ భారతిని వుబ్బి తబ్బిబ్బు అయ్యేట్టు చేసింది కల్పన. ఈ వింత దృశ్యం రామవిజేతా ఫిలింస్ వారి "తులసి" చిత్రంలో కనిపిస్తుంది. ఆడవాళ్ళ ప్రణయం, విరహం ఎలా వుంటుందో "తులసి" వెల్లడిచేస్తుంది. ఈ చిత్రంలో జగ్గయ్య, గుమ్మడి, సావిత్రి, రావుగోపాలరావు, జి. వరలక్ష్మి, మాడా, లకనం ముఖ్య పాత్రలను పోషించారు. రాజబాబు రవ్వంత వేషాన్ని ధరించాడు. కె. ఏ. ప్రభాకర్ నిర్మించిన ఈ చిత్రానికి కె. బాబురావు దర్శకుడు. తులసి అందరితో కలిసిమెలిసి వుంటుంది అని ఆశించడంలో అత్యాశ లేదు అనుకొంటాను.

## ఓ సీత కథ

ఈ కథను కాశీనాథుని విశ్వనాథ్ సృష్టించారు. ఇదొక కరుణ రసభరితమైన కథ అన్న భావం మకుటం తెలుపుతూ వుందికదూ! ఈ కథకు విశ్వనాథ్ యిచ్చిన ట్రీట్‌మెంటు, పాత్రలకు ఆయన ఎన్నుకున్న ఆర్టిస్టులు, ఓ సీత కథను అపురూపంగా తయారు గావడానికి దోహదం చేశాయి. ఈ చిత్రం ఆద్యంతం దర్శకుడు విశ్వనాథ్ మాత్రమే కని-

"తులసి"లో భారతి, కల్పన



పిస్తారు. బడాబడా స్టార్స్ లేని యీ చిత్రం, విశ్వనాథ్ సారథ్యంలో విశిష్టంగా వచ్చింది అంటే దర్శకుడు ఎంత కృషి చేసియుండాలి. ఆంధ్ర ప్రజలకు అత్యంత ప్రీతిపాత్రు డయిన విశ్వనాథ్, వాళ్లకు మరింత ఆత్మీయు డయ్యేందుకు యీ చిత్రం పట్ల శ్రద్ధ, శ్రమ కనబరిచారు.

రోజాకి మంచిరోజు !

'ఓ సీత కథ' చిత్రం రోజారమణి నట జీవితంలో కొత్త శకాన్ని ఆరంభిస్తోంది. ఇంతవరకు రోజా చేసిన పాత్రలు ఎన్ని వున్నా, మనం మరచిపోలేనంతగా చేసినదంటూ ఏదీ కనిపించదు. కానీ యీ చిత్రంలో ఆ అమ్మాయిచేత అద్భుతంగా చేయించారు, విశ్వనాథ్. రోజాకి మంచిరోజు ఆసన్నమైంది గాబట్టే ఓ సీత కథ నాయిక అయింది. ఈ చిత్రంలో శుభ, రమా ప్రభ, చంద్రమోహన్, కాంతారావు, దేవదాసు, అల్లు రామలింగయ్య, క్రొత్త నటుడు శ్యామసుందర్ ముఖ్య పాత్రధారులు. 'ఓ సీత కథ' కి సముద్రాల రచనను, మహదేవన్ సంగీతాన్ని, యోగానంద్ ఛాయను నిర్వహించారు. ఇదొక సంచలన చిత్రం; సంసార పక్షంగా సాగిన శుభ్రమైన చిత్రం; అసభ్యత అగుపించని చిత్రం.

డేరింగ్ దాసరి !

గత వారం ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్‌కి వెళ్లడం జరిగింది. ఆ సమయంలో నిర్మాత రాఘవ, దర్శకుడు దాసరి, సంగీత సారథి రమేష్ 'చదువు—సంస్కారం' కథపై చర్చ జరుపుతున్నారు. "ఈ చిత్రంలో పాత నటీనటులు వుండరు. అంతా కొత్తమయం. ఇదొక ప్రయోజనాత్మక చిత్రం. జరుగుతున్న చరిత్రకు ప్రతిరూపం మా చదువు—సంస్కారం చిత్రం" అన్నారు డేరింగ్ దాసరి.

స్వర్గం – నరకం

"రాధమ్మ పెళ్లి" పూర్తయింది. లక్ష్మి నరశింహా ప్రొడక్షన్స్ తలపెట్టిన రెండవ చిత్రం యిది. ఇందులో కొంతమంది కొత్త నటీనటులు వుండే అవకాశాలు వున్నట్టు కథకుడు, దర్శకుడు నారాయణరావు చెప్పారు. పూర్తి రంగుల్లో తయారయ్యే ఈ చిత్రానికి మావుళ్లయ్య, రామతారకం నిర్మాతలు.

## గౌరి

బాగుపడేవాడ్ని చూస్తే, బాధపడేవాళ్లు అప్పుడేకాదు, ఇప్పుడూ వున్నారు. పెద్దరికం పేరుతో ముగ్గురు మూర్తులు ఒక వూరిని పరిపాలిస్తుంటారు. ప్రత్యర్థి వున్నాడని తెలిస్తే చాలు, అలాంటి రూపమే మరుసటి రోజుకు కన్పడకుండా చేయగల కర్కశ హృదయులు. వీరి అన్యాయాన్ని ఎదుర్కొనడానికి చంద్రం అనే అభ్యుదయ భావాలతో నిండిన దీటు గుండె గల యువకుడు రంగంలోకి ప్రవేశిస్తాడు. ఇతనికి అండగా ఆ వూర్లోనే పడవ నడుపుకుంటూ, పరువుగా బ్రతికే గౌరి అనే స్త్రీ నిలబడి, వారి ఆట కట్టిస్తారు. పై ధోరణిలో ఆసక్తిగా నడిచే కథ యొక్క తెర రూపమే శ్రీ వాణీ ఆర్ట్ కంబైన్స్ నిర్మించే "గౌరి" చిత్రం.

. చిత్రం ఎక్కువభాగం గోదావరి ప్రాంతంలో చిత్రీకరించబడింది. చంద్రంగా కృష్ణ, గౌరిగా జమున నటించిన ఈ చిత్రానికి సత్యం సంగీతాన్ని, వి. వి. రావ్‌చౌదరి కెమెరాను నిర్వహిస్తున్నారు. దర్శకత్వం పి. చంద్రశేఖరరెడ్డి నిర్వహించే ఈ చిత్రానికి కథ – నిర్మాత – యన్. వి. సుబ్బరాజు; మాటలు – త్రిపురనేని మహారధి. సత్యనారాయణ, అల్లురామలింగయ్య, రావుగోపాలరావు ముగ్గురు మూర్తులుగా, నటిస్తున్న ఈ చిత్రంలో రాజబాబు, శుభ, రాధాకుమారి, మిక్కిలినేని, ముక్కామల, కె. వి. చలం సహాయ భూమికలను పోషిస్తున్నారు. ఈ చిత్రంలో సత్యం సమకూర్చిన సంగీతంలో వెలువడిన పాటలు "పాలిడార్" రికార్డుల ద్వారా బహుళ ప్రజాదరణ పొందుతున్నాయి.

– శ్రీనివాస్

## నాట్యతార విజయశ్రీ ఆత్మహత్య !



మలయాళ వంశంలో పుట్టి, తమిళం నేర్చుకుని, తెలుగు చిత్రాలలో డ్యాన్సరుగా ప్రవేశించి, ప్రేక్షకుల వలపుల రాణిగా విరాజిల్లిన విజయశ్రీ యిటీవల నల్లుల మందు తాగి ఆత్మహత్య చేసుకొన్నట్టు తెలిసింది.

ప్రేమించిన డాక్టరుతో పెండ్లి చేసుకోవడానికి ఇంట్లోవాళ్లు యిష్టపడకపోవడంవల్ల, మనసు విరిగి ఈ దారుణానికి వొడికట్టింది అని కొందరు అనుమానపడుతున్నారు. మరికొందరు మలయాళ సినిమాలలో ఈమెను బహిష్కరించడం కారణమై యుంటుందని వూహిస్తున్నారు.

కారణం ఏదైనా, యిరవైనాలుగవఏట మృత్యువును కొనితెచ్చుకున్న విజయశ్రీ విషాదాంతం అందరి సానుభూతిని అందుకుంటుంది.

చనిపోయినప్పటికి, విజయశ్రీ 30 చిత్రాల వరకు ముఖ్యపాత్రలను, 150 నృత్యములను నిర్వహించి యుంది. ఈమె పేరు స్నేహలత అయితే, సినిమాకోసం విజయశ్రీగా పేరు మార్చుకుంది.

ఫణి మాధవీ కంబైన్స్‌వారి దొరబాబులో నాగేశ్వరరావుతో, రవి చిత్ర వారి చిత్రంలో రామారావుతో డ్యాన్స్ పాత్రలను అంగీకరించింది విజయశ్రీ.



జమున కృష్ణ 'గౌరి'

# ముగ్గురు గోపికలు

ద్వారా రామనాథశాస్త్రి




**పరిచయం**

నీలాల నింగిలో యమునా జలాలలో
శాద్వ లాంచల తుహినకణ గణాగ్రములలో
వేణునాదపు వేద వేదనా గీతిలో
ఎచట గాంచిన స్వామి కాంచకున్నను స్వామి
అతడు వెలుగుల ప్రోవు తెలివి మలుపుల పొదివి
నీల నీలపు తెరల మాటు పరచిన స్వామి
కనుల వెన్నెల కురిసి యెడద చీకటి విరిసి
చిరునవ్వు రువ్వులతో కవ్వించు నాస్వామి
అతనిదీ చిన్న కథ – మున్నెపుడో విన్న కథ
మునుల గుండెలు వెన్నముద్దలుగ తిన్న కథ

*　　*　　*

''ఇది నూతన మధుమాసం ఇది ప్రాణాల ఉషోగీతి
సర్వలోక సర్వజీవ శాశ్వత సంస్పందరీతి
బృందావన సీమాగత బృందారక బృందమువలె
గో గోపీ గోపబృందమల్లన విహరించుచుండె
కడవలు చంకన దాలిచి కదలివచ్చు దేవతలై
రససముద్ర తరంగాగ్ర డిండీరాకృతుల విరిసి
అల్లరుగో గోపికలు నా హృదయాంతర్దీపికలు
యమునా జల గ్రహణాగత వ్యగ్రభావ ప్రాపితలు
అరుగో అల్లరుగో నా ముద్దుల గోపికలు
ముమ్మొనలో ముద్దరాండ్రు ముగ్గురు గోపికలు కలరు
కమనీయాకృతుల మించి రమణీయాంతస్సు వారు
సత్త్వమెల్ల సారమైన తెల తెల్లని శ్వేత యొకతె
రజస్సెల్ల రాగిల్లిన యెఱ యెఱ్ఱని అరుణ యొకతె
తమశ్శక్తి తమకించిన నలనల్లని నీల యొకతె
ఈ శ్వేతా ఈ అరుణా ఈ నీలా నా రూపులు
అందరు నా చెలులే వీరందరు నెచ్చెలులే
బిబ్బోకపు టబ్బురాల ఉబ్బిన నును లేతవారు
కనుగోనల నునుగర్వపు టురవడి కవ్వింతలలో
అందెల శింజాన రవపుటురవడి తుళ్ళింతలలో
విరిసిన వేణీ నటనము లొరిసెడి పిరుదులతో
అబ్బబ్బా! ఏమి నడక! అమ్మమ్మో ఏమి కులుకు
ఈ యువతుల గుండెలలో ఆహాహా ఏమి పొంగు
ఈ ముగ్గురు నా మూర్తులు ఈ ముగ్గురు
　　　　　　　　　　　　నా కాపులు
ముగ్గురితో కలసి యున్న నా మవ్వము
　　　　　　　　　　　　లోకార్థమగును
ముగ్గురి నెడబాసిపోవు నవ్వడి వేదార్థగీతి
కవ్వించెద వీరినిచట నవ్వించెద వీరినిపుడు
వేదమేని వేణువేని నాదముగా నిండించెద–''
అని తలచిన నల్లనయ్య
మెల్లన చేజాచి యపుడు
పల్లవ కన్యలను పిలిచి
మెల్లన తాజెప్పెనిట్లు
''ఓ స్వేతా, ఓ అరుణా, ఓ నీలా యిటురండీ
అందరు నా చెలులే మీరందరు నెచ్చెలులే
చిన్ననాటనుండి మీరు చిద్విలాసరంగములై
ఆడిపాడి మసలినట్టి ఆర్ద్రభావ సంపన్నలు
క్రొత్తయాట నొక్కదాని కోరి పిలిచినాడ మిమ్ము
ఆటకు గానర్పింపరొ అలతి అలతి కానుకలు ?
ముక్తాహారపు వెలుగుల ముద్దయగును నీగుండియ


నేను అత్యధిక సౌలభ్యం గలవని పేరు పడ్డ బ్లేడ్‌లనూ, అంతరిక్షంలోంచి ఊడిపడిన బ్లేడ్‌లనూ వాడాను.
కత్తి పదునుగల బ్లేడ్‌లూ మరియు చిత్రమైన లోహములు వెదజల్లబడి రూపొందింప బడిన బ్లేడ్‌లూ వాడాను.
కాని ఎంత గొప్ప పేరువడిన బ్లేడ్ వాడినా చర్మం తెగటం, మండడం, గాట్లుపడడం మాత్రం తప్పలేదు.
చివరకు సిల్వర్ ప్రిన్స్ వాడాను అది కేవలం వాగ్దానాలు మాత్రమే చేయని బ్లేడ్—దాంతో నేను నున్నగా, శుభ్రంగా క్షౌరం చేసుకోగలిగాను.
సిల్వర్ ప్రిన్స్
చేసిన వాగ్దానాలను నిలబెట్టుకొనే బ్లేడ్...
నున్నని, శుభ్రమైన క్షౌరాలను సమకూర్చే బ్లేడ్
SILVER PRINCE
STAINLESS
సిల్వర్ ప్రిన్స్—క్షౌరం చేసుకొన్న ప్రతిసారి ఆనందానుభూతినిచ్చేందుకు
సిల్వర్ ప్రిన్స్ స్టెయిన్ లెస్ స్టీల్ బ్లేడ్‌తో శుభ్రమైన నున్నని క్షౌరాలు వీలవుతాయి. ప్రతి సిల్వర్ ప్రిన్స్ బ్లేడ్ పురోగమించిన భారత దేశ సాంకేతిక విజ్ఞానంతో, దిగుమతి చేయబడిన
SILVER PRINCE STAINLESS
SILVER PRINCE
స్టెయిన్ లెస్ స్టీల్‌తో తయారుచేయబడుతుంది. ఈ కారణాలవల్ల క్షౌరం చేసుకొనేటప్పుడు మీకు అపూర్వమైన ఆనందానుభూతి కలుగుతుంది. సిల్వర్ ప్రిన్స్ బ్లేడ్‌లో క్షౌరం గొప్పహాయినిస్తుంది.
Grant.5.TL

ముత్తెమొకటి నాకిమ్మో మోహిని ఓ నా శ్వేతా,
అరుణారుణ కాంతికిరణ రంగము నీ హృదయసీమ
ఓ అరుణా నాకొక్కటి విద్రుమ మీ యంగలేవా ?
నీలనీల కాంతులతో నిండిన గుండెలదానా!
ఓ నీలా! నీలమొకటి ఓం తత్సత్తన జాలవా ?
హారమెల్ల గోరను, అవలి యెదను కోరను
కుంటివైన గ్రుడ్డివైన చచ్చువైన పుచ్చువైన
ముక్తా విద్రుమ నీలము లసక్తులరై అర్పింపుడు''
అని పలికిన నల్లనయ్య
ఆ యువతుల మోములపై
వెడదకంటి చూపు నిలిపి
వ్యగ్రుండై కనెనప్పుడు
ముదురు వెన్నెల ముద్ద కట్టిన
కనుల కోసల గదిమె శ్వేత
దొండపండై యెఱ్ఱవారిన
పెదవి నొక్కిన దరుణ బాలిక
ఇసుక తిన్నెల వంటి పిరుదుల
నిట్టె త్రిప్పెను నీల బాలిక
విస విసల రుసరుసల కసరుచు
విపులముగ వివరించి రిట్టులు
''చాలు చాలు నీ యాటలు చాలునయ్య సయ్యాటలు
ఎవరెరుగరు నీ కథలను ఏడు లోకముల రొదలను ?
వెన్న పాలు మీగడలను తిన్ననాటి నీ పోడిమి
పొన్నమ్రాకు మీద పొంచి వలువలు గొన్నట్టి పొగరు
సతీపతుల కొంగు కలిపి సతమత మొనరించు తెలివి
ముద్దరాండ్ర చేరదీసి మొగపోడిమి నెరపు బలము''
అని రందరు నొక్కటిగా
చని రందరు నొక్కటిగా
అందున ఆముప్పురిమో
మందున కను నిలిపె సామి
బాల కృష్ణుని వెడద కన్నుల
లీలగా తొలి మబ్బు కదలెను
చిన్ని కన్నయ యెడద లోతుల
చింత పెల్లుగ నుబికి వచ్చెను
''ఆట పాటల కడిగినట్టివి అంత కఱకుగ
నీయమందురె ?




# ముగ్గురు గోపికలు


కోపదీప్తోద్దామమూర్తుల కసరి కొట్టుచు
కదలి పోదురె ?
కోపము తాపమ్ముకాగ క్రొత్త యాట లాడింతును
తాపము తమ కమ్ముకాగ తరుణులాట కట్టింతును
ముక్తా విద్రుమనీలల మోమోటమి వదలింతును
దాచుకొన్న సొమ్ములన్ని దోచుకొనక నిద్రింపను.''
అని కన్నయ వేణు వూదె
ఆరభి రాగమ్ము పలికె
బాలకృష్ణు సుషిరమ్మున
భైరవి తానమ్ము లొదిగె
ముద్దు కృష్ణు వేణువుపై
మోహన మూర్ఛనలు పోయె

*  *  *

తరుణారుణ కిరణకాంతి
గగనమ్మున కెగయు వేళ
ముగ్ధాకృతి ఉషః కన్య
స్నిగ్ధార్ద్రత కరగు వేళ
గోపికాళి నీళ్లకొరకు
యమునా నది కరుగ వేళ
నల్లనయ్య కాళిందీ
పులిన సీమ నొక్కనాడు
గోప బాల పరివృతుడై
కోలాహలముగ నుండెను
కుండ బరువు మోయలేక
కూలిపోయి లేమ నొకడు
లేత లేత చేతులతో
లేజెమటల తుడుచు నొకడు
పాదులలో నీరు పోసి
పాదు చేయు నొక బాలుడు
వీరందరు వందలుగా
సందడి చేయంగ నడుమ
చుక్కలలో చంద్రుని వలె
నిక్కి నీల్గి నిలిచె సామి
దోసిలిలో ముత్తెమ్ములు
దోర దోర పగడమ్ములు
నలనల్లని నీలమ్ముల
కలబోతల కాంతు లెగసె
''ఇంత చిన్న వ్రేళ్ల నడుమ ఇంద్ర ధనుస్సిరికినదా?
కన్నసామి కరకమలము కాంతులు పండించినదా ?
ఏమిటి ఈ క్రొత్తయాట? ఏమేమీ క్రొత్త కథలు?''
అని తలచిన గోపికాళి
చని నిలిచెను సామి యెదుట
సామి బుంగమూతి పెట్టి
సామి కనుల మూసినాడు
పల్లెత్తడు పలుకడతడు
కన్నెత్తడు కాంచడతడు
''ఏమయ్యా చిన్నికృష్ణ! ఏమయ్యా వెన్న దొంగ!
క్రొత్త యెత్తు వేసితివా ? మెత్తని వలపన్నితివా ?
ఈ యాటల అర్థమేమి? ఎక్కడి వీ ముత్తెమ్ములు
మాకు చెప్పి మమ్ముగూడ ఆటలోకి రానీయవా ?''
అని గోపిక లడిగిరపుడు
సామిని నిలదీసిరపుడు

కన్నుల వెన్నెల దూసిన
కాంతి చింది కన్నసామి
పెదవుల చిఱునవ్వు జాలు
పేరుకొన్న చిన్నసామి
ముద్దు మోము లేజెమటల
ముద్దులొలుకు కృష్ణస్వామి
సనసన్నని పలుకులతో
సమాధాన మొసగె నిట్లు :
''నందవ్రజ సీమలోన నాకేదియు కొదువకాదు
ముద్దుచేసి యశోదమ్మ ముత్తెమ్ముల వొసగె నాకు
నాణెమెరిగి నందరాజు నవరత్నమ్ముల నిచ్చెను
మీరీయక పోయినంత మునిగిపోదులే లోకము
మీరాటకు రానియంత మించిపోదులే మూర్తము
పాదు పాదున కొక్క ముత్తెము పాదుకొల్పెద
చూచు చుండుడు
పాదు పాదున కొక్క పగడము పాదుకొల్పెద
చూచుచుండుడు
పాదు పాదున కొక్క నీలము పాదుకొల్పెద
చూచు చుండుడు
చెట్లు గానవి మొలకలెత్తును ఇట్టె
చూచుచు నుండు డిప్పుడు
మొలకలు పులకించి విరులను మోసులెత్తును
కనుడు వీరలు
ముక్తావిద్రుమ నీలములొక్కట విరబూయు సుమ్మ
నా కన్నుల ధవళకాంతి పీతాంబర హేమకాంతి
రంగులన్ని రంగరించి రంగవల్లికల దీర్చెద
ఆ నడుమను నాదబిందు కేంద్రాధ్యాసిత మూర్తిగ
వేణునాద సంచాలన వెల్లివిరియ నే నిలచెద
పొండి పొండి పీనాసులు, పొండి పొండి సన్యాసులు
మీనేస్తము, మీతగులము లింతటితో నాకు చెల్లు''
అని కన్నయ అంతలోనె
బుంగమూతి పెట్టినాడు
కని కన్నెలు నవ్వుకొనుచు
కాల్వత్రోవ పట్టినారు
కొంత తడవు స్నానమాడి
గోపికలటు తిరిగివచ్చి
కనులముందు కాంచిరపుడు
కమనీయమ్మగు దృశ్యము
పాదు పాదున కొక్క చెట్టుగ
చెట్టుచెట్టున ముత్యాల గుత్తులు
చెట్టు చెట్టున పగడాల గుత్తులు
చెట్టు చెట్టున నీలాల గుత్తులు
నడుమ నైందవ వేదిపై నొక
నల్ల నల్లని కాంతిపుంజము
కాంతిమూర్తికి కనుల తెల్లని
కలువరేకుల నిగారింపులు
శాంతమూర్తికి బుజముపై
బంగారు వలువల కాంతి వెల్లువ
అతడు గాయత్రీ స్వరూపము
అతడు సవితకు నూత్న భాష్యము
గోపకన్యల కళ్లు తిరిగెను
ఒక్కమాటుగ నొడలు జల్లనె

[సశేషం]



సింథాల్ ఇచ్చే
సౌగ్ధనం...
*నిత్య నూతన
సౌరభం
*సంపూర్ణ లావణ్య
పోషణ
*సార్థక దుర్గంధ
నివార్య రక్షణ
Godrej
CINTHOL
DEODORANT AND COMPLEXION SOAP
CINTHOL
...నిలబెట్టుకో కలిగింది సింథాల్ ఒక్కటే.
Interpub/GSC/11/74




శ్రీ వేంకటేశ్వర పద్మావతీ కల్యాణ మహోత్సవ సప్తాహానికి ఏర్పాట్లు జోరుగా సాగుతున్నవి

వారం రోజుల కార్యక్రమం. దేవాలయ ధర్మకర్తలూ, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగార్ల పేర్లతో నాలుగైదు రకాల ఆహ్వాన పత్రికలు అచ్చొత్తింప బడ్డాయి నగరంలోని అతి ముఖ్యులకూ, శ్రీమంతులకూ ఖరీదైన ఆర్టు పేపరు మీద బంగారుతో మిల మిలా మెరిసే అక్షరాలు అతికాయి హోటళ్ళలో, బస్ స్టాండ్‌లలో, సినిమా హాల్స్‌లో సామాన్య జనానికి పంచి పెట్టేందుకు సాదా తెల్ల కాగితం మీద నల్లసిరాతో కరపత్రాలు వెలిశాయి.

రోజుకొక సేవ, వేళకొక అలంకారం, దినానికొక ముఖ్య అతిథి, ఒక్కోరాత్రికి ఒక్కొక్క సందడి ఇంకా ఇంకా ఎన్నో వినోద కార్యక్రమాలతో నిండిపొయ్యాయి ఆహ్వాన పత్రికలు జిల్లా కలెక్టరు, జడ్జి, మునిసిపల్ ఛైర్మన్, ఇన్‌కంటాక్సు ఆఫీసరూ, స్థానిక యం ఎల్. ఎ. లాంటి ఉద్యోగ పుర ప్రముఖులందరినీ కార్యక్రమాలలో ఎక్కడో ఒకచోట సర్దుబాటు చేసేశారు భాగవతులలో భాగవతారిణుల సంఖ్య కొట్టొచ్చినట్టు కన్పిస్తూ ఉంది కీలుగుర్రాలు, కునుకు వీధి వారి కోయడ్యాన్సు, బోగం మేళాలు కుప్పించే శారు చివరి పేజీలో ఎలక్ట్రికల్ అరేంజి మెంట్లు చేసినవారి పేర్లూ మైకు ఏర్పాట్లు చేసిన వారి పేర్లూ కంపెనీ అడ్రసులతో సహా ముద్రించారు

చైతన్య కరపత్రం చివరిదాకా చదివాడు. మహా వైభవంతో జరుగుతున్న స్వామి కల్యాణం తనివితీరా చూడాలి. ప్రారంభోత్సవం రెండు రోజులే ఉంది.

దేవాలయం చూసిరావడానికి వెళ్లాడు. భారీఎత్తున పందిళ్లు, షామియానాలు దేవాలయ ప్రాంగణం నిండిపోయాయి. దేవాలయమంతా వెల్లవేయించారు. రంగు రంగుల కాగితపు తోరణాలతో విద్యుద్దీపాలతో అలంకరించారు. సప్తాహానికిగా ప్రత్యేకంగా ములుం జమీందారు పెద్ద అక్షరాలతో పేరు వేయించుకొని నీళ్లకుళాయి ఏర్పాటు చేయించాడు రోజువారీ కార్యక్రమాలతో, కైంకర్యాలతో ఉభయదారుల పేర్లతో బోర్డు వ్రేలాడదీశారు. ప్రక్కనే ప్రతి సేవకూ,

పూజకూ సంబంధించిన రేట్లతో ఇంకొక బోర్డు కట్టారు. వలంటీర్లంతా సమావేశమై తమ తమ స్థానాలను గురించి చర్చించుకుంటున్నారు.

అప్పుడే ప్రారంభమైంది స్వామిఆలయంలో కోలాహలం.

పోర్టు ట్రస్టువాళ్లు ప్రత్యేకంగా ధర్మకర్తలుగా ఉంటూ చక్కని కొండపైన కలియుగ పురుషునికి కట్టించిన దేవాలయం అది. చూడ ముచ్చటగా పాలరాతితో కట్టారు. పసిడి మిసిమి కాంతులు వెదజల్లే ధ్వజ స్తంభం. ప్రక్కనే చిన్న సెలయేరూ, వెనకనే ఒక కోనేరూ భజన మండపంలో నిల్చొని ప్రకృతికేసి చూస్తుంటే ఎంతో వింత అనుభూతులు బంగాళాఖాతం నింగి నీటిపై ప్రాలినట్లు ప్రతిబింబింప జేస్తూంది. హార్బరూ, నౌకానిర్మాణకేంద్రం, చేపముక్కు ఆకారంలో లైట్‌హౌస్, సహజ సౌందర్యంతో ఉన్న వ్యాలీ గార్డెన్ ఆ దేవాలయంచుట్టూ అమిరిన పరిసరాలు. ప్రశాంతమైన సముద్ర జలంలో చేపలవాళ్ల పడవలు వింతశోభ చేకూరుస్తున్నాయి

ఆ స్వామికొండకు దక్షిణంగా ఇంకొక చిన్న కొండపై రోమన్ కాథలిక్కులు కట్టించుకొన్న మేరీ మాత చర్చి, ఉత్తరంగా ఉన్న ఇంకొక కొండమీద మసీదు, యేమహానుభావుని మేధలో మెరిసి మూడు కొండల మీద మూడు మతాల దేవతా మూర్తులు వెలిసినవో గాని చూపరి ఆలోచనలకూ, మతాంతరాలలోని నిమ్నోన్నతాలకూ సమాధికట్టి, ధ్వజాలను లేవదీసినట్లనిపిస్తుంది. హిందూ, మహమ్మదీయ, క్రైస్తవ మతాలను సమన్వయపరచి ఇంతటి ఆధ్యాత్మిక త్రికోణాన్ని సృష్టించి మనో వీధిలో జ్ఞానముద్రను నెలకొల్పే ఈ గొప్ప మానవ ప్రయత్నం శ్లాఘనీయం.

చైతన్య ప్రకృతికేసి చూస్తున్నంతసేపూ అనేక భావతరంగాలలో మునిగి తేలాడు. గాలి కోసం, మనస్సుకు హాయికోసం కొండదిగి బీచిలో వచ్చి కూర్చున్నాడు.

"బీచి" జనసమర్దంగా ఉంది. ముంత క్రింది పప్పూ, కారం పప్పూ, మిరపకాయల బజ్జీలు, పకోడీలు చకచకా ఖర్చవుతున్నాయి. చైతన్య ఇసుకలో మంద్రగబ్బిలకలుగులకు మట్టిపుట్టలు కడుతూ కూర్చున్నాడు.

"తాజా మరమరాలు సార్... తాజా మరమరాలు" చింపిరి గుడ్డల్లో కేశసంస్కారం లేని పన్నెండేండ్ల కుర్రవాడు జీవనోపాదికి గూడు కట్టిన బుట్టతోవచ్చి చైతన్యముందు చతికిల బడ్డాడు. మూడుసార్లు తుమ్మాడు. నాలుగు సార్లు దగ్గినాడు, ముక్కునుండి ధారాపాతంగా కారిపోతూ ఉంది చింకి చొక్కాతో మాటి మాటికీ ముఖం, ముక్కూ తుడుచుకుంటున్నాడు.

"మరమరాలు కొనండి సార్! తాజా మరమరాలు" ఇంకా మాట నోట్లో ఉండగానే డబ్బీతోకొలిచి చేతిలోపెట్టుకొన్నాడు దీనంగా ఉందా ముఖం. చాలా అనారోగ్యంగా అశుభ్రంగా ఉన్నవాడిదగ్గర సంపన్నులెవరూ కొనడంలేదు. అల్లంత దూరాన ప్లాస్టిక్ సంచుల్లో మిక్చర్లు విపరీతంగా ఖర్చవుతున్నాయి. చైతన్య పది పైసలిచ్చి మరమరాలు చేతిగుడ్డలో వేయించుకున్నాడు

పిల్లవాడి ముఖంలో సంతోషం, పైసలు ఉత్సాహంగా జేబుచేరాయి రెట్టింపు ఉత్సాహంతో పరుగెత్తాడా మిడత ప్రక్క మండలికి.

ఇసుకలో బొమ్మలువ్రాస్తున్నాడు చైతన్య. పెద్ద అల వచ్చింది మరమరాలతో బాటు ఇసుక మీదున్న చేతిగుడ్డ కూడా కొట్టుకపోయింది చిరునవ్వు చైతన్య పెదవులపైదే నిలిచిపోయింది. పిల్లవాడు అప్పటికే నాలుగు మండలులు మారాడు

మూడవరోజు కార్యక్రమాలు ముమ్మరంగా సాగిపోతున్నాయి. వేంకటేశ్వరాలయంలో "చెంగావిరంగు చీర" "పుట్టినప్పుడూ బట్ట కట్టలేదు" రికార్డులు విశేషంగా జనాన్ని ఆకర్షిస్తున్నాయి. కోలాహలంగా మూగిపోయారుజనం. ఆలయంచుట్టూ బుడిగెలూ. గాలిబుడగలూ, తినుబండారాలు, అరమందారాలు విపరీతంగా ఖర్చవుతున్నాయి. కుటుంబ నియంత్రణ ప్రోగ్రాం చుట్టూ మొగాళ్లు మూగారు.

ఈ గందరగోళం తప్పించుకొని ప్రాంగణం దాటి ఆలయంలో ప్రవేశించాడు చైతన్య.

సభ జరుగుతూంది. అధ్యక్షులు జి ప. ఛైర్మెన్ ప్రారంభోపన్యాసములో చెప్పాడు. ఆలయం కోసం తాను పడ్డ అష్టకష్టాలు. విలేఖరులుఈ విషయాలన్నీ వ్రాసేస్తున్నారు పత్రికల కోసం.

ఉన్నట్టుండి జనంలో సందడి ప్రారంభమైంది. వెనుక వరుసలో ఉన్నవారంతా లేచి నిల్చున్నారు. మధ్యలోనుండి దూసుక వచ్చాడు కలెక్టరు. అధ్యక్షులు ఉపన్యాసం ఆపి ఎదురు వెళ్లి కలెక్టరుగార్ని వేదికమీదికి తీసుక వచ్చారు.

కలెక్టరు చాలా హుందాగా ఆసనాన్ని అలంకరించారు పదిమందీ పది మాటలు మాట్లాడారు. అందరూ ఈ వేడుకలకు తామే మూలపురుషుల మన్నారు.

చైతన్యకు ఒళ్లు మహా కంపర మెత్తింది. లేచి గర్భగుడి వెనుక భాగం వైపు వెళ్లాడు. అక్కడే కూర్చుని పూజారి బీడీపొగ పీలుస్తున్నాడు దేవాలయపు తాబేలు తన సహజ గమనంతో అడుగులో అడుగు వేసుకుంటూ తిరుగాడుతుంది.

ఇంతలో మైకులో అనౌన్స్‌మెంట్ "తాయారమ్మ భాగవతారిణి తారాశశాంకం హరికథ మొదలు పెట్టబోతూంది. ఆమెది అద్భుతమైన కంఠం. ఆమె అంగవిన్యాసాలు చూడతగ్గవి."

రెండుసార్లు దగ్గి, గొంతు సవరించుకొని, మిరియాలు బెల్లం నమిలి మొదలుబెట్టింది. తార వయ్యారపు తీరును తౌహారలో దంచేస్తూంది తాయారమ్మ మధ్య మధ్య సినిమా పాటలు, చెమ్కీ డాన్సులు ప్రదర్శిస్తూంది మగపురుషులంతా డక్కను ఫక్కీలో వహ్వాలు చెబుతూ తూలిపోతున్నారు.

చైతన్యకు తలబరు వెక్కింది. పరుగెత్తు

## మావిడిపండ్ల రసం

కావలసినవి : మావిడిపండ్లరసం : ఒక గ్లాసు, పాలు రెండు గ్లాసులు, ఏలకులు : నాలుగు, తినేసోడ : చిటికెడు, పంచదార : 10 స్పూన్లు

తయారుచేసే పద్ధతి : ఏలకలు పెట్టు తీసి పొడి చేసుకుని పెట్టుకోవాలి. తియ్యనివీ, పుల్లనివీకాని మావిడి పండ్లను తెచ్చుకొని చెక్కుతీసి ముక్కలుగా తరగాలి ఆ ముక్కలకు సరిపడా నీళ్ళుపోసి మెత్తగా గుజ్జులా అయేట్లు ఉడికించాలి ఉడికిన తర్వాత పిసికి వడపోసి ఆ రసంలో చిటికెడు సోడా వేయాలి.

పాలను రెండు మూడు పొంగులొచ్చేలా కాచి ఆ పాలలో ఈ రసం పోయాలి. ఆ తర్వాత ఏలకుల పొడి చల్లి పంచదార వేసి కలపాలి!

రిఫ్రిజిరేటర్‌లో పెట్టిగాని ఇసుకలోగాని చల్లగా అయిన తర్వాత తీసుకుంటే బాగుంటుంది.

—లక్ష్మీనారాయణమూర్తి, శ్రీరామ

కెళ్ళి ము... ...శాడు మళిగి పోయిన గుడ్డిదీపం మసకలో, రాతిపోతలో, నూనె పూతలో ఉంది స్వామి విగ్రహం. నిర్జీవంగా ఉంది ప్రతిమ. కళావిహీనంగా వుంది భంగిమ. చైతన్య రహితంగా ఉంది ప్రౌఢిమ.

తను చాలాకాలం నుండీ చూస్తున్నాడీ దేవుణ్ణి. ఎప్పుడూ చెప్పలేని తేజస్సూ, మరువలేని అనుభూతి గోచరించేది పూర్వమా శిలల్లోనే, మరి ఇప్పుడిలా లనిపించడానికి కారణం ? బహుశః ఈ రణగొణ ధ్వనులకు, ఈ కృత్రిమ వాతావరణానికీ, ఈ లౌకిక, భక్తప్రభువుల ప్రవర్తనకూ, కీర్తికాముల చేష్టలకూ ఈ రాతిలోనుండి దేవుడు ప్రశాంతమైన ఎక్కడికో పరుగెత్తి పారిపోయాడేమో ! ఈ సప్తాహం ముగిస్తేగాని తిరిగి రాడు కాబోలు ఇక అక్కడ ఉండబట్టలేక హృదయభారంతో కొండ దిగాడు చైతన్య బీచిలో చేరవేయడానికి శరీరాన్ని రోడ్డుమీద నెట్టుకొస్తున్నాడు

హార్బరు గేటు మలుపు తిరిగాడు గాలిని చీల్చుకుంటూ వచ్చిన అంబేసిడార్ కారుకు సడెన్ బ్రేకలు పడ్డాయి. ముందు చక్రం ముందు ఒక కుర్రవాడి తల పడింది

కారులో నుండి దిగివచ్చాడు డ్రైవింగ్ చేస్తున్న యువకుడు. కుర్రవాడు రక్తపు మడుగులో ఉన్నాడు ' ఉష్ ! చాల ప్రమాదం జరిగిపోయింది '' కాలు కాలిన పిల్లిలా తిరుగుతున్నాడా యువకుడు.

చైతన్యతో ''సార్ ! నేను వెంటనే దేవుడి దర్శనం చేసుకరావాలి .. ... ఇప్పుడే యూనివర్శిటీలో కనుక్కొని వచ్చాను ఫస్టుక్లాసులో పాసయ్యాను మీరు నాకొక సహాయం చేసిపెట్టగలరా ... ...

# దేవుని దరహాసం


ఈ పిల్లవాణ్ణి హాస్పిటల్‌లో చేర్పించండి ఇదిగో ఈ వంద వుంచండి మీ మేలు ఈ జన్మలో మరువలేను... నిదానంగా వచ్చి డాక్టరుతో మాట్లాడుతాను'' అన్నాడు. చైతన్య చేతిలో పెద్దనోటుపెట్టి మునుపటి వేగంతోనే కారుతీసి దూసుకపొయ్యాడా యువకుడు. ఎలాగైతేనేం, ఈ కబాడీలో డెడ్‌లైన్ దాటి తిరిగిపొయ్యాడా యువకుడు

చైతన్య తిన్నగా కుర్రవాణ్ణి లేవనెత్తాడు ఆశ్చర్యం ! మొన్నమొన్ననే తనకు ఓ..లో మరమరాలు అమ్మిన చింపిరిబట్టల కుర్రవాడు బుట్ట పది అడుగుల దూరంలో పడివుంది మరమరాలు చిందర వందరగా పడివున్నా కమ్మని వాసన వస్తూంది వాటినుండి ఆ వాసనలు గుప్పుమని తలకెక్కి నరనరాలలో ప్రవహించి చైతన్యను కృతయా విహ్వల్ని చేశాయి

అప్పుడే నలుగురైదుగురు చేరారుచుట్టూ పిల్లవాడి అడ్రసు దొరికింది. వాడి ఇంటికి కబురుచేసి జవిరిపట్టి, భుజాన వేసుకొని, రెండుమిదకు మార్చి ట్రాఫిక్‌రద్దీ తప్పించుకొని హాస్పిటల్ చేర్చాడు పిల్లవాణ్ణి

డాక్టర్లు శాయశక్తులా పోరాడుతున్నారు కురవాడి ప్రాణాలకోసం ఉన్న బ్రతుకు తెరువు దొంగిలించుకపోతున్నాడంటూ ఆక్రోశిస్తున్నాడు పిల్లవాని తండ్రి కుర్రవాడు స్పృహతప్పి పడివున్నాడు. బ్రతకడం కష్టమన్నారు డాక్టర్లు. పిల్లవాణ్ణి కారు యువకుడిచ్చిన నోటుతోసహా వాడి తండ్రికి అప్పజెప్పి ఇంటిముఖం పట్టాడు చైతన్య

రోడ్డుమీద నడుస్తున్నాడు చైతన్య. బుర్రలో ఆలోచనలు స్వైరి చేస్తున్నాయి.




ప్రాణంకోసం కొట్టుమిట్టాడుతున్న జీవుణ్ణి వదిలేసి దేవుడికోసం పరుగెత్తుకెళ్ళిన అంబాసిడర్ యువకుని బలహీనపు సెంటిమెంటు తలచుకుంటుంటే చైతన్యలోని బ్రహద్ధమని వేడి రక్తాన్ని గుండెకు తోడివేస్తూంది

అంతకు క్రితమే చైతన్య ఆలయంలోని మూలవిరాట్టునూ, ఉత్సవ విగ్రహాలనూ చూసి వచ్చాడు ఆ శిలలలో నుండి దేవుడు ఎక్కడికో పారిపోయాడనే నిర్ణయానికి వచ్చాడు. ఆ నిర్జీవ శిలలను దర్శించి కృతజ్ఞతాభివందనాలు సమర్పించి కొబ్బరికాయ ఋణం తీర్చుకొని రావడానికి పరుగెత్తాడా పరీక్ష ప్యాసైన యువకుడు.

ఆలోచనలకు అంబాసిడర్ కారు వచ్చి బ్రేకు వేసింది యువకుడు కారు దిగాడు. దేవుని ప్రసాదం చైతన్య చేతిలో పెట్టాడు ఉత్సవ సంబరంలో దేదీప్యమానంగా వెలిగిపోతున్నాడన్నాడు కోటి సూర్య ప్రభాభాసితుడుగా కొలువుతీరి ఉన్నాడన్నాడు. ఏదో చెప్పలేని అనుభూతిని స్వామి సన్నిధానంలో పొందానన్నాడు. కుర్రవాణ్ణి గురించి వాకబు చేశాడు చైతన్యకు అభివందన లర్పించి హాస్పిటల్‌వైపు త్రిప్పాడు స్టీరింగు.

చైతన్య ఆత్మావలోకనం చేసుకున్నాడు దేవాలయంలోని దేవుని విగ్రహాలలోని దైవత్వంతో తన మనోభావాలు రాజీకి రావడంలేదు తనలోని అనన్య భక్తి వాటితో సాయుజ్యం పొందడంలేదు ఆ యువకుడు చూసిన దేదీప్యమానం విద్యుద్దీపాల వెలుగు. అతడు పొందిన అనుభూతి, కేవలం అతని భ్రమ. విశ్వాసం ... . ప్రాణమయకోసం లోని ఉచ్ఛ్వాస నిశ్వాసాల ప్రకోపాల పొంగు పరీక్ష ప్యాస్ కావడాన్ని దైవబలంతో ముడిపెట్టిన భక్తి... మానసికోద్వేగం.

* * *

సప్తాహం సమాప్తమైంది. విద్యుద్దీపాల తోరణాలు దిగిపోయ్యాయి. సినిమా పాటల రికార్డుల దూరానగాని శ్రవణంలో లేవు. ఊరు సద్దుమణగినవేళ, దేవుడు తనచుట్టూ విశ్రాంతికై సృష్టించుకొన్నాడనుకొన్న నీహార తిమిరంలో విగ్రహాలను చూసిరావాలని వెళ్ళాడొకరాత్రి చైతన్య.

ఆలయ ప్రాంగణం నిర్మానుష్యంగా ఉంది. గర్భగుడి వెనుకవైపు రెండు దీపాలు వెలుగు


తున్నయి. ఆ వెలుగు వైపునుండి నవ్వుల శబ్దాలు ... పక్షిమైథునం వంటి కిచకిచలు.

అంతటి చీకటిలోనూ దీపాలు గుడ్డివైనా మసకగా రెండు మానవాకారాలు గోచరించాయి చైతన్యకు . . చాటున మణగి చూశాడు. పూజారి ఎవరో స్త్రీ శరీరంతో సరసాలాడు తున్నాడు చైతన్య అలకిడికి పూజారి ఉలిక్కి పడి సర్దుకున్నాడు. స్త్రీ ఆకారం మెట్లు దిగి తప్పుకుంది. గర్భగుడి ముఖద్వారంవైపు వచ్చాడు చైతన్య. మేక అరటి తొక్కలు నములుతూ ద్వారానికి అడ్డంగా పడుకొ ఉంది.

గవాక్షపు కంతలలోనుండి మూల విరాట్టును చూశాడు. చీకటి బలిసిన ఆ వాతావరణంలో కాటుక పులిమిన ఆకృతి



# పాలన పోషణ సరిగా చెయ్యండి
# పిల్లలకు బోర్న్‌విటా ఇవ్వండి!



## చదువులలో సర్వశ్రేష్ఠత ...
## ఆటలలో అగ్రగణ్యత

చదువుల్లో ఆటల్లో హరింపు అయే శక్తిని
పిల్లలకు తిరిగి సమకూర్చక పోతే వారి మానసిక
శారీరక వికాసానికి ఆటంకం కలుగుతుంది.
ప్రతి దినం వారు బోర్న్‌విటా త్రాగటం వలన
పిల్లల శక్తి పెరుగుతూ ఉంటుంది.
పుష్టికరమైన కోకో, పాలు, మాల్ట్ మరియు
పంచదారలతో తయారైన
బోర్న్‌విటా రుచికరమైనది.




శక్తి, ఉత్సాహం మరియు రుచికోసం **క్యాడ్‌బరిస్ బోర్న్‌విటా!**

OBM 0449 TEL

# దుస్తులపై మరకలు తొలగించటం ఎలా ?

* సిరా మరకలు :

1. సిరామరక పడినచోట వెంటనే నీటితో కడిగి మరకపై నిమ్మకాయరసం వేసిరుద్ది వెంటనే ఉప్పుతో రుద్దిన మరక మాయ మవుతుంది

2. సిరామరక పడినచోట నీటితోకడిగి పాలతో మరకపై బాగా రుద్ది తర్వాత సబ్బుతో ఉతికినా కూడ మరకపోతుంది.

3 సిరామరకపై పొటాషియం పెర్మాంగనేటుతో రుద్ది, తర్వాత ఆగ్జాలిక్ అమ్లములో ముంచి గ్లాస్ రాడ్ తో రుద్దిన మరక మాయమవుతుంది.

* పసుపు మరకలు :

1 పసుపు మరకలు సబ్బురుద్ది, స్పిరిట్ తో బాగా పులిమి ఎండల్లో ఆరవేసిన మరక పూర్తిగా పోతుంది.

* కాఫీ. టీ మరకలు :

1 టీ, కాఫీ మరకలు పడిన వెంటనే నీటిళ్లో బాగా పులిమి మరకపై బట్టలసోడాను లేక బోరాక్సు పొడరునువేసి బాగా రుద్ది వేడినీటిలో సబ్బుతో ఉతికిన మరకపూర్తిగా మాయమవుతుంది

2. ఒక టేబుల్ స్పూన్ బ్లీచ్ వేసిన నీటిలో సుమారు 15 నిముషాలు నాన వేసి నెమ్మదిగా ఉతికినా మరకలు పోతాయి

* నూనె మరకలు :

నూనెమరకలను సబ్బుతో రుద్ది వేడి నీటితో ఉతికిన తరువాత అప్పటికీ మరక పోకున్నట్లయిన కొద్దిగా పెట్రోలువేసి రుద్ది నీటిలో ఉతికిన నూనె మరక తొలగిపోవును.

* కాటుక మరక :

1 తొలుత కొబ్బరినూనెలో నానబెట్టి తర్వాత సబ్బుతో ఉతికిన కాటుక మరక పోతుంది.

– జి లక్ష్మీకాంతం.

దానివి. ఇక్కడ నువ్వే లేకపోతే, నాబోటి వృద్ధ బాటసారికి ఈ వేళప్పుడు ఎవరు ఆదుకునేవారు చెప్పు ? ఈ ఎర్రని వేసవి ఎండలో నల్లిలాగా మాడి చచ్చేవాణ్ణి ! నువ్వు దయ తల్చావు గనకనే బ్రతికిపోయాను నీ నూతిలోని నీళ్లను త్రాగాను గనకనే యీ భూమ్మీద మళ్లీ యిన్ని నూకలు మిగిలాయి చంటివాణ్ణి కాపాడినట్లు కాపాడావు తల్లీ ! తల్లి ఋణం ఎలా తీర్చుకోలేమో; అలాగే నీ ఋణం కూడా తీర్చుకోలేం తల్లీ ! '' – అని నన్ను సాక్షాత్తూ తల్లిగా భావించి, కృతజ్ఞత చెప్పుకుని హాయిగా వెళ్లిపోయాడు

ఆ వృద్ధబాపడి కృతజ్ఞతా పూర్వకమైన వాక్సుధా ధారలకు నా శరీరం యావత్తూ పూరాకులు తొడిగినట్లు పులకరించి, పరిపూర్ణతమైంది. ఎన్ని జన్మల సుకృతమో గానీ, ఇన్నాళ్లకు ఓ బ్రాహ్మణుని కృతజ్ఞతకు పాత్రురాలినైనానని ఆ రోజంతా ఆనంద పడ్డాను. ఇప్పటికీ ఆ ఆనందాన్ని మరవలేను !

నేను ఇలా పెరుగుతున్న చెట్టులాంటి మనిషినవుతున్నా; ఎన్నో విషయాలు నాకు అనుభవాలైనాయి. నా యింటి చుట్టూ ఉన్న పొలాలలో పనిచేసే ఆడా–మగా కూలీలు మధ్యాహ్నం అన్నాలు తినడాలు నా యింటి ప్రాంగణంలోనే జరిగేవి. తమతమ క్షేత్రాలను అజ్మాయిషీ చేసుకోవాలని వచ్చే కామందులు, నా ఆవరణలోనే కూర్చొని, చుట్టలు కాల్చుకుంటూ, కాలక్షేపం చేసేవారు. ఆ ఊరికి వచ్చే దోసకాయలబళ్లూ, చిలకడ దుంపల బళ్లూ; కంద, పెండలం, ఉల్లిపాయలబళ్లూ నా ఆవరణలోనే దించుకుని, మా నూతి నీళ్లే త్రాగుతూ–తమతమ వ్యాపారాల్ని చేసుకుని వెళ్లేవారు.

పగలంతా – నా ఆవరణలో ఓ వైపుగా– దిక్కూ మొక్కూలేని బిచ్చగాళ్లూ, గాజుల బత్తుళ్లూ; గారడీవాళ్లూ; ఈతాకుల చాప లల్లుకునేవాళ్లూ, తమకో జీవితం వుందని తెలీని పశువులూ; తమకే జీవితమూ లేదని తిరిగే కోళ్లూ; కుక్కలూ; తమకు అసలు ఏ జీవితమూ వద్దని ఎగిరే కాకులూ; పిచ్చికల మందా; గోరువంకల గుంపూ వుండేవి.

మరొకవైపుగా–వ్యవసాయపు పనిముట్లు చేసే కమ్మరి కొలిమి నిప్పురవ్వల్ని చిమ్ముతూ వుండేది. దానికి అల్లంతదూరంలో ఇద్దరు వడ్రంగివాళ్లు నాగళ్లు చేస్తో, దుంపల చెక్కుతో; కండల్ని కరిగించుకుంటూ వుండేవారు. ఒక్కోసారి ఆవూరి పెద్దలు నాణ్యంగా మాట్లాడుకుంటూ, నవ్వుకుంటూ వుండేవారు అప్పుడు నా ఆతిథ్యం – ఎప్పటికీ యిలాగే గొప్పగా వుండాలనిపించేది. నాకు నేను ఈ దృశ్యాలకి గర్వపడేదాన్ని. ఇంతకంటే గొప్ప పని; సత్కార్యం యింకెవరు చేయగలరని విర్రవీగేదాన్ని. ఏమిటో ఆ సంతోషం; ఆ ఆనందం నన్ను ఎంతో సుఖపెట్టేది. ఎందుకో ?

ఇహ రాత్రిళ్లు నాకు కలిగే ఆనందం; తృప్తి వర్ణనాతీతం. పగలంతా కష్టించి వచ్చిన వారంతా నాగృహ ప్రాంగణంలో ఆదమరచి నిద్రిస్తూ – హాయిని పొందుతూ వుండేవారు. పశువులు ఎక్కడెక్కడో మేసివచ్చి నెమరు వేసుకుంటూ సంతృప్తి పడుతూ వుండేవి. ఏవేవో పక్షులు చెరిసగం రాత్రి అయ్యేవరకూ కబుర్లు చెప్పుకుంటూ, కూనలతో ఆడుకుంటూ; వాటి వాటి జీవహాధుల్ని గురించి తర్కించుకుంటూ; తగాదాలు పడుతూ; సంతోషానికి కేరింతలు కొడుతూ; బాధలకు మూల్గుతూ– విలపిస్తూ వుండేవి. కొన్ని ఆనందం పట్టలేక చెంగున ఆకాశాని కెగిరిపోయి – అలా అలా తిరిగివచ్చి చేరేవి. రెక్కలు వచ్చీ రాని పక్షులు ఆకుల మాటునా, కొమ్మలమీద గెంతుతూ తెగ సందడి చేస్తూ వుండేవి. పగలు మనుషుల సందడీ, రాత్రిళ్లు పక్షుల గలభా నన్ను తీర్పలేని సుఖంలో ముంచెత్తుతూ ఉండేవి ఈ సుఖంలో, ఈ ఆనందంలో – జానపదుల వంటలు చేసుకున్నాక, యింత తిన్నాక, వారు పాడే పాటలూ; పదాలూ విని తన్మయం చెందే దాన్ని.

చీకటి బిరుసెక్కుతూన్న కొద్దీ వయస్సులోని కోడెకారు చిన్నవాళ్లు, చీకటి దట్టంగా అలుముకున్న చోటుకి చేరి, చిన్న చిన్నగా సరసాలాడుకుంటూ, కులుకుతూ – శరీరాల్నీ, కోర్కెల్నీ; బెంగల్నీ వెచ్చబెట్టుకునే వారు. ఒక్కోసారి ఆ వూరిలోని వారు కూడా అక్రమ సంబంధీకులైన వారై – నా ప్రాంగణంలో చిక్కగా వ్యాపించిన చీకటి తావుకి చేరి, కక్కుర్తి సుఖానికి కాహాళి పడ్తే వారు. ఎల్లప్పుడూ చీకట్లో మంచి పనులే జరగాలనీ, జరుగుతాయనీ అనుకున్న నేను, ఇలాంటి కృత్యాలు చూసి భయపడేదాన్ని. 'అవకాశం, పరిస్థితిని బట్టి మంచీ కావొచ్చు; చెడూ కావొచ్చు – అని అప్పుడనిపించింది నాకు భార్యాభర్తలు, గానీ, అక్రమ సంబంధీకులైన ఓ ఆడా – మగా గానీ చీకట్లోనే ముద్దూ

— ముచ్చట్లూ తీర్చుకున్నప్పటికీ, పిలిచే పేర్లలో తేడా వుందని కూడా అప్పుడే తెలిసింది. నాకు వయస్సు పెరుగుతున్నకొద్దీ, ఎన్నో అనుభవాలు యిలా నా గుండె చేరువకు వచ్చాయి.

ఒక్కటి మనవి చేస్తాను చాలా ఏళ్లనాటి మాట. నా కళ్లతో చూసిన సంఘటనే

## ఊడల మర్రి

చెప్తాను అప్పుడే — నా జీవితంలో మొట్ట మొదటి సారిగా మాట్లాడను కూడా వినండి ...

“నా ఈ విస్తృతమైన గృహ ప్రాంగణం లోనే, ఓ బ్రాహ్మణ బాలుడు ఉదయమూ, సాయంత్రమూ వేదాధ్యయనంచేస్తూ, వారాలు గడుపుకుని తింటూ కాలక్షేపం చేస్తూ వుండే వాడు. అతనికి జీవితంలో—చూస్తూంటే— ఎవ్వరూ లేరనిపించేది. ఎంతగానో ఆత్మ సంవేదన అనుభవిస్తూండే వాడు. నిజంగా ఎవ్వరూ లేనట్లుగానే! ఒక్క భగవంతుడే ఉన్నట్లుగానే జీవిస్తూండేవాడు. ఎప్పుడూ—తన జీవితంగురించి కంటే కూడా, తన చదువుపట్లనే శ్రద్ధ కనబరుస్తూ ఘన, జటల్ని వల్లె వేస్తూ వుండేవాడు. అలాంటి ఆ కుర్రవాడు గురుకులంలో వేదాధ్యయనం కొన్నాళ్ళకి పూర్తి చేసుకుని, జీవనోపాధికై విశాల ఇలలోకి వెడుతూ—నాకు నమస్కరించి ఎటో వెళ్లి పోయాడు. అప్పటికి అతనివయస్సు దాదాపు పాతికేళ్లు వచ్చి వుంటాయి.

తర్వాత మళ్లీ పాతికేళ్లకు ఆ బ్రాహ్మణుడే నాకు హఠాత్తుగా కనిపించాడు మనిషి చాలా చిక్కిపోయి ఉన్నాడు. మనస్సు కూడా ఎందుకో చితికిపోతూ ఉన్నట్లు కనబడింది. అతణ్ణి—మొదట నేను సరిగా గుర్తించలేక పోయాను—నా దృష్టి మాంద్యంవల్లా; బుద్ధి మాంద్యంవల్లనూ; అతనే ఎక్కడనుండో వస్తూ—వస్తూ—నాదగ్గరకొచ్చి,— “గుర్తు లేనా”! అంటూ తేరిపారచూశాడు. నాకు అప్పటికి, అతని కంఠస్వరం వల్ల బాగా జ్ఞాపకం వచ్చిన వాడై, గుర్తుపట్టి నవ్వాను. అప్పుడతను సంతోషపడుతూ—

“మళ్లీ ఈ వూరికి పనుండి వచ్చాను. సాయంత్రంలోగా ఆ పని పూర్తి చేసుకుని యింటికి తిరిగివెళ్లి పోవాలి; వర్షాకాలంగదా! ఏవేళటప్పుడు వాన పడుతుందో చెప్పలేను. త్వరగా వెడతాను... సెలవు”—అనేసి చక్కా వెళ్లిపోయాడు—ఆ వూరిలోకి.

‘శుభం’—అని దీవించాను.

అతను అటు వెళ్లిన కొద్ది సేపటికి, చూస్తూ చూస్తూ వుండగానే, ఆకాశమంతా కారుమేఘాచ్ఛాదితమైంది. శ్రావణమేఘాలు కరుళ్లు కరుళ్లుగా వ్యాపించి, భయానక వాతావరణాన్ని సృష్టించాయి. పెద్దగా గాలి వీచడం సాగింది. చిన్న చిన్నగా సాగిన చినుకు పెద్దదైంది. క్రమంగా ఆ పెద్ద చినుకు ధారాపాత మైంది. చుట్టుప్రక్కల దృశ్యాలన్నీ మూసుకు పోయాయి. నిర్వి. వర్షం కురుస్తో వుంది. అలా సాయంత్రం వరకూ వాన సాగుతూనే వుంది. చీకటి ఇంతలో చిత్రంగా వర్షాన్ని కబళించేసింది. చుట్టూ




MFGRS PHARMA-MEDICO (INDIA) PVT. LTD. BOMBAY-60-NB

ఏజెంట్లు: (1) సిటి ఫార్మా డిస్ట్రిబ్యూటర్సు, భావనారాయణ వీధి, విజయవాడ-1 (ఆం. ప్ర.)
(2) ఫార్మా ట్రేడర్సు (హైదరాబాద్), కందస్వామి రోడ్, సుల్తాన్ బజార్, హైదరాబాదు (ఆం ప్ర.)






**ప్రొటీన్—మీ జుట్టుకు అత్యవసర ఆహారం**

మీ అమూల్యమైన జుట్టు నిండా ప్రొటిన్, అది ఆరోగ్యంగా ఉండుటకు దానికి ప్రొటీన్ ఎప్పుడూ అవసరమని నిపుణులు అందరూ అంగీకరించారు. కాని వాతావరణం, గాలి, సూర్యరశ్మి, కృత్రిమ పదార్థాలు—డ్రైయర్లు, క్లిప్‌లు, క్షారసంబంధమైన సబ్బులు, చెమట మరియు పులుపు నూనెలు వగైరా, మీ జుట్టులోని ప్రొటీన్‌ను శాశ్వతంగా హరించి, దానిని నిర్జీవంగాను, పొడిగాను తయారు చేస్తున్నాయి. ఒక ప్రొటీన్ పోషణ మాత్రమే మీ జుట్టుకు జీవం, ఆకారం మరియు పెరుగుదలను తిరిగి చేకూర్చగలదు.

**టియారా ఎగ్ షాంపూ మీ జుట్టుకు ప్రొటీన్ ఆహారాన్ని అతి సహజ రూపంలో సమకూర్చగలదు**

తాజా గ్రుడ్డుతో శాస్త్రీయంగా తయారు చేయబడి, గ్రుడ్డులోని తెలుపు మరియు అత్యవసరమైన అమినో-ఏసిడ్స్, ఎ & డి విటమిన్లు గలిగి, టియారా ఎగ్ షాంపూలోని గ్రుడ్డు ప్రొటీన్ మీ జుట్టుకు ప్రకృతిచే ఉద్దేశింపబడిన జీవం చేకూర్చే సహజ పోషక పదార్థాలను తిరిగి సమకూర్చగలదు. క్రమబద్ధంగా వాడితే, టియారా ఎగ్ షాంపూలోని ప్రొటీన్ జుట్టు ఊడుట, కొనలు చిట్లుటను అరికట్టుటకు సహాయపడి సహజమై ఆరోగ్యమైన జుట్టు పెరుగుదలను కల్పించ గలదు—దానికి మెరుపు, అందం ఆకారం, అభివృద్ధి కలిగించగలదు.

**టియారా ఎగ్ షాంపూ మీ జుట్టు పెరుగుదలను మరియు ఆరోగ్యంగా మెరియుట కల్పించగలదు**

ప్రొటీన్ సమృద్ధమైన టియారా ఎగ్ షాంపూ మీ జుట్టుకు ఏ ఇతర షాంపూ కన్నా ప్రయోజనకారి. అది మీ జుట్టుకు క్రొత్త జీవం పోసి, దానికి అమిత మెరుపు, మెత్తదనం ఇచ్చి ఎంతో తేలికగా మలుచుటకు తోడ్పడుతుంది—ఎంతో అందమైన జుట్టు.



ప్రొటీన్ కొరతగల జుట్టు చివరలు చిట్లుతుంది. తేజోవిహీనంగా, నిర్జీవంగా ఉంటుంది.



ప్రొటీన్ పోషణగల జుట్టు కొనలు చిట్లక, సహజకాంతిని నిలబెట్టుకొని, ఆరోగ్యంగా పెరుగుదలతో ఉండగలదు.

4 సైజులలో దొరుకును.

100 మిలి గాజు బుడ్డి
150 మిలి—పోలి ప్యాక్
200 మిలి గాజు బుడ్డి

ఇంతేగాక క్రొత్త విప్లవాత్మకమైన 70 మిలి విస్పష్టమైన ప్లాస్టిక్ సీసాలో




# టియారా
## ఎగ్ షాంపూ

సమృద్ధియైన ప్రొటీను మీ జుట్టు పెరుగుదలకు, ఆరోగ్యంగా మెరుయుటకు సహకరిస్తుంది

భారతదేశంలో తయారు చేయువారు:
జె. కె. హెలీన్ కర్టిస్ లిమిటెడ్, బొంబాయి-1

ARMS-HC-041-143-TL

ఉన్న ప్రకృతిని కలనాలసంగా కమ్మేసింది. చీకటే చివరకు వర్షమై కురవ సాగింది. ఆ వూరిలో వెలిగించిన దీపాలు కనిపించీ — కనిపించకుండా ఆ వర్షాపాతంలో దృగ్గోచర మవుతున్నాయి.

నేను ఈ దృశ్యాన్ని యిలా చూస్తూండ


దీర్ఘ రోగులకు ఉత్తమ వైద్యము



నపుంసకత్వము, శుక్ల నష్టము, హస్తప్రయోగము, అసంతృప్తి ఉబ్బు వసు (దమ్ము), బోద కాళ్ళు, చెవుడు, కడుపు నొప్పి, కుష్టు, చర్మవ్యాధు లు పోస్టలు ద్వారా కూడా చేయబడును.

శ్రీ బాలాజీ వైద్యశాల, డా దేవర, . బి. రోడ్, పోస్ట్ · 551 తెనాలి, 19—డి, శివాజీస్ట్రీట్, మద్రాసు—17

దేహపుష్టికి ఆరోగ్యానికి
పండిత-డి గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్)లిమిటెడ్
మద్రాసు—17

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సా
విలేపనముతో
చికిత్సను పొందండి
—శస్త్రచికిత్స
అవసరములేదు!
Bensons 2141 TEL


# ఊడలమర్రి

గానే—ఆ బ్రాహ్మణుడు అంత వర్షంలోనూ, బురద కాళ్లతో, తడిసిన గుడ్డలతో — నీరు కారుకుంటూ నా చెంతకు చేరాడు.

నాకు జాలి వేసింది.

అతను — బిక్కమొహంతో —

''వెళ్లిన పనికాలేదు''—అని నా మొహం వంక చూస్తూ గాపురుమన్నాడు — జీవితాన్ని నిర్దయగా వదులుకున్న మనస్సు లాగా!

''ఏం పనీ?''—అని నేను అడుగుదామని అనుకుంటూవుండగా—అతనే ప్రారంభించాడు.

''నీ దగ్గరనుండి వెళ్లిన తర్వాత, ఓ బీద యింటి బ్రాహ్మణ పిల్లను వివాహంచేసుకుని, లేక లేక ఓ ఆడపిల్లని కన్నాను దానికి నీ పేరే పెట్టాను—'ఛాయ' అని! దానికిప్పుడు పెళ్లీడు వచ్చింది. ఇంతకాలం నేను పౌరోహిత్యం చేసుకుని బ్రతుకుతూ వచ్చాను. ఈ మధ్యనే అది పెద్దమనిషికూడా అయింది సంప్రదాయం ప్రకారం వివాహం చేయవలసిన తరుణంకూడా దాటింది అయినా చేయక తప్పదు గనుక, పూనుకున్నాను. ఈ ఊళ్లో నా మిత్రుడొకడు కట్నానికి సరిపడే సొమ్మును ఉదారంగా యిస్తానని మాటయివ్వడం వల్ల, యివ్వాళ—యిలా బయలుదేరి వచ్చాను. తీరా నేను వాడింటికి వెడితే, వాడు భార్యా వియోగంతో, తీరని శోకదుఃఖంతో కుమిలిపోతూ ఉన్నాడు మూడో నాటి కర్మకాండ కూడా జరుగుతూ వుంది ఇవాళ. ఇక నాకు అడగ దానికి మనస్కరించక వెనక్కి తిరిగాను.''—అని చెప్పాడు.

ఇంకా,అప్పటికి వర్షం కురుస్తూనేవుంది.

నేను—అతనికి ఎదురైన చిక్కుని గురించి ఆలోచనలో పడ్డాను—'పాపం!' అని అనుకుంటూ సానుభూతిగా!

ఇంకా వర్షం పడుతోంది—జోరుగా. కాసేపు నిశ్శబ్దం మా యిద్దరిమధ్యవ్యాపించి, విడిలిపోయింది. ఇలా విడలగానే—ఆవర్షం లోనే—

''మరి నే వెళ్లొస్తాను... సెలవు...కాస్త అప్పుడప్పుడూ నన్ను గుర్తుంచుకోవమ్మా! నువ్వే గదా మా అమ్మవి!'' అన్నాడా బ్రాహ్మణుడు — వెడుతూ; వెడుతూ!

అతని ఆపేక్షకి; ఆప్యాయతకీ నా మనస్సు ద్రవీభూతమైంది. అతని కృతజ్ఞతకి నా హృదయం చిన్నగా నవ్వుకుంది.

అంత వర్షంలో — అతనలా నా గృహ

## కలలోన నా రాణి కనిపించింది ...

ప్రకాష్

కలలోన కనిపించి
దివిలోకి కొనిపోయి
మదినిండ, వెన్నెల
వానలే కురిపించి,
నీ కొంటె నవ్వుల
బాటలో నడిపించి,
నీ వలపు మధువులే
కడు తీర త్రాగించి,
వేయి సార్లు దరిజేర్చి
ఎతలాగ పెంచేసి,
తెలియని లోకాల
విహరింప జేసేవు.
ఇంత జేసిన నీవు
ఒక్కసారిగా నన్ను,
నీ నవ్వ డగ్గట్లు
భువిలోకి నెట్టావు
పిదప
చేసావు నన్ను
బికారినే చేసేవు,
ఇది నీకు న్యాయమా ?
ఇది నీకు ధర్మమా ?
పలుక వేమి నా సఖీ!
ఉలుక వేమి ప్రియసఖీ

ప్రాంగణం వీడి, అల్లంతదూరం వెళ్లాడో, లేదో — నల్లని ఆకాశం రెండుగా చీలి, ఓ విద్యుల్లత వికృతంగా, జిగేలుమని మెరిసి, ఓ పెద్ద ఉరుము ఉరిమి — ఎక్కడో ఫెటేల్‌మని పిడుగు పడింది. ఆ పిడుగుపాటుకి నా గుండె అదిరిపడింది. నా ఎనభైయేళ్ల జీవితంలో అంత భయంకరమైన ధ్వనిని ఎప్పుడూ వినలేదు. ఆ ఉజ్జ్వల కాంతిని ఎన్నడూ చూడ్లేదు.

నేను కళ్లు తెరుకుని చూసేసరికి — ఆ బ్రాహ్మణుడు శివకైవల్య పథం చేరుకున్నాడు.

అప్పుడే నా గొంతు పెగిలి — 'అయ్యో'— అన్నాను.

అప్పుడే నా గుండె పగిలి — ''అమ్మో'' అన్నాను.

అప్పుడే నా జీవనాడు లుస్పందించి, రవ్వంత పొంగి, రక్తం ఆగిపోయి, ప్రాణం క్షీణించి — 'భగవంతుడా!'—అని అరిచాను. అంతే .. తర్వాత ఏంజరిగిందో నాకు తెలీదు.

కొన్నాళ్లవరకూ ఆ బ్రాహ్మణుని మృత్యువాత నన్ను వేదనతో కలవర పెడుతూనే వుంది. ఆ నాటి నుండీ నేను, నా జీవితాన్ని గురించి కూడా 'జాతస్య మరణం ధ్రువం' — అని రూఢి చేసుకున్నాను

నా పేరు 'ఊడలమర్రి' —


నా ఆతిథ్యం 'చల్లని నల్లని నీడ' —

నా గృహ ప్రాంగణం 'నేను విశాలరిగా విస్తరించుకు పోయిన కొమ్మల, రెమ్మల ఆవరణం —'

నా ధ్యేయం 'ఉపకారం'—

నా జీవితం 'ఓ చెట్టు.'

# బంధవిముక్తం



బులుసు వెంకట రమణయ్య * ధర్మపథం

నిర్బంధంలో ఉంచే ఎట్టి మహా బలవంతుని కయినా ఎంతో కష్టంగా ఉంటుంది విడుదల పొందితేనే స్వేచ్ఛ మృగరాజయిన సింహం బోనులో బంధించబడి ఉన్నప్పుడు దాని శక్తి ఎంతమాత్రమూ పని చెయ్యదు అది నిరుపయోగంగానే ఉండిపోతుంది. ఎలా తప్పించుకొని పోగలమా ? అనేదే దాని ఆలోచన.

ఆ విధంగానే సంసారబంధంలో చిక్కుకున్న వారికి స్వేచ్ఛ ఉండనే ఉండదు. అందులో చిక్కుకొని ఉన్నప్పుడు ఈ జగత్తే సత్యమనే అజ్ఞానం అతనిని లొంగదీసుకుని వుంటుంది. అతనికి స్వేచ్ఛకలగాలంటే ఆ సంసారబంధం నుంచి విముక్తి కలగాలి. దానికి కొంత సహకారం అవసరం.

జగత్సంబంధమైన మోహాన్నుండి తప్పించుకొని, స్వేచ్ఛ పొందదలచిన వ్యక్తి గొప్ప నేర్పు కలిగి ఉండాలి. ఉపాయశాలికి ఎట్టి చిక్కునుండి అయినా తప్పించుకోవడం చాలా సులభం. నేర్పరి అయినవాడే ఉపాయాన్ని అన్వేషించగలడు. అతడు సదాచారపరుడై ఉండాలి. సదాచారం అంటే స్నాన,సంధ్యాదులు సక్రమంగా జరుపుతూ ఉండడమని మాత్రం అనుకోకూడదు. ఉత్తమ శీలం ఉండాలి. అది బలవంతంగా అలవడేది కాదు ఉత్తములసేవ వల్లనూ, సదాభ్యాసం వల్లనూ లభిస్తుంది. శీలం యెడల స్వేచ్ఛా విహారం కలిగి ఉండాలి. అంటే ఉత్తమ శీలాన్ని సుళువుగా—అనాయాసంగా సంపాదించాలని అభిప్రాయం.

ఈ భావాన్ని వివరించే శ్లోకం 'యుక్తాదార చమత్కారః సదాచార విహారవాన్, స నిర్యాతి జగన్మోహాత్ మృగేంద్రః పంజరాదివ'

ఎంతో నేర్పు కలిగి, ఉత్తమశీలం కలిగి ఉన్న వ్యక్తి అజ్ఞానాక్రాంతమైన ఈ జగత్తు నుండి, మహాబలశాలి అయిన మృగరాజు దృఢమైన బోను నుండి విడుదల పొందిన రీతిగా విడుదల పొందాలి అని భావం.




అత్యంత
ఆధునాతనమైన

VIMAL
A RELIANCE PRODUCT

వస్త్రాలకై
సందర్శించండి

PHONE : 76545

ప్రత్యేక షోరూం
జూలూరి వీరేశలింగం
ఎంటర్‌ప్రైజెస్
జనరల్ బజార్ సికింద్రాబాద్

వాహినీ వారి నూతన ప్రచురణలు

**తెన్నేటి హేమలత (లత)**

విద్యార్థి ఆంధ్రపత్రిక సీరియల్ 8.00

**చెరుకూరి కమలాదేవి**

అపరిష్కృతం ఆంధ్రప్రభ సీరియల్ 4.50

**పెరాల భరత శర్మ**

శింశుపా ఆంధ్రప్రభ డైలీ సీరియల్ 8.00

**ఎస్. వివేకానంద**

కళకోసం సాంఘిక నవల 5.50

**కోడూరి లీలావతి దేవి**

కుంకుమరేఖ) ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ బహుమతి పొందిన పిల్లల నవలలు 3.00

ఆశాకిరణం) 4.00

**దేవరకొండ చిన్నికృష్ణశర్మ**

బౌతిక పంచవింశతి 6.00

పై పుస్తకము లన్నియు ఒకేసారి పొందగోరువారు రూ॥33 లు M.O పంపినయెడల పోస్టేజి ఉచితం! V P పద్ధతి లేదు!

**వాహినీ పబ్లిషింగ్ హౌస్**
విజయవాడ-520002.
ఫోన్: 73686

**వివాహ సంబంధములు**

(రిజిష్టర్డు)

మీ హోదాకు, యోగ్యతకు తగిన వధూవరులను గురించి మీకు కావలసిన సర్వ సమాచారములకై 25 పైసల మీ స్వంత చిరునామాగల్గిన కవరు పంపి ప్రాసుపెక్టస్సు వెంటనే పొందండి.

డైరెక్టరు, వివాహసమాచారకేంద్రం,
కర్నూలు (A P)

మళయాల మంత్ర రహస్యములు — తేలు మంత్రం, బాలగ్రహ దోషం, సకల బాధలూ తొలగించు మంత్రాలు, వ్రాయబడింది. వెల. పోస్టు ఖర్చుతో రూ. 5—75.

అనుభవ వైద్య బ్రహ్మరహస్యం:— ఇందు భస్మములు మాత్రలు, చూర్ణములు, లేహ్యములు, కషాయములు, ఇతరుల సహాయము లేకనే మందులు తయారు చేసుకొనవచ్చును. పోస్టు ఖర్చుతో రూ. 6—75,

మహేంద్రజాలవిద్య:— ఎన్నో ట్రిక్కులు, తమాషాలు, జాల విద్యలు, వినోదాలు, మంత్రాలు వున్నాయి. పోస్టు ఖర్చుతో రూ. 4—50.

**MEENA & Co (P),**
**P. Box No. 297, MADRAS-1.**




**కాల్గేట్ టూత్ పౌడర్‌తో మీ చిగుళ్ళను, పళ్ళను కాపాడుకోండి. చెడుశ్వాసను కూడా అరికట్టండి**




మీ కుటుంబంకొరకు ఎకానమీ సైజ్ కాల్గేట్ టూత్ పౌడర్ నేడే కొనండి. ఒక డబ్బా నెలల తరబడివస్తుంది. దాని చల్లని, ఉల్లాసకరమైన రుచిని మీరెంతో మెచ్చుకుంటారు!

TP.G.22 TL

# డాక్టర్ సలహాలు!

## డా॥ కె. వెంకటేశ్వరరావు

**ఎల్. ఎ. హైదరాబాదు-29.**

మా బాబు వయస్సు 5 సంవత్సరములు. 3 సంవత్సరములుగా జలుబుతో బాధపడుతున్నాడు. డాక్టర్లకు చూపించాము కానీ కొంచము అయినా తగ్గలేదు . .

★ తరచూ జలుబు రావటం శరీరంలోని రోగ నిరోధక శక్తి తగ్గటాన్ని సూచిస్తున్నది. విటమిన్ ఎ, సి, మున్నగునవి, కాల్షియమ్, ఇనుము మున్నగునవి లోపించినప్పుడు, శరీరాన్ని క్షీణ పరచే క్రిములు శరీరంలో ప్రవేశించినప్పుడు, ఉదాహరణకు — క్షయ మొ. నవి. ఇలా తరచూ జరగవచ్చును. ఇలాగాకుండా కొన్ని పదార్థములు శరీరానికి పడకపోవటం వల్ల ఏర్పడే అలర్జీ వల్ల కూడా ఇలా తరచూ రావచ్చును.

విటమిన్ ఎ, సిమాత్రలు, ఆకుకూరలు, పాలు ఎక్కువగా వాడండి. మాంటో టెస్ట్, మలపరీక్ష చేయించుకొంటే శరీరంలోని క్రిములను కనుగొనవచ్చును. కోల్డ్ వాక్సిన్ ఉపయోగించటం వల్ల అలర్జీ కారణంగా వస్తే తగ్గటానికి అవకాశం ఎక్కువ.

**ఎ. ఆర్. అమలాపురం.**

నా వయస్సు 34 సం. లు బహిష్టుకు ముందు విపరీతమయిన తలనొప్పి; వికారంగా ఉంటుంది. పార్శ్వపు నొప్పి కూడా ఉంటుంది. నొప్పి ఒక వైపు వచ్చి తరువాత రెండవ వైపు కూడా వస్తున్నది. దీని నివారణోపాయం తెల్పండి.

★ బుతు సమయంలో కడుపు నెప్పి రావటం చాలామందికి ఉంటున్నదే! కాని బుతు సమయానికి చాలా రోజుల ముందు ప్రారంభమయి బుతుక్రమం రావటంతోనే ఆగిపోయే రోగాన్ని "కన్‌జెస్టివ్ డిస్మెనోరియా" అని, బుతుక్రమం తోనే ప్రారంభమయి, అది ఉన్నన్నాళ్ళూ ఉండే నెప్పికి 'స్పాస్మోడిక్ డిస్మెనోరియా' అని వ్యవహరిస్తారు.

మొదటిదానికి హార్మోనుల ప్రభావం, రెండో దానికి బుతుస్రావం పోయే మార్గాలలో అవరోధం ముఖ్య కారణాలు. ఏమైనదీ లేడీ డాక్టర్లు పరీక్ష చేసి తేల్చగలరు. వీటిలో స్పాస్మోడిక్ డిస్మెనోరియా తరచూ కనబడేది. దీనికి, బరాల్గాన్ మాత్రలు పూటకి అర్ధ వంతున 3 రోజులు, ఆస్పిరిన్ వాడటం వల్ల కద్దిగా ఉపశమనం కల్గుతుంది.


మనం తెలుపే ఎందుకు ధరించాలోయ్?
ఎరుపు ఎలానూ ధరించలేం మరి!
ఢిల్లీలో వారికి ఆరెంజ్ రంగమే మోజు సుమా!
ఇప్పుడు గాలి జోరు ఎటువైపు?
మెజారిటీ ఆరెంజ్ వైపే మరి!
రుచులు చిందేది.
కమ్మదనాలు విరిసేది.
ఉత్సాహాన్ని పెంచేది.
దాహాన్ని తీర్చేది.
ఉత్తేజాన్నిచ్చేది.
గోల్డ్ స్పాట్®
అందరూ కలిసినప్పుడు
ఆనందోత్సాహాలనిచ్చేది.
పూర్వాచారపరాయణులకైనా,
స్వేచ్ఛను వాంఛించేవారికైనా,
మితవాదులకైనా, తీవ్రవాదులకైనా,
మరే పార్టీవారికైనా సరే
చెక్కుచెదరని ఆనందోత్సాహాలనిచ్చేది
గోల్డ్ స్పాట్!
ఆరెంజ్ సువాసన మనసుకు విందు,
కమ్మని రుచి మరెంతో పసందు!
Gold Spot
GOLD SPOT
® రిజిస్టర్డ్ ట్రేడ్ మార్క్
ఆరెంజ్ కమ్మదనాలు గల
'గోల్డ్ స్పాట్' ఆమోదింపబడిన
సువాసనలు, రక్షణ పదార్థాలు కలది
AIYA'S PB 11 TL

ఏ ట్రేడ్‌మార్క్‌లోనైనా

# నమ్మకము

కలగడానికి కారణమేమిటి?

ఉదాహరణకి బట్టలనే తీసుకోండి. ఓ పేరు ప్రముఖంగా
కనిపిస్తుంది. అదే 'టెరీన్'®. దీని ప్రసిద్ధి అధికం
కావడానికి కేవలం అందాలుచిందే ప్రింట్లే కాదు
కారణం. దాని ఉత్కృష్టమైన నాణ్యత కూడా
కారణమే. నయనాకర్షితాలు దీని డిజైన్లు.
అయితే ఇదే ఇంకా, ఇంకా కావాలని ప్రతివారినీ
కోరేటట్లు చేసేది దీని అపూర్వమైన నాణ్యతే.

TERENE

®టెరీన్ — [illegible] అండ్ ఫైబర్స్
ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారి రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్క్

CHAITRA CATI ^FO-TEL

Printed and Published by S Nageswara Rao at the Andhra Patrika press, Mallikarjuna Rao Street Gandhinagar, Vijayawada-3. Editor. S. Radhakrishna



"సౌభాగ్యవతి" లో భారతి


ఆమె రాచరిక
సౌందర్య రహస్యం
ఐటెక్స్
సౌందర్య సాధనములు
ముప్పై
సంవత్సరములకు
పైగా ప్రసిద్ధి
చెందిన సౌందర్య
పరికరాలు
EYETEX
EYETEX BINDI
EYETEX BINDI
EYETEX-DELUXE BINDI PENCIL
Aravind Laboratories
MADRAS-33

# ఆంధ్ర సచిత్ర వారపత్రిక





26-4-74

55 పైసలు



'తులాభారం''లో శారద


మరపురాని క్షణాలు
మీరెలా ఉండాలను
కుంటారో బిన్నీకి తెలుసు
మీ అభీష్టానికి అనుకూలంగా
మీ పనులలో తోడ్పడే ఉత్తేజ
పూరితమైన రకరకాల టెరీన్
బ్లెండ్లను బిన్నీ సమర్పిస్తోంది.
ముఖ్యంగా మరపురాని మధుర
క్షణాలకు అనువైనది.
బిన్నీ
TERENE ® బ్లెండ్స్
యొక్క రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్క్
మేము చాలా మారి పోయినాము-




· ఆంధ్ర ప్రదేశ్‌కే యిది పరిమితం.
డిస్ట్రిబ్యూటర్లు : పెద్ది ఎంటర్‌ప్రైసెస్, 141, దుర్గా భవన్స్,
రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాదు (ఆ.ప్ర.) ఫోన్ నం. 76516

# ఆంధ్రసచిత్ర వారపత్రిక

స్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 - 1972)

శుక్రవారం : 26-4-1974
శ్రీఆనందనామ సం. వైశాఖమాస శు. చవితి
సంపుటము : 67 సంచిక : 35
స్థాపితం 1908

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-3

సంవత్సర చందా – రు. 31-20 పై.
ఆరుమాసాల చందా – రు. 15-60 పై.
విడి ప్రతి వెల 55 పైసలు

## విషయానుక్రమణిక

ముఖచిత్రం :
విజయలలిత
(ఫోటో : శ్రీ ఎస్. ఎన్. రావ్)

*కథలు :*

కంచికి వెళ్లని కథ ... 12
ముగ్గురు గోపికలు(గేయకథ) ... 27
పులి గుండు ... 32

*సీరియల్ కథలు :*

మమతల వంతెన ... 8
బంగారు కలలు ... 18

*వ్యాసాలు, శీర్షికలు :*

లోకం పోకడ, ఉత్తరాలు — 4, హైదరాబాద్ నోట్‌బుక్—5, మన క్రికెట్‌వీరుల ఇంగ్లాండ్ యాత్ర—6, ధర్మపథం—7, సినిమా—22, యువతరం— 28, టొమాటో కాయా ? పండా ?, వారఫలం—30, డాక్టర్ సలహాలు—36, నటుడు ప్రసాద్‌పరిచయం—39, ప్రశ్నావళి—41, అవీ,ఇవీ,అన్నీ —42, కేంద్ర విశ్వవిద్యాలయం ఎప్పుడు—43.

శ్రీధర్ కంబైన్స్


# చందన



దర్శక నిర్మాత: గిరిబాబు

సంగీతం: రమేష్ నాయుడు

...రఘురామ ఫిలింస్ ...తారకరామ ఫిలింస్
...నవభారత్ ఫిలింస్ ... శ్రీ తారకరామ...




# ఉత్తరాలు

## మరో తెలుగోడి గోడు...

హైదరాబాద్ పేరుకు మాత్రము తెలుగువారి రాజధాని. "ఇక్కడ తెలుగువచ్చినవారు ఎందరు? అసలు చాలామందికి తెలుగు వచ్చునా?" అని మొదటిసారిగా రాష్ట్రంలో ఇతర ప్రదేశముల నుండి హైదరాబాద్ వచ్చినవారికి అనిపించును. బస్సుగాని, రైలుగాని దిగిన వెంటనే వారికి వినిపించేది రిక్షా లేక టాక్సీవారి హిందీ పలకరింపులు. చుట్టూ కనపడే హిందీ సినిమాల ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఇవన్నీ చూసినవారికి అనుమానం కలుగుతుంది. అసలు మనము వచ్చినది హైదరాబాద్ యేనా అని. ఎందుచేతనంటే తెలుగువారి రాజధానిలో ఈ హిందీ ఏమిటిరా అని? ఇంక మా భాగ్యనగరములో మా తెలుగు సినిమాలు కేవలము మూడు లేక నాలుగు హాల్సులో విడుదల అవుతాయి. ఇక హిందీ సినిమాలు చాలా మటుకు 5 లేక 6 హాల్సులో రిలీజు అవుతాయి. ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం వివిధభారతి వాణిజ్య ప్రసార విభాగంలో కేవలము తెలుగు సినిమా పాటలు రోజుకు గంట పదిహేను నిముషాలు మాత్రమే వస్తాయి. అవి అయినా ఆఫీసులకు వెళ్లే వేళల్లోను (అంటే ఉదయం 9.30 గం.లు) వచ్చే వేళల్లోనో అనగా సాయంత్రం 6.30 గం.లు) మొత్తము ఒక గంట అలాగ పోతుంది. ఇక మిగిలిన ప్రసార కాలమంతయు హిందీ కార్యక్రమములు వినపడుతాయి. రాష్ట్రంలో మిగత ప్రాంతములలో ఉన్న ఎడల మిగిలిన ఆకాశవాణి కార్యక్రమములు అయినా వినవచ్చును కాని మాకు అవి ఏమీ సరిగ్గా వినపడవు. దేశంలో రెండవ స్థానం ఆక్రమించుకొన్న తెలుగువారి పరిస్థితి ఇలాగ ఉన్నది.

డి. సూర్యకాంతం (హైదరాబాదు).

మొన్న తెలంగాణా ఉద్యమం గురించి, నిన్న ఆంధ్రోద్యమం గురించి నేడు తెలుగు భాషా ప్రతిపత్తి (తెలుగోడి గోడు) గురించి పాఠకుల అభిప్రాయాలని మీ ఒక్క పత్రికే సరి అయిన రీతిలో వెలుగులోకి తెస్తోంది. గృహిణులూ, ఇతరులు అనేకులూ ఇలాటి పత్రికలని చదివేందుకు చాలా ఆసక్తి చూపుతారు కనుక, మీ పత్రిక వంటి పత్రికలలో మామూలు కథల తోపాటు ఇలాటి "చర్చ"లని కూడా ప్రచురిస్తే, అది మీ పాఠకులలో తమ చుట్టూ ఉన్న విషయాలని అవగాహన చేసుకునే శక్తి పెంచుతుంది.

వై. రామేశ్వరం. (విజయవాడ)

## ఫిలిం బ్యాలట్

మీరు నిర్వహించిన సినిమా బాలట్‌లో ఉత్తమ నటుడుగా "శ్రీ అక్కినేని నాగేశ్వరరావు" ఎన్ని



అరే భాయీ! జనీనుతో విద్యుచ్ఛక్తి మీద నడిచేకార్లు తయారవుతున్నాయట!! ఆ తర్వాత మన పెట్రోలుకి గిరాకీ ఉంటుం దంటావా??

కావడం నిజంగా హాస్యాస్పదం. ఇక ఉత్తమ చిత్రంగా "తాత—మనవడు" చిత్రం ఎన్నిక కావడం అంతగా బాగా లేదు. ఉత్తమ దర్శకునిగా 'శ్రీ కె. విశ్వనాథ్" ఎన్నికయినందుకు వారికి మా శుభాకాంక్షలు. మీరు నా యీ ఉత్తరమును ప్రచురించకున్నా పరవాలేదు.

డి. బి. జయప్రకాశ్‌రావు (కోవెలకుంట్ల)

గులాబి సౌందర్యం అపూర్వమైనది. మల్లెల పరిమళం మరువరానిది. అలాగే శ్రీ 'అక్కినేని'నటన అపురూపమైనది. నాటి సీతారామ జననం (1—12—1944) నుండి నేటి మంచివాడు (21—2—1974) వరకు తెలుగు చిత్రరంగంలో వీరి అత్యద్భుత నటన అమోఘమైనది. అపూర్వమైనది.

లతీఫుద్దీన్ అహమద్. (సుల్తానాబాద్)

ప్రధాని ఇందిరాగాంధిగారు ఏప్రియల్ 6, 7 తేదీలలో ఆంధ్రప్రదేశ్ సందర్శించారు. తెలంగాణా ప్రాంతంలో నడికూడి రైలుమార్గ నిర్మాణం, ఆంధ్ర ప్రాంతంలో రాయనపాడు వ్యాగన్‌ల మరమ్మత్తు కర్మాగార నిర్మాణం, ఆమె శంఖుస్థాపనలు చేసిన పథకాలలో వున్నాయి — ఇబ్రహీంపట్నం థర్మల్ విద్యుత్ కేంద్రం శంఖుస్థాపన సభలో ప్రసంగిస్తున్న దృశ్యం యీ ప్రక్కని చూడవచ్చును. (43వ పేజీ కూడా చూడండి.)

# హైదరాబాద్ నోట్ బుక్

**ఏకాంగి వీరుడు కోదండరామయ్య:**

"కృష్ణదేవరాయుల గురించి దేశవిదేశ విద్వాంసులు ప్రకటించినంత మంచి అభిప్రాయాలు ప్రపంచంలో మరే చక్రవర్తిని గురించి ప్రకటించలేదు. ఇది మనకు గర్వకారణం. ఇటు కటకం నుండి అటు గోవా వరకు, గోవా నుండి కన్యాకుమారి వరకు కృష్ణరాయుల విషయాలు ఎన్నో లభిస్తున్నాయి. వాటిని సేకరిస్తేగాని రాయుల చరిత్ర, ఆంధ్రదేశ చరిత్ర సమగ్రంకాదు. తెలుగు భాష కోసమే ఆంధ్రప్రదేశ్ అవతరించడం నిజమైతే, కృష్ణరాయుల చరిత్ర పరిశోధన కోసమే ఒక శాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఏర్పడాలి" అన్నారు. ఇటీవల కార్యాంతరంగా రాజధానికి వచ్చిన శ్రీ కె. ఎస్. కోదండరామయ్య. తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలలో ఉన్న 75 లక్షలమంది తెలుగువారి అభ్యున్నతిని గురించి నిరంతర చింతనం, అద్వితీయమైన కృషి, సర్వకాల సర్వావస్థలలోను తెలుగుభాషా వికాసంకోసం పరాయణత్వం— శ్రీ కోదండరామయ్య అంటే సరిపోతుంది. రాజకీయాలలో పూర్వంన్యాయవాదు లెక్కువమంది ఉండేవారు, తరువాత డాక్టర్లు ఎక్కువయ్యారు. శ్రీ కోదండరామయ్య వంటి పరిశోధనా ప్రవీణులు అరుదు. ఇటు చరిత్ర పరిశోధన, అటు రాజకీయ ప్రచారం, మరొక వైపు దక్షిణాంధ్ర భాషా రక్షణ సమాజం, హోసూరు తాలూకా ఆంధ్ర సాంస్కృతిక సమితి, తమిళనాడు తెలుగు పండిత సంఘం వంటి సంఘాల స్థాపన, తమిళనాడులో తెలుగు పాఠశాలల స్థాపన, తాళపత్ర గ్రంథాలు సేకరించి హోసూరులో పరిశోధనాలయము నెలకొల్పడం— ఇవి కోదండరామయ్య లక్ష్యాలు. ఇవి నెరవేరుతున్నాయి క్రమంగా. కోదండరామయ్యకు ఇంత సేవాపరాయణత కలుగడానికి కారణం తండ్రిగారయిన కారుపల్లి శివరామదాసుగారు. ఆయన వీరేశలింగంగారి మిత్రులు. అన్ని అభ్యుదయోద్యమాలలోను ముందంజవేసినవారు. కోదండరామయ్య బెంగుళూరు, చిత్తూరు, మద్రాసులలో విద్యాభ్యాసం చేసి, ఎం. ఎ., బి. ఒ. ఎల్. బి. టి, అయ్యారు. దాదాపు 20 సంవత్సరాలు ఉపాధ్యాయులుగా, హెడ్‌మాస్టరుగా ఉండి, తర్వాత రాజీనామా యిచ్చి. పూర్తిగా ప్రజాసేవారంగం నందు దిగారు. 1967లో స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికయ్యారు. 1971 ఎన్నికలో ఇండిపెండెంట్‌గా నిలబడి గెలిచారు. తూర్పు మైసూరు, ఉత్తర సేలంలోని తెలుగు వారు హెచ్చుగా ఉన్న ప్రాంతాలు—అనే గ్రంథం వ్రాసి పటాస్కర్‌కు అందజేసినప్పుడే ఆయన దూరదృష్టి, వివిధ శాస్త్రజ్ఞానం తెలియవచ్చింది. కేవలం పరిశోధన దృష్టితో అపూర్వమైన వ్యాసాలు దాదాపు 100 వ్రాశారు. ప్రస్తుతం "ఆదర్శ సార్వ భౌముడు శ్రీకృష్ణదేవరాయలు" అనే ఉద్గ్రంథం మొదలు పెట్టారు. ఒక్క కృష్ణరాయుల వంశాదికము— అనే మొదటి అధ్యాయమే 400 పుటలయింది వ్రాతలో. వీరుడు ప్రకాశం శతజయంతి సంచిక ప్రచురించారు. ప్రకాశం స్మారక మందిరానికి శ్రీ బ్రహ్మనందరెడ్డితో శంకుస్థాపన చేయించారు. "విపులాంధ్ర చరిత్ర వ్రాయనిదే. తమిళ కర్నాటక చరిత్రలు సమగ్రంకాదు" అంటారు కోదండరామయ్య. "ఈ దృష్టితోనే ఇన్ని సంఘాల స్థాపించి విషయాలు సేకరిస్తున్నాము. తమిళనాడు తెలుగు పండిత సంఘానికి శ్రీ కె. శ్రీరాములు అధ్యక్షులు, శ్రీ తెలిదేవులపల్లి వెంకటేశ్వర్లు కార్య



దీర్ఘ రోగులకు ఉత్తమ సిద్ధ వైద్యము



వరిబీజపు బుడ్డ) లకు, అచ్చటి నరములబల హీనతచే అంగము చిన్నదై అవసర కాలములో అసంతృప్తి. మూత్రవ్యాధి ఆపరేషన్ లేకుండా నమ్మకంగా చేయబడును. స్వయంగా రండి

శ్రీ బాలాజీ వైద్యశాల,

డా: దేవర, టి. బి. రోడ్, ఫోన్: 551, తెనాలి.
బ్రాంచి: 9. డి, శివాజీ స్ట్రీట్, మద్రాస -17.



## వివాహ సంబంధములు

(రిజిష్టర్డు)

మీ హోదాకు, యోగ్యతకు తగిన వధూవరులను గురించి మీకు కావలసిన సర్వ సమాచారములకై 25 పైసల మీ స్వంత చిరునామాగల్గిన కవరు పంపి ప్రాసు పెక్టస్సు వెంటనే పొందండి.

డైరెక్టరు, వివాహసమాచారకేంద్రం, కర్నూలు (A.P.)



**దంతవైద్యులు అంటున్నారు**

# నియమానుసారం పళ్లను ఇగుళ్లను రోజూ తోముకుంటే ఇగుళ్లబాధలను, దంతక్షయాన్ని అరికట్టుతుంది.

**ఫోర్‌హెన్స్ టూత్‌పేస్టును సక్రమంగా రోజూ వాడుచుండేవారు అయాచితంగా అంటున్నారు.**

'నేను పన్నెండేండ్ల వాడనైయున్నప్పటినుంచి ఫోర్‌హెన్స్‌ను వాడుతున్నాను. ఇప్పుడు నాకు ఇరువదియవ సంవత్సరం రానున్నది. నేను మొట్టమొదట ఫోర్‌హెన్స్ వాడే సమయంలో నాకు ఇగుళ్ల బాధవుండేది. ఇప్పుడు అవి బాగున్నవి, మరి బాధ ఏమీ లేదు. మొదట నాకు రాత్రులందు పళ్లుతోముకొనే అలవాటు లేదు. కాని తరువాత నేను రోజూ రాత్రి 10 గంటలకు పాఠాలు చదువుకుంటున్నప్పుడు మీ ప్రచారం వింటూవుండగా నాకు 'ఈ క్రొత్త అలవాటు' అలవడింది.'

సంతకం/ఎస్. మిత్తల్ (బి.ఇ. ఎలెక్ట్రికల్) పాటియాల

'...సుమారు ఒక సంవత్సరం క్రితం నా పళ్లు పసిమిరంగుగా గారకట్టినట్లు కనిపించాయి. నేను సిగరెట్ కాల్చేవాడను కాను మానాన్నగారు ముప్పది సంవత్సరములుగా పళ్లుతోము కొనుటకు ఫోర్‌హెన్స్‌ను వాడుతున్నారు. ఆయన నేను వాడుతున్న మరి యొక టూత్‌పేస్టు బదులు ఫోర్‌హెన్స్ వాడమని నాకు బోధించారు...చమత్కారమే. నేడు నా పళ్లు ఎంత పరిశుభ్రంగాను, బాగుగాను వుండాలో అంత బాగున్నాయి. మీ అమోఘమైన టూత్‌పేస్టు ఫోర్‌హెన్స్‌లో మీరు ప్రచారం చేయుచున్న సుగుణములున్నవి అని నేను చెప్పక తప్పదు. ఆ విశేషతకు రహస్యం ఏమనగా, అది ఒక దంతవైద్యునిచేత సృష్టింపబడిన టూత్‌పేస్టు.

సంతకం/ఎస్. ఎస్. చటర్జీ, ఎమ్.ఎ. కోయంబత్తూర్




(జాఫ్రే మేనర్స్ అండ్ కం. లి. వారి ఏ ఆఫీసులోనైనా ఈ ప్రకంపా పత్రాలను చూడవచ్చును).

పక్రమ దంతసంరక్షణకోసం ఫోర్‌హెన్స్ టూత్‌పేస్టును ఫోర్‌హెన్స్ డబుల్-ఏక్షన్ టూత్ బ్రష్‌ను రాత్రి, పగలు ఉపయోగించండి.. మరియు నియమానుసారంగా మీ దంతవైద్యునివద్దకు వెళ్లండి!

**ఉచితం!** "దంతముల ఇగుళ్ల గురించి తీసుకోవలసిన శ్రద్ధ" అనే వివరణాత్మకమైన రంగుల చిన్న పుస్తకము

* మీ ప్రతికోసం 25 పైసల తపాలా బిళ్లలను (తపాలా ఖర్చుంకై) మేనర్స్ డెంటల్ అడ్వైజరీ బ్యూరో, పోస్టు బ్యాగ్ నం. 10031, బొంబాయి 1, ఈ కూపన్‌తో పాటు పంపండి

పేరు ______________ వయస్సు ________ AP-ll

చిరునామా ______________

ఇంగ్లీషు, హిందీ, మరాఠీ, ఉరుదు, బెంగాలీ, అస్సామీస్, తమిళం, తెలుగు, మలయాళం మరియు కన్నడం వీటిలో మీకు కావలసిన భాష క్రింద గీత గీయండి.

**ఫోర్‌హాన్స్ - దంతవైద్యునిచే సృష్టింపబడిన టూత్‌పేస్టు**

29 F-182 TEL


## మన క్రికెట్ వీరుల ఇంగ్లాండ్ యాత్ర

ఈ వేసవిలో భారత క్రికెట్ జట్టు ఇంగ్లాండ్ వెళ్లి అక్కడ మూడు టెస్ట్ పోటీలలోను, 15 మూడు రోజుల మ్యాచ్‌లలోను పాల్గొంటుంది. భారత క్రికెట్ టీము ఏప్రిల్ 17న బయలుదేరి, మూడు నెలల ఇంగ్లాండు పర్యటన ముగించుకు తరువాత జులై 17న స్వదేశం చేరుకుంటుంది.

భారత జట్టు నాయకుడిగా అజిత్ వాడేకర్ వ్యవహరిస్తారు. ఈయన ఇంతకుముందర మూడు 'టెస్ట్' వరుసలలో 'కెప్టెన్'గా ఉండి భారత్‌కు ఆ మూడింటిలోనూ విజయం చేకూర్చి, ఇంతకు ముందెన్నడూ లేని పేరు ప్రఖ్యాతులు సంపాదించి పెట్టారు. ఇంగ్లండును, వెస్ట్ ఇండీస్ను వారి

## హైదరాబాద్ నోట్ బుక్

దర్శి. ఈ సంఘం గొప్ప పరిశోధన చేస్తున్నది" అంటూ తమ వ్రాతలో మునిగారు 65 సంవత్సరాల యువకుడు కోదండరామయ్య, వీరాంగి వీరుడు కోదండరామయ్య.


### పిల్లికి ఎవరు గంటకడుతారు ?

ఆంధ్రప్రదేశ్‌లో పరీక్షలు ఆరంభమయ్యాయి. దానితోపాటు కాపీ కొట్టడం, ఉధృతంగా చెలరేగింది. ఒక పరీక్షార్థి కోసమో పరీక్షార్థిని కోసమో వెలుపలి బంధుమిత్ర పరివారము కాగితాల ముక్కలతో కాచుకొని ఉంటుంది. కొందరు ఇన్విజిలేటరులను తోసిరాజని లోపలికి రావడం, వదలకపోతే చేయి చేసుకోవడం సాధారణ దృశ్యాలు. ఎన్ని వ్యంగ నాటక నాటికాదులైనా వ్రాయవచ్చు. దీనిని మూలంలోనే చేధించాలి. ఎవరు ఈ పిల్లికి గంట కడుతారు ? విద్యార్థులు, వారి తలిదండ్రులు విద్యాలక్ష్యం గుర్తించినప్పుడు, అధికారులు కొంచెం ధైర్యం చూపినప్పుడు, స్వాతంత్ర్య సమర సమయంలో తుపాకి గుండ్లకు రొమ్ములు ఒడ్డిన ప్రజా సేవకులు "ఇది అన్యాయం. ఈ మనస్తత్వం జాతిని పతితం చేస్తుంది. జాతి వివేకశూన్యమవుతుంది ఏ విధంగానైనా ఆపాలి" అనే దృఢ సంకల్పంతో ముందుకు వచ్చినప్పుడుగాని ఈ అవ్యవస్థ తొలగదు.

### ఉపశ్రుతి :

"ఏందోయ్! పుస్తకం ముందు తెరిచిపెట్టుకొన్నా వ్రాయకపోతివి?" అన్నాడు అభ్యర్థి ఆత్మబంధువు. "అరే బేవకూఫ్! పుస్తకంలో జవాబు ఎక్కడుందో నాకు చూపవద్దూరా, లోపలికి వచ్చి?" అన్నాడు అభ్యర్థి.

—తిరుమల రామచంద్ర



అ జి త్

వ్యవహాలాల్లోనే వోడించిన ఘనత ఈయనకే దక్కింది. వెంకట్రాఘవన్ వైస్—కెప్టెన్‌గా ఉంటారు.

ఇంగ్లాండుకు వెళ్ళున్న భారత క్రికెట్ ఆట గాళ్ల ఎంపికలు మార్చి 27న జరిగాయి. భారత క్రికెట్ వీరులు హోపెనింగ్ బ్యాట్స్‌మెన్ సునీల్ గవాస్కర్, గోపాల్‌బోస్, సుదీర్‌నాయిక్‌లు, 'మిడిల్ ఆర్డర్' బ్యాట్స్‌మెన్ వాడేకర్, విశ్వనాద్, పటేల్, అశోక్‌మంకడ్, క్రొత్త బంతితో బవులింగ్ప్రారం భించగలిగి ప్రతిభావంతంగా బ్యాటింగ్ చేయ గలిగే అబిద్‌ఆలీ, మదన్‌లాల్, సోల్కర్, ప్రపంచ మేటి స్పిన్ బవులర్లు ప్రసన్న, చంద్రశేఖర్, బిషన్ సింగ్ బేడి, వెంకట్రాఘవన్‌లు, వికెట్ కీపర్‌లుగా ఫరూక్ ఇంజినీర్, కిర్మాణిలు వ్యవహరిస్తారు.

ఇంగ్లండు జట్టుకు ఎవరు 'స్కిప్పర్'గా ఉంటారో ఇంకా తెలియలేదు. కాని ఇప్పుడు వెస్ట్ ఇండీస్‌కు ఎదురుగా ఇంగ్లాండుకు నాయ కత్వం వహిస్తున్న మైక్‌డెన్నిస్‌నే తిరిగి ఎన్నుకో వడం జరుగవచ్చును. ప్రపంచ ప్రఖ్యాతి నార్జిం చిన వారి బ్యాట్స్‌మెన్ వరుసగా బాయ్‌కాట్, ఎమిస్, లక్‌హోరస్ట్, జేమ్‌సన్, డెన్నిస్, గ్రెగ్, హేయిన్, ఫ్లెచర్, ఇల్లింగ్‌వర్త్, మున్నగు మేటి ఆటగాళ్ళు. ఫాస్ట్ బవులర్స్ క్రిస్‌వోల్డ్, ఆర్నాల్డ్, స్నో, విల్లిస్ మొదలయినవారిని ఎదుర్కొని ఆడ డం మన ఆటగాళ్లకి కొంత సమస్యగా పరిణ మించవచ్చు. వీరుకాక స్పిన్నర్స్ అండర్‌వుడ్, పోకాక్, గిఫ్ఫర్డ్, ఇల్లింగ్‌వర్త్ మొదలైనవారు ఉన్నారు. ఆలన్‌నాట్, టైలర్, టోల్చర్డ్‌ వికెట్‌కీపింగ్ చేయుటమే కాక ప్రతిభావంతం బ్యాట్ చేయుగలరు.

ఇంతవరకూ భారత్ ఇంగ్లాండుతో 45 టెస్ట్ పోటీలలో పాల్గొని ఆరింటిని గెల్చుకొంది ఇంగ్లాండు 19 సార్లు గెలువగా, 20 టెస్ట్ పోటీలు 'డ్రా' అయ్యాయి. ఈ 'టెస్ట్'ల 23 భారత్‌లోను, 22 ఇంగ్లాండులోనూ జ గాయి. కడపటి రెండు వరుసల టెస్ట్ పోటీలల భారత్‌దే పై చేయిగా ఉంది. క్రితంసారి పోటీ లలో 2—1 టెస్ట్ మాచిలతో భారత్ ఇంగ్ల డును అవలీలగా వోడించింది.

ఇంగ్లాండుతో టెస్ట్ పోటీల కార్యక్రమం ఇది :— మొదటి టెస్ట్— వోల్డ్‌ట్రా పోర్డ్‌లో జూన్ 6వ తేదీ నుండి 11వ తేదీ వరకూ, రెండవ టెస్ట్— లార్డ్స్‌లో (లండనులో) జూన్ 20 నుండి 25 వరకు, మూడవ టెస్ట్— ఎడ్గ్‌బాస్టన్‌లో జులై 4 నుండి 9 వరకు.

— బి. ప్రభాకరశర్మ

# సుజ్ఞాంతే బంధువులు * భక్తిపథం *

సర్వదా విడవకుండా ఉండి, కష్టసుఖాలు రెండిటిలోనూ వంతు పంచుకునేవాడే బంధువు అని అనుకొంటున్నాం. అది నిజమే! ఉత్తమాలయిన గుణాలు ఉన్నవారే కాక, ఆ గుణాలున్నూ బంధువులవంటివే అనీ, అవి ముఖ్యులైన బంధువులతో సమానమైనవనీ కూడా పెద్దలు చెప్పడం సుప్రసిద్ధమే.

దాన్ని అనుసరించి యేర్పడింది ఈశ్లోకం—

"సత్యం మాతా పితా జ్ఞానం
ధర్మో భ్రాతా దయా సఖా,
శాంతిః పత్నీ క్షమా పుత్రః
షడేతే మమ బాంధవాః."

'నాకు సత్యమే తల్లి; జ్ఞానమే తండ్రి; ధర్మమే సోదరుడు; దయయే మిత్రుడు; శాంతియే భార్య; ఓరిమియే కుమారుడు; నాకు బంధువులైనవారు ఈ ఆరుగురే' అని దీని అభిప్రాయం.

బంధువులు చాలామంది ఉండవచ్చును. కాని, ఆప్తులుగా ఉండే బంధువులు ఆరుగురు మాత్రమే! వారు తల్లిదండ్రులు, భార్యాపుత్రులు, సోదరుడు, పై వారితో ఏమాత్రమూ తీసిపోని మిత్రుడున్నూ.

వీరిలో మొదట లెక్కలోకి వచ్చేది తల్లి. వేదాల్లోనూ 'మాతృదేవో భవ, పితృదేవో భవ' అని జననియే మొదట్లో చెప్పబడింది. సత్యం అన్నిటికంటెను ముఖ్యమైనది కనుక అది తల్లితో పోల్చబడింది. తర్వాతి ప్రాధాన్యం తండ్రిది. జ్ఞానం లేకపోతే మానవత్వమే ఉండదు. అందువల్ల జ్ఞానం జనకుడుగా గ్రహించబడింది. అన్న తండ్రితో సమానుడు. అతని ఆజ్ఞ మీరరానిది. ధర్మాన్ని అతిక్రమించడం కూడదు. అందువల్లనే సోదరుని ధర్మానికి పోలిక కుదిరింది.



కష్టసుఖాలలో సమానంగా వంతు పంచుకునేవాడు మిత్రుడుగదా! ఆ భావం అతని కరుణమూలంగానే ఏర్పడుతుంది. కాబట్టి కరుణకూ, సఖునికీ పోలిక ఎంతో ఉచితంగా ఉన్నది.

పత్ని గృహిణి, 'గృహిణీ గృహ ముచ్యతే' అని భార్యయే గృహమని చెప్పబడుతున్నది అంటే ఇంటికి మంచిపేరు గాని, చెడ్డపేరు గాని గృహ యజమానురాలి మూలంగానే వస్తున్నది. అతిథులను, ఇంటికి వచ్చిన చుట్టాలను గౌరవించడానికి ఆమె ఎంత శాంతి కల్గి ఉండాలి. కామ, క్రోధ, లోభ మోహ, మద, మాత్సర్యాలకీ లోనుగాకూడదు శాంతి అంటే ఆ రీతిని ఉండడమే! శాంతితో భార్యను సమానంగా చెప్పడం యుక్తమే.

ఇక పుత్రుని సంగతి. కుమారుని అభివృద్ధికి క్రమశిక్షణ అవసరం. క్రమశిక్షణలో ఒకప్పుడు తిట్లూ, ఒకప్పుడు కొట్లూ పడవలసి వుంటుంది. వాటిని ఓర్చుకొని ఉన్నప్పుడే అతడు అభివృద్ధికి వస్తాడు. అందువల్ల ఓరిమిని పుత్రునితో సమానమని చెప్పడం జరిగింది.

—బులుసు వేంకట రమణయ్య

సీరియల్....



25

(గత సంచిక తరువాయి)

ఈ మూడు రోజులు శారద కూడా ఆ విషయాన్ని గురించి ఆలోచిస్తోంది. తనలో ఇంత మార్పెలా వచ్చిందో శారదకి అర్థం కాలేదు. ముసుపులేని అశాంతి తనని వశపరచుకుంటోంది. తీరని ధన దాహం ఏదో తనని కమ్ముకుంటోంది. చెప్పలేని అసూయ, అందరిమీద, ఏదో తనని ఆక్రమించుకుంటోంది. ఈ రకమైన భావాలు దావానలంలా ఆమెలో పొంగు కొస్తున్నాయి. 'దీని అదుపులో వుంచాలి' అనుకున్నా అణగటం లేదు. తన చేత కావటంలేదు. కోరికలు, కోరికలు గుర్రాల్లా, కళ్లెంలేని గుర్రాల్లా పరిగెడుతున్నాయి. పగ్గం పట్టాలి. పట్టాలి. కాని తనకు అదీనం కావటం లేదు. ఆ కోర్కెలు తీర్చలేని రాధాకృష్ణపై కోపం. మధ్యతరగతి వ్యక్తి తీర్చలేని కోరికలని ఆమెకు తెలుసు. అయినా తీరాలి. తీరకపోతే మనస్సుకు — శాంతి దొరకటంలేదు. తను చెప్పిన మాట రాధాకృష్ణ వినిపించుకోడం లేదు.

ఎంత అనుచితంగా శారద తన కోరికల గురించి ఆలోచిస్తున్నా మామగారి, బావగారి ఉత్తరంలోని విషయాలని గురించి కూడా ఆలోచిస్తోంది. తన పెళ్లంటే తేలిగ్గా జరిగిపోయింది. రాధాకృష్ణ పైసకష్టం లేకుండా తనని చేసుకున్నాడు. అందుకే ఆ కష్టం తెలీటం లేదా తనకి? ఛ...అదేం లేదు. ఆడపిల్ల పెళ్లంటే ఏమిటో తనకు తెలియంది కాదు. పెదపాప పెళ్లి! పెదపాప 'పిన్నీ,పిన్నీ' అంటూ వెంటవెంట తిరిగేది. అలా తిరిగే ఆ అమ్మాయిని చూసి తన తోడికోడళ్ల మూతి విరుపులు తనకి బాగా గుర్తు. తనకి వచ్చిన వంటలన్నీ పెదపాపకి అక్కడున్నన్ని రోజులు దగ్గర కూర్చుని నేర్పింది. తనంటే ప్రాణం పెట్టే పెదపాప పెళ్లికి డబ్బవసరం అయితే యివ్వటానికి తన మనసు నిరాకరిస్తోంది. ఎందుకు? ఎప్పుడూ లేని స్వార్థం తననెందుకు ఆక్రమించుకుంటోంది. తన ఆలోచన తప్పని తెలుస్తోంది. కానీ మంచివని వైపు మనసు మొగ్గడంలేదు. కారణం అంతు చిక్కడం లేదు. రాత్రి, పగలు అదే ఆలోచన. బహూశ రాధాకృష్ణ మీద కోపం కాబోలు.

**జరిగిన కథ : 8** జూనియర్ ఇంజనీరు రాధాకృష్ణ రిట్రెంచ్‌మెంటువల్ల నిరుద్యోగి అవుతాడు. డాకర్ శివరాం దగ్గర డ్రైవరుగా చేర్తాడు. పరిస్థితి తెలుసుకున్న డాక్టరు అతన్ని ఒక స్నేహితునిగా చూసుకుంటూ ఉంటాడు. శివరాంగారికి బదిలీ అవడంవల్ల ఆయన కుటుంబం కాకినాడ వెళ్లిపోతుంది. మోహన్ ఆత్మహత్యా ప్రయత్నాన్ని గురించి ఆనంద్ రాసిన ఉత్తరంచూసి వాల్తేరు వెళ్తాడు రాధాకృష్ణ. మిత్రులు ముగ్గురూ కలిసి వ్యాపారం ప్రారంభిస్తారు. ఉద్యోగంకోసం భార్య కాకినాడ వెళ్లడంతో మోహన్ త్రాగుడికి బానిస అవుతాడు. శివరాంగారి అమ్మాయి డాక్టర్ లతని మిత్రులిద్దరికీ పరిచయం చేస్తాడు రాధాకృష్ణ. మోహన్ వివాహితుడని తెలియని లత అతనికి దగ్గరవుతుంది. రాధాకృష్ణద్వారా మోహన్ విషయం విన్న లత అతని జీవితంలోనుంచి తప్పుకోడానికి నిశ్చయించుకుంటుంది. లత తిరస్కారంతో మోహన్ మంచి దారికి వస్తాడు. రాధాకృష్ణకి తిరిగి ఉద్యోగం రావటంతో నాగార్జునసాగర్ వెళ్లిపోతాడు. మోహన్ భార్య ఉద్యోగానికి రాజీనామా చేసి విశాఖపట్నం వస్తుంది. పెదన్నయ్య కుమార్తె వివాహానికి డబ్బు సర్దుదామనుకున్న రాధాకృష్ణకి భార్య ప్రవర్తన చికాకు కల్గిస్తుంది.

డబ్బు, అంటే పైరాబడి సంపాదించడంలో కొంతకూడా అతను ప్రయత్నం చేయక పోవడమే తన అశాంతికి, కోపానికి కారణమని శారద ఉద్దేశం. పైరాబడి వుంటే అందరికీ సహాయం చెయ్యొచ్చు కదా!

నాలుగోనాడు ఉదయం బ్యాంక్ పుస్తకం పుచ్చుకు బయలుదేరాడు రాధాకృష్ణ.

"మీ రేం నిశ్చయించుకున్నారు ?" అడిగింది శారద.

"ఏ విషయం ?" అడిగాడు రాధాకృష్ణ.

"అదే డబ్బు పంపడం సంగతి" రేడియో బల్లమీద వేళ్లతో గీస్తూ అంది.

"పంపడానికే నిశ్చయించు కున్నాను"

చివ్వున తలెత్తింది. రాధాకృష్ణ మొహాన చిరునవ్వు.

"అంటే. నాకు చెప్పకుండానే ..."

"నీకు చెప్పాను. ఈ మూడు రోజులు ఆలోచించుకోడానికి టయిమిచ్చాను. నువ్వేం మాట్లాడలేదు. నా మనసు కేది మంచిదని తోస్తే అది చేస్తున్నాను. తప్పా ?"

"తప్పా ? తప్పేమిటీ ? మీ వాళ్లకు మీరు డబ్బు పంపుతున్నారు. తప్పెందుకవుతుంది?" నిష్ఠూరంగా అంది శారద. కానీ ఆమెలో ఏమూలో సన్నని ఉపశాంతి.

"లేదు శారదా. నీకు చెప్పాను కదా! నువ్వు ఎప్పుడూ నాకు చేదోడుగా వుండి సలహాలు చెప్పేదానివి. ఇప్పుడు మౌనం వహించావు. నేనెలా అర్థం చేసుకోను. చెప్పు"

రాధాకృష్ణ మొహం చూస్తుంటే శారదకి తను అనదలుచుకున్న కఠినమైన మాటలు లోపలే ఆగిపోయాయి.

కొన్ని నిమిషాలు నిశ్శబ్దం.

"డబ్బు పంపండి. నాకు అంగీకారమే"

రాధాకృష్ణ కళ్లు మెరిశాయి.

"నీకు ఇష్టంలేకుండా డబ్బు పంపుతున్నానని నా మనసుకు కష్టంగా వుంది. కానీ నువ్వు ఇప్పుడు ఇంత విశాలంగా ఆలోచించడం నా అదృష్టం" అన్నాడు. అంటూనే ఉత్సాహంగా వెళ్లిపోయాడు. ఎందుకో శారదకి కూడా భర్త ఆ నిశ్చయం తీసుకోడం బాగా నచ్చింది.

26

రాధాకృష్ణకు అమలాపురం బదిలీ అయిందో. అతనికే ఆశ్చర్యమేసింది ఈ బదిలీ చూసి. అయినా సంతోషించాడు సరిగా



కుసుమ పెళ్లి రోజులకు అమలాపురం వెడుతున్నందుకు

పెళ్లి పది రోజులుంది. ఇంట్లో అంతా సందడిగా, హడావిడిగా వుంది. అంతా పెళ్లి పనుల్లో మునిగివున్నారు. అమలాపురం వచ్చి కుసుమను చూశాక శారద మనసులో అన్ని రోజులు పేరుకొన్న అసూయ, అశాంతి మాయమయాయి.

"పిన్నీ, నువ్వు లేకపోతే ఏంతోచలేదు పిన్నీ" అంది కుసుమ వాళ్ళు వచ్చిన రోజు.

"ఆ ... ఆ... ఇప్పుడలాగే అంటావు. పెళ్లయిన మరుక్షణం నేను గుర్తుంటానా?" అంది హాస్యంగా శారద

"ఫో పిన్నీ" గారాలు పోయింది కుసుమ.

"అంతేలే పెదపాపా. నాకన్న నీకు పిన్నంటేనే ఇష్టమన్నమాట" రాధాకృష్ణ అడిగాడు.

"మరి. పిన్నిలానువ్వు వంటచెయ్యగలవా? కబుర్లు చెప్పగలవా ? ఏంతెలీదునీకు" అంది కుసుమ. అంతా నవ్వులు. ఎటుచూసినా కళకళ. ఆనందం: శారదలో మళ్లీ ఆ మంచితనం, ఉత్సాహం చూసిన రాధాకృష్ణ మనసు తెరిపిన బడింది.

రాధాకృష్ణ భార్యతో బాబుతో అమలాపురం చేరేసరికే పెదపాప పెళ్లి నిశ్చితార్థం జరగడం, కట్నం మొత్తం పెళ్లికొడుకు తండ్రి చేతిలో పోయడంకూడా జరిగిపోయింది.

రాధాకృష్ణను చూశాక రంగనాథానికి కొండంతబలం వచ్చింది. మిగిలిన తమ్ముళ్లిద్దరూ సెలవు లేకపోవడం మూలంగా పెళ్లి సమయానికి వస్తామంటూ కబురు పెట్టారు. ఆ కబురు విన్న వెంటనే రంగనాథానికి దిగులేసింది. ఆ దిగులు రాధాకృష్ణని, శారదని చూశాక దిగిపోయింది.

ఆ మర్నాడు రంగనాథం కాకినాడ వెళ్లాడు పెళ్లివారితో అన్ని విషయాలు మాట్లాట్టానికి. విడిది ఏర్పాట్లు జరిగినట్లు, బస్ ఏర్పాట్లు కూడా జరిగేటట్లు చెప్పడానికి.

ఉదయం బయలుదేరి వెళ్లిన రంగనాథం మధ్యాహ్నం పన్నెండు గంటలకంతా తిరిగి వచ్చేశాడు. "సాయంత్రానికిగ్గానీ రానన్నవాడు ఇప్పుడే వచ్చేశాడేం" వీరభద్రయ్యకు ఆశ్చర్యమేసింది.

"ఏమిట్రా? అప్పుడే వచ్చావేం? మాట్లాడేవా ? ఏమన్నారు?" ప్రశ్నలు వేశాడాయన. బియ్యంలో రాళ్లేరుతున్న శాంత, సీతమ్మ, బాబుతో ఆడుకుంటున్న కుసుమ, అత్తగారి దగ్గర, తోడి కోడలు దగ్గర కూర్చుని కబుర్లు చెబుతున్న విందు చూలాలు శారద

ఏదో లెక్కలు సరిచూసుకుంటున్న రాధాకృష్ణ ఒక్కసారి రంగనాథాన్ని చూశారు.

రంగనాథం ఇవేమీ వినిపించుకోకుండా తలెత్తి ఎవర్నీ చూడకుండా సరాసరి గదిలోకి వెళ్లిపోయాడు చిన్నబోయిన మొహంతో.

అతని వెంట వెళ్లిన శాస్త్రిగారు వసారాలో కుర్చీలో కూర్చుని ఉస్సురన్నాడు.

"ఏమి జరిగింది శాస్త్రిగారూ ? మీరైనా చెప్పండి."

చుట్టుతున్న చుట్టలు పక్కబల్ల మీద పెట్టేసి అడిగాడు వీరభద్రయ్య.

"ఏంచెప్పమంటారు బాబూ ? ఎలా చెప్పను ?" శాస్త్రిగారు నసుగుడు.

రాధాకృష్ణకి తిక్కపుట్టుకొచ్చింది.

"ఎలా చెప్పడమేమిటండీ. విషయం చెప్పమంటుంటే. ఏంజరిగిందో చెప్పరాదూ ?" గద్దించి అడిగాడు రాధాకృష్ణ దగ్గరకొచ్చి.

శాస్త్రిగారు నీళ్లు నములుతూ "చెప్పక తప్పదు. మీరు కోపం తెచ్చుకుంటే లాభం లేదు. పెళ్లికూతురి చిన్నాన్న ఎవ్వరో ద్రయివరుగా పనిచేశాడు కాబట్టే వారీ సంబంధాన్ని వదులుకుంటున్నారట...అదీ సంగతి" నింపాదిగాచెప్పి తన పని అయిపోయినట్లు కుర్చీలో జార్లబడ్డాడతను.

నిర్ఘాంతపోయాడు రాధాకృష్ణ. నోట మాట రాలేదతనికి. తను విన్నదేమిటో అసలు అర్థంకాలేదు,

శారద ఆ కబురు వింటూనే సొమ్మసిల్లినట్లు పడిపోయింది కొంచెం మూలుగుతో. ఆ స్వరం వింటూనే తెప్పరిల్లింది కుసుమ.


"పిన్నీ"

బాబుని తల్లి కందించి దగ్గర కెళ్లింది కుసుమ. శారద కడుపు పట్టుకోడం చూశాక ఆమెకు అనుమానం వేసింది.

"శాంతా, శారదకు నొప్పులొస్తున్నట్లున్నాయ్." అంది సీతమ్మ బెదురుగా. ఆవిడకు వంట్లోంచి వణుకు. కంగారుగా వుంది. ఎలా ? ఏంజరుగుతోంది ?

"అవునత్తయ్యా, నువ్వేం కంగారు పడకు. వెళ్ళు. గదిలో పడుకో. అంతా సవ్యంగా జరుగుతుంది. పద..." అంది శాంత.

"పెదపాపా, పిన్నిని హాస్పటల్ కి తీసికెళ్లాలి"




"ఆయితే అంబులెన్స్‌కి ఫోన్‌చేసివస్తాను" ...లోకి పరుగుతీసింది కుసుమ.

శాంత రాధాకృష్ణ దగ్గరకెళ్ళింది. అతను ...లా బాధ పడుతున్నట్లు గ్రహించుకొం...విడ. అందరికీ బాధగానే వుంది కానీ అతని ...ాలంగా ఈ దెబ్బ తగిలిందని అతను బాధ ...ుతున్నాడు. పిచ్చివాడు. ఒకరివల్ల ఇంకొక...ి నష్టం కలుగుతుందా? అంతా లలాట ...ితం అనుకుంది శాంత.

"బాబూ! బాబునెత్తుకో. శారదకువంట్లో ...ాగలేదు." అంది బాబునందించి. రాధాకృష్ణ ...యాంత్రికంగా బాబునందుకున్నాడు. అప్పటికి ...స్త చేతన జగత్తులోకి వచ్చాడతను.

"హాస్పటల్‌కి తీసికెళ్లద్దా?"

"తీసికెళ్లాలి. పెదపాప వెళ్లింది ఫోన్ ...య్యడానికి అంబులెన్స్ పంపమని"

"పెదపాప!"

ఆశ్చర్యపోయాడతను.

"వదినా! పెదపాపకి, నీకు, నా ...ూలంగా..." మాట్లాడలేక పోయాడతను.

అతని కళ్లల్లో నీళ్లు సుళ్లు తిరిగాయి. ...తని భుజం తట్టి "తప్పు...ధైర్యంగా వుండాలి నువ్వు" అంది శాంత.

కుసుమ తిరిగొచ్చింది.

"అంబులెన్స్ వస్తోందమ్మా. నే వెడతా ...న్నితో హాస్పటల్‌కి. నువ్వు బామ్మని, తాతయ్యని చూడు చూడు వాళ్లెలా దిగుళ్లి ...ోతున్నారో" అంది.

"అలాగే" అన్నట్లు తలవూపింది శాంత.

## మమతల వంతెన

ఆ తల్లీ కూతుళ్ల ధైర్యానికి రాధాకృష్ణ విస్తుపోతున్నాడు.

శారద తలని ఒళ్లో పెట్టుక్కూర్చుంది శాంత.

"శాంతా! ఏమిటమ్మా? శారద కెలాగుంది?"

సీతమ్మ గాబరా.

"నువ్వేంబాధపడకు బామ్మా, పిన్నికి తగ్గిపోతుంది. ఇదిగో హాస్పటల్‌కి తీసుకు వెడుతున్నాంగా...అదుగో వచ్చేసింది అంబులెన్స్... బాబాయ్...పదపద"

ఎక్కడిదీ నిబ్బరం దీనికి?

శారదని సాయంపట్టి అంబులెన్స్‌లో పడుకోబెట్టారు.

హాస్పటల్‌కు చేరుకున్నారు.

"ఏం భయంలేదు...కాస్త షాక్. అంతే" అన్నారు డాక్టర్లు.

మరో అరగంటకి పురుడొచ్చింది. మగపిల్లవాడు. శారదకి ఇంకా స్పృహరాలేదు, డాక్టర్లు భయంలేదన్నారు. ఆ మాటలు విన్నాక హాయిగా ఊపిరి పీల్చుకుంది కుసుమ.

కుసుమ, రాధాకృష్ణ హాస్పటల్ ఆవరణలోకి వచ్చారు. ఎండ కాస్తోంది. అక్కడున్న ఓ మామిడిచెట్టు కిందకి చేరారు. గాలి మెల్లగా మొహాలకు తగిలింది.

"బాబాయ్. ఇంటికెళ్లి ఈ కబురు నువ్వు చెప్తావా? నన్నెళ్లి చెప్పమన్నావా?" అడిగింది కుసుమ ఆ చెట్టు ... కట్టో వున్న పెద్దరాయిమీద కూర్చుంటూ.

"స్పృహరానీ... నేనే వెడతా" అన్నాడు.

ఎంత నిబ్బరంగా వున్నా కుసుమ మనసు అలసి వుంది. గుండెంతా దొలుస్తున్నట్లున్న స్థితి. రాధాకృష్ణకూడా, ఆ పక్కనే వున్న నీడ భాగంలో చేతిరుమాలువేసి కూర్చుంటూ కుసుమకేసి చూశాడు. తన కంటిముందు పుట్టి పెరిగిన పెదపాప ఎంత గుండె ధైర్యం చూపింది? శాస్త్రిగారు చెప్పిన కబురు విన్న మరో ఆడపిల్ల ఏడుస్తూ కూర్చునేది. కానీ... పెదపాప. ఎంత నిబ్బరం? వడలిపోయిన ఆ మొహంచూస్తుంటే రాధాకృష్ణకు కడుపులో దేవినట్లయింది. తొణకని నిండుకుండ. "పెదపాపా! ఇంత ధైర్యంగా ఎలా వుండగలుగుతున్నావమ్మా. నన్ను చూస్తుంటే నీకు కోపంగాలేదూ? నా మూలంగా నీ భవిష్యత్తు ముక్కలైన రోజొచ్చింది. ఈ హాలాహలం ఎలా మింగుతున్నావు? చెప్పు పెదపాపా. మగవాడిని నా గుండెచెదిరింది. నువ్వెలాతట్టుకుని నిలబడ్డావు? చెప్పమ్మా. చెప్పు" రాధాకృష్ణ విలవిల లాడిపోతున్నాడు ఎప్పుడో తనుచేసిన పని కుసుమ జీవితం మీద దెబ్బ తీస్తుందని జన్మలో అనుకోలేదు తనుచేసినపని తనజీవితంతోనే ముడిపడి వుంటుందనుకున్నాడు కానీ ఏమీ తెలియని అమాయకురాలైన కుసుమని వెన్నుపోటు పొడుస్తుందని ఊహామాత్రంగానైనా అనుకోలేదు. రాధాకృష్ణను చూసి కుసుమ నవ్వింది.

"ఇది మా అమ్మ ప్రసాదించిన భిక్ష బాబాయ్. అమ్మను చూడలేదూ? నాకన్న నిబ్బరంగా వుంటుంది. స్కూల్ ఫైనల్ పాసయిన తర్వాత నేను ఇంట్లోనే వున్నాను కదా! అమ్మ రోజూ నాకు భగవద్గీత చెప్పేది. ఎంత అర్థవంతంగా పదం పదం విపులీకరించి వివరించేది! నా శరీరంలో ప్రత్యణువులోనూ ఆగీతా శ్లోకాలు ప్రతిధ్వనిస్తున్నాయి. ఏపరిస్థితిల్లోను ధైర్యం విడవకూడదనే సత్యం నాకుఉగ్గుపాలతోపోసి పెంచింది అమ్మ...ఆమె దేవత బాబాయ్. నిజంగా స్థితప్రజ్ఞ అన్న వ్యక్తి అమ్మే అనిపిస్తుంది...అయినా నేను అమ్మ వివరించిన అర్థాన్ని పూర్తిగా ఆకళింపు చేసుకోలేదు. అదే నా బాధ" అంది కుసుమ.

"అదేమిటి పెదపాపా?"

ఇంత ధైర్యాన్ని చూపి ఇంకా లేదంటుందేమిటీ?

"అవును బాబాయ్. కోరికలకీ, ఇష్టాలకీ అతీతంగా వుండాలి. పైకి ఇంత ధైర్యంగా వున్నాగానీ మనసు చాలా బాధపడుతోంది. అది ఉండకూడదు. మనసు కూడా బాధపడకూడదు. మనసు బాధపడుతోందంటే కోరికలున్నాయన్నమాట. ఆ స్థితిని దాటాలి బాబాయ్ ... కానీ సాధ్యమయేటట్టు లేదు. ... ... "

కళ్లల్లోంచి, మనసులోంచి, గుండెలోంచి దుఃఖం వరద గోదావరిలా పొంగి పొర్లి పైకి వచ్చింది. రెండు గంటల సేపు అణిగివున్న ఆవేశం, ఆవేదన నీటిధారలా పైకి చిమ్మాయి.

రాధాకృష్ణ కదిలిపోయాడు. చిన్నపిల్ల ... బాధపడుతోంది. ఇంక తను ఎన్ని కష్టాలయినా పడి కుసుమని ఒకింటిదాన్ని చేయాలి. ధైర్యంగా నిలిచి పరిస్థితులని చక్కపెట్టాలి. దగ్గరగా వెళ్లి తల నిమురుతూ కళ్లు తుడిచాడు.

"ఛ ... ఛ ... పెదపాపా ఏడవకు. నేనున్నాను, నీకు ఏ విధంగానూ కష్టం కలక్కుండా పరిస్థితి చక్కదిద్దుతాను. వాళ్లని బతిమాలి, విషయం వివరించి వీలయితే అంతా సరిచేస్తాను. నువ్వు ఏడవకు. నేనున్నాను. నా శాయశక్తులా కష్టపడి ఈ వ్యవహారం సరిచేస్తాను. అవసరం అయితే కాళ్లుపట్టుకునయినా సరే ... " ఆవేశంలో ఏంమాట్లాడుతున్నాడో అతనికే తెలీటంలేదు.

కళ్లు తుడుచుకుని నవ్వింది కుసుమ.

"చూశావా బాబాయ్ అమ్మ రంగరించి పోసిన గీతాసారం ఎంతలో మాయమయిందో! అంతే ఈ బ్రతుకులు. మనుషులు" అంది నిరాశగా.

"అలా అనకు పెదపాపా నువ్వెంత గుండె దిటవుతో నిలిచి పనులు చేశావో తెలుసా? సమయానికి కొండలా నిలిచి కర్తవ్యం నిర్వహించావు. నేను చేష్టలుదక్కి నిలుచుండిపోయాను ఆ సమయంలో మొద్దులా. నాకు చాలా గర్వంగావుంది. ఆడపిల్ల ఇలా గుండె ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని అలవరచుకోడం ఎంతేనా అవసరం"

కొంతసేపు ఎవరూ మాట్లాడలేదు.

"పిన్ని లేచిందేమో చూసి నే నింటికి వెళ్లొస్తాను బాబాయ్. అమ్మ ఎదురు చూస్తూవుంటుంది." లేచింది కుసుమ.

నువ్వేమీ దిగులుపడకు పెదపాపా అంతా నేను చూసుకుంటా"నన్నాడు రాధాకృష్ణ లేస్తూ,

"పౌరుషం గలపురుషుని వాళ్లకాళ్ళు పట్టుకునే అవసరం మనకులేదు బాబాయ్. ఎందుకంటే మనమేమీ తప్పు చేయలేదు. తప్పు చేసింది వాళ్లు. సరిదిద్దుకుంటేసరి. లేకపోతే పదిలెయ్." అంది కుసుమ.

రాధాకృష్ణకి ముచ్చటేసింది కుసుమంటే. ఎంత తెలివిగా ఆలోచిస్తోంది?

"అలాగే పెద పాపా"

శారదకి స్పృహ వచ్చింది. కుసుమని చూసి ఏడ్చింది శారద.

"ఊరుకో పిన్నీ. ఇప్పుడేమయిందని? ఈ సంబంధంకాకపోతే మరోటి. అయినా అసలు సంగతేమిటో బాబాయ్ వెళ్లి కనుక్కొస్తాడు. నువ్వు బాలింతరాలివి. కంటతడిపెట్టకూడదు. తెలుసా? చూడు. ఇదిగో బాబు. ఎంతందంగా వున్నాడో చూశావా? అంతా నీపోలికే." అంది కుసుమ నవ్వుతూ మంచం పక్కనున్న బల్లమీద కూర్చుని. రాధాకృష్ణ కూడా నవ్వుతూ "అవును శారదా, చూడు బాబుని. అంతా నీ పోలికే" అన్నాడు.

ఆ రోజే ఆనంద్‌కి, మోహన్‌కి వెంటనే రమ్మని టెలిగ్రాములిచ్చాడు రాధాకృష్ణ.

## 27

టెలిగ్రాము అందిన వెంటనే బయలుదేరి వచ్చేశారు ఆనంద్, మోహన్.

"ఏమిట్రా సంగతి?" అడిగాడు ఆనంద్

గుమ్మంలోంచే" చెప్తాను. ముందు స్నానం, భోజనం కానివ్వండి" అన్నాడు రాధాకృష్ణ.

భోజనాలయింతరువాత ముగ్గురూ పడగదిలో కూర్చునప్పుడు విషయం బైట పెట్టాడు రాధాకృష్ణ. "ఛీ...ఛీ...ఇంత నీచమైన మనుషులుంటారా. ముహూర్తం కూడా నిశ్చయం చేసుకున్న తర్వాత అల్ప కారణానికి వెనక్కి వెళ్లే మనుష్యులుంటారా!" ఆశ్చర్యపోయారు వాళ్లు.

" ఏమిటి కర్తవ్యం ? " మోహన్ అడిగాడు కొంతసేపయాక.

"నాకు కాస్త ధైర్యం చెపుతారని మిమ్మల్ని పిలిచాను ... చెప్పండి, ఏంచేద్దామంటారు."

" వెళ్లి మాట్లాడదాం. " ఆనంద్ అన్నాడు.

" ఫలితముంటుందంటావా ? " మోహన్ సందేహం.

"ప్రయత్నిద్దాం. ప్రయత్నించడంలో తప్పు లేదుగా. ఈ బాపతు మనుషులు డబ్బుకు తక్షణం లొంగుతారు" ఆనంద్ అభిప్రాయం అది.

"అయితే మనం వెడదాం. ఈరోజే"

"ఈ రోజెల్లా కుదురుతుంది. రేపెడదాం" అన్నాడు ఆనంద్.

తండ్రితో చెప్పాడు రాధాకృష్ణ ఆ సంగతి,

"ముగ్గురు వెళ్లడం మంచిది కాదు. ఇద్దరే వెళ్లండి." అన్నాడు వీరభద్రయ్య.

అంగీకారంగా తలవూపాడు కృష్ణ నవ్వుకుంటూ. జరగాల్సింది. జరుగుతుంది ఎందరుంటేనేం? ఎందరు వెళితే ఏం అనుకున్నాడు. అయినా తండ్రి దు చెప్పడం ఇష్టంలేదు. అందుకే 'సరే'న్నాడు.

"మీ ఇద్దరూ వెళ్లండి." అన్నాడు ఆనంద్.

"సరే. ఎవరో ఒకరెళ్లొచ్చు. ఇంతకీ ఎవరి ద్వారా వెడదాం ?" మోహన్ అడిగాడు ...


"లత ఉందిగా అక్కడ. ఆవిడద్వారా వెడదాం"

"లతా ?"

"అవును — ఏం?"

"ఆ ... ఆ ... ఏంలేదు మీరిద్దరూ వెళ్లండి కృష్ణా. నన్ను రమ్మనకు. ప్లీజ్"

అతని ఇబ్బంది మిగిలిన ఇద్దరూ అర్థం చేసుకొన్నారు. (ఇంకా ఉంది)



# కంచికివెళ్ళనికథ

## పురాణపండ రంగనాథ్

రోడ్డుమీద దుమ్ము లేపుతూ, బర్రున వచ్చి, సవిలాసంగా చిన్న కుదుపు కుదిపి ఆగిన ఆకారులోంచి ముకుందరాయ మంత్రివర్యులు చిన్నసైజ్ సంస్థానాధిపతివలె దిగారు. ఆయనతోకూడ జిల్లా పరిషత్ అధ్యక్షుడు సమితుల సామంతులు, యితర బృందారకులు దిగారు.

అది ఆవూరి పంచాయతీ ఆఫీసు. పంచాయతీ సర్పంచి శ్రీమన్నారాయణస్వామి మందీ మార్బలంతో స్వాగతంయిచ్చారు.

ఎండ తళతళలో ముఖం చూచుకొని మురిసే బట్టతల, రాజహంసల రంగు ధిక్కరించే చలువ ఖద్దరు దుస్తులు, అచ్చరాంగనల మందస్మితాన్ని తలదన్నే చిరునవ్వు మోము సర్పంచిగారికి పెట్టని సొమ్ములు. తన బట్టతలను నిమురుకొని 'నా తల సంజీవరెడ్డిగారి బట్టతల ఒక్కటే కదురా — భీమన్నా!' — అని ఆయన అప్పుడప్పుడు ఒళ్లు పడుతున్న మంగలి భీమయ్యను సవిలాసంగా అడుగుతుంటారు.

భీమయ్య చిగిలికళ్లు చిట్లించి 'ముమ్మాటికీనండీ' — అని ఆయనను ప్రశంసిస్తూ నడ్డిమీద రెండు దరువులు వాయిస్తాడు.

అదీ నిజమేమరి ...

స్వాతంత్ర్యం వచ్చి పాతికేళ్లు నిండి, పరిపాలనలోకి వచ్చి అన్ని సంవత్సరాలు పూర్తి అయినాకకూడ నానా యిక్కట్లు పడుతున్న ప్రజలు కాంగ్రెసు నాయకత్వాన్ని గద్దె దించాలని నినాదాలు ఇవ్వడమేగాని యెప్పుడూ ఆ పనికి సాహసించక, చివరకు కాంగ్రేస్‌కే ఘన విజయం చేకూరుస్తున్నట్లు ఆ గ్రామ ప్రజలు సైతం సంజీవరేడ్డిగారి 'క్రాఫు' గల శ్రీమన్నారాయణస్వామిగారినే గత 20 ఏళ్లుగా సర్పంచిని చేసి, ఆ వూరికి మకుటంలేని మహారాజులా పూజిస్తూ వెనుక శాపనార్థాలు పెడుతున్నారు. సదరు సర్పంచిగారికి ఒక్కసారైనా ఎం. ఎల్. ఏ అయి కనీసం కుటుంబ నియంత్రణశాఖ మంత్రియైనా కావాలనే తహతహ మాత్రం చావలేదు, అందుకు తగిన వ్యూహాలను ఆయన యెప్పటికప్పుడు ఆలోచిస్తూనే ఉన్నారు.


ఆ కథ అలా ఉంచుదాం.


అసలు మంత్రివర్యులు ఆ గ్రామానికి మధ్యాహ్నం రెండు గంటలకు రావలసి ఉంది. అన్ని రంగాలలోను విదేశాలను అనుకరిస్తున్న మనం క్రమశిక్షణ, పంక్చ్యువాలిటీ విషయాలలో మాత్రం విదేశాల ననుకరించడం లేదనడానికి నిదర్శనంగా మంత్రిపుంగవులు రెండు గంటలు ఆలస్యంచేసి, ఎట్టకేలకు ఆ గ్రామానికి సాయంత్రం 4 గంటలకు చేరుకున్నారు.

వారు వస్తున్నారని ముందే తెలియడం వలన పంచాయతీ ఆవరణను, కార్యాలయాన్ని శుభ్రం చేయించి, అలంకరించారు. రంగు రంగుల జెండాలు, తోరణాలు కట్టారు. క్రింద కళ్లాపుజల్లి రంగవల్లులు తీర్చిదిద్దారు. అక్కడక్కడ పూలరేకులు చల్లారు.

మీటింగ్ జరిపే నిమిత్తం పెద్ద స్టేజీ కట్టారు. పెద్దపెద్ద పరుపులువేసి పైన చక్కటి దుప్పట్లు పరిచారు. ఆపైన ముఖమల్ బాలీసులు ఉంచారు. సభాంగణమంతా సుగంధం వెదజల్లే ఖరీదయిన అగరు వత్తులు వెలిగించారు. పన్నీరు జల్లారు. చిన్నసైజు నాయకులు పంచాయితీ సభ్యులు, అత్తరులు రాసుకున్నారు. పందిరి అంతా విద్యుత్‌దీపాలతో మెరిసిపోతోంది. మంత్రివర్యుల గజశరీరం చెమట చెమర్చకుండా ఫాన్లు గిర్రున తిరుగుతున్నాయి.

బ్యాండ్‌మేళం, వెనుక వేదపఠనం, వెనుక






CMVS. 95/R 234. TL

* సిఫారసు చేయబడిన అధికతమ చిల్లర ధర (స్థానిక పన్నుల అనుపాతం)

'లబాలికల పూలక్షైవారాలతో మంత్రిగారికి
ంతో ఖరీదయిన స్వాగతం యిచ్చారు
ర్పంచిగారు.

అవును మరి. రాజాధిరాజులు, మొగలు
దుషాలు, ఆంగ్లపాలకుల హస్తాల నుండి
రత స్వాతంత్ర్యలక్ష్మిని విముక్తం చేసిన
ంగ్రెస్ సామంత ప్రభువులకు అమాత్రం
్వగతం లభించకపోతే యెట్లా ?

మంత్రి పదవిలోకి వచ్చిన తర్వాత ఆయన
ా గ్రామానికి రావడం యిదే ప్రథమం.
ప్పటికి ఆయన మంత్రియై మూడు సంవత్స
లయింది. ఈ మూడు సంవత్సరాలలోను
ిడతెరిపిలేని సన్మానాలవల్ల, పర్యటనకార్య
్రమాలవల్ల రకరకాల సంస్థలకు, భవనాలకు,
వతి వాదలకు ప్రారంభోత్సవాలు, శంకు
్థాపనలు చేయవలసిరావడంవల్ల మంత్రిగారికి
ూ గ్రామంవైపు కన్నెత్తి చూడడానికి తీరిక
లేకపోయింది.

మంత్రిగారి దృష్టిని యీ గ్రామంవైపు
్ళించాలనే కుతూహలంతో కాబోలు యీ
ేడు కాటకం ప్రబలింది. సర్వత్రా దుర్భిక్ష
రిస్థితులే విలయతాండవం చేస్తున్నాయి.
్రష్ట్రంలో ఏర్పడిన కరువు గురించి వాస్తవ
ిషయాలను తెలుసుకొని, సహాయ కార్య
్రమాలు అమలు జరపడానికై మంత్రి
ండలి వివిధ జిల్లాలకు కరువులేకుండా
్యటన జరుపుతోంది.

ప్రస్తుతం ఈ గ్రామం వచ్చిన మంత్రి
ుంగవుల పర్యటనలకు కరువు లేదు. స్వాగత
న్మానాలకు కరువులేదు. రహస్యంగా ధనాన్ని
ప్పుకోవడంలో కరువులేదు. అసలు కరువుకు
కరువులేదు.

స్వాగతసత్కారాల అనంతరం మంత్రిగారు
సుఖాసీనులయారు. పక్కన పదిమంది
చేరారు.

'ఏమండీ ! ప్రెసిడెంటుగారూ ! మీ
గ్రామంలో కరువు పరిస్థితి యెలా ఉంది ?'—
మంత్రివరేణ్యుల మొదటి ప్రశ్న.

'ఏం చెప్పమంటారు ? సర్వే సర్వత్ర
కరువే !'—సర్పంచిగారు సవినయంగా మనవి
చేశారు.

'ఈ వూరుకు అందజేసిన సహాయ కార్య
క్రమాల వివరాలు యేమిటి ?' మంత్రిగారు
ప్రక్కన ఉన్న అధికారిని ప్రశ్నించారు.


సదరు అధికారి ఒక ఫైలు పేజీలు టక
టక తిప్పి 'ఇదండి ... రికార్డ్'—అని ఆ

# కంచికి వెళ్లని కథ

వివరాలు నమోదు చేసినకాగితం మంత్రిగారికి
చూపించాడు. ఆయన కళ్లజోడు సవరించు
కొని ఫైలు పరిశీలించారు.

'చూడండి ప్రెసిడెంటుగారూ ! పొదుపు
అవసరం... అవసరం... అని మన జాతీయ
నాయకులు పదే పదేనొక్కి చెప్పడంలో అంత
రార్థం యిప్పడైనా అర్థం చేసుకోండి.
గ్రామంలో నీటిని చాల పొదుపుగా వాడు
కోవాలి. ఇదే విధంగా విద్యుత్ వినియోగంలో
కూడా జాగ్రత్త పాటించాలి'—అని మంత్రి
వరేణ్యులు సర్పంచిగారికి తత్వోపదేశం చేశారు.

'ఈ విషయాలు మేం ముందునుంచి
అమలు పరుస్తున్నాం. ఇవాళ మీరు వస్తు
న్నారని కరెంటు విడుదల చేశారు. కాని
లేకుంటే అసలు యీవేళల్లో కరెంటు ఉండ
దండి' సర్పంచిగారు యింకా ఏదో అన



బోయారు కాని మంత్రిగారు కలిగించుకొని
యిలా అన్నారు.

'నాకు తెల్సు. మీరు చెప్పకండి. నేచెప్పేది
వినడం. ప్రశ్నలకు బదులు చెప్పడం అదే మీ
వంతు'—

మంత్రిగారు పరీక్షాధికారిలా ఫోజ్
పెట్టారు. సర్పంచిగారు రానున్న ఎన్నికలలో
పార్టీ టిక్కెట్టు యివ్వరేమోనన్న భయంతో
తను విమర్శించాలనుకున్న అన్నింటిని ఉప
సంహరించుకున్నారు. లేకపోతే ప్రభుత్వాన్ని,
ప్రభుత్వ విధానాలను ముంజేలు చెలిపినట్లు
చెలిపేసేవారే. ఆ

'ఇక్కడ పంటలు యెలా ఉన్నాయి ?'
మంత్రిగారి రెండవ ప్రశ్న.

'ఫర్వాలేదండి. ఎకరాకు 20 బస్తాలు
పండే భూములలో 10 పండాయండి. చాల
నష్టం వచ్చింది. శిస్తు రెమిషన్ యిప్పించే
యేర్పాట్లు చేయిస్తారని మా ప్రజలందరూ

ఆశతో ఉన్నారండి' అని ప్రెసిడెంటుగారు
వినయ విధేయతలతో వినతి పత్రం సమర్పిం
చారు.

'కాని యీ ఫిర్కాలో ఎకరాకు 18
బస్తాలు పండినట్లు రెవిన్యూ లెక్కల్లో
ఉంది. మేం తెలుసుకున్నాం.'' అని మంత్రి
గారు పక్కనఉన్న అధికారివైపు చూశాడు.
ఆ అధికారి ఫైలు తెరిచి యివ్వబోయాడు.
సర్పంచిగారు ఎం. ఎల్. ఎ. టిక్కెట్టు
యివ్వరన్న భయంతో మధ్యలోనే కలిగించు
కొని 'మొత్తంమీద నష్టం హెచ్చుగానే
ఉందండి. ఏదో కొంతమందికి ఫర్వాలేదంతే.
కాని యీ ప్రాంతంలో పంపింగ్ స్కీమ్
పెట్టే రైతులకు మహోపకారం చేసినట్లే'—
అని సర్పంచిగారు కవరు అందించారు.

అందులో దరఖాస్తు ఉందో, మారక
ద్రవ్యం ఉందో యెవరికీ తెలియదు. కాని
అక్కడచేరిన ప్రజలు మాత్రం ఆ కవరులో
'దరఖాస్తు ఉంది' అని నిర్ణయించుకున్నారు.

మంత్రిగారు మొదటయిచ్చిన దరఖాస్తును
ప్రక్కనున్న అధికారికియిచ్చి కవరును
మాత్రం చలువకళ్ళద్దాలు లాల్చీ జేబులో
అదుక్కు తోసేశారు

తమ పని తొందరగా చేయడానికే ఆయన
అలా చేశారని ప్రజలు సంబర పడ్డారు.

అనంతరం ఆయన ప్రజల నుద్దేశించి
యిలా అన్నారు.

'ప్రియ జనులారా ! రైతు సోదరులారా.
మీ రందరూ మావారు. మేం మీవారం.
మీ సమస్యలు మావి. మా కష్టసుఖాలు మీవి.
పరస్పర సహకారం ఉన్ననాడే మనవల్ల
దేశంలో ఏర్పడుతున్న సమస్యలను పరిష్క
రించుకోగలం. ఇక మీ దరఖాస్తులు పరిశీ
లించి, హెచ్చు నిధులు కేటాయించేటట్లు
ముఖ్యమంత్రి గారికి సిఫారసు చేస్తాను. ఈ
ప్రాంతంలో యిక కరువు రాకుండా పాటు
పడతాను. జైహింద్ !'

దానితో అందరూ సంతృప్తులయారు.
సర్పంచిగారు మంత్రిగారికి జైజై నినాదాలు
చేయించారు.

అనంతరం ఆ సభలో అధికార ప్రతి
నిధులు కరువు నివారణకు ప్రభుత్వం గైకొన్న
చర్యల గురించి ఏకరువు పెట్టగా, అనధికార
ప్రతినిధులు, మైకు దొరికితే చాలు మాటలా
డాలనుకొనే కొందరు ప్రభుత్వ వైఖరిని
విమర్శిస్తూ మాట్లాడారు. అందరి ప్రసం
గాలు అయిన పిదప మంత్రిగారు మరల ఒక


మీ పిల్లలకి కాల్షియం శాండోజ్
ఎందుకు ఇవ్వాలి ?
32 గట్టి పళ్లకోసం.
పటిష్టమైన ఎముకల కోసం!
ఎముకలు, పళ్లు పటిష్టంగా పెరగాలంటే కాల్షియం ముఖ్యావసరం. అందువల్ల, పెద్దల కన్న పిల్లలకు రెట్టింపు కాల్షియం కావాలి. అందుకే, మీ పిల్లలకి కమ్మని, రాస్‌బెర్రీ రుచి కలిగిన కాల్షియం శాండోజ్ యివ్వండి.
గట్టి పళ్లు, పటిష్టమైన ఎముకల కోసం, రోజుకు కేవలం 4–6 కాల్షియం శాండోజ్ బిళ్లలు యిస్తే చాలు. అంతేకాదు, విటమిన్లు సి, డి మరియు B12తో అది పుష్టివంతం చేయబడింది.
కాల్షియం-శాండోజ్®
ప్రతి రోజు ప్రతివారికి
SANDOZ
200, 50 బిళ్లల సీసాలలోనూ, సిరప్ రూపంలోనూ లభిస్తుంది.
పెరుగుదలకు కాల్షియం
కాల్షియం తీసుకున్న పిల్లలు, కాల్షియం తీసుకోని వారికన్న, 4 నెలలలో చాలా ఎక్కువగా ఎదిగారని శాస్త్రీయ పరిశోధన రుజువు చేసింది.
ముఖ్యమైన అన్ని మందుల దుకాణాల్లోనూ లభిస్తుంది.
dCP/CS/7a. Tel




పారి గొంతువిప్పి, గంభీరంగా, విషాదంగా, అనునయంగా, ఆశాజనకంగా సందేశం యిచ్చేటప్పటికి జనం పాపం అప్పుడే కరువు తీరిపోయిందన్నట్లుగా కరువుతీరా కరతాళ ధ్వనులు చేశారు.

అనంతరం ఆహ్వానితులకు విందు జరిగింది. ప్రత్యేకాహ్వానితులు కనుక విందులో కూడా అన్ని వంటకాలు ప్రత్యేకంగానే చేయించారు.

మంత్రిగారు కరువు గురించి దీర్ఘంగా ఆలోచిస్తున్నట్లు కృత్రిమ భంగిమలో కూర్చుని, విందు మాత్రం పసందుగా ఆరగిస్తున్నారు.

"మంత్రివర్యా! యీ విందు, ఆర్భాటం చూసి కరువు లేదనుకోనేరు. మా ప్రజలకు మీపై గల అభిమానానికి కరువు లేదనడానికి నిదర్శనమే యీ విందు అంతే... అంతే..." అని సర్పంచిగారు ఛలోక్తి విసిరారు.

అప్పుడు మినపసున్ని తింటున్న మంత్రిగారికి పలకమారింది. అయినా ఆయన తమాయించుకొని, పుక్కెడు సీమతీర్థం పుచ్చుకొని "ఈసున్ని ఎక్కడ చేయించారు?" అని ప్రశ్నించారు.

సర్పంచిగారి గొంతులో పచ్చి వెలక్కాయ పడ్డట్లయింది.

ఆ రోజు ఉదయం మజ్జిగచేసి తీసిన వెన్న కాచి, అంతకన్న కొంచెం ముందుగానే మినుములు వేయించి, జాగ్రత్తగా విసిరించి, తయారు చేసిన మినప సున్నికి యీయన వంకలు పెడ్తాడేమిటి? అనే భయం. మినప సున్నిలో నెయ్యితక్కువై గొంతుక్కు అడ్డం పడ్డందువల్ల కినుక వహించిన మంత్రివర్యులు తనపై ఆగ్రహిస్తారేమోనన్న జంకు ఆయన్ను

# కంచికి వెళ్లని కథ

ఉక్కిరి బిక్కిరి చేశాయి. సర్పంచిగారు తమాయించుకొని బదులుచెప్పే లోపల మునసబు గారు అందుకున్నారు.

'ఏం బాగాలేదా?' అని ప్రశ్నించారు.

'చాల బాగుంది. నెయ్యి మహా కమ్మగా ఉంది.' — మంత్రిగారు ప్రశంసించారు.

'సీమ సరుకులు తినే తమకు యివి రుచించడం మా అదృష్టం' — అని సర్పంచి గారు గాలానికి గుచ్చిన వానపాములా కుదించుకుపోయి వినయం ప్రదర్శించారు.

మంత్రిగారు హుందాగా నవ్వారు. అది తనకు అభినందన పత్రం అనుకొని సర్పంచి గారు వానాకాలంలో ఆవూరి పల్లపు వీధులలో నీరు పొంగేటట్లు పొంగిపోయారు.

"అలా దిష్టిబొమ్మలా చూస్తూ వుండకపోతే యింటికివెళ్లి డబ్బాతో సున్ని వుండలు తీసుకురారాదు... మంత్రిగారు వెళ్లే టయిమవుతోంది!' — మంత్రివరేణ్యుల ఆంతరంగిక బృందారకుడొకడు సర్పంచిగారికి పరస్పర సహకారోపనిషత్ బోధించాడు. సర్పంచిగారు మౌనంగా వెళ్లిపోయారు.

మనసారా అభినందిస్తూ కడుపారా విందు ఆరగించి మంత్రిపుంగవులు సన్నగా త్రేన్చి 'ఆకలివల్ల యిక యెవ్వరూ చావకూడదు.' అని ముఖ్యమంత్రిగారు శాసనసభలో చేసిన గంభీర ప్రకటనను, శ్రీలంక పర్యటనలో ప్రధానమంత్రి 'భారతదేశంలో ఆకలి చావులు లేవు' అని వాక్రుచ్చిన దివ్యవాణిని జ్ఞప్తికి తెచ్చుకొని, అదే పైకి చెప్పారు. అక్కడి జనం అందరూ 'అవును' అని 'డంబ్ డ్రివెన్ కాటిల్' వలె తల వూపారు.

విందు అనంతరం యిష్టాగోష్టిగా అక్కడ చేరిన పంచాయతీబో[illegible]లను, సమితి సామంత ప్రభు[illegible], జిల్లా పరిషత్ పాలనాధికారులను ఉద్దేశించి అమాత్యశేఖరులు ఒక సందేశం యిచ్చారు.

'దేశ ఆర్థిక ప్రగతికి అడుగడుగునా అవరోధాలు కల్పిస్తున్న అభివృద్ధి నిరోధక శక్తులు, సంకుచిత స్వలాభపరులు పాలక పక్షాన్ని అప్రతిష్టపాలు చేయాలని దేశంలో కరువు విలయతాండవం చేస్తోందని దుష్ప్రచారం చేస్తున్నారు—అంతేకాక యెందరో ప్రభుత్వాన్ని కించపరచాలని చచ్చిపోతున్నారు. అలాంటివారిపట్ల అందరూ అప్రమత్తులై ఉండాలి'—

ఈ సందేశం యిచ్చి ముంగిట నిలిచిన కారులోకి ఎక్కారు మంత్రిగారు. తల లోపల వుంచి, చేతులు బయటకు పెట్టి నమస్కరించారు. కారు కదలబోతుండగా స్టీల్ బిందెలో భద్రపరచిన మినపసున్ని ఉండలతో సర్పంచి గారు కూడా యెక్కారు. కారు సుతారంగా కదిలింది. వెనుక జనం కళ్లలో దుమ్మువడింది.

* * *

ఇక్కడితో కథ కంచికి వెళ్లలేదు. మలుపు తిరిగిందంతే.

ఆ రోజు రాత్రి పన్నెండు గంటలకు సర్పంచ్‌గారు సవిలాసంగా యింటికి చేరారు. ప్రక్కన చేరిన భార్య చెవిలో ఆయన రహస్యం చెప్పారు.

'ఈ వైశాఖ మాసంలో అమ్మాయి పెళ్లి చేసేస్తాను.'

ఆవిడ 'అవాక్'అవబోయి, భర్త రాజకీయ చతురతను ఆకళింపు చేసుకొన్నమహాయిల్లాలు కనుక యేదో ఒకటి అనాలి కనక ఒక ప్రశ్న వేసింది. ఆ ప్రశ్నకు బదులు చెప్పి ఆయన తన ప్రయోజకత్వానికి పొంగిపోతారని ఆమెకు తెలుసు.

"ఈ కరువు రోజుల్లో యెలాగండి? అందులో మీకు జిల్లాలో బోలెడు పేరాయె? కనీసం పాతికవేలన్నా కావాలి."

"పంపింగ్ స్కీమ్ ఏర్పాటు చేయించే నిమిత్తం వసూలుచేసిన నిధిలో మంత్రిగారి వాటాపోను అమ్మాయి పెళ్లికి పదివేలు ముట్టింది. ఆ స్కీమ్ పనిని మంత్రిగారి బావమరిదికి కాంట్రాక్టు యిస్తే మరో 10 వేలు యిస్తారు. అదీ కథ"—అంటూనే సర్పంచిగారు అంతవరకు రహస్యంగా దాచి వుంచిన కవరును ఆమెకు అందించాడు.

ఆమె నవ్వింది.— ఆయనా నవ్వారు. ఆ యిద్దరి నవ్వులే కాదు...ఈ దేశంలో అధికార పక్షానికి కొమ్ము కాస్తున్న అందరి నవ్వుకు ఒకటే అర్థం.


ఇక్కడ నిరుద్యోగులకు కరువులేదు. అధిక ధరలకు కరువులేదు. ప్రసవాలకు, ప్రలోభాలకు కరువులేదు. రాజకీయ నాయకులకు, మంత్రి పుంగవులకు కరువులేదు.

మరి కరువు?

ఈ దేశానికి సంపదగా తరతరాలుగా వస్తున్న సామాన్య ప్రజలకే కరువు.

కథ కంచికి వెళ్లనంటోంది మరి! ●




ఆరెంజ్ సువాసన మనసుకు విందు,
కమ్మని రుచి మరెంతో పసందు!

రుచులు చిందేది.
కమ్మదనాలు విరిసేది.
ఉత్సాహాన్ని పెంచేది.
దాహాన్ని తీర్చేది.
ఉత్తేజాన్నిచ్చేది.

గోల్డ్ స్పాట్®
అందరూ కలిసినప్పుడు
ఆనందోత్సాహాలనిచ్చేది !

పుట్టిన రోజులైనా స్కూలు రోజులైనా
శెలవు రోజులైనా ఆటలాడుకునే రోజులైనా
మరి పరీక్షల రోజులైనా—
ఏ రోజైనా సరే మరపురాని
మధురమైన రోజుగా మార్చేందుకు
బేషైనది మరి గోల్డ్ స్పాట్!

Gold Spot

® రిజిస్టర్డ్ ట్రేడ్ మార్క్.
ఆరెంజ్ కమ్మదనాలు గల
'గోల్డ్ స్పాట్' ఆమోదింపబడిన
సువాసనలు, రక్షణ పదార్థాలు కలది.

AIYARS-PB.10 TL

# బంగారుకలలు

## యద్దనపూడి సులోచనారాణి

(గత వంచిక తరువాయి)

ముసాబాయిగారు వన్ను ఆయనకి పరిచయం చేస్తూ, "ఈ అమ్మాయేనండీ నేను చెప్పిన సరోజ! లా మంచి డాన్సర్!" అన్నారావిడ.

"మీరు చెప్పండి నేను వచ్చిన పని." అన్నా యన.

జమునాబాయిగారు నాతో చెప్పారు.

"చూడు సరోజా! వీళ్ల హోటల్ చాలా సిద్ధి చెందింది! దానికి ఫారెన్ టూరిస్టులు ాడా చాలామంది వస్తూంటారు! దత్తుగారు, న్ని హోటల్స్‌లో, లాగా క్యాబ్రే పెట్టటానికి యిష్ట పటంలేదు! మన దేశానికి సంబంధించినవి, ాచిపూడి, మణిపురి, కథక్, యిలా రకరకాల న్సులు, రోజు కొకటి చేయించాలని అనుకుంటున్నా ట! నువ్వు ఒప్పుకుంటానంటే, ఆయన ఎగ్రి ంట్ వ్రాస్తా నంటున్నారు!"

"ఆ డాన్సులన్నీ నాకు రావే!" అన్నాను.

"నువ్వు అసలు ఒప్పుకుంటే, అవన్నీ నేర్పే ర్పాట్లు వాళ్లే చేస్తామంటున్నారు."

"నేను ఆలోచించి చెబుతాను!" అన్నాను ందేహంగా.

"అలాగే! మీరు జమునాబాయిగారికి చెబుతే, విడ నాకు ఫోన్ చేస్తారు. ఆల్‌రైట్! వస్తాను." ంటూ ఆయన లేచాడు. ఆయన వెళ్లేముందు న్ను చూస్తూ, "నన్ను డిసప్పాయింట్ చేయరని మ్ముతాను." అనేసి వెళ్లిపోయాడు.

"హోటల్లో డాన్సా!" ఆయన వెళ్లిపోయిన ర్వాత జమునాబాయిగారితో బెరుకుగా అన్నాను.

"ఫర్వాలేదమ్మా! నిన్ను ఆయన చేయమం ోంది అసభ్యకరమైన అర్ధనగ్న నృత్యాలు కాదుగా! ప్పేంలేదు! నువ్వు యింకా డాన్సులో ఎంతో అభి ద్ధికి వచ్చే అవకాశం వచ్చింది. దత్తుగారు నాకు ప్పగానే, నాకు నువ్వు గుర్తుకు వచ్చావు. అందుకే బురు చేసాను." అన్నారావిడ.

దత్తుగారు ఎగ్రిమెంట్ వ్రాస్తానన్న వివరాలు విడ నాకు చెప్పారు.

నెలకి వేయిరూపాయలు జీతంట! వుండ టానికి వాళ్లే యిల్లు యిస్తారు! ఆవిడ నన్ను యీ సువర్ణావకాశం చెయిజార్చుకోవద్దని చెప్పారు. నేను ఆలోచించి చెబుతానని వచ్చేసాను!

నేను సుదీర్ఘంగా ఆలోచించాను! కానీ అది ఎంత మంచి అవకాశం అయినా, నాకు ఎలాగో అనిపించింది! హోటల్లో డాన్స్ అంటే బెరకుగానే వుంది!

ఇలా వుండగా రంగయ్య ఆరోగ్యస్థితి నానాటికీ దిగజారసాగింది. వీధి చివరన మేం చూపిస్తున్న డాక్టర్, యిక నావల్ల కాదని, పెద్ద డాక్టర్‌కి చూపించమని హెచ్చరించాడు. పెద్దడాక్టర్‌ని సంప్ర దించాలంటే డబ్బుకావాలి! యింట్లో గడవటం కూడా చాలా కష్టంగావుంది! మంగమ్మ చేస్తున్న వుపవాసాలు పాపకి చాలీ చాలని తిండి నన్ను ఒక నిర్ణయానికి రమ్మనమని వేధించసాగాయి!

ప్రస్తుతానికి ఏదో ఒక వుపాధి! ముందు రంగయ్యకి వైద్యం చేయించాలి! ఆవిధంగా పరిస్థి తుల వత్తిడివల్ల, నేను సంకోచం చంపుకుని, ఎగ్రి మెంట్ చేయటానికే నిశ్చయించుకున్నాను! పోనీ ఈరూపంగానైనా నా పాప సుఖంగా పెరగనీ! అనిపించింది.

జమునాబాయిగారి ముందే నేను ఎగ్రిమెంట్ మీద సంతకం చేశాను! దత్తుగారు నన్ను అభినం దిస్తూ ఒక నెలజీతం అడ్వాన్స్‌గా యిచ్చారు!

ఆడబ్బు చూడగానే నా మనసు తేలిక పడ్డట్టుగా అయింది! మాదరిద్రం తీరిపోయింది అనుకున్నాను.

డబ్బు చేతికి రాగానే, సరాసరి ఆ పెద్దడాక్టరు గారి దగ్గరకి వెళ్లి ఆయన్ని రంగయ్యని చూపించ టానికి యింటికి తీసుకువచ్చాను!

కాని, అప్పటికే ఆలస్యం అయిపోయింది! పెద్దడాక్టర్‌ని తీసుకువచ్చాను యిక ఫర్వాలేదు అన్న నా ఆశ దురాశే అయింది!

డాక్టర్‌గారు వచ్చేసరికే రంగయ్యకి ఆఖరి క్షణాలు సమీపించాయి. డాక్టర్‌ని వెంటపెట్టుకుని వచ్చానని, యికనీకేం భయంలేదని నేను అంటుంటే రంగయ్య కళ్లలో ఆరిపోవటానికి సిద్ధం అవుతున్న జీవం ఆఖరి చూపు అన్నట్టుగా కృతజ్ఞతగా చూసింది!

"అమ్మా! పాపని ఎలా సాకుతావో! నేను లేకుండా ఎలా బ్రతుకుతారో మీరు. ముసిలిది జాగ్రత్తమ్మా" అన్నాడు ఆఖరిమాటలుగా, నాకు చెప్పలేని దుఃఖం వచ్చేసింది. రంగయ్య నన్ను కష్టసమయంలో ఆదుకుని, రెక్కలు ముక్కలు చేసుకుని శ్రమపడి నన్ను బ్రతికించాడు! అతని ఋణం తీర్చుకునే అవకాశం చిక్కేసరికి అతను లేకుండా వెళ్లిపోయాడు! నాచేతిలో డబ్బు అతని అంత్య క్రియలకి మాత్రమే వుపయోగపడింది.

ఆ విధంగా జీవితం అడుగడుక్కీ నన్ను కాటు వేసింది రవీ! నాలాటి బాధలు యీ ప్రపంచంలో ఏ ఆడపిల్లకీ వద్దు! శేషగిరి నన్ను సగం ప్రాణంతో యింట్లోంచి తరిమేస్తే, యీ లోకం నన్ను పూర్తి ప్రాణం హరింపచేసి, జీవన్మృతురాలిని చేసింది! నా ధ్యేయం ఒక్కటే! పాపని పెంచి పెద్ద చేయటం! నాకీ జీవితం ఎంత ముళ్లకంపగా వున్నా, ఎంత నిట్టూర్పులమయం అయినా, నా చిన్నారి పాపకోసం, చిరు నవ్వుతో భరించటం అలవాటు చేసుకున్నాను. అందుకే సరోజని నా గుండెల్లో సమాధి చేసి, రోజీగా, నవ్వుతూ, ఈ లోకం ముందు ఆడుతూ, దాన్ని ఆడిస్తూ, బ్రతుకు ఆటగా మార్చుకున్నాను! హోటల్ డాన్సర్‌గా చేరిన తర్వాత నాకు దేనికీ లోటులేని మాట నిజమే! కానీ నేనంటే ఎవరికీ గౌరవం లేదు!

ఇన్ని కష్టాలు పడిన తర్వాత బ్రతకటం దేనికి అని నువ్వు అడగవచ్చు! ప్రాణం తీసుకోటానికి మార్గమే దొరక్కపోయిందా అని ప్రశ్నించవచ్చు! కానీ — నిజం చెబుతున్నాను! పాప పుట్టిన తర్వాత నేను చావు గురించే ఆలోచించలేదు! పాపని కన్న తల్లిగా, దాన్ని అనాధ చేయటానికి నా మనసు అంగీ కరించలేదు. జీవితం యింత కింత రెట్టింపు భార మైనా, సమస్యలమయం అయినా, ఎదురు తిరిగి, పోరాడి బ్రతకటానికే నిశ్చయించుకున్నాను! నా జీవి తానికి వూపిరి పాప! నా జీవనానికి వెలుగు పాప! దానికి తల్లిని అని చెప్పుకోవటం కూడా యిష్టం లేదు! చెప్పుకోవటం లేదు! ఆంటీ అని పిలిపించు కుంటున్నాను. ఎందుకో తెలుసా? పాప పెరిగి పెద్ద దైతే, ఎవరూ లేని తనని దగ్గరకు తీసి, ఏ లోటూ లేకుండా పెంచానని అనుకుంటే, నామీద గౌరవం, అభిమానం కలుగుతాయేమో నని ఆశపడుతున్నాను! రవీ! ఇదీ జరిగిన కథ! పాపమీద ఒట్టేసి చెబు తున్నాను! యిందులో ఒక్క అక్షరం కూడా —" సరోజ మాట పూర్తి చేయలేకపోయింది. కన్నీళ్లు జల జలా రాలినాయి.

"అబద్ధం లేదని నేను నమ్ముతున్నాను!" రవి మధ్యలోనే అన్నాడు. "సరోజా! విషయం తెలుసుకో

**జరిగిన కథ: 7** రవి, వేణు పురుషోత్తంగారి కుమారులు. సరోజ, డాక్టర్ ప్రసాద్‌లు కూడాపురుషోత్తంగారివద్ద పెరిగారు. స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్‌లో ఉద్యోగానికి హైదరాబాద్ వెళ్లిన రవి పురుషోత్తంగారి చిన్ననాటి స్నేహితుడు రాజారావుగారినీ, వారమ్మాయి జ్యోతి మొదలైనవారిని కలుసుకుంటాడు. వారి సలహాపై ఫ్రూట్ కేనింగ్ ఇండస్ట్రీ ప్రారంభించ నిర్ణయిస్తాడు. ప్రేమించిన శేషగిరిచే మోసగింపబడి ఆత్మహత్యకు పూనుకున్న సరోజ ఎలా క్లబ్ డాన్సర్‌గా మారిందీ రవికి చెప్తూంటుంది.

కుండా, ఆవేశంతో తొందరపడి మాటలు అన్నందుకు నన్ను మన్నించు!" అతని కళ్లలో నీళ్లు తిరిగి వున్నాయి. దగ్గరకి వచ్చి సరోజ కన్నీళ్లు తుడిచాడు. "ఎంత పని జరిగింది! చిన్నతనంతో, తెలియకుండా, ఒక పొరపాటు చేసినందుకు యిన్ని కష్టాలా! అయిన వాళ్లం వుండికూడా నిన్ను ఆదుకోలేకపోయాం!" అన్నాడు బాధగా.

"అది నా దురదృష్టం రవీ!"

"ఆరోజు బ్రిడ్జిమీద నుంచి అమ్మాయి పడి పోతే నువ్వే అనుకున్నాం! సరే! జరిగిందేదో జరిగింది! పాప ఎక్కడ?"

"మంగమ్మ దగ్గర పెరుగుతోంది. యిక్కడికి దగ్గరగా వున్న పల్లెటూరులో మంగమ్మ అక్క వుంది. అక్కడ వుంటున్నారు."

"అలాగా! అయితే నేను మళ్లీ వస్తాను. పాపని పిలిపించు"

"రవీ! ఒక్క ప్రార్థన!"

"ఏమిటి? చెప్పు?"

"నేను రోజీగా బ్రతుకుతున్న విషయం ఎవరికీ తెలియనీయవద్దు! ముఖ్యంగా నాన్నగారికి! యిది వింటే ఆయన భరించలేరు."

"అలాగే సరోజా!"

"మనం అపరిచితుల్లాగానే వుందాం! తెలిసిన వాళ్లం అంటే నా గతచరిత్ర అంతా బైటకి వస్తుంది!"

రవి నిట్టూర్పు విడిచాడు.

"సరే! నీయిష్టం! నీకోరిక ప్రకారమే గానీ" అన్నాడు.

## 17

చిదంబరం మాటమీద నమ్మకంతో రవి, తండ్రికి నచ్చచెప్పి, వేణుని తీసుకువచ్చి, వాళ్ల యింట్లో వుంచాడు. రవి, వేణు ఖర్చులకని, "ఇది వుంచు మామయ్యా" అంటూ కొంత డబ్బు తీసి ఆయన చేతిలో పెట్టాడు.

"ఎందుకులేరా? నాకేం పరాయివాడివా?" అంటూనే చిదంబరం ఆ డబ్బు తీసుకున్నాడు. రవి వేణుని, పిచ్చివేషాలు మాని, శ్రద్ధగా చదువుకోమని, మామయ్య చెప్పినట్లు వినమని, హెచ్చరించి వెళ్లాడు.

షోకిల్లా, మాటలపోగు అయిన వేణుకి, ఆడ పిల్లల గాలి సోకితేనే చదువుమీద ధ్యాస నిలవదు! యింట్లో వయసువచ్చిన పిల్ల రాధ వుండటంతో, అతనికి పరమానందం అయింది. పుస్తకం ముందు పెట్టుకుని కూర్చోగానే, రాధ చేతి గాజుల చప్పుడో, పాదాల పాంజేబుల ధ్వనో — అతని తలతో దూరి కలవరపెడుతూ వుండేవి.

చిదంబరం ఇంట్లో వున్నప్పుడు, బుద్ధిమంతుడిలా, వంచిన తల ఎత్తకుండా వుండే వేణు, ఆయన కాస్త కనుమరుగు అయితే చాలు! — రాధ వెనక చేరి, సినిమాల కబుర్లు చెప్తూ, నవ్విస్తూ వుండేవాడు. సహజంగా బెరుకు స్వభావం గల రాధ అతని చనువుని ప్రోత్సహించేది కాదు.

ఒకటి రెండుసార్లు చిదంబరం వేణు ధోరణి పసిగట్టకపోలేదు. వేణుని ఏమీ అనకుండా రాధని పిలిచి తలవాచేట్లు చివాట్లు వేసేవాడు. "పెళ్లి గావాల్సిన పిల్లవి. పిచ్చివేషాలు వేయకు" అంటూ మందలించాడు. చిన్నకూతురు చిట్టిని రహస్యంగా, చాటుకి పిలిచి, తను యింట్లో లేనప్పుడు అక్కయ్య వేణుతో ఏం మాట్లాడుతుందో అంతా చెప్పమని, నిఘా వేయించాడు.

ఆరోజు మధ్యాన్నం — భోజనంచేసి చాపమీద పడుకున్న చిదంబరం లేచి పంకెన వున్న చొక్కా తీసుకుని వేసుకోసాగాడు.

"ఎక్కడికి నాన్నా? ఇప్పుడు బైలుదేరావు?" అంది రాధ.

"ఏం తోచటంలేదమ్మా! మంగరాజు వున్నాడేమో! కాసేపు బాతాఖానీ వేసివస్తాను" అని వెళ్లాడు.

చిదంబరం వెళ్లిన పది నిముషాలకి వేణు యింటికి వచ్చాడు.

"అదేమిటి బావా! అప్పుడే వచ్చేసావేం?" అంది చిట్టి.

"మా లెక్చరర్ ఒకడు చచ్చి మాకు శలవు యిచ్చాడుకానీ, నువ్వు వెళ్లి మీ అక్కయ్యని మంచి నీళ్లు పట్టుకురమ్మని చెప్పు." అన్నాడు.

మంచినీళ్లు పుచ్చుకుని చిట్టే వచ్చింది.

"నువ్వు తెచ్చావేం? మీ అక్కయ్య ఏమైంది?" అన్నాడు.

"వంట యింట్లో బియ్యం ఏరుతోంది. అక్కయ్య పని చేస్తోంది కదా అని నేను తెచ్చాను." అంది.

"నాన్న ఎక్కడ?"

"మంగరాజుగారింటికి వెళ్లాడు." చిట్టి గచ్చకాయలు తెచ్చుకుని అక్కడ కూర్చుని ఆడసాగింది. వేణు లేచి వంట యింట్లోకి వచ్చాడు.

"రాధా —" అతను పిలవటం పొంతం అవనే లేదు. చిట్టి గచ్చకాయలు ఆడటం మానేసి అక్కడకు వచ్చింది.

"ఏమిటి బావా?" అంది రాధ.

"ఏం లేదు. తల నొప్పి పగిలిపోతోంది." అని వేణు చిట్టి వైపు తిరిగి 'చిట్టీ! దుకాణం దగ్గరకెళ్లి శారిడాన్ తెస్తావమ్మా?' అని అడిగాడు.

"యింట్లో వుంది బావా!" చిట్టి పరుగెత్తుకు వెళ్లి మాత్ర తెచ్చి యిచ్చింది.

వేణు కోపం దిగమింగుతూ చూసాడు.

"రాధా! కాస్త కాఫీ యివ్వు." అనేసి తన గదిలోకి వెళ్లాడు.

పది నిముషాల్లో రాధ వేడి వేడి కాఫీ కలిపి తెచ్చి అతనికి యిచ్చింది.

వేణు చిట్టి చూడకుండా, శారిడాన్ కిటికీ లోంచి అవతల పారేసి కాఫీ తీసుకుని తాగాడు.

ఐదు నిముషాల అనంతరం, "అబ్బా! కణతలు బద్దలవుతున్నాయి." అంటూ అవసోపాలు పడటం ప్రారంభించాడు.

"అమృతాంజనం వుంది. రాసుకుంటావా బావా?" అంది రాధ.

"తీసుకురా!" అన్నాడు.

రాధ తీసుకువచ్చింది.

"నా కేమిటో కళ్లు తిరుగుతున్నాయి రాధా!" అంటూ మంచం మీద వెనక్కు వాలాడు.

"నేను రాయనా?" అంటూ రాధ అతని దగ్గరకి వచ్చింది.

"నీకు శ్రమ!"

"యిందులో శ్రమేముంది బావా?" అంటూ రాధ అతని కణతలకి రుద్దసాగింది.



"బంగారు కలలు" ఒక దృశ్యం

వేణు రాధ చేయి పట్టి మంచంమీద కూర్చో పెట్టుకున్నాడు.

చిట్టిని ఆ గదిలో నుంచి అవతలకి పంపాలని వేణు పరవిధాల ప్రయత్నించాడు. కాని సాధ్యం కాలేదు. చిట్టి కాపలా మనిషిలా అక్కడే కూర్చోటంతో, ఆరని ప్రాణం వుసూరుమంది.

## బంగారు కలలు

అరగంట తర్వాత యింటికి వచ్చిన తండ్రికి రహస్యంగా చెవిలో జరిగినదంతా వూదేసింది చిట్టి.

## 18

సరోజ కూతురికి తల దువ్వి, మంచి గౌను తొడిగి ముస్తాబు చేస్తోంది!

"ఏమిటమ్మా ఈ హడావుడి! ఎవరొస్తున్నారు?" అంది మంగమ్మ.

"ఎవరా? దేవుడు మంగమ్మా! దేవుడికంటే మంచిమనసు గలవాడు."

"దేవుడంటే?" ఉమ అమాయకంగా అడిగింది.

"నీకు బొమ్మలు, బిస్కెట్లు, చాకలెట్లు ఎన్నెన్నో తెచ్చేవాడు."

"ఓ! నాకు తెలిసిపోయింది ఎవరొస్తున్నారో!" ఉమ చప్పట్లు కొట్టింది.

"ఎవరు?" అంది సరోజ కుతూహలంగా.

"నాకు చాకలెట్లు, బిస్కెట్లు, బొమ్మలు ఎవరు తెస్తారు? మా డాడీ! నువ్వే చెప్పావుగా ఆంటీ! మా డాడీ నాకు అవన్నీ తెస్తాడని!"

ఒక్కక్షణం సరోజ మ్రాన్పడిపోయినట్టుగా అయింది.

"డాడీయా!" అంది అస్పష్టంగా.

"అవును డాడీయే! నాకు తెలుసు! నాకు తెలుసు!" అంటూ ఉమ ఆడుకోటానికి పరుగెత్తింది.

మంగమ్మకూడా ఉమ వెనక వెళ్లింది.

"డాడీయా!" సరోజ తనలో తనే మళ్లీ అనుకుంది.


అన్న టైమ్ ప్రకారం రవి రానేవచ్చాడు. ఉమ అన్నట్టుగానే చాకలెట్లు, బొమ్మలు, బిస్కెట్లు ఎన్నెన్నో తెచ్చాడు.

"ఇవన్నీ ఎందుకు రవీ?" అంది సరోజ.

"పాపకి నేను చాలా ఆత్మీయుడిని అని చెప్పుకోవటంకోసం? ఏది? పాప ఎక్కడ?" అన్నాడు రవి.

"పిలుస్తాను. కూర్చో." సరోజ లోపలకి వెళ్లింది.

"ఉమా! ఎవరొచ్చారో చూడు." అంటూ పిలిచింది.



ఆడుతున్న ఉమ బొమ్మలు వదిలేసి ముందు గదిలోకి పరుగెత్తుకు వచ్చింది.

రవి కూర్చుని, బొమ్మలు వరసగా పెడుతున్నాడు.

ఉమ వెనకనుంచి వచ్చింది! ఆ బొమ్మలు చూడగానే ముఖం ఆనందంతో వికసించింది.

''డాడీ!'' అని పిలుస్తూ వెనకనుంచి అతని మెడకి చేతులు పెనవేసింది.

రవి ఆ పిలుపుకి దిమ్మెరపోయినట్లు అయాడు! ఉమని రెండు చేతులు పట్టి ముందుకు లాక్కున్నాడు!

క్షణంసేపు రెప్ప వాల్చకుండా చూసాడు! బంగారపు బొమ్మలా వుంది! అభం, శుభం తెలియని అమాయకత్వంతో, మచ్చలేని చందమామలా వుంది! స్వచ్ఛంగా, నిర్మలంగా వున్న ఆ కళ్లు దేవుడి యిళ్లలా వున్నాయి.

సరోజ కూడా అక్కడికి వచ్చి నిలబడి, ఆ యిద్దర్నీ కుతూహలంగా చూస్తోంది!

ఉమ బుంగమూతి పెట్టింది.

''డాడీ! నీమీద నాకు కోపం వచ్చింది!''

''ఎందుకు తల్లీ?''

''యిన్నాళ్లు నువ్వెందుకు రాలేదు? నేనంటే యిష్టం లేదా? నన్ను ఆంటీ దగ్గర ఎందుకు వదిలేసావు?'' చిన్నబోయిన ముఖంతో అంది.

రవి గొంతులో ఏదో అడ్డుపడ్డట్టే అయింది

''యింకెప్పుడూ వదలనుగా? ఏది ఒక చిన్న ముద్దు యివ్వు?'' చెంప చూపించాడు.

ఉమ అతని చెంపమీద గట్టిగా ముద్దు పెట్టింది. అతని తొడమీద కూర్చుని బొమ్మలు చూసింది. కబుర్లు చెప్పింది.

కాఫీ తెచ్చిన సరోజ, ''ఉమా! చాలు. యిక వెళ్లి ఆడుకోమ్మా!'' అంది.

''నేను వెళ్లను.'' పాప తల అడ్డంగా వూపింది.

''వెళ్లు. మా తల్లివి కదూ!'' రవి బ్రతిమలాడాడు.

''నేను వెళితే నన్ను మరిపించి నువ్వు వెళ్లిపోతావు.''

''వెళ్లనని చెబుతున్నాగా!'' రవి వాగ్దానం చేసాడు.

''నీతో నన్ను తీసుకువెళ్తావా మరి?''

''తీసుకువెళ్తాను. యికనుంచి ఒక్క క్షణం కూడా నిన్ను వదలను.''

పాప సంతృప్తి పడినట్లుగా, బొమ్మలు పట్టుకుని వెళ్లిపోయింది.

సరోజ చిన్నబోయిన ముఖంతో చెప్పింది.

''క్షమించు రవీ! పాపకి ఒకసారి మమ్మీ, డాడీ ఫారిన్‌లో వున్నారని, వాళ్లకి చాలా పన్లు వుంటాయని నా దగ్గర వదిలారని, వీలు దొరకగానే చూడటానికి వస్తారని చెప్పాను. ఆ మాట నేను మర్చిపోయినా, ఆ పసి హృదయం మర్చిపోలేదు. ఆడుకుంటూ తోటి పిల్లలతో మా డాడీ వస్తాడని అంటూ వుండేది. నేను ఆ చెప్పినప్పుడు కలలో కూడా, నువ్విలా వస్తావనిగాని, పాప నిన్ను డాడీ అనుకుంటుందనిగాని వూహించలేకపోయాను.''

''ఇప్పుడుమాత్రం ఏమైంది సరోజా! నా మనసులో వున్న మాటే పాప పెదవులు పలికాయి.''

''రవీ!''

''నిజం సరోజా! నేను బాగా ఆలోచించాను! పాప భారం నేను స్వీకరించటానికి నిశ్చయించుకున్నాను! యికనుంచీ పాపకి తల్లీ తండ్రీ అన్నీ నేనే!''

సరోజ కళ్లలో నీళ్లు చిప్పిల్లినాయి.

''వద్దు రవీ! వద్దు! ఈ పాపిష్టిదాని పాప ఫలం నీకు కర్తవ్యం కానీయ్యవద్దు. అంత భారం నీమీద నేను పెట్టలేను.''

''ఇందులో భారం ఏముంది? నువ్వుకూడా బాగా ఆలోచించు. తల్లి చేసిన తప్పుకి బిడ్డని శిక్షించే లోకం యిది! నీదగ్గర పాప పెరిగి పెద్దదైతే, ఏనాటికైనా ఈ విషయం బైటకి రాక మానదు. నీకు కావాల్సింది పాప భవిష్యత్తు! పాప క్షేమంగా వుండాలంటే, పెద్దయిన తర్వాత సగర్వంగా, నలుగురిలో, తలెత్తుకు తిరగాలని నువ్వనుకుంటే పాపని నా కిచ్చేయ్!''

''... ... ...''

''ఏమిటి సరోజా? ఏమిటి నీ భయం? ఎందుకు నీకు తటపటాయింపు?''

సరోజ ముఖం వుద్విగ్నంగా అయింది.

''రవీ! నాకేం పాలుపోవటంలేదు. ఏం చెయ్యాలో, ఏది మంచో అసలే తెలియటంలేదు!''

''నామీద నమ్మకం వుంచు!'' పాపని నాతో తీసుకువెళ్తాను! మంగమ్మతో బట్టలవీ సర్దమని చెప్పు!''

''రవీ! పెళ్లికానివాడివి! ఎలా పెంచుతావు?''

''అదంతా నాకు వదిలేసి నువ్వు నిశ్చింతగా వుండు. పాప మనసులో నేను తండ్రినవనే ఆశ బలపడనీ! ఆ నమ్మకం ఆ చిన్న హృదయంలో ఆనందంగా పరిణమించనీ!''

''నీ మాట కాదనలేను. నీ యిష్టం. నువ్వేది మంచిదనుకుంటే అలాగే చెయ్యి.'' సరోజ కళ్లు తుడుచుకుని లోపలికి వెళ్లింది.

పది నిముషాల తర్వాత చేత్తో చెక్ బుక్‌తో తిరిగి వచ్చింది.

''మంగమ్మకి చెప్పాను. బట్టలు సర్దుతోంది.'' అంటూ ఒక చెక్‌మీద సంతకంచేసి, ''ఇదుగో'' అంటూ అందించింది.

సిగరెట్ వెలిగించబోతున్న అతను ఆగాడు.

''ఏమిటది?''

''పాప నీకు బాధ్యత అయినా, ఆర్థికంగా భారం కాకూడదు. బాంక్‌లో నా పేరిట వున్న డబ్బుకి చెక్ యిస్తున్నాను. అది నీ యిష్టంవచ్చినట్లుగా దాచి పాప ఖర్చులకి వినియోగించు!''

రవి ముఖంలో రంగులు మారాయి! మౌనంగా

త్వరలో ప్రారంభం కానున్న
సీరియల్ కథలు
శుభోదయం
★
రెండు పువ్వులు

అందుకున్నాడు. దాన్ని సరిగ్గా చూడకుండానే, రెట్ లైటర్ వెలిగించి దానికి అంటించాడు!

సరోజ స్థబ్దురాలయినట్లు నిలబడింది!

''నీ సంపాదనలో ఒక్క రూపాయికూ వద్దు! పాప భవిష్యత్తు నా కష్టార్జితంమి నిర్మింపబడనీ!''

సరోజ ముఖం పాలిపోయినట్టయింది.

''ఈ డబ్బుని నేనుమాత్రం ఏం చేసుక రవీ? పాపకోసమేగా మనసు చంపుకుని స యించాను!''

''ఈ ప్రపంచంలో నా అనేవాళ్లు లేవి దలు చాలామంది వున్నారు సరోజా! వా అందేలా చూడు! అంతేకాదు. పాపకోసమే మ ఈ వృత్తి చేపడితే యికముందు ఆ అవసరం లేద నువ్వు గౌరవంగా, నిర్మలంగా బ్రతికే ప్రయ చేయ్!''

''అది — అది సాధ్యమా రవీ!''

''నా అనేవాళ్ల అండ వున్నప్పుడు, సాధ్యం దంటూ ఏమీ లేదు.''

క్షణంసేపు సరోజ ఏమీ మాట్లాడలే పాలిపోయినట్లున్న ఆ ముఖంలోకి క్రమంగా ఆవే పొంగులా వచ్చింది.

''నీకు తెలియదు రవీ! నీకేం తెలియదు! ప్రపంచంలో ఆడది చెడిపోవటానికి, అడుగడుగు ఎన్నో మార్గాలున్నాయి! ఎందరో పా చేస్తారు! కానీ — కానీ ఒక — కాలుజారిన మనసు మార్చుకుని, మంచితనంగా బ్రతకాలం మార్గమే లేదు! ఎవ్వరూ చేయూత యి యివ్వరు! అసలు ఈ లోకం వాళ్లని బ్రతకనివ్వ తన వ్యంగ్యోక్తులతో, ఛీత్కారాలతో, క్షణం క్ష శూలాల్లా పొడిచి చిత్రవధ చేస్తుంది! బ్రతుకం భయంపుట్టి పారిపోయేలా తరిమి తరిమి విన చూస్తుంది!''

''ఆవేశపడకు సరోజా! లోకం మరీ నువ్ కున్నంత గుడ్డిదికాదు! మనసున్న ఏ మ అయినా, నీలాటివాళ్లకి సానుభూతి చూపిస్తా ఇకనుంచీ పాపతోపాటు నీ మంచిచెడ్డలు కూ నావే!''

[ఇంకా వుం



## సినిమా

### ...త్యానికి సంకెళ్ళు

మనిషికి మనిషికి కల్పించబడే తారతమ్యం ...ంత అసమంజసంగా వుంటుందో, విప్లవ కవి శ్రీశ్రీ ...వ కవితా ధోరణిలో విపులంగా వివరించిన వేదాం...న్ని, దర్శకుడు కె. ఎస్. ప్రకాశరావు "సత్యానికి ...ంకెళ్లు" చిత్రంలో కథానాయకుడు సత్యం ద్వారా ...రికించారు.

"పని దొరకని పేదవాణ్ణి సోమరిపోతంటారు
పని చెయ్యని గొప్పవాణ్ణి పల్లకిలో మోస్తారు
అరిగించుకునేవాడికి అన్నం లేదు
అరగని వాళ్లకు మాత్రం అన్నీ వున్నాయి."

...ే ప్రస్తుతం జరుగుతున్న చరిత్ర.

సత్యం, ధర్మం, న్యాయం తనలో యిముడ్చు...న్న పేదవాడు సత్యం, సమాజపు వొత్తిడికి ...ట్టుకోలేక, అబద్ధపు జీవితాన్ని అలవాటు చేసుకో...క, మంచిగా వుంటూ వంచనపరుల ఆట కట్టించిన ...దంతమే "సత్యానికి సంకెళ్లు" చిత్రం. మంచి ...నిషిగా, మానవతామూర్తిగా కృష్ణ యీ చిత్రంలో ...సాధారణంగా నటిస్తున్నాడు. ఇక వాణిశ్రీ ధరిస్తున్న ...క్ష్మి పాత్ర అంటారే — యిటీవల వచ్చిన చిత్రా...న్నిటికన్నా మిన్నగా నటిస్తున్నది. సహాయ పాత్ర...రు అందరూ (సత్యనారాయణ, చంద్రమోహన్, ...ర్మల, రాజబాబు, రమాప్రభ, రావు గోపాలరావు, ...నాడా, రమణారెడ్డి, శుభ) బాగా సహాయ పడు...న్నారు.

"సత్యానికి సంకెళ్లు" కథను డైరెక్టరు ...కాశరావు వ్రాశారు. మాటలను గొల్లపూడి సమ...ర్చారు. సంగీతం పట్ల చక్రవర్తి ప్రత్యేక శ్రద్ధ ...సుకొంటున్నారు. ఈ చిత్రాన్ని రామకృష్ణారావు, ...ాంబరం నిర్మిస్తున్నారు. విజయా విడుదల.

### ...ృష్ణ ద్విపాత్రాభినయం!

నిర్మాతగా ప్రజల అభిమానాన్ని దోచుకున్న ...ిరో కృష్ణ గత ఏడు నటుడిగా ఎంతో పెరిగాడు ...న్న నిజాన్ని ఎవరూ కాదనలేరు. "కృషితో నాస్తి దుర్భిక్షమ్" అంటారే, అది కృష్ణ పట్ల నిజమైంది.

కృతజ్ఞత, సహృదయత, నమ్రత లాంటి మంచి గుణాలను వరంగా గొన్న కృష్ణ దిన దిన ప్రవర్ధమానుడు గావడంలో ఆశ్చర్యం వుందంటారా?

"తేనె మనసులు" ద్వారా ఆదుర్తి ఆశీర్వాద బలంతో హీరో అయిన కృష్ణ, డూండీశ్వరరావు యిచ్చిన ప్రోత్సాహబలంతో 'గూఢచారి 116' గా పరిశ్రమలో స్థిరపడ్డాడు అన్న నిజాన్ని ఎవరూ శంకించలేరు.

ఎందరికో చిత్రాలను అంగీకరించి, యిరవై అయిదు చిత్రాలలో, నాయకుడిగా ఒప్పుకొన్న యీ తరుణంలో కూడా తనకు నీడను ఏర్పరచిన ఆదుర్తి, డూండీలకు కృష్ణ కాల్‌షీట్లు యివ్వడం అతని కృతజ్ఞతాభావానికి నిదర్శనం.

ఆదుర్తికి 'మట్టి గాజులు' చిత్రాన్ని అంగీకరించాడు. డూండీశ్వరరావుకు ద్విపాత్రాభినయం వున్న చిత్రాన్ని చేస్తున్నాడు. ఈ చిత్రంలో వెరైటీ వున్న రెండు పాత్రలను కృష్ణ పోషించ, వాణిశ్రీ నాయికగా నటిస్తున్నది.

### ఎంత ఘాటు ప్రేమయో!

అనురాగ అనుబంధాలకు, అన్యోన్య దాంపత్యానికి ప్రతిరూపాలు కృష్ణంరాజు, భారతి. ఆమె లేనిదే అతడు క్షణమయినా వుండలేడు. అతడు లేని నిమిషం ఆమెకు ఒక యుగమూ అనిపిస్తుంది. కళ్లు మూసినా, కళ్లు తెరచినా భారతి తప్ప మరొక వస్తువు కనిపించదు, కృష్ణంరాజుకు. పతి సేవా భాగ్యమును అనుక్షణం స్మరిస్తూ, మురిసిపోతుంది భారతి. ఇలాంటి దాంపత్య జీవితాన్ని డాక్టర్ నారాయణరెడ్డి బహుచక్కగా వర్ణించారు, "హారతి" చిత్రం కోసం.

"కలగా, అనురాగమే వెన్నెలగా
కలకల లాడే కాపురం — అది
కళ్యాణ నిలయం కాదా
అది నిర్మలానంద నిలయం కాదా
అది నిత్య సౌభాగ్య నిలయం కాదా."

ఈ పాటను సుశీల అమోఘంగా ఆలాపించింది.



చక్రవర్తి యీ పాటకు తీసుకున్న శ్రద్ధ, శ్రమ పాట విన్నప్పుడు తెలుస్తుంది.

"హారతి"గా శారద నటిస్తున్న యీ చిత్రంలో జగ్గయ్య, పుష్పలత, రాజబాబు, పద్మనాభం, రమాప్రభ, నిర్మల మరియు నాగభూషణం, అల్లు రామలింగయ్య ముఖ్య పాత్రధారులు. పి. లక్ష్మీదీపక్ దర్శకత్వంలో ముస్తాబవుతున్న యీ చిత్రానికి ఎన్. చంద్రశేఖర్, బండి కృష్ణారావు నిర్మాతలు. శ్రీ ఫిలింస్ విడుదల.

## కృష్ణవేణి

గోపీకృష్ణా మూవీస్ ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మిస్తున్న "కృష్ణవేణి" చిత్రం తాలూకు రషస్ చూడడం జరిగింది. నాతోపాటు యిద్దరు అమెరికన్లు సినిమాను చూశారు. మేము చూచినది నాలుగు పాటలను మాత్రమే. మూడింటిని శ్రీశైలం, అమరావతి, నాగార్జున సాగర్‌ల వద్ద చిత్రీకరిం



"ఆడపిల్లల తండ్రి"లో అల్లు రామలింగయ్య, నాగభూషణం

చారు. ఈ పాటల మధురిమను గూర్చి వ్రాయనా, వాణిశ్రీ అభినయ కౌశలాన్ని గూర్చి వ్రాయనా, కన్నప్ప మేధస్సును గూర్చి వ్రాయనా!

## ఒక పాటకు రెండు లారీల కమలాలు

"కృష్ణవేణి" చిత్రంలో కమలాకాయలు గమ్మత్తుగా నటించాయి. ఒక పాట కోసం రెండు లారీల కాయలు వుపయోగించబడ్డాయి. పాటతో పాటు కెమెరా పరుగెత్త, కెమెరాకు అనువుగా కమలాలు నాట్యమాడాయి. చిత్రంలో యీ పాట హైలైటుగా వుంటుంది.

జమున 'కృష్ణవేణి'

## అందాల రాజు

ఈ చిత్రంలో కృష్ణంరాజు సరికొత్త అందాన్ని సంతరించుకొన్నాడా అనిపించింది — వాణిశ్రీతో నటిస్తున్న (జంటగా) మొదటి చిత్రం కూడా యిదే అవుతుంది. పూర్తి రంగుల చిత్రంలో నటిస్తున్నది కూడా యిదే మొదటిసారవుతుంది. ఈ చిత్రానికి విక్టరీ మధుసూదనరావు దర్శకుడు. నటుడు కృష్ణంరాజు సమర్పించే యీ చిత్రానికి చెలసాని గోపీ నిర్మాత. లక్ష్మీ ఫిలింస్ విడుదల

## పుట్టింటి గౌరవం

ఈ కథను స్నేహబంధం నిర్మాత వ్రాశారు. ఈ కథకు గౌరి నిర్మాత సినిమా రూపం యిస్తున్నారు. సినిమా ట్రీట్‌మెంట్ + దర్శకత్వంను పి. చంద్రశేఖరరెడ్డి చేపట్టారు. ఈ చిత్రానికి మోదుకూరి జాన్సన్ మాటలను, సత్యం సంగీతాన్ని సమకూరుస్తున్నారు.

సహనంతో, సాధుశీలంతో, యిబ్బందులను ఎదుర్కొని, బాధలను తట్టుకుని యిటు పుట్టింటి మర్యాదను, అటు అత్తింటి గౌరవాన్ని కాపాడిన ఒక వుత్తమ యిల్లాలి కథ యిది అన్నారు కథకుడు — నిర్మాత ఎస్. వి. సుబ్బరాజు. ఈ చిత్రంలో అగ్రశ్రేణి తారలు ముఖ్యపాత్రలని ధరిస్తారని ఆయన చెప్పారు.

## గౌరి పూర్తయింది

శ్రీ వాణీ ఆర్ట్ కంబైన్స్ నిర్మించిన "గౌరి" చిత్రం త్వరలో విడుదల అవుతుంది. ఒక పల్లెటూరి పెంకిపిల్లకు, ఒక పట్నం వాసం మంచి మనిషికి సంబంధించిన కథ. పల్లెటూరి పిల్లగా జమున, పట్నం పిల్లోడుగా కృష్ణ నటించారు. అన్యాయ అక్రమాలకు ప్రతిరూపాలుగా సత్యనారాయణ, అల్లు రామలింగయ్య, రావు గోపాలరావు పోషించారు. హాస్యాన్ని రాజబాబు, రమాప్రభ అందించ, కరుణ రసాన్ని శుభ భర్తీ చేసింది. ఈ చిత్రానికి పి. చంద్రశేఖరరెడ్డి దర్శకుడు.

## వీణ చిట్టిబాబు విదేశ యానం

ప్రఖ్యాత వైణిక విద్వాంసుడు చిట్టిబాబు మార్చి 31వ తేదీ నుంచి ఏడువారాలు అమెరికా, కెనడా దేశాలలో తన వైణిక విద్వత్తును ప్రదర్శిస్తారు. ముప్పై ఏడవ ఏటలోనే రెండు సార్లు విదేశయానం గావించి, మూడవ సారిగా విదేశం వెళ్ళారు ఈసారి. రాజా జి. నోరి, ఆధ్వర్యంలో, సమీర్ కుమార్ నోరి, నిర్వహణలో వీరి వీణాకచ్చేరీలు, న్యూయార్కు, వాషింగ్‌టన్, లాస్ ఏంజిల్స్, చికాగో, బోస్టన్, మున్నగు పెక్కు దేశాలలో ప్రదర్శింపబడుతాయి. చిట్టిబాబుకు సాయంగా మృదంగ వాయిద్యానికి గురువాయూర్ దొరై, ఘట వాయిద్యానికి పాల్‌ఘాట్ సుందరం, తంబుర వాయిద్యానికి పి. విజయకుమార్ వెళ్ళారు.

చిట్టిబాబు వైణిక విద్వత్తును గూర్చి తెలియని వారంటూ వుండరు. తెలుగు వాడిగా వుండి ప్రప్రథమంగా తమిళనాడు ప్రభుత్వం నుండి "కలైమని" అనే బిరుదును సంపాయించిన సమర్థుడు. అందరూ కార్యక్రమం జరిగేప్పుడు ఆడియన్స్ దగ్గిర లైట్సు ఆర్పివేస్తే, చిట్టిబాబుకు లైట్సు ఆర్పడం ఆరంభం నుండి అలవాటులేదు. ఇదే అతనిలోని ప్రత్యేకత. జనాన్ని ఆకర్షించడానికి ప్రయత్నించడం కోసం తన శక్తి సంతతిని ధారపోయడానికి వెనుకాడని కృషీవలుడు. చిట్టిబాబు చిరకాలం ఇలాగే ప్రశంసా వర్షంతో, అందరి హర్షధ్వానాల మధ్య విలసిల్లాలని ఆశిద్దాం.

## సమత ఆర్ట్స్!

ఈ సంస్థకు వి. ఆర్. యాదేంద్ర, చటర్జీ స్వంత దారులు. ఈ సంస్థ ఒక విన్నూత్నమైన కథను సినిమాగా తీస్తున్నది. ఇదాలోకం కథను వ్రాసిన చటర్జీ వ్రాసిన యీ కథకు ముళ్లపూడి మాటలను సమకూరుస్తున్నారు.

## శోభన్ – మంజుల

ముఖ్యపాత్రలను పోషిస్తున్న యీ చిత్రం భారీఎత్తున పూర్తి రంగుల్లో నిర్మిత మవుతుంది. ఈ చిత్రానికి ఎస్. వెంకటరత్నం ఛాయను, చక్రవర్తి సంగీతాన్ని, అంకిరెడ్డి కూర్పును, కుదరవల్లి నాగేశ్వరరావు కళను చేపట్టారు. ఈ చిత్రం షూటింగు జులైలో ఆరంభమవుతుంది. జూన్‌లో అన్ని పాటలు రికార్డు చెయ్యడానికి నిర్ణయించారు, నిర్మాతలు. ఈ చిత్రంలో ప్రేమ, అనురాగం, దీక్ష ముఖ్య అంశాలుగా వుంటాయి. శోభన్ బాబు



'వీరకాకాని పిక్చర్స్'లో ప్రేమ్, ప్రసన్నరాణి



''ఓ సీతకథ''లో శుభ, రమాప్రభ

పాత్రలో ప్రత్యేకత వున్నది. అన్ని తరగతుల ప్రేక్షకులకు నచ్చే అన్ని అంశాలను జొప్పించారు, కథకుడు చటర్జీ. జులై, ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు మాసాలలో యీ చిత్రం షూటింగు పూర్తవుతుంది.

## తిరపతి

ప్రసాద్ ఇంటర్నేషనల్ నిర్మిస్తున్న ప్రయోజనాత్మక చిత్రం యిది. పేరులోనే ఒక గమ్మత్తయిన కథ స్ఫురిస్తుంది కదూ. ఈ చిత్రానికి దాసరి రచన, దర్శకత్వం చేపట్టారు. ప్రజల నటుడు రాజబాబు కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం యిది. ఈ చిత్రాన్ని పీరమాచనేని ప్రసాద్ నిర్మిస్తున్నారు.

''సమాజంలో మనిషి మనిషిగా బ్రతకడం కష్టమా ? నీతిని, నిజాయితీని నమ్ముకున్న మనిషికి నీడ దొరకదా ?'' అన్న వుదాత్తమైన అంశానికి అపురూప కల్పనయే యీ ''తిరపతి'' చిత్రం. ఈ చిత్రానికి చక్రవర్తి సంగీతాన్ని, అంకిరెడ్డి కూర్పును, కుదరవల్లి కళను, జీ. కె. రాము ఛాయను నిర్వహిస్తున్నారు.

''తిరపతి'' అనేసరికి చారిత్రాత్మక ప్రాశస్త్యం వున్న క్షేత్రానికి సంబంధించిన కథ అనుకుంటారేమో. దేవుడి పేరుతో జరిగే కొన్ని అన్యాయాలను యీ కథ తెలియచేస్తుంది. ఈ చిత్రంలో సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, అల్లు రామలింగయ్య, రావు గోపాలరావు, గిరిబాబు, మురళీమోహన్, శేషగిరిరావు, గోకిన రామారావు, జయసుధ, రాజశ్రీ, శ్రీవిద్య, నిర్మల ముఖ్యపాత్రలను పోషిస్తున్నారు.

# సినిమా


ఈ చిత్రం మొదటిపాట రికార్డింగు మార్చి 28 న జెమినీలో జరిగింది. గోపి విరచితమైన త్రాగుబోతు పాటను, బాలు చేత చక్రవర్తి పాడించారు.

## తండ్రిని మించిన తనయుడు !

రామకృష్ణా సినీ స్టుడియోస్ నిర్మించిన ''తాతమ్మ కల'' చిత్రం విడుదలయితే ఒక వర్ధమాన మహా నటుడు గుర్తింపుకు వస్తాడు. అతడికి పరిశ్రమ, ప్రజ బ్రహ్మ రథం పట్టడం తథ్యం. ఆ చిరంజీవిని సెట్లో చూసినప్పుడు, నాకు ఎంతో హోప్ ఏర్పడింది. ఎంత మంచి రూపం వున్నదో, అంతకు మించిన భావ ప్రకటనా చాతుర్యం అతడికి వరంగా యిచ్చాడు దేవుడు. వాచకం, అభినయం ఆకర్షణీయంగా వున్నది. తండ్రిని మించిన తనయుడు అయ్యే యోగం చిరంజీవికి వున్నది.

పురాణ పురుషుల పాత్రలకు రామారావు తప్ప

''ఉత్తమ యిల్లాలు''లో చంద్రకళ



మరొకరు పనికిరారు అనుకుంటున్న వాళ్లకు తను వున్నాడు అన్న ఆశను రేకెత్తించగలడు యీ చిరంజీవి.

భవిష్యత్తులో చిరంజీవి బాలకృష్ణ దేదీప్యమానంగా ప్రకాశించగలడు అన్న నా నమ్మకం నిజమైనదే నని ప్రజలు అంగీకరించే రోజు దగ్గర్లోనే వున్నది. 'నటరత్న' దర్శకత్వంలో ఒక వుత్తమ కళాకారుడు సృష్టించబడ్డాడు. ''అయి విష్ హిమ్ గుడ్ స్పీడ్''

## విశ్వ భారతిలో రోజూ చర్చ

విశ్వభారతి ప్రొడక్షన్స్ తలపెట్టిన మూడవ చిత్రానికి ప్రతి రోజూ వారి ఆఫీసులో కథా చర్చ జరుగుతున్నది. రోజూ ఏదేని కథను గూర్చి వాద ప్రతివాదం జరుగుతున్నది. ఈ పర్యాయం ప్రేక్షక ఆమోదాన్ని పొందే కథను ఎన్నుకునే ప్రయత్నం తీవ్రంగా జరుగుతున్నది. నిర్మాత రాధాకృష్ణమూర్తి, దాసరి నారాయణరావు మంచి కథ కోసం గట్టి ప్రయత్నం చేస్తున్నారు. షూటింగును ఆగస్టులో ఆరంభించి, డిశంబరుకల్లా చిత్రాన్ని విడుదల చెయ్యాలన్న తలంపు నిర్మాతకు వున్నది.

ఈ సంస్థలో పని చెయ్యడానికి సుముఖత చూపించే వ్యక్తులు ఎక్కువగా కనిపిస్తున్నారు. మంచి మనుషులు వున్న సంస్థగా అందరి చేత మెచ్చుకోబడుతున్నది. ఈ సంస్థ ద్వారా విజయవంతమైన చిత్రాన్ని అందించడానికి దర్శకుడు దాసరి నారాయణరావు ప్రతిన బూనారు. కథ నిర్ణయించిన తరువాత గాని పాపులర్ ఆర్టిస్టులు వుంటారా లేక కొత్తవాళ్లు ప్రవేశిస్తారా అన్నది తేలుతుంది.

## మారుతీ ప్రొడక్షన్స్ !

మదరాసు మహా నగరంలో వెలసిన మరొక సినిమా సంస్థ యిది. దీనిని ఏ. ఎల్. కుమార్ స్థాపించడం జరిగింది. ఈ నిర్మాత ప్రముఖ దర్శకుడు కె. ఎస్. ప్రకాశరావు వ్రాసిన ''బాబు'' కథను కొనడం జరిగింది. ఈ కథకు ఆచార్య ఆత్రేయ మాటలను సమకూర్చడం పూర్తయింది.

## ''బాబు''

మారుతీ ప్రొడక్షన్స్ ఈస్ట్‌మన్ కలర్‌లో ప్రారంభించిన చిత్రం పేరు యిది. ఇది శోభన్ బాబుకు కొత్త కిరీటాన్ని తెచ్చిపెట్టే చిత్రమవుతుంది. ఆయనకు వాణిశ్రీ, లక్ష్మి జంటగా నటిస్తున్నారు. ముఖ్య పాత్రలను రాజబాబు, సత్యనారాయణ, రమాప్రభ, నిర్మల, రావు గోపాలరావు, అల్లు రామలింగయ్య పోషిస్తున్నారు.

## కులు వ్యాలీ షూటింగు

'బాబు' చిత్రం షూటింగు (అవుట్‌డోర్) కులు వ్యాలీలో జరిగింది. ఈ ప్రదేశంలో షూటింగు చేసుకొన్న తొలి తెలుగు చిత్రం యిదే అవుతుంది. ఈ చిత్రానికి విన్సెంట్ ఛాయను, మోహన కళను, బి. జి. కూర్పును, చలపతిరావు ప్రొడక్షన్ను, శేషగిరిరావు సహాయ దర్శకత్వాన్ని నిర్వహిస్తున్నారు. చక్రవర్తి సంగీత దర్శకుడు.



# విజయ్ జాదు - కుటుంబమున కొక మిత్రుడు



విజయ్ వస్తువులు ఎల్లప్పుడూ మీ అనుకూలమును
మరియు సౌఖ్యమునే గమనించును.

సమయమునకు తగిన సాధనములతో సకాలమునకు
తోడ్పడును.

సోమా, మారుత్ మరియు కీర్తి టేబల్ ఫ్యానులు
పెడస్టల్, కాట్ మరియు వాల్ ఫ్యానులు.

విజయ్ ఆటోమ్యాటిక్ మరియు ఐ. ఎస్. ఐ అంగీకృత
ఇస్త్రీ పెట్టెలు.

ఇవన్నియూ అద్భుతమైన విజయ్ లోకపు వస్తువులే.

**న్యాషనల్ ఎలక్ట్రికల్స్, మదరాసు-600058.**

**అసోసియేటెడ్ మార్కెటింగ్ ఏజెన్సీస్**

2/18, భారత్ బిల్డింగ్స్
మౌంట్ రోడ్, మదరాసు-600002.

శాఖలు:
201-బి, సుఖ్ సాగర్
2వ అంతస్థు, హుగేస్ రోడ్ బొంబాయి-400007.
కొయ్‌తారా బిల్డింగ్స్,
ఎమ్.జి. రోడ్, ఎర్నాకులం కొచ్చిన్-682016.
చిరాగ్ అలీ లేన్, హైదరాబాద్-500001.
యునైటెడ్ బిల్డింగ్స్ జె.సి. రోడ్, బెంగళూరు.

**విజయ్ - కుటుంబమున
కొక మిత్రుడు.**

Vijay
domestic appliances | a friend of the family





"ఇంటింటి కథ"లో ఒక దృశ్యం

యుగ్మకు పాడిన పాట !

ఆత్రేయ వ్రాసిన : "ఒక జంట కలిసిన తరు గిన, జయగంట మ్రోగెను గుడిలోన ఆ హృదయాల )తిలోన" అన్న పాటకు ఎనభై వాయిద్యాలు వాడ డ్డాయి. ఈ పాటను సుశీల, బాలు, రామకృష్ణ + మరవై మంది కోరస్ పాడారు. చిత్రంలో 'బాలే' హపంలో యీ పాట చిత్రీకరణ జరుగుతుంది న్ని వ్రాశానుగాని, దర్శకు డెవరో తెలపలేదుగా.

కె. రాఘవేంద్రరావు !

"బాబు" చిత్రానికి దర్శకత్వం చేపట్టినది )రే. వీరికి పరిశ్రమలో పదేండ్ల పై చిలుకు అనుభ ం వున్నది. దర్శకత్వంలో, ఎడిటింగులో, సంగీ ంలో పాండిత్యం అబ్బియున్నది—ఈయన పాఠాలు కేర్చినదెక్కడనుకొన్నారు ? మీ అభిమాన దర్శకులు కె. ఎస్. ప్రకాశరావు, వి. మధుసూదనరావు, కమలా కర కామేశ్వరరావు గార్ల దగ్గర, గాబట్టి రాఘవేంద్ర రావు గట్టివాడై వుంటాడు అన్నది నా నమ్మకం. చిరంజీవి రాఘవేంద్రరావుకు ప్రేక్షకుల ఆశీస్సులు లభిస్తాయని నమ్ముతున్నాను.

దొరబాబు చివరి ఘట్టం

పణి మాధవీ కంబైన్స్ ఈస్ట్మన్ కలర్‌లో నిర్మిస్తున్న "దొరబాబు" చిత్రం షూటింగు చివరి ఘట్టంలో వున్నది. ఏప్రిల్‌లో జరిగే అవుట్‌డోర్ షెడ్యూలుతో షూటింగు పూర్తవుతుంది. అందాల నాగేశ్వరరావు, హొయలు గొలిపే మంజుల, బుసలు కొట్టే సత్యనారాయణ, విషం ఆవహించిన విజయశ్రీ, కరుణామయి చంద్రకళ, దుర్మార్గం క్రమ్మిన గిరిబాబు, నవ్వు రప్పించే రాజబాబు యీ చిత్రంలో ముఖ్యపాత్రధారులు. అతిథులుగా జగ్గయ్య, గుమ్మడి ప్రవేశించారు. ఈ చిత్రాన్ని జి. రాజేంద్రప్రసాద్, జె. సుబ్బారావు నిర్మిస్తున్నారు. తెలుగులో కాన్ష్టలియన్స్ సినిమాగా దొరబాబును పేర్కొనవచ్చు. ఈ చిత్రానికి తాతినేని రామారావు దర్శకుడు.

దాసరి చెప్పిన విషయాలు !

ఆంధ్ర సచిత్ర వారపత్రిక నిర్వహించిన సినిమా బ్యాలట్‌లో వుత్తమ చిత్రంగా ఎన్నికైన "తాత — మనవడు" కథకుడ్ని, దర్శకుడ్ని యిప్పుడాయన దర్శకత్వం చేపట్టిన చిత్ర కథలను గూర్చి వివరించ వలసినదిగా కోరాను. తన చిత్రాన్ని ఎన్నుకొన్న అశేష పాఠకులకు పత్రికా ముఖంగా తన కృతజ్ఞతలు తెలపమని చెప్పి, తన చిత్రాలకు సంబంధించిన విషయాల్ని వెల్లడించారు. ఆయన యిచ్చిన వార్తల పట్టీని యిక్కడ పొందు పరుస్తున్నాను.

కథలన్నీ జనానికి నచ్చడం సాధ్యమా ? ఎలాంటి కథలకు తన ఓటు పడుతుంది ? 'తాత — మనవడు, సంసార — సాగరం' కథల ప్రత్యేకత ఏమిటి ? అనెడి అంశాలను కొద్దిగా వివరించి, ప్రస్తుతం నిర్మాణంలో వున్న తన చిత్రాల తీరు, తెన్నులను క్లుప్తంగా సమీక్షించారు, సంచలనం సృష్టించిన దాసరి నారాయణరావు.

ఎక్కువ చిత్రాలను అంగీకరించడం తన అభిమతం కాదని, ఎక్కువ కాలం ప్రజలకు ఆత్మీయుడిగా వుండడమే తన ధ్యేయమని దాసరి వ్యక్త పరిచారు.

నారాయణ దర్శకత్వంలో

తయారవుతున్న చిత్రాలు

దాసరి నారాయణరావు తన మొదటి చిత్రం "తాత—మనవడు" ద్వారా వుత్తమ శ్రేణి దర్శకుల పట్టీలో చేరిపోయాడు. రెండవ చిత్రం "సంసారం—సాగరం" ద్వారా ఆ పేరును స్థిరపరుచుకున్నాడు.

(28వ పేజీ చూడండి)



"కృష్ణవేణి"లో ఒక దృశ్యం

# ముగ్గురు గోపికలు

ధారా రామనాథశాస్త్రి

(గత సంచిక తరువాయి)

"ఎంత వైభవ మెంత సంపద !
ఇంతలో నిది ఏమి అబ్బుర
ఎంత గడుసరి చిన్నికృష్ణుడు
ఇంద్రజాలము నెరపె నింతలో !
ముత్తెములు పగడములు నీలము లిత్తుమన్నచో
నెంత మేలో !
వేలు వేలుగ హారములు మన మెడల
వ్రేలెడివేమొ నెచ్చెలి !"
అనుచు గుసగుసలాడి యంగన
లంగలార్చుచు సాగి చెంగట
మెల్ల మెల్లన యుల్లములలో
లోతు తలపుల నివేదించిరి
"అడిగినప్పుడు వీలుకాదని యున్న తప్పును
సైపుమయ్యా
ఆటపాటల నేస్తముల మమ్మాదుకోవయ్యా
మాకు కావలె ముత్తెములు మరి మాకు కావలె
పగడములు
మరి మాకు కావలె నీలములు మారాడవలదయ్యా!"
అనిన బాలకుడల్ల నవ్వెను
వినుచు లీలగ శిరము త్రిప్పెను
అదియె అంగీకృతిగ నంగన
లెంచి పొంగుచు చెంగలించిరి
మెడల దండల ముడుల విప్పిరి
ముత్తెముల పగడముల నూడ్చిరి
నీలముల వజ్రముల రాసుల
నాన మోసుల వోలె రాల్చిరి
కృష్ణపద సీమాంచల స్థలి
తృష్ణతో నిల్లడము పెట్టిరి
నల్లనయ్యకు గుండె లోతుల
నవ్వు రువ్వులు చెంగలించెను
కన్ను కోసల కాంతిహాసము
కరశ్లాఘ్యయి ముఖ మెల్ల చిందెను.
"యేఁ గోపికలార మేలగు మీ తలంపులు మొగ్గ
తొడుగును
మీరు కోరినవెల్ల తీరును క్రొత్త యాటలు రక్తి
కట్టును
పాదులో వెలరాలపాతుడు చేతగల నీరముల పోయుడు
రేపు ప్రాతః కాలమున మీరేగు దెండిట వేళ తప్పక
ముత్తెములు పగడములు నీలాల్ గుత్తులుగ
విరబూయు నిచ్చట
దోసిలికి దూయంగవచ్చును క్రొత్త నగలను
చేయవచ్చును
మీ అందము మీ చందము మిడిసిపడగా
తిరుగవచ్చును."
అని పలుకగ గోపకన్య
లానందార్ణవ మెనసిరి
ఆగత శ్రీ చిద్విలాస
రాగమూర్తులై మురిసిరి
ఆశా పాశాంతమ్ముల
నందు కొనగ నక్షు చాచి
చలన్నాట్య విలాసముల
చర చర గృహముల కేగిరి.
తరుణారుణ కిరణకాంతి
గగనమ్మున కెగయువేళ
ముగ్ధాకృతి ఉషః కన్య
స్నిగ్ధార్ద్రత కరుగువేళ
నల్లనయ్య కాళిందీపులిన
తలము నందప్పుడు
గోపబాల పరివృతుడై
దీనవదనుడై నిలిచెను.
గోపాంగన లేగుదెంచి
యాస మోసులెత్తగాంచి
కమపించిన బొమ్మ చూచి
కనులు గిర్రుమని తిరుగగ
కనుగోసల బాష్పకణము
లురలి చెక్కిళ్ల జారగ
ఎడదలోని దడ దడలకు
గాత్రమ్ములు కంపింపగ
"ముత్తెమ్ముల గుత్తులేవి పగడమ్ముల ప్రోవులేవి ?
నీలమ్ముల వజ్రమ్ముల నిండినట్టి పాదు లేవి ?
చెట్టులేవి చేమలేవి ? నిన్నటి హొంబట్టులేవి ?
నల్లనయ్య కన్నులలో చిల్లలైన కాంతులేవి ?
ముత్తెమ్ముల సోయగాల మ్రింగినదీ మేట యిసుక !
పగడమ్ముల పరువముల పతంగ బింబమా హరించె !
నీలకాంతి హేలలెల్ల యమునాజల లీలలయ్యె !
ఏమిసేతుమమ్మ ఇప్పుడేమి చేతుమే ?
నల్లనయ్య మా బ్రదుకుల నేలగలిపెనే
ఇంటిపెద్ద లేమందురో ! గద్దింపరో అత్తమామ
లిది పరువా ? ఇది తగవా !
ఇది ఆటకు తగుతీరా ?"




కన్నీరై మున్నీరై
కాంతలపుడు విలపించిరి
అల్లన చని యశోదమ్మ
కంజరించి తెలుపుకొనిరి.
"అమ్మ తల్లి ! యశోదమ్మ కృష్ణలీల వినవమ్మా !
ఎన్ని జన్మల తపము చేసితో ఎన్ని నోములు నోచినావో?
మూడు జగముల ముచ్చిలించెడు ముద్దు బాలకు
పొందగలిగితి
వెన్న మీగడ తిన్న దినముల ముద్దుముచ్చట
చాలకిప్పుడు
నగలు నాణెము తస్కరించెడు పగలనేర్చెను
నీ కుమారుడు
నిలువు దోపిడి చేసెనమ్మా ! నిలువగలమే
యశోదమ్మా !
వెలరాలను తెప్పింపుము మా సొమ్ముల నిప్పింపుము
ఉరిత్రాళ్లకు తప్పింపుము జల మరణము
తప్పింపుము."
అన విన్నది యశోదమ్మ
చని అన్నది నందునితో
నందు డపుడు గఱచికశా
కలితహస్తుడై వచ్చెను
'ఏడీ యీ దొంగ కన్న
డేడీ నీలాల దొంగ'
అనుచు హుంకరించి హుటా
హుటి నడకల బయలుదేరె
అతనివెంట యశోదమ్మ
ఆమెవెంట రోహిణమ్మ
ఆమెవెంట గోపాంగన
లావెనుకను గోప్యములు
తర్ణకములు తమకింపగ
పొదుగుచేపు గోమాతలు
గోమాతలవెంట దవిరి
యెడలు నాకు గోవత్సము
లాబాలము గోపాలము
వ్రజమెల్లను యమున జేరె
వేల వేల కన్నులతో
తొలిచూపు దృశ్యమొకటి
చిత్రార్పిత మూర్తులవలె
జనత నిలిచి చూచె నచట
వెలుగుల చిరు జిలుగులలో వెలసె నచట చెట్టొక్కటి
వ్రేళ్ళు పైకి ప్రాకియుండె నేలకొమ్మ లానియుండె
మహాశ్వత్థ భూరుహమున మౌక్తికముల కాంతి లహరి
ఊర్ధ్వమూల వృక్షమ్మున ప్రవాళముల కాంతిపొంగు
అధశ్శాఖమైన తరువు నీల నీల కాంతి హేల
ఎటుగాంచిన వెలుగుతప్ప ఏ భావము లేదచ్చట
వెలుగుల ముద్దుల మాటున వేణునాదలహరి నిండె
వేణునాద గీతినుండి వేదనాద ముప్పతిల్లె
వేదనాద ధారనుండి గీతామృత ధారలొలిసె
ఆబాలము గోపాలము ఆనందార్ణవమయ్యెను
ఆనాడా యెల్లవారు యోగార్థమ్ముల గాథలు
విన్పంగమ్మనెడు కత్తి చేదాల్చిన నెఱజోదులు
యోగశాస్త్రమున కెల్లలు
యోగేశ్వరునకు మల్లెలు



ఒక్క వూళ్ళో అని కాదు ఒక్క రాష్ట్రంలో అని కాదు దేశం మొత్తం మీదనే ఏదో ఒక విద్యాలయంలో అలజడి, సమ్మె, ఆకస్మిక వైపరీత్యాలు సంభవిస్తున్నాయన్న వార్తలు నిత్యమూ వినపడుతున్నాయి. — "ఈ సోకాల్డ్ జెనరేషన్ గ్యాప్" — 'తరాల అంతరం' అంతా అధ్యాపకులకీ, విద్యార్థులకీ మధ్య వున్నదా ? అన్న అనుమానం కూడా కలుగుతున్నది.

"ఉపాధ్యాయులు పాఠాలు బాగా చెప్పకపోతే సహజంగానే వారిని ఏడిపించ బుద్ధేస్తుంది" అన్న 19 సంవత్సరాల సి. హెచ్. ప్రకాశ్ ఫైనలియర్ బి. కామ్. లో బాగా పాఠాలు చెప్పే లెక్చరర్ల క్లాసుల్లో "కామ్" గానే వుంటాను అని చెప్పాడు.

ఆడ పిల్లల విషయంలో కూడా మగ పిల్లలు, అన్ని సందర్భాల్లోనూ దుర్మార్గంగా సినిమాల్లోలాగా ఏడిపించరనీ, కూడా వాదించే ప్రకాశ్‌ది ఉడుకు తత్వం — ఉద్యమాల్లో ఉధృతంగా పాల్గొనాలనే తత్వం. వాళ్ల కాలేజీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు. ఆంధ్రసేన సోల్జర్ అయిన ప్రకాశ్ "పెర్రీమాసన్" అంటే ఎర్ల్‌స్టాన్లీ గార్డనర్ — పుస్తకాలంటే మహా సర్దా.

'కళాశాల' వాతావరణం లేకుండా కళాశాల లుంటేను, విద్యా సంస్థల పరిసరాలు దుర్గంధ భూయిష్టంగాను, గందరగోళంగాను వుంటేనూ, విద్యార్థుల మనస్తత్వం మీద అది దుష్ప్రభావాన్ని వేసితీరుతుంది అనికూడా ప్రకాశ్ నమ్మకం. చాలా మంది యువతరం లాగే ప్రకాశ్ కూడా సినిమాలు నీతికోసం చూడడు. కేవలం కాలక్షేపం కోసం చూస్తాడు. "బెల్‌బోటమ్" ప్యాంట్‌లు, మంచి ఫ్యాషన్‌బిల్ పువ్వుల చొక్కాలు అవీ ధరించి, ఒత్తుగా క్రాపు పెంచి "మాడ్‌లుక్" యివ్వటం కోసం తాపత్రయపడే, యీ యువకుడు ఆడపిల్లల విషయంలో కూడా ఫ్యాషన్‌లకు ప్రాముఖ్యత యివ్వటానికి అంగీకరిస్తాడు. వరకట్నం తీసుకోకుండా పెళ్లి చేసుకోవాలనే అనుకుంటున్నాడు... మరి "ఆచరణలో అభ్యుదయం" సాధ్యమా ? అంటే ఆ ప్రశ్నకి భవిష్యత్‌లోనే జవాబు దొరుకుతుంది.

ఈమధ్య లాన్ టెన్నిస్ బాగా అలవాటైపోయిందట ప్రకాశ్‌కి... ఆడుకునే టందుకు మంచి జాగా, అవకాశాలు వుంటే విద్యార్థులు చాలామందికి సాయంకాలాలు సద్వినియోగం అవటం దానివల్ల దేశాని కెంతో లాభం కల్గటం తథ్యం కాని అవకాశా లేవీ ! విద్యా విధానమే కాదు — తమ చుట్టూరా వున్న యీ పాడు ప్రపంచమే అయోమయంగా, గందరగోళంగా వున్నందువల్ల క్రమశిక్షణా రాహిత్యం యువతరాన్ని పట్టి పీడిస్తున్నదన్న అభిప్రాయం చాలా మంది ప్రకాశ్ లాంటి యువకులు వెలిబుచ్చుతున్నారు.

ప్రకాశ్‌కి మాత్రం టైపు షార్టుహాండూ గట్రా నేర్చుకుని చక్కని గ్రాడ్యుయేట్ కావాలనుంది. కాలేజీ యూనియన్ నాయకుడు కనుక యూనిటీ కోసం కృషి చేయటం అతని ధ్యేయం — ఆదర్శంగా వుండేవాడే కదా నాయకు డవుతాడు మరి !!

— వీరాజీ

# సినిమా

(26వ పేజీ తరువాయి)

ప్రస్తుతం దర్శకత్వం వహిస్తున్న చిత్రాల ద్వారా తన ప్రగతిపథంలో మరో పెట్టు ముందు కురుకుతాడు. వెరైటీని, క్వాలిటీని ప్రధానాంశాలుగా భావిస్తాడు దాసరి అనడానికి అతను దర్శకత్వం వహిస్తున్న ఈ క్రింది చిత్రాలు ప్రత్యక్ష తార్కాణాలు.

"రాధమ్మ పెళ్లి" — ఏ పాపం చెయ్యకపోయినా, జీవితాంతం నరకకూపాన్ని అనుభవించిన ఓ స్త్రీమూర్తి కథ. అన్యులు కల్పించిన అభూత కల్పనలకు అనవసరంగా ఎరై, ఆద్యంతం విషాదాన్ని అనుభవించిన ఓ మాతృమూర్తి కథ ఈ చిత్రంలో చిత్రించబడింది. ఇందులో శారద త్రిపాత్రాభినయం ప్రత్యేకత.

"బంట్రోతు భార్య" — పరిశ్రమ, పట్టుదల వుంటే అనుకున్న పని సాధించడం కష్టతరంకాదు అని చాటిచెప్పే చిత్రం ఇది. విషాదం ప్రసక్తి లేకుండా, వినోదంగా, సాఫీగా సాగిపోయే కథ ఇది. ఇందులో చలం, కృష్ణంరాజు, విజయనిర్మల, శ్రీవిద్య ముఖ్య పాత్రధారులు.

"తిరపతి" మనిషి మంచితనాన్ని ఆసరాగా తీసుకుని తమ పనులు చక్కబెట్టుకునే నక్కజిత్తుల నిజస్వరూపాలను బహిర్గతపరచే చిత్రం ఇది. "ఎవరికి వారే, యమునాతీరే" — పెదవులపై నవ్వును ప్రదర్శిస్తూ, ప్రేగుల్లో విషాదాన్ని దాచుకుని, పైకి మాత్రం, ఏ చీకు, చింత లేనివాడిగా, నిత్యానంద పురుషుడిగా కన్పడే ఓ వ్యక్తి జీవితమే ఈ చిత్రానికి మూలం.

"అ. బి. యన్." క్రొత్త చిత్రం : పెరిగే వాతావరణం, పెంచే పెద్దవాళ్ల పెంపకం సరిగా లేకుంటే, పిల్ల లెలా తయారౌతారని నిరూపించే కథ ఇది.

"బలిపీఠం" — ఓ ప్రసిద్ధ నవలా రచయిత్రి వ్రాసిన నవలాధారంగా నిర్మింపబడే చిత్రం ఇది. అన్ని రసాలు నిండిన కథ ఇది.

— శ్రీనివాస్

"సత్యానికి సంకెళ్ళు"లో వాణిశ్రీ





విజయవాడలో షైదీబాబాయ్ అభినందన సభలో తీసినచిత్రం. చిత్రంలో ఎడమనుంచి బాబుల్‌నాథ్, శివరామకృష్ణయ్య, వాణిశ్రీ, జయదేవ్, శోభన్‌బాబు, టి. కృష్ణ గారలు గలరు


Arthi
వాష్-ఎన్-వేర్ 2 x 2 వాయిల్స్
Lavanya
వాష్-ఎన్-వేర్ 2 x 2 కేంబ్రిక్స్
Suchitra
హెచ్. టి. వాయిల్స్
Sharmila
Pushpanjali
వాష్-ఎన్-వేర్ వైట్ కేంబ్రిక్ వాయిల్స్
దావణగెరె
బట్టలు
ది దావణగెరె కాటన్ మిల్స్ లిమిటెడ్
Thomas/DCM/10 e Tel

# టొమాటో కాయా? పండా?

సేకరణ : కొడిమెల శ్రీరామమూర్తి

ప్రకృతి మనకు ప్రసాదించిన వరాలలో, టమాటో ఒకటి! పూర్వకాలం ప్రజలు ఈ టమాటోను విషపూరితమయినదనిగా భావించి భయపడేవారు! 19వ శతాబ్దపు మధ్య కాలంలో మాత్రమే, ఇది తినడానికి పనికొచ్చే అతి విలువైన పండని ప్రజలు గుర్తించారు. నిజానికి వృక్షశాస్త్రం ప్రకారము టమాటో ఒక పండు. ఈ టమాటో అమెరికా దేశంలోని సుప్రీం కోర్టుకు కూడా ఒకసారి ఎక్కింది! ఇది ఒక కాయగూరా, లేక ఒక పండా? అనే మీమాంస 1893వ సంవత్సరంలో అమెరికా దేశంలో వచ్చింది. అప్పుడు ఆ దేశంలోని సుప్రసిద్ధ న్యాయాధిపతులు— టమాటో ఒక పండని తీర్పు ఇచ్చారు! వారి తీర్పు ఎలా ఉన్నా టమాటో మాత్రం అటు పండుగానూ, ఇటు కాయగూరగానూ అందర్నీ తృప్తిపరుస్తోంది.

ప్రపంచమంతటా ఈ పండును భుజించే వారి సంఖ్య బహుళంగా ఉంది. ఆకలిని కలిగించడంలో యిది వహించే పాత్ర అద్భుతమయినది. మాంసకృత్తులు ఎక్కువగాగల పదార్థంలో ఈ టమాటోను జతపరచి కూర వండినప్పుడు —మాంసకృత్తులు సులభంగా జీర్ణం కావడానికి ఇది ఎంతగానో ఉపయోగిస్తుంది. ఆదిలో ఈ పండు అమెరికాదేశంలోని ఉష్ణ ప్రదేశాలలో దొరికేది అంటారు. కొందరు నావికులు వీటిని ఐరోపాదేశాలకు తీసుకువెళ్లారు. తద్వారా అది అన్ని దేశాలకు వ్యాప్తిచెంది, అందరి మన్ననలనూ చూరగొంది! ఈ టమాటోను కాయింపడం బహు తేలిక. పాదులగానూ, తీగెలగానూ యేర్పడి— వాటికి ఈ టమాటోలు కాస్తాయి.

## ఎండాకాలంలో

వేసవికాలంలో ఈ పండును భుజించడంవల్ల శరీరానికి మంచి ఆరోగ్యం చేకూర్తుంది. మూత్రపిండాల వ్యాధి ఉన్నవారు దీన్ని తినకూడదు. ఈ వ్యాధిగలవారు పచ్చి పండ్లను కూడా తినకూడదు. అనేక వంటల్లో ఈ పండును ఉపయోగిస్తారు. దీని రసం పిల్లలకూ పెద్దలకూ అందరికీ ఎంతో మేలుచేస్తుంది. సంవత్సరమంతా నిలవ ఉండేలాగున ఊరగాయకూడా ఈ పచ్చడితో పడతారు. ఆ పచ్చడి అమిత రుచిగా ఉంటుంది. ఇప్పుడు అది విదేశాలకు కూడా ఎగుమతి అవుతోంది! దీంతో హల్వా తయారుచేస్తారు. ఈ పండునుంచిజామ్‌ను కూడా తయారుచేస్తారు.

టమాటో చెట్టు తనకు చుట్టుప్రక్కల ఏదయిన దుర్గంధం ఉంటే తొలగిస్తుంది. జలాంతర్గాములలో దుర్వాసన ఉంటే దాన్ని తొలగించడానికి ఈ టమాటో మొక్కలను ఉపయోగిస్తారు. విటమినులకు, ఖనిజ లవణాలకు ఈ పండు నెలవు. ఇందు విటమిను ఎ, విటమిను బి కొద్దిగాను, విటమిను సి హెచ్చుగానూ ఉన్నాయి.

వంద గ్రాముల బరువుండే ప్రతి టమాటో లోనూ విలువయిన ఈ పదార్థాలు లభిస్తాయి: నీరు 94.0 గ్రాములు. తైలము 0.2 గ్రాములు, మాంసకృత్తులు 0.9 గ్రాములు, కార్బోహైడ్రేట్‌లు 3.6 గ్రాములు, పీచు 0.8 గ్రాములు, క్యాలరీలు 20, కాల్షియమ్ 40.0 మి. గ్రా. మెగ్నీషియం 12.0 మి. గ్రా. ఫోస్ఫారిక్ ఏసిడ్ 4.0 మి. గ్రా. ఇనుము 0.4 మి. గ్రా. భాస్వరం 20.0 మి. గ్రా. సోడియమ్ 12.9 మి. గ్రా పొటాషియం 146.0 మి. గ్రా. రాగి 140 0 మి. గ్రా. విటమిన్ ఏ 585. ఐ. యూ. విటమిన్ బి. 0.12 మి. గ్రా విటమిన్ బి2 0.06 మి. గ్రా. విటమిన్ బి6 0.4 మి. గ్రా. విటమిన్ సి 27.0 మి. గ్రా. క్యాలరీలు (20.)

# వారఫలం

—మహేష్

26—4—1974మొదలు2—5—1974వరకు

**మేషం :—** వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. ప్రయాణాలు ఫలిస్తాయి. మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది. ఉద్యోగములో గౌరవం బాగుంటుంది. మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. స్త్రీలకు— వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

**వృషభం :—** ఇతరులతో కలిసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి. నూతన వ్యవహారాలు బాగుంటాయి. సజ్జనసాంగత్యం లభిస్తుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. వారం ఆఖరులో సామాన్యమైన పనులకు కూడా మీరు యెంతో కృషి చేయవలసి వస్తుంది. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. బంధుమిత్రులను కల్సుకొంటారు.

**మిధునం :—** వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. రావలసిన డబ్బు సమయానికి అందగలదు. నూతన విషయాలను తెల్సుకొంటారు. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. స్త్రీలకు— విలాస వస్తువులు కొంటారు. ప్రయాణాలోచనలు చేస్తారు.

**కర్కాటకం:** మీ కార్యక్రమాల్లో శ్రమ కలుగుతుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి. వారం మధ్యలో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. స్త్రీలకు- ఆరోగ్యం బాగుండదు. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

**సింహం :—** మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతన వ్యవహారాలు బాగుంటాయి. వారం మధ్యలో ఉద్యోగంలో శ్రమ కలుగుతుంది. సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు. వారం ఆఖరులో తిరిగి అనుకూల పరిస్థితి యేర్పడుతుంది. స్త్రీలకు— సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి. అధిక వ్యయం జరుగుతుంది.

**కన్య :—** అన్ని వ్యవహారాల్లోను గౌరవం లభిస్తుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో ఆదాయం బాగుంటుంది. వారం ఆఖరులో కొంత మంది వ్యక్తులు మిమ్మల్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

**తుల :—** వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. మీరు యిదివరకు చేసిన ప్రయత్నాలు యిప్పుడు ఫలిస్తాయి. స్త్రీలకు— బంధుమిత్రులను కల్సుకొంటారు. విలాస వస్తువులు కొంటారు.


**వృశ్చికం:—** అనవసరమైన శ్రమ కలుగుతుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి. వారం మధ్యలో ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. స్త్రీలకు— అనుకూలమైన వార్తలను వింటారు. అధికవ్యయం చేస్తారు.

**ధనుస్సు:—** ఇతరులతో కలిసి చేసే వ్యాపారాలు బాగుంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. వారం మధ్యలో చేజిక్కిన అవకాశాలు కూడా జారి పోవచ్చును. వృత్తిలో శ్రమ కలుగుతుంది. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు లాభదాయకంగా ఉంటాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

**మకరం:—** మీ కార్యక్రమాలు మార్పులు వస్తాయి. సాటి వారితో మాట పట్టింపులు తగవు. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. రావలసిన డబ్బు అందుతుంది. వారం ఆఖరులో లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. దైవకార్యాలు నెరవేరతాయి.

**కుంభం :—** వ్యాపారంలో మీ ఆలోచనలు ఫలిస్తాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. వృత్తిలో సాటివారి పోటీ పెరుగుతుంది. వారం ఆఖరులో మీ ప్రయత్నాలు సులువుగా నెరవేరతాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

**మీనం :—** అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. సాటివారిలో గౌరవం లభిస్తుంది. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం ఆఖరులో మీరు అనుకొనేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. బంధుమిత్రులను కల్సుకొంటారు.




తెలుపు బట్టలను తళతళా మెరిసెడి తెలుపు చేయుటకు

# కేవలం రాబిన్ బ్లూ
# మాత్రమే కావాలి

(మరియు తలులందరి ఒప్పందం కూడా ఇదే)




తెలుపు బట్టలను సబ్బు లేక డిటర్జెంట్‌లో ఉతికితేనే చాలదు. వాటికి తళతళా మెరిసే తెలుపు రావాలంటే వాటిని రాబిన్ బ్లూలో ముంచి తియ్యాలి, ఒక బాల్టీ నీళ్లలో కొంచెం రాబిన్ బ్లూ చేసేది చిత్రం చూడండి.

# రాబిన్ బ్లూ

ARBC-39 YEL

గుండెక్కినాడు బాలిగాడు ! ....

పులిగుండెక్కినాడు బాలిగాడు ! పులిగుండు మీద నిలబడి ఉధృతంగా వీస్తున్న గాలికి పొరక పుల్లలా ఊగిస లాడుతున్నాడు బాలిగాడు ! అబ్బ ! ... పులిగుండు ! ! —

# పులిగుండు

## పులికంటి కృష్ణారెడ్డి

తల పైకెత్తి చూస్తే తలగుడ్డ క్రింద పడిపోయే గుండు. కలిగిన వాని కంటి కావరానికి ప్రతీకగా, లేనివాడి పేరాసల పేర్పుకు పతాకగా నిలబడ్డ గుండు. గుండె కలిగిన ఒక లేబవరాలి జీవితంతో చెరలాటలాడి, వెన్నవంటి మనసును మన్నుచేసిన గుండు ! అబ్బ ! ... పులిగుండు !! ఆ గుండెక్కినాడు బాలిగాడు !

ఉగ్రాణంపల్లె ఓ కుగ్రామం. ఆ వూరికి ఉత్తరంగా ... ఊరి పొలిమేరల్లో వెలసిన గుండు — కాలగమనంలో చాల చరిత్రను సముపార్జించుకొన్న గుండు ! పులిగుండు !—

ఆ ప్రాంతాల్లో పేరు మోసిన గజదొంగ అంబోదల గిద్దడు. గిద్దడి మాట వింటే పసిబిడ్డ పాలు త్రాగటం మాని, గుక్కపూని యేడ్చేదట. తెల్లదొరలే వాడ విపరీత చర్యలకు తెల్లబోయేవారట. ఫలానాచోట, ఫలానా వేళకు దొంగతనం చేస్తానని చాటి ... బందోబస్తులో వున్న బంట్రోతు మొగాల కింత మసి పూసి, ఆ ప్రక్రియలో సాటి లేదనిపించుకొన్న మేటి — అంబోదల గిద్దడికి ఆశ్రయమిచ్చిన గుండు! గుండు గుండెల్లో ఆశ్రయమా ?—అంటే, ఆ గుండు రెండుగా చీలివుంది. ఆ చీలికలో గజదొంగ అంబోదల గిద్దడొక యేలిక ! ఆ వూళ్లో రామసాని రంగవల్లి అందరికీ తల లోని నాలుక ! రంగవల్లి రంగు మాగిన నిమ్మపండు పొంగు ... రంగవల్లి ఓరగంటి చూపు దోరవయసు కోర్కెల గుబాళింపు ... పిడికెట్లో యిమిడే నడుము ... పట్టు రవికలో యిమడలేకపోటు పడే వక్షస్థలము ... నడకలో వయ్యారము... మాట మాటలో నయగారము ... అందినట్లు అంది, అందకుండా దూరంగా వుండి, అందుకోలేని ఆ మా య కు లు — మొగం మాడుస్తూ వలవలా యేడుస్తూ వుండే, కిలకిలా నవ్వే రామచిలుక రంగవల్లి ! — ఆ వూళ్లో ఎలావచ్చి వాలిందో ఎవరికీ తెలియదు.

రంగవల్లి వచ్చింది ఆ వూరికి. వస్తూ వస్తూ సముదాయ మేమి తెచ్చుకొనిందో ఎవరికీ తెలియదు. కానీ వెంటదెచ్చుకొనింది ముద్దులు మూటగట్టే పసిపాపను ! అ యి దే ం డ్ల అందాల చిట్టి పాపను. ఆమె ఆ వూళ్లో అడుగుబెట్టిన మూడంటె మూడు నెలలకు మూడంతస్తుల మేడ పైకి లేచింది. రంగవల్లికి, అంబోదల గిద్దడికి యేదో వుందన్న పుకారు గాలిలో లేచింది. ఆ పుకారు రంగవల్లి బ్రతుకునకొక పూలబాట నమర్చిపెట్టింది. ఆ బాటపై ఆమె బ్రతుకొక షికారయింది. చిన్నా పెద్దా, బీదా బిక్కీ అందరూ తారతమ భే దా లు లే కు ం డా ఆ మె కు నమస్కరిస్తుంటారు. ఆమె వాళ్లను గౌ ర వి స్తూ ఉ ం టు ం ది. అది, ఉత్తుత్తి గౌరవం కాదు. మహాకవులకు కేవలం దుశ్శాలువలాంటి గౌరవంకాదు. ఆమె పాత్రమెరిగిన 'గుప్తదానాలు చేస్తూ ఉండేది. గొంతు కొరికి నెత్తురు తాగుదామన్న కసితో మసిగానున్న కొన్ని సంసారాలను ముడివేసింది. రంగవల్లి రంగమ్మ తల్లిగా మారింది. రంగవల్లి రంగమ్మ త ల్లి గా మా రే కా లా ని కి అయిదేండ్ల అందాల పసిపాప రాణెమ్మగా రూపొందింది.

రాణెమ్మ !...నిజంగా యూస్సీరాణెమ్మ!... ముద్దబంతి పూవులాంటి జవరాలు రాణెమ్మ. జల్సాగా తిరిగేది. అందాలరాణెమ్మ అందరితో అరమరికలు లేకుండా మాట్లాడేది. ఎప్పుడైనా, ఎక్కడైనా కాస్త మాటపొర్లిందంటే చాలు, పోట్లగిత్తలా పోట్లాడేది. యూస్సీ ధైర్యవంతురాలే! ఆవూళ్లో ఎ ం తో గౌరవముంది తనమీద. నిజమే ! ... భర్త అజ్ఞాత శక్తి ఆమెకు రక్షగావుంది వాస్తవమే !... అయినా, రాణి ఆడపిల్లని రంగవల్లికి, బాగా తెలుసు. పట్టుతప్పిన ఆడది — గట్టుతప్పిన గంగని, సంఘానికి కంటిలో నలుసనికూడ తెలుసు. అందుకే ఆమె రాణెమ్మకు ఓ రాజును జత చేయాలని తాపత్రయపడసాగింది. అయితే యూస్సీరాణి ఆ సమస్యను చాల చిత్రంగా పరిష్కరించింది.

'పులి గుండెక్కినమొనగాడు నామొగుడు!' అనింది.

క్షణం నిర్విణ్ణురాలయింది రంగవల్లి. గుణం మార్చుకోమని కూతుర్ని ప్రాధేయపడింది రంగవల్లి 'పులిగుండెక్కకలిగిన మొనగాడు పుట్టి వున్నాడా?' అని బెంగపడింది రంగవల్లి. ప్రాధేయపడి, కోపపడి, మాటలు మాని కూడ కూతురి మనస్సు మార్చలేక పోయింది రంగవల్లి, మానవ యత్నం మంటగలిసేసరికి, దైవనిర్ణయంకోసం ఎదురుచూడ సాగింది రంగవల్లి.

ప్రకటనలు ఊరి పొలిమేరలు దాటని ఆ రోజుల్లో పాయకట్టు పాయకట్టునా ఉడికిపోయింది. తలకొక్కతీరుగా మాట వెలువడుతూ ఉంది. 'అబ్బకు తగిన కూతుర్రా!' అని ఒకడంటే, 'ఈసాకుతో చస్తేకూడ అదృష్టమేరా !'అని మరొక్కడంటున్నాడు.

'అదేం పొ య్యే కా ల మో ఆ అమ్మికి. బంగారు బొమ్మ మాదిరుంది. కోరకుండా, కోరకుండా గొంతెమ్మ కోరిక కోరిందే !' పులి గుండెక్కేదెప్పుడో? ఆ పిల్ల మెళ్లో పుస్తె గట్టేదెప్పుడో?' పెద్దలు వాపోతున్నారు. ఆ పాయకట్టులో మీసకట్టు యేర్పడ్డ ప్రతి కుర్రవాడి నోట్లో నీళ్లూరాయి పులి గుండు మాట మనసులో మెదిలేసరికి నీళ్లు గారాయి! అన్నింటినీ సవాలుచేస్తూ కొదమసిల్ల లాంటి కుర్రవాడు...కురుకురు మీసాలవాడు...కలిగిన యింటి గారాబాలుతిని పెరిగినవాడు...యూస్సీ దోరవయసు మీద ఓ కన్నువేసి వుంచినవాడు. ముందుకురికాడు. కన్నప్రేవులు లబోగిబోమని మొత్తుకొన్నాయి. పెద్దలు హెచ్చరించారు. కావలసినవారు వారించారు. కాదంటే అవునన్నాడు. కాళ్లకు బంధాలు ... నడుము కుదారం ... అన్నీ పకడ్బందీగా అమర్చుకొన్నాడు. పాయకట్టులో ప్రజ పులిగుండు చుట్టూ నిలబడింది. ఎవరి ఊహల్లో వారు తే లి పో తు న్నా రు. యూస్సీ యింట్లో దేవుని ముందుకూర్చుని పూలమాలను కడుతూవుంది అందంగా !...

కోడెవయసు పిల్లవాడు ... పేరుకు జగన్నాథుడు... ఉడుము పట్టుతో ఉడతలా ప్రాకుతున్నాడు. గుమిగూడిన అమ్మలక్కలు

దవడలు నొక్కుకొన్నారు యువకులు మీసం దువ్వుతున్నారు. పెద్దలు ముక్కున వ్రేలేసుకొన్నారు.

"సెహభాస్ జగ్గా! ... సెహభాస్ ఝూన్సీ జగన్నాథ్! — పులిగుండెక్కిన పులి బిడ్డరా నువ్వు!" కరతాళధ్వనుల మధ్య గొంతు చీల్చుకొని పలికింది యువతరం.

ఊరికీ పులిగుండుకు మధ్య సేతువులా నిలబడిన జనసందోహములో జగన్నాథుడు పులిగుండెక్కిన మాట — అలలా ప్రాకి ఝూన్సీ చెవులసోకింది. అసలే అపరంజి ముద్ద ... పెండ్లి కూతురయింది ఇక చెప్పాలా ? చూడడానికి కండ్లు చాలడంలేదు పూలమాలను చేతబట్టి, ఎన్నడూ లేనిది సిగ్గు బరువుతో తలను ఒకింత వంచిపట్టి, బయలుదేరుతూ వుంది

'అయ్యో! కొంప కూలిందే!' అన్నారెవరో!

మాట పూర్తి అయి కాకమునుపే జగన్నాథుడి శరీరం పులిగుండు క్రింద రక్తపు మడుగులో ముద్దలా తేలింది తీరా గుండు పై భాగాన్ని చేరే సమయానికి ఎలా కాలు జారిందో — జగన్నాథుడు... అభము శుభము ఎరుగని కుర్రవాడు... ఆడదాని పంతంతో ప్రభావితుడైనవాడు... అందరాని అందం కోసం అర్రులు చాచినవాడు ... అందాల బాలుడు — ఇప్పుడొక రక్తపు ముద్ద. ఏది మొండెము ? ఏవి కాళ్లు ? ఏవి చేతులు ? అని తెలుసుకోలేని రక్తపుముద్ద, ఆ రక్తపు ముద్దకు ఎడతెగని కన్నీటి అభిషేకం జరుగుతూవుంది క్షణాల్లో పరుగులు దీసిందీ వార్త. పొలిమేరలుదాటి ఊళ్లో ప్రవేశించింది.

'అదో! ఝాన్సమ్మ వచ్చిందన్నారెవరో?'— ఆ మాటతో జనసందోహం పాయలుగా చీలి దారియిచ్చింది.

ఝాన్సి నడుస్తూ ఉంది. కాదు-మూర్తీభవించిన శోకదేవత అడుగుదీసి అడుగులేస్తూ ఉంది అందరూ అటువైపు చూశారు. దిగ్భ్రమచెందారు. నుదుట కుంకుమలేదు. చేతుల్లో గాజులులేవు. వీడిన కురులు ... విడువని మరులు... వేలాది కండ్లు వర్షించి వాగులైతే ఆ వాగులో ఆమె ఈదుకొంటూ వస్తూ ఉంది వచ్చింది. రక్తపు మడుగును సమీపించింది. ఒక్క క్షణం నిశ్చలంగా చూచింది. మరొక్క క్షణం బావురుమంటూ ఆ మడుగులోపడి పొర్లింది. ప్రళయ కాళిలా, తోకత్రొక్కిన త్రాచులా చివుక్కున లేచింది. ఒక్క క్షణం పులిగుండు వైపు తీక్షణంగా చూచింది. గిరక్కున వెనక్కు తిరిగింది. వచ్చిన వ్యక్తి వచ్చినట్లుగా వెళ్లిపోయింది.

రంగవల్లి మథనతో మంచమెక్కింది ఎక్కినమంచం దిగకుండా ఆమె వెళ్లిపోయింది. శక్తియుక్తులన్నీ ఆమెతోనే వెళ్లిపోయాయని అంబోదల గిద్దడు అవతారం చాలించి పట్టుబడిపోయాడు. రాణెమ్మ విరాగినిగా, మౌనయోగినిగా జీవితం గడుపుతూవుందా పల్లెలో! ...లేజవరాలి, అమాయకురాలి నిండుజీవితాన్ని బలిగొన్న గుండు! అబ్బ! పులి గుండు. ఆ గుండెక్కినాడు బాలిగాడు. గుండుమీద నిలబడి 'నిజం చెప్పేస్తా! నిజం చెప్పేస్తా!!' అని అరుస్తున్నాడు బాలిగాడు! ...ఆపాయకట్టులో ఓ పది పదిహేనుగ్రామాలున్నవి. గ్రామగ్రామానికి ఓ గవిని ఉంది. గవిన్లో ఓ గ్రామ దేవత ఉంది. ఈ గ్రామదేవతలకంతా ఓ అధిష్ఠాన దేవత ఉంది ఎమ్మెల్లే ల్లెన్నుకొన్న మంత్రివరేణ్యుడిలాగ. ఆ అధిష్ఠాన దేవత పేరు ముత్యాలమ్మ! ముచ్చటగ పులిగుండువెలిసింది. చుట్టూ మోకాటిబంటి ప్రహరీ మట్టిగోడ... ఆ మట్టి ప్రాకారానికి వేపచెట్టు నీడ...ఆ వేపచెట్టు నీడలో, బోదె ప్రక్కలో ముక్కోణాకృతిలో మూడు శిలలు!—ఎండ వానలను సమదృష్టితో సహిస్తూ, పశులు విడిచినరెట్టను స్వీకరిస్తూ, గ్రామాలను రక్షిస్తుంటాయి. ఈ గ్రామ దేవతలకు మాత్రం అడపాదడపా పూజలు జరుగుతుంటాయి.. వానలు రాకపోతే పూజ, వానలు ఎక్కువై వరదలు ఎక్కువై చెరువు కట్టలు తెలుగుతూంటే పూజ, ఊళ్లో 'వాత్‌బేదులు' తగిలితే పూజలో కలిపి గావు...ఇద్దరిజగడం మూడవ వాడికి లాభమన్నట్టుగా గ్రామాల్లోయిద్దరిమధ్య తగాదాలు అచ్చబండవద్ద తెగుతూ ఉంటాయి. నేరస్థుడు శిక్షింపబడతాడు. శిక్షకు మారుపేరు తప్పు. తప్పుకు ప్రతిరూపము డబ్బు. తప్పు పేరులో కుప్పలైన డబ్బు తరగడానికి తరుణోపాయము గ్రామదేవతల తిరణాలు. ఈతంతుకు ధర్మకర్తలు గ్రామ కరణాలు!

అయితే అధిష్ఠాన దేవత ముత్యాలమ్మ అందమైన రాతికట్టడములో వెలసివుంది. ఆమెకు మాత్రము అడపాదడపా కాకుండా, అటుయిటు కాకుండా యేడాదికొక్క మాటు మహా వైభవోపేతంగా జరుగుతుంటుంది పూజ! పాయకట్టు పాయకట్టుగా కలిపి కట్టుగా ఘనంగా జరిపిస్తుందీ పూజ. చిల్లర డబ్బులకోసం దినముచేతినిచాపే గుమస్తాలు గ్రామ దేవతలైతే, యేడాదికొక్కమారు అంతా ఒక్కమారే గుంజుకొనే అధికారి అధిష్ఠాన దేవత ముత్యాలమ్మ ఈ ముత్యాలమ్మ తిరణా



# పులిగుండు

లకు వారంరోజులు ముందుగానే పాయకట్టంతా తిరిగి 'తండోరా' వేయిస్తారు. తుడుము మీద దెబ్బపడేసరికి పాయకట్టు తనకర్తవ్యాన్ని తడిమి చూచుకొంటుంది. ఇంటింటికి పంపకం, శిలల అంపకం జరుగుతుంది. ముత్యాలమ్మ గుడికి వెల్ల వేయిస్తారు. శిలలకు రంగులు పూయిస్తారు. గుడిచుట్టూ అందాల పందిర వేయిస్తారు. వ్యాపారస్తులు అంగళ్లు పెట్టుకోవడానికి గుడిసెలు వేయిస్తారు. అక్కడికి తమ పాలిట కదొక మయసభ నిర్మాణంగా భావించి మురిసిపోతారు. తిరునాళ్ళ నాటికి యింటి కొక్క పొంగలి విధిగా బయలుదేరుతుంది. పొంగలి కొక్క కోడిపిల్ల, పొట్టేలు లేదా మేకపోతు తప్పక వుండి తీరుతుంది. ఉండి తీరాలి. లేకపోతే ముత్యాలమ్మ కోపగించుకొంటుందట. అది నియమము. నియమోల్లంఘన తప్పుకు దారి తీస్తుంది. అందుకు భయపడి పేదసాదా, వున్నాలేకున్నా అప్పో సప్పో చేసి ముత్యాలమ్మకు పొంగలు పెడతారు. కలిగిన వాళ్లు కంచి పట్టు చీరలతో ... కంచు పాత్రలతో బయలుదేరితే-లేనివాళ్లు మడివేలు యిచ్చిన ఎరవలి చీరలతో మట్టి పాత్రలతో తృప్తిపడతారు! ఈ జాతర పాయకట్టంతా కలసి కట్టుగా జరిపించినా, ఆంతర్యంలో పోటీ వుంటుంది. ఒక గ్రామాన్ని వేడుకల్లో మరొక గ్రామం తలదన్నాలన్న తపన వుంటుంది. అందుకే ఆ సందర్భంలో ఎవరి ప్రయత్నాలు వారివి. సివ్వలు ఆకసంలో పేలుతాయి. మతాబులు, బాణా సంచులు కాలుతాయి. కొమ్ములు, పలకలు గెగ్గిరెట్లు మారుమ్రోగుతాయి. "ఆనందమో! బ్రహ్మానందమో! ముత్యాలమ్మ తల్లి కానందమో!" అని పంబలవాడు పాడుతూ దరువేస్తుంటాడు. జుట్టుకు పూలుచుట్టి,కాలికి గజ్జెకట్టి కుర్రకారు అడుగు కడుతూ వుంటుంది. ఐదువలు అందంగా అలంకరించుకుంటారు. అలికి పసుపు కుంకుమలు పెట్టిన పొంగలి గంపలు నెత్తిన ఉంటాయి. నడకలో వయ్యారాలు [illegible]. మేకపోతులు, పొట్టేళ్ళు, కోళ్ళు - [illegible]రో గంటలో వాటి [illegible] వూహించుకోలేం ఎంత కనుకొంటేం— వాటి నీడ్చుకొని — మగరాయుళ్లు వెంటబడి [illegible]; పిల్లలు ఆనందం పట్టలేక ఎగురుతుంటారు. మట్టి బాటలో దుమ్మంతా వాళ్ల పరంగానే వుంటుంది. ఇంత సందడిలో కూడ పిల్లనగ్రోవి పాట పసందుగా వినిపిస్తూ ఉంటుంది. జాతర నాడు ప్రతి గ్రామము ముత్యాలమ్మ గుడికి కదిలే తిరుతెన్ను లోక కన్నుల పండువ. పల్లీయుల పాలిట కదొక పెద్ద పండుగ!

ఆ యేడు, ఆ నాడు — బాలిగాడు పులి గుండెక్కినాడు ముత్యాలమ్మ జాతర! పాయకట్టు పాయకట్టుగా ముత్యాలమ్మ గుడి వద్ద మూగింది. దాదాపు వెయ్యికుటుంబాలు. కుటుంబానికొక్క పొంగలి. పొంగలి కొక్క పొయ్యి. ఆడవాళ్లు పొయ్యి నమర్చడానికి మూడురాళ్ల కోసం తంటాలు పడుతున్నారు. కొందరు పాత పొవ్వుల కోసం వెదుకుతున్నారు. పిల్లలు చెంబులు, దుత్తలు తీసుకొని ప్రక్కన గుంటలో నీళ్లు తేవడానికి పరుగులు తీస్తున్నారు. పొయ్యికి ఎండుపుల్లలు యేరుక రావడానికి మగరాయుళ్లు బోడి గుట్టల మీద పడ్డారు. ఉత్తరజూచి ఎత్తరగింప. అదను కోసం వేచివుండిన బేహారులు, జూదగాళ్లు పగటివేషగాళ్లు అంతో యింతో సంపాదించుకోవడానికి సతమతమవుతున్నారు. అదొక అందమైన అలజడి. కొనిలెచ్చుకొన్న సందడి. ఇక కాసేపటిలో గొంతు కోసే కోడికి నీళ్లు త్రాగిపిస్తున్నాడొకడు. తలామొండెమురెండూ రెండు తునకలుగా తెగనరకబోయే పొట్టేలికి పిడికెడు కసవు నోటికందిస్తున్నాడుమరొకడు. కనికరము ఒలకబోస్తూ, కసాయి పనులకు ఒడిగట్టే మానవజాతిగదామరి! మడివేలు మునిగాడు ఎండిన ముష్టి కొమ్మమీద సన్నటి యిసుకపోసి కత్తిని నూరిందే నూరిందిగా వున్నాడు. చెట్లకు, రాళ్లకు కట్టేసి వున్న పొట్టేళ్లను, పోతులను అప్పుడప్పుడొక కంట గమనిస్తూ, మరొక కంట కత్తి వాదరను తడిమి చూస్తున్నాడు. వెయ్యి పువ్వులు వెలిగాయి. వెలుగులో మంట. మంటతో కలిసి పొగ. నీలాలు పారేపొగ. నిమ్మకు నీరెత్తినట్లు నిమ్మళంగా పైకిలేచి ఆ ప్రాంతమంతా వ్యాపించింది. నింగి నేల కొంగినట్లుంది. పొంగలి వండుతున్న సుందరాంగులు నేల కొంగిన నింగిలో నక్షత్రల్లా వెలుగుతున్నారు!

'నిజం చెప్పేస్తా! నిజం చెప్పేస్తా!!'— గొంతుపైకెత్తి, రెండుగా చీలిన గుండు సందులో తలపెట్టి అరుస్తున్నాడు బాలిగాడు. అంతఎత్తునుండి అరుస్తున్నా, గాలి ఉధృతంగా వీస్తున్నా, గుండు సందులో మాటలు గంటకొట్టినట్లు వినిపిస్తున్నాయి. అందరి దృష్టి అటు మరలింది.

"బాలిగాడు పులిగుండెక్కినాడే! అదెట్లా సాధ్యపడిందబ్బా?" కొందరి ఆశ్చర్యం.

"ఒరే! ఈమాట ఆ రాణెమ్మతో పొయ్యి చెప్పండిరా! ఆమె పండు ముసలిదైనాక యీడు గుండెక్కినాడే! ఏంవిలాబం?" మరి కొందరి ఎగతాళి.

"నిజం చెప్పేస్తా! నిజం చెప్పేస్తా!!" ఇదేమీ గమనించని స్థితిలో బాలిగాడి అరుపు.

"నీ మొగం నువ్వేంది చెప్పేదినిజం?... ఇన్నాళ్ళా చెప్పంది యిప్పుడేందిరా నిజం నువ్వు చెప్పేది పిచ్చి నాకొడకా? అణ్ణుంచి పడ్డావంటే వులుసులోకి ఎముక దొరకదు. నిజం చెప్పేంది సాలుగానీ దిగరా [illegible]

## కాలిఫ్లవర్—బంగాళాదుంప


### కూర లు

కావలసిన వస్తువులు:—

| | |
|---|---|
| కాలిఫ్లవర్ పెద్దది | 1. |
| బంగాళాదుంపలు | పావు కిలో |
| నీరుల్లి పాయలు | 2 |
| పచ్చి మిర్చి | 6 |
| కొద్దిగ అల్లం, వెల్లుల్లి | |
| ధనియాలు | 3 చెంచాలు |
| బియ్యం | 1 చెంచా. |

చేయు విధము:— కాలిఫ్లవర్, బంగాళాదుంపలు చెక్కు తీసి శుభ్రంగా కడిగి ముక్కలు తరుగుకొనవలెను. కడిగిన ముక్కలను, పచ్చిమిర్చి, ఉల్లి ముక్కలను, తగు కారం, ఉప్పు వేసి, అల్లంవెల్లుల్లి కలిపి నూరిన ముద్దను వేసి మొత్తం అన్నిటిని కొద్దిగ నీళ్లు పోసి గిన్నెలో పెట్టి పొయ్యి మీద పెట్టాలి. కూర మెత్తగా వుడికి నీళ్లు యింగిరిన తరువాత క్రిందకు దించి, మరల పొయ్యి మీద బాణలి పెట్టి తగు నూనె వేయవలెను. నూనె కాగిన పిదప దించిన కూర వేసి వేపవలెను. కూర వే[illegible] తరువాత ధనియాలు, బియ్యం, (2 వెల్లుల్లి [illegible]) వేసి దంచిన పొడి కూరలో జల్లి క్రిందకు దించి [illegible] పెట్టవలెను. యీ కూరలన్నిటిలోను కొత్తిమిర వేస్తే చాలా బాగుంటుంది. దీనిని కాలిఫ్లవర్ వేపుడుఅంటారు. ఈ కూర కుక్కర్‌లో వండేటట్లయితే నీరు పోయకుండ కుక్కర్‌లో పెట్టాలి. అవిరికి వుడికిపోతుంది. అప్పుడు పైన చెప్పినవిధంగా వేపుకొనవలెను. యిట్లే ఎట్లి కాలిఫ్లవర్ కూడ చేసుకొనవచ్చును.

—వై. వి. రమణ


నేను అత్యధిక సౌలభ్యం
గలవని పేరు పడ్డ బ్లేడ్‌లనూ,
అంతరిక్షంలోంచి ఊడిపడిన
బ్లేడ్‌లనూ వాడాను.
కత్తి పదునుగల బ్లేడ్‌లూ
మరియు చిత్రమైన లోహములు
పెదజల్లబడి రూపొందింప
బడిన బ్లేడ్‌లూ వాడాను.
కాని ఎంత గొప్ప పేరుపడిన
బ్లేడ్ వాడినా చర్మం తెగటం,
మంటడం, గాట్లుపడడం
మాత్రం తప్పలేదు.
చివరకు సిల్వర్ ప్రిన్స్ వాడాను
అది కేవలం వాగ్దానాలు మాత్రమే
చేయని బ్లేడ్-దాంతో నేను
నున్నగా, శుభ్రంగా క్షౌరం
చేసుకోగలిగాను.
సిల్వర్ ప్రిన్స్
చేసిన వాగ్దానాలను నిలబెట్టుకొనే బ్లేడ్...
నున్నని, శుభ్రమైన క్షౌరాలను సమకూర్చే బ్లేడ్
SILVER PRINCE
STAINLESS
సిల్వర్ ప్రిన్స్-క్షౌరం చేసుకొన్న ప్రతిసారి ఆనందానుభూతినిచ్చేందుకు
సిల్వర్ ప్రిన్స్ స్టెయిన్‌లెస్ స్టీల్ బ్లేడ్‌తో శుభ్రమైన
నున్నని క్షౌరాలు వీలవుతాయి. ప్రతి సిల్వర్
ప్రిన్స్ బ్లేడ్ పురోగమించిన భారత దేశ
సాంకేతిక విజ్ఞానంతో, దిగుమతి చేయబడిన
SILVER
PRINCE
STAINLESS
స్టెయిన్‌లెస్ స్టీల్‌తో తయారుచేయబడుతుంది.
ఈ కారణాలవల్ల క్షౌరం చేసుకొనేటప్పుడు మీకు
అపూర్వమైన ఆనందానుభూతి కలుగుతుంది.
సిల్వర్ ప్రిన్స్ బ్లేడ్‌తో క్షౌరం గొప్పహాయినిస్తుంది.
Grant.S.TL

# డాక్టరు సలహాలు

## డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

కె. ఎస్. ముట్లూరు.

నా వయస్సు 23 సం. లు. సంవత్సరం క్రిందట తలనెప్పి వెనుక భాగమున వస్తే ఎల్. పి. చేశారు. నాల్గవ రోజున కాళ్లకు స్పర్శ లేకుండా పోయింది. తరువాత అయిదు రోజున వెన్నెముకకు ఆపరేషను చేశారు. అయినా ఇంతవరకూ స్పర్శ రాలేదు. కారణం ఏమిటి ? స్పర్శ వస్తుందా ? "ట్యూబెర్‌క్యులోసిస్" అంటే ఏమిటి తెల్పండి.

★ ఎల్. పి. చేసినంత మాత్రాన కాళ్లకు స్పర్శ లేకుండా పోవటం అరుదు. ట్యూబర్క్యులర్ మెనింజైటిస్ వల్ల, తదితర కారణాల వల్ల, రెండు కాళ్లకూ స్పర్శ జ్ఞానం లేకుండా పోవచ్చును.

'ట్యూబర్క్యులోసిస్' అంటే క్షయ అని వ్యవహరించే రోగ కారకమైన క్రిములు శరీరంలో ప్రవేశించినపుడు ఏర్పడగల రోగాలన్నిటికీ సాధారణంగా వైద్యులు వాడే పేరు.

శ్రీమతి ఎస్ పి. ఎ. అస్సాము.

సంవత్సరము వయసు గల పాపల కడుపులో క్రిములు చేరే అవకాశము ఉందా. చేరినట్లు ఏ విధముగా తెలుసుకొనవచ్చును. లక్షణాలు తెల్పండి. పాప వయస్సు 8 నెలలు. ఉమూల్ స్ప్రే, ఫారెక్స్ పెడుతున్నాము. అన్నం పెట్టవచ్చా.

★ 1 సం. లోపల కూడా కడుపులో క్రిములు చేరే అవకాశం తప్పకుండా ఉంది. కడుపులో క్రిములు చేరినట్లు, మలపరీక్ష తరచూ చేయించడం ద్వారా కనుగొనవచ్చును. రోగ లక్షణాలు కడుపులోని క్రిములను బట్టి, వాటి సంఖ్యను బట్టి ఉంటాయి. ఏలిక పాములు, రౌండ్ వర్మ్స్ ఎక్కువగా ఉన్నప్పుడు కడుపునొప్పి, ఉబ్బసం, వాంతులు రావచ్చును. కంటికి కనపడని హుక్‌వర్మ్స్ ఉన్నప్పుడు రక్తం లేకపోవడంవల్ల అనీమియా వస్తుంది. ఇతర క్రిములు కొన్నిటి వల్ల విరేచనాలు, కొన్నిటి వల్ల మలబద్ధకం రావచ్చును.

8 నెలలు గల పాపకు తప్పక అన్నం పెట్టవచ్చును.

కె. కె. హైదరాబాదు

నాకు మొహం మీద, ముక్కు చివర యందు నల్లగా ఉంటుంది. అది మొహం మీదకు పాకుతున్నది

---

బడవా!" కొందరు అరుస్తున్నారు. కొందరు చేతులతో సైగచేస్తున్నారు.

"అదో! అటు చూడండి!" ఉన్నట్లుండి వులిక్కిపడ్డట్టు అరిచాడు బాలిగాడు. ఎటు చూడమంటున్నాడో, ఏమిచూడమంటున్నాడో అర్థంకాకపోయినా అందరు వెనుదిరిగి చూశారు.

"ఆహా! ఎంతపత్తిత్తురా! పచ్చి పసుపు కొమ్ము మాదిరుండాది. పైగా పచ్చి పసుపే సాది పూసింది. పావలా కాసంత కుంకంబొట్టు పెట్టింది. పట్టు సీర గట్టింది. నాలుగు తవ్వల పువ్వులు తల్లో తురుముకొంది. మహా పత్తిత్తులాగ పొంగలి పెడతావుంది సూడండిరా! ఇప్పుడేవో పదిమందిలో, యింతకుముందేవో ఎవుడికీ తెలియకుండా ఒకడికి పొంగలి పెట్టించింది. హ్హ హ్హ హ్హ! ఒరే! పిచ్చినాయాలి గుంపా! ఇంకా ఎవురో తెల్సుకోలా? నన్ను పిచ్చోడంటావుంట్రి గదరా పిచ్చి సన్నాసుల్లారా! అటు జూడండిరా! నిమ్మకు నీరెత్తినట్టు ఎంత నిమ్మళంగావుందో మణిసి! పేరు నిర్మలమ్మగదా? కొంపలు కూల్చినా గొంతులు కోయించినా నిమ్మళంగావుండొద్దూ మరి?" — బాలిగాడి ధోరణి అర్థంకాక అందరు చెవులు రిక్కించి వింటున్నారు. నిర్మలమ్మ! చెక్కిన బొమ్మలాంటి నిర్మలమ్మ! పాతికేళ్లపడుచు నిర్మలమ్మ! ఉగ్రాణం పళ్లెంలో ఊపిరినంతా కోర్టు కచ్చేరీలకు వెచ్చిస్తూ, తన కాళ్లు పట్టేవాళ్లను, కనుసన్నల్లో మెదిలేవాళ్లను రక్షిస్తూ — కాదన్న వాడిని ఓ కంట గమనిస్తూ అయిదు పదుల వయస్సు అందుకోసమే వెచ్చించిన కృష్ణనాయుడి జీవితములో రెండవ సతీమణిగా అడుగుబెట్టిన అందాల బరిణె నిర్మలమ్మ పొయ్యిరగలిస్తూవుంది. ఎంతకూ అగ్గి పొయ్యిలో సతమత మవుతూవుంది. ఊదీ ఊది, కండ్లుబ్బి, చెక్కిళ్ళుకంది, కందిన చెక్కిళ్ల పై కన్నీళ్ల కారుతూంటే పట్టుకోక చెడిపోతుందనేమో—కన్నీళ్ళు కూడ తుడుచుకోలేక అవస్థ పడుతూవుంది నిర్మలమ్మ.

"ఏడుపెందుకే నాయుడమ్మా? ఇంకా యెందుకా నంగేడుపులు? ఇంకెతమందికి పొంగలి పెట్టేద్దామని ఆ ముక్కుసీదడాలు? ఏ మొకం పెట్టుకొనొస్తివి? పదిమందిలో కెట్లాగొస్తివి? ఛీ ఛీ! కాపురం ఒకడికి. కొంగు మరొకడికా? నీదీ ఒక బతుకేనా? ఆ రాజమ్మజూడు! మంచికో చెడ్డకో గుండెక్కినోడేనామొగుడనింది. గుండెక్కేసినాడు జగన్నాధుడన్నారందరూ. వాడే మొగుడనుకొనింది. కర్మగాలి కాలుజారింది. గుండెక్కినోడేకదా నా మొగుడు. కాలుజారితే నాకేవి? కాలిపోతే నాకేవి? అనుకొనింది. అనుకొనిందా అట్టానే బతికింది. అదీ బతుకంటే! అదీ ఆడదంటే! 'నువ్వుండావు దేనికి? నీ పూజలు యే దేవుడందుకొంటాడే?" పూనకం పూనినవానిలాగ అరుస్తున్నాడు బాలిగాడు.

"ఒరే! తక్కువజాతోడా? ఇప్పుడెందుకురా ఆ తక్కువమాట్లు? నోరుమూస్తావా లేదా?" — నాయుడు కనుసన్నల్లో బతికేవాళ్లు కండ్లెర్రచేస్తున్నారు.

"ఒరే! బాలిగా! నీకు బుద్ధుందట్రా?

## పులిగుండు

అప్పుడేవో గెడ్డం పట్టుకుని బతిమలాడి, నిజంచెప్పరాంటే, చేతిలో చెయ్యేసి, నిజంవే చెప్తానని కూసి, తీరా కోర్టులో నాకేవీ తెల్దని మొరిగిన కుక్కా! యిప్పుడెందుకురా కారు కూతలు కూస్తావు? ఏ దేముడు మెచ్చుకుంటాడురా నువ్వు చెప్పే నిజం?" — ఒక ప్రక్క ఈ గుట్టు రట్టు కావాలని నాయుడి ప్రతిపక్షం నవ్వుకొంటున్నా, మరొక ప్రక్క నీతులు నిమిరి నంగి మాటలు పలుకుతూ ఉంది.

"ఒరే మీరు పెద్ద పెద్ద జాతులేరా? అయితే మీ మాదిరిగ పెద్ద పెద్ద పనుల్జేసి బతకలేదురా నేను. పుట్టి బుద్దెరిగింది మొదలుకొని నాయుణ్ణే నమ్ముకున్నా! బూవమ్మను నమ్ముకున్నా! బొట్టు బొట్టుగ సెమటోడ్చినా! నేనేగాదురా మీరనుకొనే తక్కువ జాతోళ్లంతా అట్టానే బతుకుతుండారు. కష్టపడడం మా వంతు. తెచ్చి మీ యిండ్లల్లో పోస్తే మెక్కడం మీ వంతు. మీరు తినంగా మిగిలింది మా మొగానిదిలిస్తే ఎంగిలి మెతుకులేరుకొని తిని బతకడం మా వంతురా! అయినా మీకు కనికారమేలేదు. కండ్లులేవు. ఉండినా కనిపించటము లేదు. నల్లిని నలిపినట్టు నలిపేస్తుండారు మా జాతిని ... అప్రనా నేను తక్కువ జాతోణ్ణి. నిజంవే! నిజంవే చెప్పేస్తానని చేతిలో చెయ్యేస్తిని. నిజంవే! కోర్టులో నిజం చెప్పలేకపోతిని. నిజవే! — పిచ్చిబట్టి తిరిగితిని నిజంవే! ఈ పొద్దు ఎట్లెక్కినానో ఏవో

డాక్టర్ వద్దకు వెళ్లితే మందులు వ్రాసి ఇచ్చారు. అవి వాడితే తగ్గి మళ్లీ వస్తున్నది.

★ ఇలా చర్మరోగాలు ఉన్నవారు, చర్మ వైద్యులను సంప్రదించడం ముఖ్యం. నేరుగా పరీక్ష చేసిగాని తీర్మానించబడని రోగాలలో ఇవి ముఖ్యమయినవి.

చాలామందికి మచ్చలు, మొటిమలు మానిన తర్వాత రావటం జరుగుతుంది. అయితే కాలక్రమేణా ఇవి కనపడకుండా పోవడానికి అవకాశం ఉన్నది. 'సాలిసిలిక్ ఆసిడ్' ఆయింట్‌మెంటు వాడటం వల్ల తొందరగా తగ్గిపోయే అవకాశం ఉన్నది.

ఎస్. ఎల్. యిల్లెందు.

నాకు మొదటి రెండు కాన్పులు స్టిల్ బర్త్. మూడవ కాన్పు సిజేరియన్. ఆ అబ్బాయి మూడు సంవత్సరములు బ్రతికి 4వ కాన్పుకు 15 రోజులు ముందుగా పోయినాడు. నాల్గవ కాన్పు అబ్బాయి. ఈ అబ్బాయి బ్రతుకుతాడంటారా. మాది మేనరికము అయినందున ఈ విధంగా జరుగుతున్నదంటారా తెలుప ప్రార్థన.

★ మేనరికం వల్ల కొన్ని అనర్థాలు రావటానికి అవకాశం ఉన్నా తరచూ 'ఇలా' జరగటం అసంభవం. గర్భవతిగా ఉన్నప్పుడే సరిఅయిన వైద్య సదుపాయాలు, ప్రసవ సమయంలో నిపుణుల పర్యవేక్షణ ఒకటి రెండు సార్లు జరిగిన తరువాతనయినా ఏర్పరచుకొని ఉండాలి. పుట్టిన ప్రతి పిల్లలూ చనిపోతారనుకోవటం పొరపాటు. సరి అయిన వైద్య సదుపాయం ఉన్నప్పుడు ఇలా జరగవలసిన అవసరము లేదు.

కె. ఎస్. కదిరి

నేను పుష్టికరమయిన ఆహారము తినుచున్నప్పటికి లావు కావటం జరగలేదు. పైగా పెండ్లి అయినప్పటి నుంచి ఇంకా సన్నబడి పోతున్నాను. లావు కావటానికి ఏదైనా ఉపాయం చెప్పండి.

★ మీరు తినే పుష్టికరమైన ఆహారం ఏమిటి? తినే ఆహారంలో విలువ ముఖ్యం గాని, అవి ఎంత అనే పరిమాణము ముఖ్యం కాదు. ప్రోటీనులు ఎక్కువగా కల ఆహారపదార్థాలు శరీరానికి పుష్టిని కలుగచేస్తాయి.

కాని సరి అయిన ఆహారం తీసుకొన్నా కూడా జీర్ణాశయంలోని కొన్ని లోపాల వల్ల తిన్న ఆహారం జీర్ణం కాక శరీరం పెరగటం జరుగదు. మల పరీక్ష వల్ల ఈ విషయం నిర్ణయమవుతుంది.

డయునబాల్ మాత్ర రోజుకి ఒకటి, పెటాలిన్ సిరప్ రోజుకి 3 సార్లు తీసుకుంటే మంచిది. ఇలా 2 నెలలు వాడవలసి ఉంటుంది.

---

ఆ ముత్తేలమ్మ తల్లికే తెలుసు. పులి గుండెక్కినాను నిజమే!—అయితే జగన్నాథుడి మాదిరి ఆడదాని కోసరం గాదురా నేను గుండెక్కింది. నిజం సెప్పడానికి. నేను గాదురా గుండెక్కింది. గుండెక్కింది నిజంరా! నేను గాదురా మాట్లాడేది, మాట్లాడతా వుండేది నిజంరా! అందుకే యినండి. నాలాంటి తక్కువ జాతోడు మీ లాంటి పెద్ద పెద్ద జాతోళ్ల మద్దె నిలబడి నిజం సెప్పలేదురా! సెప్పి బతకలేదురా! అందుకే పులిగుండెక్కినా! మీరు కాదు గదా మీ లాంటోళ్లబ్బలొచ్చినా యింక నన్నాపలేరు. ఇనండిరా యినండి!"

బాలిగాడి ఆవేశానికి హద్దు పద్దూ లేనట్టుంది!

పొంగలికి నీళ్లు తెచ్చియిచ్చి, పొయ్యికి యెండు పుల్లలు విరిచిపెట్టి మిఠాయీలు కొనుక్కోవడానికి, రంగుల రాట్నంలో తిరుగడానికి పైసల కోసం తల్లిదండ్రులను తోడుకతినే పిల్లలు సైతం అన్నిటినీ మరచి అదోక వేడుకగా పులిగుండు చుట్టూ చేరారు.

ఇన్నాళ్లుగా పిచ్చివాడుగా చెలామణి అయి, యిప్పుడు పులిగుండెక్కిన బాలిగాడి మీద రాళ్లు రువ్వడానికి వ్యర్థ ప్రయత్నం చేస్తున్నారు. నాయుడు పక్షం నాల్కలు కొరుకుతూంటే ప్రతిపక్షం ముసి ముసిగా నవ్వుకొంటూంది. గుండు మీద బాలిగాడు గుక్కతిప్పుకోకుండా వాగుతున్నాడు.

"పాపం! రావుడు ఎంతమంచోడువాడు. ఎంతందగాడు వాడు. అదేం కర్మమో లేనోళ్ల కొంపలో పుట్టినాడు. పుడితేమాత్రం? ఎంత మట్టూ మరేద? ఎంత గుట్టుగ కాలంగడపతావుండె. వాడు గొంతిప్పితే రాళ్లు కరగతా వుండె. మణుసులు మాకుల్లా నిలబడతా వుండిరి. ఎట్లనో కన్నగసాట్లుపడి పదిదాక సదువుకుంటే. ఈ పాడులోకంలోవాడికేదైనా పని దొరికుండే ఏ పట్నానికో ఎల్లిపొయ్యుండే వాడు. ఈ వూళ్లో ఆయింటికాడ, ఈయింటి కాడ పాటలు పాడతా ఏ అమ్మో దయదల్చి అంతయిదిలిస్తే తిని బతకతావుండె. అట్లాంటి కన్నోరుమింద కన్నేస్తివే నాయుడమ్మా! అయినా వాడేవన్నా లోబడ్నా? ఈత మాను దేకడం, ఈడుగాని సావాసం సెయ్యడం తగదని తన్నుకుండె. అయినా వదిలిత్తివా? లేదే! నీ మాయదారి ఆటల్తో వాణ్ణిబుట్లో యేసుకుంటివి. వాడుమాత్రం యేంచేస్తాడు పాపం? పొంగుతుండే వయసు. పత్తిని నిప్పును పక్కనపక్కనబెట్టి రగలద్దంటే వూరుకుంటుందా? రగిలిస్తివి, మంట మండిస్తివి. మట్టు బెట్టిస్తివిగదే నాయుమ్మా! నాయుడమ్మా!!—"

పేదరాలి కడుపులో పుట్టిన రాముడు, గాలికి పెరిగిన రాముడు, కనుముక్కు తీరు కోడేరేసినట్లు కన్నులకు యింపైన రాముడు, కమ్మగాపాడే రాముడు ఉన్నట్లుండి చంపబడ్డాడన్న వార్త పాయకట్టులో ప్రాకింది ఒకప్పుడు, గైవినిలో శవం పడివుండినదని, దానిని ఆధారంగా తీసుకొని కృష్ణమనాయుడంటే గిట్టనివాళ్లు నాయుడి మీద కేసు బనాయించారని, తగినసాక్ష్యం లేనందున కేసు వీగిపోయిందని పాయకట్టంతా తెలుసు. కానీ దీని వెనుక యింత చరిత్ర యిమిడి వుందని ఎవరికీ తెలియదు. అందుకే ఆసక్తిగా వింటున్నారు.

"ఐనా నువ్వు మాత్రం యేం జేస్తావ్ నాయుడమ్మా? ఆ ముసిలి పీనిగతో నువ్వేం సుకమనబస్తివి? అందుకే నువ్వు చేసిందేమీ పాప్పమనుకోలేదు నేను. అయ్యో పావమ్మని పాలు పంచుకుంటి. నా వల్ల అయింది నేను చేస్తి. ఎట్టా పసిగట్టినాడో నీ ముసిలి మొగుడు. నీకు, నాకు రావుడికీ ఆ పైన దేవుడికి తప్ప యింకొకరికి తెల్దనుకొనింది పసిగట్టినాడు. పగబట్టినాడు. సిత్తూరుకి పొయ్యొస్తున్నా పొయ్యి తిరిగొచ్చిమేవారించి సంపేసేరావుణ్ణి. నా కండ్ల ముందర పొడ్సిపొడ్సి సంపెనే! పొడ్సి సంపేసి రాత్రికి రాత్రే సిత్తూరు సేరుకున్నే! పాపం! రావుడు. పాణాలువదులుతూ వాడు సూసిన సూపు. దిక్కులేనిసావు సస్తూ వాడు సూసినసూపు? అబ్బ! గుండెజలదరిస్తా వుంది. "ఒరే బాలిగా! నా తప్పేమీ లేదని నీకు తెల్సురా! బలంతంగా లాగింది అమనిసే గదరా! వద్దని మొత్తుకుంటేకూడ వదలకుండా నీ పాణానికి నా పాణమిస్తానని నమ్మించింది తానేగదరా? కడకేమీ ఎరగనట్టుండి పాయగదరా? దీన్ని లోకానికి సాటాల్సింది నువ్వేరా! లేకపోతే నావుసురుగొట్టి సస్తావు!" అని సూసినట్టుణ్ణే ఆ సూపు. ఆరు నూరుగానీ, నూరారుగానీ, నిజం సెప్పేద్దామనుకొంటి. ఊళ్లో యెదురు పార్టీవోళ్లు, 'ఏందిరా? బాలిగా?'- అంటే, సామీ నా మాటంటె, పదండిసామీ! అంటి. వాళ్లేవో నా మాట నమ్మిరి. నా మాట మింద నేను నిలబడతాననుకుండ్రి. కో

కెక్కిరి. పోలీసోళ్లకు తినబెట్టిరి ఆ దెబ్బతో వాయుడు గెతి అదోగెతి అవుతుందనుకుండ్రి. నిజంవే! నేనూ అట్టానే అనుకుంటి నాయాలు నాయుడాట కట్టిందనుకుంటి కాని వాడే నన్ను మెడబట్టి యింట్లోనుంచి బయటికిగెంటె. నా పూరిగుడిసెకు నిప్పు

## పులిగుండు

పెట్టె. మా యింట్లోదాన్ని, నన్ను, నా కసుగందుల్ని సెట్టు కింద నిలబడేట్టు సేసె. ఏంవి సెయ్యమంటారు సెప్పండి? అంతటితో వొదిలిపెట్టెనా? లేదే! మా వాడవాడనే యిరకాటంలో యిరికించె. ఇరుక్కొని మేంవు సస్తుంటే సకిలించె. అంతో యింతో సెయ్యిజాపి అప్పు తీసు కొన్నోళ్ల నిలువు కాళ్లమీద నిలబెట్టి అప్పక్కడ బెట్టి కదలమనె. పెట్టలేకపోతే సెట్లకు గట్టించికొట్టె. మా వంట పొలా



ేకు వాడి పొలంమీదుగా రావాల్సిన నీళ్లాట కాయింపే. పంటలు మలమల మాడిపోయుండె. వాడ వాడంతా ఒకజై ఒకనాడు నాదగ్గరి కొచ్చిరి!

"ఒరే! బాలిగా! ఇదేందన్నా బాగుందట్రా! నిన్ను జూసుకోనిగదరా అపోజిట్టు పార్టీవోళ్లు కోరుట్టుకెక్కింది. అది జూసుకోనిగదరా నాయుడు మా మిందికెక్కి లొక్కతావుండేది. ఎట్లా సావమంటావురా ఈ సావు?... పోనీ! సచ్చినోడెట్లా సచ్చె! నువ్వు నిజంజెప్తే వాడు బతకబొయ్యేదీ లేదు. నాయుడు మమ్మల బతకనిచ్చేదీ లేదు. మమ్మల్నెందుకురా యిట్టా సంపతావు?... పుట్టేఅప్పు పుట్టకుండా పాయ. పంటలేవో నిలవనా ఎండిపోతుండాయి. ఈ పొద్దో రేపో వాడకు, నీ పూరి గుడిసెకు పట్టిన గతే పట్టేట్టుగా వుంది. మమ్మల్ని బతికించరా నీకు పున్నెంవుంటుంది." అని మొత్తుకుండ్రి. కన్నీరు మున్నీరుగా యిలపించిరి. ఏంసెయ్యమంటారు సెప్పండి?

ఆ మరసట్రోజు అర్ధరేత్తిరి కాడ. నాయుడే సేరుగా నాదగ్గరికొచ్చె. సెట్టు కింద కడుపులో కాళ్లు బెట్టుకొని పడుండిన నా పెళ్లాం పిల్లల్నిసూసి కంటతడి బెట్టుకొనె.

"బాలిగా! ఎందుకొచ్చిన కర్మరాయిది. జరిగిందేదో జరిగిపొయ్యింది. బుద్దెరిగిన నాటి నుండి పెట్టింది తిని, యిచ్చింది కట్టి నా పంచన బతికితివి. ఈ చేతులతోనే పెట్టి మళ్లీ ఈ చేతులతోనే కొట్టాలంటే బాధగా వుంది. నా మాటినరా! నీకొక యెకరా పొలంయిస్తా. కాలిపోతే పొయ్యింది పూరి గుడిసె. మూడంకణాల యిల్లేసిస్తా. ఒక్క మాట సెప్పరా! నాకేమీ తెల్దని ఒక్కమాట సెప్పరా! ఒక్కటంటే ఒక్కమాట సెప్పరా "బాలిగా!" అని జాలిగా సేతులు పట్టుకుండె!

ఏంసెయ్యమంటారు సెప్పండి? ... ఈ అద్దినపు గెతిలో నన్నేంసెయ్య మంటారు సెప్పండి? కూటికిలేక కునిలిపోతున్న పెళ్లాం పిల్లలొకపక్క, నాయుడి చేతిలో నలిగిపోతున్న నావాళ్లొకపక్క సమాలించుకోలేకపోతి. అందుకే సెప్పేస్తి నాకేమీతెల్దని. కేసు కొట్టేసిరి. నాయుడు బయటపడె. అపోజిట్టు పార్టీ వోళ్లు నామిందెగిరి పడిరి. ఏంసెయ్యమంటారు సెప్పండి?" ... గత స్మృతితో గిలగిలలాడిపోతున్నాడు బాలిగాడు.

పాయకట్టు ప్రజలు పులిగుండు క్రింద నిలబడి దిగ్భ్రమచెంది వింటున్నారు, పొంగళ్లు దించారు. పడినేలు మునిగాడు నోటికి గుడ్డ అడ్డంగా కట్టుకొని భయభక్తిగ తళిగలు వేయిస్తున్నాడు. చలిబిండి పిసికి, ప్రమిదలుగాచేసి, నూనెపోసి, వత్తివేసి తళిగకొక దివ్వె వెలిగించారు. వేపచెట్టు నీడలో ... ముత్యాలమ్మ గుడిలో ... వేయితళిగలు ... వేయిదీపాలు ... దేదీప్యమానంగా వుంది. వేయి కుటుంబాలు పని గట్టుకొని అలంకరించడములో ముచ్చటగా వుంది ముత్యాలమ్మ. బీదాబిక్కీ, పేదాసాదా తీట ఆకులు చేత పట్టుకొని అమ్మవారి ప్రసాదం కోసం ఎదురు చూస్తున్నారు.

ఎగ్గొట్టుక వస్తున్న ఏడుపును దిగమింగు కొన్నాడు బాలిగాడు. అందరి చెవుల్లో పడవలెననియేమో గొంతు చించు కొంటున్నాడు బాలిగాడు.

"నాయుడు ఎకరా పొలం యిస్తానని, మూడంకణాల యిల్లేసిస్తానని, సీకుసింతా లేకుండా హాయిగా బతకచ్చని సంబర పడతా వుంటి. దినాలు గడిసె. వారాలు గడిసె. నెలలు తిరిగె. నాయుడిగారి సురిమసకుండా వుండె. ఎదటబడి అడిగితే యేమన్నాడో తెలుసా? 'తక్కువ జాతి నా ... ! ఎకరా పొలం కావాల్నా? ఎప్పుడమ్మా మొగుడు సత్తుడా! యిల్లు రావాల్నా? అప్పుడు పాపం! కావద్దా మరి?' అంటూ ఎగిరి తంతాడా? వాడు తన్నింది సన్నా? కాదు. నా తక్కువ జాతిని. ఈళ్ల హయాంలో కింద నీళ్లు తాగే తక్కువ జాతిని!"

తంతే ఏమయింది? నేను యీదిలో పడితిని. ఎదురు పార్టీ వోళ్ల కండ్లల్లో పడితిని. ఆమీద నా పెళ్ళం నోట్లో పడితిని. 'సెప్పింది ముందుగానే నాయుడ దగ్గర ఎందుకు లొక్కాలేక పోతివిరా ముదనష్ట

## కొన్ని పరిచయాలు

# నటుడు ప్రసాద్

— శ్రీనివాస్


ఎం. పి. ప్రసాద్. చిత్రరంగానికి పరిచయం చేసింది కెమెరామెన్ కె. ఎస్. భాస్కరరావు ప్రసాద్ తీయించిన స్టిల్సు నిర్మాతవాసంతికి చూపించారు. ఆవిడ 'మేమూ మనుషులమే' చిత్రంలో ఒకముఖ్య పాత్ర నివ్వడంతో తెర జీవితం ప్రారంభమయింది.

ఎన్. భావనారాయణ, వాసంతి చిత్రంలో ప్రసాద్ నటించిన కొంత భాగాన్ని చూడడం, 'కన్నె వయసు'లో ప్రాధాన్యత ఉన్న వేషాన్నిచ్చారు. దాంతో ప్రసాద్ కి నిలదొక్కుకోగలను అన్న నమ్మకం కుదిరింది.

మేమూ మనుషులమే చిత్రంలో ప్రోత్సాహాన్ని, ఉత్సాహాన్ని అందించి దీవెనల నందజేసిన జగ్గయ గారికి కృతజ్ఞతలు అన్నాడు ప్రసాద్.

నటరత్న ఆప్యాయత!

ప్రముఖ నిర్మాత విశ్వేశ్వరరావుగారు తీర్పు చిత్ర



ములో, సంసార నౌక చిత్రంలో పాత్రలిచ్చి ఆదరించినందుకు, తాతమ్మ కల చిత్రంలో సెల కృష్ణ వేషం యివ్వడమే కాకుండా, తన్ను స్వంత బిడ్డకన్నా మిన్నగా ట్రీట్ చేసినందుకు చిరంజీవి ప్రసాద్ కృతజ్ఞతలు తెలుపుతున్నాడు.

ప్రత్యగాత్మ, సి. ఎస్. రావుల శిక్షణ

ముగ్గురు అమ్మాయిలు చిత్రంలో విలన్ వేషం యిచ్చారు, నిర్మాత పి. ఎస్. ప్రకాశరావు. ఆ వేషాన్ని చక్కగా చేయించారు ప్రత్యగాత్మ. సంసార నౌక చిత్రంలో శారద, కృష్ణంరాజు కుమారుడి పాత్ర నిచ్చారు, నిర్మాత ఎ. కె. వి. ప్రసాద్. ఆ వేషాన్ని బాగ చేయించారు సి. ఎస్. రావు. వారి శిక్షణలో ఎంతో నేర్చుకోగలిగాను, అన్నారు ప్రసాద్.

"శ్రీరామ రక్ష"

"నేను నటించే చిత్రాలను ప్రేక్షకులు చూచి, అందులో మంచి ఉంటే స్వీకరించి, తప్పుయుంటే నాకు తెలియజెయ్యమని కోరుతున్నాను. ప్రేక్షకులిచ్చే రక్షే శ్రీరామరక్ష. సినిమాకి వాళ్లకు నచ్చని అంశాలను, నేను పాటించవలసిన విషయాలని నాకు వివరించగలిగితే, నా నటనలో [illegible] నెరవేర్చగలను" అన్నారు [illegible] చిరంజీవి ప్రసాద్.

పోడా !' అని పెళ్లాం ఆడిపోసింది. ఎదురు పార్టీవోళ్ళు ఎకసక్కాలాడిరి. మొకాన వూసిరి. 'ఒరే బాలిగా! నేనడిగిందేంవి? నువ్వు జేసిం దేంవి? సరిపోతుందంట్రా యిది ?'' అని రాంవుడు-సచ్చిన రాంవుడు దెయ్యాంవై పట్టు కుండా! నేను పిచ్చివాడినయితిని. నా పెళ్లాం పిల్లలు గూడులేని గువ్వలైరి. ఈ ఎయ్యి పొవ్వుల్లో మండే మంట నా కడుపు మంట. అదో అటుసూడండి!' అన్నాడు బాలిగాడు. శ్రద్ధగా చెవులు రిక్కించి వింటున్న ప్రజ తిరిగి చూచింది. బాలిగాడందుకొన్నాడు.

''ఒరే నాయుడూ! ముసలిపీనిగా! పెండ్లాన్ని యేలుకోలేని యదవా? ఇంకా ఎందుకురా నీకామీసం? మాటదప్పిన నువ్వా నేనా రా తక్కువజాతోడు? నేను నిజం సెప్తే నంటే నా జాతినంతా నీ సేతుల్లో వుందని యిరకాటంలో పడేసి మీసం వడేస్తివి. లేని ఆశలు జూపించి నాతో అపద్దం సెప్పించి అడిగితే ఎగిరితంతివి. రెండిండ్లకు అగ్గి బెట్టి రొమ్ముగుద్దుకున్నే యదవా? జుట్లు పట్టించి యేడిక సూసే మంకు కుంకా? మాట దప్పిన మోసగాడా? ఎప్పటికైనా నీకాలు గుంతలోనే లేరా? నీగెతి ఆముత్తేలమ్మతల్లేసూడాల్రా!''

''రే!... వెయ్యరా!'' అరుస్తున్నాడు కృష్ణమనాయుడు

'నువ్వుగాదురా! యింక నీయబ్బ లేసొచ్చినా ఎయ్యలేడురా! అందుకేరా గుండెక్కింది. గుండుమింద నిబ్బరంగ ఎన్నా! నాకడుపు

# పులిగుండు

మంట తీరేదాకా తిట్టతా నాఅక్కసు అణిగి పొయ్యేదాక తిట్టతా!—నీయాలితాడు పుటుక్కున తెగుతుందిరా! నీ వంశం నాశనమై పోతిందిరా! నీ పెళ్లాం పిల్లలు నాబిడ్డ అగోరించినట్లు గోడుగోడున యేడుస్తార్రా!'' తిట్లదండకాన్ని అందుకున్నాడు బాలిగాడు.

దూరంగా ''రే! యింకా చూస్తావెందుకురా? వెయ్యరా!'' అరుస్తున్నాడు బిగ్గరగా నాయుడు సరిగ్గానే వేశాడు ఒక్క వ్రేటు మడివేలు మునిగాడు తలామొండెము రెండూ రెండు తునకలై రక్తపుమడుగులో పొరలాడుతూవుందినాయుడి కండబట్టినపొట్టేలు.

''అయ్యో!... బాలిగా!!'' ఆర్తనాదం చేసింది జనసందోహం.

తీట్రాకులు చేతబట్టి, మూడడ్డేళ్ల పాత పేలిక గోచిగా పెట్టి, ముత్యాలమ్మ ప్రసాదం కోసం ముచ్చటపడుతూ దూరంగా నిలబడి వుండిన బాలిగాడి బిడ్డలు ..పట్టు మని పదేండ్లయినా నిండని పసిగందులు... ''అయ్యో! నాయనా!'' అంటూ పరుగులు దీశారు తీట్రాకులు విసరికొట్టి.

''పొద్దుగూట్లో పడతావుందప్పుడే! కూర వుడకడాని కాలస్యమవుతుంది. తొందరగా ఎత్తండిరా పొట్టేలిని'' నాయుడు సేద్యగాళ్లను తొందర పెడుతున్నారు,

''అయ్యో!...అయ్యయ్యో!!...

ఉన్నట్లుండి జనసందోహంలో ఒక వైపు నుండి అరపు వినబడింది. అందరి దృష్టి అటు మరలింది. ఎప్పుడు, ఎలాగ అంటుకొనిందో?—పట్టు చీర నిప్పంటుకొనింది. పరుగులు దీస్తూ వుంది నిర్మల ముత్యాలమ్మ గుడివైపు ధగధగ మండుతున్నాయి మంటలు మధ్యలోనే పడిపోయింది. ముత్యాలమ్మను చేరుకోలేకపోయింది. లబలబ మొత్తుకుంటున్నారు నాయుడు.

ఓ ఎముకలగూడు...మట్టిపిసికి బ్రదకడానికే నేర్చిన ఎముకలగూడు ... అడుసుమడిలాంటి రక్తపు మడుగులో తునా తునకలైన తనువును ఒకటిగాచేర్చి, హృదయానికి హత్తుకోవడానికి అవస్థపడుతూ వుంది. అస్థవ్యస్తంగా చేరిన తనువు మీదపడి కన్నీరు మున్నీరుగా విలపిస్తూ వుంది'

బాలిగాడిగతివిని, జాలిగొని. మౌనయోగిని రంగెమ్మ మరొక్కసారి తీక్షణంగా పులిగుండు వైపు చూచింది.

వెయ్యి కుటుంబాల ఎదురులేనిపూజ !... బాలిగాడితో కలసి వెయ్యొక్క ప్రాణువుల గావు... ఎర్రదనాన్ని ఎగ్గొడుతున్న పడమటి దిశ... వెయ్యి పొవ్వుల్లో ఎర్రటిమంట ... లోకమే రక్తమయంగా రంజిలుతూంటే మురిసిపోతూవుంది ముత్యాలమ్మ!

కలిగినవాని కంటి కావరానికి ప్రతీకగా ... లేనివాడి నిస్సహాయతకు నిదర్శనంగా ధీమాగా నిలబడివుంది పులిగుండు.




# ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

పి. ఆర్. ఎస్. పెదగలూరు

పెట్రోలు ధర ఎక్కువైతే వాడకం తగ్గుతుందన్న ప్రభుత్వపు పిచ్చి ఆలోచనపై మీ అభిప్రాయం ?

అది తుగ్లక్ ఆలోచనే అయినా — మరింత చేస్తుంది — ప్రభుత్వం. మనం ఒక జాతిగా ఒక మాట మీద నిలబడం. సాంఘిక బాధ్యతలు తోసి రాజంటాం. నైతికంగా ఏ మాటకీ కట్టుబడి వుండం. రూల్సు చేయగానే వాటి లొసుగులు వెతుకుతాం. డబుల్ స్టాండర్డ్సు మన జాతి నీతి. పరదేశాల్లో చూడండి ఎటువంటి కట్టుబాట్లకి జనం దేశ భవిష్యత్తు దృష్ట్యా తలఒగ్గుతారో. కాని యిక్కడలాంటి పప్పులేం వుడకవు. అందుకే అందరి ఖరీదులు ఆర్డర్ అప్డిడే చేస్తే—డబ్బుంటే కొనుక్కుంటారు. లేకుంటే వచ్చినట్లు వూరుకుంటారు. అది ప్రభుత్వం గమనించినట్టుంది.

టి. ఎమ్. ఉమ్మెడ.

మీరు దేనికి భయపడతారు ?

శిలావదృఢులైన మూర్ఖులంటే భయంనాకు. అలాంటి వారి బారినుండి మన గౌరవం కాపాడుకోవడం చాలా కష్టం.

జి. జి. ఆర్. ఇజ్జవరం.

ఈ విలువైన కాలాన్ని దేనితో కొలగలం ?

గడచిన క్షణాలు కొనలేం నిజానికి డబ్బుతో కొనలేనిది కాలం ఒక్కటేనేమో.

జి. కె. ఆర్. నందిగామ.

'తరుణ' మీద మీ బొమ్మతో మా ప్రాణం మీద తిని తొంగించారు.

అదే నా ధ్యేయం ! మరి నావ్యా బొమ్మలా వుండే సుందరినోట భలాంటి మాటమాట లెలా వస్తాయండీ, నాలాంటి తక్కు మొక్కులకి నిల్వగల్గి తాటికనోట వస్తాయి గాని !

పి. జి. ఆర్. ముద్దనగిరి.

నా జీవిత నిఘంటువులో 'మోసం' అనే పదార్థానికి అర్థం దొరకడంలేదు.

అది ప్రపంచ నిఘంటువులోంచే తొలగించబడిన మాట, సార్, వెర్రి అవకండి.

రచన చేసేటప్పుడు నిష్ఠగా వుండలంటారు గేయ రచనకు ప్రత్యేకంగా ఏమైనా ఉంటాయా ?

వచన రచన చేసేటప్పుడు వంట చెయ్యకూడదని తెలుసుగాని, మరి గేయరచన సంగతి తెలియదే. ఎలా ?!

ఎం. ఎల్. ఆర్. గుంటకల్.

జీవితంలో ఎన్నివియోగాలనైనా భరిస్తాంగాని భార్య వియోగాన్ని మటుకు భరించలేం ? ఎందుకు ?

ఆమె మీలోసగం కనుక.

పి. ఎస్. డి. రాజమండ్రి.

మన తప్పుల్ని విస్మరించి ఎదుటివారి తప్పుల్ని ఎంచడంలో ఉన్న ఉద్దేశ్యం ?

జస్ట్ సరదా !






దేహపుష్టికి ఆరోగ్యానికి
పండిత-డి గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మద్రాసు—17




బహోరా కోస్గి.

మీ సమాధానాలు చదువుతూంటే ఏనాటికైనా మీ ప్రశ్నావళి ఎమెస్కోలో ప్రచురించి మమ్మల్ని కరుణిస్తారని నా ఆశ. దానికి మీ ప్రయత్నం లభిస్తుందా పారక లోకానికి ?

చంపేశావు బ్రదర్. ఈ వార్త వింటే ఎమెస్కో

## అవీ ఇవీ అన్నీ

### సెంటిమెంటల్ స్టార్స్!

మంచి పెయింటర్, ఆంగ్లంలో పేరు పొందిన రచయిత్రి అయిన శ్రీమతి రాధాశ్రీకృష్ణ గారి యింగ్లీషు కవిత్వసంకలనాన్ని యిటీవల మద్రాసులో "పొయెట్స్ వర్క్‌షాపు" వారు ప్రచురించారు. ఈ పుస్తకావిష్కరణ మహోత్సవంలో ఆమెని మద్రాస్ హాజీ ప్రధాన న్యాయమూర్తి అయిన



శ్రీ ఎం అనంత నారాయణన్, శ్రీ యుతులు టి. విశ్వనాథఅయ్యర్, ఏ. జి. వెంకటాచారి ప్రభృతులు ఎంతగానో శ్లాఘించారు.

ఈ చక్కని బొమ్మలు ముద్రణ గల సెంటిమెంటల్ స్టార్స్ గ్రంథంలో శ్రీమతి రాధాశ్రీకృష్ణ కవితలు సుమారు ముప్ఫయి దాకా వున్నాయి. చిన్న చిన్న మాటలలో సున్నితమైన చక్కని భావాలు పొందుపరిచిన రచయిత్రి మద్రాసు విశ్వవిద్యాలయం గ్రాడ్యుయేటు. ఈమె కవితా సౌరభానికి ఒక ఉదాహరణ. "అసలు పుట్టనే వద్దు పుట్టినా ఆడదానివై పుట్టొద్దు. అమ్మాయివే అయి పుడితే మనసెవ్వరికీ యివ్వవద్దు. ఇస్తివో తిరిగి తీసుకోనూ వద్దు. తీసుకుంటే మాత్రం ఆడదానివై పుట్టనేరాదని ఆక్రోశించ"మంటూ (పుట 27) రాసిన కవిత్వంలాంటి సున్నితమైన భావాల సంకలనా లిందులో చాలా వున్నాయి మేలు ప్రతి వెల రు. 15, సాదా ప్రతి వెల రు. 12 అయిన గ్రంథం కోసం 173, ల్లాయిడ్స్‌రోడ్, మద్రాసు—600014 కి వ్రాయవచ్చును.

— చైతన్య

రావుగారు వూళ్లో వుండే లేననిపిస్తారు !!

జి. ఆర్. కె. గురజాల.

మీమీద నాకు చాలా కోపమండి.

ఒహో ! మువ్వ వెయ్యన్నికటో వాడివో— లక్ష న్నికటో వాడివో తమ్ముడూ,....మాట్లాడ నేర్చిన ఆడదంటే అందరికీ కోపమే.

## పునరావృతం

ఊం కాడితేగా కథ నడిచేది?—
ఊహుం — ఎందుకూ?— అంటే
కదే కాదు, కాలం కూడా చేదే అవుతుంది—
ఏమిటీ? ఎందుకూ? అనే సంశయాలు
వెలిబుచ్చే వో అంతరంగంలో
నేనూ, వాదీ,—అనే తీయని భావ తరంగాలు
ఒళ్ళు విరుచుకునే ఏ క్షణంలోనో
పౌరుషం అయిమ్మంది—
ప్రకృతి జయిస్తుంది—
ఫలితం నువ్వూ, నేనై—
పది కాలాలు పండుతాయి—
మరో పది పదుల పదునైన ఎదల్లో
సందేహాలు నాటుకున్నా, సమాధానం మాత్రం
మరో నువ్వూ— మరో నేనూ—
కథ ఎంత చేదయినా,
కాలం గడిచేదేగా మరి!! —వరప్రసాద్

### ఉగాది ఉత్సవాలు

తిరుచిరాపల్లి ఆంధ్ర విజ్ఞాన సమితి వారు ఉగాది ఉత్సవాలని వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళా సభ్యులు ప్రదర్శించిన 'ఇంటర్‌వ్యూ,' నాటిక, కుమారి శాంతిరామకృష్ణ, కుమారి వసంతి రామకృష్ణ భరతనాట్య ప్రదర్శనలు జరిగాయి. (ఒ.వి.)

• • •

రామగుండం ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ కాలనీలోని వారు ఆనంద ఉగాది వేడుకలని జరుపుకున్నారు. ఈ సందర్భంగా మార్చి 21 వ తేదీన శ్రీ గయుడు అండ్ పార్టీ వారి 'రామాంజనేయ యుద్ధం' పౌరాణిక నాటకం, 22, 23 తేదీలలో నాటికలపోటీలు నిర్వహించారు. (ఒ.వి.)

### పుస్తకాలు

#### మేడిపండు

స్త్రీపాత్రలేని నాటిక. రచయిత శ్రీ కువ్వూరు సీతారామారావు. వెల 1—50 పైసలు. సావిత్రి పబ్లికేషన్సు, ఉండవల్లి.

#### ఇదీ ఆంధ్రం ! ఇదీ భారతం !

వచన కవితా వ్యాసం. రచన శ్రీ నజారా. 150 పేజీలు. వెల రెండున్నర రూపాయలు. జనతా ప్రజాతంత్ర ప్రచురణలు, విజయవాడ—2.

# కేంద్ర విశ్వవిద్యాలయం ఎప్పుడు?

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలను ఏప్రియల్ నెల 6, 7 తేదీలలో సందర్శించి కొన్ని పథకాలకు శంఖుస్థాపనలు చేసి తిరిగి వెళ్లిపోయేముందు హైద్రాబాద్‌లో పత్రికా విలేఖరులు వేసిన ప్రశ్నలకు ప్రధాని యిచ్చిన జవాబులలో కొన్నింటిని యధాతథంగా యిక్కడ యిస్తున్నాము.

ప్రశ్న : మా రాష్ట్రానికి మీరేదో ఆర్థిక సహాయాన్ని ప్రకటిస్తారని ప్రజలు కొండంత ఆశ పెట్టుకున్నారు. మీరేమైనా ఒక్క మాట చెబుతారా ?

సమాధానం : నేను ఎప్పుడూ ప్రకటన చెయ్యను అది ప్రణాళికా సంఘంవారిపనికదా?

ప్ర : అయితే పూర్వం మీరు యిచ్చినటు వంటి వాగ్దానాలనుంచి వెనక్కి పోరన్న మాటేకదా ?

స : అది ఎప్పటికీ జరుగదు.

ప్ర : వర్షాభావ పరిస్థితులనుంచి బయట పడటానికి కొంత సహాయం చేసే నిధిమాట?

స : దాని సంగతి వేరు.

ప్ర : అయితే రాష్ట్ర ప్రభుత్వం వెనుక బడిన ప్రాంతాలకి మీ నుండి ఆశించిన సహాయమంతా, ఇస్తారన్న మాట ?

ప్రధానమంత్రి : [చిరునవ్వు]—మీ రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఆశిస్తుందో ? ప్రణాళికా సంఘమూ, ఆర్థికశాఖ సంప్రదించుకొని వీలయినంత సహాయపడతారు. ఇప్పుడు పరిస్థితి ఆర్థికంగా చాలా కటకటగానే వుంది. రానున్న నెలలు చాలా గడ్డునెలలు. ఇదేదో రాష్ట్రానికి కేంద్రానికి సహాయం అడగ టంలో, ఇవ్వటంలోస్పర్థగా మీరు అనుకో రాదు. ఉన్న పరిస్థితులలో దేశ మంతటనీ దృష్టిలో వుంచుకొని వ్యవహరించవలసివుంది.

ప్ర : మీరేమో ప్రణాళికా సంఘం, ఆర్థికశాఖ కూడబలుక్కొని సహాయం చేస్తా యని చెబుతున్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకి ప్రణాళికా పరిధిదాటి 10 కోట్ల రూపాయల సహాయం కేంద్రం చేయటానికి ప్రణాళికా సంఘంలో అంగీకరింపబడింది. కానీ తీరా ఆర్థికశాఖని అడిగేసరికి వారు శూన్యహస్తం చూపించారు. ఇదేనా కూడబలుక్కొనే వ్యవహారం ?

స : వాళ్లు కలిసే పని చేయవలసి వుంటుంది.

ప్ర : ఉద్యమం జరుగుతున్న సమయంలో ఆంధ్రప్రదేశ్ పరిస్థితి వేరు, మిగతా పరిస్థితి వేరు. ఆంధ్రకు ప్రత్యేకం సహాయం చేయవలసి ఉంటుందని తాము అన్నారుకదా ? మరి ఆ మాటలు క్రియలో చూపిస్తారా?

స : అవును. ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రంలో ఒక ప్రత్యేక పరిస్థితి ఉండనే ఉంటుంది. (నవ్వు) దేశమంతటిని దృష్టిలో ఉంచుకొని, వెనుకబడిన ప్రాంతాలు అన్నింటిని ముందుకు తీసుకుపోయే కార్యక్రమం చేసుకుంటూనే ఉండాలి.

ప్ర : మరి ధరలు ఎప్పుడు దిగివస్తా యంటారు ?

స : అది మీ [పత్రికలవారి] మీద ఆధార పడి ఉంది. మీరు ఎప్పుడూ సమ్మెలు, బంద్‌లు, అల్లరుల గురించి వ్రాస్తూ ఉంటే అవి ఇంకా పైకిపోతూ ఉంటాయి.

ప్ర : అయితే దీనంతటికీ పత్రికలవారిదే తప్పు అని మీరు వారి నెత్తిన నిందను అంతా వేస్తున్నారన్నమాట ?

స : అంతా వేయడంకాదు మీరు కూడా అందుకు తోడ్పడాలి.

ప్ర : కేంద్ర విశ్వవిద్యాలయం ఈ ఏడాది వస్తుందా? ఆరు సూత్రాల పథకంలో అదొక అంశంకదా ?

ముఖ్యమంత్రి : దానికి కొంచెం రాజ్యాంగ సవరణ జరుగవలసి ఉన్నది.

ప్ర : అయితే ఈ జూన్‌కు వస్తుందా?



ప్రధాని : ఈ జూన్‌కా ?... వచ్చే జూన్‌కు రావచ్చు.

ప్ర : ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు వెనుకబడి ఉన్నాయి గనుక కేంద్రప్రభుత్వ రంగంలో మరిన్ని పరిశ్రమలు ఇక్కడ పెడతారా? ఇన్నాళ్లకు ఒక్క బీబీనగర్ నడికూడియిచ్చారు?

స : ప్రత్యేకం పరిశ్రమలు పెట్టినంత మాత్రాన అందరికి ఉపాధి కలగదు. పరిశ్రమలు వస్తూనే ఉన్నాయి. చిన్న పరిశ్రమలు బాగా వృద్ధి అయినపుడే బాహుళ్యంగా ఉపాధి కల్గుతుంది. అయినా మా చేతనయినంత వరకు చూస్తూనే ఉన్నాము. ●


# కలికి కోయిల పలుకు, గళమున లిమ్కా కులుకు.

గుసగుసల రంగములో లిమ్కా ఒక ఉత్సాహపరిచే పానీయం. ఎంతో తాజా, అతి స్వచ్ఛమైన లిమ్కా. లిమ్కా సంతృప్తి రహస్యం? దాహమును తీర్చే ఐసోటానిక్ పాల్టులు. ఇంకా ఆరోగ్యమునకు లాభదాయకమైన విటమిన్ సి. నోరూరించే, నిమ్మకాయ సువాసనగల లిమ్కా మీ కాక్‌టైల్ పార్టీలకు అదనపు ఉత్తేజము నిస్తుంది. లిమ్కా తాగండి. లిమ్కా ఇతర పానీయాలతో కలపండి. లిమ్కాతో అతి ఉత్సాహముతో కదలండి.





Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3, Editor: S. Radhakrishna



పార్వతీ దేవదాసులుగా నటిస్తున్న కృష్ణ, విజయనిర్మలల ప్రత్యేక చిత్రం

కృష్ణ సమర్పించు పద్మాలయా పిక్చర్స్... కృష్ణ నటించిన 100వ, చిత్రం

# అల్లూరి సీతారామరాజు

సినిమాస్కోప్ & ఈస్ట్‌మన్ కలర్

నిర్మాత: జి. హనుమంతరావు; దర్శకత్వం: వి. రామచంద్రరావు B.A.(HONS); నిర్వహణ: జి. ఆదిశేషగిరిరావు B.Sc.,

ఆంధ్ర: తారకరామా ఫిలింస్; సీడెడ్: నవభారత్ ఫిలింస్; నైజాం: శ్రీ తారకరామా ఫిలింస్; మైసూరు: మూవీలాండ్ మూవీస్; తమిళనాడు: ఆంధ్రా ఫిలిమ్ డిస్ట్రిబ్యూటర్స్




ఆంధ్రసచిత్రవారపత్రిక
3-5-74
55 పైసలు



"చందన"లో జయంతి ↑　　"కృష్ణవేణి"లో ఒక దృశ్యం ↓



ఊయ్యాల వూపే
చెయ్యే నేడు
దేశాన్ని
నడిపిస్తోంది




లక్ష్మీ ఫిలింస్

నిర్మాత:
పి. ఎస్. ప్రకాశరావు

నవభారత్ ఆర్ట్ ఫిలింస్

స్క్రీన్‌ప్లే, దర్శకత్వం:
కె. ప్రత్యగాత్మ

# కల్లలూ కన్నీళ్ళూ కలిపిన టానిక్ ముగ్గురు అమ్మాయిలు

"ప్రతి మనిషిలోని చెడుని చంపు, మంచిని పెంచు"

అదే ఉద్యమంగా ముగ్గురు అమ్మాయిల పిలుపు

ఎవరో రోమియో మాకు లవ్‌లెటర్ రాస్తే తప్పుచేయకపోయినా తలవంచుకుని కాలేజీనుంచి డిబార్ కావలసిందేనా?

బతకలేని బడిపంతులు బస్‌స్టాండ్‌వద్ద ముష్టెత్తుకునే మామయ్యకు కారం ఎలా కాగలను?


నేను 60 ఏళ్ళ వ్యక్తిని ఎందుకు పెళ్ళాడాను?

నా మంచితనంతో నా చుట్టూవున్న ప్రపంచాన్ని బాగుచేయాలనుకోవడం తప్పా?

రూసో అన్నట్టు చికిత్సకాదు శస్త్రచికిత్స అన్నదే రైటా? నా పాత్రకు నేనే అన్యాయం చేసుకున్నానని మీరంటారా?

ప్రతి తల్లీ చెల్లీ అంతా నా కథచూసి
నన్ను ఆశీర్వదించండి.







# ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :

దేశోద్ధారక కాశీనాధుని

నాగేశ్వరరావు పంతులుగారు

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు

(1938 – 1972)

శుక్రవారం : 3–5–1974

శ్రీఆనందనామ సం. వైశాఖమాస శు. ద్వాదశి

సంపుటము : 67 సంచిక : 36

స్థాపితం : 1908

సంపాదకుడు :

శివలెంక రాధాకృష్ణ

ఆంధ్రపత్రిక కార్యాలయము

గాంధీనగరం, విజయవాడ-3

సంవత్సర చందా – రు. 31–20 పై.

ఆరుమాసాల చందా – రు. 15–60 పై.

విడి ప్రతి వెల 55 పైసలు


## విషయానుక్రమణిక


ముఖచిత్రం :

నటి ఎ. శకుంతల

(ఫోటో : శ్రీ ఇ. వి. ఆర్. మోహన్)

కథలు :

పెట్టిపుట్టవివాళ్ళు (పెద్దకథ)... 6
తల్లి మనసా ? కన్నె మనసా ?... 14
ఏ. ఏ. ... 22


సీరియల్ కథలు :

బంగారు కలలు ... 18
మమతల పందిరి ... 36

వ్యాసాలు, శీర్షికలు :

లోకం పోకడ—2, ఉత్తరాలు— 3, పిదురో విచిత్ర వినోదాలు !...—4, హైదరాబాద్ నోట్ బుక్—5, వారఫలం—10, ప్రశ్నావళి, సెక్స్ ! సెక్స్ !! సెక్స్ !!!—12, సినిమా—24, సినీ ఇంటర్వ్యూ—30, డాక్టర్ సలహాలు—34, ధర్మపథం—38, చిన్నారి చిలిపి చేష్టలు—44.

# ఉత్తరాలు




## పరీక్షలలో కల్తీ

5—4—74 ఆంధ్రపత్రికలోని హైదరాబాదీ నోట్‌బుక్ శీర్షిక (ముఖ్యమంత్రి హితవు) లో శ్రీ తిరుమల రామచంద్రగారు "ఎక్కడ పడితే అక్కడ కల్తీ జరుగుతున్నప్పుడు, పరీక్షల్లో కల్తీ జరిగితే ఏం పోయింది" అని తెల్పియున్నారు.

పరీక్షల్లో కల్తీ జరిగిన దానికి ఇంకా యితర రంగాలలో కల్తీ జరిగిన దానికి చాలా వ్యత్యాసముంది. విద్యారంగం సర్వదేశానికే వెన్నుముకలాంటిది. అన్యాయ ధోరణులను అరికట్టాలన్నా విద్యార్థుల సహాయ—సహకారాలు తప్పక అవసరం.

విద్యార్థుల విజ్ఞానాభివృద్ధికి మరియు వారి భవిష్యత్ బాగోగుల కొరకే పరీక్షలు నిర్వహించబడతాయి. విద్యార్థులు నవసమాజ నిర్మాతలై దేశాన్నే ఉంన్నతీకరించవలసిన సమయములో విద్యార్థులకే ప్రోత్సాహరహితమైన వాక్కులు వ్రాయటం శ్రీ తిరుమల రామచంద్రగారికి సమంజసముకాదు.

ముద్దిసెట్టి పీతాంబరరావు, (మంచిర్యాల.)

## ఫిలిం బ్యాలట్

మీరు ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రకటించిన 'ఫిలింబేలట్' ఫలితాలు కొంతవరకు నిరాశను కలిగించినయ్. శ్రీ రామారావుగారు 69 లోనే తను ఫిలిం బేలట్‌లనుండి వైదొలగుతున్నట్లు బహిరంగముగ ప్రకటించిరి. కనుకనే వేలాది మంది పాఠకులు రామారావు పేరును బ్యాలట్‌లో నింపక పోయుండొచ్చు. అటువంటప్పుడు మీరు ఏమీ ఆలోచించకుండా 'రామారావు' గారి పేరు మీద వచ్చిన బ్యాలట్‌ను అంగీకరించి అందున్ను మూడవ వానిగా గెలుపొందినట్లు ప్రకటించటం - ఆయన్ని పరోక్షంగా అవమానించినట్లు కాదా?!

డి. రామారావు, జి. మోహనరావు, బి. గోవిందరాజులు, కె. సత్యనారాయణ, డి. సాంబమూర్తి. కె. పి. రావు, తదితరులు. ఎస్. ఐ. డివిజను పి. డబ్ల్యు.డి.— (శ్రీకాకుళం.)

• • •

ఆంధ్రసచిత్రవారపత్రిక సినిమా బ్యాలట్‌లో ఉత్తమ సహాయనటుడి స్థానంలో శ్రీ శోభన్‌బాబును ఎన్నుకున్న పాఠకులకు విస్మయం. 1973 సంవత్సరంలో శోభన్‌బాబు చిత్రాలు విజయవంతమైనన్ని మరే నటుడి చిత్రాలు విజయవంతము కాలేక పోయాయి. ఈ సంవత్సరము వీరు ప్రథమ స్థానాన్ని అందుకొన్నారు. కాగా వీరిని సహాయ నటుడిగా ఎన్నుకోవడం కడు శోచనీయంగా భావిస్తున్నాను.

కె. యం. ముంతాజొద్దీన్. (కరీంనగర్)

## మినీ ఇంటర్‌వ్యూ

5—4—74 పత్రికలో కోట రాజ్యలక్ష్మి గారి లేఖ చదివాను. "తెలుగు సినిమాలు బోర్ అన దానికి ప్రత్యక్ష ఉదాహరణ— ఆంధ్రలో హిందీ సినిమాలు బ్రహ్మాండంగా ఆడడం" అన్నారు. ఎంత చప్పుది అయినా హిందీ సినిమా కొన్ని వారాలు నడుస్తుంది, ఎక్కడైనా. కారణం ఆ భాష అందరికీ అర్థమవ్వడం కావచ్చు. సాధారణంగా 'జాలీ'(హిందీ) సినిమాలనే బ్రహ్మాండంగా ఆడాయంటారు. ఇది ఆవిడ గుర్తిస్తారనుకుంటాను.

తెలుగు వారైనంత మాత్రాన ప్రతీ తెలుగు సినిమా బాగుంది అనడం భావ్యం కాదు. అయితే హిందీ సినిమాలు ఏం బాగుండ ఏడుస్తున్నాయ్? ఈ మధ్య తెలుగు సినిమాలు హిందీ సినిమాలకంటే ఎక్కువగా విడుదలవుతున్నాయి. తగినంత ఆదరణ లేకుండా ఇలా జరగడం సాధ్యం కాదు. 'బోర్' అంటూనే ఒక్కొక్క (తెలుగు) సినిమాని రెండు, మూడు సార్లు చూసే వారు చాలా మంది వున్నారు మనలో దురదృష్టం ఏమిటంటే "పొరుగింటి పుల్లకూర. . ."

యం. ఎస్. వి. జి. రాజా (కటక్)

## కథలు

'వాకూ ఉద్యోగం వస్తుంది'అనే కథను చదివిన తరువాత కథారచయితని అభినందించవలసిన అవసరమున్నది. ఆయన ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజిని "దేవాలయముగా" రూపొందించటము ఎంతైనా సమంజసముగా నున్నది. ప్రతిచిన్న ఉద్యోగమునకు అప్లికేషన్ ఫార్వార్డింగ్, పేప్రసెండింగ్, త్రూ ఎక్స్చేంజి కావటం వలన సదరు దేవాలయపు "బరువు" మరింత పెరిగిపోయిందనడంలో యదార్థమున్నది. జమదగ్నిపాత్రను చిత్రీకరించడం బాగున్నది.

జి. జయరామ్, (గార)

## తెలుగోడి గోడు

మన నాయకులు రాజధానిలో తెలుగు భాషకి జరుగుతున్న అన్యాయాన్ని, అమర్యాదని గుర్తించి తగిన మర్యాదని గౌరవాన్ని కల్గిస్తే బాగు. తక్కిన రాష్ట్రాలలో ఆయాభాషలలో అధికార ప్రకటనలూ అవి జరుగుతున్నప్పుడు మన స్వంతబుద్ధికి తోచపోయినా కనీసం వాళ్ళని చూసైనా మన రాజధానిలో ప్రకటనలు (ఫ్యామిలీప్లానింగు)మొదలైనవి తెలుగులో లేకపోవటం శోచనీయం. అసలు సెపరేట్‌ఆంధ్ర ఉద్యమం అణచి వేయబడటంలోనే మన అసమర్థత మిగిలిన వాళ్ళకి చాలా బాగా తెలిసింది.

డా॥ పూడిపెద్ది కృష్ణవేణి, (విశాఖపట్నం.)

* * *

'వుత్తరాలు' శీర్షికకు నేను దాదాపు 50-1 వుత్తరాలు వ్రాశాను. కాని ఒకటికూడా మీరు ప్రచురించలేదు. అర్థశత వుత్తరం ఇది కూడా మీ చెత్త బుట్టకు పోదని ఆశిస్తున్నాను.

సిహెచ్. వి. ప్రభాకరరావు (జగిత్యాల.)

* * *

5—4—74 పత్రికలో సినిమా బ్యాలట్ ఫలితాలు చూశాను. ఉత్తమ నటుడంటే ఉత్తమ హీరో అని మన పాఠకులెందుకు భావిస్తారో నాకర్థం కావడం లేదు. ఏం? సంపాదకులవారు ఉత్తమ నటుడంటే ఉత్తమ హీరో అని వ్రాయమని ప్రకటించలేదే? 'డాక్టరుబాబు', దేవుడు చేసిన మనుషులులో రంగారావునటనని మరచిపోయారా మన ప్రియమైన పాఠకులు. చాలా చింతిస్తున్నాను. మరో విషయం. క్రిందటి సంవత్సరం ఏ చిత్రంలోనూ సహాయ నటుడిగా నటించని శోభన్‌ని మూడవ ఉత్తమసహాయ నటుడిగా ఎన్నిక చేసినందుకు వారిని మరల అభినందిస్తున్నాను.

చంద్రమవుళి (జోగిపేట)

కొత్త సీరియల్ ...రెండు పువ్వులు త్వరలో ప్రారంభం

ఉత్తర, దక్షిణ, భారత దేశాలమధ్యగల నైసర్గిక విభేధాలను చెప్పకుండా, నైతిక విలువలపై వ్యాఖ్యానించకుండా, యీ రెండు ప్రాంతాల మనుషుల మనసులలోకి తొంగిచూసి, వారి అంతరంగపు టంచులమధ్యగల అంతరాన్ని కొలుస్తూ అభిరుచుల, అలవాట్ల వైవిధ్యాన్ని పాత్రలలో పొందుపర్చుతూ సాగిపోయే కథనం : శ్రీమతి 'రాధా రాఘవ్' కలంతో చిత్రికపట్టిన 'ఢిల్లీ బొమ్మలు', 'పల్లె బొమ్మలు' : త్వరలో ఆంధ్ర సచిత్ర వారపత్రిక పాఠకుల ముందుంటాయి!

సం.



ఆంధ్ర ప్రదేశ్‌కే యిది పరిమితం.
డిస్ట్రిబ్యూటర్లు : బెల్లె ఎంటర్ ప్రైసెస్, 141, దుర్గా భవన్,
రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాదు (ఆం.ప్ర.) ఫోన్ నం. 76510


యువతరంలో

వింత పోకడలు

# వీధుల్లో వివస్త్ర వినోదాలు! దిగంబర ప్రదర్శనలు!!

దేవతావస్త్రాలతో వీధుల్లో పరుగులు తీయటం—దీన్నే తెలుగు వాడుక భాషలో యింకా ఇదిగా చెప్పాలి అంటే బట్టలు విప్పుకుని రోడ్లంట పరిగెత్తటం—

ఈ స్ట్రీకింగ్ అమెరికా నుంచి పవిత్ర భారత దేశానికి కూడా అ త్య వ స రం గా వచ్చేసింది!

'ఆల్ ఫూల్స్ డే' అనబడే ఏప్రియల్ ఒకటో తారీఖునాడు కేరళ రాష్ట్రం— (మనదేశంలో విద్యావంతులు ఎక్కువ సంఖ్యలో గల భాగం) లోని కొచ్చిన్‌లో నలుగురు 'పైలా పచ్చీస్'లో వున్న "లా కాలేజీ స్టూడెంట్‌లు" మంచి రద్దీగావున్న బజార్ల వెంట 200 గజాలు అర్జంటుగా (స్ట్రీకింగ్) పరిగెత్తారు...వాళ్ల వొంటిమీద ఆ సమయంలో ఒక్క నూలుపోగు లేదు... కాళ్లకి చెప్పులు కూడా లేవు! ఈ వివస్త్ర విహారం పిచ్చి మద్రాస్, హైద్రాబాదుల దాకా వచ్చిందని వినికిడి!

సంపన్న దేశాల్లో గుడ్డల కరువేంలేదు... అక్కడ యీ పిచ్చి రావటం విచిత్రమే! భారతదేశంలో దిగంబర దృశ్యాలకేం కొదవ లేదు...అన్నివేళ్లాల వీధులలో, యివి ఒకటే అలా కనపడతాయి. కాకపోతే 'స్ట్రీకింగ్' అంటే పరిగెత్తడం వుండదు. తాపీగా పోతుంటారు...

యువతరంలో; ఒక చోటు నుంచి యింకో చోటుకు యిలా సాహసికంగా కాలికి జోళ్లు మాత్రమే వేసుకు పరిగెత్తటం మరో 'ఫ్యాషన్' కాని మత్తు పదార్థపు అలవాటుగా వ్యాపించ లేనంత వేగంగా ప్రాకిపోవడం — అందులోను అన్నీ వున్నాయి, అనుకున్న సంపన్న దేశంలో యిది యిలా వసంతకాలపు నూతన క్రీడ విశేషంగా పరిణమించటం కొంత మంది

మేధావులకు, అధ్యాపకులకు మెదడుకు మేత అయింది!?

### ప్రారంభంలో

మొదట యీ వివస్త్ర వినోదానికి నాంది పలికిన యిద్దరు హార్వర్డ్ విశ్వవిద్యాలయ విద్యార్థులు కూడా వైద్య విద్యార్థులు వాళ్ళ మొహాలకు ఆపరేషన్ థియేటర్‌లో డాక్టర్లు కట్టుకునే ముక్కుగుడ్డలు కట్టుకుని మొండి మొలలతో, పరీక్షలు జరుగుతున్న ఒక హాలు గుండా పరిగెత్తారు. కాని, కొంచెం రోజుల్లోనే 500 మంది మేరీలాండ్ యూనివర్సిటీ విద్యార్థులు మన దేశంలో "కుంభమేళాకు" వచ్చే 'దిగంబరమునుల్లా'గ రోడ్లంట పడ్డంతో — ట్రాఫిక్ అంతా ముక్కున వేలేసుకుని నిలిచిపోయింది... స్ట్రీకింగ్ నిత్య నూతన వార్త అయిపోయింది.

ఈ బట్టలమీద 'విరక్తి' అన్ని అమెరికన్ ప్రాంతాలకు ప్రాకిపోయింది. కొత్త రకం 'స్ట్రీకింగ్' పద్ధతులకు గిరాకీ పెరిగింది. 'బీరకాయ'లిస్తానంటే ఓ బాలిక వివస్త్రంగా పరుగులు తీసింది !!

కొలంబియాలో ఓ పాతికమంది అమ్మాయిలు, అబ్బాయిలు దేవతా వస్త్రాలు ధరించి, సైకిళ్ల మీద వీధుల్లో దిగంబర విన్యాసాలు చేశారు— పత్రికలు చాలా వరకు యీ 'విన్యాసాలను' వాడుకున్నాయి. కాని నీతి బోధకిపూనుకోలేదు.

(44వ పేజీ చూడండి)

'ఒక స్ట్రీకర్' దిగంబర పలాయనం



# హైదరాబాద్ నోట్‌బుక్

తిరుమల రామచంద్ర

### ఇన్నాళ్లకు కొత్త రైలు :

తెలుగుదేశంలో ఇంటు మార్కు చేసి, అక్కడొక గీత, ఇక్కడొక గీత గీచినట్లు ఉన్న రైలు మార్గాలకు అర్ధ శతాబ్ది తర్వాత మరొక 100 మైళ్ళ మార్గం ప్లస్సవుతున్నందుకు ఆనందించక మరేం చేస్తాం ? ఇతర రాష్ట్రాల, ముఖ్యంగా పక్కనే ఉన్న తమిళనాడులో చీకిరిబాకిరిగా ఉన్న రైలుమార్గాలను చూస్తే మనది దానిలో పదో వంతయినా ఉండదు. ఇదంతా ఇన్‌ఫ్రాస్ట్రక్చరు విషయం గురించే సుమండీ ! ఏమైనా ఎన్నడో ప్రారంభోత్సవం జరుగవలసిన బీబీనగర్ — నడికూడి రైలుమార్గానికి యీ నెల 7వ తేదీన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ శంకుస్థాపన చేయడం, కొంతమందికి జీవిక కల్పించే హిందూస్తాన్ కేబిల్స్ హైదరాబాద్ యూనిట్‌కు ప్రారంభోత్సవం జరువడం తెలుగువారంతా ఆనందించ దగింది. ఇది సమైక్యానికి అంకె కూడా.

### కొత్తదనానికి నాంది :

కొన్ని సంఘటనలు కాలప్రవాహంబట్టి జరుగుతాయి, కొన్ని వ్యక్తులను బట్టి జరుగుతాయి. అనే నానుడికి ఉదాహృతి ప్రాయంగా డాక్టర్ బిరుదురాజు రామరాజు రాగానే ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పరిశోధనాసక్తి చూపడం, తదంగంగా ఏప్రిల్ 6, 7 తేదీలలో తొలిసారిగా ఉస్మానియా ఆంధ్ర శాఖాధ్యాపకుల మహాసభ జరగడం పేర్కొనవచ్చు. 6వ తేదీన వైస్ ఛాన్సలర్ శ్రీ నరోత్తమరెడ్డి ప్రారంభించగా, పూర్వాచార్యులు శ్రీ రాయప్రోలు సుబ్బారావు, డాక్టర్ దివాకర్ల వెంకటావధాని సందేశాలు వినిపించగా, ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి శుభాశంస చేయగా ఆ దినం, మరుదినం ఆరు వర్గాలుగా విడిపోయిన ఈ మహాసభ పట్టభద్ర స్థాయిలో తెలుగు ఆధునిక ఐచ్ఛిక భాషగా తెలుగు, ప్రాచ్య పరీక్షల కార్యక్రమము, స్నాతకోత్తర పాఠ్యక్రమము, బోధనాశాస్త్రం, తెలుగు శాఖలో పరిశోధన— అనే ఆరు విషయాలు చర్చించి విశ్వవిద్యాలయంలో తెలుగు పరిశోధనా సంస్థను నెలకొల్పాలని, సభలో జరిగిన పరిశోధనను ప్రకటించడానికి "వివేచన" అనే పేరుతో ఒకషాణ్మాసిక పత్రికను, సృజనాత్మక శక్తిని ప్రకటించే 'కల్పన' అనే పత్రికను నెలకొల్పడానికి, మూడు నెలల కొకమారు సమావేశమై చర్చలు జరుపుకొనడానికి నిర్ణయాలు చేసింది. ఇవి ముఖ్యమైన నిర్ణయాలు. ప్రతి విశ్వవిద్యాలయంలోను పరిశోధన శాఖ, సంస్థ, పత్రికలు ఉన్నాయి. ఉస్మానియాలో వీటిని క్రొత్తగా ప్రవేశపెడుతున్న తెలుగు శాఖ ఆచార్యుడు డాక్టర్ రామరాజు అభినందనీయులు. ఆయన కృషికి పై అధికారులు బాసటగా ఉంటారనే విశ్వసిస్తున్నాను. ఆచార్య లక్ష్మీరంజనంగారు సమాపన ప్రసంగంలో ఆశీర్వదించినట్లు ఈ మహాసభ నిర్ణయాలన్నీ నెరవేర గలవనీ విశ్వసిస్తున్నాను.

### ప్రపంచ తెలుగు మహాసభ :

ప్రపంచంలో ఉన్న తెలుగువారికి తామంతా ఒక్కటేననే భావ సమైక్యం కలిగింపడం కోసం రాక్షస సంవత్సరానికి ప్రపంచ తెలుగు మహాసభలు హైదరాబాద్‌నగరంలో జరుపడం అత్యవసరమని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఏప్రిల్ 6వ తేదీన తమ భవనంలో జరిగిన సమావేశంలో ప్రకటించడం, తదనుగుణంగా ఆ మహాసభ నిర్వహణకు వివిధ ఉపసంఘాలు నియమించడం ఎంతయినా బాగుంది. విద్యా సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు ప్రారంభంలో స్వాగతం చెబుతూ ఇలాటి మహాసభ 1969లోనే జరుగవలసి ఉండినదని, ఆందోళనలవల్ల జరుగలేదని, అన్నారు. శ్రీయుతులు కూచిమిడిపూడి ఆనందం, వి. బి. రాజు, వావిలాల గోపాలకృష్ణయ్య, వి. పి. రాఘవాచారి, పెండేకంటి వెంకటసుబ్బయ్య, కొండా లక్ష్మణ్, శ్రీమతి కృష్ణంరాజు మొదలయిన వివిధ వర్గాలవారు ఈ మహాసభకు అనుకూల్యం ప్రకటించినందున, రాక్షస ఉగాది నుంచి తొమ్మిది రోజులపాటు జరుపదలచిన ఈ మహాసభలు విజయవంతం కాగలవనడంలో సందేహంలేదు.

### ఉపశ్రుతి :

"ఇక ఫర్వాలేదు. బీబీనగర్ రైలు మార్గం వల్ల తెలంగాణాకు ఎంతో మేలు!" అన్నాను ఒక రైలు కార్మిక వృద్ధునితో: "సంబడం లేవయ్యా. యాభై యేండ్లకు మా సామెత ఉంది ఒక్కటి— పచ్చిపులుసు ప్రసాదం, ఇసొంటి మొగుడు బిసాదం—అని" అంటూ చప్పరుమన్నాడు ముసలయ్య.

# పెట్టిపుట్టని వాళ్ళు



చంద్రం

పెద్దకథ

**అవతారం పూర్తిపేరు కృష్ణావతారం కాని, అతన్నెవ్వరూ కృష్ణావతారం అని పూర్తిపేరుతో పిలవరు. అంతా అవతారం అనే పిలుస్తారు.**

వాళ్ల అయ్యగారు కూడా అవసరం వచ్చి పిలిచినప్పుడు "మిస్టర్ అవ్‌టారం" అనే పిలుస్తాడు. అవతారం అన్న తెలుగు పేరు ఆంగ్ల భాషలోకి రూపాంతరం చెందినప్పుడు అవ్‌టారంగా మారుతుందని ఆయన భావం.

అయ్యగారంటే ఒళ్ళుమంట అవతారానికి.

అయ్యగారి కుటుంబంలో యిటు ఏడు తరాలు, అటు ఏడు తరాలు ఎవ్వరూ ఇంగ్లీషు చదువులు చదువుకోకపోయినా, ఏదో పురాకృత పుణ్యంవల్ల ఈయన చదువుకున్నాడు. అంచెలంచెలుగా ఒక్కొక్క మెట్టు ఎక్కి రిటైరు అయ్యే సమయానికి కాస్త ముందుగా "అయ్యగారు" కాగలిగాడు. అంతవరకు బాగానే ఉంది. కాని తెలుగన్నా, తెలుగువారన్నా ఆయనికి సుతరాం గిట్టదు. అసలు దేశ భాషలంటేనే చిన్న చూపు. ఆఫీసరయినవాడు ఇంగ్లీషులోనే మాట్లాడాలని ఆయన ఉద్దేశ్యం. ఇంటిదగ్గర అక్షరం ముక్కరాని భార్యతో ఏ భాషలో మాట్లాడతాడో తెలీదుగాని, ఆఫీసులో తనకు తెలుగు భాష తెలీనంత చిత్రంగా ప్రవర్తిస్తాడు. అందరితోనూ ఇంగ్లీషులోనే మాట్లాడతాడు. ఆఖరికి జవానుతో మాట్లాడవలసి వచ్చినా, ఇంగ్లీషులోనే అతనికి బోధపడేలా చెప్పటానికి అవస్థపడుతుంటాడు. పొరపాటున కూడా తెలుగు మాట నోటమ్మట జారనివ్వడు. ముచ్చటయిన తెలుగు పేర్లను యింగ్లీషులోకి మార్చి కర్కశంగా ఉచ్చరిస్తుంటాడు. అది నచ్చదు అవతారానికి.

అయ్యగారు తన్ను 'మిస్టర్ అవ్‌టారం' అని సంబోధించినప్పుడల్లా అవతారానికి అపరిమితమైన కోపం వస్తుంది. ఒకటి రెండు సార్లు అలా పిలవ్వద్దని చెప్పేద్దామని కూడా అనుకున్నాడు. కాని, తన పై అధికారి నిర్మొహమాటంగా మాటాడేస్తే ఎటు తిరిగి ఎటొస్తుందో అని కోపాన్ని దిగమింగుకుని, తన్ను తాను కంట్రోలు చేసుకున్నాడుగాని, అనాలనుకున్న మాట పైకి అనలేకపోయాడు.

అయ్యగారంటే అవతారానికంత కోపం ఉండటానిక్కారణం ఆయన తన్ను అవ్‌టారం అని పిలవటం ఒక్కటేకాదు. అధికారం చేతిలో ఉంది కదా అని క్రిందుమీదులు చూడకుండా, యుక్తాయుక్త జ్ఞానం లేకుండా ఆయన మిడిసిపడుతున్నాడని అవతారం భావం.

ఎంతో అవసరం వచ్చి ఫెస్టివల్ అడ్వాన్సే, లోనో పెట్టినప్పుడు ఒకంతట గ్రాంటుచెయ్యడాయన. తన జేబులో డబ్బు తీసి పూరికనే ఇస్తున్నట్లు ఆయనెందుకంత బాధపడిపోతాడో ఎంత బుర్రబద్దలు కొట్టుకున్నా అర్థంకాదు అవతారానికి. ముఖ్యమయిన పనుంటేనేగాని, ఎవ్వరూ అడ్వాన్సు తీసుకోరన్న సంగతి అందరికీ తెలుసు. అడ్వాన్సంటే ముందిచ్చి, తర్వాత జీతంలో కట్ చేసుకుంటారు. అంతేగాని పూరికనే యివ్వరుకదా, సరదాగా తీసుకొని జల్సాగా ఖర్చుపెట్టేసుకుంటారనటానికి !

కాజువల్ లీవ్ పెట్టుకున్నా అంతే. అవకాశం వున్నా వెంటనే యివ్వడు. ఎన్నో యక్ష ప్రశ్నలు అడిగి, ఆరాలు తీసి చివరికి తప్పదన్నట్లుగా నాలుగు రోజు అడిగిన వాడికి రెండ్రోజులిస్తాడు. అదీ ఏడ్చుకుంటూ. ఇలాంటి మనస్తత్వం నచ్చదు అవతారానికి.

అవతారం ఏ ఆఫీసులో పనిచేస్తున్నాడన్నది మన కనవసరం. ఏ డిపార్టుమెంటో కూడామన కనవసరమే. ఒకానొక ఆఫీసులో అవతారం ఒక మూడవ తరగతి సాధారణ గుమాస్తాగా పనిచేస్తున్నాడని చెప్పుకుంటే చాలు ప్రస్తుతానికి.

మనిషన్న తర్వాత ప్రతి ఒక్కడికీ ఏవో కొన్ని యిబ్బందులుంటాయ్. అవతారానికి పుట్టిందగ్గర్నుంచే యిబ్బందులే. ఆర్థిక యిబ్బందులు. పెళ్లి కాకముందు నిరుద్యోగిగా ఉండి యిబ్బందులు పడ్డాడు. పెళ్లయిం తర్వాత ఉద్యోగంలో ఉండే యిబ్బందులు పడుతున్నాడు.

పెళ్ళాం, పిల్లలు, సంసార బాధ్యతలు ఉన్న గుమాస్తాగాడు ఆర్థికంగా యిబ్బందుల్ని ఎదుర్కొంటున్నాడు అన్నది గొప్పగా చెప్పుకొని సంతోషించవలసిన విశేషం కాదు కాని, ఇబ్బందుల్ని ఎదుర్కోవటానికిగాను అవినీతి మార్గాన్ని అవలంబించటం అంత మంచి పద్ధతికాదు అనంటుంటాడు అవతారం.

అవతారం భార్య ఆదిలక్ష్మి.

ఆదిలక్ష్మి దృష్టెప్పుడూ ఆ ఎదిరింట్లో ఉంటున్న రంగారావు సంసారం మీదే ఉంటుంది.

"ఆ రంగారావుకీ మీకొచ్చినంత జీతమే వస్తుందట. వాళ్ల సంసారం చూశారా ! మనం రెండు గదుల పాత పెంకుటింట్లో కాపరంచేస్తుంటే వాళ్ళు నాలుగ్గదులున్న కొత్త డాబాలో ఉంటున్నారు. ఇంటినిండా ఖరీదయిన సామాను. అతనెప్పుడూ టెర్లిన్ బట్టలే వేసుకుంటాడు. ఆవిడ ఇంటి దగ్గర కూడా ఖరీదయిన చీరలే కడుతుంది. పిల్లలు పూటకో డ్రస్సు మారుస్తారు. ఇంట్లో పనిమనిషి. ఆయనకి స్కూటరు. రోజూ పిండివంటలు. రోజు విడిచి రోజు సినిమా . . కారణం ఏమి టంటారు ?" అని భార్య ప్రశ్నించినప్పుడు అనర్గళంగా అరగంటసేపు లెక్చరిచ్చాడు అవతారం.

అంతా విన్న తర్వాత ఆదిలక్ష్మి అయితే ఏమీ అనలేదుగాని, రంగారావుతో పోల్చి చూసి, తనని అసమర్థుడిగా జమకట్టదుగదా ఈమె— అన్న అనుమానం అవతారానికి వచ్చింది.

రంగారావుతో అవతారానికి పరిచయం ఉంది. పనిచేస్తున్న ఆఫీసులు వేరుగాని అతనూ గుమాస్తాయే. తనూ గుమాస్తాయే.

ప్రతి నెలా జీతానికి ఇమ్మడి ముమ్మడిగా పై మామూళ్ళు పంచుకొంటుంటారు రంగారావు పనిచేస్తున్న ఆఫీసువాళ్ళు.

అవతారానికి జీతం తప్ప మరో పైసా ఎక్కువ వచ్చే అవకాశంలేదు.

కొత్తలో ఒక రోజు ఉదయం . . . రంగారావు కాఫీకని ఆహ్వానించి బోర్నవిటా యిచ్చాడు అవతారానికి.

బోర్నవిటా తాగీ వెంటనే వచ్చెయ్యటం బావుండదని, కాస్సేపక్కడే పేము కుర్చీలో కూర్చున్నాడు అవతారం. పూరికనే కూచోవటం కూడా యిబ్బందిగానే ఉంటుంది. అంచేత ఆ మాటా ఈ మాటా చెప్పసాగాడు.

రంగారావు చాలా కలుపుగోలు మనిషి. అతను చాలా హుషారుగా మాట్లాడసాగాడు. అరగంట యిట్టే గడిచిపోయింది. ఒకర్నిమించొకరు పోటీలు పడి మాట్లాడసాగారు. ఉన్నట్లుండి సంభాషణ ప్రభుత్వ కార్యాలయాల కార్యకలాపాల మీదికి పోయింది.

రంగారావుకి మొహమాటం లేదు. దాపరికం

అంతకన్నా లేదు. ఒ.ఎ లంచం తీసుకొంటున్న సంగతి నిస్సంకోచంగా చెప్పేశాడు అవతారానికి. లంచం తీసుకోవటం అవినీతి, చట్టప్రకారం నేరం అన్న సంగతి అతనికీ తెలుసు. అంచేతే అదేమాట అవతారం అన్నప్పుడు చిన్నగా నవ్వేశాడు.

"నేనొక్కడ్నే మడికట్టుక్కూచున్నంత మాత్రాన దేశంలో లంచగొండితనం రూపుమాసి పోదు. అదీగాక నాపై వాడు తీసుకొంటున్నప్పుడు నేను తీసుకోనంటే అది నేరం అవుతుంది. తీసుకున్నందువల్ల అటు యిచ్చేవాడికీ తృప్తిగా ఉంటుంది. ఇటు మన బ్రతుకులూ బాగు పడతాయ్" అన్నాడు రంగారావు తాపీగా.

"ఏమైనా లంచం తీసుకోవటం మంచి పని కాదు" అన్నాడు అవతారం మరో మాటేదీ తోచక.

రంగారావు మళ్లీ చిన్నగా, అందంగా నవ్వేశాడు.

"మీకా అవకాశం లేదు కాబట్టి మీరామాట అనగల్గుతున్నారు".

రంగారావు అన్నమాట నిజమా ? అవకాశం ఉంటే తనూ అతనిలాగే లంచం తీసుకుంటాడా?

అదే విషయం గురించి ఆలోచించుకొంటూ, శలవు తీసుకొని వచ్చేశాడు అవతారం.

ఆ తర్వాత గూడా చాలాసార్లు కాఫీకి ఆహ్వానించాడు, రంగారావు అవతారాన్ని. కాని, అవతారం వెళ్లలేదు. ప్రతిసారీ ఏదో వంక చెప్పి తప్పించుకొనేవాడు.

తనైతే వాళ్లింటికి వెళ్లటం మానుకున్నాడు గాని, వాళ్ల ఉనికి అనుక్షణం తన స్థితిని గుర్తు చేస్తూ బాధపెడ్తూనే ఉంది అవతారానికి.

మాటిమాటికీ బుర్రు బుర్రున శబ్దం చేసుకొంటూ స్కూటర్ మీద ఆఫీసుకీ ఇంటికీ తిరుగుతుంటాడు రంగారావు, ఒకటి రెండు సార్లు దార్లో కనిపించిన అవతారాన్ని 'ఆఫీసు దగ్గర డ్రాప్ చేస్తాను, రండి' అని కూడా అన్నాడు. కాని అవతారం అంతవరకు వెళ్లటం లేదని అబద్ధం చెప్పేసి తప్పించుకున్నాడు.

తరచు తమ ఇంట్లో చేసుకున్న వంటకాలు పనిమనిషితో పంపిస్తుండేది రంగారావు భార్య బంగారమ్మ. గారెలు, బూరెలు, బొబ్బట్లు, పులిహోర, సేమ్యా . . పత్రికల్లో వస్తున్న అధునాతనమైన మరికొన్ని వంటకాలు . . ఎన్నో రకాలు పంపించేది. వాటి పేర్లే సరిగా తెలీక ఇబ్బంది పడేది ఆదిలక్ష్మి.

కొత్తలో 'బంగారమ్మగారు పంపించింది గారెలు. ఇదేదో కొత్త వంటట పేరేదో చెప్పింది. చాలా చిత్రంగా ఉంటుంది. మర్చిపోయాను తింటారా ?' అడిగింది ఆదిలక్ష్మి.

నాకంటే నాకని ఎగబడ్డారు పిల్లలు.

కొండంత హాలాహలాన్ని కడుపులోకి దిగమింగి 'వద్దు' అన్నాడు బాధగా అవతారం.

ఎప్పుడూ ఏదో ఒక స్పెషల్ చేసుకుంటూనే ఉండేవారు వాళ్లు. చేసుకున్న ప్రతిసారీ పంపించే వారు. వాళ్లు పంపించినదాని కోసం పిల్లలు ఎగబడి పోయేవారు. వంతులు వేసుకొని తిని పరమానందం పొందేవారు. ఎప్పుడయినా ఒక రోజు ఏమీ పంపకపోతే చాలా నిరుత్సాహపడిపోయేవారు. కటిపడేవరకూ ఇంకా పంపిస్తారు, ఇంకా పంపిస్తారు అని వెయ్యి కళ్లతో ఎదురు చూసేవారు. ఇంట్లోంచి వస్తున్న వాసనలకి నోళ్లు చప్పరించే వారు. చివరికి అదే తలంపుతో నిద్రలోకి జారి పోయేవారు. నిద్రలోకూడా అదే కలలు కనేవారేమో తెలీదుగాని, వాళ్ల పరిస్థితి చూసి, పాతాళంలోకి కృంగిపోయేవాడు అవతారం.

తనెప్పుడూ రుచి చూడకపోయినా ఆయా వంటకాల వాసనలు అవతారం ముక్కుపుటాల క్కూడా పని కలిగిస్తూనే ఉండేవి. పరధ్యాన్నంగా ఉన్నప్పుడు ఎగబీల్చటమేకాని, మనస్ఫూర్తిగా ఎగ బీల్చి ఎప్పుడూ ఆనందించలేదు, అవతారం. బాధగా ఖూర్చి, ముక్కుకు గుడ్డ అడ్డం పెట్టు కొనేవాడు.

బంగారమ్మ కట్టుకొనే చీరల గురించి, వాణ్యత గురించి, వాటి రేట్లు గురించీ రోజూ చిత్రంగా భర్తతో చెప్తుండేది ఆదిలక్ష్మి

భార్య చెప్పిన ప్రతి దానికీ వూకొట్టి వూరు కొనేవాడు అవతారం.

రంగారావు స్కూటరు బుర్రు బుర్రుమనిపించి నప్పుడల్లా 'మోటారు సైకిలు, మోటార్ సైకిలు' అంటూ గెంతులేసుకుంటూ వీధిలోకి పరుగెత్తే వారు పిల్లలు.

ఆ వీధిలో తనకే స్కూటరుందనీ, అంతా తను స్కూటర్ మీద వెళ్లటంచూడాలనీ రంగారావు మరీ బుర్రు బుర్రు మనిపిస్తున్నాడనీఅవతారంఅనుమానం.

ఒక రోజు రాత్రి నిద్రబోయేటప్పుడు ఈ విషయాలు గుర్తొచ్చి నిద్రపోవటం మానేసి, వీటి గురించే తీవ్రంగా ఆలోచించేవాడు.

ప్రతీ రోజూ భార్య ఎవరి సంసారం గురించో గొప్పగా పొగుడ్తూ చెప్పటం చిరాకు కలిగించేది అవతారానికి. కాని కొద్దిసేపు నెమ్మదిగా ఆలోచిస్తే, చిరాక్కు బదులు జాలి కలిగేది భార్యమీదతనికి·

బంగారమ్మ ఖరీదైన బట్టలు కట్టుకుందని చెప్పేదిగాని ఆదిలక్ష్మి తనకలాంటివి కొనమని ఎప్పుడూ అనలేదు. కొనలేదని భర్తని సాధించనూ లేదు. ఖరీదయిన చీరెలు కట్టుకోవాలన్న కోరిక లోపల ఉంటే ఉండొచ్చేమోగాని ఆదిలక్ష్మికి, తను జీవితంలో బంగారమ్మ కట్టిన చీరల్లాంటివి కట్టగలనన్న ఆశ ఆమెకి లేదు.

ఎప్పుడో పెళ్లికి కొన్న పట్టుచీరే ఆమె ఇంతవరకు



కట్టుకున్న చీరల్లో కాస్త ఖరీదైనది. మిగిలినవన్నీ మామూలు చీరలే. సాదావి చవక రకాలవి. ఆదిలక్ష్మి కట్టేచీరలూ, బంగారమ్మ పనిమషి కట్టే చీరలూ ఇంచుమించు ఒక్కలాగే వుంటాయి.

ఎదురింటివాళ్లకి పనిమనిషి వుండి, తమ ఇంట్లో


అక్కినేని, ఎన్టీఆర్, శోభన్, కృష్ణ, జమున, వాణిశ్రీ, శారద, విజయనిర్మల, మంజుల, భారతి, లక్ష్మి, లత కార్డుసైజులో గల పై తారల ఫోటోలలో మీకు ఎవరి ఫోటో కావాలన్నా ఫోటోకి మూడురూపాయల చొప్పున ఈ క్రింది అడ్రసుకు మనియార్డరు చేయండి. మనియార్డరు ఫారం కూపనుపై మీకు కావలసిన తారపేరు వ్రాస్తూ మీ అడ్రసును పెద్ద అక్షరాలతో వ్రాయండి. వి.పి.పి. పద్ధతి లేదు.

వై.కె.మూర్తి, దాసరివారివీధి, విజయవాడ-2.


# పెట్టి పుట్టని వాళ్లు

ఇంటెడు చాకిరీ చేసుకోవటం—పైకి చెప్పకపోయినా లోపలబాధగానే వుంటుంది. ఏమాట కామాటే చెప్పుకోవాలి. ఇబ్బందులు గుర్తించి, పురిటిరోజుల్లో కూడా పనిమనిషిని పెట్టనిచ్చేదికాదు ఆదిలక్ష్మి.

భార్యను సుఖపెట్టలేక పోతున్నానే అన్న ఆలోచన అవతారాన్ని చాలా బాధ పెట్టింది.

మొదట్లో బంగారమ్మ పంపించే పదార్థాలకోసం పిల్లలు ఎగపడుతుంటే వాళ్లమీద కోపం, అసహ్యం కలిగినయ్, అవతారానికి. 'దేబిరిగొట్టు మొహాల్లారా! మీ కరువుకు తగ్గట్టుగానే వున్నాయి మీ బ్రతుకులు' అని అథం శుభం తెలీని ఆ పసిపిల్లల్ని తిట్టాడు. కూడాను. ఏడాదికి ఒక్కసారి పెద్ద పండుగనాడు కూడా—ఇంట్లో ఒక్క పిండివంట కూడా వండించ లేని తన అసమర్థతవల్లనే వాళ్లలా తయారయ్యా రన్న సంగతి గుర్తొచ్చి తనమీద తనకే అసహ్యం కలిగింది, అవతారానికి. తన అసమర్థతని తనే నిందించుకున్నాడు.


"ఇలా జీవించు..."

—'శ్రీధర'

అందాన్ని వీక్షించు
ఆనందాన్ని కాంక్షించు
పరిధుల్ని పరీక్షించు
సమస్యల్ని సమీక్షించు
బాధ్యతల్ని భరించు
కాసిని కన్నీళ్లనీ వరించు
అలా జీవితాన్ని జీవించు


ఒకరోజున రెండోవాడు తెల్ల టెరికాటన్ చొక్కా తొడుక్కున్నాడు. ముట్టుకుంటే ఎక్కడ నలిగిపోతుందో అని మిగతా పిల్లల్నెవ్వర్నీ దగ్గర చేరనివ్వటంలేదు. తనుకూడా చేతులు తగిలితే ఎక్కడ మాసిపోతుందో అని పైకెత్తి పట్టుకొని నడవసాగాడు.

అదిచూసి భార్యని పిలిచి "ఎక్కడిదే ?" అనడిగాడు అవతారం.

"బంగారమ్మ గారిచ్చింది" అంది ఆదిలక్ష్మి.

'బంగారమ్మగారివ్వటం ఏమిటి ?'

వాళ్లబ్బాయికని తెచ్చారట రెడీమేడ్ షాపులో. నాలుగురోజుల తొడిగి, బిగువుగా వుందని తొడగటం మానేశాడట ఆ అబ్బాయి. మగపిల్లాడు ఒక్కడే కదా వాళ్లకి. పెట్టి అడుగున పడి నలిగిపోవటమే కదా! మీ వాడికి తొడగండి అనిచ్చిందావిడ.

రంగారావు దంపతులకు ఒక మగపిల్లాడు,. ఇద్దరాడపిల్లలు ఆసంగతి అదివరకే తెలుసు అవతారానికి

"ఐనా అలాంటివన్నీ ఎందుకు తీసుకుంటావ్ నువ్వు ?" అన్నాడు అవతారం. ఆమాట భార్యను మందలిస్తున్నట్టుగా అనలే దవతారం. కోపం అంత కన్నాలేదు. బాధగా అన్నాడు.

"తీసుకోకపోతే ఏమన్నా అనుకొంటుందని" అని సమాధానం చెప్పింది ఆదిలక్ష్మి.

ఆ మాట నిజమే అనుకున్నాడు అవతారం.

వరసగా నలుగురు మగపిల్లలు అవతారానికి రామలక్ష్మణ భరత శత్రుఘ్నుల్లా.

నలుగురు పుట్టింతర్వాత కూడా 'ఆపరేషన్ వేయించుకోమంటే "ఆడపిల్ల లేకుండా ఎలాగండీ ?' అని గునిసింది ఆదిలక్ష్మి.

"పోసి పిచ్చి మొహమా! ఆడపిల్లవుంటే బాగానే వుంటుందిగాని, ఆ పిల్లని పెంచి పెద్దచేసి పెళ్లి చేయాలంటే ఎంత కష్టమైన పనో తెలుసా ? ఇంట్లో కూచునే దానివి నీకేం తెలుస్తుంది ? ఎంతో మంది ఆడ పిల్లల తల్లితండ్రులు చిప్పాకర్రా చేత పుచ్చుకొని, బజార్లమ్మట తిరుగుతున్నారు. ఐనా ఈసారి మాత్రం ఆడపిల్ల పుడుతుందన్న గ్యారంటీ ఏమిటి ? మళ్లీ మగపిల్లాడే పుట్టేస్తేనో !" ... ఆ తర్వాత కుటుంబభారం వహించటం చాలాకష్టం. అన్న అర్థం స్ఫురించింది అవతారం ఆఖరియంలో.


డెట్ ఉతికే బిళ్ల

సబ్బు కంటె 1½ రెట్లు ఎక్కువ శక్తివంతమైనది ఉప్పు నీళ్లలో కూడ.




ఇదివరకు ఎన్నడూలేనంత తెల్లదనము—
డెట్ ఉత్తమ తయారులతో!

Shilpi HPMA

ఐనా ఆదిలక్ష్మి ఆపరేషన్ చేయించుకోవటానికి యిష్టం చూపించలేకపోయింది.

ఇంకెలాగూ లాభం లేదనుకొని, తనే కుటుంబ నియంత్రణ శిబిరానికి వెళ్ళి, ఆపరేషన్ చేయించు కొచ్చేశాడు అవతారం.

నలుగురూ రత్నాల్లా మగపిల్లలే. ఆ విషయంలో చాలామంది అవతారాన్ని చూసి అసూయపడు తుంటారు. అవతారం గూడా తన సంతానాన్ని చూసి అప్పుడప్పుడు మురిసిపోతుంటాడు. అంతకన్న అతను జీవితంలో గర్వించతగ్గ విషయం మరోటిలేదు.

ఐనా అప్పుడప్పుడు అనుకొంటుంటాడ వతారం—"ఈ నలుగురు పిల్లల్నీ సక్రమంగా పెంచి పెద్దచేసి, ప్రయోజకుల్ని చెయ్యగలనా ?" అని.

పెద్ద పెద్ద చదువులు చెప్పించి ఆఫీసర్లని చెయ్యటం ఎలాగూ నావల్ల అయ్యేపని కాదు. కనీసం తిండికీ, గుడ్డకు లోటు రాకుండానైనా చూసు కోకపోతే ఎలా ? అని విచారిస్తుంటాడు.

తనస్థితిగతులేమిటో తనకు తెలుసు. తన భార్యకి తెలుసు. ఈ పరిస్థితిలో ఇంతకన్నా గొప్పగా బతక లేమన్న సంగతి ఇద్దరికీ తెలుసు. "నా భర్త చేతకాని వాడు అసమర్థుడు. నన్నూ,పిల్లల్నీ యిబ్బంది పెట్టే స్తున్నాడు" అన్నభావం ఆదిలక్ష్మి ఎప్పుడూ వ్యక్తం చెయ్యలేదు. చెయ్యదుకూడాను. కాని పెళ్ళాం పిల్లల్ని సుఖపెట్టలేక పోతున్నానే అన్నబాధ తనక్కలక్కుండా ఎలా వుంటుంది.

అదే విషయం గురించి తీవ్రంగా ఆలోచించి, చాలా రాత్రులు నిద్రకు దూరమయ్యాడు అవతారం.

తను జీవితంలో అంతన్న ఎక్కువ సుఖపడింది ఎప్పుడూలేదు. కొన్నాళ్ళ సుఖపడి, తర్వాత కష్ట పడాలంటే బాధగా వుంటుంది. కాని తనకలాంటి బాదేమీ లేదిప్పుడు. ఆదిలక్ష్మి కూడా అన్ని విధాలా తన కనుకూలంగానే వుంటుంది. ఉండీ లేదనకుండా ఎలాగో రోజులు నెట్టుకొస్తున్నారు. మనకిలేదు అన్న విషయమై ప్రత్యేకంగా బాధపడింది ఎప్పుడూలేదు. కాని, రంగారావు వచ్చి ఈ ఎదురింట్లో కాపురం పెట్టేం తర్వాత తనకే కొత్త సమస్య వచ్చి పడింది.

అవినీతో, అన్యాయమో, అక్రమమో— తనకన వసరం. రంగారావు డబ్బు సంపాదిస్తున్నాడు. అనుభ విస్తున్నాడు. అంతవరకు బాగానే వుంది. తనకెలాంటి విష్టమూ లేదు. కాని వాళ్ళావిడ బంగారమ్మ ప్రతి రోజూ అదీయిదీ తన యింటికి పంపించటం చాలా బాధాకరమైన విషయం. ఇరుగు పొరుగు అన్న తర్వాత యిలాంటివి, యిచ్చి పుచ్చుకోవటాలు సాధారణంగా వుంటూ వుంటాయ్. వాళ్ళ ఆవీయివీ పంపిస్తున్నప్పుడు తమ యింటి నుంచి కూడా అప్పు డప్పుడు ఏవేనా పంపిస్తుంటే అంత బాధగా వుండదు. సమాన హోదాలో వుంటుంది. కాని ప్రతిసారి వాళ్ళే పంపించటం, తామేదీ పంపించలేక పోవటం, వాళ్ళు పంపించే వాటి కోసం తమ పిల్లలు తహతహ లాడిపోవటం. . . ఇదేమీ బావోలేదు. ఈ పరిస్థితి ఎక్కువ కాలం సాగటానికి వీల్లేదు. పిల్లలు పెద్ద వాళ్ళవుతున్నారు. బుద్ధి తెలిసొస్తోంది. ఇలాంటి వన్నీ వాళ్ళ దృష్టిలో పడితే యింక తనకి విలువే ముంటుంది? పిల్లల దృష్టిలో కూడా అసమర్థు డిగా గుర్తించబడటం తనకే మంచిది కాదు. వాళ్ళకీ శ్రేయస్కరం కాదు.

రెండు రాత్రులు నిద్రమాని, తీవ్రంగా ఆలో చించి, ఒక గట్టి నిర్ణయానికొచ్చాడు అవతారం. దానికి పరిష్కారమార్గం యిల్లు మార్చటం ఒక్కటే.

అవతారం వెలిబుచ్చిన అభిప్రాయాన్ని ఆదిలక్ష్మి సహృదయంతో అర్థం చేసుకుని సమర్థించింది.

కాని ఎన్నాళ్ళనుంచో వుంటున్న యిల్లు వున్న పళంగా వదిలిపెట్టి వెళ్ళిపోవాలంటే ఆ దంపతులకు చాలా బాధ కలిగింది. ఐనా తప్పదు కదా!

ఆఫీసుకు యింత దగ్గర్లో వున్న యిల్లు ఈ అద్దెకి దొరకటం అసాధ్యం. ఇదైనా ఎప్పుడో మొదట్లో దిగినప్పుడు నిర్ణయించిన రేటు కాబట్టి తక్కువ. యిప్పుడు దాని రేటు కూడా పెంచేస్తాడు యింటాయన.

ఇల్లు కోసం రెండు రోజులు తెగ తిరిగేశాడు అవతారం. ఎక్కువ అద్దె తను భరించలేడు. తక్కువ అద్దెకి ఆఫీసుకు దగ్గర్లో యిల్లు కావాలంటే దొర కదు. అంచేత కాస్త దూరంగా వున్న యిల్లే తీసు కున్నాడు. అద్దె పాతయింటికిచ్చినంతే. బాగానే వుంది. కాని సౌకర్యాలు అంత బాగా లేవు. పైగా తనకాఫీ సుకు దూరం. పెద్ద పిల్లలిద్దరికీ ఎలిమెంటరీస్కూలు దూరం. తనెలాగో బాధ పడగలడు. కాని పసివెధవలు వాళ్ళ గురించే ఆలోచించాల్సి వస్తోంది. వ్రాతో జులు పోయింతర్వాత వీలు చూసుకుని దగ్గర్లోవున్న స్కూల్లోకి వీళ్ళని మార్పించెయ్యాలి. అందాకా తప్పదుమరి. ఇదంతా వాళ్ళ మంచి కోరేకదా!

ఇల్లు మారేటప్పుడు బంగారమ్మతో చెప్పి రావటానికెళ్ళింది ఆదిలక్ష్మి.

"అయ్యో అంతదూరం వెళ్ళిపోతున్నారేమమ్మా" అని నొచ్చుకుంది. బంగారమ్మ.

"ఈ యిల్లు చాలా పాతబడిపోయిందండి. బాగో లేదు." అంది ఆదిలక్ష్మి.

ఇల్లు గుర్తులన్నీ చెప్పి "ఒకసారి రండి చూద్దురు గాని" అంది ఆదిలక్ష్మి మాటవరసకు.

"మీరు కూడా అప్పుడప్పుడు వస్తుండండి" అంది బంగారమ్మ కూడాను.

స్వంత వూరునీ, అయిన వాళ్ళనందర్నీ వదలి పెట్టి, పరదేశం వెళ్ళి పోతున్నంత బాధగా, పాత యింటిని వదిలిపెట్టి కొత్త యింట్లో ప్రవేశిం చారు అవతారం దంపతులు పిల్లలతో.

* * *

కొత్త యింటిలో ప్రవేశించటంతో పాత సమస్య లన్నీ పరిష్కారమై పోతాయని ఆశించాడు అవతారం. అతను ఆశించినట్టుగానే పాత సమస్యలన్నీ పరిష్కార మయిపోయినయ్. కాని మరో కొత్త సమస్య వచ్చి పడిందతనికి. పూర్తిగా కొత్త సమస్య. అతను కలలోనైనా వూహించని సమస్య.

పాత యింట్లో బంగారమ్మ తరచూ ఆవీయివీ పంపిస్తుంటేతిని, రుచిమరిగారు పిల్లలు.ఒక్కరోజున ఆవిడేమీ పంపకపోతే చాలా బాధగా వుండేది వాళ్ళకి. అలాంటిదిప్పుడు ఆవిడ పంపిస్తుందన్న ఆశే లేకుండా పోయింది. పిల్లలు బాగా నిరుత్సాహపడిపోయారు.



"మేష్టారు రాలేదట్రా — అంచేత మనకి పరీక్ష లేదుట— వచ్చేవారం పెడ్తార్ట !!"

"వచ్చేం — అలా అయితే మనం చది విందంతా ఇంకో వారం రోజులు జ్ఞాపకం ఉంచుకోవాలన్నమాట ?—"

అర్థం, తర్కం, అన్నెంపున్నెం ఎరగని వయస్సు. ఇది మంచి, యిది చెడు అన్న విచక్షణ తెలీని పసితనం. కావాలన్నది లభించక పోతే నిరుత్సాహం, బాధ. రుచి తెలిసిన పదార్థాల్ని తినాలన్న తహతహ.

ఆ ప్రాంతంలోవున్నవాళ్ళంతా వూటకిగడవనివాళ్ళే. నాలుగు రోజులు ఎలాగో ఓపికపట్టారు పిల్లలు. ఐదో రోజున స్కూలునుంచి వస్తూ బంగారమ్మ గారింటికి వెళ్ళారు పెద్ద పిల్లలిద్దరు.

ఆలస్యంగా యింటికి వచ్చిన పిల్లల్ని "ఎక్కడి కెళ్ళార్రా?" అనడిగింది ఆదిలక్ష్మి.

"బంగారమ్మగారింటికి" అని నిజం చెప్పేశారు పిల్లలు.

అక్కడికి వెళ్ళటంతప్పు అన్నసంగతివాళ్ళకి తెలీదు.

"అమ్మా! మరేమో బంగారమ్మగారు అన్న య్యకీ, నాకూ పకోడీలు పెట్టింది." అన్నాడు అంత ముఖం చేసుకుని రెండోవాడు.

పిల్లల పరిస్థితికి జాలి కలిగింది ఆదిలక్ష్మికి. దుఃఖం పెల్లుబికివచ్చింది. ఏమనటానికీ నోరు రాలేదు.

"అక్కడికెళ్ళకండమ్మా తప్పు" అని మాత్రం అంది అతి కష్టం మీద.

అక్కడికి వెళ్ళటం ఎందుకు తప్పో ఆ పసివాళ్ళ మనస్సుకు అర్థం కాలేదు.

ఆ తర్వాత రోజున కూడా బంగారమ్మ గారింటికి వెళ్ళి వచ్చారు పిల్లలు.

ఈ సారి కాస్త గట్టిగానే చెప్పింది ఆదిలక్ష్మి.

కాని, పిల్లలు బంగారమ్మగారింటికి వెళ్ళటం మానలేదు. పైగా తల్లితో "మేం బంగారమ్మ గారింటికి వెళ్ళలేదు. ఇంతసేపూ అక్కడ ఆడుకొని వచ్చాం." అని అబద్ధం చెప్పసాగారు.

ఇంక చేసేది లేక పరిస్థితి విషమించుతోందని భర్తతో చెప్పింది ఆదిలక్ష్మి.

అవతారానికి చిర్రెత్తుకొచ్చింది. సైకిలుతేదేమో

# వారఫలం

మహేష్

## 3-5-1974 శుక్రవారం మొదలు 9-5-1974 గురువారం వరకు

మేషం:— వృత్తిలో పోటీవారి పోటీ జరుగుతుంది. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. వ్యాపారంలో ముఖ్యమయిన వ్యక్తులను కలుసుకొంటారు. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వారం ఆఖరులో అనవసరమయిన శ్రమ కలుగుతుంది. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

వృషభం:— మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. పోటీవారితో మాటపట్టింపులు తగవు. అనవసరమైన సందేహాలు కలుగుతాయి. భాగస్వాములతో కలిసిచేసే వ్యాపారాలు బాగుంటాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి విలాస వస్తువులు కొంటారు.

మిథునం:— సామాన్యమైన పనులకుకూడా మీరు ఎంతో కృషి చేయవలసి వస్తుంది. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. అనవసరమైన సందేహాల కలుగుతాయి. స్త్రీలకు- ఆరోగ్యం బాగుంటుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

కర్కాటకం:— అధికారులవలన జరగవలసిన వ్యవహారాల బాగుంటాయి సజ్జన సాంగత్యం లభిస్తుంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. పోటీవారిలో గౌరవం లభిస్తుంది. ముమ్మందు సాధించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధిస్తారు.

స్త్రీలకు— అనుకూలమైన వార్తలను వింటారు సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

సింహం :— రావలసిన డబ్బు అందుతుంది. ప్రయోజనకరంగల పరిచయాలు యేర్పడతాయి. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు

కన్య:- వృత్తి వ్యాపారాలు బా... టాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. మీ ఆలోచనలు ఫలిస్తాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి సజ్జన సాంగత్యం లభించగలదు. స్త్రీలకు- కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి అలంకార వస్తువులు కొంటారు.

తుల:— వేజిక్కిన అవకాశాలు కూడా జారిపోవచ్చును. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం మధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. బంధుమిత్రులను లను కలుసుకొంటారు.

వృశ్చికం:— వ్యాపారంలో మీ ఆలోచనలు ఫలిస్తాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వారం మధ్యలో చికాకులు ఏర్పడతాయి. వృత్తిలో ప్రయాస కల్గుతుంది. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు తిరిగి బాగుంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. స్త్రీలకు — కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది నూతన విషయాలను తెలుసుకుంటారు.

ధనుస్సు — వృత్తిలో ముఖ్యమయిన వ్యక్తులను కలుసుకుంటారు. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. వారం ఆఖరులో సహాయం చేస్తామన్నవారు సమయానికి తప్పుకోవచ్చును స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. మీ తాలూకు వస్తువులు పోవచ్చును.

మకరం: వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. మిత్రులకు సహాయం చేస్తారు. ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. పోటీవారిలో గౌరవం బాగుంటుంది ప్రయాణాలు ఫలిస్తాయి. నూతన విషయాలను తెలుసు

---

# పెట్టి పుట్టని వాళ్ళు

అంత దూరం ఆఫీసుకి కాలినడకనే వెళ్ళి రావటం అతనికి చాలా బాధగా వుంది. పైగా అప్పుడే ఆఫీసు నుంచి వచ్చాడేమో ఆ మంటలో చెరో రెండ వడ్డించేడు పిల్లలమీద. ఆ తర్వాత అనవసరంగా పిల్లల్ని హింస్య చేసుకున్నానే అని చాలా సేపు బాధపడ్డాడు కూడాను.

ఆ తర్వాత పిల్లలు బంగారమ్మగారింటికి వెళ్ళటం మానేశారు. కాని, రోజూ తల్లిని "అమ్మా అది చెయ్యవే ఇది చెయ్యవే" అని వేపుకు తినెయ్యసాగారు. అది చాలా దుర్భరమై పోయింది ఆదిలక్ష్మికి.

"ఈ పిల్లలతో వేగలేకుండా వున్నాను" అని భర్తతో మొరపెట్టుకుంది చాలా సార్లు

కాని అవతారం మాత్రం ఏం చెయ్యగలడు? విని వూరుకున్నాడు. తినే వయస్సులో పిల్లలకి పెట్టలేక పోతున్నామే అని బాధపడ్డాడు. తన అసమర్థతని పదేపదే నిందించుకున్నాడు. ఎంతో విచారించాడు. కాని, ఏమీ చెయ్యలేక పోయాడు.

రోజులు గడుస్తున్నయ్. ఏదో పండుగ వచ్చింది. అవతారం యింట్లో పండుగ రోజుకీ మామూలు రోజుకీ తేడా ఏమీ వుండదు.

"పండుగ నాడు కూడా ఏమీ వండవేంటి?" తల్లిని విసిగి అడిగాడు. అవతారం పెద్ద కొడుకు సీనిగాడు. వాడికి తొమ్మిదేళ్ళు. అప్పుడప్పుడే లోకజ్ఞానం తెలిసివస్తోంది.

ఆ సమయంలో అవతారం కూడా యింట్లోనే వున్నాడు. కొడుకు అడిగిన ప్రశ్న శూలంలా అతని గుండెల్లో గుచ్చుకుంది.

మిగిలిన ముగ్గురు కూడా మారాం చెయ్యసాగారు.

నేరం చేసిన వాడిలా తలొంచుకున్నాడు అవతారం.

"ఈ సారి పండక్కి తప్పకుండా ఏదోటి వండుతాన్లే బాబూ!" అంది ఆదిలక్ష్మి పిల్లల్నిబుజ్జగిస్తూ.

ఈ సారి పండక్కి ఏమీ వండటం సాధ్యం కాదని ఆమెకి తెలుసు. కాని ఏదో రకంగా పిల్లల్ని సముదాయించాలన్న వుద్దేశ్యంతో అలా అంది

"కొత్త బట్టలు కూడా కుట్టించాలి" అన్నాడు రెండోవాడు. వాడి ముద్దు పేరు నానిగాడు.

"అలాగే" అంది ఆదిలక్ష్మి.

"నువ్వన్నిటికీ అలాగే అంటావు. ఏమీ చెయ్యవు. ఉత్త అబద్ధాలు" అన్నాడు మళ్లీ నానిగాడే.

కొడుకు మాటలు విని ,సహించి వూరుకోగలిగింది సహనంతో భూదేవిని మించిన ఆ కన్నతల్లి.

తల్లి మాటల మీద ఆ పిల్లలకెవ్వరికీ విశ్వాసం లేదు. వాళ్లని తాత్కాలికంగా వూరుకోబెట్టటానికి ఎప్పుడూ ఎన్నో వాగ్దానాలు చేస్తుంటుంది. ఏవో ఆశలు చూపిస్తుంది ఆదిలక్ష్మి. కాని వాటిని తీర్చే అవకాశం ఆమెకుండదు

నానిగాడి వయసు ఏడు సంవత్సరాలే. జిగా గడుసువాడు.

తలవంచుకుని కూచున్న తండ్రి దగ్గరకెళ్ళి "సంకురాతిరి పండక్కి వప్పులు వండాలి. కొత్త బట్టలు కుట్టించాలి." అన్నాడు చెయ్యి పుచ్చుకొని లాగుతూ.

"అలాగే' అన్నాడు అవతారం నీరసంగా.

"నిజంగా" రెట్టించాడు నానిగాడు.

"నిజంగా"

"ఒట్టు!'

"ఒట్టు అనలేక పోయాడు అవతారం. నానిగాడు ఒట్టు వెయ్యమని అడగటంలోనే తండ్రి మీద వాడికెంత నమ్మకం వుందో తెలిసి పోయింది. అలాంటప్పుడు ఒట్టు వేసి కూడా మాట నిలబెట్టుకోకపోవటం మరింత అసహ్యంగా వుంటుంది. మాట నిలబెట్టుకోగలనన్న ధైర్యం వున్నప్పుడే ఒట్టు వెయ్యాలి. ఆ ధైర్యం లేదు గనకనే ఒట్టు అనలేక పోయాడు అవతారం.

"నాకు తెలుసు మీవన్నీ దొంగ మాటలు" అనేశాడు నానిగాడు. తండ్రి ఒట్టు అనక పోవటంతో అప్పుడే వాడి ముఖంలో విచార రేఖలు అలుముకొనసాగాయి. మిగిలిన ముగ్గురు కూడా దీనంగా చూడసాగారు తండ్రివంక.

అది చూసి భరించలేక పోయాడు అవతారం. ఆ క్షణంలో అతనిలో ఏదో వుద్రేకం ప్రవేశించింది. నానిగాడి చెయ్యి తీసుకుని వాడి చేతిలో చెయ్యి వేసి 'ఒట్టు' అన్నాడు.

"ఒట్టా!" అన్నాడు నానిగాడు నమ్మలేనంత ఆశ్చర్యంగా.

"ఒట్టు" అనేసి వెంటనే లేచి బైటికి వెళ్ళి పోయాడు అవతారం.

(ఇంకా వుంది)

కొంటారు. స్త్రీలకు— వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. శుభకార్యాల విషయంలో అను కూలత లభిస్తుంది.

కుంభం :— ఆందోళన కలుగుతుంది. సాహ సముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం మధ్యలో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. రావలసిన డబ్బు అందుతుంది. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు — ఆరోగ్యం బాగుండదు. దైవకార్యాలు నెర వేరతాయి.

మీనం :— మీ కార్యక్రమాలు బాగుం టాయి. పాటివారిలో గౌరవం లభిస్తుంది. వారం మధ్యలో చికాకులు ఏర్పడతాయి. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం రాగలదు. వారం ఆఖరులో అనుకూలత లభిస్తుంది. ప్రయా ణాలు ఫలిస్తాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహా రాలు బాగుంటాయి. అనవసరమయిన వ్యయం చేస్తారు. ●



# ప్రశ్నావళి

కె.రామలక్ష్మి

**డి. వి. ఆర్. హైద్రాబాదు**

స్త్రీలకు లోటేమిటి ? ఇంకా తమకి స్వేచ్ఛ లేదని స్వాతంత్ర్యం కావాలని లెక్చర్లిస్తూ వ్యాసాలు రాస్తూంటారు. అంటే ఇంక వంటపని కూడా మగవాడు స్వీకరిస్తే పూర్తి స్వేచ్ఛ లభించినట్టా ?

కాదు. వంటపని ఒక్క ఆడదే చేయాలన్న రూలేమిటి ? అది ఎవరు పెట్టారు ? సంసారం అన్నాక ఎన్నో సద్దుకుపోవడాలుంటాయి. కాని వాటికీ, యీ సెకండ్‌రేటు సిటిజెన్‌షిప్పుకీ సంబంధం ఏమిటి ? ... వంటా వార్పూ, చదువూ సంపాదనా — ఇవికాదు ఆడవాళ్ళు ప్రశ్నిస్తున్నది — 'తమని వ్యక్తులుగా గుర్తించమని — కొంపలో వస్తువుగా కాక !'

**వి. ఎం. ఆర్. చిన్నాపురం.**

మీ రేదో పేరుమోసిన రచయితలని మీ సంసారం రచనలు చేద్దామని రాసే కొత్త రచయితలకు మీ రిచ్చే సలహాలు ఇంత వ్యంగ్యంగా కర్ణకటోరంగా వుంటాయనుకోలేదు...

అలాగా ?! నిజం ఎప్పుడూ అలాగే వుంటుంది. రావుగారూ, నిజంగా, నేనే హో పెద్ద రచయితనని అనుకుంటూంటే—"గ్రహణకాలమందు స్నానాదుల ముగించి కాగితం కలం పట్టుకురా శిష్యా—ఎలా రాయాలో చెప్పిస్తాను" అని ఉండే దాన్నే. కాని మరీ మామూలు రచయితనని కూడా చెప్పుకొనే ధైర్యం లేని నేను మీలాంటి వారికి సలహాయిస్తే ఏమనే వారో తెలుసా ? 'మీరేదో పేరుమోసిన రచయిత' ననుకుంటున్నారా? అనే వారే !.. వ్యంగ్యంగాచెప్తాను. నిజమే. కాని వ్యంగ్యం కళ్ళు తెరిపించినంత త్వరగా పొగడ్తా తెగడ్తా కూడా తెరిపించవని నా నమ్మకం.

**ఎ. ఎస్. ఎన్. జనగామ.**

మీరు ఒంగోలు వచ్చినప్పుడు చూశాను. మీరు గర్వంగా వుంటారని ప్రశ్నలు అడుగుతూంటారు. మిమ్మల్ని చూశాక అలాంటి ఛాయలు మీలో కనిపించ లేదు. అలాంటప్పుడు వాళ్ళెందు కలా అడుగుతారు ?

సింపుల్ మై డియర్ వాట్‌సన్, చూడలేదుకనుక!!

**ఎస్. ఎన్. కొత్తపేట.**

స్నేహాన్ని ఎలా నిలుపుకోవాలి ?

అతికి పోకుండా

**కె. ఎన్. పి. హైద్రాబాదు.**

ఒక వ్యక్తికి గౌరవం ధనంవల్ల పెరుగుతుందా ? హోదావల్ల పెరుగుతుందా ?

వ్యక్తి గౌరవం నీడలాంటిది. ఒక్కొక్కప్పుడు వెంట నడుస్తుంది. ఒక్కొక్కసారి ముందుకు సాగుతుంది. ఒకప్పుడు దీర్ఘంగా మరొకప్పుడు అసలు కురచగా వుంటూంటుంది.. అంచేత 'దీనివల్ల' వ్యక్తి గౌరవం పెరుగుతుందని చెప్పలేం.

**బి.హెచ్.ఎమ్.ఆర్. విశాఖపట్నం.**

కొందరు వచ్చినా వెళ్ళినా ఏదోలా ఉంటుంది ఎందుకంటారు ?

ఎందుకేవిటయ్యా, కొందరెక్కడికి "వెళ్ళినా" సంతోషం కలిగిస్తారు. "కొందరెక్కడి నుంచి వెళ్ళినా" సంతోషం కలుగుతుంది !!

ఏదీ అసాధ్యం కాదంటాను ?

అంతేమరి— తాము చెయ్యక్కరలేనప్పుడు అలాగే అనిపిస్తుంది.

స్నేహితుడెవడు ?

అవసరానికే— వచ్చేవాడు మాత్రంకాదు !

**కె. ఎస్. వి. ఏ.–నర్సీపట్నం.**

ఎన్నో ఆశించి, మరెన్నో వూహించి, జీవిత భాగస్వామిగా ఉంటుందనుకున్న ఆడది తనకి దూరంగా పోగా ? . . .

ఏమైంది : మీ వూహాసుందరి కట్నం ఇచ్చుకోలేనందా ? !

# సెక్స్ ! సెక్స్ !! సెక్స్ !!!

'లేడీ ఛాటర్లీస్ లవర్' చదివావా ? 'చంద్ర రేఖా విలాపం' ? ఫ్రాంక్ హారిస్ ఆటోబయాగ్రఫీ ? 'లంబోదర ప్రహసనం' ?

ఇలాంటి ప్రశ్నలకి 'ఓ !' అని సమాధానం చెప్పి నవ్వుకొనగలిగిన వాళ్ళు మున పెందరుండేవాళ్ళు ? (మున పంటే, కొన్ని దశాబ్దాల మునుపే నను కోండి...) ఇప్పుడు ఈ పుస్తకాలే కాక పోయినా 'సెక్స్'కి కరువులేనివి కావలసినవన్ని దొరుకుతున్నాయి. 'పండితులకి మాత్రమే' అనిగాని 'స్కాలర్స్ ఎడిషన్ ఫార్ ప్రయివేట్ సర్క్యులేషన్ ఓన్లీ' అనిగాని ఉన్న గ్రంథాలకోసం యాతన పడక్కర్లేదు. 'ఫాక్ట్స్ ఆఫ్ లయిఫ్' అనబడేవి తెలీనివాళ్ళు తక్కువే, భారత దేశంలో ఎక్కడ వీధిలో నుంచున్నా 'అసభ్య'పు మాటలు వినిపించకపోవు— కాని వాటి విషయంలో కొంత దాపరికం, నంకోచం ఉంటూనే వుంటాయి.

వీటి కారణాలకోసం గాఢంగా తవ్వేవారి సంఖ్యకి కొదువలేదు ! అటువంటి ప్రయత్నం మామూలు మనుష్యులకి అందుబాటులో ఉన్నదీకాదు ! 'సెక్స్' అనబడేది కొంత 'ప్రయివేటు' వ్యవహారం — కనీసం ఉల్లాసానికి సంబంధించినంత వరకూ — అనుకునేవాళ్లకి కొన్ని సంవత్సరాలుగా బలపడుతున్న ధోరణిని గురించి కొంతదాకానయినా ఆలోచించ బుద్ధి వేస్తుంది. ఆలోచిస్తే ఎదుటి వాళ్లకి చెప్పకోబుద్ధీ వేస్తుంది. (వినేవాళ్ళూ, చదివేవాళ్ళూ ఉంటే ! !)

అమెరికా, బ్రిటన్‌ల నుంచి వచ్చే ఎన్నో 'పేపర్ బాక్' నవలలలో వే డి. హెచ్. లారెన్స్, కూచిమంచి జగ్గ కవుల పుస్తకాలలో కనిపించే వర్ణనలని మించిపోయేవి చదవచ్చు. ఇక మన దేశంలో ఇటువంటివాటికీ కొదువలేదు. భారత ప్రభుత్వం సెన్సారు బోర్డు ఎంతో 'స్ట్రిక్ట్' అనిపించుకున్నా సినిమా పోస్టరుల మీద ఎన్నోరకాల బొమ్మలు కనిపిస్తాయి. 'న్యూవేవ్' అనే మాట బాగా వాడుకలోకి వచ్చేసింది. 'ఈ దేశంలో మడిగట్టుకున్నవాళ్లెందరో లేరు, ఖాజురహో, కోనార్క్‌ల సంగతి అలాగే ఉంచి మామూలు దేవాలయాలలోనే కొంత జాగ్రత్తగా చూడండి, మీకే తెలుస్తుంది. అంతా వెస్టర్న్ ఇన్‌ఫ్లుయెన్స్' అంటారు కొందరు మేధావులు.

నిజమేకాని — ఎంతవరకు నిజం ? యూరోపియన్ దేశాల ప్రభావం మన మీద ఎంత ఉందంటే అక్కడ పుస్తకాలు మారేదాకా, అక్కడ సినిమాలు మారేదాకా —

— ఇక్కడివాళ్లకి మారే ఆలోచన, ధైర్యం లేదు,

అన్న మాట నిజం ! [— కోయిల్]



ఆమె సున్నితమైంది...ఆమె అర్థంకానిది...
ఆమె మృదువైంది, దృఢమైంది, సౌందర్యం
సంతరించుకున్నది...అందుకే ఆమె పరిపూర్ణ స్త్రీ...
పట్టువంటి టాల్క్...అనురాగ పూరితమైనది. మిమ్మల్ని అలరించేది. సరికొత్త సువాసనతో మిమ్మల్ని రంజింపచేసేది. అదే మీ వీయిల్ ఆఫ్ లౌ. హేలో వారు మాత్రమే సమర్పించగలిగేది. గాలిలో తేలియాడే సుఖానుభూతిని మీకు కలిగించేది. హేలో కోసమే ప్రత్యేకించిన సువాసనల శృంగారానుభూతిని అనుభవించండి. ప్రతి క్షణం మరువలేని మధురానుభూతిని కలిగించేందుకే. వీయిల్ ఆఫ్ లౌతో అలంకరించుకోండి. హేలో మాత్రమే వెదజల్లు సువాసన గల పన్నీటిజల్లు.
హేలో వీయిల్ ఆఫ్ లౌ టాల్క్
హేలో మాత్రమే వెదజల్లు సువాసనలు...అనురాగ వల్లరులు
ఆమెకోసమే
హేలో
వీయిల్ ఆఫ్ లౌ
టాల్క్
NEW
Halo
VEIL OF LOVE
TALC

HT.G.I.TL (R)

# అల్లికపని ముగించుకున్నదానికన్న ఎంతో సులభం...

# కోట్సు ఎంకర్ దారాలు మీ అల్లికపనిని అందంగానూ, చిరకాలపు మన్నికతోనూ రూపొందిస్తాయి!



మీరెన్నో అందమైన వస్తువులను– క్రే-సెట్లు, కుర్చీలకు వెనుక వేసేవి, దుప్పట్లు మొదలైన గృహోపకరణములేగాక నేటి ఫ్యాషన్లకు సరితూగే బట్టలు మరియు వాటికి అనుబంధమైనవి ఏవైనాసరే అల్లుకోవచ్చు.

కోట్సు ఎంకర్ దారాలు అనేక శ్రేణులలో వెలిసిపోని ముదురు రంగులలో లభిస్తాయి.

మీరు అల్లినవన్నీ కూడా, ఎన్నిసార్లు ఉతికినాసరే క్రొత్తగానే కనిపిస్తాయి.

మీ అవసరాలకు సరిపడే రకరకాల అద్భుతమైన డిజైన్లు కోట్సువారి నమూనా పుస్తకాలలో లభిస్తాయి. మీరు అల్లిక పనిలో ప్రారంభకులైతే మీకోసం ప్రత్యేకంగా 'లెర్న్ టు క్రోషె' పుస్తకం లభిస్తుంది. ఈ పుస్తకం కొరకు ఈ క్రింది కూపన్ పోస్ట్ చేయడంగానీ లేక నమూనాల పుస్తకాలు మరియు కోట్సు ఎంకర్ అల్లిక దారాలలో మీకు నచ్చిన వాటిని ఎన్నుకునేందుకయితే మీకు దగ్గరలోని ఎంకర్ రిటెయిలర్‌ను గానీ సంప్రదించండి.

Grant.21.TL




దయచేసి మీ 'లెర్న్ టు క్రోషె' పుస్తకాన్ని నాకు పంపండి. దీనితో పాటు రూ. 3/- విలువగల పోస్టల్ ఆర్డర్ జతపరుస్తున్నాను.

పేరు ________________

అడ్రసు ________________

J & P Coats (India) Private Ltd.
Advertising Section, 81 Palton Road, Bombay 400 001

**ఎంకర్**

క్రోషె దారం, ఉత్పత్తిదారులు

**కోట్సు**

ఉత్తమమైన దారములను ఉత్పత్తిచేయువారు

# బంగారు కలలు

## యద్దనపూడి సులోచనారాణి

(గత వంచిక తరువాయి)

"రవీ! నువ్వు చెప్పేదే నిజమైతే–నేను, మళ్ళీ, మామూలుగా బ్రతకటానికి వీలవుతుంది అంటే, అంతకంటే నాకు యింకేం కావాలి? ఈ నాట్యం చేసి, చేసి విసుగెత్తిపోయాను నేను! రోజూ, సాయంత్రం అయేసరికి, యిష్టం వున్నా లేకపోయినా, ముఖానికి రంగు పూసుకుని, కాలికి గజ్జె కట్టి, మరబొమ్మలా ఆడటమే నా బ్రతుకు అయిపోయింది! నాకీ దర్జాలు, సుఖాలు – ఆడంబరం, ఐశ్వర్యం ఏవీ వద్దు! ఇవి కావాలని నేను ఎప్పుడూ కోరుకోలేదు! చితికిపోయిన నా బ్రతుకుకి, ఎక్కడన్నా, ప్రశాంతంగా, చిన్న యింట్లో, పూల మొక్కలు పెంచుకుంటూ, యిష్టమైన పుస్తకాలు చదువుకుంటూ, ఒకరి వత్తిడి లేకుండా, ఒకరి ఆజ్ఞలకి బద్ధురాలిని గాకుండా, ఒకరి కనుసన్నల్లో మెలగాల్సిన ఖర్మ లేకుండా, స్వతంత్రంగా, నిర్మలంగా, హాయిగా, నా బ్రతుకు, నా యిష్టంగా, నడిపితే చాలు! ఆ స్వర్గం నాకు లభిస్తుందా? అంత అదృష్టం నా కుందా యీ జన్మలో!"

"అంత పెద్ద మాటలు వద్దు! నువ్వు కోరుకున్న అవకాశం కల్పించే పూచీ నాది!"

"రవీ!" సరోజ చప్పున అతని పాదాలమీదకి వంగింది.

"అరే! ఏమిటీ పిచ్చితనం!" రవి మధ్యలోనే లేవదీసాడు.

"నీ మాటలతో నాకు పునర్జన్మ వస్తున్నట్టుంది రవీ!"

"నువ్వు మళ్ళీ పునర్జన్మలోకి రావాలి సరోజా! ఈ క్షణం నుంచీ – వంటరితనం అనేది నీ దరిదాపుకి కూడా రాకూడదు! నాకు రవి వున్నాడు అనే ధైర్యంతో నువ్వు నిశ్చింతగా వుండాలి! వుంటానని మాట యివ్వు!"

ఇంతలో మంగమ్మ చిన్న సూట్‌కేసు తీసుకుని, పాపని, వెంటబెట్టుకుని అక్కడికి వచ్చింది. ఉమ చాలా హుషారుగా ఉంది.

"ఓ! నేను మా డాడీతో వెళ్ళిపోతున్నాను." అంటూ గంతులేసింది.

సరోజ కూతురుని దగ్గరకు తీసుకుని, బుగ్గలు పుణికి గట్టిగా ముద్దు పెట్టుకుంది! కళ్ళనుంచి నీళ్ళు జలజలా రాలినాయి!

"ఆంటీ! ఏడుస్తున్నావా? ఎందుకు? నేను వెళ్ళిపోతున్నాననా?"

ఉమ సరోజ కన్నీళ్ళు తుడిచింది. "ఏడవకు! డాడీ, మమ్మీ, నేను మళ్ళీ నిన్ను చూడటానికి వస్తాంగా!" అంటూ ఓదార్చింది.

సరోజ చప్పున ఉమని హృదయానికి హత్తుకుంది.

"తప్పకుండా రావాలి! ఆంటీని మర్చిపోవుగా!"

"ఉహూ! మర్చిపోను." పాప తల అడ్డంగా తిప్పింది.

సరోజ పాపని ఎత్తుకుని, తెచ్చి రవికి అందించింది. రవి చేతులు చాచగానే, పాప వురికినట్టుగా వచ్చింది.

"వెళ్తాను సరోజా! వీలయినంత తొందరలో మళ్ళీ నిన్ను కలుసుకుంటాను." అన్నాడు రవి.

"ఆంటీ! టా! టా!" పాప చెయ్యి వూపింది.

"టా! టా! సరోజ కూడా చెయ్యి వూపింది. వుబికివస్తున్న కన్నీళ్ళు బలవంతంగా నిగ్రహించుకుని, పెదవులమీద చిరునవ్వు నిలుపుకుంది.

రవి, పాప ఎక్కిన టాక్సీ కదిలి వెళ్ళిపోయింది!

"ఏమిటమ్మా ఈ నిర్ణయం? నువ్వు బాగా ఆలోచించే చేసావా?" అంది మంగమ్మ.

"బాగా ఆలోచించే చేసాను మంగమ్మా! నేను బ్రతికున్నదే పాపకోసం! రవి వచ్చి నా జీవితంలో భారం చాలా తగ్గించేసాడు! పుట్టెడు దిగులుని, ఎక్కడ లేని శాంతిగా మార్చి వెళ్ళాడు! అందుకే దానిమంచి ఆలోచించే – కన్న మమకారం [illegible] ఆ క్షణంలో కూతురు భవిష్యత్తు గురించి నిశ్చింత కలిగినా, కూతురు వెళ్ళిపోయిన వెలితి భరించలేకపోయినట్టుగా, మంగమ్మ భుజంమీద వాలి బావురుమంది!

## 19

జైలు సూపరిన్‌టెండెంట్ గది.

శేషగిరి బొంబాయినుంచి విదేశీ బట్టలు, సువాసన ద్రవ్యాలు, హైదరాబాద్‌కి రహస్యంగా చేరవేస్తూ పట్టుబడి అరెస్ట్ అయాడు! మూడు నెలల శిక్ష అనుభవించి ఆరోజే విడుదల అయాడు.

శేషగిరికి జైలు కెళ్ళడం అనేది అలవాటు అయిపోయింది! ఆఫ్టరాల్! అదీ ఈ దేశంలో ఒక భాగమేకదా! అనే స్థితికి వచ్చాడు! గౌరవం మర్యాద అనేవి వదిలేస్తే మనిషి ప్రాణానికి ఎంత సుఖమో అతను ఎవరైనా కదిపితే గంటన్నర ఆపకుండా లెక్చర్ యివ్వగలడు.

"వెళ్ళొస్తానండీ!" జైలు సూపరిన్‌టెండెంట్‌కి ఎంతో నమ్రతగా నమస్కరించాడు.

"అదుగో ఆ మాటే అనకూడదంటాను! క్రిందటిసారికూడా యిలాగే అని, ఆర్నెల్లు తిరక్కుండానే మళ్ళీ వచ్చావు! "వెళ్తాను. ఇక కనిపించనండీ!" అను. బాగుంటుంది. చూడు శేషగిరీ! కండబలం, బుద్ధిబలం అమోఘంగా వున్న యువకుడివి నువ్వు! ఈ స్మగ్లింగ్ నాన్సెన్స్ లేకుండా, నిజాయితీగా కష్టపడి పనిచేస్తే ఎంతో వృద్ధిలోకి వస్తావు!" అంటూ హితబోధ చేసాడు.

"నాకు బుద్ధితో తప్ప, శరీరంతో కష్టపడటం రాదండీ! అట్లాటి పనేదయినా వుంటే, మీరే చూపించండి! మిమ్మల్ని నమ్ముకుని, మీదగ్గరే వుంటాను." ఎంతో నిజాయితీగా అన్నాడు.

"నీకెవ్వరూ లేరా శేషగిరీ!"

"ఎవ్వరూ లేరండీ! వున్న ఒక్క భార్యా, నేను బీదవాడినని, నాతో కాపురం చేయనని పోట్లాడి, పుట్టింటికి పోయింది! అప్పటినుంచీ బ్రతుకుమీద విరక్తి పుట్టింది! ఎలాగైనాసరే డబ్బు సంపాయించాలనే యావతో, యీ పన్లు మొదలుపెట్టాను!" అంటూ కళ్ళు వత్తుకున్నాడు.

"ప్చ్! పాపం! పూర్‌మాన్!" ఆయన సానుభూతిగా చూసాడు.

'వెళతానండీ! తమ సలహా మర్చిపోను! యికమంచీ పనులతో మాడి చచ్చయినాపోతానుగానీ, యిలాటి వెధవ పన్లు చేయనండీ! నిజాయితీగా వుంటాను. నన్ను గుర్తుపెట్టుకోండి.' శేషగిరి మాటల మధ్యలో సూపరిన్‌టెండెంట్‌గారి ఖరీదయిన పార్కర్ పెన్ కొట్టేసి, లాల్చీ జేబులో తోసేసాడు.

'వస్తానండీ! అదే! ఆ మాట అనవద్దన్నారుగా! యిక కనిపించనండీ!' ఎంతో నమ్రతగా నమస్కరించి వెళ్ళిపోయాడు.

'పాపం! పూర్‌ఫెలో!' ఆయన సానుభూతిగా చూసారు.

**జరిగిన కథ: 8** రవి, వేణు పురుషోత్తంగారి కుమారులు. సరోజ,డాక్టర్ ప్రసాద్‌లు కూడాపురుషోత్తంగారివద్ద పెరిగారు.స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్‌లో ఉద్యోగానికి హైదరాబాద్ వెళ్ళిన రవి పురుషోత్తంగారి చిన్ననాటి స్నేహితుడు రాజారావుగారినీ, వారమ్మాయి జ్యోతి మొదలైనవారిని కలుసుకుంటాడు. వారి సలహాపై ఫ్రూట్ కానింగ్ ఇండస్ట్రీ ప్రారంభించ నిర్ణయిస్తాడు. ప్రేమించిన శేషగిరిచే మోసగింపబడి ఆత్మహత్యకు పూనుకున్న సరోజ ఎలా క్లబ్ డాన్సర్‌గా మారిందీ రవికి చెప్తుంది. చిదంబరం ఇంట్లో చదువుకని ఉంచితే, రాధతో చనువు పెంచుకుంటుంటాడు వేణు. సరోజ కూతురు ఉమని పెంచటానికి తీసుకు వెళ్తానంటాడు రవి.

# 20

కుంభవృష్టిగా వాన పడుతోంది. రాజారావు గారు యింట్లో లేరు. జ్యోతి హాలులో కూర్చుని చదువుకుంటోంది. కిటికీలో నుంచి రివ్వు రివ్వున వీస్తున్న గాలికి, వానజల్లు వచ్చి లోపలికి పడుతోంది.

విసుగ్గా చూసిన జ్యోతి, చదువుతున్న పుస్తకం పక్కన పెట్టి, వెళ్ళి తలుపులు మూసింది!

జ్యోతి తలుపులు మూసి, వెనక్కు తిరిగేసరికి, సగం తడిసి ముద్దయి, రవి లోపలికి అడుగు పెట్టాడు.

అతన్ని చూడగానే, జ్యోతి ముఖంలో సంతోషం వెల్లివిరిసింది.

"రండి. రండి. ఏమిటిలా వానలో వూడి పడ్డారు?" అంది.

"అబ్బబ్బ! ఏం వాన! ఎంతసేపు చూసినా, ఆటోగాని, టాక్సీగాని దొరకలేదు. బస్సు వచ్చింది కదా అని ఎక్కేసాను. బస్సు దిగి, యీ కాస్త దూరం నడిచి రావటంలో తడిసిపోయాను." అన్నాడు చెప్పులు గుమ్మం దగ్గరే వదిలేస్తూ.

'గొప్ప పని చేసారు. కాస్త డాడీకి ఫోన్ చేస్తే కారు పంపేవారు కదా! అయినా వూరక రారు మహాత్ములు అన్నారు. ఏమిటో అంత అర్జెంట్ పని?'

'నాన్నగారితో మాట్లాడాలి.'

'సరే! అయితే! ఆయన 5 గం. కి గాని ఆఫీసు నుంచి రారు! అప్పటి వరకూ, అలా సోఫాలో కూర్చుని మౌన వ్రతం పట్టండి!'

'ఎదురుగా, మీలాటి అల్లరి అమ్మాయి వుంటే, స్వాములవారికి గూడా, మౌనం సాధ్య గాదు.'

'ఆ! పాపం! – వుండండి! తల బాగా తడి పోయినట్టుంది.' జ్యోతి లోపలకు పరుగెత్తి టవలు, తండ్రి లుంగీ తెచ్చి యిచ్చింది.

'ఊ! ఊ! తల తుడుచుకుని బట్టలు మార కోండి.' అంది.

'ఫర్వాలేదు జ్యోతీ! అవే ఆరిపోతాయి!' అన డతను మొహమాటంగా.

'బాగుంది! అంతవరకూ ఆ తడిబట్టల్ నానుతూ కూర్చుంటారా? విప్పండి. అట్లా సో మీద వేసి, ఫాన్ వేస్తే అవే ఆరిపోతాయి.'

రవి తటపటాయింపుగా చూసాడు.

'అబ్బ! ఏమిటండీ మీ మొహమాటం యిన్ని నెలల నుండీ యింత పరిచయం అయ



తర్వాత కూడా అంత సిగ్గు పడతారేం? అదే నేనే అయితేనా! యింట్లో అడుగు పెట్టగానే, 'జ్యోతీ! నా బట్టలు తడిసిపోయినాయి. చలేస్తోంది. లుంగీ పట్టుకురా.' అంటూ కేకలు పెట్టి వుండేదాన్ని.

'మీ అంత చొరవ నాకు లేదని నేను ఎప్పుడో ఒప్పుకున్నానుగా!'

'ఆ! పాపం! మీ అమాయకత్వం అంతా పెద్ద నటన అని నాకెప్పుడో తెలుసు! మీరు షర్ట్ మార్చుకుంటూ వుండండి! నేనిప్పుడే వస్తాను.' అని లోపలకు వెళ్లబోయి ఆగి, 'ఇదుగో! నేను వచ్చేసరికి ఆ షర్ట్ విప్పి, తల తుడుచుకోపోయారంటే, నేనే బలవంతంగా ఆ పన్లు చేస్తాను.' అని బెదిరించి వెళ్లింది.

లోపలకు వెళ్లిన జ్యోతి పది నిముషాల్లో, చకచకా కాఫీ కలిపి, వేడి వేడిగా తెచ్చింది. జ్యోతి వచ్చేసరికి రవి, లుంగీ కట్టుకుని, టవల్ భుజాలు నిండుగా కప్పుకుని, సోఫాలో కూర్చుని, అక్కడున్న పుస్తకం తిరగేస్తున్నాడు.

'గుడ్! అలా చెప్పినమాట వినాలి! చలికి గజగజలాడుతున్నట్టున్నారు. ఇదిగో. కాఫీ తీసుకోండి.' అంటూ అందించింది.

'థ్యాంక్యూ!' అన్నాడు రవి.

'ఓస్! ఈ కాస్త కాఫీకేనా?'

'ఉహు! కాఫీతో పాటు యింకా చాలా వున్నాయి.'

'ఏమిటో అవి?'

'ముఖ్యంగా నా ఫాక్టరీ విషయం! మీరూ, మీ నాన్నగారూ తలుచుకోకపోతే — ఇంత త్వరగా, దానికి రూపం, జీవం వచ్చేవికావు! మీ ఋణం జన్మలో తీర్చుకోలేనేమో అనిపిస్తోంది! అస్థవ్యస్థంగా, అయోమయంగా వున్న నా భవిష్యత్తుకి ఒక ఆధారం అంటూ ఏర్పడింది!'

''ఇది మరీ బాగుంది! మధ్యలో నేనేం చేసాను?''

'నాన్నగారికి ఎప్పటికప్పుడు గుర్తుచేస్తూ ఆ లోన్ శాంక్షన్ అయేవరకూ వూపిరి ఆడనివ్వలేదని, ఆయన నాకంతా చెప్పారు.'

జ్యోతి ముఖం ఎర్రగా అయింది.

'చాలించండి మీ స్తోత్రాలు! మీరే చెప్పారుగా మీకు చొరవ తక్కువని! అందుకని, మా నాన్నగారి ప్రాణస్నేహితుడి కుమారరత్నం కదా అని నేనే చొరవ తీసుకున్నాను'

జ్యోతి అంటుండగానే, యింతలో రాజారావు గారు రానేవచ్చారు.

'అబ్బబ్బ! ఏం వాన! వెధవ వాన! న్యూసెన్స్!' అంటూ తిడుతూ లోపలికి వచ్చారు. రవి లేచి నమస్కరించాడు.

'ఏమోయ్! ఎంతసేపయింది వచ్చి? కూర్చో కూర్చో! ఏమిటీ అవతారం?' అన్నారు.

'వానకి తడిసిపోయారు డాడీ!' అంది జ్యోతి.

'అహా! జలుబు చేసి, జ్వరం రాకుండా, జాగ్రత్త పడ్డాడన్న మాట!' అంటూ ఆయన కూర్చున్నారు.

'ఊ! ఏమిటోయ్ విశేషాలు? ఎంతవరకూ వచ్చింది నీ ఫాక్టరీ?' అని అడిగారు.

'అంతా పూర్తి అయిందండీ! వచ్చే గురువారం తిథి, నక్షత్రం చాలా బాగుందని చెప్పారు! ఆ రోజునే ఫాక్టరీ ఓపెనింగ్ పెట్టుకున్నాం! ఈ ప్రయత్నానికి మీరే నాంది పలికారు! మీ సహాయం లేకపోతే యిది నాకు సాధ్యం అయేది కాదు. మీరే వచ్చి ఓపెన్ చెయ్యాలి!'

'అవునోయ్! యిదే మాట మీ నాన్న కూడా వుత్తరం వ్రాసాడు. ఈ రోజే వచ్చింది.' అంటూ జేబులో నుంచి వుత్తరం తీసి కూతురుకి యిచ్చారు.

'ఇవీ — యిలాటి వేవీ నాకు అలవాటు లేవే మరి!' అన్నారు.

'అబ్బ! అలవాటు చేసుకో డాడీ! మీ స్నేహితుడు అంత యిదిగా వుత్తరం వ్రాస్తే!' అంది జ్యోతి.

'సరే! అలాగేలేవయ్యా!' ఆయన వెంటనే అంగీకరించారు.

## 21

'రవీ ఫ్రూట్ కానింగ్ ఇండస్ట్రీ' అన్న బోర్డు దూరానికే కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది! కొత్తగా కట్టిన, ఆ ఫాక్టరీ ఆవరణ అంతా, రంగురంగు కాగితాలతో, తోరణాలు వేళ్లాడుతున్నాయి.

గేటుకి ఎర్రటి గుడ్డమీద, తెల్లటి అక్షరాలతో సుస్వాగతం అని వుంది!

ఫాక్టరీ ఆవరణ అంతా, అప్పటికే వచ్చివున్న ఆహూతులతో, కిటకిటలాడుతోంది! రవి— వేణు హడావుడిగా అటూ యిటూ తిరుగుతున్నారు. ఫాక్టరీకి మేనేజరుగా నియమించబడిన చిదంబరం, పెత్తనం అంతా తనదే నన్నట్టు గడబిడ చేస్తున్నాడు.

ఇంతలో ఫాక్టరీ గేటు ముందు, రాజారావుగారి కారు వచ్చి ఆగింది! అందులోనుంచి ఆయన, జ్యోతి దిగారు. వాళ్లని చూడగానే, పురుషోత్తం గారు, రవి గబగబా ఎదురు వెళ్లారు! చిదంబరం మాత్రం ఆయన్ని చూడగానే, ముఖం చిట్లించి, పని వున్నట్టు, మెల్లిగా ఓ పక్కకి జారుకున్నాడు.

పురుషోత్తంగారు, రాజారావుని చూడగానే, 'ఏరా! ఎంత గొప్ప ఆఫీసరు వయితే మాత్రం! మరీ యింత లేటా?' అంటూ దబాయించారు.

'నీకు తెలియదులే వూరుకోరా! ఛీఫ్ గెస్ట్ ఎప్పుడూ అట్లాగే లేట్‌గా రావాలి! అందరూ ఎదురుచూస్తూ వుండాలి.' అంటూ ఎదురు దబాయించారాయన.

'రండి' ఆహ్వానించాడు రవి.

రాజారావుగారు రిబ్బన్ కత్తిరించారు! పురుషోత్తంగారు కొబ్బరికాయలు కొట్టి దేవుడికి హారతి యిచ్చారు! ఆయన వెంటనే పక్కకు తిరిగి రాజారావుని గాఢంగా కౌగలించుకున్నారు.

'రాజా! నువ్వు మళ్లీ హఠాత్తుగా కనిపించటం, మా రవికి యింత సాయం చేయటం, చాలా సంతోషంగా వుందిరా నాకు!' అన్నారు.

'చాలా అంటే ఎంతరా?'

'అంటేనా? యింత!' రాజారావు తలని పట్టుకుని, తన తలకి ఢీకొడుతూ అన్నారాయన.

అందరూ ఫక్కున నవ్వారు.



'రండి! టీ తీసుకుందురుగాని!' అన్నాడు రవి.

'యిప్పుడీ ఆర్భాటం అంతా ఎందుకోయ్!' అన్నారు రాజారావు.

'రిబ్బన్ కత్తిరించినందుకు నీకు లంచం నాన్నా!' అంది జ్యోతి.

'ఏమిటీ! నాకు లంచమా? ఏం రవీ? నిజమేనా?'

'లంచం యివ్వటం, పుచ్చుకోవటం, రెండూ నాకు అలవాటు లేవండీ?' అన్నాడు రవి.

అందరూ టీ తీసుకుంటుండగా, రవి, వేణు, వర్కర్స్‌కి స్వీట్స్ పంచిపెట్టసాగారు.

'మొత్తానికి ఆ పల్లెటూరు వదిలివచ్చావు! ఒక నెల రోజులపాటు యిక్కడ వుండి వెళ్లు.' అన్నారు రాజారావు.

'లేదురా! నల్లావు యీనటానికి సిద్ధంగా వుంది! రామ నవమి వుత్సవాలు దగ్గరకి వచ్చాయి! ప్రతి ఏడూ, నేను దగ్గరుండి శ్రద్ధగా జరిపించటం అలవాటు! యిప్పుడు కూడా నేను రాలేనురా అంటే రవి బలవంతంగా తీసుకువచ్చాడు! రేపు వుదయమే వెళ్లిపోతున్నాను.' అన్నా రాయన.

'ఆ నల్లావుని తోలుకువచ్చి, ఆ రాములవారిని జేబులో పెట్టుకుని రాకపోయావ్రా?' అంటూ ఛలోక్తి విసిరారు రాజారావు.

వాళ్లిద్దరి మాటలూ విని నవ్వుకున్న జ్యోతి, కాఫీ త్రాగటం పూర్తికాగానే, లేచి, రవీ వాళ్లు తిరుగుతున్న చోటుకి వచ్చింది. గబగబా, వూపిరాడనట్టుగా, అటూ యిటూ తిరుగుతున్న రవిని చూస్తూ, 'కష్టమంతా మరీ మీరే పడకండి! కాస్త నన్ను కూడా పంచుకోనివ్వండి!' అంది.



''బంగారు కలలు''లో వహీదా, సత్యనారాయణ

'యిప్పటికే మిమ్మల్ని చాలా శ్రమ పెట్టాను! యింకా కష్ట పెడితే ఋణపడిపోతానేమోనని నా భయం!' రవి నవ్వాడు.

'ఎట్లా ఎందుకు అనుకోవాలి? క్రిందటి జన్మలో మీరే మాకు బాగా సాయంచేసి వుండ వచ్చుగా! మేమే మీ ఋణం తీర్చుకుంటున్నా మేమో!'

'అయితే క్రిందటి జన్మలో కూడా మనం పరిచయస్థులమే నంటారు?'

'ఆహా! ఆ క్రిందటి జన్మలోకూడా నని నా విశ్వాసం!' అంటూ జ్యోతి అతని చేతిలో స్వీటు పళ్లెం అందుకుని వెళ్లిపోయింది.

చాలా సేపయిం తర్వాత —

వచ్చిన వాళ్లంతా వెళ్లిపోయారు! కుర్చీలు, బల్లలు సర్దేస్తున్నారు. పురుషోత్తంగారు, రాజారావుగారు, బాతాఖానీలో పడ్డారు. వేణు—చిదంబరం కూడా అక్కడే వున్నారు.

రవి లోపల ఏవో సర్దుతున్నాడు. జ్యోతి స్వీట్స్ పళ్లెంలో నుంచి ఒక స్వీట్ పట్టుకుని, అతని దగ్గరగా వెళ్లింది. ఆ చుట్టుపక్కల ఎవరూ లేరని తెలుసుకుని. చెయి వెనక్కు పెట్టుకుని, 'ఏవండి! ఒక్కసారి నోరు తెరవండీ!' అంటూ తొందర చేసింది.

'ఎందుకు?'

'అబ్బ! తెరవమంటుంటే?'

రవి నోరు తెరిచాడు.

జ్యోతి చప్పున స్వీట్ అతని నోటిలో కుక్కింది.

'విష్‌యూ బెస్ట్ ఆఫ్ లక్!' అంది.

రవి తిని 'థ్యాంక్‌యూ!' అనేసి వెళ్లబోయాడు.

జ్యోతి ముఖంలోకి ఆశాభంగం వెల్లువలా వచ్చింది. వెనకనుంచి, 'ఇదుగో! ఏవండీ!' అంటూ పిలిచింది.

రవి వెనక్కు తిరిగాడు.

'ఏమిటీ?'

'మీరు ఎంత హృదయంలేని వారండీ! నేను మీకు స్వీట్ తినిపించానుకదా! మీరు కనీసం నేను తిన్నానో లేదో అనయినా కనుక్కున్నారా? మా నాన్న, మీ నాన్నగారిని బడుద్ధాయి అంటారుగాని, మీరు బడుద్ధాయిన్నర!'

'ఓ! అయామ్ సారీ!' రవి చప్పున ప్లేట్‌లో నుంచి స్వీట్ తీసి అందించాడు.

జ్యోతి ముఖం సీరియస్‌గా పెట్టింది. 'నాకేం వద్దులెండ! అడిగి విందు చేయించుకునే అలవాటు నాకేం లేదు.' అంటూ బుంగమూతి పెట్టింది.

'సారీ అన్నానుగా!' అతను బ్రతిమలాడుతున్నట్టు చూసాడు.

'ఒ. కె. అంటున్నానుగా!' అతన్ని అనుకరిస్తూ అంది.

రవి ఒక అడుగువేసి దగ్గరగా వచ్చాడు.

'మీరు స్వీట్ తింటారా? లేదా?'

'తినను!'

'తినరూ?'

'ఊహు!'

రవి ఒకసారి చుట్టూ చూసి, చటుక్కున జ్యోతిని, పరదాచాటుకి చెయిపట్టి లాగి, బలవంతంగా నోట్లో కుక్కాడు!

## 22

సిటీలోకెల్లా ప్రసిద్ధి చెందిన కాన్వెంట్ స్కూలు అది!

ఆ రోజున స్కూలు వార్షికోత్సవం జరుగుతోంది.

ఆహ్వానితులైన పిల్లలతో, వారి తలితండ్రులతో, హాలంతా కిటకిట లాడుతోంది!

ఆనాటి కార్యక్రమానికి మేయరుగారు అధ్యక్షత వహించారు. హెడ్మిస్ట్రెస్ స్కూలు నివేదిక చదివి వినిపిస్తూ, వుపన్యాసం ముగించేముందు, చివరన, యీ స్కూలుకి ధారాళంగా, పెద్ద మొత్తంగా, విరాళం యిచ్చిన ప్రసిద్ధ నర్తకి మిస్. రోజీని వేనోళ్ల కొనియాడింది.

ఆహ్వానితుల్లో, మొదటి వరసలో, ముఖ్య అతిధిగా కూర్చునివుంది రోజీ! ఆ స్కూలుకి ఎక్స్ స్టూడెంట్ అయిన జ్యోతి — ప్రతి సంవత్సరం ఎన్ని పనులున్నాసరే మానుకుని, వార్షికోత్సవానికి హాజరు అవటం అలవాటు! ఈసారికూడా, నలుగు రైదుగురు స్నేహితులతో బిలబిల లాడుతూ వచ్చింది. ఆ కూర్చునే వరసలో, రోజీ పక్కకు వచ్చింది.

రోజీ విరాళం యిచ్చిందని ప్రకటించగానే, జ్యోతి, స్నేహితులు బిగ్గరగా కరతాళ ధ్వనులు చేయటం ప్రారంభించారు! మిగతా అందరూ కూడా అనుసరించారు.

జ్యోతి తన పక్కనే వున్న రోజీతో, 'వెరీ జెనరస్ ఆఫ్ యూ మేడమ్!' అంటూ ప్రశంసించింది.

స్కూలు నివేదక చదవటం పూర్తి అవగానే, బహుమతి ప్రదానం ప్రారంభమైంది!

ఆటలపోటీల్లో గెలుపొందిన చిన్న పిల్లల్లో, మాటిమాటికీ బేబీ ఉమ పేరు ఎక్కువగా వినిపించింది! స్టేజీమీదకి ఎక్కువసార్లు ఆ పిల్ల పరుగెత్తుకు రావటం చూసి, మేయరుగారు, ఉమ బుగ్గ గిల్లుతూ, 'ప్రైజులన్నీ నువ్వే కొట్టేసినట్టున్నావే!' అన్నారు.

తడవతడవకీ, బహుమతి గ్రహీతగా, బేబీ ఉమ అని హెడ్మిస్ట్రెస్ పేరు ప్రకటిస్తుంటే, ఉమ పరుగెత్తుకువచ్చి, తన చిన్నారి చేతులతో, బహుమతులు అందుకుంటుంటే, అందరూ అభినందిస్తున్నట్టుగా చప్పట్లు మోగిస్తుంటే, రోజీ కళ్లారా చూసుకుంటున్నట్టు కూర్చుంది! ఆనందంతో, గర్వంతో ఆమె ముఖం దీప్తివంతమైంది! మునుపెన్నడూ ఎరగని చిత్రమైన శాంతితో ఆమె మనసు తేలికగా అయింది!

కూర్చున్నవారిలో, వెనక కుర్చీల్లోంచి, తన పక్కన కూర్చున్న జ్యోతి, స్నేహితులు, ఉమని చూసి, 'ఈ పిల్లెవరో చాలా రేచులా వుందే!' అని ప్రశంసించటం వినగానే చెవులు పులకించినట్టు అయినాయి రోజీకి!

పిల్లల నృత్య నాటిక ప్రారంభమైంది!

ఉమ సిండరెల్లాగా వేసింది! అందరు పిల్లలూ ఎంతో బాగా చేసారు!

ప్రోగ్రామ్ అవగానే ఉమ, 'ఆంటీ!' అంటూ రోజీ దగ్గరకు పరుగెత్తుకు వచ్చింది. 'చూడు ఆంటీ! నాకెన్ని వచ్చాయో!' అంటూ చేతుల నిండావున్న బహుమతులన్నీ సంబరంగాచూపించింది!

రోజీ ఉమని చప్పున దగ్గరకు లాక్కుని హృదయానికి హత్తుకుంది. వెర్రి ఆనందంతో వుక్కిరిబిక్కిరి అవుతున్నట్టుగా, ఉమ నుదురు మీద గట్టిగా ముద్దు పెట్టుకొంది!

'ఎవరండీ ఈ అమ్మాయి?' పక్కనే కూర్చునివున్న జ్యోతి కుతూహలంగా అడిగింది.

'మా బంధువుల అమ్మాయి.' అంది రోజీ.

'తెలివితేటలేకాదు! చిదిపి దీపం పెట్టేటంత అందంకూడా వుంది! పెద్దయితే మీలాగే మంచి డాన్సర్‌ని చేయండి!' అంది.

ఈ మాట వినగానే, రెప్పపాటుగా రోజీ ముఖంలో, అవ్యక్తమైన బాధ మెరమెరలాడింది.

'ఆంటీ డాడీ రాలేదేం?' ఉమ మారాం చేస్తూ అడిగింది.

'పనుందిటమ్మా! నిన్ను చూడటానికి వూరి నుంచి రేపు వస్తానన్నారు.' అంటూ రోజీ నచ్చ చెప్పింది.

'అదేం! తల్లీ—తండ్రీ ఈ వూళ్లో ఉండరా!' అని అడిగింది జ్యోతి.

రోజీ వుండరన్నట్టు తల తిప్పింది.

ఇంతలో హెడ్మిస్ట్రెస్ అక్కడకు రావటంతో, రోజీ ఉమని ఎత్తుకుని ఆవిడవైపు వెళ్లింది. జ్యోతి, ఫ్రెండ్స్ వెళ్లిపోయారు.

రోజీ వెళ్లటానికి కారు దగ్గిరకి వచ్చింది. హెడ్మిస్ట్రెస్ స్వయంగా కారు వరకూ వచ్చి సాగనంపుతూ, డొనేషన్ యిచ్చినందుకు మరోసారి కృతజ్ఞతలు చెప్పింది.

కారు కదిలింది.

స్కూలు గేటు బైట, సరిగ్గా గేటుముందు, దారి కడ్డంగా రోడ్డుమీద, వీధినపోయే ఆటో రిక్షా ఒకటి చెడిపోయి ఆగివుంది. డ్రైవర్ దాన్ని బాగుచేయటానికి తంటాలుపడుతున్నాడు!

అందులో కూర్చున్న పాసెంజరు విసుగ్గా, 'యింకెంత సేపటికి యిది బాగుపడేది?' అంటూ అందులో నుంచి దిగాడు. దాని పక్కగా నిలబడి, సిగరెట్‌దమ్ము లాగుతూ, స్కూలు ఆవరణలో నుంచి రంగు రంగుల బట్టలతో, వస్తున్న రకరకాల స్త్రీలని వినోదంగా చూస్తున్నాడు! వున్నట్టుండి అతని కళ్లు పత్తికాయల్లా అయినాయి!

స్కూలు హెడ్మిస్ట్రెస్ వచ్చి, స్వయంగా సాగనంపగా, కారులో కూర్చుని శలవు తీసుకుంటున్న రోజీని చూసేసరికి, అతనికి భూమి, ఆకాశం గిర్రున తిరిగినట్టయింది!

అతను నోరు తెరిచి చూస్తుండగానే, రోజీ ఎక్కిన కారు కదిలింది! దారికి అడ్డంగా వున్న ఆటోరిక్షాని చూసి, డ్రైవర్ హారను బొంయ్ బొంయ్ మనిపించాడు! ఆటోరిక్షా అతను లాభం లేదని, అది యిప్పుడే కదలదని సూచిస్తూ చెయి వూపాడు! కారు, రోడ్డు దిగువనుంచి మళ్లి, అక్కడున్న వాననీళ్లు చింది శేషగిరి బట్టలమీద మరకలుగా కొట్టి, విలాసంగా వెళ్లిపోయింది!

''సార్ ! మిమ్మల్ని అయ్యగారు పిలుస్తున్నా రండి !'' ప్యూన్ పిలుపుకు ఫైల్ కట్టేసి లేచాడు రాజేశ్వరరావు.

''ఇదిగో రావుడూ !'' అన్నాడు ప్యూనువంక చూస్తూ రాజేశ్వరరావు.

''ఏమిటి బాబూ ?''

''అయ్యగారెలా వున్నా (రా ?'' అన్నాడు ముందుకు నడుస్తూ.

''బాగానే వున్నారండి.'' అన్నాడు రావుడు వెనకే నడుస్తూ.

''అదికాదు రావుడూ ... అయ్యగారి వాలకం ఎలా వుంది ?''

''నిచ్చేపంగా వుందండి.''

''ఊఁ ... నన్ను పిల్చుకురమ్మని నీతో చెప్పాడు కదూ !''

''అందుకె గదండి నే వచ్చా !''

''ఎలా చెప్పాడ్రా ?''

అర్థంగానట్టు ఓసారి చూసి, ''తెలుగులోనే చెప్పాడండి.'' అన్నాడు ఎంతో తెలివిగా.

''ప్చ్...అదికాదు రావుడూ ! నే నడిగే దేమిటంటే ... అయ్యగారు, శాంతంగా వున్నారా ? లేక అగ్గిరావుడిలా పేలిపోతున్నారా ?' మెల్లిగా అడిగాడు రాజేశ్వరరావు.

''అయ్యగారు అగ్గిరావుడైతే కావచ్చుగానీండి, చాలా గట్టివారండి...''

''అదేమిట్రా'' అన్నట్టుగా చూసాడు రాజేశ్వరరావు. అతనికి రావుడి మాటలకు అర్థం తెలిలేదు. పాపం !

''పేలపుగింజయితె సునాయాసంగా పేలిపోతుందండి. మరి అయ్యగారేమొ...'' అంటూ అయ్యగారి రూము రావడంతో ఆగిపోయాడు రావుడు. లిక్కులిక్కుమంటున్న గుండెను అదిమిపెట్టుకుంటున్నట్టుగా ఎడమ చేతిని గుండెలమీద పెట్టుకొని, క్షణం ఆగి, చటుక్కున లోపలికి వెళ్ళాడు రాజేశ్వరరావు. పులి బోనులోకి మేకపిల్లను బలవంతంగా తోసేసినట్టుగా.

''నమస్కారం సార్ ! ...'' మేక భయంగా అంది.

''ఊఁ ...'' గాండ్రించింది పులి.

''ఫలానా లెటర్ డిస్పాయిచ్ అయిందా ?'' తల ఎత్తకుండానే, ఎదురుగా టేబుల్ మీదున్న కాగితాల వంక చూస్తూ అడిగింది పులి.

''ఓహో... ఫలానా లెటర్ నిన్ననే పంపించేసా రండి.''

# పి.ఏ.

కాని ... ఏం లాభం. బయటికి కనిపించని ఆ కన్నీరు ఆఫీసరును కదిలించలేదు.

''లంచ్ టైమ్‌కల్లా వర్క్ అంతా పూర్తి కావాలి.'' అది వార్నింగో, లేక పెద్దపులి గాండ్రింపో అర్థంకాక, తలాడిస్తూ ''(బతుకుజీవుడా'' అంటూ, బయటికొచ్చి గాలి పీల్చుకొని అంతలోనే ఆశ్చర్యపోయాడు.

''అరె...నాకు అన్నీ కనపడుతున్నాయ్ ! విన పడుతున్నాయ్ ! నేను నడవగలుగుతున్నాను. గాలి పీల్చగలుగుతున్నాను. అన్నిటికంటె ముఖ్యంగా ఆలోచించగలుగుతున్నాను.'' అనుకున్నాడు.

''నీకో పి. ఏ. కావాలిటోయ్ ! అన్నీ గుర్తు చేయడానికి ?'' అన్న ఆఫీసరు మాట గుర్తుకొచ్చింది రాజేశ్వ(రావుకు. ''ప్చ్ ... అంత అదృష్టమా !'' అని అనుకుంటూ సీట్లోకి వెళ్ళాడు.

లంచ్ టైముకల్లా ఉత్తరాలు రాసి తీసికెళ్ళాడు. చదివి సంతృప్తిగా తలూపి, ''మిస్టర్ ఈ వర్క్ ముందు చేస్తే ఎంతో బావుండేది ! నీ వెనక ఓ మనిషి వుండి గుర్తుచేయాలంటే ఎంత కష్టం'' అన్నాడు.

రాజేశ్వ(రావు బయటి కొచ్చేసాడు.

*     *     *

''ఫర్వాలేదు. టోన్ బావుంది'' అనుకుంటూ, సీటు చూపించి, ఆవిడ కూర్చున్నాక పరీక్షగా చూసాడు.

నైలెక్స్ చీరలో, రెండు జడలతో అందంగానే వుంది. కాని...వచ్చిన చిక్కల్లా ... వచ్చి కూర్చొని ఐదు నిమిషాలు కాలేదు మాటి మాటికి కర్చీఫ్‌తో మొహం తుడ్చేసుకుంటోంది (సుతారంగానె సుమా)

మీ పేరు...


రామసీతాలక్ష్మి.

''భగవాన్'' అని అనుకుంటూ, ''హనుమంతుడి పేరు చేర్చలేదేం తల్లీ'' అని అడగాలని అడగలేక, ''చాలా పెద్ద పేరు'' అన్నాడు నవ్వుతూ.

''అవునండి ! మా తాతగారి పేరు రామానుజం. మా నాయనమ్మ పేరు సీతామహాలక్ష్మి. మా అమ్మమ్మగారి పేరు లక్ష్మీకాంతమ్మ. మా అమ్మ వాళ్ళ నాన్నగారి పేరు సీతారామయ్య. ఆ నలుగురి పేర్లు కలిపి పెట్టారండి'' అందా అమ్మాయి ఓ (పక్క సిగ్గుపడిపోతూనే మరో(పక్క నవ్వుతూ.

నవ్వుకూడా బాగానే వుంది కాని... పేరు... ప్చ్...బావులేదు. తుంచి పిలిచినా పాత పేరులా వుంటుంది. అని అనుకుంటూ బెల్ నొక్కాడు రాజేష్.

ఈ సారి వచ్చిన అమ్మాయిని చూస్తూనే



తనో ఆఫీసరైతే... తనకో పి. ఏ. అవసరం వుండేది. అవసర ...ంటి పి. ఏ. నె వుండేది ...

ఎన్నాళ్ళుగానో కలలు కంటూ, అందమైన పి. ఏ. కోసం ఎదురు చూసాడు. కాని... తన కి నచ్చిన... తా నూహించిన పి. ఏ. దొరికేలా లేదు.

నిరాశగా నిట్టూర్చిన రాజేష్ ... నీరసం వచ్చేసి, కుర్చీ వెనక్కి ... కళ్ళు మూసుకున్నాడు. కళ్ళముందు ఏదో ...లాంటి ... పోయింది.

సార్ ! ఎవరో పిలిచారు.

అబ్బా ! ఎంత బాగా ...దా పిలుపు. ...కి పాటుగా చూసాడు. ఎదురుగా ఓ అమ్మాయి. మామూలు సాదా చేనేత చీర... భుజాల నిండుగా కప్పుకొని వుంది. అచ్చంగా బాపు బొమ్మలా సన్నగా పొడుగ్గా అందంగా వున్న ఆ అమ్మాయి, అంత కంటె అందమైన రెండు పెద్ద కళ్ళు... చామన చాయలోనైనా ఎంతో నిండుగా కన్పించింది.

మీరు... నువ్వు... అంటున్న రాజేష్ మాటలకు ఎంతో అందంగా నవ్వింది ఆ అమ్మాయి.

అబ్బా ! ఎంత బాగా నవ్వింది. మెల్లగా విచ్చుకున్న పెదవులు వంపు తిరగడంలో ఓ అందం... రెండు పెదవుల మధ్య అందంగా మెరుస్తున్న పలువరస ... ఒహ్ ... ఈమె ఈమె తనకు పి. ఏ. అయితె ఎంత బావుండూ ?

''ఎందుకో పిలిచారట !''

''నేను ... నిన్ను ... అబ్బే... లేదే... కాని... నువ్వు...''

''నేను ... మీ పి. ఏ. నండి. శారదను.'' అంటూ ఫక్కున నవ్వింది.

''ఒహ్ ... శారద ... అబ్బా ఎంతో అందమైన పేరు. బావుంది. చాలా బావుంది. నువ్వు నాకు నచ్చావ్ ! నిజంగా ... ఐ లవ్...యూ...మా ఆవిడ పేరు శారదె ... కాని ... ఆ పేరు నీకె అందంగా ... కాదు ఆ పేరుకె నువ్వు అందంగా వున్నావ్ !''

''నాన్నా !'' రాజేశ్వ(రావు చెవి దగ్గర నోరు పెట్టి గట్టిగా అరిచాడు బాబ్జి.

ఉలిక్కిపడి కళ్ళు తెరిచాడు రాజేశ్వ(రావు.

"అదికాదు... సూర్యనారాయణ విషయం." ఆ లెటర్...

"సూర్యనారాయణ— ఓహో... వీర వేంకట సత్య సూర్యనారాయణ విషయమేనా పంపించేసా నండి.'' జ్ఞాపకం చేసుకుంటూ, చెప్పింది మేక.

"రఘునందనరావుది..."

"అది యివాళ పంపించేస్తానండి.'' చటుక్కున ఒప్పుకునే ధోరణిలో జవాబు.

"రిప్లయ్ వెంటనే యివ్వమని రాయండి... లేకుంటే..."

"అలాగే సార్..."

"అన్నట్టు మిస్టర్ రాజేశ్వరరావ్! కోతి బ్రాండ్ వాళ్ళకు అర్జంటుగా ఓ లెటర్ రాయమని మొన్ననగా చెప్పాను. పంపించారా?'' ఈసారి పులి తలెత్తి మేకవంక సూటిగా చూస్తూ అడగడంతో, మేక వణికిపోతూ, తడబాటుగా... 'కోతి బ్రాండ్ వాళ్ళకా... యింకా రాయలేనట్టు అన్పిస్తోంది...' అని మనసులో అనుకుంటూ, "యిప్పుడు రాస్తా నండి'' అన్నాడు.

"అంటే యింకా పంపించలేదూ?"

"అబ్బే... ఓసారి ఫైల్ వెరిఫై చేసి..."

"మొన్నే నేను చేసి ఏం రాయాలో కూడా చెప్పాను కదూ!"

"చెప్పారు!... అవును. చెప్పినట్టే వుంది. కాని... నేను మరిచిపోయాను.'' అయినా ఈ "కోతి బ్రాండ్'' ఎవడికి గుర్తుంటుంది?'' అని అనుకుంటూ, జవాబుచెప్పకుండా నిలబడ్డ అతణ్ణిచూసి,

"మర్చిపోయారా?'' అంది పులి గట్టిగా.

"అవును'' న్నట్టుగా తలూపేసింది మేక.

"మీ కసలు అడిగేవరకు ఏది జ్ఞాపకం వుండదు?"

"నిజమే... ఈ మాట మా ఆవిడ కూడా అంటూ, అదో డిస్ క్వాలిఫికేషన్‌గా ఎత్తిపొడుస్తూ వుంటుంది. కాని... ఏం చేయను. ఈ వెధవ బుర్రకు... బుర్ర లేదు... ఎన్నిసార్లు చెప్పినా అర్థం కాదు'' అనుకుంటూ నిలబడిపోయాడు రాజేశ్వరరావు.

"చాలాసార్లు, అర్జంటు లెటర్స్ యిలాగే మీరు డిలే చేయడం నాకు గుర్తుంది. మీ రసలు ఆఫీసుకు రావడం..."

"మీచేత అక్షింతలు వేయించుకోవడానికి సార్!'' రాజేశ్వరరావు మనసు లోలోపలే గట్టిగా అరుస్తూ బోరున కన్నీటి వర్షం కురిపించింది.

వేసుకునేవాడు. ఆ ' తాను యింతగా అరుస్తున్నట్టుగా మాట్లాడేవాడు కాదు. ఎంతో మెత్తగా నవ్వుతూ మృదువుగా మాట్లాడేవాడు. ఆవిడ అందంగా నవ్వేలా (తన మాటలకు) అవును. ఇంటర్వ్యూలో సెలెక్ట్ చేసుకునేప్పుడే ఎంతో జాగ్రత్తగా పరీక్షించి, అందమైన అమ్మాయిని, మరీ అందంగా నవ్వే అమ్మాయిని తనకు పి. ఏ. గా వేసుకునేవాడు. తన ఆఫీసరులా, కటువుగా, స్ట్రిక్ట్‌గా ప్రవర్తించేవాడు కాదు.

నిజానికి ఆఫీసరుకంటె ... ఆఫీసులో చాలా మంది కంటే తను ఓ పిసరు అందంగా వుంటాడు. ఆఫీసరైపోతే...ఓహ్...సూటులో ఎంతో అందంగా, హుందాగా ... వుండేవాడు. ఇంటర్వ్యూలో తను ఆఫీసర్‌నని తెలిసి, తనకు పి. ఏ. కావడానికి ఇంటర్వ్యూకొచ్చిన ప్రతి అమ్మాయి ... కలలు కనేది ... యస్ ... కలలు ... కలలు ... కలలు కనేది.

"గుడ్‌మార్నింగ్ సార్!'' వీణ మీటినట్టుగా విన్పించడంతో ఉలిక్కిపడిపోతూ తలెత్తాడు రాజేష్.

"వెరీ గుడ్‌మార్నింగ్. టేక్ యువర్ సీట్'' అంటూ ఎదురుగా వున్న కుర్చీ చూపించి, ఆమె వంక పరీక్షగా చూసాడు.

బాబ్డ్ హెయిర్ ... తలంటి పోసుకున్నా, మొహం మీదె వచ్చిపడుతున్న జుట్టు, కళ్ళ కనురెప్పలపైన సన్నటి కాటుక గీత. పెదవులు, బుగ్గలు గులాబీ రంగులో, చెమటకు కాబోలు మెరుస్తున్నాయ్. స్లీవ్‌లెస్ బ్లౌజు ... సన్నటి నైలాన్ చీర.

"మే ఐ నో యువర్ నేమ్ ప్లీజ్!'' అన్నాడు రాజేష్.

"నీలా... సునీలా!'' అందామె.

"అబ్బా... ఎంత అందమైన పేరు...'' అని అనుకుంటూ, తనకు పెర్సనల్ సెక్రటరీగా వచ్చే అమ్మాయికి అందమైన పేరుండడం చాలా ముఖ్యం. అని ఆ విషయం ఆవిడతో అన్నాడు. ఆమె నవ్వింది.

చచ్చాం! అనుకుంటూ భయపడిపోయాడు రాజేష్! ఆఫీసరు కాకముందు తను ఆఫీసరు అయ్యాకా తన పి. ఏ. అందంగా నవ్వాలని, అలాంటి పి. ఏ. నే సెలక్ట్ చేసుకోవాలని అనుకున్నాడు. కాని ... ఈవిడ ... నో ... నవ్వితే అందంగా లేక పోయినా భయమేస్తోంది. ఈవిడ ... వద్దు అనుకుంటూ బెల్ నొక్కాడు.

"నమస్కారమండి!"

బెదిరిపోయాడు రాజేష్. ఎంతో నాగరీకంగా, వున్నా, బెల్‌బాటమ్స్ వేసుకొని, నల్ల కళ్ళజోడు తలమీద పెట్టుకొని, అచ్చంగా జీనత్ అమన్‌లా మెడలో పూసల దండలతో వచ్చిన ఆ అమ్మాయి అందంగా లేదు. పైగా ఉత్తరం రాయమ్మా అంటే "హరే రామా! హరే కృష్ణా'' అంటూనో, "దమ్మారో దమ్'' అంటుందనో భయమేసి, పేరడిగి పంపించేసాడు. ముస్లిం పేరు — పలకడం రాలేదు పాపం రాజేష్‌కు.

మూడోసారి బెల్ పీక నొక్కాడు. నాలుగో సారి... యిలా మరో రెండు మూడు సార్లు. యిహ

## కుమారి ఆలేటి నాగమణి

నొక్కలేక ఊరుకున్నాడు. కుర్చీ వెనక్కి వాలి కూర్చున్నాడు రాజేష్

ఏం మనుషులో... ఏం దేవుడో... భగవాన్! మనిషి అందంగా వుంటే తల్లి తండ్రులు ఏ సుబ్బలక్ష్మో, సుబ్బమ్మో, చుప్పనాతో అని పేరు పెడతారు. కాదంటే పురాణాల్లోని దేవత అందరి పేరు కలిపి, రేషన్ షాపు దగ్గరో, కిరసనాయిల్ కోసమో, కాదంటే బస్ స్టాపులోనో వుండే క్యూలంత పెద్దగా పేరు పెట్టేస్తారు. పేరు అందంగా వుంటే మనిషి అందంగా వుండదు. పేరు, మనిషి అందంగా వుంటే నవ్వు భయంగా వుంటుంది. టూత్‌పేస్ట్ అడ్వర్టయిజ్‌మెంటులా అన్పిస్తుంది కొందరి నవ్వు. ఎలా భరించడం? ఎలా తనకి పి. ఏ. దొరకడం? ఎలా?

"నాన్నా! అమ్మ భోజనానికి రమ్మంటోంది.'' బాబ్జీ మరోసారి గట్టిగా చెప్పడంతో "ఆఁ..." అంటూ, ఆలోచనలో పడిపోయాడు.

"శారద ... శారద ఏది ... ఓయ్ శారదా?" రాజేశ్వర్రావు గావుకేకకు వంటింట్లో నుండి వచ్చింది శారద.

"భోజనం వడ్డించాను. బాబ్జీ చెప్పలేదూ?" అంటోంది శారద.

రాజేశ్వర్రావు వినడంలేదు. కళ్ళప్పగించి శారద వంకె చూడసాగాడు.

"ఇందాకా తను చూసిన శారదలాగె వుంది. సాదా చేనేత చీర... సన్నగా పొడుగ్గా... బాపు బొమ్మలా..."


"ఏమిటండీ?'' భర్త అలా వెర్రిగా చూడ్డం చూసి భుజాలుపట్టి కుదిపేస్తూ కంగారుగా అడిగింది శారద.

"శారదా ... యిందాకా కల్లో ... నువ్వే ... ఆఁ... నువ్వే..."

"సాయంత్రం ఆఫీసునుండి వచ్చి వాలు కుర్చీలో వాలి మీరు చేస్తున్న పని కలలు కనడం... బావుంది. సరేగాని భోజనానికి రండి. నే వెళ్ళిపోతే మళ్ళీ మరిచిపోయి యిలాగే కుర్చీలో కూర్చుంటారు. పదండి.'' అంది నవ్వుతూ.

"అరె...అచ్చంగా అలాగె నవ్వుతోంది. ఇంతకి తన కల్లో వచ్చిన పి. ఏ. ... శారద ... తన శారదే ... అవునుసుమా? తన కింకో పి. ఏ. ఎందుకు? అన్నిటికి శారద వుండగా?"







## హీరో లేని
## ముగ్గురు అమ్మాయిలు !

నవభారత్ ఆర్ట్ ఫిలింస్ నిర్మించిన "ముగ్గురు అమ్మాయిలు" చిత్రం చూడడం జరిగింది. ఇదొక వినూత్నమైన పంథాలో సాగిన కథ అనిపించింది. ఇందులో హీరో లేడు. ప్రేమ గీతాలు లేవు. క్లబ్బు డ్యాన్సులు లేవు. కత్తి యుద్ధాలు + ముష్టి యుద్ధాలు లేవు. పిస్తోళ్ల ఢా... ఢా... ఢా శబ్దాలు లేవు. అర్థం పర్థం లేని హాస్యం లేదు. కార్ల పరుగులు లేవు. అల్లరి చిల్లరి గంతులు లేవు. మరి వున్న దేమిటని మీరడగొచ్చు.

"అదే కథ. మనందరి కథ. సమాజంలోని ప్రతి ఒక్కరి కథ. కథే జీవితం... జీవితమే కథ అని నిరూపించిన కథ" అన్న భావం నాకు ఏర్పడింది.

సమాజంలో జరుగుతున్న అన్యాయాన్ని, అధర్మాన్ని ఎదిరించిన ముగ్గు రమ్మాయిల జీవిత కథ యిది. పెరుగుతున్న పాపానికి పరిష్కార మార్గం లేదా? జరుగుతున్న అరాచకానికి విమోచనం లేదా? సాగుతున్న దుర్మార్గానికి పరిహారం లేదా? అనేది సమస్యలను యీ ముగ్గు రమ్మాయిలు ఎలా ఎదుర్కొని, విజయం సాధించారో ఈ చిత్రంలో చూపించారు.

### దర్శకుడే హీరో !

"ముగ్గురు అమ్మాయిలు" చిత్రం చూసినంత సేపు నాకు ఒక ప్రత్యగాత్మ మాత్రమే కనిపించారు. ప్రతి ఫ్రేములో ఆయన ప్రత్యేక ప్రతిభ కనిపించింది. ప్రతి పాత్ర కథలో యిమడ్చడానికి ఆయనిచ్చిన ట్రీట్‌మెంట్ అమోఘంగా వుంది. అమ్మాయిల విషయానికి వస్తే చంద్రకళ మిగతా యిద్దరినీ తినేసింది అనే చెప్పాలి. ఆమెలో ఎంత ఈజ్ కనిపించిందో... విజ్ఞానానికి విలువ నిచ్చే అమ్మాయిగా చంద్రకళ, వినోదానికి విలువ నిచ్చే అమ్మాయిగా భారతి, విజ్ఞానానికి విలువ నిచ్చే అమ్మాయిగా ప్రమీల నటించారు. మునిసిపల్ ఛైర్మెన్‌గా నాగభూషణం, కవున్సిలర్‌గా సత్యనారాయణ, అతగాడి తమ్ముడిగా ప్రసాద్ నటించారు. కొత్త నటుడు రంగారావు శత్రును అనుకరించడానికి ప్రయత్నించాడు. సహాయ పాత్రలను చంద్రమోహన్, కృష్ణకుమారి, కాకరాల, చిట్టిబాబు, రమణారెడ్డి, పుష్పకుమారి పోషించారు.

ఈ చిత్రానికి రాజబాబు పెద్ద యస్సెట్ అయ్యాడు. ప్రేమ పూజారిగా నవ్వించి, కాస్సేపు ఏడిపిస్తాడు. చలపతిరావు సమకూర్చిన సంగీతంలో మూడు పాటలు బహుళ ప్రజాదరణ పొందుతాయి.

ఇంతవరకు పుస్తకాల ద్వారా డబ్బు గడించిన నవభారత్ ప్రకాశరావు "ముగ్గురు అమ్మాయిలు" చిత్రం ద్వారా డబ్బుతోబాటు మంచి పేరునుకూడా సంపాదించడం తథ్యం అనిపిస్తుంది. ఈ చిత్రం లక్ష్మీ ఫిలింస్ ద్వారా విడుదల అవుతుంది.

## ఆంధ్ర నుండి కేరళకు...

శ్రీ లక్ష్మి ప్రొడక్షన్స్ ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మిస్తున్న సాంఘిక చిత్రం షూటింగు భీమవరంలో ప్రారంభమైంది. ఆంధ్రాలో ఆరంభమైన షూటింగు రెండవ షెడ్యూలు కేరళ దేశంలో జరుపుకుంది. పోస్టుమ్యాన్ శోభన్, పంతులమ్మ శారద పాల్గొన్న పాటల చిత్రీకరణ ప్రకృతి రామణీయకతతో శోభిల్లే కేరళ దేశంలో జరిగింది.

### గొల్లపూడి కథ

రెండు వుదాత్తమైన పాత్రల చుట్టూ అల్లబడిన యీ బిగువైన కథను గొల్లపూడి వ్రాయ, మాటలను సత్యానంద్ రచించారు. ఈ చిత్రానికి చలపతిరావు సుమధుర సంగీతాన్ని సమకూరుస్తున్నారు. గ్రామీణ జీవితానికి సంబంధించిన సరికొత్తది యిది. దీనిని అపురూపమైన చిత్రంగా తాతినేని రామారావు రూపొందిస్తున్నారు. "రవుడీ రాణి, జగమే మాయ, పాపం పసివాడు" చిత్రాలను అందించిన పూర్ణచంద్రరావు తలపెట్టిన మరొక సంచలన చిత్రం యిది.

### పోటా పోటీ

శోభన్, శారద పోటీపడి నటించడానికి అనువుగా వాళ్ల పాత్రలు సృష్టింపబడినట్లు, కథకుడు గొల్లపూడి వెల్లడి చేశారు. ఇద్దరి పాత్రలలో వైవిధ్యం వున్నదని కూడా ఆయన చెప్పారు. లక్ష్మీ ఫిలింస్ విడుదల.

## ఊర్వశి

"శారద" చిత్ర నిర్మాత పి. రాఘవరావు తలపెట్టిన రెండవ చిత్రం యిది. ఇది రంగులలో నిర్మించబడుతున్నది. ఊర్వశి అంటే గ్లామర్‌తో కూడుకొన్న పాత్ర అన్న అభిప్రాయం అనేకులకు వుంటుంది. కానీ, ఈ ఊర్వశి నల్లరంగు అమ్మాయి. గ్లామరులేని వేషం. తెల్లరంగు అమ్మాయికి, నల్లరంగు అమ్మాయికి జరిగిన భావ సంఘర్షణ సారమే ఈ "ఊర్వశి" కథ అన్నారు కథకుడు క్రాంతికుమార్.

"ఊర్వశి"ని కలర్‌లో తీయవలసిన అవసరం ఏమిటి అని, కథకుడ్ని ప్రశ్నించాము. నలుపు అదే విధంగా కనిపించాలన్నా, తెలుపు అదేరకంగా ఉండాలన్నా రంగుల్లో తీస్తేనే, కరెక్టయిన ఎఫెక్టు వస్తుంది అన్నారాయన.

### శారదకి మలుపు

"ఊర్వశి" చిత్రం శారద నట జీవితంలో కొత్త మలుపు తేవడం తథ్యం. ఇంతవరకు ఆమె ఎన్నో క్లిష్టమైన పాత్రలను పోషించినా, ఇందులోని నల్లమ్మాయి పాత్రలాంటిది చేపట్టలేదు. ముఖ్య పాత్రలను రాజబాబు, సత్యనారాయణ, అల్లు రామలింగయ్య, రావుగోపాలరావు, గిరిబాబు, రమాప్రభ పోషిస్తున్నారు.

"శారద" ద్వారా పలుకుబడిని సంపాదించిన చక్రవర్తి, ఊర్వశి ద్వారా మరింత పాపులర్ గావడానికి కృషి చేస్తున్నారు. ఈ చిత్రానికి 'మేమూ మనుషులమే' భాపయ్య దర్శకుడు.



"కృష్ణవేణి"లో బాలనటులతో వాణిశ్రీ



''గౌరి''లో కృష్ణ, జమున

## నాగభూషణం — కరుణరసం

నవ్వించే నటుడు ఏడిపించగలడా అన్న సందేహం అనేకులకు వుండొచ్చు. నటుడికి నవ్వించడం ఎంత కష్టమో, ఏడిపించడం అంతకు పదింతలు కష్టం అన్న నిజాన్ని ఎవరూ కాదనలేరు. కరుణరసం పోషించడం చాలా కష్టం. అట్టి కరుణరస ప్రధానమైన పాత్రను క్యారెక్టర్ నటుడు నాగభూషణం ఎంత హృద్యమంగా ''ఆడపిల్లల తండ్రి'' చిత్రంలో పోషించాడో, వ్రాయడానికి మాటలు చాలడంలేదు.

### అబ్బాయి మేధస్సు

ప్రముఖ దర్శకుడు ప్రత్యగాత్మ ఎంత ప్రతిభావంతుడో, వారి అబ్బాయి చిరంజీవి వాసు అంత కంటె ఘనుడు అన్న సత్యాన్ని ''ఆడపిల్లల తండ్రి'' చిత్రాన్ని చూచినవారెవరూ కాదనలేరు. పిట్ట కొంచెము - కూత ఘనము అంటారే ఆ నిజం చిత్రం ఆద్యంతం కనిపిస్తుంది.

మనం చూచే సినిమాలలో కనిపించే నాగభూషణం, అల్లురామలింగయ్యల చేత రివర్సు వేషాలు వేయించాడు, వాసు. ఒక ఆడపిల్ల వున్న సామాన్య కుటుంబీకుడు ఎన్ని బాధలు పడుతున్నాడో తెలిసిన మనకు నలుగు రమ్మాయిలను గన్న తండ్రి ఎన్ని బాధలను, తట్టుకోవాలో ఆలోచించండి.

నాగభూషణం కన్న కుమార్తెలుగా భారతి, జయసుధ, పద్మప్రియ, శశికళ నటించారు. భారతికి కృష్ణంరాజు, జయసుధకి రాజబాబు, పద్మప్రియకి చంద్రమోహన్ జంటలయితే, చివరి అమ్మాయి చిన్నదిగాబట్టి జతగాడు లేకపోయాడు. కథను వాసు, ట్రీట్‌మెంటును ప్రత్యగాత్మ, మాటలను భమిడిపాటి, దర్శకత్వాన్ని వాసు, సంగీతాన్ని చలపతిరావు, ఛాయను వి. ఎస్. ఆర్. కృష్ణ చేపట్టారు. శ్రీఫిలింస్ విడుదల.

## నిర్మాత త్రయం తీసుకొన్న నిర్ణయం

''కొత్తవాళ్లు రావాలి; అప్పుడే పరిశ్రమలో మార్పు వస్తుంది'' అన్న స్లోగన్ చాలామంది నోట వినడం నాకు అలవాటైంది. ఇలా అన్నవాళ్లు ఎందరో స్టార్స్ వున్న చిత్రాలను నిర్మించడంకూడా జరుగుతూ వుంది. కానీ, యిటీవల ఒక మంచి నిర్ణయాన్ని ముగ్గురు నిర్మాతలు తీసుకొన్న వార్తను విని ఎంతో సంతోషించాను.

### ఆ ముగ్గురెవరు ?

కొత్త నటీ నటులతో చిత్రాలు నిర్మించడానికి నిర్ణయించిన ఆ ముగ్గురెవరో తెలుసా ? ''ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్ అధినేత కె. రాఘవ; ప్రసాద్ ఇంటర్నేషనల్ నిర్మాత వీరమాచనేని ప్రసాద్; లక్ష్మీ నరసింహ ప్రొడక్షన్స్ మావుళ్లయ్య.'' ఈ మూడింటికీ దాసరి నారాయణరావు దర్శకుడు.

1975 లో విజయవాడ, గుంటూరు, హైదరాబాదు పట్టణాలలో నటీ నటులకు ఇంటర్‌వ్యూ పెట్టదలిచారట. ఎన్నికైన వాళ్లకు శిక్షణ అయ్యేంతవరకు నెల జీతాలు యిస్తారట. ''విద్యావంతులు, నాటకాలలో అనుభవం ఆర్జించిన వాళ్లు, అందమైన రూపు, రేఖలు వున్నవాళ్లు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకుని, సినిమాలలో కొత్త వాళ్లు రాణించగలరు. అన్న నిజాన్ని చాటగలరన్న నమ్మకం నాకు వున్నది. మంచి నిర్ణయాన్ని తీసుకున్న నిర్మాత త్రయాన్ని వారితోబాటు చాలామంది అభినందించగలరని ఆశిస్తున్నాను.

## నవ్వి జంట డ్యూయెట్

''రాధమ్మ పెళ్లి'' చిత్రంలో నవ్వి జంటగా రాజబాబు, రమాప్రభ గమ్మత్తయిన పాత్రలను పోషించారు. ఈ యిద్దరూ ఏవేవో ఊహించుకుంటూ, జీవిత భాగస్వాములయ్యారు. ఇద్దరికీ ఏమోమో చెయ్యాలని, ఏవేవో సాధించాలన్న కోర్కె ఉదయించింది. ఇద్దరూ అలా ... అలా ... అలా పయనించారు. ఎక్కడికో తెలుసా ?

''కాకినాడ రేవుకాడ ఓడెక్కి,

బొంబాయి రేవుకాడ దిగుదామా'' అని రాజబాబు ఆమెను అడిగాడు. ''ఓడొద్దు. రాజమండ్రి స్టేషన్‌లో రైలెక్కి బొంబాయి స్టేషన్‌లో దిగుదామా'' అని రమాప్రభ తన అభీష్టాన్ని తెలియచేసింది.

ఇంతకీ రాజబాబు, రమాప్రభ ఎక్కడికెళ్లారు ? ఏం చేశారు ? అన్న ఉదంతం తెలియాలంటే దాసరి సృష్టించిన ''రాధమ్మ పెళ్లి'' చూడాల్సిందే. ఈ చిత్రానికి మాటలను నారాయణ



జయ భాదురి ''అభిమాన్''



"మా బహన్ ఔర్ బావ్"లో
ప్రేమ్‌నారాయణ్, కబీర్ బేడీ

రాశు వ్రాశారు. దర్శకత్వం కూడా ఆయనే నిర్వ హించారు.

ఆడవాళ్ల కథ

"రాధమ్మ పెళ్లి" చిత్రం స్త్రీలను విశేషంగా ఆకర్షించడానికి కావలసిన అంశాలన్నీ గొనియున్నది. ప్రతి స్త్రీ జీవితంలో రెండు వరాలను తప్పనిసరిగ కోరుకుంటుంది. మంచి మొగుడు, మంచి సంతానం. ఈ విషయంపై అల్లబడిన మూడు మూర్తుల కథయే "రాధమ్మ పెళ్లి." ఈ మూడింటిని శారద పోషించింది. కృష్ణ నాయకత్వంలో సత్యనారాయణ, నిర్మల, రావుగోపాలరావు, పండరీబాయి, రేలంగి, చిట్టిబాబు సహాయ పాత్రలను పోషించారు. ఈ చిత్రాన్ని మావుళ్లయ్య, రామతారకం నిర్మించారు.

## లలితా మూవీస్ !

ఈ సంస్థను గంధమనేని జగదీష్‌చంద్ర ప్రసాద్ స్థాపించారు. ఈయన ఒక ప్రయోజనాత్మక చిత్రాన్ని తలపెట్టడం జరిగింది. దర్శకత్వాన్ని పి. చంద్రశేఖరరెడ్డికి అప్పగించడం అయింది. ఈ చిత్రానికి గొల్లపూడి రచనను, రాజేశ్వరరావు సంగీతాన్ని, సెల్వరాజ్ ఛాయను చేపట్టడం జరిగింది.

లలితా మూవీస్ అనుకొన్న చిత్రం షూటింగు మేలో ఆరంభమవుతుంది. ఇందులో ఎస్వీ రంగారావు, జయంతి, కాంతారావు, సూర్యకాంతం, రాజబాబు, రమాప్రభ, ధూళిపాళ ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు.

# సినిమా

ముగ్గురు కొత్తవాళ్లు

ఈ చిత్రంలో కనిపిస్తారు. సుమిత్ర అనే అమ్మాయి, ఆనంద్ అనే విలన్, మరొక కొత్త అబ్బాయిని పరిచయం చేస్తున్నారు.

చిరంజీవి నవకాంత్ అనే కొత్త గాయకుడి చేత కొన్ని పాటలను పాడించడానికి నిర్మాత నిర్ణయించారు. ఈ గాయకుడిని, సంగీత దర్శకుడు రాజేశ్వరరావు, ప్రసిద్ధ నిర్మాత దుక్కిపాటి మధుసూదనరావు ఆశీర్వదించారు.

## డూ డూ బసవన్న

శ్రీ రమణ చిత్ర నిర్మించనున్న ఈ గమత్తయిన చిత్రానికి బి. వి. ప్రసాద్‌ను దర్శకుడిగా పెట్టారు, నటుడు చలం. ప్రధాన పాత్రను చలం పోషించే ఈ చిత్రానికి రాజశ్రీ రచనను, మధు ఛాయను, సత్యం సంగీతాన్ని, అంకిరెడ్డి కూర్పును నిర్వహిస్తారు. మే నెలంతా అవుట్‌డోర్‌లో బహుశా వూటీలో ఈ చిత్రం షూటింగు జరగొచ్చు, అన్నారు చలం.

శ్రీ రమణ చిత్ర నిర్మించిన "మట్టిలో మాణిక్యం" చిత్రాన్ని బి. వి. ప్రసాద్ డైరెక్టు చేసిన విషయం, అది ప్రజాదరణతోబాటు ప్రభుత్వ ఆదరణకు పాత్రమై బహుమతి నందుకొన్న విషయం తెలియనిదికాదు.

ఇటీవల నవశక్తి పిక్చర్స్ గంగాధరరావు బి. వి. ప్రసాద్ చేత 'నీడలేని ఆడది'ని రూపొందించారు. ఆ చిత్రం చూచిన వాళ్లందరూ బి. వి. ని శ్లాఘించారు.

## మల్లెమాల వితరణ

'సహజ కవి' మల్లెమాల సుందరరామిరెడ్డి నిర్మించబోయే "రామయతండ్రి" చిత్రానికి దర్శకత్వం వహించే అదృష్టం బి. వి. ప్రసాద్‌ను వరించింది. కరుణరస ప్రధానమైన ఈ కథను 'శ్రీదేవి' పద్మనాభరావు సృష్టించారు.

## యాత్రికులకు విశ్రాంతి భవనం

ఆంధ్ర దేశం నలుమూలల నుండి తిరుపతి ఏడుకొండలవాడి దర్శనార్థం వేలమంది యాత్రికులు వచ్చి, తిరుగు ప్రయాణంలో మదరాసుకు ఏతెంచి, తమ అభిమాన నటీనటులను దర్శించి, వాళ్ల ఆటోగ్రాఫులు సేకరించి వెళ్ళడం అలవాటుగా పెట్టుకొన్నారు.

ఇలా వచ్చే అభిమాన ప్రేక్షకులకు విశ్రాంతి కోసం బస చెయ్యడానికి మదరాసు హాలివుడ్‌లో సరైన వసతి గృహం ఎంతైనా అవసరం అన్న నిజాన్ని నటుడు చలం అర్థం చేసుకొన్నాడు. ఎవరి ఆదరణ, అభిమానం సినిమా నటీనటులకు హోదాను, పేరును, డబ్బును తెచ్చిపెడుతున్నదో, అట్టి ప్రేక్షకులకు మాంబళంలో వుండడానికి పది గదులున్న సత్రం నిర్మించడానికి నిర్ణయించిన చలం వితరణను, విశాలతను విజ్ఞులు అర్థం చేసుకోగలరనుకుంటాను.

ఈ నిర్ణయాన్ని కేవలం పబ్లిసిటీ స్టంట్ అని ఎవరైనా అనుకుంటే, అది అసూయ పడేవాళ్ల మాట మాత్రమే అవుతుందని చెప్పడానికి సంశయించడంలేదు.

## నిత్య సుమంగళి

ఇది ఆర్. కె. ధర్మరాజు వ్రాసిన కథ. ఈ కథను నళినిశ్రీ ప్రొడక్షన్స్ చలన చిత్రంగా తయారు చేసింది. ఇదొక చక్కటి, చిక్కటి సంఘటనలుగొన్న కుటుంబ చిత్రంగా దర్శకుడు బి. ఎస్. ఆర్. రూపం ఇందించారు. ఈ చిత్రానికి విజయరత్నం మాటలను, రాజేశ్వరరావు సంగీతాన్ని, వి. ఎస్. ఆర్. కృష్ణ ఛాయను నిర్వహించారు.

"నిత్య సుమంగళి" చిత్రంలో జయంతి, విజయలలిత దాదాపు ఒకే వయసునుగొన్న వనితలుగా వుండి, విధి వైపరీత్యం వల్ల అత్తగా, కోడలుగా ఒకే యింటికి రావలసివచ్చింది. మానసిక సంఘర్షణకు లోనయిన ఒక నిండు పాత్రను, నాగభూషణం మెండుగా చేసినట్టు వార్త. ఏ అమ్మాయికయితే మంచి మొగుడ్ని చూస్తానని తన మిలటరీ స్నేహితుడికి మాట యిచ్చాడో, అదే అమ్మాయికి తాళి కట్టవలసి వచ్చినప్పుడు నాగభూషణం అసాధారణంగా నటించారట. ఆయన కుమారుడిగా కృష్ణంరాజు హుందాగా నటించారని వార్త. ఈ చిత్రంలో రాజబాబు పాత్రలో కొత్తదనం, వింతదనం వున్నదట. మరొక హాస్య పాత్రను మాడా నటించ, అతగాడికి జంటగా శ్యామల అనే కొత్త అమ్మాయి నటించింది. రావు గోపాలరావుది పెద్ద వేషం అట. 'నిత్య సుమంగళి' ని బి. ఎస్. ఆర్. బహు చక్కగా సెల్యులాయిడ్ పైకి ఎక్కించినట్టు చిత్రం చూచిన వాళ్లు చెప్పుకొంటున్నారు.

---

## చరిత్ర

— రామా చంద్రమౌళి —

1947 – పుట్టాను
చుట్టూ స్వేచ్ఛావాయువుల గిలిగింతలు –
వెలుగులు – గుండెల్లో రాగరేఖలు
1960 లో ఎదిగాను
చదవాలి... చదవాలి... ఎదగాలి... ఎగరాలి –
భావిలోకి చొచ్చుకుపోవాలి
ఆశలూ – కలలూ
అంతా ఆరాటం... పోరాటం
1974 –
ఆకలి... ఆకలి – చీకటి... చీకటి –
నిరుద్యోగం... నిరుద్యోగం
ఆకలి... చీకటి... నిరుద్యోగం
ఎదురుగా నిరాశల ఉరిత్రాడు వ్రేలాడుతోంది.




Interpub/GSF/10/73 TL

''కథ కంచికి, మన మింటికి'' అనేది అనాదిగా వస్తున్న నానుడి. కాని అది నిజం కాదు. కంటికి కనపడే ప్రతి వస్తువు లేక మనిషి లేక జంతువు యొక్క జీవిత చరిత్రకు మారుపేరే కథ. అటువంటప్పుడు కథ కంచి కెలా వెళుతుంది ? వెళ్లదు. మన కళ్ల ఎదుటే నిలబడుతుంది. నిత్య జీవితంలో జరిగే సమస్యలు, సంతోషాలు, సంవేదనలు వీటికి ప్రతి రూపమే కథ — అనేది దాసరి అభిప్రాయం.

కథకు తగిన పాత్రలను పోషించగల నటీనటుల ఎన్నుకోవడంలోనే వుంది ఆ కథ విజయానికి నాంది. అలా చేయడంవల్ల ఆ పాత్రల్లో నటులుగా కాకుండా, ఆ పాత్రధారులుగా నిల్చిపోయే అవకాశం వుంది నటీనటులకు. అందువల్ల కథ కలకాలం నిల్చిపోతుంది. కథలోని పాత్రలను పోషించిన నటీనటులు పది కాలాలపాటు రాణిస్తారు.

చిత్ర విజయానికి ఏ ఒక్కరూ, ఎప్పుడూ కారకులు కాలేరు. అందరి అంటే సాంకేతిక నిపుణులు, నటించే నటీనటుల సమిష్టి కృషి ఫలితమే చిత్రం విజయవంత మౌతుంది. నా స్వల్ప అనుభవంలో నేను తెల్సుకున్న నిజాలు రెండు. ఒకటి ; ప్రేక్షకులు వెరైటీని కోరడమే కాదు, బాగా ఆదరిస్తున్నారు. ప్రేక్షకులు విసిరే విమర్శనా బాణాలు మన ప్రయత్నంలో మరో ముందడుగు వేయడానికి ప్రతిభలో ఇంకొంచెం పురోగమించడానికి, మళ్లీ అలాంటి విమర్శ రాకుండా చూచుకోవడానికి అవకాశాన్ని కల్పిస్తుంది. అందుకే ప్రజల సద్విమర్శలను సంతోషంగా స్వీకరిస్తాను'' అన్నాడు దర్శకుడు దాసరి నారాయణరావు.

### దొరబాబుకు చిక్కిన దొరసాని

అందాల గడసరి వాడు, ఎవరికీ అందనివాడు ''దొరబాబు.'' అతడు తన ఏకాంత మందిరంలో శయనించడానికి ఆయత్తమవుతున్న సమయంలో విలిపి కళ్ల చిన్నది, లేడిలాంటి లేతది తళుక్కుమని మెరిసింది. అతగాడి రూప లావణ్యాలకు జోహారు చేసింది. అతడ్ని చూడగానే కొంగ్రొత్త భావాలు ఆమెలో ఉత్పన్నం అయ్యాయి. అంత అందమైన చిన్నది తన చెంత నుండ, అతగాడు కాలయాపనం



''ఆడపిల్లల తండ్రి''లో పద్మప్రియ

## సినిమా

చెయ్యగలడా ? ఒకే మందిరంలో జతగా చేరిన యీ యిద్దరి కోరికలను యువ కవి గోపీ ఎలా వర్ణించాడో చెప్ప మంటారా ?

ఆమె : ''ఒంటరిగా వున్నాను
ఇస్సిరిస్సు రంటున్నాను
యింతకన్న ఏంచెప్పకోనురో బావయ్యా
యిడమరిచి సెప్పుకుంటె సిగ్గయ్యో''

అంటూ శృంగారాన్ని వొలకబోసింది. అలాగేం, వుండు నీ పని పడతానంటూ అతగాడు ఆమెను సమీపించాడు.

''పక్కన నేనున్నాను
ఆవురావు రంటున్నాను
దారిలేక ఆగానమ్మో చిట్టెమ్మో
కంటికేమో కునుకురాదు ఒట్టమ్మో'' అని

ఆమెతో తన కోరికను వెల్లడించాడు. ఈ రసవత్తరమైన దృశ్యం ఫణి మాధవీ కంబైన్స్ వారి ''దొరబాబు'' లో కనిపిస్తుంది. యువ హృదయాలను దోచుకుంటుంది. నాగేశ్వరరావు,మంజుల నటించారు.ఈ చిత్రానికి తాతినేని రామారావు దర్శకుడు.

ప్రముఖ నటుడు ఎస్వీ రంగారావుకు స్వస్థత చేకూరింది. మూడు మాసాల విశ్రాంతి తరువాత,డాక్టర్ల సలహాకనుగుణంగా ఆయన షూటింగులో పాల్గొన్నారు. ఆయన మళ్లీ నటిస్తారో లేదో అని సంశయించిన నిర్మాతలు ఆయన్ను భగవంతుడు చల్లగా చూడాలి అన్న ప్రార్థన చేసిన రోజులు నాకు గుర్తు కొచ్చాయి. వాళ్ల ప్రార్థనను దేవుడు ఆలకించాడు. ఇప్పుడు రంగారావు విజృంభించే విధంగా ఆరోగ్యాన్ని పుంజుకొన్నాడు.

ప్రస్తుతం ఆయన ''యశోదా కృష్ణ, నా యిల్లు—నా వాళ్ళు, భారతి, కొత్త కాపురం, మధు పిక్చర్స్'' చిత్రాలలో పాల్గొంటున్నారు. ఇవిగాక మరొక అరడజను చిత్రాలు త్వరలో ప్రారంభమయ్యేవి వున్నాయి.

### ద్విపాత్రాభినయం

మేఘాలయా మూవీస్ నిర్మించనున్న ''ఇల్లు—వాకిలి'' చిత్రంలో ఎస్వీ ఆర్ ద్విపాత్రాభినయం చేస్తారని తెలిసింది. ఈ చిత్రానికి పి. డి. ప్రసాద్‌ను దర్శకుడిగా పెట్టుకొన్నారు, నిర్మాతలు డి. లక్ష్మీ కాంతారావు, ఎం. సత్యనారాయణరెడ్డి.

## తండ్రి చిత్రంలో తనయుని వేషం

''గుండెలు తీసిన మొనగాడు'' చిత్రం కాంతారావు. గుండెల్లో అమృత వర్షాన్ని కురిపించింది. ఈ మధ్య బలే వుషారుగా ఆయన కనిపించారు. తను తలపెట్టిన తరువాతి చిత్రం టీన్ ఏజర్స్‌కి సంబంధించిన కథగా వుంటుందని చెప్పి, ఒక అబ్బాయిని చూపించి, అతడే హీరో పాత్రధారి అని పరిచయం చేశారు. అతడు మరెవ్వరో కాదు... ఆయన కుమారుడు చిరంజీవి ప్రతాపే.

—శ్రీనివాస్

దిగువ : ''రాధమ్మ పెళ్ళి''లో ఒక దృశ్యం. చివర : ''పల్లెపడుచు''లో విజయలలిత








శ్రీధర్ కంబైన్స

# చందన

దర్శక నిర్మాత: గిరిబాబు
సంగీతం: రమేష్ నాయుడు

[illegible] నవభారత్ ఫిలింస్ [illegible]

మంచంమీద వదిలి తను దూరంగా జరిగాడు. కల్యాణి అభిమానం దెబ్బతింది. భార్యపోయిన పరిస్థితి గమనించి, తన చొరవను మరో విధంగా అంచనా కట్టటం లేదు కదా అనుకుంది. బాబుని భుజంమీద వేసుకుని, అటూ ఇటూ త్రిప్పి లాలించింది కల్యాణి. వరం, కల్యాణి ప్రతి కదలికనూ గమనించటం భాస్కరం గమనించక పోలేదు. ఇంతలో భాస్కరం మామయ్య వచ్చాడు— కల్యాణికేసి చూసి, ప్రశ్నార్థకంగా భాస్కరాన్ని చూసాడు. కల్యాణి, ఆ ముసలాయనను అసలు పట్టించుకోనేలేదు. భుజంమీది పిల్లవాడు నిద్రలోకి జారగానే మంచంమీద పడుకోబెట్టి తన దారిని తను, తన వాటాలోకి వెళ్ళింది.

వరం, భాస్కరాన్ని పెళ్లి చేసుకోవటాన్కి కొన్ని షరతులు పెట్టింది... మొదటిది, పిల్లల్ని, లలిత పుట్టింట్లో వదిలేయటం— రెండవది...కల్యాణిని, ఇల్లు ఖాళీచేయించడం...

వరం మాటలు, తల్లి, మామయ్య సమర్థించటం భాస్కరాన్కి నచ్చలేదు. రెండో పెళ్లి చేసుకున్నా తను వరలక్ష్మిని చేసుకోనని చెప్పేశాడు. మాటా, ముల్లెసర్ది, వెళ్ళిపోయారు. భాస్కరం తల్లికూడా వెళ్లిపోయింది.

* * *

కల్యాణి మామూలుగా కాలేజీకి వెళ్తోంది. వస్తోంది. ఓ నాడు కల్యాణి తల్లి వచ్చింది వూర్నుంచి. భాస్కరం భార్య పోయినట్లు విన్నదావిడ. కూతురు, అతనూ చనువుగా

# తల్లి మనసా ? కన్నె మనసా ?

( 16వ పేజీ తరువాయి)

వుండటం ఆవిడకు నచ్చలేదు. కల్యాణిని అడిగింది.

"అతను మళ్లీ పెళ్లి చేసుకుంటాడా?" అని. తల్లి ప్రశ్నకు పుస్తకం చదువుకుంటున్న కల్యాణి తలెత్తి 'ఏమో, నాకేం తెల్సు' అంది.

"నాకెందుకు కాసీ, నువ్వు అస్తమానూ వాళ్లింటికి వెళ్లి రావడం. ఆ పిల్లలను నెత్తి నెక్కించుకోవడాలు నాకు నచ్చలేదు—' అంది తల్లి. కల్యాణి తల్లికేసి విచిత్రంగా చూసి 'అదేమన్నమాట! భాస్కరం నాకు క్రొత్తవాడేమీ కాదు, లలిత వున్నపుడు ఎలా వెళ్లేదాన్నో ఇప్పుడూ అలానే వెళుతున్నాను... ఇందులో క్రొత్తగా నేను ప్రారంభించింది ఏదీలేదు—' అంది కల్యాణి.

"లలిత వున్నపుడు — వెళ్లటం వేరు, ఇప్పుడు వెళ్లటం, అసలు నువ్వీ ఇల్లు మారితే మంచిదే...ఇప్పటికేనలుగురూ అంటున్నారు"

"ఎవరో అంటారని, అంటున్నారని అనుకోవటం గుమ్మడికాయ దొంగంటే భుజాలు తడువుకోవటమే..."

తల్లి మాటలు అంత తేలిగ్గా కొట్టివేసిన కల్యాణి, ఇరుగు పొరుగు తనని గూర్చి చెవులు కొరుక్కోవడము చూడక పోలేదు.

ఎదురింటి రాఘవరావు, కల్యాణిని చూసి, ఆమె వినాలని కిళ్లీబడ్డీవాడితో "ఎదురింటి భాస్కరం మళ్లీ పెళ్లి చేసుకోడా ?" అని అడగటం, అందుకు సమాధానంగా వాడు మళ్లీ పెళ్లెందుకండీ...పిల్లలకు తల్లిగానూ, ఆయనకు భార్యగానూ, కల్యాణమ్మగారే అని అవసరాలు తీర్చేస్తుంటే ... అని వెకిలిగా నవ్వటం కల్యాణి వినకపోలేదు.

రాఘవరావు లైఫ్ ... ఇన్సూరెన్స్‌లో పని చేస్తున్నాడు. కోమటివాడని చూడగానే తెలిసిపోతుంది. అతని నోట నుంచి సభ్యత కల మాట ఒకటి కూడా రాదు. పిల్లల తండ్రి అయినా, అతను ఆడవాళ్లకేసి ఆశగా చూడటం, కల్యాణిని చూసి రెండు, మూడు సార్లు కన్ను కూడా గీటాడు.అతన్నో 'క్రాక్'గా తీసిపారేసింది కల్యాణి.

కల్యాణి మొదట్లో పట్టించుకోలేదు కానీ, మరో ఆడదిక్కులేని, భాస్కరం ఇంటికి వెళ్లటం ఇరుగు పొరుగు వారికి విపరీతంగా వుందని గ్రహించింది.

భాస్కరం కూడా, రెండో పెళ్లికి సిద్ధపడి, అందుకు ప్రయత్నం చేస్తున్నాడని విన్న కల్యాణి ... మళ్లీ పెళ్లి చేసుకోవాలనే వుద్దేశ్యంతో వున్న భాస్కరం నన్నెందుకు అడిగాడు కాదూ ... పిల్లలను నేను సరిగా చూడననా అని ఓ క్షణంలో అనుకుంది.

* * *

ఆ రాత్రి నిద్రపోతున్న కల్యాణి ప్రక్క వాటాలోని భాస్కరం కొడుకు ఏడుపు విని త్రుళ్లిపడి లేచింది. గొంతెండి పోయేలా ఏడుస్తున్న పిల్లవాడిని లాలించటాన్కి భాస్కరం చేస్తున్న ప్రయత్నం, గిలక్కాయల మ్రోత వినిపిస్తూనే వుంది. నిద్రలో లేచి గీత కూడా రాగం అందుకుంది. కల్యాణి టైమ్ చూసింది 12 దాటింది. మంచం మీద, మోకాళ్లమీద తలానించి కూర్చుంది. తల్లివచ్చి, తనకు హితబోధ చేసి వెళ్లిన దగ్గర్నుంచీ, భాస్కరం మళ్లీ పెళ్లికి సిద్ధపడి సంబంధాలు చూస్తున్నాడని తెలిసిన దగ్గర్నుంచీ, కల్యాణి ఇదివరకులా, భాస్కరం ఎదుటబడి, తిరగడం మానేసింది.

పిల్లవాడలాగే ఏడుస్తుండటము గమనించిన కల్యాణి, భాస్కరం ఏమయినా అనుకోనీ ...వెళితే ఏం అనుకుంది కానీ లేవలేదు..

భాస్కరాన్కి చిరాకెత్తింది కాబోలు ఏడుస్తున్న గీతకు రెండు తగిలించాడు. పురుష పుంగవులకు పిల్లల్ని లాలించటం తెలిస్తేకదా ! గీత దాంతో రెచ్చిపోయి ఏడుపు

## మినీ యింటర్వ్యూ

'అమ్మాయిలను అల్లరి పెట్టడమంటే నాకు సరదాగానే వుంటుంది ! కాలేజీలో అందమైన అమ్మాయిలతో మాట్లాడుతూ, నాకు కావలసిన పుస్తకాలను వాళ్ల దగ్గర్నుండి తీసుకొని — వాళ్లకు ఇవ్వకుండా ఏడిపిస్తూ వుంటాను...' అన్నాడు కె. బి. యన్. కాలేజీలో ఇంటర్ చదువుతున్న మానేపల్లి బాలకృష్ణ.



అమ్మాయిలను ఏడ్పించడం "హాబీ"గాగల ఈ అబ్బాయికి 'ప్రొఫెసర్' కావాలనేది ఆశయంట !!

'స్టూడెంట్స్‌ని అర్థంచేసుకొని నడిచే లెక్చరర్స్ అంటే లైక్ చేస్తాను! అనవసరంగా అపోహలుపడి, అడ్డదారులు త్రొక్కే అసమర్థులంటే మహా పిచ్చికోపం!' అన్నాడు. తమిళ, మళయాళ భాషలు నేర్చుకుంటున్నాడుట !

హీరో అక్కినేని ఆడపిల్లల్ని ఏడిపించడం (సినిమాలో) ఈ అబ్బాయికి చాలా నచ్చిందిట ! సినీతార "రోజారమణి" అంటే ఎంతో యిష్టమట ! [ గీతా ఫీచర్స్ ]

స్థాయి పెరిగింది. తలుపు తీసిన శబ్దం వినిపించింది.

కల్యాణీ! తలుపుతట్టి పిలిచాడు. అంతే చెంగున లేచింది. తలుపు గడియ తీసింది. అతని చేతిలోంచి బాబును అందుకుని 'అరె! ఒళ్లు వెచ్చగా వుందేమిటి. జ్వరము తగిలింది కాబోలు' అంటూనే తన గదిలోకి నడిచింది లలిత పోయిన దగ్గర్నుంచీ, కల్యాణికి, ఆ పిల్లవాడ్ని తనే కన్నానేమో అని భ్రమపడేట్లుగా ఆ పసివాడికి దగ్గరయింది. గీత, కళ్యాణిని చూసి, ఆమె కుచ్చెళ్లు పుచ్చుకుని ఏడుస్తూ, ఆమె గదిలోకి వచ్చింది.

బాబు ఒళ్లు వెచ్చగా వుండటం గమనించిన కళ్యాణికి ఏంచేయాలో తోచలేదు. భాస్కరమే, పాలు కలపి తెచ్చాడు. కల్యాణి, మౌనంగా అందుకుని, బాబుకు పాలు పట్ట ప్రయత్నించింది. కానీ పసివాడు త్రాగకుండానే ఏడుపు సాగించాడు. గీత కళ్యాణి తనను




మృదువైన చర్మం కోసం
పసిపాప నుంచి ఆ కిటుకు పొందండి
జాన్సన్స్* బేబీ పౌడర్

మీ దేహంలోని భాగాలన్నిటికన్నా మీ ముఖం పైన చర్మం ఎంతో నాజూకైనది. మీరు వాడే పౌడరు పసిపాప చర్మం లాగే ఎంతో సున్నితంగా, సుకుమారంగా ఉండి, చర్మాన్ని మృదువుగా, నున్నగా, చల్లగా ఉంచగలగాలి. అందుకే జాన్సన్స్ బేబీ పౌడర్. దీనిని అందమైన ఆడవాళ్ళు అంతటా వాడతారు. అందువలన మీరు కూడా మీ చర్మ సంరక్షణ చేయటం కోసం జాన్సన్స్‌ను తప్పని సరిగా నమ్మవచ్చును.

మీ చర్మాన్ని అప్పుడే పుట్టిన పసిపాప
అంత మృదువుగా ఉంచుతుంది

Johnson & Johnson*




* Trade Mark
© Johnson & Johnson



''గొడవ చేయకురా! సినిమాకథ రాస్తోంది!...''

...మనించక పోవటంతో ఇంకా ఏడుపు సాగించింది. తండ్రి ఎంత దగ్గరకు పిలిచినా వెళ్లలేదు. అలాగే కళ్యాణి భుజంమీద వాలి ఏడవసాగింది. కళ్యాణి మనస్సు గందరగోళంగా వుంది. లోకం అంటున్నట్లు... పిల్లల్ని అడ్డుపెట్టుకుని తను భాస్కరాన్కి దగ్గరవుతుందా ? లేక భాస్కరంమీద మోజుతో పిల్లల్ని దగ్గరకు తీస్తోందా... ఆమెలోవున్న స్త్రీత్వమే ఆమెను అలా పురికొల్పుతుందని, ఆమె గమనించలేదు. బాబు, స్థిమితపడి, నెమ్మదిగా పాలు త్రాగుతూ, నిద్రలోకి జారాడు. బాబుని తన మంచంపై పడుకోబెట్టుకుని, గీతను ఎత్తుకుని వరండాలోకి వచ్చినకళ్యాణి, భాస్కరం, వాలుకుర్చీలో పడుకుని,అస్థిమితమైన ఆలోచనల్లో జారాడని గ్రహించింది. భాస్కరం, కళ్యాణిని, ఆమె భుజంమీద గీతను పరిశీలనగా చూసాడు. లలిత చచ్చిపోయి, లలిత ఆత్మ కళ్యాణిలో ప్రవేశించలేదుగదా! ... పిల్లలు, పెళ్లి, సంసారం గురించి వెగటుపడే కళ్యాణి, పిల్లల తల్లిలా ఎలా ప్రవర్తిస్తుంది ?

గీతను నిద్రపుచ్చి. తండ్రికి అప్పచెప్పింది. ''బాబుకి — జ్వరంగా వుంది'' అంది కళ్యాణి. భాస్కరం తల వంచుకుని 'లలిత లేనిలోటు ఇప్పుడు బాగా తెలుస్తోంది కళ్యాణీ' అన్నాడు. కళ్యాణికి ఏమనాలో తోచలేదు.

''బాబును, ఈ రోజుకు నా దగ్గర వుండనివ్వండి—' అంది కళ్యాణి. భాస్కరం పడుకున్నాడేకానీ, ఆ రాత్రి అతనికి నిద్ర పట్టలేదు... కళ్యాణిని పెళ్లి చేసుకుంటే... ఎలాగూ తను పెళ్లి చేసుకోక తప్పదు — అది కళ్యాణే అవుతే... తానూ, పిల్లలూ కూడా అదృష్టవంతులౌతారు. కానీ కళ్యాణి ఏమనుకుంటుంది ? తన చొరవ, అలుసుగా తీసుకున్నానని' అనుకోదుకదా? లేక ప్రేమించి పెళ్లి చేసుకున్న లలితను అప్పుడే మర్చిపోయి, మళ్లీ పెళ్లికి సిద్ధపడ్డాడు అనుకోదుకదా—ఛీ... రెండో పెళ్లి వాడిని నేనెలా ఇష్టపడతాను... అని మొహంమీదే అనేయదుకదా ?

'భాస్కరం, మళ్లీ పెళ్లిచేసుకోవాలను కున్నవాడు. తన నెందుకు అడగలేదు? అతని పిల్లలను తను సరిగా చూడలేదనా ? ఇదేమిటి? తనిలా ఆలోచిస్తుంది. ఇన్నాళ్లు భాస్కరాన్కి తనుచేస్తున్న సహాయం అతని మీద మోజుతోనేనా? లేక అందరూ అనే మాటలు వినటం వల్ల తనకీ దృష్టి ఏర్పడిందా? అయినా భాస్కరాన్కి తెలియదూ తమనిగురించి ఇరుగు పొరుగు ఏమనుకుంటున్నారో. తెలిసికూడా...'

* * *

మర్నాడు భాస్కరం కళ్యాణి గదికివచ్చాడు గీతకు తల దువ్వుతున్న కళ్యాణి, భాస్కరాన్ని చూసి, మరింత శ్రద్ధగా దువ్వసాగింది.

పిల్లలమీద నీ ప్రేమచూడగా అనబోయి; ''పిల్లలకోసం నేను మళ్లీ పెళ్లి చేసుకోక తప్పదులావుంది కళ్యాణీ!—''అని అతి కష్టం మీద అన్నాడు భాస్కరం. పిల్లల్ని అడ్డు పెట్టుకుని కళ్యాణాన్కి కక్కుర్తి పడుతున్నావని అనదు కదా! అనుకున్నాడు మనసులో. కళ్యాణి గుండెలు గుబగుబలాడేయి. గీత పాపిడి మీదే దృష్టివుంచి— 'నిజమే! అందుకేగా మీ అమ్మగారు, వరాన్ని పిలిపించింది'' అంది కళ్యాణి. ఇక ఇద్దరూ మాట్లాడుకోవలసినవి, అయిపోయినట్లు పరిసరాలని నిశ్శబ్దం ఆవరించింది.

రాత్రి తన ఆలోచనలు, తన మొహంలో కన్పిస్తాయేమోనన్నట్లు. కల్యాణి తలెత్తలేదు. భాస్కరం దువ్వెన పుచ్చుకున్న ఆమె తెల్లని చేతి వ్రేళ్లవంకే చూస్తూ, 'నువ్వు, నా పిల్లలకి తల్లిగా నా జీవితంలోకి రాగలవా?' అనేశాడు. అంతే! కల్యాణి వదనం ఎర్రబడింది. చివ్వున తలెత్తి 'సారి' అనేసింది.

ఆ సారీ అనటం చాలా విసురుగా అంది.

ఆ సమాధానం వూహించని భాస్కరం తెల్లబోయి—'సారీ'...రెండో పెళ్లివాడిననేగా... నీ అభ్యంతరం... కానీ, నా పిల్లలకు తల్లిలా, నువ్వు తప్పితే, మరొహరు పనికిరారు—నువ్వు అచ్చం లలితలానే చూస్తున్నావనే...నిన్ను నా జీవితంలోకి ఆహ్వానించబోయాను... నీకు కష్టం కలిగించినందుకు, క్షమించు' అన్నాడు ఖిన్నవదనంతో.

గీత, తల వెంట్రుకలు చిక్కులేకపోయినా, అలానే నెమ్మదిగా దువ్వుతూ ''మీరు రెండో పెళ్లివారని కాదు, నా అభ్యంతరం'' అన్న కళ్యాణి మాటలకు మరింత తెల్లబోయాడు.

''మరేమిటి అభ్యంతరం?

''మీరు అడిగిన ''తీరే'' ''ఆహ్వానించిన తీరే నా అభ్యంతరం—'' అన్నది. ఎంతో పరిచయంవున్న కళ్యాణినే తను సరిగా అడగలేకపోతే...ముక్కు,మొహం ఎరగని మరో అమ్మాయిని, తను అసలు అర్థం చేసుకోగలడా?

''నిజమే! భాస్కరం,పెళ్లంటేనూ, పిల్లలంటేనూ, నాకుచెప్పలేని అసహ్యం...అందుకే ఉద్యోగంచేస్తూ పెళ్లి వెనక్కు నెట్టాను. కానీ, లలితతో మీ జీవితం చూసిన, నేను పెళ్లి చేసుకోవాలని, గీతలాంటి పాపకు తల్లి కావాలని, కొన్ని వందలసార్లు అనుకున్నాను. నాకు తెలియకుండానే, నేను పెళ్లంటేనూ, పెళ్లితో ముడిపడ్డ జీవితం అంటేనూ మక్కువపడుతూ వచ్చాను... నా జీవితంలో వెళ్తి నాకు అర్థమవుతూ వచ్చింది. పది మందీ, మన స్నేహాన్ని పొరబాటుగా అంచనా వేశారో... లేక మన మనసులోనే వుందో... కానీ 'భాస్కరం ఒక్కటిమాత్రం నిజం... నేను, మీ జీవితంలోకి, మీకు భార్యగానే వస్తాను. ఆ తర్వాతే మీ పిల్లలకు తల్లినవుతాను... అంతేకానీ, మీ పిల్లలకి, ''ఆయా'' వంటి మనసుతో తల్లిలావచ్చి, మీకు భార్య కాలేను... మీ పిల్లలకి నిజమైన తల్లినీ కాలేను... మీ పిల్లలకు తల్లిలా రమ్మని మీరు ఆహ్వానించ నవసరంలేదు... నన్ను మీ భార్యగా ఆహ్వానించండి... నేనే, మీ పిల్లలకు అయాచితంగా తల్లినవుతాను —' అన్న కళ్యాణి మాటలు భాస్కరాన్కి ఏమాత్రం అర్థంకాలేదు—కళ్యాణి భాస్కరంకేసి చూసి విడుమర్చి చెప్పలేకపోయింది —

కన్నెవయసులోవున్న, ఏ ఆడపిల్లనయినా, రెండోపెళ్లికి సిద్ధపడ్డ మొగవాడు, తన పిల్లలకు కేవలం తల్లిగా ఆహ్వానిస్తే, ఆ పిల్ల వయసు పొగరు అందుకు ఒప్పుకోదు ... అయినా, అతనికి భార్య అయినపమ్మ లేకదా... ఆ పిల్లలకు తల్లి అయేది... అది మీ కర్థం కాదు... కానీ... మీరెప్పుడూ...పిల్లలకోసమే నన్ను మీ జీవితంలోకి రానిచ్చారనే వూహ పెంచుకోకండి... నేను వచ్చేది, మీ భార్యగానే... మీ భార్యగా వచ్చిన నేను, మీ పిల్లలకు తల్లిగాకుండా ఎలా పోతాను ? మీ భార్యగా వచ్చిన వాకు, మీ పిల్లలు నా పిల్లలే అవుతారుకదా? అని మనసులో ఘోషిస్తున్న కళ్యాణితత్వం అర్థంఅయీ అవనట్లు వింతగా చూశాడు భాస్కరం. ●

